# భూదిగంత విశ్వాసుల సాక్ష్యాల సుమమాల

శ్రీమతి గ్రేస్ విజయ



# జన్మదిన శుభాకాంక్షలు



క్రీస్తునందు ప్రియ సహోదరులు

**డా॥ దండుల దైవసహాయం గారు**

**50వ జన్మదినోత్సవ శుభాకాంక్షలు**

ప్రేమతో.....

సోదరి గ్రేస్ విజయ, డా॥ సుందరరావు గారు

మరియు కుటుంబసభ్యులు

# కృతజ్ఞతాభినందనలు



**Jashuva Pilli & Family**

President, UECF, New Jersey, USA

www.uecf.net

**ప్రేమతో అంకుల్ సుందరరావు గారు గ్రేసాంటి**

**మరియు కుటుంబసభ్యులు**

# భూదిగంత విశ్వాసుల సాక్షాల సుమమాల

సేకరణ

**శ్రీమతి గ్రేస్ విజయ టి.యస్**

ప్రచురణ

**ఫిలిప్ పబ్లికేషన్స్**

27-2-7, లూర్ధునగర్, గుణదల, విజయవాడ - 520 004.

ఫోన్ : 0866 2451783

# WITNESSESS IN WHOLE WORLD

***(Bhudiganta Viswasula Sakshala Suma Mala - Telugu)***

By

**Mrs. Grace Vijaya Ts**

Donation 50/-

For Copies

**PHILIPS PUBLICATIONS**

D.NO. 47-2-7, Lourdu Nagar,

Gunadala, Vijayawada - 520 004

# ముందు మాట

## SANTHWANA COUNSELLING CENTER, Kakinada

శ్రీమతి **Y.** మాధురీ శంకర్ M.Sc; M.S
కౌన్సిలింగ్ సైకోథెరపిస్ట్
దిశ మార్చుకోండి విజయం వైపు
విజయానికి నిచ్చెన పుస్తకాల రచయిత్రి.



తొలిశ్వాస మొదలుకొని తుదిశ్వాస దాకా జరిగే ప్రయాణమే జీవితం. అయితే అన్ని జీవితాలూ జీవకళతో కళకళలాడవు ఎందుకని? ప్రతి జీవితం ఒక పుస్తకం అంటారు. మరి కొన్ని పుస్తకాలు తెరచి కూడా చూడాలని అన్పించదు కాని కొన్న పుస్తకాలను తరచి తరచి చూడాలనిపిస్తుంది ఎందుకు? ఎందుకంటే ఖచ్చితమైన వ్యత్యాసమేదో దాగి ఉంది. అవును, ఒక శ్వాస, ఒక విశ్వాస, కాస్తంత తిండి, కాస్తంత నిద్ర ఇది బ్రతకడం కావచ్చు కాని జీవించడం మాత్రం కాదు. జీవితమంటే "గడిపే ప్రతిక్షణంలోనూ కదిలే నదిలా, వీచే గాలిలా సజీవ చేతన కదలాడుతూ ఉండాలి. ఈ నిజం తెలుసుకున్న జీవితాలు కదులుతూ, అనేక జీవితాలను ముందుకు కదిలేలా చేస్తాయి. దీపాల్లా వెలుగుతూ అనేక జీవితాలకు జీవన దీప్తిని అందిస్తూ సాగుతుంటాయి.

అందరూ సమస్యలకు బెదిరిపోతూ ఉంటే కొందరు యోసేపులా నమ్మకంతో, సహనంతో నిలుస్తూ, గెలుస్తూ ఉంటారు. ఆశ ఏమీ కన్పించక పోయినా వాగ్దానము చేసినవాడు నమ్మదగిన వాడని, అబద్ధమాడుటకు ఆయన నరుడు కాడని నమ్మి అబ్రహాములా విశ్వాస విజయాన్ని పొందుతుంటారు. తమ జీవితాల ద్వారా అనేకులను పురికొల్పుతూ, బలపరుస్తూ, స్ఫూర్తినిస్తూ సాక్షులుగా నిలుస్తుంటారు. ఎందరో యోసేపులు, దానియేలులు, రూతులు, ఎస్తేరులు, పౌలులు, తిమోతీలు, జోనీలూ మరెందరో తమ సాక్ష్యాలను ప్రతిధ్వనింప చేస్తారు. భూదిగంతాలలో విస్తరించిన ఈ సాక్ష్యాలను అనేకుల ప్రయోజనార్ధమై సేకరించడం చిన్న పనేమీ కాదు. అనితర సాధ్యమైన రీతిలో సేకరించి, అందంగా విరచించి, పుస్తకాలుగా ప్రచురించడంలో గ్రేస్ ఆంటీ కృషిని అభినందించకుండా ఉండలేం. ప్రతి ఒక్కరి సాక్ష్యం అనేకులకు ప్రయోజనకరంగా, దేవునికి మహిమకరంగా ఉంది అనడంలో సందేహం లేదు. ఈ సాక్ష్యాలలో శ్రీమతి గ్రేస్ విజయ అంటీ కలం ద్వారా జాలువారిన పుస్తకాలు నన్ను కూడా ప్రభావితం చేసాయి. మరిన్ని తాజా జీవిత గాధలతో రూపొందిన "భూ దిగంత విశ్వాసుల సాక్ష్యాల సుమమాల" అనే ఈ పుస్తకానికి ముందు మాట వ్రాయ గలగడం దేవుడిచ్చిన భాగ్యంగా భావిస్తున్నాను.

క్రైస్తవ లోకానికి ఆశీర్వాద కరమైన ఇలాంటి పుస్తకాలు మరెన్నో గ్రేస్ ఆంటీ కలం ద్వారా వెలువడుతూనే ఉండాలని మనసారా కోరుకుంటున్నాను.

శుభాకాంక్షలతో... శ్రీమతి వై. మాధురీ శంకర్ M.Sc; M.S

## మంచిమాట

# స్పందన



**బ్రదర్ డా॥ దేవ సహాయం గారు దండల**
స్పందన, డైరెక్టర్

క్రీస్తునందు ప్రియ పాఠకులకు,

యేసు క్రీస్తు ప్రభువు దివ్యనామమున శుభాకాంక్షలు.

'గొప్ప ఉజ్జీవ సత్యాల నీతి కథలు' అనే ఈ మంచి పుస్తకాన్ని చదవటానికి ఆరంభించిన మిమ్మును నేను ప్రత్యేక అభినందిస్తున్నాను.

సోదరి శ్రీమతి గ్రేస్ విజయ గారు ఆధ్యాత్మిక గ్రంధాల ప్రచురణలో అలుపెరుగని ప్రార్ధనా యోధురాలు. అనేక మంచి ఆత్మీయ సత్యాలను, సాక్ష్యాలను సేకరించటంలో ప్రజలకు అందించటంలోను వారిది అందె వేసిన చెయ్యి! ఉద్యోగాలకు పదవీ విరమణ చేసి, అమెరికాలో పిల్లల వద్ద నివసిస్తున్నా దేవుని కోసం, ఆయన రాజ్య విస్తరణ కోసం పుస్తకాలు ప్రచురించాలనే తపన ఎంతో అభినందించతగినది. అందుకు కృపచూపుతున్న దేవునికి స్తుతులు సమర్పిస్తున్నాను.

సోదరి గ్రేస్ విజయ గారు, వారి భర్త గారైన శ్రీ సుందరరావు గారి కలం నుండి మరిన్ని పుస్తకాలు వెలువడాలని, ప్రభువు నామానికి అత్యున్నత మహిమ రావాలని ప్రార్దిస్తూ.....

ప్రభువు సేవలో సోదరుడు

**దేవ దండల**

# నా మాట

ప్రేమామయుడైన క్రీస్తుప్రభుని పాదాలకు వినయంగా నమస్కరించి ఆరాధిస్తూ మరొక కుసుమాన్ని సాక్ష్యాల సుమమాలకు చేర్చు ధన్యత నిచ్చిన కృపకై కృతజ్ఞత తెల్పుకుంటున్నాను. గతంలో యీ సాక్ష్యాలు ప్రచురించిన అనుభవంతో గుర్తింపు, అభినందనలకై ఆశించక ఆత్మీయ మేలుపొందాలనియు చదువుచున్న వారి ఆత్మలు ఆత్మీయ దాహంతో తపించి, ప్రభువు సన్నిధి అనుభవించాలని ప్రార్థించగా విలువైన సత్ఫలితాల నందుకో గల్గాను. నాయీ వృద్ధాప్యంలో కాలేబు వంటి సమర్థత సామర్థ్యాన్నిచ్చి రచనా రంగంలో కొనసాగుటకు ప్రభుని పట్ల గల భయము భక్తి మూలాధారము. యిది దేవుడు తాను కోరుకొని యేర్పరచుకున్న ప్రజల యొక్క విలక్షణమైన గుర్తింపు. ఆ భయము దేవుని భక్తితో ఆరాధనతో కూడినదై సహజంగా జనించే గౌరవము కృతజ్ఞతతో పాటు వినయ విధేయతలతో లోబడాలి అని తెలుసుకున్నాను.

విభిన్న విశ్వాసుల సాక్ష్యాను భావాలు, ఈ తరంలో ఆకర్షణలు, భ్రమలు, దుష్టప్రభావాలు, దుష్ట శక్తులనుండి కాపాడుతుంది. యిది అందరి వారసత్వం కావాలి. శుద్ధమైన నాణ్యమైన జీవితాలలో సమాజ శ్రేయస్సుతో దేవుని మహిమ పర్చాలి. క్రీస్తును పోలి జీవించే జీవితంలో మన పెదవులకు సత్యము, మన స్వరాలకు ప్రార్థన మన కళ్ళకు కనికరం, మన చేతులకు దాతృత్వం, మన హృదయాలకు ప్రేమ, మన ఆకృతికి నీతి కవచం కావాలి. నేనే మార్గము సత్యము జీవమన్న వాగ్దానాన్నిచ్చిన క్రీస్తు అనుచరులముగా నిలిస్తే క్రోధం, స్వార్థం, ద్వేషం దూరం కాగవు. లోక విజ్ఞానం కాదు ఆత్మీయ స్థైర్యం కావాలి. విజయాలు ఎలా లభిస్తాయి? మనచుట్టూవారితో ఆనందం పంచుట ద్వారానే. రక్త సంబంధాలు నేడు ఆస్తి సంబంధాలై పోతున్నాయి.

దైవ జ్ఞానము ఆధ్యాత్మికత వ్యక్తికి కవచంగా కాపాడేది గనుక మంచి సాక్ష్యాల పుస్తకాలు చదివి నేటితరం స్ఫూర్తిని పొందాలి. ప్రలోభాలకు దూరమై, అంతరాత్మ ప్రబోధం పరిశుద్ధాత్మ ద్వారా మెల్లని స్వరంతో యిదే మార్గం అనే బోధనను వినాలి. ఆచరించాలి. నీటితో బురదను కడిగినట్లు పశ్చాత్తాపంతో పాపాల్ని లోపాల్ని శుభ్ర పర్చాలి. ఆదరణకు కొరుకుడు పడని కష్టాలు సమస్యలు బైబీలు వాగ్దానాలు తీర్చగలవని నమ్మాలి. ఆధ్యాత్మిక భావాలు నిండిన పుస్తకాలు పఠించుట ద్వారా మనకు నచ్చిన పని సత్సంబంధాలు, త్యాగబుద్ధి, లక్ష్యసిద్ధి. వీటిని

ఆధీనపర్చుకొని విజేతలుగా జీవించాలి. నన్ను బలపర్చువాని ద్వారా సమస్తాన్ని చేయగలననే మనో నిబ్బరంతో సాగిపోవాలి. పాఠాలు ఎవరైనా బోధించగలరు. గానీ చెప్పింది ఆచరిస్తే జనం గుండెల్లో గురువుగా మిగిలిపోతారు. యీ సత్యాలన్నీ నా జీవితంలో నేర్చుకుంటూనే నిత్యత్వం కోసం ఎదురు చూస్తున్నాను. ప్రభుని అపార కృప ఫలితంగా కంప్యూటరులో (www.his prayer house.org) వెబ్‌సైట్, యుట్యూబులోని సాక్ష్యాలు, కంప్యూటరు ద్వారా అందిన సాక్ష్యాలు, వివిధ మాపత్రికలు, ఫోను ద్వారా, వ్యక్తిగతంగా అందుకున్న విలువైన సాక్ష్యాల ద్వారా యీ నూతన పుస్తకాన్ని పరిచయం చేయు ధన్యత నాకు ప్రేమించే ప్రభువు అందించారు. ముందుమాట వ్రాయుటకు యిద్దరు ప్రముఖులను ఎన్నుకున్నాను. 50 సంవత్సరాలు దిగ్విజయంగా ప్రభు పిలుపు నందుకొని స్పందన పరిచ్యలతో ప్రగతి సాధించిన డాక్టరు దండాల దేవసహాయం గారి సాక్ష్యము, ముందు మాట, ముద్రించు అవకాశం కల్గినందుకై వారిని హృదయపూర్వకంగా అభినందిస్తూ నా పుస్తకాల నాదరించి వెలుగులోనికి తెచ్చిన అనుభవానికై వారికి దేవుడు తోడై యుండాలని నా ప్రార్ధన.

రెండవ ప్రముఖ వ్యక్తి డాక్టరు మాధురీ శంకర్ గారి పుస్తకము ప్రభోధ పుస్తక శాలలో గుర్తించి నా హృదయం గొప్పగా ఆశాభావాలు నింపుకోగా ఫోను పరిచయం ద్వారా ఆప్యాయత అనురాగాలు పెంచుకోగా విలువైన ఆణిముత్యాల వంటి మాటలు మంచి మాటలమూట అందించిన నా ప్రియ కుమార్తెకు కృతజ్ఞతలు దీవెనలు. నాయీ పుస్తక రచనలు ఒక భాగము కాగా ప్రోత్సాహాన్ని గుర్తింపును పబ్లిసిటీగా www.uecf.net ద్వారా బయట ప్రపంచం గుర్తించే స్థాయిని చేర్చిన పిల్లి జాషువా ఫణిగారు, అమూల్య సలహాలు నందించే పిల్లి శ్యాంగారు నాకు ప్రభువు యిచ్చిన ప్రియ కుమారులు. వారికి నా నిండు కృతజ్ఞతలు.

అమెరికాలో నా మారుమూల గది కిటికీలో నుండి విశ్వాన్ని చూస్తున్నానని ప్రశంసించే నా ప్రియ చదువరులు, సన్నిహితులు, స్వకీయులు, స్నేహితులు సెల్‌ఫోను ప్రార్థనా బృందానికి వందనాలు.

యీ సాక్ష్యాల సేకరణ ద్వారా నా పుస్తకంలో బంధించిన సాక్షులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు. 1. నా చిన్న కుమారుడు డాక్టరు శ్యామ్‌కిరణ్ సతీమణి డాక్టర్ లెస్లీలను ప్రత్యేకంగా ప్రభువు వారిని దీవించిన ఫలితంగా పుస్తక ప్రచురణకై ఆర్ధిక సహాయమందించగా 2. నా కుమార్తె డాక్టరు బ్యూలా భర్త గారైన డాక్టరు

హేమంత్ కుటుంబము గతం నుండి నేటివరకు ప్రతి పుస్తక ప్రచురణలో వారి ఆప్యాయత, ఆర్థిక బలం నిండుగా అందించారు. 3. నా కోడలు కవితారవి గుర్తింపు ప్రేమ ప్రోత్సాహాలు యివన్నీ నాకెంతో ఆనందోత్సాహాలందించిన రీతిని బట్టి వారికి కృతజ్ఞతలు ఆశీస్సులందిస్తున్నాను. నాతో జీవితాన్ని పంచుకొన్న నా భర్త గారు సుందరరావు గారికి నా వందనాలు, పుస్తకము డి.టి.పి. చేయుటలో తప్పొప్పులు సరిచేయుటలో అవిరామ కృషితో ప్రేమించిన నా అభిమాన విద్యార్థిని, విశ్వాసి ముస్లిమ్ కాన్వర్ట్ ఎవాంజిలిన్ (మస్తాన్‌బీ) గార్కి, ప్రచురణకై సహకరించిన వీరిద్దరికి నా కృతజ్ఞతలు. ఆశీస్సులందిస్తున్నాను.

పుస్తకంలో సాక్షుల పరిచయంతో మరికొన్ని విశేషాలందించగలను. మనమంతా ఆశీర్వాదానికి, నీతికి, నిత్యజీవానికి, నిబంధనకు, పరలోక రాజ్యమునకు వరసులము. ప్రభు దీవెన మనకందరకు నిత్యము లభించాలని ఆకాంక్షతో ప్రార్థిస్తూ......

సదా మీ సేవలో సోదరి గ్రేస్ విజయ.

# భూదిగంత విశ్వాసుల సాక్ష్యాల సుమమాలలోని పుష్పాల పరిచయం

ప్రభుని స్తుతించి కీర్తించుటకు నా చిన్న జీవితం చాలదు. ఆయన ఎందరో జీవితాలకు వెలుగై మార్గమై యుండి అద్భుతంగా వారిని దర్శించి, స్వయంగా మాట్లాడి జీవితాలు మార్చి క్రీస్తు సాక్షులుగా నిలుపురీతి నన్ను ఆశ్చర్య చకితురాల్నిగా చేసి నా జీవితాన్ని మార్చింది. ఎందరో జీవితాలు క్రీస్తును నమ్మి సేవలో లీనమగుట పరమానందం కల్గించింది.

నా యీ దీనపరిచర్యలో ఎంతోగొప్ప విశ్వాసం గల సాక్షుల పరిచయాలు, మ్యాగజైన్ సంపాదకులు, పుస్తక సంపాదకులు నన్ను మన్నించి నాయీ సేకరణను గుర్తించగలరని ఆశిస్తూ కృతజ్ఞతలు తెల్పుచున్నాను. ప్రభువు అందరినీ నిత్యత్వానికి నడిపించును గాక ఆమెన్.


**1. వేణు** 1

శ్రీ వేణుగారు ప్రభుని ఎరుగని హిందూ కుటుంబములో జన్మించారు. సత్యాన్వేషణలో క్రీస్తే సత్యం, జీవం, మార్గమని గ్రహించి క్రీస్తును నమ్మి ఆయన సేవలో క్రీస్తే నిజదేవుడని ప్రకటిస్తున్నారు.

**2. రాశ్మిప్రభాకర్** 8

యెహోవా నా కాపరి నాకు యేమీ కలుగదు. లేమి కూడా కలుగదని రాశ్మి తెల్పింది. అసహాయ స్థితిలో తెలియని దేవుని కోసం అలమటించిన ఫలితంగా "అమ్మా, నేనే నీ మంచి కాపరిని అని దుడ్డుకర్రతో ప్రత్యక్షమై ఆమెకు రక్షకుడు ప్రభువుగా నిలిచాడు. యుట్యూబు ద్వారానే సేకరించాను.

**3. పాల్ రాజు** 13

పాల్‌రాజు మధిర గారి సాక్ష్యము: లంబాడీ జాతినుండి గొప్పసేవకునిగా అంచెలంచెలుగా అద్భుతాల ద్వారా ప్రభువు దర్శించారు. ఆమె భార్య బలహీనత ద్వారా ప్రభువును నమ్మి గొప్ప ఆశ్చర్య కార్యాలను చవిచూచారు. ఎన్నికలేని వారిని జ్ఞాపకముంచుకొని ఎత్తైన స్థలములో నిలబెట్టి రాజులుగా యాజకులుగా చేయగలరని నేర్పించ గలరు.

**4. సంగీత్‌జైన్** 21

ప్రమాదంలో గాయపడి జారెడు కుర్చీకి పరిమితమయిన సంగీత తన స్థితి గతి మార్చిన క్రీస్తును కీర్తిస్తుంది. క్రీస్తు విశ్వాసి సాక్ష్యము ప్రార్థన ప్రేమ ఆ కుటుంబాన్ని క్రీస్తును

వెంబడించే ధన్యత నిచ్చాయి. నిజదేవుని కనుగొని సాక్షిగా పోటీలో విజేతగా నిలిచి అనేక దేశాలలో సాక్ష్యమిస్తున్న యువతి జీవితం ఆదర్శమై ఎందరినో క్రీస్తు చెంతకు నడిపిస్తుంది.

**5. నాగరాజన్** 29

నాగరాజన్ హిందువుగా జన్మించి స్నేహితుని భక్తి సహనము, సుగుణాలన్నీ గ్రహించి అతని నమ్మకాన్ని తెలిసుకొని ప్రభుని గూర్చి తెలిసుకోవాలని ఆశించాడు. స్నేహితునితో చర్చికి వెళ్ళాడు. ఆ వాక్యంచే ప్రభువు సంధించగా క్రీస్తు అనుచరుడై క్రీస్తు ఔనత్యాన్ని జీవితాన్ని అనుకరించుటలో ఆసక్తి గలసాక్షి.

**6. శ్రీమతి భారతి** 31

హిందూ ఆచారాల నుండి విడిపించబడి క్రీస్తును వెంబడించు ధన్యత పొందింది. అనారోగ్యం కేవలము దుష్ట శక్తుల ప్రభావ ఫలితమని గ్రహించి ప్రార్ధన ద్వారా విడుదల పొందిన సాక్ష్యము అన్యులలో కనువిప్పు కల్గిస్తుంది.

**7. సుధీర్** 37

సుధీర్ గారు హిందూ మతం నుండి క్రీస్తును నమ్మిన విశ్వాసి. భార్యా, మామ గారు కూడా విశ్వాసులే. అమెరికా ప్రవేశము గొప్ప ధన్యతగా భావిస్తారు. టెక్సాస్‌లో జీవిస్తూ క్రీస్తు సాక్షిగా నుంటున్నారు. అనేక యువకులకు క్రీస్తును వెంబడించుటలో మేలుందని వీరి సాక్ష్యం నేర్పిస్తుంది.

నా స్నేహితులు (ఉదయలక్ష్మి) ఎలిజబెత్ గారి ద్వారా పరిచయమయిన సుధీర్ గారు మంచి విశ్వాసి. సుధీర్ ఇ మెయిల్ : sudhir.kavuri@directenergy.com

**8. ఎలిజబెత్ (ఉదయలక్ష్మి)** 41

ఎలిజబెత్ గారు గతంలో ఉదయలక్ష్మిగా హిందూ సాంప్రదాయాలతో చాలాకాలం గడిపారు. యేసన్న గారి భక్తి ప్రభావం ఆమెతల్లి ద్వారా ఆమెను తాకింది. కుటుంబమంతా ఆయన సేవచేయు ధన్యత పొందారు. కన్నీటిలోయలో కష్టాల నిశిలో కీర్తించిపాడు ధన్యత పొందారు.

ఆరాధన టి.విలో ప్రసంగీకులు ప్రసంగ వరం గల ఘనురాలు నా పుస్తకాల అభిమాని. ఆమెరికాలో న్యూ జెర్సీలో www.uecf.net వీడియోలలో ఆమె ప్రసంగం దాచబడింది. స్వయంగా నేను పరిచయం చేసుకొని అమెరికాలో ఎందరిలో పరిచయం చేయగల్గాను. రావె సంఘం ప్రార్ధనా సెల్‌లో నేడు వారానికొకసారి ప్రసంగిస్తూ మాతో సన్నిహితంగా వుంటారు. వీరి సేవలు ప్రశంసనీయాలు. ఫోన్ : యు.ఎస్.ఏ 443-320-0585

**9. ఆనంద్ మహదేవన్** 48

ఆనంద్ మహదేవన్ సిక్కు విశ్వాసుల వెబ్‌సైట్ (www.his prayer house.org) ద్వారా పొందిన సాక్ష్యము ఆనంద్ మహదేవన్ మద్రాసు నివాసి. విద్యావంతుడు. స్నేహితుని ద్వారా సువార్త నందుకొని రెండంచుల ఖడ్గమైన వాక్య ప్రభావంతో క్రీస్తును స్వీకరించాడు. క్రీస్తే మంచి రక్షకుడు స్నేహితుడని ఆనందించే ఆనంద్ సాక్ష్యము హృదయాన్ని తాకి మనలను ఆనందింపజేస్తుంది.

**10. శ్రీమతి సులోచనాప్రకాష్** 52

హైదరాబాదు నివాసి. కుమార్తె లీనా కుటుంబం అమెరికాలో స్థిరపడినందున అమెరికాలో నుండగా రావె సంఘం వారికి ప్రార్ధన అవసరత ఉందని స్వరం ద్వారా సెల్‌ఫోను ప్రార్ధనలు గూర్చి దేవునిచే బోధింపబడి ఆరంభించిన విలువైన విజ్ఞాపన కేంద్రము అధినేతలలో ఒకరు.

**మేరీస్ పట్టాభిగారు, బడారు క్రిస్టోఫర్**

(క్రిష్టొఫర్ గారు) వారి సతీమణి పెర్సిస్ గారు అధినేతలుగా నేడు దిగ్విజయంగా కొనసాగే ప్రార్ధనా బృందంలో నేను ఒక సభ్యురాలిగా నున్నందున దేవుని స్తుతిస్తున్నాను. సిస్టరు సులోచనా గారు నాకత్యంత సన్నిహితులు. వారు యవ్వనంలో భర్తను కోల్పోయి, ఎందరో భక్తుల ప్రార్ధనలు, ప్రవచనాలు నడిపింపులో దిగ్విజయంగా విశ్వాసయాత్ర కొనసాగిస్తూ మంచి ఉద్యోగాన్ని వదిలి దైవసేవలో కొనసాగుట ఆశ్చర్యము. వీరి పరిచర్యలు తెలుసుకొనుట చాలా ఆశీర్వాదకరము. సులోచనా గారి ఫోను :-9640817935, యు.ఎస్. ఎ సెల్: 973-246-3098

**11. రిక్‌వారెన్** 63

క్రైస్తవ విశ్వాసిలో అనుభవాలు శిఖరానుభవాలు తప్పవు. ఆయన భార్య కే గారు కేన్సర్ రోగిగా నుండి ప్రభుసేవచేసారు. దేవుడు అద్భుత స్వస్థతనిచ్చారు. ఆయన రచించిన (Purpose driven Life) ద్వారా ఎన్నో వేల డాలర్లు సొమ్ము సేవకై వాడుచున్న త్యాగశీలి.

**12. రఘు** 66

నిజ దేవుడెవరు? యీ అన్వేషణలో రఘు అతని చెల్లి స్నేహితురాలు క్రీస్తు విశ్వాసిగా ఆమె క్రీస్తు ప్రబోధాల ప్రభావంతో మంచి సుమాత్రికను సాక్షిగా జీవించిన రీతి ద్వారా ప్రభావితైయ్యాడు. క్రీస్తు సజీవుడని సాక్షిగా నిలిచాడు.

**13. శ్రీ ముక్త్యాల వెంకటేశ్వరరావు** 69

ముక్త్యాల వెంకటేశ్వరరావు కాకినాడ. గత తరంలోని వాడే గాని సత్యాన్వేషణలో దిట్ట. ఎన్నో పురాణ గాథలు, ఖురాన్, బైబీలు క్షుణ్ణంగా తరచి చదివి బైబీలు ఎందువల్ల గొప్పశక్తిగల ప్రతిభతో నిండిన గ్రంథమైనదో వివరించి క్రీస్తును ప్రేమించిన గొప్పసాక్షి.

**14. అనుభవానంద శ్రీ కేశవశర్మ** 76

దేవునికి పక్షపాతం లేదు. అందరికి ప్రభువని క్రీస్తును నమ్మి చాటిచెప్పారు. స్నేహితుని ద్వారా క్రీస్తులో సన్నిహిత సంబంధాలేర్పరచుకొని ఆత్మశాంతిని పొందనన్నాడు.

**15. పాస్టరు ఎస్.జేమ్స్** 79

నరకమన్నది అగ్నిలోకి లాగినట్లు రక్షించు భారము ప్రతి క్రైస్తవ విశ్వాసి అవశ్యకత. ఆత్మ జాలరిగా నుంటే శ్రమ ఓర్పు కావాలని జేమ్స్ పాస్టరు గారి స్వీయ సాక్ష్యము. ఆత్మీయ జీవితంలో సాక్షిగా నుండు భారాన్నిస్తుంది.

**16. శ్రీమతి బస్వ మణెమ్మ** 83

శ్రీమతి బస్వమణిమ్మ మానవుడు శ్రమలు పొందకపోతే దైవమానవుడెట్లు కాగలడు? శ్రమలే హారంగా ధరించాలని దేవదాసు అయ్యగారి బోధనతో సత్యము మణిమ్మ గారి కన్నీటి గాథ బోధిస్తుంది. యోసేబు జైలు జీవితంలో దేవుని హస్తమున్నట్లు మణిమ్మ గారి జైలు పరిచర్య నేరస్తురాలిగా గడిపిన జీవితము ఆధారంగా చేసిన వైనం కన్నీళ్ళు తెప్పిస్తుంది. చిన్నగీత ప్రక్క పెద్దగీత గీస్తే ఆ గీత చిన్నదయినట్లే నాజీవితంలో శ్రమలు ఆమె భరించిన బాధల ముందు అతి చిన్నవైపోయి ఆహా! సామాన్యమైనదా! సత్‌క్రైస్తవునిగా జీవించుట! అని బోధించగలదు.

నా పుస్తకాలలో సాక్ష్యాలు మా అన్నయ్య ఇంజనీరు సుధాకర్‌గారు పాస్టరు జోయ్ గారి కందించగా, ఆమె నన్ను స్వయంగా చూడనాశించి తాను సేకరించి నాకందించి నన్ను ప్రశంసించి ప్రోత్సహించగా అందుకొన్న 15 సాక్ష్యాలలో ప్రముఖ సాక్ష్యమిదే. జోయ్ గార్కి మణిమ్మగార్కి నా కృతజ్ఞతలు. సెల్ : 9505358264

**17. నిషా** 103

కంప్యూటరులో 'యు' ట్యూబు ద్వారా సేకరించిన అద్భుత సాక్ష్యంలో నిజదేవుని అన్వేషిగా మరపురాని మరువలేని అనుభవాల ద్వారా చివరకు క్రీస్తు శక్తిని ఆశ్రయించి గొప్ప సాక్షిగా నేడు భర్తతో ఆశ్చర్యకార్యాలు జరిగించే సేవొన సాగిస్తుంది.

**18. డగ్లస్ బ్లాక్** 109

నేటితరంలో నిరాశలో నున్న వారికి ఆశాదీపం. ఒంటరితనం, విస్మృహలతో

బాధపడేవారికి విలువైన మెళకువలు స్వానుభవంతో అందించారు. తప్పక శ్రద్ధతో చదివి తీరాలి. ప్రభువే దీనులకు అండ అని గ్రహించాలి.

**19. నజీర్ సిద్ధిఖీ** 117

నజీల్ సిద్ధిఖీ గారు భయంకర రోగం నుండి అద్భుత స్వస్థత ద్వారా క్రీస్తును కనుగొన్నారు. జోయ్ పాస్టరమ్మ గారు అందించిన ఈ సాక్ష్యం చాలా మంది జీవితాల్లో గొప్ప మేల్కొలుపు కాగలదు. www.wisdommistries.org అమెరికాలో గొప్ప పరిచర్య చేస్తూ ప్రభుని ఘనపర్చుచున్నారు.

**20. యేసు. విశ్రాంతమ్మ** 121

విశ్రాంతమ్మ గారి సాక్ష్యము మాస పత్రిక ద్వారా సేకరించాను. పాస్టరు గారి విశ్వాస పూరిత ప్రార్థనల ద్వారా శ్రమలో విజయాన్ని పొంది, విశ్వాసంతో స్థిరపడ్డారు.

**21. ఇవా, సుశీల రఘునాథన్** 123

సుశీలా రఘునాధన్ కేరళ ప్రాంతంకు చెందిన వారు. విశ్రాంతినిచ్చే క్రీస్తు మాటలు చదివి విశ్వాసము అంకురించగా అద్భుత అనుభవాలు పొందిన సాక్ష్యము. క్రీస్తు అందరికీ ప్రభువని తెల్పుచున్నది. మాసపత్రిక నుండి సేకరణ.

**22. బిషప్ గంటా జాన్‌బెంటన్** 128

చిన్న వయస్సులో గొప్పరీతిగా దేవుని సేవచేసారు. అకాలమరణం ద్వారా చిరస్మరణీయులయ్యారు.

**23. సామవేదం ఎలిషాగారు** 132

ఎలిషాసోదరిగారు సాక్షము వేదం వంశంలో క్రీస్తు విశ్వాసులుగా నిలిచారని ఆనందం కల్గిస్తుంది.

**24. వి.జె. పట్నాయక్** 137

హిందూ సాంప్రాదాయాలలో నుండి క్రీస్తును నమ్మినందున వారంతా శ్రమల పాలైనను ఆనందంలో క్రీస్తును వెంబడించారు.

**25. కృపమ్మ** 139

వ్యవసాయం చేసిన కుటుంబంలో సామాన్య జీవితం జీవించి క్రీస్తును నమ్మి కష్టాలు భరించి ఆత్మజాలరిగా నిలిచారు.

**26. పి. యోబు** 144

గంటా పీటరుసింగు అన్నయ్య సహవాసంలో అద్భుత స్వస్థత పొందాడు. వీరి కుటుంబముల వారు మంచి సాక్షులు.

**27. నూకల సత్యన్నారాయణ** 148

శ్రీ నూకల సత్యన్నారాయణగారు బట్టల వ్యాపరిగా బందరులో జీవించారు. వ్యాపారరిత్యా హైనీ మిస్సమ్మ మిషనరీ సాక్షి జీవితం చేత ప్రభావితులై క్రీస్తును రక్షకునిగా అంగీకరించి దైవసేవ చేసున్నారు.

**28. రూబెన్ టెల్లిస్** 151

కేన్సరు వ్యాధిగల

**29. పొట్టి రాధమ్మ పిళ్లై** 154

చదువులేని స్థితిలో పూజలుచేసే కుటుంబంలో జన్మించగా ఆమె భర్తకు ప్రభువు కలలో కన్పించి కుమారునిస్తానని వాగ్దానమిచ్చారు. ఆ తర్వాత అంతా క్రీస్తును నమ్మారు.

**30. సువర్ణరాజు** 156

సువర్ణరాజు గారి సాక్ష్యములో హిందువుగా నుండి క్రైస్తవులను హీనంగా చూచేవాడు. ముందుగా అన్నయ్య అస్వస్థతతో ప్రక్కింటి క్రైస్తవులు ప్రార్ధన చేయగా క్రీస్తుద్వారా స్వస్థత లభించింది. క్రీస్తును నమ్మి సేవపిలుపు నందుకొని ప్రభు పరిచర్యలో నున్నారు.

**31. అగస్టీన్ సోరిన్** 158

అగస్టీన్ సోరిన్ నామకార్ధ క్రైస్తవుడే. విశ్వాసం గట్టిగా చేపట్టుకొవాలనే మాట సవాలుగా నిలిచింది. యవనస్తుల స్నేహంతో క్రీస్తును విశ్వసించాడు.

**32. చరిత్ర సృష్టించిన చిన్నారి 57 పైసలు** 160

చరిత్ర సృష్టించిన చిన్నారి పేదబాలిక కానుక తనతోటి సండేస్కూలు పిల్లలకు హాలు నిర్మాణానికై వాడమని తెల్పి 57 సెంట్లు మిగిల్చి మరణించింది. నేటికిని ఆమె చిత్రపటము ఫిలడల్ఫియాలో అమెరికాలో నిలిచి ఎందరినో ప్రభావితం చేస్తుంది.

**33. షాన్ పోలాక్ స్కాటిన్** 163

షాన్ సామన్య కుటుంబంలో జన్మించి ప్రపంచం గుర్తించే స్థాయికి చేరాడు. క్రికెట్ అనే తలాంతును ప్రభువు మహిమార్ధం వాడాడు. అన్ని రంగాల్లో దేవునికి సమీపంగా ఉండాలని నేర్పించారు.

**34. డా॥ జయసింగ్** 166

జయసింగ్ గారు వృత్తిరీత్యా డాక్టరుగారైనను దైవపరిచర్య ఘనంగా కొనసాగించారు. నామకార్ధ జీవితంనకు స్వస్థిచెప్పి నిస్వార్ధ సేవచేసి ఎల్.ఇ.ఎఫ్. పరిచర్యలలో మంచి పేరు చిరస్మరణీయంగా మిగిల్చిన దైవజనుడు.

**35. డా॥ జోబ్** 173

డాక్టరు జోబుగారు ప్రభువు కొరకు ఫలించిన కొమ్మగా నిలిచి అభాగ్యులెందరికో అండగా నిలిచారు. వీరిపరిచర్యా ఫలితాలలో ముగ్గరి జీవిత గాధలు హృదయాన్ని కదిలించి కంటినీరు తెప్పిస్తుంది. వారంతా ప్రభుని ప్రియమైన బిడ్డలు.

**36. విజయ సాగర్** 182

విజయసాగర్ గారు హిందూ కుటుంబంలో జన్మించారు. కృపమ్మగారి బోధలకు ప్రభావితుడై క్రీస్తు ఎవరు? అనే ఆశతో వివరాలు తెలుసుకొని క్రీస్తును నమ్ముట మాత్రమేకాదు సేవచేయు భారం కల్గి వేదాంత విద్య స్వీకరించి గణనీయ సేవలు చేస్తూ ప్రభుని మహిమపర్చు ధన్యత గవాడయ్యాడు.

**37. జీవిత సంగ్రహము** 183

రాబర్ట్ ఏసన్ యవ్వనునిగా ఎన్నో దురభ్యాసాలతో వ్యర్ధజీవితాన్ని గడిపేవాడు. ప్రశాంతతతో రక్షణ స్థిరతతో చెప్ప శక్యము కాని శాంతితో ప్రభువు అతనిని స్వీకరించారు. తన వ్యాధిగ్రస్తులను, పేదవారి గృహలలో ప్రార్ధనా సమావేశాలు ఏర్పాటు చేసేవారు.

**38. డా॥ లిలియన్ స్టాన్లీ** 192

లిలియన్ స్టేన్లీ గార్ల అద్భుతమైన సేవా పిలుపు వారి బాల్యము, ప్రభువు సన్నిధిలో ఆత్మీయంగా ఎదిగి విద్యావంతులై గొప్ప ఉద్యోగాల ద్వారా సేవచేసారు. ప్రభువు ప్రేమ బలవంతం చేయగా సంపూర్ణ సేవలో గొప్పసేవ చేయు వీరిసాక్ష్యం ద్వారా మనప్రాధాన్యత లెన్నుకోవాలని నేర్పించగలరు.క్యాథలిక్ సన్‌గా చేరి నను వాక్యం ద్వారా వాస్తవాన్ని గ్రహించిన విశ్వాసి.

**39. జాన్‌రెడ్డి** 198

హిందువుగా జన్మించాడు. సి.బి.యం. ఆస్పత్రిలో నర్సుల సిబ్బంది ద్వారా వారి హెచ్చరికాలు ప్రభువు శక్తిని గూర్చి సాక్ష్యమిచ్చుటను బట్టి అనేకులు ప్రభువు ను అంగీకరించారు. వారిలో నేను నా కుటుంబము ఒకరిగా నుండే ధన్యత లభించిందని తెల్పాడు.

అద్భుతంగా రక్షింపబడిన జాన్ క్రీస్తు సేవలో ముందడుగు వేస్తూ దేవుని మహిమ పర్చుచున్నాడు. వారి స్వకీయుల రక్షణకు తాను ప్రార్థించి పొందుట విశేషము.

**40. సయ్యద్‌బాషా** 200

"క్రీస్తు విశ్వాసుల పరిచయము వారి ప్రార్థన ద్వారా ముస్లిము మతంనుండి క్రీస్తే రక్షకుడని నమ్మి, క్రీస్తు రక్తంలో గల శక్తిని ఆశ్రయించాను. ప్రభువు మాట్లాడే దేవుడని గ్రహించి స్తుతించి, ఆయన సాక్షిగా అనేకుల రక్షణకై ప్రార్థిస్తూ సేవలో ఆనందిస్తున్నాను" అని తెల్పి బైబీలు కాలేజీ నిర్వహిస్తు గొప్ప సాక్షిసాక్ష్యము.

**41. మమతాసానిరాజు, సామ్యూల్** 203

శ్రమలలో క్రీస్తు ఆదరణ పొందిన మమతకు తరగతిలో స్నేహితుల ద్వారా క్రీస్తు ప్రేమను కనుగొన్నది. రుచిచూచి క్రీస్తు ప్రేమలో గొప్ప ఔనత్యాన్ని గ్రహించి సాక్షిగా జీవిస్తుంది.

**42. ఫర్మింధర్** 206

సోదరి భయంకర వ్యాధికి కారణము చీకటిశక్తుల ప్రభావమని తెలుసుకొని భక్తుల శక్తిగల ప్రార్థనల ద్వారా కుటుంబమంతా ఆశ్చర్యంగా రక్షణ స్వీకరించిన వివరాలు చాలా అద్భుతాలు

**43. లెన్ని** 212

క్రీస్తు అందరికీ ప్రభువు అడిగిన వారికిస్తాడు. వెదికే వారికి లభ్యం కాగలడు. ఆయన దర్శనము లెన్నిని మార్చింది. ప్రార్థించు, నిరీక్షించి చింతవద్దు అనే సందేశం ఉత్తేజాన్నిచ్చి భయంకర ప్రమాదస్థితిలో అద్భుత స్వస్థతా వివరాలు చదివి తెలుసుకోగలము.

**44. లిల్లీ** 217

ఒక మెడికల్ నర్స్, జీవితము ప్రభువు తాకిడితో అనేక రోగులకు ఆదరణనిచ్చే తల్లిగా మార్చింది ఒకపాట ఆమెకు స్ఫూర్తినిచ్చింది. ఆమె గొప్ప అనుభవం ఆదర్శనీయం.

**45. సునీల్‌రానె** 220

విగ్రహారాధనతో జీవితం విలువైనదని నమ్మాడు. అనేక మత గ్రంథాలు చదివాడు. రెండంచుల ఖడ్గంగా హృదయంలో దూసుకు పోయిన బైబీలు వాక్యాలు అతని జీవితాన్ని ప్రభావితం చేసి క్రీస్తే దేవుడని నోటితో సాక్ష్యమిస్తున్నాడు.

**46. శారీన్ శారిఫి** 223

మహమద్దీయ మతంలో నుండి క్రీస్తే మార్గమని తెలుసుకొన్నది. తోటి విశ్వాసుల పరిచయం వారి నడిపింపుతో విశ్వాసము లోతుల్లో నడుస్తున్నది. క్రీస్తులోనే ఆనందం అని చాటి చెప్పుచున్నది.

**47. జేమ్స్ జగ్‌జీత్‌సింగ్** 225

సిక్కుమతస్తుడిగా సత్యము కొరకై అన్వేషణలో క్రీస్తును కనుగోన్నాడు. స్నేహితుని సాక్షం ప్రోత్సాహంతో క్రొత్త జీవితంలో శాంతి పొందాడు.

**48. సుఖదేవ్‌సింగ్** 229

హిందూ మతాచారాలలో మునిగి జీవిస్తున్నప్పుడు ఒకమ్మాయి పరిచయం ప్రేమగా మారింది. ఆ అమ్మాయి క్రైస్తవ విశ్వాసి. నేను ప్రభువును నమ్మితేనే ప్రేమ ఫలిస్తుందని చర్చికి ఆహ్వానించగా క్రీస్తు వాక్యం ద్వారా రక్షింపబడ్డాడు. అతని నాన్న గారు చెల్లి కూడా క్రీస్తు శక్తిని నమ్మారు.

జైలు జీవితం నుండి జీవముగల యేసును వెంబడించిన ధన్యత పొందాడు. సిక్కు మంతం నుండి జీవం గల క్రీస్తు ప్రేమను కనుక్కొని సాక్షిగా నున్నారు.

**49. డా॥ శ్రీనివాస భట్టాచార్య** 232

పూజారుల వంశంలో జన్మించాడు. గొప్ప విద్యావంతుడయ్యాడు. ప్రభు దర్శనం పొందాడు. మనకు దేవుడిచ్చిన తలాంతులతో దేవుని సేవించాలని అతని సాక్ష్యము ద్వారా నేర్చుకోగలము.

**50. ఇమామ్ బక్స్‌చావా** 242

ముస్లిం జాతినుండి నిజరక్షకుడు యేసేనని గ్రహించి నమ్మకంలో నున్నాడు. నమ్మిన భక్తిని దాచగలమా? ప్రతి చోట సాక్షిగా నుండుటకు అనేక ప్రశ్నలకు జవాబులను క్రీస్తులో పొందాడు. అద్భుత సాక్ష్యము నమ్మిన వారికి అద్భుత దీవెన లభిస్తుంది.

**51. మనోజ్‌కుమార్ చోప్రా** 251

సంసోను వంటి బలముతో దేవుడు దీవించిన మనోజ్‌కుమార్ దేవునిని అడిగిపొందిన అద్భుత సాక్ష్యము ఆశ్చర్యపర్చగలదు. అమెరికా న్యూజెర్సీలో యు.ఇ.సి.ఏఫ్ సంఘములోసాక్ష్యము, ప్రదర్శన నేను స్వయంగా చూచి అద్భుత రీతిగా దేవుని స్తుతించాను. యేసు రక్షకుడని ప్రపంచమంతి పర్యటిస్తూ యిస్తున్న సాక్ష్యము అందరినీ అలరిస్తుంది.

**52. వందనాఖన్నా** 255

బాల్యం నుండి భక్తి పారవశ్యంలో నుండగా క్రీస్తు సిలువ దర్శనం ద్వారా క్రీస్తును నమ్మి వేంబడిస్తుంది.

**53. వీరాంజనేయులు** 257

హిందూ కుటుంబంలో భయంకర చాదస్తాల మధ్య సజీవసమాధి అయ్యిన తాత జీవితం.

క్రీస్తును నమ్మినందున వెలివేయబడి పొందిన శ్రమలలో క్రీస్తందించిన ఆదరణ, క్రీస్తులో గల ప్రేత్యేకత చాలా ఆసక్తికరమైనవి.

**54. సహేనా** 259

సాంప్రదాయాలు గల అగ్రకులంలో జన్మించింది. క్రీస్తు కొరకు పనిచేయు ఫిల్మ్‌లో పనిచేసేది. ఆమె గొంతు డబ్బింగు చేయు సమయంలో క్రీస్తు దర్శించారు. క్రీస్తును నమ్మింది గానీ స్వకీయులంతా నమ్మాలని ప్రార్థన కోరుచున్నది.

**55. సరస్వతి** 261

యాజకుల కుటుంబంలో జన్మించింది. మత్తుమందులకు బానిసయ్యింది. తల్లి దండ్రులను మోసం చేసింది. పుణ్యక్షేత్రాలు దర్శించే దారిలో క్రీస్తు భక్తుని కలిసి వారి సందేశాల ద్వారా క్రీస్తును వెంబడించింది. ప్రసంగాలు, సంఘ సహవాసం ఆమెను ఆత్మీయంగా బలపర్చాయి.

**56. నవజీత్‌కౌర్** 264

సిక్కుమతాచారాలలో జీవించాను. తల్లిదండ్రుల ఆరోగ్యం క్షిణించింది. ఆస్తి పోయింది. అమ్మమ్మ సలహా ద్వారా క్రైస్తవ ఉజ్జీవ సభలకు వెళ్ళాము. కన్నీరంతా తుడిచి రమ్మని ఆహ్వానించే క్రీస్తును ఆశ్రయించి క్రీస్తు అనుచరులమై ప్రభుప్రేమలో సాగిపోవుచున్నాము. హల్లెలూయ

**57. డా॥ దేవసహయం దండల** 269

డాక్టరు దేవసహాయం గారి స్వీయ సాక్ష్యంలో వీరి దైవపిలుపుంది. భక్తిగల తల్లిదండ్రల పెంపకంలో నేడు విలువైన సేవలందించు భాగ్యం పొందారు. ఏడుమంది కొడుకులను కన్న తల్లి ధన్యురాలు. వీరిని అభినందిస్తూ వీరిసేవ ఘనంగా కొనసాగాలని నా ప్రార్థన.

**58. దైవప్రసాద్** 268

దైవప్రసాద్ గారి సాక్ష్యాన్ని స్పందన నవంబరు మాసపత్రిక నుండి సేకరించాను. హైందవ కుటుంబంలో జన్మించాడు. నిజమైన శాంతికై అన్వేషించాడు. నాకు కనబడుము, మాట్లాడుము అనే క్లుప్త ప్రార్థన ఆయన జీవితాన్ని మార్చింది. కలలో సిలువ దర్శనాన్ని చూచాడు. నిజమైన శాంతిని పొందాలంటే క్రీస్తును స్వీకరించాలనియు అందరూ నిత్యజీవ వారసులు కావాలని ఆయన ఆకాంక్ష.

# నా జీవితంలో క్రీస్తు పూర్వం - క్రీస్తు శకం

**వేణు**, తణుకు

***Praise The Lord***



"నన్ను వెదకని వారిక నేను దొరికితిని" (యెషయా 65:1) అన్న దేవుని సత్యమైన జీవము గల దేవుని వాక్యమునకు నేను సజీవసాక్షిని. సంప్రదాయ హైందవధర్మం పట్ల ఆసక్తి గల కుటుంబంలో జన్మించాను. దుర్భర దారిద్ర్యం, ఆకలి దప్పులు, కుటుంబ సమస్యలు, అప్పుల బాధలు ఇవి మా ఆస్తి. మేము పూజించే దైవాలు తప్పకుండా మాకు ఒక మంచిరోజు ఇస్తాయి అనే ప్రగాఢ విశ్వాసం ఉండేది. బాల్యం నుండి భారతదేశంలో అత్యంత ప్రాచీనమైన సంస్కృత భాషను అభ్యసించడం వల్ల వివిధ దేవతా స్తోత్రములు పఠించడం నాకు చాలా ఇష్టంగా ఉండేది. మా రెండవ అక్క వివాహమయ్యాక క్రీస్తు ప్రభువును తన స్వంత రక్షకునిగా అంగీకరించి మా కొరకు ప్రార్థించి మమ్మల్ని యేసు క్రీస్తు మార్గంలో నడువ వలసిందిగా చెబుతూ ఉండేది. మా అమ్మగారు అంతా ఒక్కటేనని అందరూ సమానమేనని తలంచేవారు. నేను కూడా అలాగే భావించేవాడిని.

నేను పదిహేను సంవత్సరాల వయస్సుకు చేరుకునేసరికి నా కుటుంబ పరిస్థితి పూర్తిగా చితికిపోయింది. మా అమ్మగారు అనేక విధాలైన శాంతులు చేయిస్తూ ఎలాగైనా కుటుంబ పరిస్థితిని మెరుగుపర్చుకోవాలని ప్రాముఖ్యంగా నా భవిష్యత్తు గురించి రకరకాల పూజలు, దానాలు నాచేత చేయిస్తూ ఉండేవారు. నిజంగా దేవుడనే వాడే ఉంటే మమ్మల్ని ఎందుకు ఇలాంటి పరిస్థితుల్లో విడిచిపెట్టేవాడు. అని తరచూ బాధపడుతూ ఉండేవాడ్ని. రోజురోజుకు చేజారినా పరిస్థితులు, ఆకలిబాధలు, ఆర్థిక ఇబ్బందులు, ఒంటరితనం నన్ను చెప్పలేనంత నిరాశ నిస్పృహలకు గురిచేసాయి. ఇక నా జీవితం ఇంతే, అద్భుతమైన తెలివితేటలు గల విద్యార్థినని, చదువుకుంటే ఒక ఉన్నత స్థానాన్ని అధిరోహించగలనని నా అధ్యాపకులు నిత్యం ప్రోత్సహిస్తున్నప్పటికీ ఏ విధమైన ఆర్థిక సౌకర్యాలు లేక చదువు ముందుకు కొనసాగించలేక పోయాను. నేను బ్రతకడం వ్యర్థం, ఇక నేను నా జీవితంలో సంతోషాన్ని చూడలేను అనే నిర్ణయానికి వచ్చి తీవ్ర మానసిక

సంఘర్షణను భరించలేక చనిపోదామనే నిర్ణయం కూడా చేసుకున్నాను. కాని నేను ఎరుగని ఏదో అద్భుతమైన అదృశ్య శక్తి మరణపుటంచు వరకు అడుగులు వేసిన నన్ను ఒక్కసారిగా తన అదృశ్యహస్తాన్ని చాచి విడిపించినట్లుగా తప్పించబడ్డాను. కాని ఆ రోజున నన్ను రక్షించిన ఆ అద్భుతమైన అదృశ్యహస్తం నా ప్రభువైన యేసుక్రీస్తుదని ఆనాడు గ్రహించలేక పోయినా ఈనాడు గ్రహించి ఆయనను స్తుతిస్తూఉన్నాను.

ఇలా జరిగిన కొన్ని రోజులకు నేను ఒక దేవుని బిడ్డ ప్రేరేపణ చేత ప్రభువు మందిరమునకు నడిపంచబడ్డాను. అక్కడ మొదట దేవుని వాక్యం నేను గ్రహించలేక పోయినప్పటికీ నా మనస్సు నుండి వచ్చిన మాటలను "నీవు నిజమైన దేవుడివని వీరందరూ ఎలుగెత్తి చాటుతున్నారు. అదే నిజమైతే చావసిద్ధమైన నీ సన్నిధికి వచ్చాను. నన్ను నీవే బ్రతికించు" అని అడిగాను. నాకు తెలియకుండా దు:ఖం పొంగుకువచ్చింది. చాలాసేపు ఏడ్చాను. ఆ తరువాత నా మనస్సుకు చాలా గొప్ప ప్రశాంతత కలిగింది. ఎన్నడూ ఎరుగని ఒక నూతనమైన సంతోషంతో ఇంటికి తిరిగి వచ్చాను.

తరువాత క్రమక్రమంగా దేవుని వాక్యం శ్రద్ధగా ధ్యానిస్తూ ఉండగా ప్రభువు నాతో స్పష్టంగా మాట్లాడుతూ ఉండేవారు. నా జీవితంలో ఉన్న ప్రతి దోషాన్ని దేవుని ఎదుట హృదయపూర్వకంగా ఒప్పుకుంటూ, నా పాపములు దేవుని ఎదుట ఒప్పుకొని మారుమనస్సు పొందాను. 1997వ సంవత్సరం డిశంబర్ 5వ తేదీన రక్షణ బాప్తీస్మం పొందటానికి ప్రభువు కృపను అనుగ్రహించారు.

మొదటి రోజు నేను దేవుని సముఖానికి వెళ్ళి నా స్థితి యావత్తు దేవునికి చెప్పుకొని సంతోషంగా తిరిగి వచ్చిన మరుసటి రోజు నా జీవితంలో ఒక గొప్ప అవకాశం కలిగింది. ఒక సుప్రసిద్ధమైన ప్రైవేట్ కళాశాలలో కేవలం 10వ తరగతి మాత్రమే పాసైన నేను సంస్కృతం బోధించడానికి నియమించబడడం దేవుని కార్యమే అని దృఢంగా చెప్పగలను. వెంటనే నేను నివసించే పట్టణంలోని అనేక కళాశాలలనుండి సంస్కృతం బోధించడానికి నాకు పిలుపు రావడం జరిగింది. కేవలం 10వ తరగతి మాత్రమే ఉత్తీర్ణుడనైన నేను ప్రముఖ కళాశాలల్లో సంస్కృత అధ్యాపకుడిగా 17 సం॥ల వయస్సులో ప్రవేశించడం నా జీవితంలో దేవుడు చేసిన గొప్ప అద్భుతము. పెంటకుప్పల నుండి దీనులను పైకి లేపువాడు ఆయనే (కీర్తన ). ఈ వాక్యం ప్రకారం ప్రభువు నన్ను కడు దీన స్థితిలో చూచి నా యెడల కనికరపడి, నా ఆర్థిక ఇబ్బందులను, ఆకలిబాధల నుండి విడిపించి

నాకు అన్నవస్త్రములకు లోటు లేకుండా నన్ను ఆశీర్వదించడం ప్రారంభించారు. నేను కూడా అత్యాసక్తితో ప్రభువు సన్నిధిలో ప్రార్ధిస్తూ నా ఆధ్యాత్మిక జీవితాన్ని వాక్యానుసారంగా కట్టుకోవడం మొదలు పెట్టాను. నేను వెదకకపోయిన, నేను కోరుకొనక పోయిన నన్ను పట్టుకొని తన అమూల్యమైన రక్షణ నాకనుగ్రహించి నా దీనస్థితిని తొలగించి నన్ను ఆశీర్వదించిన దేవునికి నా జీవితకాలం ఒక బలమైన సాక్షిగా ఉండాలని గట్టిగా అనుకొంటూ వుండేవాడిని. దేవుని మహాకృపను బట్టి నా చదువును కొనసాగించి (సంస్కృతం) అత్యుత్తమ స్థానంలో విజయం సాధించ గలిగాను. నా ఉన్నత విద్యాభ్యాస సమయంలో నేను అనేక సంస్కృత గ్రంథాలను పరిశీలిస్తూ ఉండగా నా యెదుట కనబడిన అనేక ఆశ్చర్యకరమైన సంగతులు ప్రభువైన యేసుక్రీస్తు సర్వమానవాళి పాప విమోచన కొరకు దేవుడు పంపించిన లోక రక్షకుడు అని గ్రహించాను.

1) ప్రజాపతిర్యజ్ఞ: (ప్రజాపతే యజ్ఞము)

2) ప్రజాపతి: ఆత్మానంయజ్ఞం కృత్వా ప్రాయచ్ఛాత్

ప్రజాపతి తనను తాను యజ్ఞం చేసికొని (మనుష్యులకు) ప్రాయశ్చిత్తము చేసెను. అమూల్యమును, నిర్ధోషమును, నిష్కళంకమును అయిన గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత మీరు విమోచింపబడితిరి (బైబిల్).

3) అసతోమా సద్గమయా
తమసోమా జ్యోతిర్గమయా
మృత్యోర్మా అమృతంగమయా

(అసత్యము నుండి సత్యములోనికి నడిపించుము, చీకటి నుండి వెలుగులోనికి నడిపించుము, మరణము నుండి జీవములోనికి నడిపించుము)

నేను మార్గమును, సత్యమును, జీవమును నాద్వారానే తప్ప మరి ఎవ్వడును తండ్రి యొద్దకు చేరలేడు. (యేసు క్రీస్తు బైబిల్‌లో చెప్పిన మాట)

4) నాహం దేహో నచప్రాణం

నేను దేహమును అనగా శరీరమును కాను, ప్రాణమును కాను (మరి నీవెవరు)

స్వయమాత్మైవశుద్ధాత్మ
(నేను నిర్మలమైన ఆత్మను మాత్రమే)
ప్రభువే ఆత్మ – బైబిల్
దేవుని ఆత్మ జలములపై అల్లాడుచుండెను – బైబిల్

పై మాటలు ఆయాగ్రంథాలలో నేను చదువుతున్నప్పుడు దాని ఖచ్చితమైన, అద్భుతమైన జవాబును ప్రభువైన యేసుక్రీస్తు తన వాక్యం ద్వారా ప్రకటించడమును గ్రహించి ఎంతో ఆశ్చర్యపడ్డాను. అందుకే అపోస్తలుడైన పౌలు 'యేసు అందరికీ ప్రభువు' అని చెప్పడం జ్ఞాపకం వచ్చింది.

ఆయన ఒక దేశానికి, ఒక మతానికి చెందినవాడు మాత్రమే కాదని సమస్త మానవకోటిని రక్షించుటకై బలిదానముగా తనను తాను పరిశుద్ధముగా అర్పించుకున్న దేవాదిదేవుడు. ఆయన పవిత్ర రక్తము మాత్రమే మనుష్యులను పాప, శాప, రోగ, మరణముల నుండి విడిపించి దేవునితో శాశ్వతముగా జీవించే అద్భుతమైన కృపను అనుగ్రహిస్తుందన్న సత్యం నా హృదయంలో ప్రత్యేక్షమై నన్ను వెలుగుతో నింపింది.

కేవలం భౌతికంగా నా దుర్భర దారిద్ర్యాన్ని మాత్రవే ప్రభువు తొలగించాడని మొదట భావించిన నేను ఆయన అవధులు లేని ప్రేమతో తన నిత్యరాజ్యములో సదాకాలము ఆయనతో జీవించుటకు నాకనుగ్రహించిన గొప్ప భాగ్యమును బట్టి నేనాయనకు ఎంతో ఋణస్థుడనని భావించాను. "ప్రభువా ! మీరు నాకు అనుగ్రహించిన ఈ అమూల్యమైన రక్షణ నా ప్రజలైనటువంటి అనేకులకు, ప్రాముఖ్యంగా నా భారతదేశమునకు అనుగ్రహించండి అని భారంతో ప్రార్థించడం ప్రారంభించాను.

అనేకమంది యవ్వనస్థులను యవ్వనస్థురాంఢ్రను స్త్రీలను, పురుషులను కలుస్తూ ప్రభువు మార్గం గుంరించి వారికి బోధిస్తూ ఉండేవాడిని. దేవునికి ఇష్టమైన బిడ్డగా జీవిస్తూ నమ్మకమైన సాక్షిగా కొనసాగాలని ఆశ కలిగి ఉండేవాడిని.

అయితే నా జీవితంలో ఊహించని ఒక క్రొత్త మలుపుకు ప్రభువు పునాది వేయడం మొదలుపెట్టారు. మొట్టమొదటగా 2003 సం॥రంలో నన్ను ఆయన సేవకు రమ్మని ప్రభువు పిలవటం జరిగింది. దేవుని సన్నిధిలో ఒక నమ్మకమైన విశ్వాసిగా జీవించాలని ఆశపడ్డాను. కాని దేవుని సేవకుడనై ఆయన పరిచర్య చేయాలని నేను ఎన్నడూ అనుకోలేదు. అనేక ప్రార్థనా కూడికలకు వెళ్ళినపుడు అంతవరకు నన్ను చూడని నా గురించి ఏమాత్రం వివరాలు తెలియని ఆత్మపూర్ణులైన దైవజనులు అనేకమంది "ప్రభువు నిన్ను సేవకు పిలుస్తున్నాడు. నీవు దేవుని సేవ చేస్తావు. వేలాదిమంది ఆత్మలను దేవుని కొరక సంపాదిస్తావు". అని పలుకుతూ ఉంటే నేను చాలా భయపడుతూ ఉండేవాడ్ని. ఎక్కడికి వెళ్ళినా ఎవరినోట విన్నా

నేను దేవుని సేవకుడిని అవుతానని చెబుతూ ఉండేవారు. ఒకసారి దక్షిణ భారతదేశంలో ఒక మారుమూల గ్రామంలోకి జన్మత: గ్రుడ్డివాడైన ఒక విదేశీ సేవకుడు వచ్చాడు. నాతో నిత్యము ఉండే ఒక యవ్వన బిడ్డతో కలిసి ఆ కూడికకు వెళ్ళాను. నేను దూరంగా ఉన్నప్పటికినీ ఆ అంధుడైన సేవకుడు ఇలా పలికాడు "నీవు దేవుని మాటకు లోబడితే ప్రపంచ హద్దుల వరకు ఆయన నిన్ను తన సాధనంగా వాడుకొని అనేక ఆత్మలను రక్షించుకుంటాడు. వేలాది ఆత్మలు నీకోసం ఎదురుచూస్తూ ఉన్నాయి. అని చేప్పి కళ్ళు లేనివాడైనా నా వైపే వేలుపెట్టి చూపిస్తూ ఆయన వాక్యం బోధిస్తూ ఉంటే చాలా భయపడ్డాను.

"ప్రభువా ! నేను నీ సేవ చేయలేను. నన్ను ఇలాగే ఉండనీ తండ్రీ"! అని బ్రతిమాలుకునే వాడిని. ఇది ఇలా ఉండగా హఠాత్తుగా నా శరీరంలో భయంకరమైన బలహీనత బయలుదేరింది. డాక్టర్లకే అర్థం కాని ఆ భయంకరమైన బలహీనతను బట్టి ఎంతో కృంగిపోయాను. దేవుని యందు భయభక్తులు గల  ఎంతో నమ్మకస్తురాలైన నా భార్య దేవుడు మిమ్ములను సేవకు పిలుస్తున్నాడు. మనం తప్పకుండా ఆయన పరిచర్య జరిగించాలి అని చెబుతుండేది. నేను కూడ ప్రభువా నీ మాటకు లోబడక నేనీ బలహీనతపాలై ఉంటే దయతో క్షమించి స్వస్థతపరచి నీ పనిలో వాడుకొనమని ప్రార్థించాను. అద్భుతమైన రీతిలో త్వరలోనే స్వస్థపడి కోలుకున్న నేను ప్రభు సన్నిధిలో 40 దినములు ఉపవాసాన్ని ప్రతిష్ఠించుకుని నా పిలుపును ఆయన స్పష్టమైన స్వరం ద్వారా స్థిరపరచమని పట్టుదలతో ప్రార్థించసాగాను.

2006 ఫిబ్రవరి 17 రాత్రి నా ఆత్మీయ జీవితానికి గొప్ప ఆశీర్వాదకరమైన రాత్రి. ఉపవాసముండి కన్నీరు కార్చుతూ దేవుని స్వరం కోసం కనిపెడుతూ ఉండగా కలలో ఆయినట్టు కాక స్పష్టంగా ప్రభు యొక్క స్వరాన్ని వినే భాగ్యం ఆయన నాకు కలిగించారు. నిన్ను అనేక ఆత్మలకు రక్షణార్థంగాను, అన్యజనులకు వెలుగుగాను నియమించి యున్నాను. ప్రపంచమంతట నా అద్భుతమైన సాధనంగా నిన్ను వాడుకోబోతున్నాను. లక్షలాది ఆత్మలు నీ కొరకు ఎదురుచూస్తున్నాయి. నాకు లోబడమని ప్రభువు స్పష్టంగా మాట్లాడటంతో ఆ దినానే నన్ను నేను ఆయన ఎదుట  సమర్పించుకొన్నాను.

తరువాత 2006 సం॥రములో భయంకరమైన విగ్రహారాధనతో, మూఢాచారాలతో ఏసు ప్రభువుని ఏ మాత్రము ఒప్పుకొనని ప్రజలు నివసించే ఒక గ్రామమునకు వెళ్ళి దేవుని సేవచేయటం ప్రారంభించాను. ప్రభువుని ఏ

మాత్రం అంగీకరించని కఠినులైన ఆ ప్రజల ద్వారా ఎన్నో శ్రమలు, ఇబ్బందులు, ఆటంకాలను ఎదుర్కొంటూ, దేవునిపై ఆధారపడి శ్రమలను ఓర్చుకుంటూ ఆయన సేవను నమ్మకంగా చేయసాగాము. ప్రభువు ప్రకటించబడిన సువార్తను ఋజువు పరచడానికి ఎంతో అద్భుతమైన మహత్కార్యాలను జరిగిస్తూ దేవుని సేవను ఆశీర్వదించుట మొదలుపెట్టారు.

అంతమాత్రమే కాక భయంకరమైన విగ్రహాలతో నిండియున్న నా జన్మస్థలమందు సువార్త పరిచర్యను ప్రారంభించాలని, ప్రభువు మమ్ములను ఆజ్ఞాపించారు. ఆయన ఆజ్ఞకు విధేయులమై ప్రభువును ఎరుగక లోకంలో జీవిస్తున్న తమ యౌవ్వన జీవితాలను భయంకరంగా పాడుచేసుకొనుచున్న యౌవనస్థుల మధ్య దేవుని పరిచర్యను ప్రారంభించాము. అధిక సమయం వారితో గడుపుతూ వారి వ్యక్తిగత జీవితాలపై దేవుని వాక్యం యొక్క ప్రభావం నిలిచి ఉండేటట్లుగా ప్రయాసపడుచు ప్రారంభించబడిన ఈ పరిచర్య క్రమక్రమంగా అనేక వందల ఆత్మలకు రక్షణార్థంగా ప్రభువు నిలుబెట్టి యున్నారు. తరువాత దేవుని ప్రేరణను బట్టి అనేక ఆర్థిక నిర్భంధాలను ఎదుర్కొంటూ ప్రపంచ సువార్త దర్శనంతో ఒక చిన్న టి.వి. పరిచర్యను ప్రారంభించుటకు వాగ్ధాన పూర్ణుడైన దేవుడు ద్వారాలు తెరిచారు. ఈ నాటికి అనేకమైన ఆర్థిక కొరతల మధ్య నలిగిపోతూ ఉన్నప్పటికీ కొన్ని లక్షల ఆత్మలకు రక్షణార్థంగా, రక్షణ, కల్వరి, ఆరాధన, గ్రేస్ అనే టి.వి. ఛానల్‌లో దేవుని వాక్యమును ప్రకటిస్తూ ఉన్నాము. ఇంకా ఇతర కార్యక్రమాలు అనగా

యౌవ్వనస్థుల మధ్య దేవుని సువార్త అందని గ్రామాలకు సువార్త అందించే పరిచర్య. అనగా యౌవ్వనస్థులను ఆత్మీయంగా బలపరిచే యౌవ్వనస్థుల కూడికలు, పత్రికా పరిచర్యలు, భార్య భర్తలకు మంచి కౌన్సిలింగ్ ఇచ్చే ప్రత్యేకమైన కార్యక్రమములు ప్రారంభించుటకు ప్రభువు తన ద్వారములను తెరిచారు. అనుదిన ప్రార్థనా కేంద్రం సంపూర్ణ రాత్రి ప్రార్ధనా కూడికలు బహిరంగ సువార్త కూడికలు మొబైల్ పరిచర్య ద్వారా నా ప్రభువుని ప్రకటించి అనేక ఆత్మలను రక్షించే అవకాశం దేవుడు నాకు కల్పించాడు. ఎంతో ఆర్థిక మాంధ్యాన్ని అనుభవిస్తున్నప్పటికీ పరిచర్యకు కావలసిన ప్రతీ అవసరతను తీరుస్తూ ప్రభు ఈ దీనసేవకుణ్ణి మరియు ఆయన పరిచర్యను ఎంతో ఘనముగా ముందుకు నడిపిస్తున్నాడు.

దేవుడు అప్పగించిన నా పనిని బహు నమ్మకంగా జరిగిస్తూ అనేక ఆత్మలను ప్రభు పాదాల చెంతకు నడిపించి ఆయన రెండవ రాకడను సిద్ధపరచాలని

విశ్వాసంతో నేను, నా భార్య, నా కుటుంబం అంతా ఎంతో పట్టుదలతో ప్రభు సేవలో ముందుకు కొనసాగుతున్నాము. ప్రభు మాకు సహకారుడై ఉండి వెనువెంట జరుగుచూ వచ్చిన సూచక క్రియ వలన వాక్యమును స్థిరపరచుచుండెను. (మార్కు 16:20) అనేక మంది ప్రజలు తమ జీవితంలో ఉన్న భయంకరమైన దురలవాట్లు, చీకటి కార్యములు ప్రాముఖ్యంగా విగ్రహారాధన నుండి విడిపించబడి సత్యమార్గమైన ప్రభువైపుకు త్రిప్పబడుచున్నారు. వ్యాధుల చేత, కుటుంబ సమస్యల చేత, మరణపాశముల చేత అల్లాడుతున్న అనేక మంది దేవుని మహాశక్తి ద్వారా విడుదల పొంది ప్రభువుకు గొప్ప సాక్ష్యార్థముగా నిలబడుచున్నారు. బలమైన దేవుని రాజ్య స్థాపనకై ఆఖరి శ్వాస వరకు పాటుపడాలని కాలాంతములో ప్రభు ఎదుట నిలబడి ఆయన ఇచ్చు శ్రేష్ఠమైన బహుమానమును పొందుటకు తగిన ఆత్మీయ జీవితాన్ని మరియు సేవా జీవితాన్ని కలిగి ఉండాలని నా పూర్ణ మనస్సుతో పూర్ణ హృదయముతో ఆశిస్తూ ఎంతో ప్రార్ధనతో ఈ పరిచర్యను ప్రభు నామ మహిమ కొరకు, ఆయన చిత్త ప్రకారంగా నడిపిస్తున్నాను. ఈ భారభరితమైన పరిచర్య ఎల్లవేళలా సర్వశక్తి గల దేవుడు తన నిర్ణయాధికారమును బట్టి నడిపించుకొనుచు అద్భుతమైన ఉజ్జీవమునకు కారణమైన సాధనముగా బలపరచి వాడుకొని తన కార్యమును సంపూర్ణము చేయును గాక. ఆమెన్ !

ఇట్లు

ప్రభు సేవలో

మీ సహోదరుడు **ఎమ్. వేణు**

# శ్రమ ద్వారా క్రీస్తు నా కాపరిగా గుర్తించాను

**రాశ్మి ప్రభాకర్,** అమెరికా, కాలిఫోర్నియా

కీర్తనలు 119:71



“నీ కట్టడాలను నేర్చుకొనునట్లు శ్రమనొందుట నాకు మేలాయెను

ప్రభునకే స్తుతి మహిమ ఘనత కల్గుగాక. క్రీస్తే సజీవుడు ఏకైక దేవుడని తెలిసికొన్నాను. నేను సనాతన ఆచారములు గల హిందూ కుటుంబములో జన్మించి, నాతల్లి చేస్తున్న పూజల పట్ల భక్తి కల్గి అనుసరించాను. చాలా ముధ భక్తితో అమ్మ పెంపకంలో ఆనందంగా నా విద్య కొనసాగించాను. ఈ మతాన్ని వదులుకొని వేరే నమ్మకంలో ప్రవేశించే అవకాశం లేదు. అట్టి అవసరత నాకు రాదని నమ్మాను. 1991 సెప్టెంబర్ నెలలో నాకు ఇంజనీరింగు కోర్సులో 4 సంవత్సరాలు చదివే అవకాశం కల్గింది. అది కాలికట్, ఇండియా ఇంజనీరింగ్ రీజనల్ కాలేజి పేరు (ఎన్.ఐ.టి.) ఎన్నో ఆశలతో నిబ్బరంతో నాకు గొప్ప భవిష్యత్తు లభిస్తుందన్న తపన ఆశయాలతో ఆ కాలేజీలో చేరాను. మా తల్లిదండ్రుల నివాసానికి దూరంగా వున్న కాలేజి గనుక లేడీస్ హాస్టల్‌లో నన్నుంచారు.

కొన్ని నెలలు సమర్ధంగా గడిచాయి. అంతలోనే నా జీవితం మరో కొత్త మలుపులోకి తిరిగి పోయింది. నేను చదివిన చదువు పూర్తిగా మర్చిపోవుటచే నా తలంతా శూన్యంగా మిగిలిపోయింది. పరీక్షలలో నాకు ఏ ఒక్క పదమునైనా పేపరుపై నుంచలేని అసహాయురాలనయ్యాను. క్రమంగా ప్రతిసారి యిదే పరిస్థితి నెదుర్కున్నాను. నా మీద నాకే పూర్తి నమ్మకము కోల్పోయాను. నా నమ్మకంలో నేను చాలా తెలివైన అమ్మాయిగా స్థిర అభిప్రాయాలుండేవి. స్వనీతి చాలా అధికంగా నుండేది. నేనెన్నటికి అసహాయమురాల్ని కాలేను. చాలా సమర్ధత వుందని తలంచేదాన్ని. నా తల్లిదండ్రుల పట్ల చాలా విధేయత కనపర్చేదాన్ని. విద్యాభ్యాసంలో చాలా మంచి మార్కులతో ఉపాధ్యాయుల మన్ననలను పొందేదాన్ని. ఇంజనీరింగ్ కాలేజి లెక్చరర్లు ప్రధమంగా తెలివిగా నున్న నేను చాలా మొద్దుదాన్నిగా వెర్రిచూపులు చూస్తూ అసహాయతతో నుండుట వారు గుర్తించారు. ఎందుకనగా వారు ఎదైనా ప్రశ్నించగానే నేను ఒక్క జవాబైనా యిచ్చే స్థితిలో లేను. నా తోటివారి ముందు నేను చాలా సిగ్గు పడే పరిస్థితి

కల్గేది. నేను మానసికంగా చాలా గాయపడ్డాను. మనస్సులో గలిబిలి ఏర్పడింది. నేను సరిగానే నున్నానని ఋజువు చేసికోవాలని విశ్వ ప్రయత్నాలు చేసేదాన్ని. నా దేవుళ్ళకు ఎలుగెత్తి మొరపెట్టి ప్రార్థించేదాన్ని. నా తల్లి ఎన్నో గుళ్ళు, గోపురాలు తిరిగి నా ఆరోగ్యం సరిగానుండాలని ప్రార్థించేది. నా బలహీనత గూర్చి యితరులతో చర్చించాలంటే అహం అడ్డుగా వచ్చేది. నేను చివరకు కాలేజీలో నుండి విడిచి వెళ్ళిపోవాలా ? ఉండగలనో అర్థము కాలేదు. ఒక 5వ సెమిస్టరులో చేరాను. నా పరిస్థితి మరింత దిగజారి పోయింది. ఒక పేజీ కూడా సరిగ్గా చదవలేక పోయేదాన్ని నా పరిస్థితి చివరకు పిచ్చి ఆస్పత్రి చేరాలేమోనన్న పరిస్థితికి చేరుకున్నాను.

ఒక యూనివర్సిటీ పరీక్ష వ్రాయుటకు 15 రోజులు సిద్దపాటుగా సెలవులిచ్చారు. అందరూ చదువుకుంటూ చర్చిస్తూ సర్థాగా గడిపేస్తుంటే నేను ఒంటరిగా దిక్కులు చూస్తూ ఏ దిక్కూ తోచక మానసిక ఒత్తిడిలో నలిగి పోయేదాన్ని రాత్రివేళల్లో లైటు గదిలో వుంచుకొని భయంతో గడిపేదాన్ని. ఏదైనా నన్ను పీడించి భాధిస్తుందని భయ పడేదాన్ని. చాలా ఒంటరిగా బాధతో గడిపేదాన్ని. నా పరిస్థితి గ్రహించే వారెవరూ లేరనిపించింది. నా తల్లిదండ్రులకు కూడా నాలో అంతర్యుద్ధం చెలరేగు చున్నదని తెలియదు. ఈ రీతిలో చాలా కాలము కొనసాగుట దుర్లభంగా తోచింది. ఆత్మహత్య పాపమని హిందూ పురాణాలు వివరిస్తున్నాయి. నా జీవితం అంతం చేసికోవాలనే ఆలోచన సదా వెంటాడి బాధించేది. నా ప్రాణం దేవుడిచ్చిన వరం. దాన్ని నేను నేనుగా తీసివేసికొనుట భావ్యము కాదనిపించింది.

ఇక 15 రోజుల సెలవు దినాల్లో కేవలము మూడు రోజులే మిగిలాయి. నేను నా తలుపులు మూసి వేసికున్నాను. నా పరుపుపై ఏకాంతంగా కూర్చోని ఎలుగెత్తి ప్రార్థించాను. “ ఏ దేవుడో తప్పక గొప్పవాడిగా వుండి వుంటావు. నా స్థితి చాలా భయంకరంగా ఒంటరిగా ఆందోళనలో నలిగి వుంది. నా అసహాయ స్థితిలో దేనిని అందుకోవాలో నాకేమీ తోచుట లేదు. నా హృదయంలో తెలియక వేదన నిస్పృహ, పగ, అసహ్యత చుట్టుముట్టి భాదిస్తున్నాయి. నేనిట్లు బ్రతుకుట తప్పు అనియు నా ఆలోచనలు సరియైనవి కావని నాకు తెలుసు. నేనేమి చేయాలన్నా అసహాయురాల్ని. గొప్పదేవా, నా దరికి వచ్చినా బలహీన జీవితాన్ని ఉద్ధరించి కాపాడు అనే భావాలలో వేదనలో కుమిలి కుమిలి ఏడుస్తూ అదృశ్య శక్తి మంతుడైన దేవుని ఆశ్రయించి ప్రార్థించాను. రాత్రంతా కనబడని అదృశ్య శక్తిగల దేవుని ప్రార్థిస్తూ ఏడుస్తూ గడిపిన తరువాత ఉదయాన్నే లేచి నా పుస్తకము తెరిచాను. అద్భుత శక్తినాలో విస్ఫోట

ప్రభావము నాలో రగిలి పుస్తకం చదివాలన్న ఆపేక్ష ఆతృత ఆరాటము ఉద్భవించాయి. పేజీలు తిరుగ సాగాయి. చాలా పేజీలు పూర్తిగా చదివేశాను. నేను గమనించకముందే నేను ఒకటిన్నర సంవత్సరాలుగా శూన్యంగా గడిపిన రోజులు కన్నా భిన్నంగా నాలో ఉత్సహము చురుకు దనము ఆవరించాయి. ఏకాగ్రత కల్గింది బాగా చదివినవి అర్థంకాసాగింది.

నా హృదయంలో నున్న వ్యతిరేక చేదు భావాలన్నీ అదృశ్యమయ్యాయి. నా మనస్సంతా ఎంతో శాంతి, ఆనందం ప్రసన్నత ఆవరించగా ఒక దివ్యదర్శనాన్ని నా ఆత్మీయ నేత్రాలతో స్పష్టంగా చూచాను. నా సాధారణ కండ్లతో చూచుట కాదు గానీ నాలో ఒక పెద్ద వ్యక్తి నిలిచి యుండుటయు, పెద్ద అంగీ ధరించి యుండుట చూచాను. ఆయన చేతిలో ఒక కర్ర పట్టుకొని యున్నాడు. ఆ కర్రకు చివరన ఒంపు స్పష్టంగా చూచాను. యీ దర్శనాన్ని నా స్నేహితులతో చెప్పగా తప్పక ఆ కనబడిన వ్యక్తి క్రైస్తవులు ఆరాధించి ప్రార్థించే గొర్రెలకాపరి యేసుక్రీస్తు అయివుంటారని తెల్పారు. ఆ కర్ర గొర్రెలు కాచే కాపరి చేతిలోనే వుంటుందన్నారు.

ఆయన నాలో నిలిచి యుండుట మాత్రమే కాదు ఒక మెల్లని స్వరం కూడా విన్పించింది. నేనే అ ప్రయత్నంగా పదే పదే పలికే మాట నన్ను ఆశ్చర్య పర్చింది. నేనెన్నడూ  యీ మాటలు వినలేదు, పలుక లేదు. ”సైతానా నన్ను వదలి దూరంగా వెళ్ళి, ఆయన నాలో వున్నారు, దూరంగా పారిపో” నేను నా నమ్మకాన్ని స్థిర పర్చుకున్నాను. నన్ను ప్రేమించి నా శ్రమలో నాకు అండగానిలిచి కాపరిగా సంరక్షించి అభయ మిచ్చినది యేసుక్రీస్తే. ఆ క్రీస్తే నేను పల్కిన మాటల్లో సైతానును పారద్రోలువాడు, నాలో నున్నవాడని నా నోటితో ఉచ్చరించి, ఆ ప్రయత్నంగా ఆ దేవుని ఆశ్రయించానని  నాలో నాకు నిశ్చయిత కల్గింది.

నా ప్రమేయం లేకుండా నేనెన్నడూ సైతాను అనే పదం వినలేదు, అనలేదు. క్రొత్తగా అతను నాలో వున్నాడని నేను పలుకుట నన్నే ఆశ్చర్యపర్చింది. గొప్ప సృష్టి కర్త అం యన దేవుడు 19 సంవత్సరాల వయస్సులో  దు:ఖంతో నలిగిన నన్ను జ్ఞాపకం చేసికొని పరలోకం నుండి దిగి వచ్చి, నన్ను సమీపించి, నా భయాల్ని పారద్రోలి, సైతానును నా నుండి తరిమి కొట్టి, నాలో నిలిచి ఉన్నారనే అభయాన్ని యిచ్చిన అనుభవం నన్ను తీవ్ర సంచలనాన్ని కల్గించిన ఉద్దేశ్యంతో ఉల్లాసంలో మైమరిచే అద్భుత అనుభవాన్నిచ్చింది. మెరుపు వేగంతో  నా కొత్త అనుభవం నాలో నున్న పాత ఆలోచనలన్నింటికి స్వస్థి పలికింది. అసలు దేవుడు అతి గొప్ప స్థానంలో

ఉన్నత శక్తులు కలిగిన ఆరాధ్య దైవము సర్వలోకం పూజించుట కర్హుడు. ఈ దేవుడు తప్పక వాస్తవమైన వాడు నిజదేవుడు నాలో నాతోడున్నాడు. సజీవుడు. నేను నా నమ్మకాన్ని సడలించుకోలేను. నేను స్పష్టంగా ఆత్మలో చేస్తున్నాను. పూర్తి అవగహానలో ఆ ఆకృతిని, ఆమాటల్ని పదే పదే చూచిన అనుభవం మరువలేను. నాకు కొత్త దేవుడు యేసుక్రీస్తుతో పనేమి? నా మతం నాకు పూర్తిగా నమ్మకాన్ని కల్గించేది కదా అని ఆలోచించగా ఆక్షణంలో నా దృక్పథం పూర్తిగా మారిపోయింది. ఈ క్రీస్తులో మూడు ముఖ్య విషయాలు నాకు స్పష్టంగా అవగాహనకు వచ్చాయి.

1.దేవుడు సజీవుడు, నిజమైన దేవుడు. ఈ రీతిగా జీవించే దేవుడే యేసుక్రీస్తు. నాకు క్రీస్తు ఎవరో తెలియనప్పుడు నన్ను ప్రేమించి నన్ను వెదికి, శ్రమలో బాధలో దు:ఖంలో కుములుచూ, కృంగి వుండగా, మరణాంధకారములో గాడాంధకారంలో నలిగి యుండగా నన్ను చేరాడు. నేనేమి ప్రయత్నించి ఆయన పేరున ప్రార్ధించలేదు. గొప్పదేవుడు ఎవరైనా నాకు సహాయము చేయలేరా అని ఆక్రోశించి ప్రార్ధించాను. అంతే నేనే మార్గం, నేనే సత్యం, నేనే జీవం, నేనే నిత్య జీవానికి ద్వారాన్ని, ప్రయాసపడి భారం మోసే వారలారా రండి. విశ్రాంతి నిస్తానన్న దేవుడు క్రీస్తుకాక సర్వ ప్రపంచంలో మరెవరైనా ఉండగలరా ? నా మానసిక గాయాలన్నీ పూర్తిగా స్వస్థత పొందాయి. నా భవిష్యత్తు శూన్యమని భావించే దిగులంతా తొలిగి పోయింది. గొప్ప భద్రత లభించింది, నిరాశ బదులుగా నిరీక్షణ లభించింది. నా యీ మార్పు లన్నింటికి యేసే కారణమని పూర్తిగా నమ్మాను. క్రీస్తు నాలో నిలిచి జీవిస్తున్న అనుభవం నాలో చాలా రోజులుగా నిలిచి వుంది. ఆయన గొర్రె పిల్లను భుజములపై మోస్తున్నట్లు నన్ను ఆయన చేతలలో వుంచుకొని మోస్తున్నాడన్న భావం అత్యంత భద్రతనిచ్చేది. అనుదినం అనుక్షణం ఆయన నన్ను కనిపెట్టి చూస్తున్నారు. నాతో నున్నారన్న అభయం నన్ను అత్యంత ఆనంద భరితురాలిగా నిలిపింది. గొప్ప దేవుడు అతి అల్ప జీవినైన నా కొరకు. లేడీస్ హాస్టల్‌లో నున్న నా గదికి చేరి నన్ను దర్శించుటకునే నేపాటిదానను ? అని ఆరాధన భావంతో కృతజ్ఞతలు తెల్పేదాన్ని.

పరీక్షలన్నీ ముగిసాయి. చాలా బాగా వ్రాయగల్గుట కేవలము నన్ను దర్శించి కాపాడి నడిపించిన కాపరియైన యేసువలననే. సెలవులలో నేను మా తల్లిదండ్రుల గృహం చేరాను. నా తల్లిదండ్రులు, నా స్వకీయులంతా నాలో కలిగిన గణనీయమైన మార్పును గమనించారు. ఏ సందేహము లేదు. నేను క్రీస్తు ద్వారా నూతన సృష్టిగా మారాను. నా యింటికి సమీపములో కొత్తగా క్రైస్తవులు అద్దెకు వచ్చారు. పెంతుకొస్తు

అనుభవంతో మంచి సంఘములో ఆత్మీయంగా చాలా బలపడే విశ్వాసులుగానున్నారు. వారి ఆహ్వానమందు కొని వారి క్రైస్తవ సంఘాన్ని దర్శించాను. ఆ ప్రాంతంలో క్రీస్తు సువార్త స్పష్టంగా బోధించారు. సిలువపై వ్రేలాడు క్రీస్తును గూర్చి నేనెన్నడూ వినలేదు. ఆ క్రీస్తు గూర్చి వివరాలన్నీ క్రమంగా తెలిసికొనుట కారంభించాను. క్రీస్తు జన్మము, సుబోధలు, సిలువ మరణ వివరాలు, సమాధిని జయించి పునరుద్ధానుడై సజీవుడై జీవించు వివరాలన్నీ విన్నాను. ఆయన సజీవుడు. నాలో నివశిస్తున్నాడని, మాట్లాడే దేవుడు తన్ను తాను నాకు మొదటిగా నా గదిలో కనపర్చుకొన్న సాక్ష్యాన్ని మరువలేను.

అది 1994 జూన్ 3వ తేది సంపూర్ణంగా క్రీస్తును నా స్వంత రక్షకునిగా స్వీకరించి, మారు మనస్సు అనుభవాన్ని పొందిన రోజు. ఆయన బిడ్డగా మారాను.

యోహాను 1:12,13 యేసును అంగీకరించిన వారు ఆయన నామంలో రక్షణ గలదని నమ్మినవారు, దేవుని బిడ్డలగుటకు అధికారం ఆయన అనుగ్రహించారు. నా నమ్మకాన్ని నా జీవితంలో మార్పును, నేను పొందుకున్న శాంతి ఆనందాన్ని చూచిన నా సోదరి, తల్లి కూడా క్రీస్తును గూర్చి తెలిసి కోవాలని ఆశించారు. పాస్టరు గారిని యింటికి ఆహ్వానించాను. ఆయన చెప్పిన సువార్తను వెంటనే అంగీకరించి వారు కూడా రక్షణానుభవాన్ని పొందారు. క్రీస్తును స్వీకరించిన తరువాత ఏ పరీక్షలో కూడా అపజయాన్ని పొందలేదు. నా విద్యాభ్యాస గడువు నాలుగేళ్ళూ త్వరగా ముగిసాయి. నా పేపర్లన్నింటినీ పరీక్ష వ్రాసి విజయవాడలో విజయము సాధించాను. కొన్ని నెలల తరువాత మా కాలేజీ ఆవరణంలో రిట్రీటు జరిగింది. నా సాక్ష్యము చెప్పినాశించాను. దేవుడే నాకు సదవకాశమిచ్చారు. నాతోటి వారి ముందు సాక్ష్యమిచ్చి క్రీస్తు నా జీవితంలో ఏం చేశారో చెప్పాను. నా అవమానము తొలగిపోయింది.

యెషయా 61:7: మీ యవమానమునకు ప్రతిగా రెట్టింపు ఘనత నొందుదురు, నిందకు ప్రతిగా తాము పొందిన భాగము ననుభవించి వారు సంతోషింతురు. 1995వ సంవత్సరం నవంబరు నెలలో నీటి ద్వారా బాప్తిస్మ అనుభవాన్ని పొందాను. పరిశుద్ధాత్మ సన్నిధి నాలో స్పష్టంగా నిలిచి వుండేది. ఆ రోజు పాస్టరు గారు ప్రవచనాత్మకంగా " అమ్మా అనేక దేశాలలలో నీ సాక్ష్యము చెప్పగా ఎందరో ఆత్మీయంగా మేలు పొందగలరు. భూదిగంతాల్లో నీవు సాక్షిగా నుంటావని దీవించారు. ఈ రోజు యీ వీడియో ద్వారా చాలా మంది స్పష్టంగా నా స్వరముతో సాక్షము చెప్పుట వినగల్గుచున్నారు. దినదినము నూతనముగా ఆయన సన్నిధి నన్ను అత్యంత ఆశ్చర్యం కల్గిస్తూనే వుంది. అంతకంటే ఆశ్చర్యకరమైన ఆనందం

నాకేముంటుంది ? ఈ ప్రపంచంలో ఎన్నో వేల దేవుళ్ళను దేవతలను ఆరాధిస్తున్నారు. నా అనుభవంలో యేసుక్రీస్తు ఒక్కరే మన కొరకు మరణించారు. సిలువపై హీన బాధలు పొందారు. బలహీనుడైనందు వల్ల కాదు. మనము జీవించాలని మరణము నుండి తిరిగి లేచారు. ఆయన జీవించుట వలన మనము కూడా జీవించగలము. ఎన్నో వేల మంది సాక్షులలో నేను కూడా ఒక క్రీస్తు సాక్షిని. యేసు మార్గం సత్యం జీవమై ఏకైక రక్షకుడని సజీవుడైన మాట్లాడే దేవుడని స్పష్టంగా సాక్షము చెప్పగలను.

జీవించు చున్నాడు యేసుప్రభూ
నా హృదయంలో నున్నాడు.
కష్టములలో మనకు సహాయుడై
నిత్యము జీవించును. .... హల్లెలూయా.

*** ***

## ఆశ్చర్యకరుడు, అద్భుతాలు చేయు దేవుడు నా రక్షకుడు

– **పాల్ రాజు,** (మధిర) స్టాండింగ్ ఇన్ గ్రేస్ మినిస్ట్రీ (ఖమ్మం జిల్లా)



*యిర్మియా 1:14 "గర్భములో నిన్ను దూపించక మునుపే నేను నిన్ను ఎరిగితిని. జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని. నీవు గర్భము నుండి బయలు పడక మునుపే నిన్ను ప్రతిష్ఠించితిని."*

అద్భుత వాగ్దానమిచ్చిన యేసయ్య ఘననామమునకే సదా మహిమ కల్గునుగాక.

**పరిచయము:–** నా పేరు పాల్ రాజు. నేను ఆంధ్ర రాష్ట్రములో ఏజెన్సీ ప్రాంతమైన ఖమ్మము జిల్లాలోని గార్ల మండలము సీతం పేట అనే కు గ్రామములో జన్మించాను. 1972వ సంవత్సర కాలంలో చాలా వెనుక బడిన నాగరికత లేని బంజారా జాతి అనగా లంబాడీ వంశంలో జన్మించాను. మా తో బుట్టువులంతా 6వ తరగతి లోపుగానె చదివి వ్యవసాయము చేస్తూ పశువులను సంరక్షించేవారు. నేను మాత్రమె 10వ తరగతి వరకు చదువగల్గాను. మా తాతయ్య

గారు ఊహించలేనంత ఆస్థిపరుడుగా 2000 మేక మందలు, 1500 గొఱ్ఱెలు 1000 ఆవులు గెదెలు గలవాడై 200 ఎకరాల పొలమునకు అధిపతిగా 25 మంది పనివారిని పోషిస్తూ దాన ధర్మాలు చేస్తూ జీవించారు. విగ్రహపూజ పై ఆసక్తితో ప్రతి ఏడాది భద్రాచలములో రాముడిని దర్శించి పూజించేవాడు.

2 సంవత్సరముల కొకసారి తిరుపతి వెంకన్న మొక్కు తీర్చుట పరిపాటి. మా యింటిలో బంగారు, వెండి విగ్రహాలతో దేవీ పూజ, తులసి పూజలు ఆరాధనలు నిత్యము జరిగేవి. మా తాత అలవాట్లేమీ మా తండ్రికి రాలేదు గానీ మా తరం వారంతా బహు దేవతారాధనలు చేసేవారము. దుష్టశక్తుల ప్రభావము వల్ల దురలవాట్లు, మత్తుపానీయాలు సేవించి మత్తులోనే కొండంత ఆస్తులన్నీ కరిగిపోయాయి. చివరకు అప్పుల బాధితులముగా మిగిలాము. చివరకు యింటిలో సారాయి తయారు చేసుకొని త్రాగే స్థితికి మా తల్లిగారు కూడా చేరింది. నిద్ర కరువైంది. నిరాశ, దు:ఖము ఆవేదన మిగిలాయి. నాకు 17వ సంవత్సరము రాగానే వివాహము చేసారు. అప్పట్లో 10వ తరగతి ఫేలయ్యాను. ఏదోరీతిగా కాపీకొట్టి అపజయము పొందిన నేను ఇంగ్లీషు పేపరు పాసయ్యాను. చదువు ఆగిపోయింది.

విషాదము ఆవరించే దుర్ధినాలు ఆరంభమయ్యాయి. ఆ చీకటిని బట్టి వెలుగైన క్రీస్తు కాంతిరేఖగా మాకు దారి చూపారు. నాకు పెండ్లయిన తర్వాత రిసెప్షన్ వేడుక జరుగనై యుండగా స్వకీయులలో అత్యంతానందంతో తేలియాడే సమయంలో నూతన వధువు క్రొత్త యింటికి ప్రవేశించిన ఘడియలలో భయంకరమైన కడుపునొప్పితోనే నా భార్య రాధ ఆస్పత్రిపాలై నన్ను తీవ్ర పరితాపానికి చేర్చింది. వైద్యపరీక్షల ఫలితంగా డాక్టరు తన అసహాయత తెల్పి అర్ధం కాని వ్యాధి అని తెల్పి ఏదో మందులు కోర్సు వాడాలని ప్రతినెలా వాడాలని తెల్పాడు. అప్పటికే అప్పుల విషవలయంలో నలిగిపోయిన మా కుటుంబము, నెలకు 2000 రూపాయలు వైద్యముకై వినియోగించుట బహు భారమైనదిగా తోచింది. కన్నీరు చేరువై నిరాశతో జీవితం పై విరక్తి కల్గి ఆత్మహత్య చేసుకోవాలనే బాధ కల్గేది. నా చదువునకే వుద్యోగము రాలేదు. దేవుడే దిక్కు అని తలంచి పూజలు తీవ్రంగా చేసాము. చలనము లేని దేవుళ్ళకు మ్రొక్కి నిరుత్సాహము చెందాము.

**క్రీస్తును గూర్చి రేడియో ద్వారా వినుట:-** వినుట వలన విశ్వాసము కల్గుననే మంచి మాట మా జీవితాల్లో అక్షరాలా నెరవేరింది. ఆ రోజుల్లో కారుచీకట్లో కాంతి రేఖగా, ఎడారిలో సెలయేరువలె క్రీస్తు సువార్త రేడియోలో విశ్వవాణి కార్యక్రమంలో

ప్రముఖ దైవజనుడు ఆర్.ఆర్.కె. మూర్తి గారి ప్రసంగాలు శాంతినిచ్చేవి అర్థం కాకపోయినా మోడిబారిన మా జీవితాలు, మరణాపేక్షతో అలమటించే ప్రాణాలకు కాస్త ఊరట కల్గించేవి. బ్రతుకంటే తెలియని భయంతో మరణిస్తే బాధలన్నిటికీ ముగింపు కల్గునన్న ఆశాభావం మాకు ప్రియంగా ఆదరణగా రమ్య భావనగా నిలచేది. మనిషికీ చింత లెందుకు? ఆతుర పడే ఈ మానవులు అటు ఇటు తిరుగాడుచూ, ఎందుకింత చింతిస్తారో నాకు తెలిసికోవాలని ఉందని ఒక పిచ్చుక మరొక పిచ్చుకను ప్రశ్నించగా నేస్తమా! నిన్ను గూర్చి నన్ను గూర్చి చింతిస్తున్న పరలోకపు తండ్రి వారికి లేదు కాబోలు! అని జవాబు వివరణ రేడియోలో విన్నాను.

**మొద్దు నుండి చిగురు పుట్టింది:–** నశించుచున్న మమ్ములను రక్షించుటకై క్రీస్తు వచ్చారని గ్రహించుట ఆరంభమైంది. నా తమ్ముడి అనారోగ్యం ద్వారా ప్రభువు మమ్ములను వెదకి రక్షించారు. భయంకరమైన కడుపు నొప్పితో మా తమ్ముడు ఆస్పత్రిలో చికిత్స చేయించు కొనుటకై వెళ్ళగా 7000రూ ఖర్చులకై వెచ్చించవలసి వచ్చింది. మా దగ్గర డబ్బులేదు. దు:ఖ భారంతో ఆలోచించే సమయాన రేడియోలో సువార్త విన్నాము. యాదృచ్ఛికంగా రేడియోలో వింటున్నాము గాని నమ్మికతో యేసును గూర్చి ఆలోచించలేదని గ్రహించి, బాధలోనున్న మా తమ్ముడు వెంటనే బజారులో యేసుక్రీస్తు సిలువ పటము కొని, అన్య దేవతలకు కొబ్బరికాయ కొట్టిన అలవాటుతో ధ్యానంతో ఆరాధించి "ప్రభూ, నీవు నా రోగం స్వస్థపరిస్తే అన్ని దేవతలను మానివేసి నిన్ను ఆరాధిస్తానండి" అని ప్రార్థించాడు. అద్భుత శక్తిగల క్రీస్తునందు నమ్మికతో దీనతతో చేసిన ప్రార్థన వెంటనే ఆలకించి తక్షణ స్వస్థత నిచ్చాడు. హల్లెలూయ!

మాకు తెలిసిన పశువుల డాక్టరు గారు క్రైస్తవుడై నందున నా తమ్ముడు తన స్వీయ అనుభవాన్ని తెల్పగానే మా యిల్లు చేరి ప్రార్థన చేస్తానని చెప్పి మంచి సువార్త బోధ మా కందరికీ విన్పించారు. ఈ లోకంలో క్రీస్తును నమ్మిన వారిని సైతాను దాడిచేస్తుంది. అప్పుడు యుద్ధోపకరణాలను వాడి జయించాలి. ప్రార్థన వాక్యము కన్నీరు పరిశుద్ధాత్మ యీ నాల్గింటిని వాడి సంతోషంగా జీవించాలి అని తెల్పి ప్రార్థించారు. మాకు మా జీవితాల్లో ప్రప్రథమంగా క్రీస్తు మాటల్ని ప్రార్థనను చేయు విధానం తెలిసికొన్న మొదటిరోజు విలువైనదిగా భావించాము.

కీర్తనలు 115లో గతంలో మేము పూజించిన విగ్రహాలు ఎట్టివో స్పష్టంగా తెలిసికోగల్గాము. అవి వినవు, మాట్లాడవు, వట్టి మట్టి విగ్రహాలే. క్రీస్తు సజీవుడు. తాను నమ్మిన వారికి అసాధ్యాలు సుసాధ్యాలు చేయు సమర్థుడు అని వినగానే మా

జీవితాల్లో ఆశ చిగురించింది. మొద్దు బారిన జీవితాల్లో వసంతం వెల్లు విరిసింది. గొప్ప సమస్యకు మంచి పరిష్కారము లభించిన ఆనందంతో పాటు ఉరిశిక్ష పడిన ఖైదీకి క్షమాభిక్ష లభించినంత సంబరం కల్గింది. మాకులంలో వారి భావంలో క్రీస్తు తెల్లవారికి, నిమ్నజాతి వారికి పరిమితమైన దేవుడనే భావన సమసిపోయింది. యేసుప్రభువు అందరికీ దేవుడని నమ్మాము. పాల్‌రెడ్డి గారు రమాదేవి గారు అన్యులనుండి క్రీస్తు ప్రేమను కనుగొని విశ్వాసులైనందున వారి అనుభవ సాక్షాలు మా ఆత్మీయ నేత్రాలు తెరిపించాయి. మా కయితే ఎలా క్రీస్తును సంభోదించాలో, ఎలా ముగించాలో తెలియదని ప్రార్థన ఎలా చేయాలో కాగితంలో వ్రాసి యివ్వమని అడిగాము. ఆ ప్రార్థన నేను నా భార్య రాధ చదువుకొని మోకాళ్ళమీద వినయంతో ప్రార్థించాము. నిద్రకుపక్రమించాము.

**నిశీధరాత్రినుండి శుబోధయ ప్రవేశం :-** మొదటిగా యేసునామంలో నేను నా భార్య ప్రార్థించిన రాత్రి వేళ నా భార్యకు అదే రాత్రి దర్శనంలో ప్రభువు కన్పించారు. ఆ రూపం చూడగా దేదిప్యమాన కాంతితో మెరుపు వంటి సొగసుతో ఉన్నిలాంటి శిరోజాలు భుజముపై వ్రేలాడుచుండగా మధురమైన మందహాసంతో నా భార్యను అతి సన్నిహితంగా కడుపుపై చేయినుంచి, మాట్లాడసాగారు "అమ్మా, నీ బాధేమి? నీకు నా నుండి ఏమి కావాలి? నేనే యేసును. నన్ను మీరు యేసు అని పిలిచారు కద! అందుకే మీ దగ్గరకు వచ్చాను. నీ బాధ యిక నిన్ను బాధించదు. ఆరోగ్యముతో నుంటావు" అని తెల్పి అదృశ్యుడయ్యాడు మేము క్రొత్తగా నమ్ముచున్న దేవుడు సజీవుడు. మాట్లాడే దేవుడు. బాధలను అర్థము చేసికొని సమీపించి ఓదార్పు నిచ్చేవాడు. ఎన్నో ఆర్థిక బాధలు శారీరకంగా వైద్యుల వెంట బడి శ్రమలోనున్న మాకు గొప్ప నిరీక్షణ కల్గింది. నా భార్యకు అన్ని బాధలనుండి సంపూర్ణ విడుదల ద్వారా మా కుటుంబానికి నూతన శకం ఆరంభమయింది.

మేమిక క్రీస్తు అనుచరుల మయ్యాము. క్రీస్తును ఆరాధించే సంఘమును కనుగొని క్రమంగా చర్చికి వెళ్ళుట కారంభించాము. మమ్ములను మొదటిగా క్రీస్తు ప్రేమ సువార్త ద్వారా నడిపించిన డాక్టరు గారితో పాటు విచ్చేసిన సంఘ సభ్యులంతో ఎంతో ప్రేమ ఆప్యాయతలతో మమ్ములను ఆహ్వానించి స్వీకరించిన రీతిని బట్టి మాకు ఎన్నో సంవత్సరాలుగా సుపరిచతులైనట్లుగా భావించాము. లోతైన పశ్చాత్తాపంతో ప్రార్థించి నిజమైన రక్షణానుభం పొందాము. నమ్మి రక్షణ పొందగా బాప్తీస్మము అవసరమని ఆదివారం మేము వెళ్ళి చర్చి ప్రసంగాల ద్వారా హెచ్చరించ బడగా నిర్ణయము

చేసికొన్నాము. నాకు సినిమాలు బాగా చూచే అలవాటు మానుకోలేక పోతున్నాను పాస్టరు గారిని సలహా అడిగాను. అయ్యా, నేను ఈ సినిమాల పిచ్చి మానుకోలేను గనుక అది ఒక్క పాపము తప్ప బాప్తీస్మము తీసికొని క్రైస్తవుడనగుటకు ఏ అభ్యంతరము లేదండి అని తెల్పగా, అది జయించిన నాడే నేను బాప్తీస్మము ఇస్తాను అన్నారు.

ఆ తర్వాత నేను చూచిన ఆఖరి సినిమా, ఆఖరి పోరాటము. నిజంగానే అది నా ఆఖరిపోరాటమై సినిమా పట్ల అసహ్యత కల్గి సినిమా హాలులోనె ఏడ్చి ప్రార్థించాను. ఇక ఎన్నటికి హాలులో అడుగు పెట్టదలచరాదని తీర్మానము, తర్వాత, నేను నా భార్య రాధ నా తమ్ముడుతో సహా ముంచడం ద్వారా బాప్తీస్మం తీసికొన్నాము. మా యీ మార్పుగల జీవితాన్ని గమనించిన గ్రామస్తులు మండిపడ్డారు. మతం మారామని చాల కోపంతో మండిపడి మాతో మాట్లాడుట మానివేసి చాల హింసలకు గురి చేసారు. మా యింట్లో ప్రార్థన పెట్టుకొని రొట్టె విరిచి ద్రాక్షారసము స్వీకరించు ఆరాధన జరుపుకున్నాము. ఆవు మాంసాలు తింటూ వాటి రక్తం త్రాగే నీచానికి దిగ జారారని అపోహతో వెలివేసి మంచి నీరు పట్టుకోనీయ లేదు. ఇక ప్రభువుని వదులుకోవాలి తప్పదన్నంత గొప్ప శోధనతో సైతాను బెదిరించాడు.

మా తల్లిదండ్రులు, అన్నయ్య వదినల ద్వేషం చాలా బాధను కల్గించగా మరణించినచో మంచి దని తలంచే రోజుల్లో పాస్టరుగారు వాక్యము బోధించి బలపర్చి ధైర్యము చెప్పారు. 1పేతురు 1:5-7". ఎల్లప్పుడూ ప్రార్థనకు అహ్వానించుకొని విజ్ఞాపక కర్తలతో కలిసి పోవాలని తలంచి ప్రార్థనకు మించిన ఆయుధమేమీ లేదని గ్రహించాము అత్యంత సహనముతో మౌనంతో శ్రమలను నిరాదరణను సహించిన కొలది మా అవసరాలలో మార్పు ఆర్థికంగా మేము పొంది క్రమంగా అప్పుల బారినుండి విడుదల పొందుటకు ప్రభువే సహాయ పడ్డారు.

**శోధనలు ఆరంభము :-** మా జీవితాలను చదువుటకు పత్రికల మయ్యాము. మాలోపాలు ఎత్తిపెట్టి హేళన చేయుటకు సైతానుచే ప్రేరేపించబడిన బంధువులంతా మాకు సంతానము దేవుడెందుకీయలేదని నిందించారు. దేవతల పూజలు మానినందున శాప ఫలమన్నారు. శత్రువు ద్వారా మా అవసరత గ్రహించగల్గినంత పరవశంతో ప్రభువుని సేవించాము. పాస్టరు గారు విజ్ఞాపన చేయుట కారంభించారు. డాక్టరు ద్వారా పరీక్షించ బడిన పిదప పొందిన జవాబు మాకు చాల ఆందోళన బాధ కల్గించి దు:ఖించాము. పిల్లలకై అనాధను చేరదీసి పెంచుకోమని అనేకులు సలహా యిచ్చారు.

మా గుండె జారింది అన్య జనుల విమర్శలకు లోనయ్యాము. మేము నమ్మిన క్రీస్తు నామమున కపకీర్తి రాకూడదనే పట్టుదలతో ప్రార్థించుట కారంభించాము.

వాస్తవానికి నా భార్య గర్భసంచి లోపగ్రస్థమైన దని డాక్టర్లు తెల్పారు. 7 సంవత్సరాల వయస్సు వారికున్నంత చిన్న గర్భసంచి, ఎదుగలేక పోయిందట. హార్మోన్ల లోపం వల్ల కల్గిన రోగానికి మందులు పని చేయవన్నారు. నెలసరి క్రమము లేదు. నా భార్యకు 4 లేక 8 నెలలకు ఇంజక్షను ద్వారా నెలసరి తెప్పించే వారు. నెలసరి క్రమంగా ఉంటేనే బిడ్డలు పుట్టుట సాధ్యము. ఈ అసహాయ స్థితిలో సర్వ శక్తి మంతుని ఆశ్రయించి ఉపవాసంతో 21 రోజులు గడిపాను. ప్రభువు దయపొంది దర్శనాన్ని చూచాను. హల్లెలూయ ఆకాశము తెరువ బడిన పరలోక దర్శనములో అత్యంత కాంతివంతంగా ప్రత్యక్ష గుడారము దహన బలి చేయు మండపము చూచాను.

ఆ నీలి ఆకాశములో కాంతి వంతంగా నక్షత్రాల వెలుగు ఆహ్లాదాన్ని కల్గించాయి. ఆ మందసం నుండి గంభీరమైన నీదు మధుర స్వరము విన్నాను "నేనే ఉన్నవాడను నేనే భయ పడకు" అనే అక్షరాలను ముందుగా చూచాక స్వరం విన్నాను. అంతలో నాకు కొండంత అండగా నున్న ప్రభువు నా చెంత నుండగా గుండెల్లో గుబులెందుకు? అనిపించింది. మరొకసారి ఒక పాపను చూపి బాబూ, నీకిచ్చే బహుమానము యిదే నన్నారు. చాల ఆనందంలో సంఘములో ప్రార్థించమని అడిగాను. మా సంఘస్తులలో కొందరు ప్రార్థనా పరులున్నారు. జయమ్మ అనే విశ్వాసి రజియా అనే ముస్లీము విశ్వాసి పుష్పమ్మ గారు దర్శనములో ఆడపిల్లను నేను పొందబోవుచున్నానని విజ్ఞాపన ద్వారా ప్రభువు తెల్పుట అత్యంత ఆశ్చర్యానికి గురి చేసింది. నేను నా సాక్షము తెలుపక మునుపే వారికి తెలియ పర్చిన దేవుడు మా అందరి విశ్వాసాన్ని బలపర్చారు. నా సాక్షాన్ని కన్నీటితో తెల్పాను. ఆశ్చర్యము ఆనందంతో ఉక్కిరి బిక్కిరయ్యింది. యిది జరిగిన తర్వాత ఒక్క సంవత్సరము దాటిననూ నా భార్య గర్భము తెరువ బడలేదు. సైతాను అనుచరులందరికీ హేళన చేయు అవకాశం కల్గింది. "ఆలి చూలు లేదు, కొడుకు పేరు సోమలింగమట ఆలి అనగా భార్య చూలు అంటే గర్భం. అప్పటికి నా భార్య పేరు రాధగా మారి ఎస్తేరు రాణిగా బాప్తీస్మం తర్వాత పాస్టరు గారు మార్చారు. 8 నెలల కొకసారి డాక్టర్లు ఇంజక్షను యిస్తేనే నెలసరి సంభవిస్తుంది. ఆ తర్వాత మరొక 8 నెలలు గడిచాయి.

అది 1992వ సంవత్సరములో చాల నీర్సంగా ఉన్న ఎస్తేరునకు మూత్ర పరీక్ష చేసారు. డాక్టర్లు చెప్పిన రిపోర్టు విని అవాక్కయ్యాము. ఆశ్చర్య చకితులమై అంతా

విభ్రాంతితో నిలిచాము. నా భార్య 2 నెలల గర్భవతి అని తెల్పారు. ఇది ఎట్లు సాధ్యము? అసాధ్యాలు సుసాధ్యాలు చేయువాడు నేను చేయలేని అసాధ్యమైనది ఏదైనా కలదా అని 90 సంవత్సరాల వయస్సు గల అబ్రహాము భార్య శారా స్త్రీ ధర్మము లోపమయిన కాలంలో వాగ్దానమిచ్చిన దేవుడి నెరవేర్పునిచ్చాడు కద! ఈ రిపోర్టు చూచిన డాక్టర్లు ఆశ్చర్యపడి, మీరు నమ్మిన దేవుడు చాలా గొప్పవాడన్నారు.

డాక్టరు గారితో "అయ్యానాకు ఆడపిల్లను దేవుడిస్తున్నారన్నాను. అదెలా సాధ్యము? 5వ నెలలో స్కానింగు చేస్తేనే తెలుస్తుంది కదా! నేటికి కేవలము రెండవ నెల మాత్రమె. ఒకవేళ జవాబు తారు మారైతే లోకానికి ఏమి చెప్పుకోగలవయ్యా" అన్నారు. నేను నమ్మిన నా రక్షకుడు అబద్ధమాడుటకు నరుడు కాదు. అసాధ్యమైనదేదీ ఆయనకు తెలియదని తెల్పాను. ఎందరో ఆశతో కనిపెట్టిన రోజు 1993వ సంవత్సరము జనవరి 23వ తేదీ అందరి అనుమానము నివృత్తి చేస్తూ పాప జన్మించింది. ఆమె ఆశ్చర్యానందాలనందించినందుకు దేవదూతగా ఆదూత బహుమానానికి ఏంజల్ అని పేరు పెట్టాము.



**ప్రభుసేవకై పిలుపు అందుకొనుట :-** నా కుమార్తె పుట్టుకను బట్టి అనేకులు ఆశ్యర్యపడి నేను నమ్మిన క్రీస్తు గురించి తెలిసుకోవాలని కోరి మా ద్వారా మా సంఘ పాస్టరు గారి సందేశాల ద్వారా ప్రభుని నమ్మారు. వారితో మా స్వకీయులంతా అన్న, అమ్మ, మామయ్య అక్క వారి బంధువులంతా మార్పు చెందారు. పాప పుట్టిన 7 నెలలకు ప్రభువు సూటిగా నన్ను సేవకు రమ్మని పలిచారు. నేను వెంటనే లోబడలేదు. నేను పని చేసి సంపాదించిన సొమ్ము సేవకిస్తానని ఆలోచించాను. నా ఉద్యోగము ద్వారా ధనసహాయము కన్నా, నన్నే కోరుకున్నారు. 5 సుదీర్ఘ సంవత్సరాల పోరాటము తర్వాత నేనే ఓడిపోయాను.

కండక్టరు ఉద్యోగము టీచరు ట్రయినింగు ఎన్నికలో వంచన లంచాలు మోసము వల్ల బాధ పడగా పోలీసు ఉద్యోగానికి పిలిచినను వెళ్ళలేదు. ఆ రోజుల్లో గొప్ప విశ్వాసి సాక్షము నన్ను మార్చింది. ఈలోక భోగములు ధన సంపాదన కన్నా ఆత్మల జాలరిగా జీవించి సృష్టి కర్తను సంతోషపెట్టుట నా కర్తవ్యమని భావించాను. సువార్త బోధించువారి పాదాలు అతి సుందరమైనవని గ్రహించాను. క్రీస్తును వెంబడిస్తే సిలువ నెత్తుకోవాలని తెలిసుకొన్నాను. సేవకు జాప్యం చేస్తున్న రోజుల్లో క్షయవ్యాధి పీడితుడనై

రక్తం కక్కుకునే వాడిని. ప్రభుని పిలుపును నిర్లక్షం చేసినందున ప్రభువు పరీక్షగా భావించి పశ్చాత్తాపంతో సేవ చేస్తానని నిబంధన చేసికొన్నాను.

మరొక అద్భుత స్వస్థత లభించింది. సేవంటే భయం కల్గేది. ప్రభువే లోకంలో శ్రమ కల్గును ధైర్యం తెచ్చుకోమన్నారు. నాగటిపై చేయివేసి వెనుకకు తిరగరాదన్నారు. ఇక సంపూర్ణ సమర్పణతో 1999 ఆగస్టు 8వ తేదీనుండి ప్రభుపాద దాసుడనయ్యాను ప్రభువు స్పష్టమైన పిలుపు మేరకు ఖమ్మం జిల్లా మధిర మండలము సిరిపురం గ్రామంలో సేవ ప్రారంభించాను. సేవారంభంలో ఆహారము కరువై ఆదరించే వారు లేక చాల శ్రమలు భరించాను. నా ముందు పశువులు కడుపునిండా కుడితి తింటున్నప్పుడు ఏడ్చేవాడిని. కోళ్ళు నిశ్చంతగా గింజలు ఏరుకొని తింటుంటే నాకు ఆకలి తీరడం లేదని దు:ఖ పడేవాడిని నా కుమార్తె ఏంజల్ కొరకు ప్రకింటి వారిచ్చిన భోజనంతో స్కూలుకు పంపేవారం మేము ఏమినిస్ట్రీ వారి ద్వారా సహాయం పొందుట దేవుని చిత్తంలో లేదని గ్రహించి ఓర్పుతో శ్రమలు సహించాము.

మేము నమ్మిన రక్షకుడు అంచెలంచలుగా ఆర్థిక సహాయమందించగా స్థిరపడి కన్నీటితో విత్తువారు సంతోషముతో పంట కోస్తారన్న వాగ్దానము మీద ఆధారపడి ప్రార్థించగా, అద్భుత స్వస్థతలు, రక్షణ పొందుట, దయ్యములు దూరమగుట మొదలగు సూచక క్రియలు ప్రభువు నామములో జరుగగా నన్ను మాంత్రికుడని దూషించేవారు. నిందా దూషణలలో సుగంధముగా నన్ను మార్చారు. అనేక సోదరీ సోదరులను ఆత్మీయులుగా నా సేవలో సహకారమందించు ధన్యత నిచ్చారు. ఎన్నిక లేని నన్ను తక్కువ చదివి అనేకులచే తృణీకరించబడిన నన్ను ప్రభువు ప్రేమతో కరుణించి ఉన్నత పిలపునిచ్చి సేవలో ధన్యుడిగా మార్చిన గొప్ప ప్రేమకు నేనేమివ్వగలను? ఎలుగెత్తి స్తుతించి కృతజ్ఞత తెల్పుట నావిధి.

ముగింపు :- నా సేవకై ప్రార్థించండి నా అడ్రసు

**బ్రదరు. పాల్‌రాజ్.బి**
స్టాండింగ్ ఇన్ గ్రేస్ మినిస్ట్రీ,
మధిర, ఖమ్మం జిల్లా.
9966362780

*** ***

# నా గతిని స్థితిని మార్చిన క్రీస్తు నా రక్షకుడు.

సంగీతజైన్.

మత్తయి 11:28

"ప్రయాసపడి భారము మోయు సమస్త ప్రజలారా నా యొద్దకు రండి. నీను విశ్రాంతి కలుగజేతును".



నాపేరు సంగీత జైన్. నా జీవితములో సంభవించిన మూడు ఘట్టాలను సాక్షముగా మీతో పంచుకోవాలని ఆశిస్తున్నాను. నేను జైనుల మతస్తురాలిని. పూజలు చేయు కుటుంబుమలో జన్మించిన 10వ యేట నా జీవితంలో మరపురాని అనుభవము ఏదనగా, ప్రపంచములో నాకేదీ చింత అనేది లేదన్న మంచి వయస్సులో నా తల్లిదండ్రుల కారు వెనుక సీటులో కూర్చున్నాను. ఆ క్షణంలో నా చుట్టూ డాక్టర్లు, అంబులెన్సులుండుట చూచాను. అంతేకాదు వారి మాటల్లో నేనిక నడువలేనని చెప్పగా విన్నాను. అప్పటి వరకు నేను కేరింతలతో ఆడుతూ పాడుచూ పరిగెత్తుతూ నృత్యం చేయగల సమర్ధవంతురాలిగా జీవించాను. కారు ప్రమాదంలో నా కాళ్ళు పనిచేయనందున జారెడు కుర్చీకి పరిమితమయ్యాను. నా జీవితము తారుమారైంది. రోడ్డుపై అగి నన్ను చూచి జాలిపడేవారు. నిరుత్సాహం నన్ను ఆవరించింది. అందరి వింత చూపులు నన్ను చాల బాధించేవి. నా కలలు ఫలించవని గ్రహించాను. నీనెందుకు పనికిరాని జీవితం జీవించాల అని దుఃఖిచేదానను. సరిగ్గా నేను 12వ గ్రేడ్ చదివే రోజుల్లోయవ్వనస్తుల అందాల పోటీలో పాల్గొనాలనే ఆహ్వానమందింది. అది మిస్ఇండియా పోటీలవంటిది. వాషింగ్టన్లో జరుగునని తెల్పారు. 20 సంవత్సరాలలోపు వయస్సున్న వారికే పరిమితము. నేనయితే అనర్హురాలనని తలంచగా మా తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్ల ప్రార్ధన ద్వారా దేవుని చిత్తాన్ని గ్రహించి పోటీలలో పాల్గొనమని ధైర్యం తెలిపారు. దేవుడు సూటిగా నాతో మాట్లాడారు. నీకు నేనిచ్చిన తలాంతులనుపయోగించుకో.

ఫలితం పొందినపుడు నాకివ్వవలసిన మమిమను నాకందించు చాలునన్నారు. దేవుడిచ్చిన ప్రతి మంచి చెడు అనుభవాలకై కృతజ్ఞత తెలుపమన్నారు ఎందుకనగా అన్ని పరిస్థితులు దేవుని అధానంలో గలవు. మా యింటికి 2గంటల దూరంలో ఆపేజింటు జరిగే స్థలము నిర్ణయమయింది. నేను కొన్ని అవసరమై పూర్తి చేయవలసినవి యింటి వద్ద మరిచిపోయాను. సరిగ్గా సాయంత్రం 6 గంటలకు గమ్యం చేరగా భోజనం పెడ్తారని తలంచాను. కానీ నాకేమి భోజన సదుపాయాలునివ్వలేదు. తెల్లవారి

ఆకలితోనె లేచాను. నాకు చాల భయము ఆందోళన అధికమైంది. నా గదిని వారంతా మరిచిపోయారు. పోటీ సమయంలో ఇంట్వర్వ్యూ ఆరంభమైంది. దానికై 25% మార్కులుంటాయి. నాముందుగా ముగ్గురు న్యానిర్ణేతలున్నారు. 5 నిమిషాలలో ఏదైనా ప్రశ్నించవచ్చును. వారికి కరచాలనం చేసాను. ఎలా వున్నారని గ్రీటింగ్స్ తెలిపాను. అన్ని మర్యాదలు పూర్తయిన వెంటనె ఒకరు ప్రశ్నించారు. "నీవైతే జారెడు కుర్చీలో ఉన్నావుకదా యిక్కడెందుకున్నావు?" అన్నారు. నాకు ఆకలిగా ఉంది, వణకు పుడ్తుంది నిద్ర వచ్చేస్తుంది. ఇక ఏడ్చుటకారంభించాను. నాతోపాటు పోటీకి వచ్చినవారు 30 మందిలో నేను మాత్రమే వీల్‌ఛైర్‌లో కూర్చుని వున్నానని ఆ రీతిగా ప్రశ్నించారా? అని తలంచాను. ఆ తర్వాత ఏడ్పు ఆపాక నేను నాగది చేరి అమ్మకు ఫోన్ చేసాను. జరిగిన అనుభవం ఆమెతోచెప్పగానే ప్రతి పరిస్థితికి అన్ని సమయాల్లో దేవునికి కృతజ్ఞత తెల్పాలమ్మా అని హెచ్చరించగా, పేలవంగా అతిస్పష్టంగా ప్రభువా నీకు వందనాలయ్యా అని నోటితో ఒప్పుకున్నాను. చివరి ఘట్టము వేదికపై అందరూనిలిచి పరీక్షించబడు సమయం వచ్చింది. ఒక్కొక్కరి పేరు చదువుతున్నారు. కనీసము 8మందిలో ఒకరిగా వస్తే అదే చాలని ఆశించాను. నా గుండె గాబరాగా కొట్టుకుంది. ఆత్రంగా ఉన్నాను. ఆ తరుణంలో 7వ వ్యక్తి పేరు తెల్పారు. సరిగ్గా నా ప్రక్క అంతంగా వున్న అమ్మాయిని పిలుస్తారేమోనని తలంచుచున్న సమయంలో నాపేరు పిలిచారు.

ఆశ్చర్యంతో దేవుని స్తుతించసాగాను. నా 8వ స్థానం నుండి నాల్గవ స్థానంలో నిలిచాను. దేవుడు అదృశ్యంగా సహాయం చేస్తున్నారు. ప్రతి అడుగులో సహాయం దొరికింది. ఏమి జవాబు చెప్పాలో ప్రభువలే తెలుపుతున్నాడా. ఆయన రాజ్యాన్ని నీతి మొదటే వెదకితే మిగిలనవన్నీ ప్రభువిస్తారన్న మాట సత్యము. అంతేకాదు అడుగుము నీకిస్తాను. నీపట్ల నాకున్న ఉద్దేశ్యలన్నీ నాకు తెలుసు. అవి నీకు మేలుకరమైనవన్నారు.

నా పట్ల నిజమగుట నాకు ఆశ్చర్యము ఆనందం కల్గించాయి. ఏమి చేయాలో ప్రభువే నేర్పిస్తున్నారు. క్రమంగా మూడవస్థానము ఆ తర్వాత రెండవస్థానములోనున్న పేర్లు పలుకుట వింటూ వింతనాశ్చర్య పడే సమయంలో నాకన్నా అందమైన వనిత పొడుగ్గానున్నమ్మాయి పేరుంటుందని ఆలోచించాను. నాకు రెండవ స్థానము వస్తుందనె ఆశపడ్డాను. రెండవస్థానంలో నాకు వస్తుందని తలంచిన పేరు చదివేసరికి నా ఒక్కపేరు మిగిలిందని గ్రహించాను. నా కళ్ళనిండా నీళ్ళు నిలిచాయి. ఎంతో అందమైన వనితలు ఆరోగ్యంగా అంగవైకల్యం లేనివారుండగా నేను మొదటి స్థానంలో నిలిచి ప్రప్రధమంగా వాషింగ్‌టన్ చరిత్రలో మిస్‌టీన్‌గా ఎన్నికకాగలనని నా కలలోకనీసం తలంచనేలేదు. యిది నా ఒక్కదాని విజయము కాదు. అది నా పరలోకపు తండ్రిదే యీ విజయమని

నమ్మాను. వెంటనే నన్ను గెలిపించిన ఒక జడ్జిగారితో ప్రశ్నించాను. "నేను మీరడిగిన ప్రశ్నకు ఏడ్చానుకదా! నన్నెలా గెలిపించారండీ అనగానే "అమ్మా, అందరిలో నీకే ఎక్కువ మార్కులు వచ్చాయి. ఎన్ని కఠిన ప్రశ్నలు ప్రశ్నించిననూ నీ కళ్లు, కన్నీళ్ళతో నిండిననూ ఎంతో ధైర్యము, బలంతో చెప్పిన జవాబులు మాకు ఆకర్షించాయి" అన్నారు.

మా అమ్మ నాకిచ్చిన సలహాను బట్టి అన్ని సమయాల్లో కృతజ్ఞత తెల్పుట చాల అవసరమని ప్రతి వ్యక్తి తెలిసికోవాలి. యిది నా విజయాని కిటుకు. రాజు హృదయాన్ని నదీ ప్రవాహంగా త్రిప్పగల దేవుడు జడ్డి హృదయాలలో కృప నుంచాడు. ఈ గొప్ప అనుభవంనకు ముందు మా జీవితాలను క్రీస్తు రక్షించిన విధము ఆశ్చర్యం కల్గిస్తుంది. గతంలో 10 సంవత్సరాల వయస్సులో నేను ఎదుర్కొన్న కారు ప్రమాదంలో నాకిక జీవితమే లేదని తలంచాను. నా జీవితంలో ఎదుర్కొన్న గొప్ప అనుభవాలేనన్ను చాలధీరురాల్నిగా నలిపింది.

**మాకుటుంబ రక్షణాభవం**

మా కుటుంబము సదాచారాలు ఆచరించే జైనుము. మా కారుప్రమాదం పేపర్లలో ప్రచురిచుట టి.వి. వార్తలు ద్వారా ప్రజలకు తెలియుట వల్ల ప్రపంచమంతా మా కోసం ప్రార్ధించింది. కొందరు ప్రార్ధనలు పంపించి యిది రోజూ చదివితే మీ పాపకు స్వస్థత లభిస్తుందని తెల్పేవారు. మా తల్లి ఉదయమునుండి రాత్రివరకు అన్ని దేవతలకు ప్రార్ధలను చేసేది. ఏ మార్పు సంభవించలేదు. మా అమ్మకు తలనొప్పి చాల తీవ్రంగా ఉండేది. అందరూ పంపిన ప్రార్ధనలు చేయుటమానేది కాదు. చాల బాధతో ఒత్తిడితో నలిగిపోయి దుఃఖంతో గడిపేది. మా తల్లి దండ్రులు వేలకొలది డార్లు దానం చేసి పుణ్యం సంపాదించదలిచేవారు. డబ్బు ద్వారా పూజలు చేస్తే నాకు స్వస్థత లభిస్తుందని ఆశించేవారు. విచారము, ఒత్తిడి ఆవరించి విచారంతో గడిపేవారము.

**క్రీస్తు నమ్మిన విశ్వాసితో పరిచయం**

ఒకసారి క్రీస్తును నమ్మిన వ్యక్తి మా యింటికి వచ్చి ఆయన నామంతో ప్రార్ధించాడు. క్రీస్తు గూర్చి సువార్తను వివరించి స్వస్థతకై ప్రార్ధన చేసాడు. నాకయితే దేవుడికి నాపై కోపం కలుగటను బట్టి నన్ను జారెడు కుర్చీలో జీవించమని నిర్ధేశించారని తలంచేదాన్ని. పాపము వల్ల కర్మ అని సరిపెట్టుకున్నాను. కానీ క్రీస్తు ప్రభువు ప్రేమామయిడనియు, క్షమించువాడనియు, దయగలవాడు, నా కొరకై మరణించేటంత ప్రేమ కనపర్చాడని చెప్పారు. నాకు ఆయన మాటలన్నీ నమ్మదగినవిగా ఎంచి యేసును గూన్చి తలంచేదాన్ని. ఆయన ప్రేమ క్షమగలవాడని తెలిసికున్నాను. ఆయన ఒక

క్రైస్తవ కుటుంబాన్ని పరిచయము చేయగా వారు మమ్ములను క్రైస్తవులు ఆరాధించే ప్రార్ధనా మందిరానికి ఆహ్వానించారు. మా తల్లిదండ్రులకు చర్చికి వెళ్ళుటకు అయిష్టత కల్గినను నా స్వస్థత కొరకై తగ్గించుకొని ప్రతి ఆదివారమే, బుధవారము చర్చికి వెళ్ళేవారము. కొన్నిసార్లు వారితో సూటిగా చెప్పేస్తే మంచిదని ఇక రాలేమని తెల్పాలనుకొనేవారము. ఒక రాత్రి మా తల్లిదండ్రులతో నేను కూడా ప్రార్ధనకు వెళ్ళాము. వారు హృదయంలో మౌనంగా ప్రార్థించారు.

" యేసూ, నీవే నిజమైన దేవుడైనచో ఈ రోజు మిమ్ములను కనపర్చుకోవాలి, లేనిచో ఇక ఎన్నటికీ మేము మీ సన్నిధికి రాము అని తెల్పాము. నేను కూడా నా తల్లిదండ్రుల కొరకు ప్రార్థించాను. "యేసయ్యా, నాకయితే నీవే నిజమైన దేవుడవనే దృఢనమ్మకముంది. నా తల్లిదండ్రులకు ఈ రోజే మీ ప్రభావాన్ని తెలియపర్చండి. లేకపోతే వారు తిరిగి నన్ను చేరుకోలేరు. మరి చర్చికి రామన్నారు అని దీనంగా భారంతో ప్రార్థించాను. చర్చి ఆరాధన పూర్తికాగానే వేదిక మీదకి ముందుగా రమ్మని ఆహ్వానించారు. కొందరు స్త్రీలు నన్నుచుట్టుముట్టి ప్రార్థించారు. నన్ను ప్రార్థించమని తెల్పారు. ''యేసూ, నేను నిన్నుప్రేమిస్తున్నాను. నేనీ రీతిగా ప్రార్థించుటకు ప్రయత్నించగానే నేను మాట్లాడుటకు తడబడి మాటరాలేదు. నాపైకి పరిశుద్ధాత్మ అభిషేకం ఆవరించిందని తెల్పారు. మా తల్లిదండ్రుల కేమి అర్ధము కాలేదు. అది పరిశుద్ధమైనది గనుక పర్వాలేదని తలంచారు. కొందరైతే అది పవిత్రమైనది కాదు దురాత్మగా తెల్పారు. ఆ దుర్మాత్మను వదిలించాలంటే ఉపవాసంతో ప్రార్థించాలని, అది తర్వాత ఆదివారంగా నిర్ణయించారు.

ప్రతి ఆదివారం కూడా మేమంతా చర్చికి వచ్చి ప్రార్ధన చేయగా ఏమి మార్పు సంభవించలేదు. నాల్గవసారి మేము వెళ్ళినపుడు నా తల్లికి చాల కోపం వచ్చింది. చర్చి సభ్యులు దురాత్మను వదిలించుట లేదు. వూరకనే చర్చికి రావడం వ్యర్థమని తలంచి ముందుగా నున్న వేదిక సమిపానికి రావాలని తానే ప్రార్థించుకున్నది. ఆ రాత్రి ఒక వింత అనుభవం మా తల్లికి కల్గింది. ఆ రాత్రి అప్రయత్నంగా ఆమె రెండు చేతులు జోడించి మోకరించి ప్రార్థించింది. పరిశుద్ధాత్ముడే అమ్మతో ప్రార్థించే ఆత్మను నింపారు గనుక మంచి ప్రార్ధన చేయగల్గింది. "యేసయ్యా, నీవు నాకు కావాలి ప్రభూ". ఆ క్షణంలో వెన్న కరిగిన రీతిగా ఆమె తల నుండి పాదము వరకు కరిగిపోయిన భావంతో క్రీస్తు ప్రసన్నత ఉనికి అద్భుత ప్రేమ భావంతో ఆవరింపబడింది. అది చెప్ప నశక్యమైన వింత మధురానుభూతిగా మాటలలో వర్ణింపతరం కాదని చెప్పింది. ఆ అనుభూతికై ఏమైనా చేయలనిపించగా 30 నిమిషాల వరకు

దివ్యానుభవంతో మైమరిపోయింది. ఆమెకు పరిశుద్ధాత్మ తాకిడి వల్ల యీ వింత అనుభవం కల్గిందని అవగాహన కల్గి మాతో సాక్షం చెప్పింది.

పరిశుద్ధాత్మ అనగా ఏమి? అని తెలిసిన క్రైస్తవ భక్తులను సంప్రతించగా అది దివ్యానుభవం ఉచితంగా లభించింది. దేవుని వరమని తెల్పారు. అంతేకాదు దీని వల్ల గొప్ప శాంతి, ఆనందం, ప్రేమానుభవంతో నింపబడగలరు గాని అది స్పృహ కోల్పోవుట జరుగదని స్పష్టంగా వివరించారు. కొన్నిసార్లు దైవనుగ్రహంతో దేవదూతలు భాషలో మాట్లాడు అనుభవం కలుగతుందని కూడా తెల్పారు. మా అమ్మకు వారు చెప్పిన పరిశుద్ధాత్మ వివరణ పూర్తిగా అర్ధము కానప్పటికీ చాల మంచి భావముగా పరిపూర్ణంగా అది అనుభవించాలన్న తీవ్ర తపన కల్గింది. ఒకరోజు మేమంతా స్కూలుకు వెళ్ళిన తర్వాత ఆమె పరిశుద్ధాత్మ అనుభవం సంపూర్ణంగా కోరుకొని ఏకాంతంగా ప్రార్ధించాలని నిర్ణయించుకున్నది. ఆమె మౌనంగా కూర్చుని కనిపెట్టు చుండగా నోరు కాస్త తెరచుకున్నది.

ఆమెకు ఆ క్షణంలో ఆమె తెలియని భాషలో మాట్లాడుటకారంభించింది. ఆమె ఏకంగా నృత్యం చేయసాగింది. అంత ఆనందంగా గంతులు వేసే అనుభవాన్ని ఎవరూ ఎన్నడూ చూడలేదు. అది దేవునివ్ల కల్గినదే దావదు వలనే నాట్యమాడి దేవుని స్తుతించుట యిదేనా! అనిపించింది. మేము స్కూలు నుండి వచ్చేసరికి ఆనందంతో ఉత్సాహంగా కన్పించింది. నా ప్రమాదము జరిగిన నాటి నుండి మా అమ్మ దుఃఖంతో చిరునవ్వు కూడ ఆచూడని మేము నవ్వుతూ కేరింతలతో నున్నఆమెను చూచి ఆశ్చర్యపడ్డాము. మొదటి అద్భుతము మా నాన్నగారి గుండె స్వస్థత చూచాము. మా అమ్మ తన చేతిని నాన్న బలహీనమైన గుండెపై నుంచి ప్రార్ధించారు. గతంలో కొంచెము దూరము కూడా నడవలేని స్థితిలో నున్న మానాన్నగారు ఆ తర్వాత దాదాపు మైలు దూరం సునాయసంగా నడిచారు. మా అమ్మలో గల మార్పును బట్టి మా పెద్దక్క కూడా ఆత్మాభిషేకం కావాలని కోరుకున్నది. ఆమె కూడా ఆసక్తితో ప్రార్ధించగా పరిశుద్ధాత్మ అభిషేకాన్ని పొందగా పెంతుకొస్తు పండుగనాడు వారు అన్య భాషలలో మాట్లాడారు. అంతా ఆశ్చర్యపడిన వాక్యము నిజమయింది. వీరందరి అనుభవాలు నాలో చైతన్యము కల్గించగా నాకు కూడా యీ అనుభవం కావాలిన ఆశించాను. నా నోరు తడబడి ప్రార్ధన ఆగిపోయింది. దురాత్మ ప్రభోధమని తలంచానుగాని ఒక దైవజనుడు 2 గంటలు ఫోనులో నా కొరకు ప్రార్ధించి, యిది పరిశుద్ధాత్మ అనుభవమేనని స్థిరపరిచారు. దేవుని స్తుతించాము. అంతలో నేను కూడా అన్యభాషలలో మాట్లాడు అనుభవాన్ని పొందాను. చర్చి వారంతా దైవాత్మను దురాత్మను గుర్తించలేని వారయ్యారు.

గతంలో నేను మా తల్లిదండ్రులు చర్చి మానుకోకుండా రావాలనని చేసినప్రార్థన ఆలకించారు. మా అందరికి పరిశుద్ధాత్మను దయచేసారు.

ఆ తర్వాత రెండవ అక్క, నాన్నగరాఉ కూడ ఆత్మతో నింపబడుట మాకు పరమానందాన్ని కల్గించింది. మా కుటుంబమంతా వింతైన ఆనందం, శాంతి ఉ త్సాహాంతో నుండుట చూచి యితరులంతా గొప్ప ఆశ్చర్యంతో ప్రశ్నించేవారు. గత నాలుగు సంవత్సరాలుగా లేని ఆనందం ప్రభువు మాలో నిలిచి నందున మాకు గొప్ప మార్పు కల్గింది. హల్లెలూయా. నాకు ఒక చిన్న తమ్ముడు 5 సంవత్సరాల నుడి వాడి ఆనందం మా ఆనందంలో ఆధారపడి ఉండేది. కాని 13 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి మూత్రపిండాల వ్యాధి సోకి చాల బాధపడేవాడు. డయాలసిస్ అవసరమని డాక్టరు తెల్పారు. 3 సంవత్సరాలు మాత్రమే జీవించగలడని తెల్పారు. సాధారణ కిడ్నీలు 0–150 మిల్లీ గ్రాముల ప్రోటీను ఉత్పత్తి చేయగా మా తమ్ముడు 9000 మి.గ్రాములు ప్రోటీన్లు యూరినులో బయట పడుట బాధ కల్గించింది. డాక్టర్ల అంచనా తారుమారు చేస్తూ క్రీస్తుపై ఆధారపడి ప్రార్థించగా ఆయనను నమ్ముకున్న వారెవరూ సిగ్గు పర్చ బడరనే సత్యాన్ని నమ్మినందున చివరకు రోజులు 6 మి.గ్రా వరకు ప్రోటీన్లు ఉత్పత్తికి మార్పు కల్గి ఆరోగ్య వంతుడయ్యాడు. ఆ తమ్ముడు ప్రార్థించి పరిశుద్ధాత్మను పొందుకోగల్గాడు. డాక్టర్లు నేడు ఆరోగ్యంగా వున్న తమ్ముడిని చూస్తూ మీ దేవుడు అద్భుతము చేసారని ఒప్పుకున్నారు. నన్ను మాత్రము యింకనూ జారెడు కూర్చికి పరిమితమయ్యానని నీ దేవుడు నిన్ను స్వస్థతపర్చలేదేమి? అని ప్రశ్నించగా, ఆయన సమయంలో నన్ను కనికరించగలనని చెప్పేదానను.

నాకు సరిగ్గా 15 సంవత్సరాల వయస్సు వచ్చినపుడు ప్రభువు మా అమ్మకు ఒక వాగ్దానాన్నిచ్చారట. నేను ఆమను స్వస్థపరచకమునుపే మిలియన్ల ప్రజలు ఆమెను గూర్చి తెలిసికుంటారని తెల్పారట. సాధారణ వ్యక్తిగా జీవించు నాకెట్లు సాధ్యమగును. ఏదెట్లున్ననూ, నేను వాషింగ్‌టన్ పేజేంట్ సమయంలో మిస్‌టీన్ పోటిలో ప్రధమస్థానాన్ని పొందగా నా కథంగా టెలివిజన్‌లోను వార్తా పత్రికలోను ప్రపంచమంతా మిలియన్ల ప్రజలు నా గూర్చి తెలిసికొనగల్గారు. ప్రభువిచ్చిన మొదటి వాగ్దానము నెరవేరగా, రెండవ వాగ్దానం నా స్వస్థత కూడా ప్రభువే చేయగలరనే నిరీక్షణ కల్గియున్నాను. మరోక నూతన వాగ్దానమిచ్చారు. మమ్ములను ఆత్మ పూర్ణులుగా చేయగల్గారు గనుక స్వస్థతా వరాన్ని ప్రసాదించి మేము చేతులుంచి ప్రార్థించువారికి స్వస్థత పొందు ధన్యత లభిస్తుందనియూ, ఆ తర్వాత నాకు స్వస్థతనివ్వగలరని తెల్పారు. మేము మా కుటుంబము యెహోషువా వలె ప్రభువునె సదా సేవించగలమని నిబంధన

చేసికోగల్గాము. కొన్ని నెలల తర్వాత మా దేవము ఇండియాకు ప్రయాణమయ్యాము. మాస్వకీయులు మధ్య సాక్షమివ్వాలని ఆశించాము. మేమే రక్షింపబడిన తర్వాత ఇండియా ప్రయాణంలో తోడుగా వుంటాననియు, దూతలను కావలియుంచి రక్షించగరని ప్రభువు అభయమిచ్చారు. దూతను ముందుగా నడిపించి, మా నోట ప్రభుమాట వుంచగలమని తెల్పుటను బట్టి బహూధైర్యంతో ఆనందంతో మా ప్రయాణము కొనసాగించాము. ఆయన వాగ్దానమిచ్చి నెరవేర్చే దేవుడని నమ్మాను. దేవుడు సర్వశక్తిమంతుడు బలవంతుడైన ప్రభువనకేమి అసాధ్యము కానేరదు. ప్రతి బోధలో వ్యాధిలోన్ను వారిపై చేతులుంచి యేసు నామముతో ప్రార్ధించగా పరిశు ద్ధాత్మ ఉనికి మాపై నిలిచి అన్య భాషల అభిషేకము కల్గేది. అకస్మాత్తుగా ప్రతివ్యక్తికి పశ్చాత్తాపం కల్గుట, అసంకల్పిత చర్యగా దుష్టశక్తులు దూరమగుట స్వస్థతలు సంభవించుట, వారంతా ఆత్మతో నింపబడి దేవుని స్తుతించి ఆరాధించుటను బట్టి మేము పరమానందభరితులమై దేవుని కీర్తిస్తున్నాము.

ఈ రీతిగా ప్రతి సంవత్సరము ఇండియా వెళ్ళి అద్భుతమైన స్వస్థతలను జరిగించుట ప్రభువు చిత్తమైనందున అమెరికాలో, స్వదేశంలో ఆయన సేవ చేయు ధన్యులమగుట దేవుని చిత్తముగా తలస్తున్నాము. ముఖ్యముగా మేమే క్రీస్తు ప్రేమకు సాక్షులముగా ఎందరో స్నేహితులలో అపరిచితులలో సువార్త బోధించు భారంకల్టియున్నాము. భూదిగంతాలలో మేము సాక్షులముగా నుండాలని 2002లో వేసవిలో వాగ్దానము పొందాము. ఈ రీతిగా ఎన్నో సంఘాలలో ఆస్పత్రులలో మారుమూలకు గ్రామాలలో వ్యాపార సంస్థలలో వీధిమూలలలో మార్కెట్టు స్థలాలలో చేయు ప్రసంగాలన్ని ప్రజలు ఆసక్తితో వినుట ప్రభువు సిద్దపాటు యిచ్చుట వలననే సాధ్యమయ్యేది. వివిధ ప్రజల సమస్యలలో ఉద్యోగాలలో ఆర్ధిక యిబ్బందులలో సకల రోగాలను స్వస్థతపర్చుటలోను మత్తుపదార్ధల బానిసలుగానున్న వారు విడుదల పొందుట, యివన్నీ యేసు దివ్య అద్భుత మధుర నామముతోనే సాధ్యములగుట విశేషము. 2005వ సంవత్సరములో నేను నా తల్లితో 5 వారాలు మిషన్ ట్రిప్‌గా విమానములో ప్రయాణము చేయునుండగా నేను నా సోదరి మార్కెట్ పనిమీద వెళ్ళాము. సరిగ్గా 10 సంవత్సరాల వయస్సు గల బాలురు శేఖర్ నన్ను సమీపించి కలువపూలు కొనమని అడిగాడు. అతని కండ్లు మామూలుగా కన్పించలేదు. అతని చూపులో దోషం కన్పించింది. నీకండ్లకు ఏమైనా లోపముందా? అని అడిగాను. కుడికన్ను పుట్టినప్పటి నుండి గ్రుడ్డిగా నున్నదన్నాడు. యేసు నామంతో ప్రార్ధిస్తే నీకన్ను బాగు కాగలదు బాబూ, నేను నీ కొరకు ప్రార్ధించనా? అని అడిగాను. నేను

ప్రార్థిస్తే యేసు నిన్ను బాగు చేస్తాడు అన్నాను. సైతాను నన్ను నిరుత్సాహపర్చాలని ప్రయత్నించాడు. ఒకవేళ జరుగక పోతే ఏమగును? కాని పరిశుద్ధాత్మ ఉనికి నన్ను ధైర్యపర్చింది. శేఖర్ కాస్త సిగ్గు పడిననూ ఒప్పుకున్నాడు. సరిగ్గా మార్కెటు మధ్య ప్రాంతంలో నా చేయి చూపి అతని నొసటిపై నుంచి ప్రార్థించాను. నేను నా సోదరి ప్రార్థించసాగాము. ఆ తర్వాత శేఖర్‌ను ప్రశ్నించగా నాకు చూపు కన్పిస్తుందని తెల్పాడు. హల్లెలూయా.

మాకెంతో ప్రోత్సాహం కల్గింది. విశ్వాసము పెరిగింది. ఉత్సాహంతో మరొక్కసారి ప్రార్థించాము. ఒక్కసారిగా ఎగిరి గంతులేసాము. యీ స్వస్థత గూర్చిన వార్త మార్కెట్ అంతా ప్రబలింది. అది అగ్ని జ్వాలలా అంతటా ప్రార్ధన అవసరాలెన్నో వుండగా అందరూ ప్రార్ధన చేయమని కోరారు. 30మంది పైగా చేరారు. ఆ రాత్రి చెవులతో వినలేనివారు స్వస్థత పొందారు. ఎన్నో నొప్పులు నుండి బాగయ్యారు. నలుగురు పరిశుద్ధాత్మతో నింపబడ్డారు. అన్య భాషల ద్వారా పరిశుద్ధాత్మ ఉనికి అనుభవించారు. చిన్నపాటి ఉజ్జీవ సభ జరిగిందని తెలుపగలము. మేము గమ్యము చేరే హడావుడిలో నున్నాము. మేము వెళ్ళు విమాన సమయము మార్చవలసివచ్చింది. ఇక మా యిల్లు అడ్రస్ కనుగొని యిల్లుచేరగా ప్రార్ధనలు కొనసాగించాము. ఇక తర్వాత 10 రోజులు 20 లేదా 30 మంది ప్రార్ధనలు కోరేవారు. ఎందరో రోగాలునుండి విముక్తి పొందేవారు. ఉబ్బసము కీళ్ళవాతము, హెర్నియా, డిస్క్ తోలగుట, సైనస్ సమస్యలు, కంటి లోపాలు, వినికిడి లోపాలు, దుష్టశక్తి ప్రభావితులు యీ రీతిగా ఎందరో రోగాల సమస్యల నుండి స్వస్థత పొందారు. పరిశుద్ధాత్మ కొందరిని తాకింది. కర్ణభేరి లేని ఒక స్త్రీకి క్రొత్తగా అవయవము ఏర్పడుట డాక్టర్లను ఆశ్చర్యపర్చింది. ప్రభువు స్వదేశంలో సేవను జయప్రదము చేయగా మరలా తిరిగి రావలసి వచ్చింది. నేను లాయరుగా పనిచేసే అమెరికాలో ఉద్యోగాన్ని వదులుట చాలా క్లిష్టంగా తోచింది.

సెప్టెంబరు 11 అమెరికా వచ్చి ఉద్యోగం విరమించి తిరిగి నవంబరు 11వ తేది ఇండియాలో అనాధశరణాలయాన్ని ఆరంభించాము. మా జీవితాలను సంపూర్ణంగా మార్చారు. పరిశుద్ధాత్మ మమ్ములను వదిలి పెట్టనందున ఆనందము శాంతి మా కుటుంబాలలో సర్వదా నిలిచియుండేది. మా ప్రార్ధనలు వినుట మాత్రమే కాదు ప్రతి ప్రార్ధనకు జవాబు లభించేది. మా కన్నీరు చూచుటయే కాదు కన్నీరంతా తుడిచేవారు మా ప్రభువే. మా ఆనందాన్ని చూచుట మాత్రమే కాదు మాతో కలసి ఉత్సాహాన్ని పంచుకొనేవారు. మేము అమెరికాలో నున్ననూ ఇండియాకు చెందిన వారంగా నిలిచాము. శాఖహరులుగా జీవించాము. హిందీ మాట్లాడేవారము. మేము క్రీస్తులో

మా హృదయం మార్చుకున్నాము. సృష్టి కర్తతో క్రొత్త సస్సంబంధాలనేర్పరచుకొని అతి సన్నిహితంగా జీవిస్తున్నాము. గతంలో నేను ప్రార్థించిన రీతిగా నీవు నిన్ను నిజదేవునిగా కనపర్చుకోమని అడిగి జవాబు పొందాను. ప్రియ చదువరీ, నీవు కూడా "యేసూ నీవు నాకు కావాలి. నిన్ను తెలిసికోవాలి. నీవు నాకు నిజదేవునిగా కనపరచుకొని దీవించు అని ప్రార్థించు. దేవుడు దీవించునుగాక .అమెన్. ఆశ్చర్యకదుడు, ఆలోచనకర్త, బలవంతుడైన ప్రభూ నిత్యండను తండ్రి సమాధాన కర్త నా యేసయ్య. హల్లెలూయా.

❋❋❋ ❋❋❋

## క్రీస్తే సర్వశక్తి గల దేవుడు అని ఆరాధిస్తున్నాను.

**నాగరాజన్,** మద్రాసు



*కీర్తనలు 7:17 "యెహోవా న్యాయము విధించువాడని నేను ఆయనకు కృతజ్ఞత స్తుతులు చెల్లించెదను."*

నా పేరు నాగరాజన్, హిందూ కుటుంబములో జన్మించి, అన్ని దేవుళ్ళను పూజిస్తూ దేవునితో జాగ్రత్తగా వ్యవహరించాలని కోరుకునేవాడిని. దేవునికి చాల భయపడి జీవించాలని ఆశించేవాడిని. బాల్యమునుండి బాగా చదువుకోవాలనియు మంచి ఉద్యోగము సంపాదించి డబ్బు సంపాదించి సుఖంగా జీవిస్తూ కుటుంబానికి సుఖసంతోషాలందించాలని చాల ఆశపడేవాడిని. నేను క్రైస్తవసంస్థలో విద్యాభ్యాసము చేసినందున క్రైస్తవుల దేవుడు యేసుక్రీస్తు అని సిలువ పటాలు చూస్తూ నిరాశావాది గనుక అసహాయుడై సిలువపై హీనంగా మరణించాడా అని ఆలోచించేవాడిని. క్రైస్తవులు కాస్త దర్జాగా జీవిస్తారనిపించేది. హిందువుల దేవుడు హనుమంతుని ఆకారము నుండి మనిషి ఉనికి కల్గిందని చదివాను. క్రైస్తవులు మతం మార్చుకొనుట వలన లాభము కల్గుతుందనియు మతం మార్చుటకు విశ్వప్రయత్నాలు చేస్తూ గొప్పలు చెప్పుకుంటూ యేసు ఒక్కడే దేవుడు. ఆయనే మార్గము. నిత్యజీవము అనగా పరలోకం చేరాలంటే క్రీస్తు ఒక్కడే దారి అని చెప్పేవారు. క్రీస్తు ఎందుకు మరణించాడు? పోనీ ఆయన అందరి దేవుళ్ళలో ఒకరైయుంటారా? నేను శ్రద్ధగా చదువుకొని ఆశ్చర్యంగా అమెరికాలో ప్రవేశించే భాగ్యం పొందాను. నా స్నేహితుడొకడు క్రీస్తును నమ్మి శ్రద్ధగా పవిత్రగ్రంధాన్ని

బైబిలు చదువుకొని ప్రార్థనలో చాల సమయము గడిపేవాడు. అందరితో మర్యాదగా మాట్లాడి, సహాయకారిగా ఉంటూ సత్ప్రవర్తనతో మెలిగేవాడు. ఆరోజుల్లో నా స్నేహితుడు హిందూమతంలో నుండి క్రైస్తవ విశ్వాసమలోనికి వచ్చాడు.

యీ అనుభవం వల్ల అతను స్వకీయులతో తోటివారితోచాలా హింసలు భరించేవాడు. క్రీస్తును నమ్మినందువల్ల చాల శ్రమలు ఎదుర్కోవాలా? ఎందుకింత ఓర్పుతో సహిస్తున్నాడు? ఖాళీగానున్న సమయమంలో యీ క్రీస్తు ఎవరు? ఈ లోకంలో ఎలా జన్మించారు? ఏ విషయాలు బోధించారు? మరణము ఎందుకంత హీనస్థితిగా ఎదుర్కున్నారు? తిరిగి లేచి సజీవంగా నిలిచి ప్రార్థించిన వారితో మాట్లాడేవారంటారు. ఎంతవరకు యీ సత్యాలు నిరూపణ కాగలవు? యీ ప్రశ్నలకు జవాబుగా నన్ను నా స్నేహితుడు ప్రతి ఆదివారము వెళ్ళే చర్చికి తీసుకొని వెళ్ళాడు. ఆ చర్చి నిర్వహించే పాస్టరుగారని తెల్పాడు. ఆ భక్తులు చాల ఓర్పుతో నశించిన శాంతిని, మానవుల్ని రక్షించుటకు మానవరూపంలో పేదవానిగా జన్మించి ఎన్నో బోధలు చేసి అద్భుతాలు, సూచక క్రియలు, స్వస్థతలు చేసి దీనులను ఆదుకున్నారు.

నేనే దేవుని కుమారుడననియు, పరలోక వారసులు కావాలంటే పశ్చాత్తాపంతో క్రొత్తగా జన్మించాలి. మంచి పరిశుద్ధ జీవితం జీవించి నిత్యత్వంతో చేరుట కాశించాలన్నారు. లేఖనాలు ప్రవచించిన సత్యాలు నెరవేరునట్లు త్యాగం చేసి మరణము పొంది, ఆయన నోటితో చెప్పినట్లే తిరిగి లేచి శిష్యులకు కన్పించి ఆరోహణమయ్యాడు. ఆయనను తలంచి ప్రార్థిస్తూ జవాబిస్తారు. ఎక్కువగా బైబిలు సత్యాలు సరిగా అవగాహన కల్గిస్తాయన్నారు. యేసు ప్రతివ్యక్తి నుండి ఏమి కోరుచున్నారో ఆలోచించాను. అందరు దేవుళ్ళు ఒక్కటే ఎన్నటికీ కాదు. క్రీస్తు బోధలు చాల ప్రత్యేకత గలవని నమ్మాను. నా సందేహాలకు ఒక్కొక్క ప్రశ్నకూ జవాబు లభించింది. మనస్సు తేలికయింది. మీరు సత్యమును తెలుసుకొంటారు. అది మిమ్ములను స్వతంత్రులను చేస్తుంది. అదే మానసిక స్వేచ్ఛ లభించింది. కంప్యూటరులో ఇంటర్‌నెట్ ద్వారా ఎక్కువ సత్యాలను చదివి తెలిసికోగల్గాను. దేవుని ప్రేమ గూర్చిన వివరాలన్నీ తెలుసుకొని ఎంత గొప్పప్రేమగల దేవుడని నమ్మి ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన బోధలను అనుకరించి ఆయన స్వారూప్యము లోనికి ఎదగాలనే కోరిక కలిగియున్నాను. నాకు సన్నిహితంగా నున్న యితనిలో క్రైస్తవుడు కుమారుడు. తుంటరి వ్యక్తి ద్వారా బాధకు గురై దెబ్బలు తిని యింటికి చేరగా అతని తండ్రి కొట్టిన వ్యక్తిని క్షమించుట ఆశ్చర్యం కలిగించింది. ఎంత సహనము ఎలా చూపించారు? క్రీస్తు నేర్పిన ప్రేమ వలననే కద! యీ అనుభవాలను బట్టి నా జీవితవిధానంతో నా ప్రాధాన్యతలన్నీ తారుమారయ్యాయి.

క్రీస్తు  నా ముందుగా నిలుపుకున్నాను. డబ్బు సంపాదించే ఆశయం మారింది. ప్రతి చిన్న విషయాల్లో దేవుని చిత్తము ఎలా తెలుసుకోవాలో అర్థం అయి ప్రార్థించి కనిపెట్టుట నేర్చుకోగల్గాను. ఆత్మతో ఆరాధించుట, యేసుతో నడుచుట, యితరులను ప్రేమించుట నేర్చుకున్నాను. దేవుని ప్రేమ గ్రహించగల్గాను. క్రీస్తుయందలి సత్యాలను గ్రహించుట ద్వారా స్వతంత్రత కలదని తెలుసుకున్నాను. ఏలా జీవించాలని నిర్ణయించుకుంటామో మన జీవితం ఆరీతిగా మారుతుందని తెలిసింది. రక్షణానుభవం పొంది క్రీస్తుబిడ్డగా నిలుచుటకై బాప్తీస్మ అనుభవాన్ని పొందాను. దేవుడు మనల్ని దేనికీ బలవంతంచేయరు. అన్నిటికీ స్వేచ్ఛనిచ్చారు. గనుక జాగ్రత్తతో ఆత్మీయ జీవితాన్ని భయంతో వణుకుతో కొనసాగించుచూ ప్రభువు ప్రేమలో సాగిపోతున్నాను. హిందూమతంలో నుండగా పొందలేని గొప్ప శాంతిని క్రీస్తును నమ్ముట ద్వారా పొంది ఆనందిస్తున్నాను. మీకీ ఆనందం కావాలంటే క్రీస్తునే ఆశ్రయించండి. ప్రభుని దీవెన కలుగుగాక. ఆమెన్.

*** ***

# క్రీస్తే సజీవుడైన దేవునిగా నమ్మి ఆయనకే మహిమనిచ్చి స్తుతించుచున్నాను

కీర్తనలు 46 : 1 **శ్రీమతి భారతి,** అమెరికా



దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు. ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు.

ప్రభువు దివ్యనామమునకే సదాస్తుతి మహిమ కల్గుగాక. మేము హిందూ సనాతానాచారములో నుండి క్రీస్తే రక్షకుడనియు, ఆపత్కాలములో సందర్శించువాడని తెలుసుకోగల్గాము. నా కుటుంబాన్ని అద్భుతరీతిగా దీవించారు. నేను నా సాక్ష్యము యితరులతో పంచుకొనక అనేకులు అన్యులు ప్రభువును అంగీకరించుట ఆశ్చర్యం కలిగించినది. పుస్తకరూపంలో సాక్ష్యము మరెన్నో ఆత్మలరక్షణ కల్గించునని ప్రార్థించి, నాయీ సాక్ష్యాన్ని మీకందించే కృప ప్రభువిచ్చారు. మేము ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు జిల్లాలో రేపల్లెలో నివసించేవారము.

నా వివాహము సాంబశివరావుగారితో కాకాని గుడిలో జరిగింది. చాలా పూజలు చేసేవారము. తిరుపతి దర్శించి ప్రతి మూడుసంవత్సరములకొకసారి

తలనీలాలు సమర్పించేవారము. సోమవారం శివుని పూజ, శనివారము వెంకన్న పూజ, గురువారము పీర్‌బాబా అనే ముస్లిం దేవుని ఆరాధించేవారము. ప్రతి శుక్రవారం లక్ష్మీదేవిని, సంతోషిమాతను ఆదివారము అంకమ్మ దేవతకు ఘనంగా పూజలు చేసి ఆరాధించుట పరిపాటి. నా భర్త మిలటరీ ఉద్యోగిగా పంజాబు, జమ్ము-కాశ్మీర్, రాజస్థాన్‌లో ఉద్యోగిగా నుండగా కాశ్మీరు విష్ణుమాత దర్శనమునకై ప్రసిద్ధి చెందిన కొండకు వెళ్ళి పూజలు చేసేవారము. అనేక పేరున్న బాబాలను దర్శించేవారము. ఉత్తర దక్షిణ దేవస్థానాలన్నీ దేశమంతా తిరిగాము.

నా పుట్టింటివారిలో గాని మెట్టినింటివారిలో గాని క్రీస్తును నమ్మినవారు లేరు. మేము ఉద్యోగరీత్యా దూరప్రాంతములో మిలటరీలోనుండగా నా భర్తకు వ్యాధి వల్ల చాల ప్రమాదస్థితిని ఎదుర్కొన్నాము. మా యింటిప్రక్కగా నివసించే ఒక కుటుంబము హిందూమతంనుండి క్రైస్తవులయ్యారు. వారు మమ్ములను దర్శించి ప్రేమతో ఆదరించి ధైర్యము చెప్పి క్రీస్తు నామములో అద్భుతాలు చేస్తారని క్లుప్తంగా తెల్పి ప్రార్థించారు. అద్భుతరీతిగా నిర్గ 15:26 "స్వస్థపర్చు దేవుడను నేనే" వాగ్ధానములను బట్టి నా భర్తకు స్వస్థత లభించినది. నేను యేసు నామములో ప్రార్థించు విధము తెలుసుకొని, నాకు తోచిన రీతిగా ప్రార్ధన చేయుటకు అలవాటు చేసుకున్నాను. నేనీ క్రొత్తమతంలో చేరుతాననే భయంతో క్రైస్తవుల పట్లనున్న అసహ్యతతో నా భర్త నన్ను, క్రైస్తవులను ద్వేషిస్తూ కోపగించేవారు. చేతిలో వస్తువులను విసరివేసేవారు. యింటికి వచ్చిన వారిని అవమానపర్చేవారు.

ఆరోజుల్లో నాకు రొమ్ముపై గడ్డ ఏర్పడి చీము పట్టింది. ఎన్నో మందులు వాడిననూ ఉపశమనము రాలేదు. అది కేన్సరు అని డాక్టర్లు తెల్పారు. "నేను ఆపరేషన్ చేయలేను. నా కేసులు నాలుగు అపజయం పొందాయి." అని డాక్టర్లు నిరుత్సాహపర్చారు. అదేస్థితిలో బ్రతికినంతకాలము కనిపెట్టండని డాక్టర్ల సలహా మేరకు నా భర్తలో దిగులు ఆవరించింది. భార్య లేనిచో పసిబిడ్డలు ముగ్గురిని పెంచుటెట్లు? అని మథనపడసాగారు.. నా భర్త వద్ద ఉద్యోగం చేసే కొందరు డ్రయివర్లలో ఒకరు నా భర్త దిగులును గమనించి ఆయనను చేరి "సార్, మీరు యేసుప్రభువును నమ్మి ప్రార్థించండి. ఆయన చాలా మహత్కార్యాలు చేయువారు. ఎన్నో స్వస్థతలు, అద్భుతాలు చేసారు. చనిపోయిన వారిని బ్రతికించిన మహాత్ముడని వివరంగా బోధించాడు. "నేను క్రైస్తవులను ద్వేషించి నా యింటికి రానీయలేదు. యీ పరిస్థితిలో తిరిగి ఎట్లు ఆహ్వానించి ప్రార్ధన చేయగలను?" అన్నారు.

మేము హైదరాబాదు చేరాము. ఉద్యోగము లేదు. ఉపవాసముండి భారంతో ప్రార్థించాము. ప్రభువు సూటిగా మాట్లాడి "మీరు మా స్వంత ప్రాంతమైన రేపల్లె టికెట్లు కేన్సిల్ చేసుకొని సికిందరాబాద్ వెళ్ళండి. నేను మీకు తోడైయుంటానని చెప్పగా విశ్వాసంతో టిక్కెట్లు క్యాన్సిల్ చేసి చెప్పిన ప్రాంతం చేరాము. ప్రభువే మమ్ములను వ్యాపారము చేయాలన్నారు. వ్యాపారంలో లోకమర్యాద పాటించవలసి వస్తుందని భయపడ్డాము. సికిందరాబాద్‌లో తెలిసిన వారెవరూ లేరు. వెంకటాపురము అనే ప్రాంతము చేరాము. ఏదైనా చిన్న ఉద్యోగము వస్తే చేయాలని లేదా మరణించాలని తలంచి ప్రార్థించాము. నా భర్త 10వ తరగతి వరకే చదివారు. మంచి ఉద్యోగం రాదు. ఎవరికీ తెలియకుండా నేను ఉపవాస ప్రార్ధన ఆరంభించిన నాల్గవరోజు ప్రభువు నాకు దర్శనములో పోస్టులో కవరు అందినట్లుగా చూచాను. ఆ కవరుపై ఆదిలాబాదు, నిజామాబాదు, కరీంనగర్ అని వ్రాసి ఉంది. నాతో కలిసి ప్రార్థించే మరొక విశ్వాసితో నా కలను  చెప్పగా ఆ ప్రాంతము వారు చాల క్రూరమైన నక్సలైట్లుంటారని తెలిపారు. నాకయితే దేవుని మాట పట్ల విశ్వాసముంది.

మత్తయి 4:4 మనుష్యుడు రొట్టె వలన మాత్రం కాదు గానీ దేవుని నోటినుండి వచ్చే ప్రతిమాట ద్వారా రక్షణ ఉందని నమ్మాను. నా నమ్మకాన్ని స్థిరపరచుచూ నా భర్తకు ఉద్యోగం గన్‌మేన్‌గా పోస్టు వచ్చింది. నాలుగు నెలలుగా ఉపవాసం కొనసాగించాను. ఇంటర్వ్యూలో నా భర్త సెలెక్ట్ అయ్యారు. హల్లెలూయ.  ప్రభువు చెప్పి చూపినట్లు అదిలాబాద్‌లో జిల్లా మంచిర్యాలలో నా భర్తకు ఉద్యోగము లభించింది. పిల్లలతో నేను సికిందరాబాద్‌లోనే  ఉన్నాము.  నా భర్త ఒంటరిగా అదిలాబాద్ ఉద్యోగములో నుండగా ప్రమాదమునెదుర్కొన్నారు. నా భర్త ఒకరోజు బ్యాంకులో ఉద్యోగంచేసి వస్తున్నవేళ త్రాగిన నక్సలైట్లు ఆపి "నిన్ను ఈ రోజే అంతము" చేస్తాము అని బెదిరించినారు. ఆరాత్రివేళ 12.30 గం॥లకు 8 మందిని త్రాగించి పంపాడు. నా భర్తను చంపి సమీపంలోనున్న బావిలో పడవేయాలని తలంచారు. యింటిపై దాడి చేసారు.  కిటికీ గుండా లోపలికి చూచారు. అద్భుతంగా ప్రభువు మా ప్రార్ధనలాలకించి కృపాక్షేమాలను మా వెంటనుంచి తన దూతలను పంపి రక్షించారు. గొప్పవెలుగులో ధవళ వస్త్రాలు ధరించిన కొందరు పాటలు పాడుచూ యింటిలో సంచరించుట చూచారు.  అంతమంది తెల్లని వస్త్రాలతో సైన్య సమూహముండగా మేము ఈ ఒక్కవ్యక్తికి హాని చేయలేమని గ్రహించి భయపడి పారిపోయారు. ఆరాత్రి గడిచిన తర్వాత ఉదయసమయంలో నా భర్తను సమీపించి "అయ్యా, మీయింటిలో రాత్రి ఏదైనా వేడుక జరిగిందా? ఫంక్షన్ జరిగినట్లు లైట్లు సందడి చూచామన్నారు.

అయితే "మీరు నా యింటికి ఎందుకు వచ్చారు?" అని ప్రశ్నించగా మా నక్సలైట్లు నాయకుడు మిమ్ములను చంపి బావిలో పడవేయాలని ఆజ్ఞ యిచ్చాడని చెప్పారు. "అయ్యా, నేను ఒంటరిగానే ఉన్నాను. నేను నమ్మిన యేసుప్రభువు నన్ను కాపాడారు. నా దగ్గరున్న యేసుప్రభువు పుస్తకము బైబిలు నన్ను రక్షించింది" అన్నారు.

అంతేకాదు. యెసుప్రభునకు సాటియైన వారెవరూ లేరు. యేసే మీరు చూచినపుడు దూతలతో నన్ను కాపాడుటకు వేంచేసారని నా భర్త చెప్పారు. గతంలో నేను రోగినై లేవలేని స్థితిలో చేయి కాలు చచ్చిన స్థితిలో నుండగా అదే తెల్లని వస్త్రాలతో వచ్చి ఆ రాత్రి నా చేయిపట్టి నడిపించి అద్భుత స్వస్థతనిచ్చారు. ఆ క్షణంలో నేను క్రీస్తును నమ్మి విగ్రహాలను వదలివేసానని చెప్పారు. "మేము త్రాగుబోతులము. పాపులము. దేవుని ఎట్లు చూడగలము"? అన్నారు. క్రీస్తు పాపులను మార్చుటకు రక్షించుటకే ఈ లోకమునకు వచ్చారని చెప్పగా వారిలో ఆశ్చర్యంగా విశ్వాసము కల్గి చర్చికి రావాలని ఆశించారు. "లోకస్తులు ప్రశ్నింతురు మరి మీ రాజు ఎవరని? వారి శక్తి, చూడాలని ఆశించగలరనే పాట నెరవేరింది. ఆ దొంగలంతా మంచిర్యాల అమ్మలవాడ బస్తీలో 9 మంది రక్షింపబడి బాప్తిస్మం పొంది సంఘంలో చేరారు. గతంలో మేము కూడా రక్షణ పొందిన తర్వాత క్రీస్తుయేసును వెంబడించు ఆసక్తి, భక్తి భయంతో ఆ సత్యాలను నమ్మాము. పంజాబులో పఠాన్‌చెర్వులో పాస్టరు జేకబ్ జాన్ పెంతుకోస్తు సంఘంలో ఆత్మీయంగా బలపడి నీటి బాప్తీస్మము తీసుకొన్నాము. 1986వ సంవత్సరము ఏప్రిల్ 20వ తేదీ క్రొత్త జీవితంలో ప్రవేశించాము. ఆ రోజు ప్రార్ధన తర్వాత బ్యాంకుకు వెళ్ళే తరుణంలో రోడ్డు ప్రమాదంలో యిరుక్కుపోయారు. ఎదురుగా వచ్చు కారునకు బ్రేకులు లేవట. అద్భుతంగా బ్రేకు పని చేయగా ప్రమాదము తప్పింది. అంతా ఆశ్చర్యపడి మీ దేవుడే కాపాడారని నమ్మారు.

మరొకసారి ఆదిలాబాదులో మంచిర్యాల నుండి ఆదిలాబాదు ప్రయాణంలో ఒక బస్సు, లారీ ఢీకొని యాక్సిడెంటు కాగా కొందరు మరణించారు. మరికొందరు గాయపడ్డారు. అందరినీ హైదరాబాదు ఆస్పత్రికి తరలించారు. నా భర్త గాయపడగా నా భర్త పనిచేయు ఆంధ్రాబ్యాంకునకు కబురు చేశారు. ఆంధ్రాబ్యాంకు మేనేజరు టాటా సుమో కారులో ప్రమాదం జరిగిన స్థలం చేరారు. ఆ క్షణం నాకు గాబరాలో ప్రార్ధించలేక పోయాను. మౌనంగా దుఃఖంతో ప్రార్ధించాను. "ప్రభువా, మా కుటుంబాధారమైన నా భర్తకు ఏ అవయవమూ లోటు లేకుండా రక్షించండి." నా బంధువుల స్నేహితులలో మేము మాత్రమే క్రీస్తు విశ్వాసులమైనందున మా శ్రమల

ద్వారా చులకనగా మాట్లాడగలరని భ్రమపడ్డాము. అసాధ్యాలు సుసాధ్యం చేయగల ప్రభువు నా భర్తను సజీవుల సంఖ్యలోనుంచారు. రక్తం చాల కోల్పోయారు. నుదిటిపై 5 కుట్లు వేసారు. కీర్తనలు : 34 : 19 వాక్యము ద్వారా ప్రభువు ఆదరించారు. నీతిమంతునికి కలుగు ఆపదలు అనేకములు. వాటి అన్నిటిలో నుండి యెహోవా వారిని విడిపించును. మరొక అద్భుతం నా కుమారుడైన శ్రీనివాసు 2012, జూలైలో అమెరికా నుండి ఇండియా వచ్చాడు. ప్రభువు గతంలో మా దీనస్థితిని కటాక్షించి మా ముగ్గురు బిడ్డలను అమెరికా దేశంలో ప్రవేశం కల్గించి సంతోషపర్చారు.

మా బాబు ఇండియాలో మా అక్కగారింటిని దర్శించే రోజుల్లో ఒంగోలులో దోమకాటుకు గురైనాడు. డెంగ్యూ ఫీవరు ద్వారా రక్తము పాడయింది. నోటిమాట లేదు. రక్తంలో సెల్స్ పడిపోయాయి. ఒంగోలు ఆసుపత్రి వారు మరొక పెద్ద ఆసుపత్రిలో చేర్చమని పంపివేయగా గుంటూరులో ఎన్.ఆర్.ఐ. ఆసుపత్రిలో చేర్చి ప్రార్థించాము. రక్తపు సెల్స్ పెరిగాయి స్వస్థత పొందాడు.

నా పట్ల మరొక అద్భుతము ప్రభువే చేసారు. నాకు గుండెపోటు వచ్చింది. పరీక్షల ఫలితంగా మూడు వాల్వ్‌లు పాడయ్యాయన్నారు. ఆ రోజుల్లో ఉజ్జీవసభలు జరుగుచుండగా పాస్టరు గారితో ప్రార్థన చేయించుకోమన్న స్వరం విన్నాను. నేను ప్రార్థనకై లైనులో నిలబడ్డాను. నేను పాస్టరుగార్కి ఏమీ చెప్పుకోలేదు. ఆయన వివేచన వరంగల భక్తుడైనందున "అమ్మా నీ గుండె వాల్వులను ప్రభువు తెరుస్తున్నాడు." నేను నడవలేని స్థితిలో ఏమీ తినలేదు. త్రాగలేదు. ఆ తర్వాత ఆసుపత్రికి వెళ్ళి పరీక్ష చేయించుకొనగా నాలో ఏమీ లోపం లేదని చెప్పారు. దేవుడే నా గుండె చెదిరిన వారిని బాగుచేయువాడని దేవుని గానం చేసి స్తుతించాము. హిజ్కియాలో దేవుడు చెప్పినట్లు 15 సంవత్సరాలు ఆరోగ్యమిస్తానని ప్రభువు పేర ప్రవచనము చెప్పారు. అట్లే జరిగింది. 15 సంవత్సరాల తర్వాత తిరిగి గుండెజబ్బు వచ్చింది. ఈ పర్యాయము 6 బ్లాకులున్నాయన్నారు. ప్రమాదకరమైన పరిస్థితి కల్గింది. పిల్లలు ముగ్గురూ అమెరికాలోనుండగా నేను నా భర్త ఇండియాలో నుండగా, వారు వచ్చాక ఆపరేషన్ చేయించుకోదలచాను. వీలుకాదని వెంటనే ఆపరేషన్ చేయగా 2వ రోజు నేను లేచి నడిచాను. అదొక అద్భుతముగా ప్రభువు నా పట్ల ప్రేమను కనపర్చారు. మా విశ్వాసం బాగా బలపడింది. ఆయనను సేవించసాగాను. గతంలో ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో మా బాబుకు పసివయస్సులో పంజాబులో తేనెటీగలు కుట్టాయి. అవి పెద్దవి, ప్రమాదకరమైనందున స్పృహ కోల్పోయి 24 గంటలకు లేచాడు. మీరు కట్టని యిండ్లు, త్రవ్వని బావులనిస్తానని వాగ్దానమిచ్చిన దేవుడు మా కన్నీ అందించాడు.

ఒకసారి గ్యాస్ ఆన్ చేసి పాలుపెట్టి ఒక గంటపైగా వుంచి మర్చిపోయాను. ఆ తర్వాత చూస్తే పాలుకాగలేదు. గ్యాస్ వెలగలేదు. పొయ్యి వెలిగించగానే యిల్లంతా గ్యాస్ నిండింది. అగ్నిజ్వాలలు చెలరేగి భయం కల్గించాయి. నా పొట్టభాగం కొద్దిగా కాలింది. నా చీరకు నిప్పు అంటలేదు. అగ్నిజ్వాలలు నిన్ను కాల్చలేవన్న వాగ్దానం నాపట్ల నెరవేర్చిన దేవుడు ఆశ్చర్యకరుడు. నా ముగ్గురు బిడ్డల జీవితాలను అధికంగా దీవించారు. అంతా అమెరికా నివాసులయ్యారు. నాగేష కుమారుడు, కోడలు పల్లవి, మనుమడు న్యూజెర్సీలో నివసిస్తున్నారు. రెండవపాప జ్యోతి, భర్త జాన్‌గారు, యిద్దరి బాబులు అట్లాంటాలోనున్నారు. చిన్నబాబు శ్రీనివాస్ అమెరికాలోనే ఉంటున్నాడు. గొర్రెలు కాచే దావీదును పిలిచి రాజుగా చేసిన దేవుడు మమ్ములను రక్షించి దీవించారు. అబ్రహామును అన్యులనుండి పిలిచినట్లు మా ఆస్తిని బంధువులను దూరపర్చుకొని దేవునికి నమ్మకంగా వెంబడించాము. మమ్ములను పిలిచి దేవుడు తన సొత్తుగా చేసుకున్నారు. మేము కూడా పిల్లల చెంతకు అమెరికా వెళ్ళే ధన్యతనిచ్చారు. గతంలో సేవించిన దేవుళ్ళంతా సుఖభోగాలలో జీవించారు. లోకం కొరకు ఎవరూ ప్రాణం పెట్టలేదు. క్రీస్తే మా కొరకు ప్రాణం పెట్టి రక్షణనిచ్చారు.

నిర్గ 20:6 నన్ను ప్రేమించి నా ఆజ్ఞలు గైకొనువారిని వెయ్యితరము వరకు కరుణించువాడనన్నారు. మా జీవితంలో దేవుడు చేసిన ఉపకారముల కేమీ చెల్లించగలము? మా రక్షణ పాత్ర చేబూని ఆయన కృపకై వేచియున్నాము.

2 సమూయేలు 7: 18 29 “నా ప్రభువా, యెహోవా ఇంతగా నీవు నన్ను హెచ్చించుటకు నేనెంతటిదానను? నీ ఆశీర్వాదమునొంది నా కుటుంబము నిత్యము ఆశీర్వదించబడును గాక ఆమెన్ మా స్వకీయుల రక్షణకై మాకై ప్రార్థించ మనవి.

“రుచి చూచి ఎరిగితిని. యెహోవా ఉత్తముడనియు”.



# నన్ను క్రీస్తు రక్షించి సాక్షిగా నిలిపారు

**సుధీర్,** టెక్సాస్



*అపొ. కా॥ 4:19-20: "దేవుని మాట వినుట కంటె మీమాట దేవుని దృష్టికి న్యాయమా? మేము కన్నవాటిని విన్నవాటిని చెప్పక యుండలేమని వారికి ప్రత్యుత్తరమిచ్చిరి."*

**1. బాల్యము, విద్యాభ్యాసము :** నా సాక్ష్యాన్ని మీకందించే ధన్యతనిచ్చిన యేసుక్రీస్తు నామములో మీకు నా శుభములు. నాపేరు సురేష్. ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణాజిల్లా దోసపాడులో 1977 ఆగస్టులో జన్మించాను. బాల్యంలో గుడివాడలో లిటిల్ ఫ్లవర్ స్కూలులో విద్యనభ్యసించాను. మా నాన్నగారు పేరు సాయికుమార్ గారు. వారి దగ్గర బంధువులు నాగేశ్వరరావు గారు టెక్స్‌టైల్ యూనియన్ కాబినెట్ మినిస్టరుగా ఉండేవారు. 1970 సం॥లో మానాన్న వ్యాపారం చేసేవారు. లారీలు, బస్సులుండేవి. సాంబశివరావుగారు కూడా పొలిటికల్‌గా మా బంధువునుండి మాతో ప్రేమగా మెలిగేవారు. నేను మా యింటిదగ్గరగానున్న క్రైస్తవుల కుటుంబాలతో చాలా సన్నిహితంగా నుంటూ, వారితో కలసి వారి ప్రార్ధనలలో పాల్గొనేవాడిని.

**2. ఉన్నతవిద్య :** విజయవాడలో కె.యల్.సి.ఇ. ఇంజనీరింగు కాలేజిలో ప్రవేశించి బిటెక్ పూర్తిచేశాను. చిన్నతనము నుండి క్రీస్తు బోధలు క్రైస్తవులంటే చాల యిష్టంగా ఉంటూ, వారి వివాహ కార్యక్రమాలు, ప్రార్ధనా సహవాసములు ఆదివారము సండే స్కూలు చర్చి ఆరాధనలలో పాల్గొనేవాడిని. గుణదలలో నివసించినపుడు పండుగ వేడుకలు చాల సర్దాగా వుండేవి.

**3. వివాహము :** క్రీస్తుతో సహవాసము నాకు 2002 సంవత్సరము క్రీస్తును నమ్మిన విశ్వాసితో వివాహము జరిగింది. అది ప్రేమ మరియు పెద్దవారు నిర్ణయించినదే. నా భార్యపేరు రాణి కాకుమాను. వారి అంకుల్‌గారు విజయవాడలో చర్చి పాస్టరుగా నున్నారు. వారి పేరు ప్రభుదాస్ గారు. నా భార్య అమ్మమ్మగారు మంచి విశ్వాసి. నా భార్య వారింటికి వెళ్ళినపుడు ఆమె క్రీస్తు గూర్చి చాల వివరాలు తెల్పి రక్షణ గూర్చి హెచ్చరించేది.

మత్తయి 5 : 13-16 : "మీరు లోకమునకు ఉప్పయి వున్నారు. వెలుగైయున్నారు. మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపర్చునట్లు వారి యెదుట మీ వెలుగున ప్రకాశింపనీయుడి. క్రీస్తును నమ్మినవారు సాక్షులుగా ఉండాలని బోధలు, వినేవాడిని.

రోమా 5 : 8 : అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పర్చుచున్నాడు. మనమింకను పాపులమై యుండగా క్రీస్తు మనకొరకు చనిపోయెను. యీ వాక్యాలన్నీ వినుటవల్ల విశ్వాసము కల్గినను రక్షణ స్థిరత యింకా నాలో లేదు.

**4. అమెరికాలో ప్రవేశము :** నన్ను పూర్తిగా దేవుని బిడ్డగా చేసుకొని ఆయన సేవను చేయుటకు నన్ను ఎన్నుకొన్నారని నేనారోజుల్లో గ్రహించలేదు. ఆచంట రామ్ అనే సమీప బంధువు సినిమా పరిశ్రమలో పనిచేసేవాడి సహాయంతో అమెరికాలో ఉద్యోగము వచ్చింది. నేను అమెరికా చేరునప్పటికి నా చేతిలో పదిడాలర్లు మాత్రమే ఉంది. నెలకు లక్ష సంపాదించు ఉద్యోగము వదిలాను. నా భార్య "ఎలా జీవిస్తారు" అమెరికాలో డబ్బులేనిదే చాల క్లిష్ట పరిస్థితులెదుర్కోవాలి'' అని ప్రశ్నించింది. దేవుడు నమ్మదగినవాడు. ఆయన సహాయము చేయగలరని చెప్పాను. ఉద్యోగం యిచ్చే యజమాని 2 నెలలవరకు ఉద్యోగం లేదన్నారు. అయినను అద్భుతంగా ప్రార్ధనాఫలితంగా ఒకవారంలో ఉద్యోగము లభించింది. మారుమనస్సు ఆత్మీయ ఎదుగుదల.

నేను అమెరికాలో జీవించే రోజుల్లో బెన్నీహిన్ గారి ఉజ్జీవకూటములకు వెళ్ళాను. యెషయ : 53:5 ప్రతి బోధకుడు సందేశాలలో క్రీస్తు సిలువ త్యాగముగూర్చి వివరించేవారు. మన అతిక్రమములనుబట్టి అతడు గాయపర్చబడెను. మన దోషాలు కారణమనియు అతడు పొందిన దెబ్బలచే మనకు స్వస్థత అని విన్నాను. ఆ మీటింగులో దేవుని సన్నిధి స్పష్టంగా చూచాను. గతంలో క్రీస్తు పట్ల యిష్టత, ప్రేమ, నా భార్యను తన స్వకీయుల బోధలు ప్రభావితం చేసినవి. చాల కొంచెమేగానీ యీ మీటింగు సమయంలో నా హృదయము పూర్తిగా కదిలించే పశ్చాత్తాపంతో సంపూర్ణ సమర్పణతో మారుమనస్సు అనుభవం స్థిరంగా నాలో నిలిచింది. చెప్పనశక్యమైన శాంతి, సంతోషము నాలో స్పష్టంగా అనుభవంలోకి వచ్చింది.

మత్తయి 8:13-16 :- మంచి విశ్వాసిగా క్రీస్తు కోరే రీతిగా లోకానికి ఉప్పు, వెలుగుగా వుండాలని మంచి సత్క్రియలు ద్వారా దేవుని మహిమపర్చుటకు నాలో వెలిగించిన దీపము ప్రకాశింపజేయాలని నిర్ణయించుకొన్నాను. దేవుని సహవాసము

సమృద్ధిగానున్న సంఘము ద్వారా సహవిశ్వాసులద్వారా దేవుని ప్రేమలో ఎదిగాను.

3 యోహాను 1:2 : నా ఆత్మపట్ల ప్రత్యేక శ్రద్ధచూపినపుడీ వాక్యం బలపర్చింది. "నీ ఆత్మ వర్ధిల్లుకొలది నీవు అన్ని విషయములతో వర్ధిల్లుచు సౌఖ్యముగానుండవలెనని ప్రార్థిస్తున్నాను. యీ వాక్యము నా కొరకే ప్రభువు భక్తులు వ్రాసారని నమ్మి స్తుతించాను. ఆ తర్వాత 2009వ సంవత్సరము అమెరికా వదలి ఢిల్లీ వెళ్ళాను. 2012వ సంవత్సరము వరకు అక్కడే ఉద్యోగిగానుంటూ చాల సేవ చేయగల ధన్యత ప్రభువిచ్చారు.

పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునపుడు మీరు శక్తి పొందెదరు. మీరు యెరుషలేములోను యూదయలోను, సమరియ దేశమంతటయూ భూదిగంతముల వరకు నాకు సాక్షులై యుందురు. నిజముగా దేవుని శక్తి నాపైనుండుటనుబట్టి ఢిల్లీలోనుండగా హిందీభాషను నేర్చుకొని నయోడీ, హరియానా, పంజాబ్ మొదలగు ఐదు విభిన్న రాష్ట్రాలలో క్రీస్తు పరిచర్య చేయగల్గాను. కరపత్రాలు పంచుట, ప్రసంగించుట, సాక్ష్యము చెప్పుటలో ఆనందించాను. అమెరికాలో తిరిగి ప్రవేశము ప్రభువు నన్ను ఢిల్లీలోనుండగా డి.జి.యస్. దినకరన్‌గారి అంబాసిడర్‌గా ఢిల్లీలో సేవచేయు భాగ్యం పొందాను.

అమెరికాలో వుద్యోగము వచ్చిందని తెలిసి యీ ప్రాంతంలో టెక్సాస్ హోస్టన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా కుటుంబంలో స్థిరపడ్డాను. నాకు యిద్దరు కుమారులు కల్గారు. పెద్దబాబు ధీరజ్ 8 సంవత్సరాలు. చిన్నబాబు అభిషేక్ 1 1/2 సంవత్సరాల వయస్సులో ఉన్నారు. నా భార్య రాణి నాకు ఆత్మీయ సన్నిహితురాలై సేవలో సహకరించుట ప్రభుని కృప. నేడు వెబ్‌సైట్ ద్వారా పరిచర్య అమెరికాలో ఆరంభించి కొనసాగించుచున్నాను. www.sudhirkavuri.org చిన్న వ్యాపారం ఆరంభించి ఆ సొమ్ము దైవసేవకు వినియోగించాలనే ఆకాంక్ష. నాకు స్ఫూర్తినిచ్చి సేవకై సిద్ధపర్చిన వాక్యాలు.

మార్కు 16:20 వారు బయలుదేరి వాక్యము ప్రకటించిరి. ప్రభువువారికి సహాయకారిగా ఉండి వెనువెంటనే జరుగుచున్న సూచకక్రియలు వలన వాక్యము స్థిరపరచుచుండెను.

నా ఆత్మీయాభివృద్ధికి సహకరించిన గొప్ప విశ్వాసులపేర్లు నేను మరువలేను. బెన్నీహెన్, దినకరన్, ఓరల్ రాబర్ట్సు పరిచర్యలు, కెన్నెత్ హెగాన్, సాధు సుందరసింగ్ జీవితగాథ, టి.యల్. గారి సాక్ష్యములు నన్ను విశ్వాసంలో స్థిరపరచారు. సుధాకర్ రావుల సాన్వాభాయ్ తల్లిగారు యేసుపాదంగారు నన్ను భక్తితో ప్రోత్సహించారు. యిటీవల దైవవాక్యం ప్రసంగించుటకు అభిషేకము పొందాను.

కొన్ని సదస్సులలో పాల్గొన్నాను. పరిశుద్ధాత్ముడే నాకు నిరంతర గైడ్‌గా నుండి నడిపిస్తున్నారు. అదే ఆత్మ నన్ను రక్షకునిగా అంగీకరించుటకు పురికొల్పింది. నా భార్య, వారి బంధువులు, కొందరు స్నేహితులు క్రీస్తుతో అతి సన్నిహిత సహవాసానికై సహకరించారు. నా రక్షణానుభవం కేవలము ఆ క్రీస్తు కృపయే. నా క్రియలు కానేరవు. పట్టుదల ప్రార్థనలు, బైబిలు స్టడీ, ప్రార్థన సహవాసము టివి ప్రసంగాలు వినుట సదస్సులలో పాల్గొనుట ప్రతిదినము ఆత్మీయ జీవితాన్ని పరీక్షించి సరిచేసుకొనుట ద్వారా దేవుడి ప్రేమతో విశ్వాసంలో నిలకడగా నిలిచి విశ్వాసయాత్ర కొనసాగిస్తున్నాను. అనుదినము నూతనముగా ప్రభువు ప్రేమ అనుభవిస్తున్నాను.

చివరిగా దేవుడు మనలను ఎన్నుకొని తన కుమారులుగా కుమార్తెలుగా స్వీకరించారు. రాజులుగా యాజకులుగా నుండాలని పిలిచారు. ఆయన ప్రేమకు సాక్షులుగా నుండాలని ఆశిస్తున్నారు. ఆత్మల జాలరిగా సేవ చేయాలని కోరుచున్నారు. ఆయన రాకడ సమీపంగానున్నందున త్వరితగతిని సిద్ధపడాలి. పెండ్లికుమారునిగా మహిమలో ధవళవస్త్రాలలో ప్రత్యక్షమై ఆయనను ఎదుర్కోవాలి గనుక సిద్ధపడదాము. నాయీ సాక్ష్యము అనేకులను ఆత్మీయ మేలు కల్గునని నా దీనప్రార్థన. అట్టిధన్యత చదువరుల ధరకు అందుగాక.

ఆమెన్.

E-Mail : sudhir.kavuri@directenergy.com

# ఎన్నికలేని నన్ను ఆయన సువార్త బోధించుటకై పిలిచారు

– ఎలిజబెత్ (గుంటూరు), **ఉదయలక్ష్మి** (అమెరికా)



*మార్కు 16:15 "మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి"*

ప్రభుని దివ్యనామములో మీకు శుభములు. నా సాక్ష్యము అనేకులకు దీవెన కరంగా దీవించాలని ప్రభుని ప్రార్ధిస్తున్నాను.

**పరిచయము:–** మా తల్లి దండ్రులు హిందూ మతములో జీవించేవారు. పూజలు చేయుట ద్వారా నా బాల్యము నుండి ఆచార క్రమాలు పాటించాను ఆంధ్రప్రదేశ్‌లో రేపల్లె సమీపాన గుంటూరు జిల్లాలో గొరిక పూడి అనే గ్రామంలో జన్మించాను. వ్యవసాయకులైన మా నాన్న పేరు మండవ సూర్యనారాయణగారు, తల్లి రాజ్యలక్ష్మి గారు. నేను వారి పుత్రికగా 1954వ సంవత్సరము ఆగష్టు 10వ తేదీన జన్మించాను. నా కొక అన్న, ఒక తమ్ముడున్నారు. ఓలేరు అనే గ్రామములో 6వ తరగతి వరకు చదివి రేపల్లెలో అయోవా బాలికల పాఠశాలలో ఎస్.ఎస్.ఎల్.సి చదివాను. నేను క్రైస్తవ పాఠశాలలో చదివి నేను క్రీస్తును గూర్చి తెలిసికోవాలనే ఆసక్తి ఎన్నడూ చూపలేదు. ఆచారక్రమంగా అసెంబ్లీలో ప్రార్ధనలు, వాక్యపరిచర్య చేస్తూ పరలోక ప్రార్థన చెప్పేవారు. ప్రభుని చిత్తములో ఒకని హృదయము తాకిన అనుభవం కల్గినపుడే ఉచితంగా లభించే రక్షణ ఆయన కృపయేనని ఆలస్యంగా తెలిసికోగల్గాను.

ఆయన గతంలో నన్ను ఆకర్షించలేదు. ఆ తర్వాత పి.యు.సి. జి.యమ్.జె. కాలేజీలో చదివి ఇంగ్లీషులో తప్పాను. పెండ్లి చేసెయ్యాలన్నారు. ఆ సంవత్సరము తిరిగి వ్రాసి పాసయ్యాక డిగ్రీ చదవాలని ప్రయత్నించాను. అదే సమయంలో సజ్జువారి పాలెంలో బి.యస్.సి. పరీక్షలు తప్పిన రాజబాబు వల్లభనేని గారితో నా పెండ్లి చేసారు. మా అమ్మకు కొంచెము పొలముండేది. అదే కట్నంగా యిచ్చారు. మాకు యిద్దరు అబ్బాయిలు కల్గారు. చిన్నబ్బాయి పుట్టిన సమయంలో విజయవాడలో స్థిరపడ్డాము. నా భర్త లక్ష్మీ ఫిల్మ్‌లో పనిచేసేవారు. చాలా కాలం వరకు నేను ఏ ట్రయినింగ్ అవ్వలేదు. వెంటనే మాంటిస్సోరిలో బి.ఎ.లో జాయిన్ అయ్యాను. బందరులో బి.యిడి చేసాను. ఇంగ్లీషు, సోషలు తెలుగులో ఉద్యోగము చేయుటకు సమర్ధత పొందాను. 3 సంవత్సరాలు శారదా పబ్లిక్ స్కూలులో పని చేసాను.

చాలాకాలము సింగ్‌నగర్‌లో ఒక ప్రయమరీ స్కూలులో సెకెండరీ టీచరుగా ఉద్యోగంలో స్థిరపడి యింటిని సంరక్షించు బాధ్యత వహించాను.

**క్రీస్తుతో పరిచయము:–** నా తల్లి రాజ్యలక్ష్మి గారు తన తోటివారిలో కొందరు క్రీస్తును నమ్ముకొని విశ్వాసులై బాప్తీస్మము అనుభవంతో సంఘములో ఆత్మీయ బలాన్ని పొందేవారు. నా జీవితంలో మొదటిగా క్రీస్తును పరిచయం చేసిన వ్యక్తి మా అమ్మగారే. అదే రోజుల్లో పోరంకిలో విజయమ్మ గారు సూర్యాపేటలో నుండగా నేను శారదా స్కూల్లో పనిచేయు రోజుల్లో మేము అద్దెకున్న యిల్లు గలవారింట్లో క్రైస్తవ ప్రార్థనలు జరిగేవి. నాలో క్రీస్తు పట్ల ప్రేమ విశ్వాసము ఆరంభమయింది. వారు పాడే పాటలు నాకు చాలా యిష్టంగా వుండేవి. ఆ రోజుల్లో ఆర్థికంగా సమృద్ధిలో నుండి సుఖముగా జీవించేవారము. నా భర్తకు మాత్రము నేను క్రైస్తవ మతాసక్తి కల్గి యుండుట నచ్చేది కాదు. అపుడపుడు నుదుటిలో బొట్టు తీసివేసే దాన్ని చాటుగా చర్చికి వెళ్ళి ఆరాధనలలో పాల్గొనేదాన్ని. అంటరాని వారితో కలసి తాకి వచ్చావు గనుక నాయింట్లో అడుగు పెట్టక ముందు స్నానం చేసిన తర్వాత శుచిగా నాకు భోజనము పెట్టాలి అని శాసించేవారు. నా యింట్లో అసమాధానము వల్ల ఆర్థికంగా చాలా చితికిపోయి బిడ్డల విద్యాభ్యాసమునకై ఖర్చు పెట్టలేని స్థితికి చేరాము. నాకు బిడ్డలను బాగా చదివించాలని ఆపేక్షతో రెసిడెన్షియల్ స్కూళ్ళు, కాలేజీలో చదివించుట వల్ల యిబ్బందుల పాలయ్యాము. యీ పరిస్థితిలో మా నాన్న గారు మరణించాక నా తల్లి తమ్ముడు నాకు తోడుగా నా యింటికి సమీపంగా యింట్లో నివసించేవారు.

ప్రార్థనా సహవాసములో అమ్మతోడుండుట నాకెంతో ఆనందపర్చేది. ఆ రోజుల్లో విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో ప్రతి నెల ఏడవ తేదీ రాత్రి సంపూర్ణ ప్రార్థనా కూడికలు ప్రముఖ దైవజనుడైన యేసన్న గారి నిర్వహణలో జరిగేవి. నేను అమ్మతో కలిసి పాల్గొనేదాన్ని. ఆ రోజుల్లో నాకు డస్ట్ ఎలర్జీ వల్ల టి.బి. ఉందని వైద్య పరీక్షలో అనుమానంతో కోర్సు మందులు వాడాను. స్వస్థత లభించలేదు. గుంటూరు మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ మల్లికార్జున గారు ఎలర్జిటిక్ బ్రోంకయిటీస్ ఉందని నిర్ధారణ చేయగా మందులు కొనసాగించిననూ పూర్తిగా నెమ్మది లేనందున మా అమ్మ యేసన్నగారి ప్రార్థనపై ఆధారపడి యేసునామములో స్వస్థత పొందమని పదే పదే హెచ్చరించింది. నా భర్తకు అయిష్టము గనుక రాలేనని సాకు చెప్పాను. వాక్యం వరకు విని వెంటనే యిల్లు చేరు అని తెల్పింది. అదే రోజుల్లో నా చిన్నబాబు ఇంటరులో బోర్డు కన్పించక కళ్ళు సరిలేనందున ప్రార్థన చేయించాలని నా భర్తకు ప్రాధేయపడి అడిగి, సరేననగా

వెళ్ళి ప్రార్థన చేయించాను. ఏ మందులు చికిత్స లేకుండగనే నా బాబుకు స్వస్థత లభించింది. పెద్దబాబుకు ఇంజనీరింగు కోర్సునకై మంచి సెంటరులో చేర్చాను సీటు లభించింది. ఆ రోజుల్లో గుడారాల పండుగలు జరిగేవి. బాబు స్వస్థత తర్వాత నా భర్తలో మార్పు కల్గింది. చిరాకు తగ్గింది. మాలో విశ్వాసము అధికమయింది. ఆటంకాలు తొలగి నందున బిడ్డలతో స్వేచ్ఛగా ఆరాధనలలో పాల్గొనేదాన్ని. పెద్దబాబు పేరు కుటుంబరావు రక్షణ పొంది బాప్తీస్మం పొందాక జోయ్‌గా యేసన్న గారే మార్చారు. ఇంటరు తెలుగు మీడియంలో చదివినందున ఇంజనీరింగులో చాలా శ్రమపడేవాడు.

ఒకసారి గుడారాల పండుగ ధరణి కోట దగ్గర లేమల్లె అనే ప్రాంతంలో మీటింగులు యేసన్నగారి ఆర్ధ్వర్యంలో జరిగాయి. 1991లో పొలాల్లో జరిగిన రోజుల్లో ప్రభువే నాతో మాట్లాడితే బాప్తీస్మం తీసికోవాలని ఆశించి ప్రార్థించుకున్నాను.

మత్తయి 4:4 "మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదు గాని దేవుని నోటినుండి వచ్చు ప్రతి మాట వలన జీవించును. యీ వాక్య భావంలో రొట్టె వలన జీవించుట అనగా లోకానుసారమైన జీవితాన్ని వదలి ఆత్మీయంగా దేవుని రొట్టె తీసుకోవాలంటే బాప్తీస్మము ఆవశ్యకత ఉంది గనుక గుడారాల మీటింగుకు బయలుదేరాను. బస్సులో కూర్చుని తలవంచి మౌనంగా ప్రార్థించుకుంటున్నాను. నాకు దర్శనములో కండక్టరు కన్పించి ఈమె ఉదయలక్ష్మి పేరు వ్రాసికో అన్నట్లు విన్పించింది. తప్పక బాప్తీస్మము తీసికోవాలని పాస్టరుగారితో మా అమ్మతో చెప్పాను. "అమ్మా" నీవు స్వాతి పుస్తకాలు చదువుట మానాలి. మీ ఆయన ఆటంక పెట్టి బాధిస్తారు. సహించగలవా? నీ పిల్లలకు పెండ్లిండ్లు జరుగుట కష్టమగును. యివన్నీ ఆలోచించుకో" అన్నారు మా చిన్నబాబు "అమ్మా, నాన్న నిన్ను వదిలేసి మరొక పెండ్లి చేసుకుంటాడేమో" నన్నాడు. నేను ప్రార్థనలో సిద్ధపడి నందున ఏ బెదిరింపులకు భయపడక బాప్తీస్మము తీసికున్నాను.

**బాప్తీస్మము తర్వాత అధిక శోధనల నెదుర్కొనుట:–** నాలో క్రీస్తుపట్ల విశ్వాసము అధికమై ఆర్థికంగా పూర్తిగా చితికి పోయాము సరియైన వస్త్రాలు, భోజనమునకు సదుపాయాలు వెదక వలసిన పరిస్థితుల్లో ఆత్మహత్య చేసుకోవాలని దుష్టుడు ప్రేరణ నివ్వసాగాడు. యింటిలో స్వకీయుల నిరాదరణ భరించరాని బాధగా మిగిలింది. ప్రభువు పై ఆధారపడ్డాను. యిదే పరిస్థితి గతంలో నా బాబును గర్భవతిగా నుండంగా కట్నం సొమ్ము నా పేర వ్రాయించలేదని బాధించగా ఎలుకల మందు త్రాగాను. ప్రమాద స్థితిలో డాక్టర్లు వాంతి చేయించగా బ్రతికాను. పెద్దబాబు పుట్టిన తర్వాత పుట్టింటిలో నన్ను వదిలివేసారు. ఒంటరి జీవితము నిరాదరణ భరించరానిదయ్యేది.

పంచాయితీ జరిపి కట్నము చెల్లించి తిరిగి నా భర్తను చేరాను. అయిననూ ఎవరికీ ఉపయోగపడని వస్తువులను యింట్లో పై మూల చూరులో దాస్తారు. ఆ రీతిగా అనవసర వ్యక్తిగా జీవించవలసి వచ్చేది. గతంలో ఒకసారి కలలో నా ఆడపడుచు నాతో నీవు మరొక భర్తను చేసుకొన్నావా? ఈ పిల్లాడు కూడా పుట్టాడా అని నిందించింది. "నేను రాజబాబు గారి భార్యనే" అనగా నీవు నీ పుట్టింటికి వెళ్తావా అని అగిడింది. వెళ్ళను అన్నాను. దీని అర్థం దైవజనులతో సంప్రదించగా నీవు ప్రభువును పెండ్లాడి క్రొత్త ఆత్మలను పొందుతావని అభయమిచ్చారు. సేవ నా కుందని చాల సంవత్సరాలకు ముందే ప్రభువు చాలా సార్లు బయలు పర్చేవారు.

నేను ఉద్యోగిగా నున్ననూ 38వ యేట నా నగలు మొత్తము పాస్టరుగారికి సంఘానికి కానుకగా యిచ్చేసి చాలా నిడారంబరంగా భక్తితో జీవించేదాన్ని. నా భర్త ఆటంకం పెట్టలేదు. బాప్తీస్మం తీసుకున్న రోజుల్లో సరేలే, ఎవరితో పోట్లాడవద్దు మంచిగా జీవించు అన్నారు. నా ఉనికి సహించని స్కూలు అధికారులు బాధించగా 6 నెలలు ఉద్యోగము చేయక యింట్లోనే గడిపాను. ఆ రోజుల్లో తినుటకు బియ్యము కూడా కరువయ్యేవి. యింట్లో గ్యాస్ పోయ్యి బదులు అమ్మివేసాను. పిల్లల చదువుకు ఫీజులు కట్టవలసి వచ్చేది. ఎన్నో యిబ్బందులలో నేను నా బిడ్డలు చాలా భక్తితో ప్రార్థించేవారము. ఎన్నో వాగ్దానాలనిచ్చి ఆదరించేవారు ప్రభువు ఆత్మ గొప్పది. పెదబాబుకు ఇంజనీరు ఉద్యోగము వచ్చి ట్రయినింగుకై సొమ్ము చెల్లించవలసి వచ్చింది. 50 వేలు అప్పుచేసాము. సరియైన వస్త్రాలుండేవి కావు. పరీక్షలో సెలెక్ట్ కాలేదు. కన్నీటితో అమ్మతో కలిసి అందరము ప్రార్థించాము.

**అమ్మదర్శనము:–** మా అమ్మ చాలా గొప్ప విశ్వాసి. ఆమె ప్రార్థనా బలంతో నా శ్రమల్లో యిబ్బందుల్లో ఆలంబన నిచ్చి నిలబెట్టింది. ఆమె పొందిన దర్శనమేమనగా ఆమె చూచిన ఎన్నో పలకల మధ్యగా నున్న పలకపై కుటుంబరావు అనే పేరు రెండవ సారి లిస్టులో వచ్చిందని స్పష్టంగా తెలిపింది. మద్రాసులో మంచి ఉద్యోగము రెండవ సారి వచ్చిన లిస్టులో పేరుండుట చూచి అమ్మ ద్వారా మా విశ్వాసాన్ని బలపరచి స్థిరపరిచారు. పెద్దబాబు గొప్ప ప్రార్ధనా పరుడు. అతని జీతంలో పదవ వంతు సేవకిచ్చేవాడు. ప్రతినెల కొన్నివేలు పంపించి అప్పులన్నీ తీర్చివేసాడు. నా జీతమంతా అప్పుతీర్చుట వడ్డీలు కట్టుటకే సరిపోయేది. నా బాధలు యిబ్బందులు ఎవరితో చెప్పుకోకుండా చాలా గుట్టుగా నిబ్బరంగా ధైర్యంగా విశ్వాసంతో జీవించేదాన్ని. ఎన్నో శ్రమలు, ఇబ్బందులు, నిందలు, నిరాదరణ, అవమానాలతో ప్రభువు తన

కౌగిలిలో చేర్చుకొని కన్నీరు తుడిచి ధైర్యము చెప్పేవారు. స్వరంతో మాట్లాడేవారు. వాక్యం ద్వారా దైవచిత్తాన్ని బయలు పర్చేవారు. స్కూల్లో మధ్యాహ్నము అందరూ భోజనం చేసే సమయాల్లో నేను ఖాళీగా ఉంటే తోటివారు ప్రశ్నించగా అమ్మ బాక్స్ పెట్టుట మరిచిందని చెప్పేదాన్ని. అమ్మ ప్రార్ధనా బలంతో 40 రోజులు ఉపవాసంతో కనిపెట్టి పెద్దబాబు అమెరికా వెళ్ళాలని ఆశించి ప్రార్థించింది. అమ్మకు దర్శనంలో దినకర్‌గారు యేసన్నగారు కన్పించి "అమెరికా వెళ్ళుటకు పేపర్లు వచ్చాయని తెల్పారు. ఆ దర్శనము నెరవేర్పుగా పెద్దబాబు అమెరికా చేరాడు.

**నా భర్త రక్షణ :-** నా భర్త విద్వావంతుడైననూ పొలము పని గడ్డి కొడవలితో పనిచేస్తూ గాయమయింది. డస్ట్‌చేరి సెప్టిక్ అయింది. ఆ రోజుల్లో సవాలు చేసాడు మీ దేవుడు నా గాయాన్ని త్వరలో తగ్గిస్తే, నేను బాప్తీస్మం ద్వారా క్రీస్తును నమ్మగలను" అన్నారు. నేను నా బిడ్డలు నమ్మిన దేవుడు ఆశ్చర్య కరుడు ఆయనకు అసాధ్యమేదైనా కలదా? నా భర్తకు అద్భుత స్వస్థత లభించగా క్రీస్తును నమ్మారు.

**ప్రభు సేవకై శ్రమద్వారా సిద్ధ పర్చుట:-** 1998వ సంవత్సరములో నేను ఉద్యోగిగా నుండగా పక్షవాతం పాలయ్యాను. యేసన్న గారి ప్రార్ధన వల్ల ప్రభువు స్వస్థత నిచ్చారు. మరొక సారి పచ్చకామెర్లు వల్ల తల కూడా పసుపు రంగుకు చేరింది. ఆ రోజుల్లో యేసన్నగారు మా కుటుంబాన్ని చాలా ప్రేమించి యిల్లుదర్శించేవారు. భోజనాలు వడ్డించగా తిని కొంచము మిగిల్చారు. నా కెందుకో దైవ జనుని మిగిలిన భోజనంలో స్వస్థత అని తలంచి ప్రార్థించి తిన్నాను. వస్త్రపు చెంగు ముట్టిన స్త్రీ వలె నా స్వంత భావంతో చేసాను. అద్భుతంగా ఆ రోజే సంపూర్ణ స్వస్థత లభించింది. పిల్లల వివాహాలు చేయదలచి ప్రార్థించాను. చిన్నబాబు ఎమ్.బి.ఎ. చవివాడు. బిడ్డలు భక్తితో శ్రద్ధ వహించి ప్రార్ధనలకు వచ్చేవారు.

**ఉద్యోగ విరమణ, సేవ ఆరంభము:-** నా ఆరోగ్యము క్షీణించగా లివర్ వ్యాధి వచ్చింది. ప్రభువే స్వస్థత యిచ్చారు. కలల ద్వారా స్వరం ద్వారా ప్రభువు సేవకు పిలుచుచున్నారని గ్రహించి ఉద్యోగము విరమించ దలచాను. ప్రార్థించాను పెద్దబాబు కుటుంబరావు, బదులుగా జోయ్ (Joy) గా పేరు యేసన్నగారు మార్చారు. బాప్తీస్మము పొందాడు. చిన్నబాబు అసలు పేరు దుర్గాప్రసాద్ నుండి కృపాశేఖర్‌గా యేసన్న గారు బాప్తీస్మం తర్వాత మార్చారు. వారి వివాహాల నిర్ణయాలు జరిగించుట పూర్తిగా యేసన్న గారి ఆధిపత్యంలోనే నిర్వహించారు. ఉద్యోగము వాలంటరీ రిటైర్‌మెంటు తర్వాత ప్రింటింగ్ ప్రెస్, బైండింగ్ ద్వారా డబ్బు పొందాలని ఆరంభించగా నష్టపడ్డాము.

దైవాశీర్వాదం పొందాలని నేను నా భర్త యేసన్న గారిని దర్శించాము. ఆయన చాల ప్రేమగా చూచేవారు. భార్యా భర్తలిద్దరూ హొసన్న మినిస్ట్రీలో పనిచేయమని అడిగారు 4 నెలలు ప్రార్థించి కనిపెట్టాము. ఆఫీసు పనులలో ఉత్తరాలు పుస్తకాల పంపిణీలో మేము సహాయపడేవారము. ఉచితంగా వాలంటీర్లుగా సంపూర్ణ సేవలో ఉండి దేవుని గొప్ప దీవెనలు పొందేవారము. నా బిడ్డలు ఉద్యోగులుగా వుండి భక్తిలో నిలిచారనే ఆనందంతో దేవుని సేవించేవారము. దేవుడు సూటిగా నాతో ప్రత్యేకంగా సేవ చేయాలని మాట్లాడారు. "అమ్మా, నేను నిన్ను పెండ్లాడాను. నీవు నాకు చెందిన దానవు. నా సేవ సంపూర్ణంగా నాకే చేయాలి. నీవు సమర్థురాలువు. యీ రీతిగా హెచ్చరించారు.

2 కొరింధి 11.2,3 వాక్యం చదువు తల్లీ అని తెల్పారు. "దైవ శక్తితో మీ యెడల ఆసక్తి కలిగి యున్నాను. ఎందుకనగా పవిత్రురాలైన కన్యకను నా ఒక్కడే పురుషునికి అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని మిమ్ము ప్రధానము" చేసుకొంటిని.

మార్కు 16:16 సర్వసృష్టికి వెళ్ళి సువర్తను చాటాలని తెల్పారు. నేను వ్యక్తిగత సేవలోను స్త్రీల సమాజాలలోను ప్రభువు నా కిచ్చిన తలాంతును బట్టి వాక్య పరిచర్యలో చాలా ప్రతిభతో కొనసాగే కృపనిచ్చారు. నా కిచ్చిన సేవా ఫలితంగా 60మంది సభ్యులను హొసన్న మందిరంలో బాప్తీస్మానికి సిద్ధపర్చాను.

లూకా 8:1 "ఆయన దేవుని రాజ్య సువార్తను తెలుపుచు ప్రకటించుచు, ప్రతి పల్లె పట్టణములోను, ప్రతి గ్రామములోను సంచారము చేసెను".

సేవా విషయం మరలా సూటిగా హెచ్చరించేవారు. నా సేవలో నామకార్ధ క్రైస్తవులు, హిందువులు ఎక్కువగా వుంటారు. ప్రభువు ఆత్మ నాపై నుంచి ఆరాధన టి.వి. గుంటూరులో ప్రసారమగు సువార్త వాణి – టివి ప్రసారాలతో నాకున్న సొమ్మంతా వినియోగించి వాక్యము బోధించుటకు వర్తమాన కాలంలో ప్రభువు అపార కృపనిచ్చారు. చాల మంది విశ్వాసములో స్థిరపడి బలపడిన సాక్షులను బట్టి ప్రభువు పిలిచిన పిలుపులో గల ఔనత్యాన్ని గుర్తించి స్తుతిస్తున్నాను.

**అమెరికా ప్రవేశము:–** నా పెద్దబాబు జోయ్ కోడలు అమెరికాలో స్థిరపడ్డారు. మేరీల్యాండ్‌లో మంచి సంఘములో పరిచర్యలో పాల్గొను ధన్యత పొందాడు. నన్ను 2010లో ఆహ్వానించగా నాలుగు నెలలు అమెరికాలో బిడ్డలతో విశ్రాంతిగా 2013వ సంవత్సరములో సువార్త వాణిలో పనిచేయు శ్యామ్ గారి బంధువైన జాషువా ఫణి పిల్లి గారు న్యూజెర్సీలో ప్రముఖ సంఘంలో ప్రెసిడెంటుగా నుంటున్నారని వారిని సంప్రదించి యు.యి.సి.యఫ్ సాయంత్ర ప్రార్థనా ఆరాధనలో వాక్య పరిచర్యలో

అవకాశం తీసుకోవాలని తెల్పారు. అది నా సేవకు గొప్ప ఆరంభంగా ప్రభువు దీవించారు. జాషువా గారు ప్రీతి దంపతులకు 13 సుదీర్ఘ సంవత్సరాల కనిపెట్టు అనుభవంతో ఒక పాపను 2013లో అనుగ్రహించి అనేకులు సంతోషించి విశ్వాసంలో బలపడే ధన్యత నిచ్చారు. జాషువా నా కిచ్చిన అవకాశంతో పాటు www.uecf.net వెబ్‌సైట్‌లో నా ప్రసంగాన్ని యు.ట్యూబులో పెట్టినందున అనేకులతో నూతన పరిచయాలేర్పడ్డాయి.

సాక్షాల సేకరణ పరిచర్యలో పుస్తకాలు ప్రచురణ స్పందనా వారి సహకారంతో ప్రచురించిన కొన్ని సాక్షాలను నేను నా కుటుంబము చదివి ఆనందించేవారం. గ్రెస్‌విజయగారు వారి కుటుంబ సభ్యులను ఆరాధన తదనంతరము దర్శించి ఆనందించాను. వారి పరిచయం ద్వారా రావే సంఘము వారు నిర్వహించే ప్రార్ధనా సెల్ సమావేశాలలో వాక్యము ప్రకటించే అవకాశాన్ని బండారి క్రిష్టాఫర్ గారు నాకిచ్చారు. ప్రతి గురువారం వాక్యం చెప్పి, ప్రతి దినము జరిగే ప్రార్ధనలలో నేను నా బంధువులు పాల్గొని ఆత్మీయంగా మేము పొందుచున్నాము. క్రిష్టాఫర్ గారి సతీమణి పెర్సిస్ గారు ఉదయకాల సెల్‌ఫోను ప్రార్ధనలో అవకాశాన్నిచ్చారు. చికాగోలో అజరయ్య గారు శనికళా గారు నిర్వహించే రక్షణ స్వరం ప్రేయర్ సెల్‌లో పాల్గొన్నాను. న్యూయార్కులో విభిన్న ప్రాంతాల్లో నున్న విశ్వాసులలో వ్యక్తిగత వాక్య పరిచర్య ఫోను ద్వారా అందించు భాగ్యం పొందుచున్నాను. మేరీల్యాండ్ ఎర్నెస్టు పాల్‌గారు సంఘ పరిచ్యలలో నేను నా బాబు జోయ్ కుటుంబము క్రమంగా సహకరిస్తున్నాము.

80 సంవత్సరాల వయస్సులో మోషేను సేవకు పిలిచినట్లు నన్ను పిలిచి సేవ చేయిస్తున్నారు. గతంలో కీ.శే. గండిగుంట రాజబాబు గారు నాతో “అమ్మా స్టేజి ఎక్కి వాక్య పరిచర్య చేస్తావు” అని ప్రవచనంలో పల్కారు. ఫోర్టుగారు అమెరికా వచ్చిన రోజుల్లో ఫోను ద్వారా ప్రార్థించి “అమ్మా నీకు ఆయుశ్శునిచ్చింది ప్రజలను క్రీస్తు కృపాసనమునకు చేర్చుటకే. యితరుల విమర్శలను లెక్కచేయరాదు” అన్నారు. నాకుటుంబము దేవుని పరిచర్యలో కొనసాగాలని ఆకాంక్ష. పెద్దబాబుకు యిద్దరు కుమార్తెలు. చిన్నబాబుకు ఒక కుమారుడిని ప్రభువు యిచ్చి దీవించారు. నా భర్త నా చిన్నబాబు యేసన్న గారి పరిచర్యలోనే ఉన్నారు. అమ్మమ్మలు మనుమ సంతతికై భారంతో ప్రార్థించాలి. చివరిగా ఎన్నికలేని నన్ను ప్రభువు ఎన్నో బాధలు శ్రమలలో నిలబెట్టి తన సేవకు పరిమితం చేసి దీవించారు. ఆయనకే స్తుతి మహిమ. ఆమెన్.

# హృదయములో మార్పు అవసరమైనదని తెలిసికున్నాను

**ఆనంద్ మహదేవన్,** మద్రాస్

*2 కొరింథి 5:14 క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది.*

**1. పరిచయము:**



ప్రభువు గొప్పనామమునకే సదా ఘనత మహిమ చెందుగాక. నా పేరు ఆనంద్ మహదేవన్. పూజారుల కుటుంబములో జన్మించాను. మా తాతగారు గొప్ప విద్యావంసుడు. దేవాలయంలో పూజారిగా నుంటూ శ్లోకాలు వేదాలు నేర్పించేవారు. మా తాతగారి ముద్దుల మనవడిగా బ్యాలంలో భక్తితో శ్లోకాలన్నీ నేర్చుకొని వల్లించేవాడిని. నేటికి వల్లించు జ్ఞాపకముంది గాని అర్థము తెలియదు. బాగా చదువుకొని సమాజములో తెలివి గల వాడిగా చలామణి అయ్యాను. బాగా ధనము సంపాదించి గొప్పవాడిని కావాలనే ఆశవుండేది. గొప్ప కులస్తులు తక్కువ కులం వారిని చిన్న చూపు చూచేవారు. అదే పద్ధతిలో జీవించాను. నా మనస్సు చాలా సంకుచితమైనదనియు, అనాగరికతో ఆత్మీయంగా పేదవాడినని గ్రహింపు లేకుండా జీవించాను. క్రీస్తును రక్షకునిగా స్వీకరించి, మారిన తరువాత నా దృక్పథము చాలా మారింది. నేను క్రైస్తవ మతం స్వీకరించి మతం మార్చానని నా గూర్చి చెప్పుకొనేవారు. నేను ఎవరి ధనము ఆశించిగానీ, ఎవరి బెదిరింపులకు లొంగి గాని, బలవంతంగా క్రీస్తును అంగీకరించలేదు. హిందువునిగా, హిందూ దేశ పౌరునిగా జీవించుటకు గర్వకారణంగా వుండేది. నా హృదయంలో మార్పు కలిగాక క్రీస్తు బిడ్డగా అతిశయిస్తూ నా హృదయంలో శాంతితో నెమ్మదితో నింపబడగా ఆనందంగా జీవిస్తున్నాను.

ప్రస్తుతము నాతో పాటు నా భార్య కూడా క్రీస్తు విశ్వాసిగా నుండిననూ, మా హిందూ పేర్లతోనే వ్యవహరింపబడు చున్నాము. నా భార్యకూడా క్రీస్తును ఆయన ప్రేమను రుచి చూచి ఎరిగి యుండుట నాకు చాలా ఆనందం కల్గిస్తుంది. మాకింకా సంతానం కలుగలేదు. నా సాక్షానుభవం చదివిన నా హిందూ స్నేహితులు నా జీవితములో కలిగిన మార్పును బట్టి ఆశ్చర్యముతో ప్రశ్నించేవారు. కొందరికది వింతగా తోచవచ్చు.

ఫిలిప్పీ 4:4 : ప్రభువు నందు ఆనందించండి అన్న మాటను బట్టి నాలో నిండిన సంతోషము, శాంతిని బట్టి, నాకున్న గొప్ప నిరీక్షణను బట్టి లోకస్తులు ప్రశ్నించగా నా సాక్ష్యం చెప్పుట నాకు ఉత్సాహంగా వుండేది. నేను మతం మార్చుకోలేదు. నా మనస్సులో మార్పు కలిగింది.

**2.నా బాల్యము, విద్యాభ్యాసము:**

నా బాల్య జీవితమంతా మద్రాసు దక్షిణ భారతదేశంలోనే గడిపాను. అగ్రజాతి హిందూ పూజారుల పద్దతిలో ఆచారాలతో పండుగ వేడుకలలో గడపుటకు పూజారిగా నున్న మాతాత గారి ప్రభావము అధికంగా నాపై వుండేది. ఆయనను ఆరాధనలో అనుసరించేవాడిని. ఆయన వెంటనే వుంటూ అతి గారాబంగా ప్రేమగా చూచే తాత గారి ప్రేమ మరపురానిది. తిరుచునాపల్లి నదీ తీరాన తాతగారి చేయిపట్టుకొని ఉదయాన్నే షికారు చేయుట ఆహ్లాదకంరగా వేసవి సెలవుల్లో ఆట పాటలతో దేవాలయ పూజలు కథా కార్యక్రమాలలో అతి సుందరంగా గడిపిన మధుర స్మృతులున్నాయి. నా నోటికి హిందూ ధర్మ శాస్త్రంలో నున్న శ్లోకాలు బాగా కంఠతగా వచ్చేవి. నేటికి వల్లించే ప్రతిభవుంది. కానీ హిందూ మత దేవుళ్ళపై నా మనస్సు ప్రభావితంకాలేదు. హృదయానికి ఆ శ్లోకాల అర్ధాలు తాకలేదు. వల్లించుట మాత్రమే తెలిసేది. అర్ధంలేని చదువు వ్యర్ధము అంటారు.

నాకు 19వ సంవత్సరము వయస్సు వచ్చిన రోజుల్లో అనగా యవ్వనంలో నా తోటి స్నేహితునితో క్రికెట్ ఆడుట ఆనందంగా వుండేది. అతను నాకు అతి సన్నిహిత ఆంతరంగిక మిత్రుడైనందున నన్ను వారి ఆచారాలతో పాల్గొనమని క్రైస్తవ ప్రార్ధనా మందిరానికి ఆహ్వానించాడు. పార్టీలకు వెళ్లినంత హుషారుగా కొత్త మతాచారాలకు వెళ్ళుట నచ్చని అనుభవమే గానీ నా స్నేహితుని సంతోషపెట్టాలని అతనితో ప్రార్ధనలో పాల్గొన్నాను. అది నా జీవితంలో గణనీయమైన ప్రభావం కలిగించిన సమయము.

చాలా మంది క్రైస్తవ విశ్వాసులను చూచాను గానీ నా స్నేహితుడు తన సోదరి నాపై అతి ప్రత్యేక ఆసక్తి శ్రద్ధ కలిగిన వారై వారు నమ్మిన యేసుక్రీస్తు నామంలో కళ్ళు మూసుకొని ప్రార్ధన చేసారు. అది కేవలము 5 నిమిషాలు సమయము. దేవునితో స్వేచ్ఛగా వారు సంతోషించినట్లు చేసిన ప్రార్ధన ఉల్లాసాన్ని ప్రశాంతత కల్గించిన వింత అనుభవము కల్గించింది. ఆ ప్రార్ధనలో నా కొరకు చేసిన విజ్ఞాపన నా హృదయాన్ని సూటిగా బలంగా తాకింది. వారు నా వ్యక్తిగల సంక్షేమాన్ని కోరుచూ,

నాకు మంచి భవిష్యత్తు అనుగ్రహించాలని, మంచి కుటుంబ వ్యవస్థలో ఆనందంగా శాంతితో జీవించాలనియు, మంచి ఉద్యోగము లభించాలని మనసారా ఆకాంక్షించి, ప్రత్యేక శ్రద్ధ ప్రేమలు చూపించిన రీతి నన్ను అధికంగా ఆకర్షించింది.

ఆ ప్రార్ధన అతి సామాన్యమైన చిన్న సంఘటన మాత్రమే గాని అద్భుతము జరుగలేదు. దేవదూతల దర్శనము లభించలేదు గాని వారు దేవుని కుమారుడైన యేసుక్రీస్తు నామంలో చేసిన ఆక్రందనగా గ్రహించాను. వారు చేసిన ప్రార్ధన ముగింపులో "ఆమెన్" అన్నారు. కలుగుగాక అని అర్ధముందని తరువాత తెలిసికున్నాను. ఆక్షణము నుంచి వారు నమ్మిన యేసును నేను కూడా వెంబడించాలని ఆ ప్రార్ధనా విధానాన్ని అనుకరించాలని హృదయ పూర్వకంగా కోరుకున్నాను.

నేను నమ్మిన నా అనుభవం నేను అజ్ఞానంలో, అవివేకంతో చేయలేదు. గతంలో నాకే నమ్మకాలు లేవు. ఏనాడు క్రీస్తును గూర్చి అర్థం చేసుకున్న ప్రయత్నం కూడా చేయలేదు. అంత స్వల్ప వ్యవధిలో రెండవ ఆలోచనా లేకుండా తక్షణమే క్రీస్తును నా స్వంత దైవంగా మనస్సు పూర్వకంగా స్వీకరించాను. అదే నా విశ్వాస రహస్యము. పరిశుద్ధాత్మ దేవుని అనుగ్రహంలోనే కృప ద్వారా ఉచితంగా గొప్ప రక్షణ భాగ్యం కల్గింది. అది దేవుని ఉచిత కృప ఆయన చిత్తంలోనే జరిగిందని నా ధృడ నమ్మకం. ఆ తరువాత బైబిలు సంపాదించుకొని వివరంగా ధ్యానించసాగాను. గత 15 సంవత్సరాలుగా క్రీస్తు విశ్వాసిగా క్రీస్తు ప్రేమలో విశ్వాసుల సహవాసంతో సాగిపోతున్నాము. నేను నా భార్య కలిసి విశ్వాస అనుభవంలో క్రీస్తు సన్నిహిత స్నేహితుడయ్యారు. గతంలో హిందువుగా నున్నను నా గుర్తింపు బాప్తీస్మము ద్వారా క్రైస్తవుడనయ్యాను గాని, అది నా మతమని నేనను. నా క్రీస్తుతో సత్సంబంధము హృదయంలో జీవితంలో మార్పు ద్వారా మారు మనస్సు పొందాను.

**క్రీస్తుతో నా అనుబంధము:**

అతి పరిశుద్ధుడు, పవిత్ర దేవుని కుమారుడే యేసుక్రీస్తు అనియు, నా ప్రీతి గల యేసు నా గొప్ప మిత్రుడని నా మనస్సులో భావాలన్నీ చెప్పుకోగల ప్రేమామయుడని నమ్మి ఆయనను ప్రార్ధించుటలో పూర్ణశాంతిని ఆనందాన్ని పొందుచున్నాను. నా ఉద్యోగములో సమస్యలు, నా కలలు, నా విజయాలు నా అపజయాలు, ఆర్థిక పరిస్థితులు ఏ పనులను చేయవచ్చునో లేదా మానుకోగలనో, నా వివాహ సమస్యలు నా ఆలోచనలను భావోద్రేకాలన్నీ మనస్సు విప్పి సంభాషించుకొనుట ద్వారా ఆయన సంపూర్ణ చిత్రాన్ని పరిశుద్ధాత్మ నడిపింపు ద్వారా స్పష్టంగా పొందగల్గు చున్నాను.

ఒక మంచి పుస్తకము చదివినప్పుడు గాని, మంచి సినిమా చూచినప్పుడు, మంచి పాటలు విన్నప్పుడు ఒక మంచి హోటలు దర్శించి భోజనము రుచిగా నున్నప్పుడు, ఏ వస్తువు ఏ షాపులో తక్కువ ధరకు నాణ్యమైనవి లభిస్తాయో తెలిసి కొన్నప్పుడు, యీ విషయాలన్నీ మన సన్నిహితులతో స్వకీయులతో చెప్పుకొని ఆనందిస్తాము. క్రీస్తుతో నాకున్న మంచి అనుభవాలన్నీ యితరులకు చెప్పకుండా ఎలా వుంచగలను ? ఆ క్రీస్తు నాకు మంచి నాయకుడు, గైడ్, స్నేహితుడు, రక్షకుడు మరియు మంచి దేవుడు, ఈ రీతిగా నా అనుభవ సాక్ష్యాన్ని వివరిస్తూనే వున్నాను. లోకంలో నాలాంటి వారు మతము మార్చుకున్నాడని కించ పరచవచ్చు గానీ నాకయితే నా హృదయ మార్పు అని ఆనందిస్తాను. నేనెవరినీ నా వలె క్రీస్తును నమ్మండని నిర్భంధించను. ఏవైనా బహుమతుల నిచ్చి నా మాటలు వినాలని బలవంతం పెట్టను. నా ధృడమైన నిశ్చయము నిబంధన ఒక్కటే, అదేదనగా, నాకు క్రీస్తునందు గల విశ్వాస ప్రేమును జాగ్రత్తగా నిలుపు కొనుట, దాన్ని జీవితాంతం వరకు ఆచరించి నిత్య జీవాన్ని పొందాలనే నిరీక్షించుట నా అనుభవసాక్ష్యాన్ని యిష్టతతో వినే వారితో వివరించుట.

నా అనుభవంలో కల్పనా కధలు మోసపు మాటలనేవి వుండవు. నిర్భంధము, లంచాలిచ్చుట ద్వారా క్రీస్తును అంగీకరించమని చెప్పను. నా జీవితంలో గతంలో లేనిది క్రీస్తులో నేను పొందే శాంతి సమాధానం, ఆనందం, విజయాలు గూర్చి ధైర్యంగా ప్రకటించుట కిష్టనడలేను. నా స్వకీయులంతా గొప్ప రక్షణను నిర్లక్ష్యము చేయరాదని ప్రార్థిస్తున్నాను. మీరు కూడా నా ఆనందం పొందుటకు క్రీస్తును రక్షకునిగా స్వీకరించాలని మీరు ఆత్మీయ మేలు పొందాలని మనస్సారా కోరుకొని ప్రార్థిస్తున్నాను. దేవుని ప్రేమ స్థిరమైనది. మనమే దినదినమూ ఆయనను ప్రేమించుటలో ఎదగాలి. దీనికి వినయము విధేయత కావాలి. జీవితంలో ఎన్నో సమస్యలు కష్టాలు శోధనలు, బాధలు, కృంగుదల, నిరాశ ఎదురవుతాయి. గొప్ప భక్తుల జీవిత చరిత్రాను భవాలు, వారు రచించిన పాటలు గొప్ప స్ఫూర్తినిస్తాయి.

కళ్ళల్లో కన్నీరెందుకు ? గుండెల్లో దిగులెందుకు ? నీవు కలత చెందకు. నెమ్మది లేకున్నదా ? గుండెల్లో గాయమైనదా అది దేవుడే రక్షకునిగా నిరీక్షణతో నమ్మిసాగిపో హోరుగాలులు వీచినా, తుఫానులు చెలరేగినా యేసే నాయకుడని నమ్ము. కరువు ఖడ్గము లోచ్చినా, నింద వేదన చుట్టినా, లోకమంతా ఏకమైన భయపడకు. దిగులు చెందకు నేస్తమా ! యేసే విమోచకుడు. సంతసించి సాగిపో. దేవుడు దీవించుగాక .. ఆమెన్.

# విజ్ఞాపన చేయు విశ్వాసిగా వాక్యము ద్వారా నిలబెట్టారు

**శ్రీమతి సులోచనాప్రకాష్,** హైదరాబాద్, అమెరికా

*సంఖ్యా కాం. 8 : 25 "అయితే యేబది యేండ్ల వయస్సు మొదలుకొని ఆ పనిమాని ఊరకుండవలెను."*

**1. పరిచయము :**



దేవుని దివ్యచరణముల మ్రోల సుమమాలగా, ఆయన బండసందులో దాచిన పిలుపుద్వారా క్రీస్తు దాసురాలినయ్యాను. నా పేరు సులోచన. హైదరాబాదులో విద్యాభ్యాసము పూర్తిచేసుకోగల్గాను. నా తల్లిదండ్రులకు పెద్దకుమార్తెను. నాన్నగారు నెల్లూరు వాస్తవ్యులైనను హైదరాబాదు ఆర్మీలో పనిచేసి స్థిరపడ్డారు. నాన్నపేరు డేవిడ్‌గారు. అమ్మ సువార్తమ్మగారు. నాకొక అన్నయ్య ఉండేవాడు. నా తర్వాత 5 మంది సభ్యులు జన్మించారు. మొత్తము ఏడుమంది సంతానములో 6వ బిడ్డ జన్మించినపుడే నా తల్లి ఆస్పత్రిలో రక్తలేమివల్ల ప్రమాదస్థితి నెదుర్కొన్నది. తిరుమలగిరి మిలటరీ ఆస్పత్రిలో పాప పుట్టిన 5వ రోజు రక్తము ఎక్కించినపుడు 'ఒ' గ్రూపు రక్తము బదులుగా వేరే గ్రూపు రక్తము చేరగా ఆ రక్తమంతా తీసివేయవలసి వచ్చి మరణస్థితిని చేరగా నాన్న స్నేహితులు పెంతుకొస్తు పాస్టరుగారిని వారి బృందాన్ని పిలిచి ప్రార్థనలు చేయించారు. నా వయస్సు సరిగ్గా 12 సంవత్సరములు ఆరోజుల్లో నామకార్ధ క్రైస్తవులుగా జీవించాము. ప్రార్ధనయొక్క గొప్పశక్తి, దాని ప్రభావమును గూర్చి ప్రప్రథమంగా నా తల్లి మరణము నుండి జీవమునకు స్వస్థత పొందుకున్న సాక్ష్యము ద్వారా తెలుసుకొన్నాము. నా కళ్ళముందుగా పాస్టరు చేసిన ప్రార్థన అమ్మ ఎక్కిళ్ళు ఆగిపోజేసింది. నాలో విశ్వాసబీజం అంకురించింది. అమ్మ నన్ను వెంట బెట్టుకొని డాక్టర్ చెక్‌అప్ కొరకు డాక్టర్ పాల్‌గారిని సమీపించినపుడు ఆ పసిపాపను నేను ఎత్తుకొనేదాన్ని. పాల్‌గారి భార్య స్త్రీల కూడికను నిర్వహించేది అప్పట్లో 9వ తరగతిలో నుండగా బైబిలు వాక్యబోధన, వివరణ నాకెంతో ఆసక్తి కలిగించేది. నేను కూడా భక్తితో ప్రార్ధన కోరుకొని చేయించుకొనుట కిష్టపడేదాన్ని. ఆ రోజుల్లో భక్తసింగ్‌గారు హెబ్రోను నిర్వహణలో రిట్రీటు జరిపించగా యవ్వనస్తుల కూడికలో సందేశము నా హృదయాన్ని కదిలించింది. "అల్పవిశ్వాసులారా సందేహమేల" అనే అంశముపై ఫిలిప్పుగారు

పేతురు నీళ్ళపై నడిచిన అనుభవాన్ని చాల స్పష్టంగా వివరించారు. లోకంలో శ్రమలు కల్గినపుడు యేసువైపు చూస్తే ఎలా ఉంటాము? అదే విశ్వాసపు నడక నీళ్ళపై నడిచే విశ్వాసం కావాలని చెప్పిన వాక్యం నా హృదయంలో స్థిరపడింది. క్రమంగా బైబిలు చదువుచూ ప్రార్ధనలో పట్టుదల తీవ్రత నేర్చుకోగల్గాను. అదే నా రక్షణానుభవం ఆరంభము.

**2. విద్యాభ్యాసము :**

నేను 10వ తరగతి చేరునాటికి నాన్నగార్కి ఆర్మీలో రిటైర్‌మెంటు లభించింది. వేరే మరొక ఉద్యోగంలో చేరి పెద్ద కుటుంబాన్ని పోషించేవారు. నేను తెలుగు మీడియంలో 10వ తరగతి పూర్తి చేసుకొని కాలేజీలో చేరదలచాను. అమ్మ మాటలలో నేను కాలేజీ చదివించలేనమ్మా అని చెప్పగా ఏడ్చి ప్రార్ధించాను. ప్రభువు మంచి ధైర్యము కల్గించు వాగ్ధానమిచ్చారు. “అమ్మా, నిన్ను తలగా ఉంచుతాను. తోకగా నుండవు.” చాలా ఆదరణ పొందాను. అన్నయ్య తల్లిదండ్రుల భారము గ్రహించినవాడై మల్టీపర్పస్ చదువు పూర్తయిన వెంటనే మిలటరీలో చేరాడు. తన డబ్బుతో మిగిలిన పిల్లలను చదివించాలని కోరాడు. బెంగుళూరులో అన్నయ్య ఉద్యోగం చేస్తూ నన్ను చదివించి మంచిగా వివాహం చేయాలని ఆశించాడు. డిఫెన్స్ కాలనీలో మేము అద్దెకుంటూ నెమ్మదిగా యిల్లు నిర్మించుకున్నాము. నా కొరకు తెలుగు మీడియంలో ఇంటరు ఆరంభమయిందని దేవుని స్తుతిస్తూ కాలేజీలో చేరాను. ఇంటరు తర్వాత డిగ్రీ కొరకు 3 సంవత్సరాలు చదువెందుకు? వృత్తివిద్యగా పాలిటెక్నిక్‌లో చేర్చదలచినపుడు ఆ కాలేజీలో స్ట్రయిక్‌లు జరిగేవి. బస్సులుండేవి కాదు. ఆటంకాలు ఎదురయినపుడు బాగా ప్రార్ధన చేసుకున్నాను. ప్రభువు వెంటనే వాక్యము ద్వారా మాట్లాడి అభయమిచ్చారు. యిర్మియా 31 : 4. “శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమించుచున్నాను. గనుక విడువక నీయెడల కృప చూపుచున్నాను. వాగ్ధానమిచ్చిన గొప్ప దేవుడు కృపామయుని అద్భుత దీవెనవల్ల మంచి కాలేజీలో డిగ్రీ చదివే అద్భుతమార్గము అక్టోబరులో క్రొత్తగా తెరువబడిన కాలేజీ అడ్మిషన్ కొరకు నాన్న అప్లికేషన్ తెచ్చి చూపించగా కన్నీటితో స్తుతించాను. దేవుని ప్రణాళిక మానవుని బుద్ధికి అగోచరమే కదా!

**3. కాలేజీలో నా అనుభవాలు :**

మా యింటి పరిస్థితి అతిసామాన్యమైన దగుటచే నాకు కాలేజీలో కట్టుకొనుటకు చీరలే వాడాలనే నియమమును బట్టి రెండు రంగు చీరెలు అమ్మ

నాకు కొని యిచ్చింది. పచ్చరంగు మరియు గులాబిరంగు. అవే శుభ్రంగా ఉతుకుకొని కట్టుకొనేదాన్ని. ప్రత్యేక పార్టీరోజు నారింజరంగు చీరలందరూ కట్టాలని స్నేహితుల నిర్ణయమును బట్టి నాకు కలవరము కల్గింది. నేను గులాబీచీర కట్టుకుంటానని చెప్పాను. యీ రీతిగా ఆలోచిస్తూ నడుస్తూ వుండగా దారిలో ఎంపలిచెట్టుకు నా చీర చిక్కుకొని పూర్తిగా చిరిగిపోయింది. నాకిక పచ్చచీర ఒక్కటి మాత్రమే మిగిలింది. చాల దుఃఖభారంతో తలుపులు మూసి ఏడ్చి ప్రార్థించుకున్నాను. బైబిలు తెరచిచూడగా మత్తయి 6:25-3 ఏమి ధరించుకుందుమోనని మీ వస్త్రములను గూర్చి మీరు చింతింపనేల? అల్పవిశ్వాసులారా మీకు మరి నిశ్చయముగా వస్త్రములు ధరింపజేయను కదా! ఏమి తిందుమో ఏమి త్రాగుదుమో యేమి ధరించుకుందుమో అని చింతింపకుడి. అన్యజనులు వీటన్నిటి విషయమై విచారింతురు. ఇవన్నియు మీకు కావలెనని మీ పరలోకపు తండ్రికి తెలియును. ఈ మాటలు నాలో నిబ్బరాన్ని ధైర్యం కల్గించి చీర గూర్చి మర్చిపోయి ప్రశాంతంగా గడిపేసాను. నాన్న డ్యూటీకి వెళ్ళారు. ఆ తర్వాత అమ్మకు 7వ పాప పుట్టింది. నాన్న బజారునుండి చాల బరువుతో వచ్చారు. దేవుని వాగ్దానాలు గొప్ప అద్భుతాలనందించేవని మరొకసారి నా విశ్వాస జీవితంలో క్రొత్త మలుపు చేరుకుంది. నాన్నగారి సంచిలో 6 క్రొత్త చీరెలున్నాయి. వాటిలో నాకు కావలసిన నారింజరంగు చక్కని చీర కూడ ఉంది. మా నాన్నగార్కి నా చీర సంగతి తెలియదు. నా పరలోకపు తండ్రికి నా హృదయవాంఛ గూర్చి అవసరత గూర్చి తెలుసు గనుక చింతించవద్దని అభయమిచ్చారు. ఆ తర్వాత రోజు ఎంతో ఆనందంగా కనకాంబరాలు పెట్టుకొని చక్కని క్రొత్తచీరతో చూచిన స్నేహితులు ఆశ్చర్యపడగా నా దేవుడు నాకిచ్చారని సాక్ష్యము చెప్పుకున్నాను. ఈ రీతిగా నా కోరిక తీర్చారు. మరొక చిన్న కోరికగా విమానం చూడాలని, అది ఆగినపుడు, పైకి వెళ్ళినపుడు దగ్గరగా చూడాలని కోరుకున్నాను. బేగంపేట విమానాశ్రయంలో 1రూ. యిస్తే లోపల చూపించేవారు. నా స్నేహితులతో చెప్పగా నవ్వారు. కుదరలేదు. కానీ నా వివాహం తర్వాత నా భర్తతో విమానం ఎక్కి దిగే ధన్యత యిచ్చారు.

**4, వివాహానుభవాలు :**

మావారి చిన్నమ్మ మా యింటిప్రక్కనే యిల్లు కట్టుకొన్నారు. అంతా కలసి చర్చికి వెళ్ళే పరిచయముంది. నా ప్రార్థనా జీవితము నా ఆశయాలు గమనించిన ఆంటీగారి అక్క కుమారుడైన ప్రకాష్‌గారితో నా వివాహం నిర్ణయించినారు. నేను బి.ఎ., బి.ఎడ్ చదివి ఉద్యోగాన్వేషణలోనుండగా బ్రిటీష్ కన్సల్టేట్‌లో యెమన్‌లో పనిచేసే ప్రకాష్‌గారితో సౌత్ అరేబియాలో పనిచేయుచుండగా హైదరాబాద్‌లో పెండ్లి

జరిగింది. పెండ్లయిన6 నెలలలో నేను కూడా విమాన ప్రయాణం చేస్తూ నా భర్తను చేరాను. ఆత్మీయస్థితిలో గొప్పభక్తుల ఆశీర్వాదాలు ప్రవచనాలు నన్ను బలమైన విజ్ఞాపన కర్తగా నిలిపాయని నిర్భయంగా సాక్ష్యమిస్తాను. దైవజనుడైన భక్తసింగుగారు నేను నా భర్తను చేరకముందు ఆశీర్వదించి ప్రార్థించమని కోరాను. ఆప్యాయంగా నా తలపై చేతులుంచి ప్రార్థించారు. "అమ్మా, సులోచనా, నీవు వెళ్ళు దేశము ఎడారి ప్రాంతము యేసు పేరుండదు. ప్రభువును సమృద్ధిగా కల్గి వెళ్తున్నావు. నీయింటిలోని నిలిచి భారంతో న్యూజెర్సీలో రావే సంఘములో సాయంత్రకాలములో కేవలము తెలుగు ఆరాధనలు ఆరంభించిన 3వ వార్షికోత్సవ సమయంలో సాక్ష్యాలు పంచుకొను సమయంలో ఎస్తేర్ ప్రేమ్ కంకణాల గారి సాక్ష్యములో ఆమెకు ప్రభువిచ్చిన హృదయభారంను బట్టి ఆమెకు ప్రభుదర్శనంలో యీ సంఘంలో అధిక ప్రార్థనలు చేయాలి. పెండ్లికుమార్తెగా సిద్ధపడగా వరుడు క్రీస్తు రాకడతో రానైయున్నారు. అని చెప్పుచుండగా నాకు మధురమైన మెల్లనిస్వరం విన్పించింది. ఈ సంఘము ఒక ప్రేయర్ సెల్ ఫోను ద్వారా నిర్వహించాలి, అని విన్పించింది. మేరీస్‌గారు మాత్రమే నా కుమార్తె బంధువులుగా ఆమెతో నా సాక్ష్యము పంచుకున్నాను. మీరు ఆరంభించగలరా అని ప్రశ్నించాను. తాత్కాలికంగా మౌనం వహించారు. ఆ తర్వాత 3 నెలలలో వారింట్లో సంపూర్ణ రాత్రి ప్రార్థనలలో ఈ ప్రేయర్‌సెల్ ఆమె అంగీకారంతో ఆరంభమయినది. యీ దినాల్లో ఘనమైన పరిచర్యగా మారింది. యెషయా 35:10 నా సేవ ప్రభువిచ్చినదే గనుక క్రీస్తుశ్రమలో నాతో మాట్లాడి దుఃఖము నిట్టూర్పు ఎగిరిపోవును. వారి తలలపై నిత్యానందముండునని వాక్యం ద్వారా మాట్లాడి ధైర్యపరచారు.

నా బాప్తీస్మము డిగ్రీలో నుండగా ఫిలిప్ గారనే సేవకుని ద్వారా లభ్యమయింది. నా అనుభవాలలలో డాసన్‌గారు చూపిన ప్రేమ ఆప్యాయత మరువలేను. గొప్ప దైవసేవకుల ఆశీర్వాదము వారి ప్రార్థనలు నేటి సేవకు మూలాధారం. డాసన్‌గారు నన్ను ఆదరించిన రోజుల్లో అందుకున్న వాక్యము యెషయా 43:2 "నీవు జనములలో పడి దాటునపుడు నేను నీకు తోడైయుందును. నదులలో పడి వెళ్ళునపుడు అవి నీమీద పొర్లి పారవు. అదే వాగ్ధానము నా భర్తతోనున్న గల్ఫ్ ప్రాంతానికి తీసుకొని వెళ్ళకముందు, నా పెండ్లయిన కొద్దిరోజుల తర్వాత ఆరంభమైన చెప్పుకోలేని శ్రమలన్నియూ నేడు శ్రమలోనున్న అనేక అభాగ్యులను వైద్యపర్చుటకే ప్రభువునాకిచ్చారని స్తుతిస్తాను. క్రమంగా ప్రార్థించాలి. దేవుడు నిన్ను సేవలో వాడుకుంటారమ్మా." అని దీవించారు. లోకాశలు సైతాను కల్గించి వివాహము

తర్వాత భర్త చెప్పినట్లు "ఖాళీ సమయంలో ఏమీ తోచదని సినిమాలు చూచుకో, ఒంటరితనం పోతుంది. నేను పనినుండి రావడం ఆలస్యం కాగలదని" ప్రోత్సహించగా, తెలిసీ తెలియని స్థితిలో రోజుకు 5 సినిమాలు చూస్తూ లోకంతో రాజీపడ్డాను. ప్రభుని దీవెన నాతో నుండుటచే నాకొక విలువైన బహుమతిగా ఒకే ఒక కుమార్తె లీనాను ప్రభువిచ్చారు. ఒక్కవారం మాత్రమే బ్రతుకుతారమ్మా, ధైర్యంగా ఉండు అన్నారు. నా భర్త అకాలమరణానికి గురై ఆస్పత్రిలోనే మరణించారు. నా కుమార్తెకు 5 సంవత్సరాలు. నాకు 31 సంవత్సరాల వయస్సులో ఒంటరినయ్యాను. ఉద్యోగము ప్రయత్నించుటకు వయస్సు 28 సం. లోపు ఉండాలన్నారు. అద్భుతంగా 1984 సంవత్సరములో ఎలక్షన్ల సమయంలో ఉద్యోగ పరిమితి 33 నుండి 35 సంవత్సరాల వరకు ఆశ్చర్యంగా పెంచగా టీచరు ఉద్యోగము లభించింది. అది నా భర్త అనారోగ్య సమయములోనే లభించుటచే పాపను చదివించుకుంటూ నాన్నగారితో ఉంటూ జీవించాను.

## 5. కుమార్తె లీనాతో నా జీవితము :

పాపకు 19 సంవత్సరాలలో డిగ్రీ చదివింది. వివాహం చేయదలచినపుడు 20 లక్షలు కట్నం కోరేవారు. నా చెల్లి అమెరికాలో స్థిరపడి నాకుమార్తెను అమెరికా పంపమని అడిగింది. నా బిడ్డకు బ్రిటిష్ నేషనాలిటీ వుండుటచే అమెరికా టిక్కెట్టుతో పంపుట సులభమే గనుక ప్రభుని ప్రార్థించి ఆయన చిత్తం కోరాను. నేను హాగరు వలె నా బిడ్డ భవిష్యత్తు నీ చిత్తానికి అప్పగిస్తున్నాను. ప్రభూ, నీవు చెప్పినట్లు నడుస్తాను అని సమర్పణ ప్రార్ధన చేసాను. ప్రతి సమస్యలో దేవుని ప్రార్థిస్తూ అదనంగా దైవజనుల ప్రార్థనలు సలహాలు ప్రవచనాలపై ఆధారపడేదాన్ని. ప్రసాద్ బ్రదర్ గారు నాకు విలువైన సలహా యిచ్చారు.

"అమ్మా, నీ పాపను అమెరికాలో చెల్లికి అప్పగించు. యేసేబును దీవించునట్లు దీవిస్తారు. తండ్రివలె సలహా యిస్తున్నాను. నన్ను నమ్ము అని తెల్పారు. నా ప్రభువు అదే సమయంలో నా చెల్లికి భారమిచ్చి నా కుమార్తెను అమెరికాలో సంరక్షిస్తానని హామీ యిచ్చింది. 3 నెలలు టూరిస్టు వీసాతో అమెరికా ప్రయాణంలో ఎన్నో ఆటంకాలు ఎదురయ్యాయి. లండనులో వేరే వీసా తీసుకోవాలన్నారు. నా కుమార్తె లీనాకు ప్రార్థన చేసుకునే అలవాటు ఉంది. ఆపత్కాలములో నమ్ముకొనదగిన దేవుడని నమ్మి ప్రార్థించిన వెంటనే అక్కడున్న ఒక అపరిచిత వ్యక్తి దయ కల్గిన గలవాడై విమానము ఎక్కమ్మా అన్నాడట. నేరుగా అద్భుతరీతిగా అమెరికా చేరింది. వేదంత విద్యాకోర్సులో చేరి

యూత్ మినిస్ట్రీలో పనిచేయాలని ఆశించింది.

అప్పటికే అమెరికా చదువుకోసం 50 వేల డాలర్ల ఖర్చుకాగలదని అంచనా వేయగా నా చెల్లికి భారమైనందున స్పాన్సర్స్ కొరకు వెదుకగా ఒక దైవభక్తుడు చదివిస్తానని అభయమిచ్చారు. మా ప్రార్ధనల ఫలితంగా సమయోచిత సహాయము లభించగా చదువు కొనసాగించగా వీసాను నిలుపలేమనే అసహాయత కాలేజీ అధికారులు తెల్పారు. పుట్టింది ఒకచోట విద్యాభ్యాసం యిండియాలో వేదాంత విద్య అమెరికా గనుక వారు అభ్యంతరము పెట్టారు. ఇల్లీగల్‌గా ఉండవలసి వచ్చింది. ఒకే ఒక పద్ధతిలో అమెరికాలో స్థిరపడాలంటే వివాహము చేయాలి. అమెరికాలో స్థిరపడిన యువకుడితో పెండ్లిచేయుట సామాన్య విషయము కాదు.

ద్వితీయోపదే 32:11 "పక్షిరాజు తన గూడు రేపి తన పిల్లలపై అల్లాడుచు రెక్కలు చూపుకొని వాటిని పట్టుకొని తన రెక్కలమీద వాటిని మోయునట్లు యెహోవా వారిని నడిపించెను." ఇక్కడ నేను కన్నీటిలో నా బిడ్డ భవిష్యత్తుకై గోజాడి ప్రార్థించాను. వాక్యం ద్వారా ధైర్యపరచారు. ఏ దిక్కూతోచదు. నీవే మాకు దిక్కు అని నేను ఇండియాలో నా బిడ్డ అమెరికాలో యెహోషా పాతు వలె ప్రార్థించాము. ప్రభువు తిరిగి నాతో మాట్లాడసాగారు. అమ్మా, ఒకసారి నీవు సంపూర్ణంగా హాగరు వలె నన్ను వదిలిపెట్టావు కదా! మరలా ఎందుకు ఆలోచిస్తున్నావు? ప్రార్థించు అని తెలిపారు. నా బిడ్డకు అదే సలహా యిచ్చాను. ఆమె అమెరికాలో తలుపులు మూసుకొని ప్రార్థించుచుండగా నా చెల్లి కలవరపడింది. తలుపులు తట్టిచూడగా ఆమె పండుకొని యేడ్చిన దిండు మొత్తము కన్నీటితో తడిచిపోయింది. మా చెల్లికి తెలిసిన ఒక సోదరుడు క్రమంగా నాకుమార్తెను యిండియా చేర్చాలని ఆశించాడు. ప్రభువే దయ చూపాలని కనిపెట్టి ప్రార్థించగా అద్భుతరీతిగా లీనా జీవితం అమెరికాలో స్థిరపడుటకు దేవుడే మంచి ప్రణాళిక ఏర్పాటు చేసి వుంచారు.

**రీనా వివాహము :**

మా చెల్లి స్నేహితులు అమెరికాలో ఒహాయిలో ఒక గృహప్రవేశ వేడుకకు లీనాతో వెళ్ళింది. అక్కడ చక్కగా పాటలు పాడుట బంధువులంతా గమనించి మంచి అమ్మాయని ప్రశంసించారు. మా నాన్నగార్కి నెల్లూరులో పరిచయమున్న కుటుంబీకులలో ఒకరు మా అమ్మాయిని పెండ్లి చేసుకుంటామని ముందుకు వచ్చారు. ఆ రీతిగా న్యూజెర్సీకి చెందిన మంచి కుటుంబంలో నుండి వచ్చిన జస్టిస్‌తో వివాహము జరిగింది. నేను అమెరికా వెళ్ళి పెండ్లిచూచి దేవుని స్తుతించాను. దేవుడు మరలా

మాట్లాడారు. అమ్మా నేను నీ భారము వహించాను. నీవు నా భారం తీసివేయాలి. అంటే నా సేవ చేయాలన్నారు. నేను దేవుని సేవ చేయాలంటే ఎలా చేయాలి. ఎవరికి సువార్త తెల్పాలో అర్థమయ్యేది కాదు. ఆదివారం క్రమంగా ఆరాధనలో పాల్గొని సోమవారం నుండి స్కూల్లో టీచరుకు వాక్యం చెప్తూ అవసరమైన ప్రార్థనలు అడిగినవారికి చేసేదాన్ని. ప్రభువు చాలాసార్లు నాకు లోబడు. నా సేవ చేయాలని హెచ్చరించేవారు. ప్రతి విశ్వాసికి దేవుని పని చేయుటకు నిర్దేశించినపుడు, వ్యాధి, బాధ, శ్రమ, రోగము ద్వారా హెచ్చరించి, తిరిగి సరియైన రీతిగా సేవ చేయించుకొనే వరకు విలువైన పాఠాలు నేర్పించగలరని నాకు సంభవించిన ఉబ్బసము వ్యాధి ద్వారా గ్రహించగల్గాను. ఊపిరి తీసుకోలేని ఉబ్బసము నన్ను చాల బాధించింది.

టీచరుగా నా పని నిర్వహించలేక సెలవు పెట్టేదాన్ని. నా బలహీనతలతో భక్తుల ప్రార్థనలు కోరాను. మేరీ అనే విశ్వాసి వచ్చి ప్రార్థించింది. వివేచన వరం గల సామ్యేలుగారు ద్వారా కూడా నన్ను లోబడమని ప్రభవు చెప్తున్నారని తెల్పారు. వాక్యానుసారముగా సూటిగా స్పష్టంగా మాట్లాడుట నన్ను ఆశ్చర్యపరిచింది. సంఖ్య 8:25 "50 ఏండ్ల వయస్సు తర్వాత మౌనంగా ఉండాలన్న మాట నా కొరకేనని తెల్పారు. అయితే నాతో ప్రభువు చెప్పినచో నేను మానివేసి ప్రభువు సేవలోనే ఉంటానన్నాను. సరిగా చలిరోజులు జనవరిలో యీ వ్యాధిబాధించగా తిరిగి ప్రార్థించాను. "ప్రభువా, ఈ వ్యాధి బాధనుండి స్వస్థత లభిస్తే వెంటనే సంపూర్ణసేవలో నిన్ను మహిమ పర్చగలనన్నాను. కాస్త వ్యాధి తగింది గాని జూన్ నుండి స్కూళ్ళన్నీ తెరచిన రోజుల్లో వ్యాధి తిరగబెట్టింది. ఆ రోజుల్లో నాన్నగారి స్నేహితులైన ప్రేమారావు గార్ని చూడడానికి చెల్లి నన్ను తీసుకొని వెళ్ళింది. బీదరు దేవదాసుగారి వాక్యం బోధించసాగారు.

*1 దిన వృత్తాంతం 29 : 28 :* అతడు వృద్ధాప్యము వచ్చినవాడై ఐశ్వర్య ప్రభావములు కల్గి మంచి ముదిమిలో మరణమొందెను. నిండు వృద్ధుడిగా మరణించాడు. నా కొరకు ప్రార్థించమని అడుగగా ఆయన మరలా 50 సంవత్సరముల తర్వాత పనిమాని ఊరకుండవలెనను వాక్యం తెలిపారు. వినుచున్న వారలారా, నీ అంతము ఎట్లుంది? సౌలువలె ఆత్మహత్య ద్వారా నిరాశతో అంతం చేసుకుంటావా? దేవునికి బలులు అర్పించుటకన్నా దేవుని మాట వినుట శ్రేష్టము. యిపుడే నీ పని గూర్చి నిర్ణయించుకో. అదేరోజు నేను యింటిలో టివిలో బెన్నీహిన్‌గారి ప్రసంగము వింటూ వుండగా దేవుని వాక్యం నన్ను తాకింది.

*1* సమూ *15 :* 22 బలుల వల్ల సంతోషము లేదు. ఆజ్ఞను గైకొనుట, మాట వినుట శ్రేష్టము. మాట వినకపోతే విసర్జించెదనన్న మాట నాలో ఆలోచన రేపింది. నా చెల్లి, నా కుమార్తె మంచి డాక్టరును సంప్రతించి వ్యాధిని బాగుచేసుకునే శ్రద్ధ వహించమన్నారు. ఇక 6 నెలలలో నా టీచరుగా సర్వీసు 20 పూర్తి సంవత్సరాలు ముగిసిపోతాయి. ఆ రోజుల్లో వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకోదలచాను. ప్రభువు చిత్తం నా పట్ల ఏమనగా నా జీవితంలో ఆర్థిక సహాయమేమీ అందక, విశ్వాసంద్వారా నీతిమంతులు జీవిస్తారని నిరూపించుటకై నా కుమార్తె ద్వారా మాట్లాడారు.

"అమ్మా, నీవు వాలంటరీ రిటైర్‌మెంట్ వరకు కనిపెట్టుట దేవుని చిత్తము కాదు. కొన్నిసార్లు కాళ్ళు విరుగగొట్టి ఆయన సేవ చేయించుకోగలరు కదా! దేవుడు నిన్ను పోషించలేడా? ఆలస్యము చేయటమెందుకు? నీ పని వదలి దేవునికి లోబడు" అని హెచ్చరించింది.

ఆ మాటలు విన్ననూ గిద్యోనువలె ఒక గుర్తును కోరాను. సెలవుచీటీ పంపించి ఆ తర్వాత జబ్బు పూర్తిగా తగ్గిపోతే సేవకు వచ్చేస్తాను. లేదా ఉద్యోగము నిర్వహించదలచాను. నా సెలవు చీటీ తీసుకెళ్ళిన ఆటో కుర్రవాడు వెళ్ళిన వెంటనే అకస్మాత్తుగా నాకు ఊపిరి అందింది. బాగుపడ్డాను. దేవుడు నన్ను సేవకు ఖచ్చితంగా పిలిచాడని నిర్ధారణ లభించగానే వెంటనే ఉద్యోగము విరమించాను. ప్రతి ప్రాముఖ్యమైన నిర్ణయాలలో దేవునిని సంప్రదించుటతో పాటు దైవజనుల ప్రార్థనలు సలహాలు తీసుకొనుట పరిపాటి. ఈ నా జీవితసమస్యగా ప్రాముఖ్య నిర్ణయము నా శేషజీవితం విశ్వాసంపై ఆధారపడి జీవించవలసినందున సోమయ్యగారిని సంప్రతించాను. వారి బిడ్డలు కూడా వున్నారు. అందరూ వినునట్లు నా అనుభవసాక్ష్యము నా నిర్ణయము వినిపించాను. ప్రార్థించి పంపారు. నా చెల్లికూడా మంచి పెంపకంలో విశ్వాసి అగుటచే సరియైన సలహాలు నాకందించేది. అక్కా, ప్రసంగము చేయుటకు మారుగా కరపత్రాలు పంచు. అది కూడా సేవయేనని తెల్పింది.

**స్వచ్ఛందసేవ ఆరంభించుట :**

దేవుని సేవకురాలిగా మారాను. ఇక డబ్బులు సంపాదించే టీచరును కాదు. పెన్షను లేదు. ఏ రీతిగా డబ్బురాదు. నాన్న యింట్లో వుంటూ కరపత్రాలు, యోహాను సువార్తలు సంచులనిండా నింపుకొని ఆ ప్రాంతంలో ప్రతి యింట్లో అందించాను. కొన్నిసార్లు పోస్టుబాక్స్‌లో ఉంచాను. నాకు కనిపించేవారికి కరపత్రాలనందిస్తూ మా యింటికి పాలవాడు పేకెట్లు అందించే ఉదయకాలంలో కరపత్రాలిచ్చిన సందర్భంలో

“అక్కయ్యా, పనిపాట లేనివాని పని చేస్తున్నావు. నేను కష్టపడి పనిచేసుకొని నన్ను నేను పోషించుకుంటూ కొంత సొమ్ము హుండీలో దేవునికి ముడుపుగా యిస్తూ ఆనందంగా లేనా? అని ప్రశ్నించాడు. అవాక్కయి జవాబివ్వలేని అసహాయతతో యింటికి వచ్చి ప్రభువు పాదాలు పట్టుకొని ఏడ్చి ప్రార్థించాను.

ఎవరైనా యిట్టి విమర్శలు ద్వారా బాధిస్తే నేనేరీతిగా సేవ చేయగలను? నాలోనేను తొందర పడుటెందుకు? యెహోవా యందే యింకనూ నిరీక్షణ కల్గి ఉదయాన్నే ఉద్యోగము చేసేవారు సిద్ధపడినట్లు సిద్ధంగా ఉ॥ 8.30గం॥లకు అయ్యేసరికి ఒకగదిలో కూర్చుని ఎందరో దైవజనుల జీవితచరిత్రలు బైబిలు ధ్యానం, ప్రార్థనలో గడిపేదాన్ని. విభిన్నభక్తుల జీవితాలు సేవపరంగా ఎట్టి నిర్ణయాలు తీసుకొని ఏ పద్ధతిలో సేవచేసారో మెళకువలను సిద్ధపర్చారు. నాకు సుపరిచితమైన ప్రసాద్‌గారు దైవజనుడు. నాకు దర్శనంలో కన్పించారు. ఆయన నన్ను తన ఒడిలో చేర్చుకొని తలనిమిరి ఆప్యాయంగా ప్రశ్నించారు. అమ్మా, ఏం చేయాలనుకుంటున్నావు తల్లీ? అని ప్రశ్నించారు. నాకేమీ తోచుట లేదు. యింకా నిర్ణయించుకోలేక పోతున్నానని తెల్పాను. నేనిపుడు దైవసేవలో విజ్ఞాపనాభారంతో చేసే సెల్‌ఫోన్ ప్రార్థనలకు పునాదిగా నిలిచిన గొప్ప నిర్ణయము ప్రభువే ప్రసాద్‌గారి ద్వారా అతిస్పష్టంగా సూటిగా తెల్పారు. నేను అక్షరాల పాటించుటకాసక్తి చూపించాను. “అమ్మా, నీవున్నచోటనే నిలిచి అందరికొరకు ప్రార్థించు. ఎందరో ప్రార్థనలు కోరు వారుంటారు. వారికై ప్రార్థించు. దేవుడు నిన్ను బలమైన విజ్ఞాపనకర్తగా వాడుకుంటారు. అని అభయమిచ్చారు.

యెషయా 45:12-17 భూమిని కలుగజేసినవాడను నేనే. నరులను నేనే సృజియించితిని. నీతిని బట్టి కోరేషును రేపితివి. అతని మార్గములన్నియు సరళము చేసెదను. అతడు నా పట్టణము కట్టించును. క్రయధనము తీసుకొనకయు లంచము పుచ్చుకొనకయు నేను వెలివేసిన వారిని విడిపించును.

యెహోవా మాట సెలవిచ్చుచున్నాడు. ఐగుప్తు కష్టార్జితమును కూషువర్తక లాభము నీకు దొరకును. దీర్ఘ దేహులైనను, సెబాయీయులు నీయొద్దకు వచ్చి నీవారగుదురు. సంకెళ్ళు కట్టుకొని వచ్చి సాగిలపడుదురు. నిశ్చయముగా నీ మధ్య దేవుడున్నాడని విన్నపము చేసెదరు. 2004లో దైవసేవారంభంలో ఒక స్త్రీ మా నాన్నకొరకు యింటికి వచ్చి నన్నుచూచి గదిలో ప్రార్థనలో నుండగా నన్ను చేరి నేను కూడా ఏకీభవించి ప్రార్థించుటకు రమ్మందువా? అని అడిగింది. సరేనని బుధ శుక్రవారాలు ప్రత్యేకించి ఒకరోజు కుటుంబాలకొరకు, రక్షణకొరకు దేశాలకొరకూ

ప్రార్ధన చేసేవారము. మా యిద్దరికి తోడుగా ఆమె తోటికోడలు ప్రార్ధించుటకు వచ్చేరోజుల్లో సురేష్ అనే కుర్రాడు హిందూమతంనుండి ప్రభువును నమ్మిన యువకుడు తన స్నేహితులతో చేరాడు. ఎంతో ఉత్సాహంగా ప్రోత్సాహంతో వారందరి వ్యక్తిగత భవిష్యత్తులో ఉద్యోగాలు, యింటి సమస్యలు, ఆరోగ్యం కొరకు, మనశ్శాంతి కొరకు ప్రార్ధించి గొప్ప జవాబులు పొంది ఆనందించేవారు.

నాకు సేవలో చాల ఆనందంగా సంతృప్తిగా కాలము గడిచేది. ఉదయము 9 గం॥ల నుండి 2 గంటల వరకు ఆటంకం లేకుండా ఏకాగ్రతతో ప్రార్ధించుట కలవాటు చేసుకున్నాను. నాకుమార్తె లీనా దగ్గరకు 2006తో అమెరికా వచ్చాను. కొన్ని నెలల్లో మా నాన్న చనిపోయారు. నేను అమెరికాలో విజిటరుగా 6 నెలలు ఉండి తిరిగి వెళ్ళినపుడు నాన్నదగ్గర ఉండేదాన్ని. నాన్న యింట్లో తమ్ముడు న్యూజిలాండ్‌నుండి వచ్చి పిల్లలతో ఒక ప్రక్క చెల్లి భర్త బోసుగారు పిల్లలతో ఒకప్రక్క నాన్న యింట్లో వుండేవారు. ఆ పరిస్థితుల్లో 2008వ సంవత్సరములో అమెరికా తిరిగి వచ్చాను. నా కుమార్తె లీనా రమ్మని కోరింది. మేరీస్ పట్టాభిగారు సంఘబాధ్యతలు నిర్వహిస్తూ ఆ సంఘ అభివృద్ధికి, ఆత్మీయంగా బలపడు అభివృద్ధికై నమ్మకంతో కలసి ప్రార్ధించాలని నన్ను అడిగారు. బండారి క్రిష్టఫర్ గారి భార్యతో ముగ్గురముగా ఆరంభించి న ప్రార్ధనా గుంపు మంచి అభివృద్ధి సాధించింది. రాత్రివేళ 9 గంటలకు సెల్‌ఫోను ఫ్రీగా వాడుకోవచ్చుననే ఉపయోగకరమైన పద్ధతిద్వారా క్రిష్టఫర్‌గారు మాతో చేరారు. నేను తిరిగి యిండియా వెళ్ళవలసి వచ్చింది. ఈ ప్రార్ధనాగుంపు చెదిరిపోకుండా ఉండి మాలో వానేజ్ ఫోను బహుమతిగా అమర్చారు. నిరాటంకంగా నేటికి 5 సంవత్సరాలుగా అవిరామంగా కొనసాగుతున్న సెల్ ఫోను ప్రార్ధనా సమావేశాలలో 30 మంది పైగా అన్ని ప్రాంతాలవారు చేరి గంభీరమైన వాక్యపరిచర్యను వివిధ ప్రాంతాలలో నుండి గొప్ప దైవజనులు ప్రసంగించగా అందరూ చిన్నచిన్న ప్రార్ధనా విజ్ఞాపనలను అందుకు ప్రార్ధించుట ద్వారా దేవుని మహిమపర్చుట నాకు అత్యంత ఆనందానుభూతినిస్తుంది. నేను హెబ్రోను పద్ధతిలో ఆత్మీయంగా పెరిగాను.

నేడు వివిధ ప్రాంతాలవారు వెస్ట్ యిండీస్, కెనడా, న్యూజిలాండ్, ఇండియా, యు.ఎస్.ఎ.లో వివిధ రాష్ట్రాలవారంతా ప్రార్ధనలలో ఏకీభవించి విజ్ఞాపనలనందుకొని వారి భారమును బట్టి ప్రార్ధించుట ద్వారా అద్భుతజవాబులను చూడగల్గుచున్నాము. గత 5 సంవత్సరాలుగా పొందుకున్న అద్భుతాలలో నేన్సీ అనే పాపకు గుండె పెరగలేదు. మరణానికి చేరువకాగా గుండెమార్పిడి ఆపరేషన్ జరుగగా ఆ పాప బ్రతికి సవ్యంగా జీవిస్తుంది. హేమా కిషోర్‌గారి ఊపిరితిత్తులలో వ్యాధి స్వస్థత పొందింది. ఎన్నో

విచ్ఛిన్న కుటుంబాలు సరియినాయి. వీసా, గ్రీన్‌కార్డ్, సమస్యలలో ప్రార్ధించి పొందుకున్నాము. నోరులేని పసివారికి రకరకాల వ్యాధులకొరకు ప్రార్ధించుచూ సత్ఫలితాలు పొందుచున్నాము. బిడ్డలు కావాలని ప్రార్ధించుట బిడ్డలు ప్రసవకాలంలో ప్రార్ధించుట, బిడ్డల పెంపకంలో మెళకువలను పొందాము.

భర్తచే బాధించబడువారి కొరకు, భార్య విడాకులు కోరే భర్తల కొరకు, కంప్యూటర్లు పనిచేయువారి ప్రాజెక్టు ముగించాక క్రొత్త ఉద్యోగాల అన్వేషణలో ప్రార్ధనలు కోరేవారు. కీళ్ళవాతాలు, కేన్సర్లు, మెదడు వ్యాధులు, పక్షవాతము ప్రమాదాలు ఎదుర్కుంటున్న వారికొరకు, అమెరికా ఇండియా ప్రయాణీకుల క్షేమము కొరకు, ప్రతి ఇంట్లో శాంతి సమాధానం కొరకు, కాళ్ళ వాపులు నెప్పులు ప్రతి బాధలో విజ్ఞాపన చేసేవారము. దేశాలు, రాష్ట్రాలు కలతలు లేకుండా క్షేమంగా ఉండాలని ప్రార్ధిస్తాము. ప్రతిరోజూ వివిధ ప్రసంగీకులు సంఘసేవ కొరకు ప్రార్ధిస్తాము.

రాత్రి 9 గంటలకు ఆరంభించి మొదటి 5 లేక 6 నిముషాలు పరిచయాలు, తర్వాత 30 లేదా 45 నిమిషాలు వాక్యబోధన తర్వాత 5 నిమిసాలు విజ్ఞాపనలను సేకరించి క్లుప్త ప్రార్ధనలు చేస్తూ 12 గంటల మధ్యరాత్రి వరకు అవిరామంగా ప్రార్ధనలు ఉత్సాహంగా చేయు మంచి విజ్ఞాపన ప్రార్ధన చేయువారిని దేవుడేర్పరచు కున్నారు. నేను ఆరంభము నుండి అంతము వరకు నేను కనిపెట్టి నిర్వహించే భారమును ప్రభువు నాకందించారు గానీ అందరి ఏకత్వము ప్రార్ధనా సహకారము వల్ల యీ ప్రార్ధనా సెల్ ప్రతిభతో సత్ఫలితాలతో నిర్విఘ్నంగా కొనసాగుట ప్రభుని చిత్తము. ఎన్నికలేని నన్ను, ఎక్కడ జీవించాలో ఆధారము లేనపుడు నా చెల్లి భర్త బోస్‌గారు పల్లెటూరిలో సేవచేయు భారంతో మంచి వాక్య పరిచర్య వరాలతో కొనసాగిస్తూ వారిసేవలో నా సహకారాన్ని కోరి వారితో నన్నుకూడా ఒక సభ్యురాలిగా చేర్చుకొనుట ప్రభువు చిత్తము. నన్ను సేవకు పిలిచిన ప్రభువు నా అవసరాలన్నీ తీర్చుటలో ఆయన సేవలో లీనమయ్యే ధన్యతనిచ్చారు. నా గతం ఆలోచిస్తే ప్రభువు నన్ను నా 12వ ఏటనుండి తనబిడ్డగా నిర్ణయించి యీ క్షణము వరకు కనురెప్పలా కాపాడాడు. సమస్యలలో ఆదుకున్నారు. నా ఒంటరి జీవితములో తోడునీడగా నిలిచారు. నన్ను తన సేవకు పిలిచి ఘనంగా ఉపయోగించుకుంటున్న ఆయన ప్రేమను నిత్యత్వం చేరు వరకు కీర్తించి స్తుతించగలను. హల్లెలూయ.

# జీవితంలో ఎత్తైన కొండలు లోయలు దాటాలి

కీ॥ 72 : 19 **రిక్ వారెన్,** అమెరికా

కీర్తనలు 72 : 17 "అతనిని బట్టి మనుష్యులు దీవించబడుదురు. అన్య జనులందరును అతడు ధన్యుడని చెప్పుకొందురు."



నా పేరు రిన్ వారెన్. ఒక సంఘ పాస్టరుగా అమెరికా కాలిఫోర్నియాలో పనిచేస్తున్నాను. ప్రముఖ పుస్తక రచయితగా ప్రపంచ ఖ్యాతిని దేవుడే యిచ్చారు. నా తలాంతులను, నాకు లభించే సొమ్ము దేవునికే ఖర్చు పెట్టుటకు ఆశిస్తాను. చాలమంది నా పుస్తకానికి ప్రభావితులై (ఆతిజీచీళిరీలి ఈజీరిఖీలిదీ ఉరితీలి) జీవితంలో ప్రముఖ ఉద్దేశ్యాలు ఏరీతిగా ఉంచుకోవాలి? అనగా ప్రాధాన్యతలనెట్లు పాటించాలి అని ప్రశ్నించగా నేనిచ్చే జవాబు ఒక్కటే "జీవితమంతా నిత్యత్వానికి సిద్ధపాటు. దేవుడు నిత్యత్వంలో మనకు ప్రవేశమివ్వడానికే ఎన్నుకున్నారు.

నాకు ఎన్నో పర్వత శిఖరానుభవాలు ఎదురయ్యాయి. చప్పట్లు, శాలువాలు అభినందన సన్మానాలు ఉక్కిరి బిక్కిరి చేసాయి. కొన్ని లక్షల డాలర్లు సొమ్ము పుస్తకాల ద్వారా లభించాయి. దేనికీ అతిశయించక అన్నిటికీ అతీతంగా సామాన్య జీవితాన్ని జీవించడానికి అలవాటు పడ్డాను. కొంతకాలానికి నా కుటుంబంలో ఎదుర్కొన్న శ్రమద్వారా బాధ వర్ణనాతీతము. నా గుండె ఆగిపోతుందా? నా శరీరము ముగించనై యున్నదా? నేను జీవిస్తే 60 నుండి 100 సంవత్సరాలు జీవిస్తాను. అంతే. నిత్యత్వంలో సదాకాలం జీవిస్తాను. ఈ జీవితముల రిహార్సెల్‌గా బ్రతికే జీవితమే. యిక్కడ దేవుని ఆరాధించుట ప్రయోగాత్మకంగా నేర్చుకొని నిత్యత్వంలో నిత్యము స్తుతించుటకలవాటు పడగలము. మన జీవితాలు దేవునికొరకే నిర్మించబడ్డాయి. అట్టి అవగాహనలేనిచో జీవితానికి అర్థం లేదు. జీవితమనేది వరుసగా సమస్యల పరంపర నెదుర్కోవడమే. ఒక భక్తుడు జీవితాన్ని గూర్చి చక్కగా వివరించాడు.

అలలకు భయపడితే నీ పడవను సముద్రంలో అద్దరికి తీసుకొని వెళ్ళలేవు. ప్రయత్నిస్తే ఎన్నటికీ అపజయము నీ దరిచేరదు. ఒక చీమ చిన్నగింజను నోటిలో మోస్తూ గోడప్రాకుతూ కొన్ని వందలసార్లు క్రింద పడుతుంది. తన శరీరమంతటిలో ధైర్యం పుంజుకుంటుంది. అంతేకాదు. పడినవేళలో బాధపడదు, గాయపడదు గానీ

ప్రయత్నిస్తూనే అపజయము పొందదు. జాలరి చేపలు పట్టుకొనుచు కొన్నిసార్లు చేపలు వలలో పడకపోతే ఖాళీచేతులతో కొన్ని వందలసార్లు వచ్చినను, సముద్ర లోతుల్లో ముత్యాలు వెదుకుచూ అవి దొరికినపుడు రెట్టింపు ఆసక్తితో శ్రమించగా అపజయ మెన్నడూ దరిచేరదు. తప్పక ముత్యాలు లభిస్తాయి. లోతైన నీటిలో ముత్యాలు దొరుకుతాయి. సాధారణ నీటిలో చేపలు పడ్తాయి. లోతుగా నున్న ప్రదేశాల్లో గాలించి సాధించిన సంతృప్తి గొప్పది. అపజయము సవాలు మాత్రమే. అంగీకరించాలి. నీ బలహీనతలు సరిచేసుకోవాలి. విజయము వరించే వరకు అవిరామంగా కృషిచేస్తూ కష్టించి పనిచేయుటకు దూరమవుట గానీ తగదు. ప్రశంసలు రావాలంటే కష్టపడాలి.

ప్రయత్నించేవారికి అపజయము దరిచేరదు. ఒక సమస్య పూర్తవగానే రెండవ సమస్య ఎదురవుతుంది. ఎందుకనగా దేవుడు నీ లక్షణాలను సరిచేసి చూస్తాడు నీ సుఖజీవనం కాదు. నీ జీవితం ఆనందంగా నుండుటకన్నా పరిశుద్ధంగా వుండాలని ఆశిస్తాడు. నీవు సర్వసుఖభోగాలతో ఈ లోకంలో జీవించుట కాదు గానీ మంచిబుద్ధితో క్రీస్తు స్వరూపంలోకి రావాలి. రిక్ అనగా జీవితంలో ఎంతో ఘనతలో ప్రశంసలతో గొప్పగా గత సంవత్సరము గడిచిందని ఆనందించగా వెనువెంటనే అతి క్లిష్టమైన పరిస్థితుల నెదుర్కొన్నాను. నా భార్య కే (ఒబిగి) కేన్సర్ వ్యాధి వున్నదని పరీక్షలు తేల్చాయి. అందుకే జీవితంలో పర్వతానుభవాలు, లోయానుభవాలు చీకటిమయమైన సమయాలు వస్తూ పోతూ వుంటాయి. దీనినే ఒక రైలు ప్రక్క మరొక రైలు పట్టాలు దగ్గర నిలిచిన అనుభవమే. కొన్నిసార్లు మంచి, చెడు వెనువెంటనే వస్తాయి. దేవునికి కృతజ్ఞత కల్గియుండుట ఎల్లప్పుడూ అవసరమే. నీవెన్నడూ ప్రాధాన్యతలను దేవుని ప్రధమస్థానమివ్వాలి. అట్లే నీ సమస్యలపై కూడా కేంద్రీకరించాలి.

సమస్యలే ప్రధానంగా ఆలోచించేవారు స్వార్ధపూరితంగా గిరిగీసుకొని పరిమితంగా జీవిస్తారు. అలాకాక యితరుల సంక్షేమాన్ని కోరేవారికే పరీక్షలు ఎదురవుతాయి. నా భార్య కేన్సర్ నివారణకై ఎన్నో వేలమంది ప్రార్ధనలు చేసారు. ఆమెకీ ప్రార్ధనల ఫలితంగా శ్రమను వ్యాధిని అంగీకరించి ఎదుర్కొనే మానసిక స్థైర్యం అభివృద్ధి అయింది. అంతేకాదు. ఎంతో సాహసంతో తన అనారోగ్యం మరచి సంఘసేవలో ప్రార్ధనల విజ్ఞాపనలలో తన సమయాన్ని పూర్తిగా వెచ్చించేది. తన స్వస్థతానుభవాలన్నీ సాక్ష్యముగా యితరులకు క్రీస్తు ప్రేమను ప్రకటిస్తూ దేవునికి మనుష్యులకు అతి సమీపస్తురాలుగా జీవించింది. జీవితంలో ఎదుర్కొనే చేదు అనుభవాలు మధురానుభూతుల్ని రెండూ సమంగా స్వీకరించాలి.

మంచి విషయాన్ని మనస్కరించుట క్లిష్టమైనదే గాని సాధించాలి. నేను వ్రాసిన గొప్ప భావాలున్న పుస్తకము ప్రాధాన్యతలు, ప్రత్యేకతలు నడిపించే జయ జీవితపు మెళకువలు Purpose Driven Life 15 మిలియన్ల కాపీలు అచ్చయ్యాయి. ఊహించని రీతిలో డబ్బు చేరింది. ఎన్నో పత్రాలు పూర్తి చేయవలసి వచ్చేది. దేవుడు మనకిచ్చే సంపదంతా సాఫీగా జీవితం గడపడానికి గాని అహంకారాన్ని ఆధిపత్యాన్ని పెంచుకోడానికి కాదు. నాకు లభించిన పలుకుబడి, సొమ్ము ఏ రీతిగా వాడుకోవాలో దేవుని చిత్తాన్ని అడిగి భారంతో ప్రార్థించాను. దేవుడు వాక్యం ద్వారా సూటిగా మాట్లాడారు. 2 కొరింథి 9వ అధ్యాయముతో పాటు కీర్తనలు 72వ అధ్యాయము. నా గత జీవిత విధానంలో రవ్వంత మార్పులేని అతి సామాన్య జీవితాన్ని కొనసాగించారు. ఏ క్రొత్త కొనుగోళ్ళు చేయలేను. నాకిచ్చే జీతము ఆపివేయమని అర్థించాను. నాకు వచ్చిన సొమ్ముతో ఎన్నో క్రొత్త సంఘస్థాపనకై అధికారులను నియమించుట, అతి పేదవారికి ఆర్థికముగా ఆదుకొనుట, గత 24 సంవత్సరాలలో నా జీతం ఎంతగా వాడుకున్నానో ఆ సొమ్మంతా తీర్చివేసాను. ఉచితంగా సేవ చేయసాగాను. ఈ లోకంలో ఆస్తి అంతస్తులు భోగాలు అనుభవించడానికై జీవిస్తున్నాము. పలుకుబడితో అందరికన్నా మిన్నగా నిలవాలని, అంతా పొగడాలని కోరుకొనుచున్నమా? ఒత్తిడులు భారంతో నేరభావన, పగ, అవసరాలు వస్తుసంపద సంపాదించే తపనలతో కాలయాపన చేస్తూ జీవిత పరమార్థాన్ని గ్రహించలేక పోతున్నామా? ఆలోచించాలి.

ప్రతిరోజు ఉదయాన్నే లేచి "ప్రభూ, రోజంతటిలో ఏదోరీతిగా మంచి చేసి నిన్ను ప్రేమించాలి. నిన్ను గూర్చి మరెక్కువ తెలుసుకోవాలి. యీ పనులు ఆ పనులు లిస్టు వ్రాసుకొని ముగించుపనులు కాదు గానీ నేనేమయియున్నానో అదే ముఖ్యంగానీ నేనేమి చేస్తున్నానో అదికాదు. అందుకే మమ్ములను మానవమాత్రులని పిలిచావు. మానవులుగా క్రియలు పూర్తిచేసేవారము కాదు. నీ చిత్తాన్ని పూర్తిగా నెరవేర్చు ధన్యత నీయందు దినదినంబూ నీకు దగ్గరగుటకు నేర్పండి. నీ శ్రమలలో ధైర్యాన్నివ్వండి. గర్వము, అహంకారమునకు దూరమై దీనుడిగా నీ ప్రియబిడ్డగా నన్ను నీకు అతిగా చేరువగానుంచండి. యేసునామమున ప్రార్థిస్తున్నాను ఆమెన్. ప్రముఖ ప్రపంచప్రఖ్యాతి గాంచిన రచయితగా నున్ననాకు Paul Brad Shaw పాల్‌గారు ఇంటర్వ్యూలో నా మాటల్ని నా సాక్ష్యముగా మీకందించు భాగ్యం దేవుడిచ్చారు. స్తుతి మహిమ క్రీస్తుకే.

హల్లెలూయ.

# క్రీస్తే నిజ రక్షకుడని నమ్మాను

**రఘు, అలహాబాద్**

1 యోహాను 3:4

“అజ్ఞాతి క్రమమే పాపము



నా పేరు రఘు – భారతీయుడను.

హిందూ కుటుంబంలో సాంప్రదాయాలకు విలువనిచ్చే కుటుంబములో జన్మించాను. ఎన్నో దేవతలను సేవించిననూ నా హృదయంలో శూన్య భావాలుండేవి. నేను స్కూలులో విద్యార్థి దశలో నుండినప్పటి నుండి సత్యాన్వేషణలో నుండి ఎవరు నిజదేవుడని తలంచేవాడిని అలహాబాద్‌లో విద్యను అభ్యసించినందున దేవతల పూజలలో నెమ్మది దొరకునని తపించాను. నదీ స్నానాలలో పుణ్యము దొరుకునని వెదికాను. ప్రతి హిందూ సాంప్రదాయ పండుగలను భక్తితో ఆచరించి పూజలు చేసాను. క్రైస్తవుల గూర్చి చదువుకునే రోజులలో స్నేహితుల ద్వారా గమనించేవాడిని. నిజమైన శాంతి బాహ్యంగా లభించేది కాదు గాని, అంత రంగంలో ఉదయించాలని కోరేవాడిని. క్రైస్తవులు కొందరి జీవితాలు నామకార్ధంగా వుండేవి. వారు ఇతర మతస్తులను వెంటాడి వారి మతంలోకి మార్చాలని తీవ్ర ప్రయత్నం చేస్తారని మూఢనమ్మకముండి అసహ్యించుకొనేవాడిని. పేద వారికి గృహాలు, డబ్బులు, వస్తువులు ఎరగానిచ్చి మతములో చేర్చుకుంటారని నమ్మేవాడిని.

చర్చి ప్రాంగణాల్లో సిలువపై క్రీస్తును చూచి ఆలోచించేవాడిని. రక్తము కార్చుచూ చేతులు చాచి అసహాయతతో హీనమైన స్థితిలో మరణించిన యీ వ్యక్తి దేవుడని క్రైస్తవులు ఏ రీతిగా గౌరవించగల్గుచున్నారు ? ఆయనకే రక్షణ లేదు కదా ! యితరులను ఎట్లు రక్షించగలడని ఈ పిచ్చి భ్రమలో నున్నారని తలంచేవాడిని. నా చెల్లి స్నేహితురాలు తరచుగా మా యింటికి వచ్చి చాలా సేపు మా చెల్లితో చాలా కబుర్లు చెప్పుచూ గడుపు చుండుట వలన ఆమె మాటలు అతి సన్నిహితంగా గమనించి వింటూ ఆశ్చర్య పడేవాడిని. ఆమె హిందూ మతం నుండి క్రీస్తును విశ్వాసముంచిన మంచి అమ్మాయిగా గ్రహించాను. నిజంగా ఆమె ఎంత శాంతంగా సంతోషంగా వుంటుందెందుకు ? యీ రహస్యమేమి ? అని ఒకసారి మా చెల్లితోనున్నప్పుడు, సంధ్యా, నీవు నీ మతాన్ని వదిలేసి క్రైస్తవ మతాన్ని అంగీకించే గొప్పతనం దానిలో

ఏమి కనుగొన్నావు ? అని ప్రశ్నించాను. అన్నయ్యా, నాకు క్రీస్తు నా రక్షకుడు నా కొరకై మరణించాడు, తిరిగి లేచి సజీవుడై జీవిస్తూ నాకు జీవితగమ్యాన్ని ఆయన చిత్తాన్ని స్పష్టంగా బోధిస్తున్నారని తెల్పింది అంతేకాదు క్లిష్ట పరిస్థితుల్లో గమ్యం తెలియనప్పుడు క్రీస్తునామంలో ప్రార్థించినప్పుడు నాకు స్పష్టంగా ఇదే త్రోవ అని తెలియజెప్పు గొప్ప మార్గదర్శిగానున్నారు. అంతేకాదు. బైబిలు అనే గొప్ప సత్యాల సంపుటి ఉంది అది పరిశుద్ధ గ్రంథము.

ఎన్నో గొప్ప సత్యాలు దాగి యున్నాయని తెల్పింది. నాకు ఆసక్తి కల్గింది ఆమె కనుగొన్న ఆనందము. నాకు కూడా కావాలనిపించింది. నా మనస్సులో కలవరపర్చే అనేక ప్రశ్నలకు అతి చాకచక్యంగా బైబిలు తీసి చకచకా జవాబులెన్నో అతి తెలివిలో జ్ఞానయుక్తంగా తెల్పుట ఆశ్చర్య పర్చింది. వినుట వలన విశ్వాసము కల్గును గనుక విశ్వాసము దైవిక శక్తి, ప్రేమానుభవాలు బైబిలు సత్యాలు, నేనే మార్గము సత్యము జీవము మరియు నేనే వెలుగు, ఉప్పు అని అన్న క్రీస్తు మాటలు కుతూహలాన్ని పెంచాయి. ప్రయాస పడి భారము మోయు వారలారా నా యొద్దకు రండి. నేను మీకు విశ్రాంతి కల్గిస్తానన్న మాటలు నాకు హృదయంలో స్పందన కల్గించగా ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు. కనీసము ఏడు గంటలుగా తెలియని పశ్చాత్తాపం నా హృదయాన్ని మండించగా కన్నీరు కారుస్తూ ఉండి పోయాను.

క్రీస్తు పట్ల విశ్వాసము అవ్యక్తి దైవిక శక్తి ఆప్రేమ నా హృదయంతరంగాల్లో పని చేయసాగింది క్రీస్తు జీవితము, సుబోధలు మరణము గూర్చి ఆలోచించసాగాను. సంధ్య చెప్పిన మాటల్ని అక్షర సత్యాలుగా నమ్మాలనిపించింది. క్రీస్తు తప్పక నా కోసం చనిపోయాడని రూఢిగా నమ్మాను. ఆ రాత్రి ఏడ్చిన తరువాత ఉదయం లేచిన వెంటనే దిశ్యశాంతి నా హృదయంలో పూర్తిగా ఆవరించింది. చెప్పిన శక్యమైన సంతోష తరంగాలు ఉవ్వెత్తున లేచి నన్ను ఆనందంలో నింపేసాయి. నిజమైన శాంతి అంటే యిదేనా అని తలంచాను.

బైబిలు లోని ఎన్నో విషయాలు కథలుగా చెప్పగా ఆసక్తితో విన్నాను. అబ్రహాము జీవితం చాలా ఆదర్శమైనదని గ్రహించాను. విశ్వాసులకు తండ్రిగా దేవుని స్నేహితునిగా ఆరాధించే వానిగా సాక్షిగా జీవించాడు. నయమాను స్వస్థతకై ప్రయాసపడిన బాలిక యజమానిని గౌరవించి తన ప్రజలు నమ్మకమైన దేవుని గూర్చి సాక్షిమిచ్చి నయమాను స్వస్థతకు ఆధారమై దేవుని మహిమ పర్చినరీతిగా సంధ్య దేవుని మహిమను గూర్చి నాతో చెప్పి నాకు రక్షణానందం అందించింది. మనమే

ప్రత్యక్ష గుడారంగా జీవించాలని రెండు పకలలోని ఆజ్ఞలను పాటిస్తూ మన్నా అనే వాక్యాన్ని ద్యానిస్తూ అహరోను కర్రె వలె నిరీక్షణతో  చిగురిస్తూ సజీవయానంగా సమర్పించు కోవాలని బోధించబడ్డాను. నాలో నున్న యీ వింత జ్ఞానావగాహన నిత్యానందం సహనము ప్రేమ గల ప్రవర్తనను నా కుటుంబీకులు స్నేహితులు స్పష్టంగా గుర్తించారు. చాలా విభిన్నంగా ప్రవర్తిస్తున్నానన్నారు. నేను ఆనందించడానికి కారణము నాలో క్రీస్తును గుర్తించ గల్గాననియే, ప్రయాసబడి భారంమోసే వారిని రమ్మని పిలిచే ప్రేమామయుడు నా రక్షకుడని దేవునికి కృతజ్ఞత చెల్లించాను. ఎన్నో గొప్ప వాగ్దానాలనిచ్చి మానసికంగా స్వేచ్ఛనిచ్చి సంతోషపెట్టిన క్రీస్తును అందరూ నమ్మాలని ఆశిస్తున్నాను. సంధ్య వెళ్ళిన సంఘములలో క్రమంగా వాక్యాన్ని ధ్యానిస్తూ ఆత్మీయంగా బలపడ్డాను. బాప్తిస్మము  ద్వారా  సంఘ సభ్యుడనయ్యాను. క్రీస్తును అనుసరిస్తూ ఆయన గుణ లక్షణాలను ఆరాధిస్తూ నాలో ఆయన స్వభావం పోలి జీవించాలని ఆశిస్తున్నాను.

ఆయన వలె పవిత్రంగా జీవించుట, పేదలను ప్రేమించుట, నిజాయితీగా జీవించుట. ఇతరులను ప్రేమించుట. ఇవన్నీ చాలా మంచి లక్షణాలు. నాలో నిలిచి యితరులకు క్రీస్తు ఔన్నత్యాన్ని చాటాలని ఆకాంక్ష. గతంలో క్రీస్తు అనుచరులను చిన్న చూపుతో చూచాను. కాని అంత గొప్ప దేవుని ఆరాధించు వారు ధన్యులని తలుస్తాను.

సంధ్య ద్వారా గొప్ప దేవుని తెలిసికోగల్గినందుకు ఆమెకెంతో కృతజ్ఞత తెలిపాను.

నా అనుభవంలో క్రీస్తు గొప్ప దేవుడు. సజీవుడు ఆయనే నా రక్షకుడు... హల్లెలూయ.

*** ***

# నేనెందుకు క్రైస్తవుడనైతిని ?

**శ్రీ ముక్త్యాల వెంకటేశ్వరరావు**, కాకినాడ.



**కీర్తనలు :** 77:14 ఆశ్చర్య క్రియలు జరిగించు దేవుడవు నీవే. జనములలో నీ ప్రభావమును ప్రత్యక్ష పరచుకొని యున్నావు. " ప్రభువునకు స్తుతి కల్గుగాక నేనే మార్గం సత్యము జీవమై యున్నాను. నా ద్వారానే తప్ప ఎవరునూ తండ్రి యొద్దకు రాలేదు ". యివి క్రీస్తు పలికిన మాటలు. ఇది నిజమా ? మరెవ్వరూ లేరా ? యివేనా అన్వేషణాంశములు. యేసే నా ధనము అని చెప్పిన పురుషోత్తం చౌదరిగారు, సాధు సుందరసింగ్ గారిని దర్శించిన భాగ్యము పొందిన భాగ్యవంతుడను. వీరు నాకా ఆదర్శము.

నా పేరు ముక్త్యాల వెంకటేశ్వర్లు, సబ్ రిజిస్ట్రారుగా రిటైర్డు అయ్యాను. కాకినాడలో పనిచేశాను. నేను క్రైస్తవుడనైనది హిందూ మతములో నుండి అయిననూ, ఎవరో ఎందుకో ఏదో ఒక మాట క్రీస్తును గూర్చి చెప్పగా విని భలే బాగుందని వెను వెంటనే ఒక్క క్షణంలో ఆలోచనా రహితముగా నమ్మలేదు. అనేక సంవత్సరాలు సత్యాన్వేషణ గావించాను. మూడు మతాల మత గ్రంధాలను అనేక మార్లు తరచి చూచాను. హిందూ, క్రైస్తవ మహమ్మదీయ మత గురువులను, ఆచార్యులను, సాధువులు మిషనరీలు అనేకులతో తర్కించిన మీదట నేను పొందిన అనుభవ సాక్ష్యము మీకందిస్తున్నాను.

మహారాష్ట్ర ప్రాంతము నుండి 200 సంవత్సరముల క్రితము తరలి వచ్చిన ఉన్నత కులములలో పుట్టిన నేను ఆంధ్రప్రదేశ్‌లో జన్మించాను. బాల్యము నుండియు హిందూ మతాచారముల యందు తీవ్రనిష్టతో పెంచబడ్డాను. యితర కులముల వారిని ముట్టరాదనే వారు, వారి యిళ్ళల్లో మంచినీరు కూడా త్రాగరాదనే కట్టుబాట్లలో పెరిగాను. మా కుల దేవత అంభా భవాని, అంతే కాదు రాముడు కృష్ణుడు కూడా నా ఆరాధ్య దైవములుగా పూజించాను. కుచేలోపాఖ్యానము, గజేంద్రమోక్షము, భక్త ప్రహ్లోద మొదలగు భక్తిరస పూరితమగు పద్యాలు నాకు కంఠస్థములు, వివేకానందుని గౌరవించేవాడిని. హిందూ మతము నుండి నా విశ్వాసము త్వరలోనే వ్రేళ్ళలో పెకళింప బడనున్నదని నేనేనాడూ కలలోనైనా తలంచలేదు.

**విద్యాభ్యాసము:** నేను ఇంటర్మీడియట్ చదువుకొరకు కాకినాడ పిఠాపురము మహారాజా వారి కాలేజిలో చేరాను. ఆ రోజుల్లో బ్రహ్మ సమాజ వాతావరణము విపరీతంగా ప్రభావితమై యుండేది. గురుదేవ్ బ్రహ్మర్షి సర్. ఆర్. వెంకట రత్నం నాయుడు గారు, ప్రిన్సిపాల్ లెక్చరర్లు ఎక్కువ మంది సంఘ సంస్కరణ, హిందూ మత సంస్కరణ భావాలు ప్రకటించేవారు. రాజా రామమోహనరాయలు, కుందుకూరి వీరేశలింగము పంతులు గార్ల గ్రంధాలు చదువుటలో ఆసక్తి కనపర్చేవాడిని. మహమ్మదీయులు, క్రైస్తవులు తమ చిన్న బిడ్డలతో సహా ఏ ప్రతిమ సహాయము లేకనే ఆత్మ స్వరూపియని దేవుని ఆరాదించ కల్గియుండగా నాకెందికీ బొమ్మదేవుళ్ల కావాలి ? అని భావించి వాటిని విడిచి పెట్టాను. వీటితోపాటు అంకాలమ్మ పోలేరమ్మ వంటి క్షుద్ర దేవతలు, దుష్ట శక్తులంతా నాకు దూరమయ్యారు.

దేవుళ్ళు అనేకులు లేరనియు, సర్వ సృష్టిని కలుగ జేసి దానిని పరిపాలించు చున్న సర్వశక్తి మంతుడగు దేవుడొక్కడే యున్నాడనియు, అతడే అద్వితీయుడు ఆత్మ స్వరూపి గనుక ఆత్మతోనే ఆరాధించాలని తలంచి, విగ్రహారాధన దేవుని పూజించుట కాదని అవమాన పర్చుటని మహాపాపమని నమ్మాను. అంతేకాదు మానవులంతా ఏకదేవుని కుమారులు గనుక ఏ మానవునైనా హీనకులస్థుడని నిరసించుట మహాపాతకమని తెలిసికున్నాను. నరబలి దేవదాసీలు సాంఘిక దురాచారముల పట్ల బాధ కలిగి హేయమని తలంచాను. నా వద్ద నున్న జంధ్యము జారిపోయినది. కులగర్వము కర్మలు వంటి ఆచారములు దూరమయ్యాయి.

**సాధు సుందరసింగు గారిని దర్శించుట:**

నేను ఇంటర్ రెండవ సంవత్సరము చదువు చున్న రోజుల్లో పంజాబు దేశము నుండి సాధు సుందర సింగ్ అనే క్రైస్తవ యోగి కాకినాడ విచ్చేశారు. సిక్కు మతస్థుడైనను నిజమైన దేవుని అన్వేషణలో పట్టుదలతో ప్రార్థించగా క్రీస్తు దర్శించి మాటలాడగా మారు మాట్లాడక క్రైస్తవుడయ్యాడు. నాతో చదువుచున్న స్నేహితుని ప్రోద్భలముతో వారిని దర్శించే భాగ్యము లభించింది. ఆయన ముఖ వర్చస్సు ప్రకాశ వంతంగా నుండగా ఆయన మాటలు నన్ను అమితంగా ఆకర్షించాయి. నేను గతంలో చూచిన సాధువుల వంటి వాడు కాకుండా విభిన్నంగా నున్నాడు. ఆయన మాటలు సత్యముగాతోచింది. క్రైస్తవ మతము ఎవరినీ రక్షించనేరదు. క్రీస్తే రక్షించు సమర్థుడని నొక్కి వక్కాణించి చెప్పిన ప్రసంగము నన్ను ప్రభావితము చేసింది.

మానవ లోకంలో క్రైస్తవ మత మనిపించుకొను చున్న క్రీస్తులేని క్రైస్తవము వ్యర్ధమని తెల్పారు. ఆ భక్తుడు చెప్పిన క్రీస్తు గూర్చి మరింత వివరంగా తెలిసికొనవలెననే ఆకాంక్షతో బైబిలు సంపాదించుకొని చదువుట కారంభించాను. ఆక్రీస్తు ప్రభుని జీవితంలో నున్న విశిష్టత ఉత్తమ పురుషత్వము ఆ ప్రభుని హృదయ కోమలత్వము ఆయన అమృత వాక్కులందని మాధూర్యము. ఆయన ప్రేమామృత వాక్కులకు ఆకర్షింపబడ్డాను. నా ఆత్మీయ నేత్రాలు తెరువబడ్డాయి. నాలో చీకటి దూరమయ్యింది. జోతిర్మయుడగు ఆ ప్రభుని వెలుగు నన్ను చుట్టుముట్టింది. ఆధ్యాత్మికముగా నేనొక అద్భుత సుందరానందముతో కూడిన నూతన ప్రపంచములోనికి ప్రవేశించిన అనుభూతి కల్గింది. క్రీస్తు చెప్పిన మాటలకన్నా ఆయన భూలోకములో అవతరించుటలో గల ఒకే ఒక ఉద్దేశ్యమును పాపోహి: పాప కర్మాహి: అని పాప పరిహారముకై పరితపించు చున్న నా వంటి పాపాత్ముల రక్షణ కొరకు అవతరించిన మహా యజ్ఞములో క్రీస్తు తన్నుతానే బలి పశువుగా అర్పించు కొనుట నన్నెక్కువ ఆకర్షించినది. క్రీస్తును గూర్చి అవగాహన కల్గిననూ, క్రీస్తు ఒక్కడే పాపుల రక్షకుడని సాధుసుందరి సింగు గారు చెప్పినట్లు ఆయన నిన్ననేడు నిరంతరము “ సజీవుడై యుండునా కాదా అని సంశయముతో పరీక్షించాలనిపించింది.

**నాస్తికులలో పరిచయము:**

సైతాను ఎల్లప్పుడు విశ్వాసులను బలహీన పర్చుటకు సంసిద్ధముగా నుండును. గనుక నా మేనమామ గారు నా జీవితంలో ప్రవేశించి నాస్తిక సిద్ధాంతములను గూర్చిన ఇంగల్‌సాల్ గారు వ్రాసిన గ్రంథం చదివాలని నిర్భందించారు అనిబిసెంటు వంటి హిందూ మతాన్ని ఘనపర్చు వారి ఉపన్యాసాలు కూడా చదివాను. యివన్నీ నాలో నున్న భక్తిని కదిలించలేక పోయాయి. దేవుని అపార కృప నాకు సదా తోడైనందున సహవాసము విశ్వాసికి అత్యవసరమని నాకు గ్రహింపు కల్గుటకై మంచి క్రైస్తవ స్నేహితుడు నన్ను తిరిగి మంచి విశ్వాసాన్ని పెంచే మంచి క్రైస్తవ మత గ్రంధాలనందించాడు. నాస్తికత్వము వివేక శూన్యమని పూర్తిగా గ్రహించిన రోజుల్లో రాజమండ్రి వెళ్ళాను. అక్కడ గొప్ప క్రైస్తవ విశ్వాస వీరులైన క్రైస్తవ మిషనరీలు మన స్వదేశ క్రైస్తవ భక్తుల పరిచయ భాగ్యమును బట్టి అనేక విషయాలను నేర్చుకొను అనుభవము పొందాను.

నా ఆత్మీయ జీవితంలో విశ్వాసమును స్థిరపరచిన పుస్తకమేదనగా శ్రీ రాజామంత్రి ప్రగడ భుజంగరావు బహుద్దూర్ వారు వ్రాసిన ఇన్నర్ డాక్ట్రిన్స్ వాప్

క్రిష్టి యూనిటీ వంటి గ్రంధములు బైబిలు ద్యానము ప్రార్ధనల ద్వారా అసాధ్యములను కొన్న వాటిని సుసాధ్య పర్చు క్రీస్తు సజీవుడనియు పాపుల రక్షింప సమర్ధుడనియు, నిశ్చయమును గ్రహించాను. దైవత్వాన్ని స్వానుభవముగా తెలిసికొని నా రక్షకునిగా నా దైవముగా స్వీకరించాను.

**నా భార్య అద్భుత స్వస్థత:**

యీ అనుభవమునకు పూర్వము నా భార్యకు మరణకరమైన వ్యాధి సంభవించినది. ఆమె శరీరములో రక్తమంతయు తగ్గిపోవుటచే ఏ మందులును పనిచేయలేదు. విశాఖపట్నం కింగ్ జార్జి ఆస్పత్రిలో పెద్ద డాక్టర్లను సంప్రదించాము. ఆ డాక్టర్లు మేము ఏమీ వైద్యము చేయలేము. ఆమె జీవించుట అసాధ్యమన్నారు. చాలా దు:ఖ భారంతో దేవుని ప్రార్ధించాను. నా భార్య నాతో ఏకీభవించగా ప్రభువా స్వస్థత నీయుడని దీనంగా ప్రార్ధించాము.

ఆ రోజుల్లో విజయవాడ కొండపై క్రైస్తవయోగి ప్రార్ధనా ఫలితంగా అద్భుతములు జరుగు చున్నవని తెలిసికొని ప్రార్ధన కోరి వెళ్ళి ప్రార్ధన చేయించుకొన్నాము. ఆయన ప్రార్ధన ఫలితంగా నా భార్యకు ప్రభువే న్యాయంగా దర్శనములో కన్పించి ఆమె నోటిలో మందు వేసినట్లు ఆమె తెల్పింది. మరుసటి రోజు నుండి ఆమె రోగము నుండి అద్భుత స్వస్థత పొందింది. కొద్ది రోజుల్లో సంపూర్ణ స్వస్థతతో ఆరోగ్యవంతురాలై దేవుని స్తుతించి ఘనపర్చింది. నేను ఆమెతో కూడా క్రీస్తు ప్రభుని సాక్షులమయ్యాము.

నేనెందుకు హిందూ మతాన్ని విడిచిపెట్టాను?:

నా స్నేహితులు హిందూ మతము గూర్చి సవిరముగా తెలిసికొనకుండుటచే క్రీస్తును నమ్మానని చాలా నిందించారు. అదెంత మాత్రము సత్యముకాదు. అనేక గ్రంధాలు చదువుట మాత్రమేకాదు. అనేక మంది సాధువులను యోగులను దర్శించాను. నేను వ్రాసిన పెద్ద సాక్ష్యము గల గ్రంధములో అనేక వివరాలున్నాయి. రక్షింపలేని విగ్రహ పూజలన్నీ వ్యర్ధమని పూర్తి అవగాహనలో విసర్జించి రక్షింప శక్తిగలవానినే క్రీస్తునే పట్టుకొని నిలిచాను.

కొందరయితే భగవద్గీత బైబిలు, ఖరాన్ ఒకే ధర్మము బోధిస్తుందని ఒకే గమ్యము చేర్చునని మతము మార్చుకొను అవసరత లేదని వాదించేవారు. నేను ఏకీభవించలేను. సకారణములు చెప్పగల సమర్ధుడను. ఆ రోజుల్లో నా విశ్వాసాన్ని

బలపర్చుటకు దేవుని చిత్తములో గొప్ప విశ్వాసియైన మరియొక బెంగాలీ బ్రాహ్మణుడైన చౌదరి పురుషోత్తము పరిచయమయ్యారు. ఆయన చెప్పినట్లు బొమ్మ నిజమని కంటికనపడు చున్నది గాని అది ముక్కుచెవులు చెక్కిన చెక్కముక్కయే గాని జీవము లేనిది.

**నేను కనుగొన్న క్రీస్తులో ప్రత్యేకత:**

1. మానవులందరి పాపములు తీసివేసి మోక్షమున కర్హులుగా క్రీస్తు మాత్రమే చేయగలరు.

2. యేసు అనగా పాపములు పరిహరించువాడు. అభిషక్తుడు. దైవత్వము యొక్క సర్వ పరిపూర్ణ శరీరాకారములుగా క్రీస్తుగా జీవించారు.

3. బైబిలు వాక్యము దైవలక్షణములైన ప్రేమ పవిత్రత సర్వశక్తి సంపన్నత సర్వజ్ఞత, జీవన్మరణములపై అధికారము గల క్రీస్తు ప్రేమ జగద్విదితము. క్రీస్తు తనను చంపువారిని ప్రేమించి క్షమించెను. యిదే క్రీస్తు ప్రత్యేకత.

4. పంచ భూతములపై శక్తిగల వాడు విరోధులు కూడా తప్పు పట్టలేక పోయారు. ఎన్నో స్వస్థతలు అద్భుతాలు చేసారు. భవిష్యత్తును ప్రవచించగా అన్నియు నెరవేరాయి. మృత్యుంజయుడై లేస్తానని చెప్పి లేచి చూపించారు. క్రీస్తే లోక రక్షకుడు. లోకములో ముఖ్య స్థానమైన ఆసియా ఆఫ్రికా ఐరోపా ఖండాలు కలియు చోట క్రీస్తు జన్మించారు.

   ఆయన తెల్పిన దివ్యోపదేశాలు ఆబాల గోపాలము, పండిత పామరులకు అర్ధమగు రీతిలో బోధించగా భూదిగంతముల వరకు వ్యాపించాయి. దంద్వార్ధములు పలుకలేదు. ఆచరణ యోగ్యాలుగా మాట్లాడారు. అందరినీ నమానంగా ప్రేమించి ఆహ్వానించారు.

6. 1500 సం. పూర్వము క్రీస్తు పుట్టునాటికి ఎక్కడ ఎట్లు ఎప్పుడు పుట్టెనో ? ఏఏ కార్యములు చేయునో పెక్కు వివరములతో దైవ ప్రేరేపణచే జ్ఞానులు తెలిసికొని ప్రవచించారు. అవన్నియు నెరవేరాయి యిందుకు క్రీస్తు శ్రమయే ప్రబల నిదర్శనము.

7. క్రీస్తు మరణించి తిరిగి లేచి ఆత్మ స్వరూపుడై శిష్యులకు తోడుగా నుండి ధైర్య పర్చారు. ఆయన శిష్యులు ప్రార్ధనా శక్తి ఎరిగిన వారై శరీర రీత్యా

శ్రమలననుభవించు చున్నను, ఆత్మయందలి ఆనందంతో క్రీస్తు లోకైక రక్షకుడనియు దీనుల బంధువుడనియు, వ్యాధిగ్రస్తుల వైద్యుడనియు అందరినీ ప్రేమించు తండ్రియని ప్రకటించు చున్నారు. కొందరు ప్రత్యేక వరముల అద్భుతాలు జరిగిస్తున్నారు.

8. క్రీస్తు శిష్యులు కడు పేదలు పలుకుబడి లేని వారైనను, ప్రతి చోటను మతాధిపతులను రాజులను వారిని ఎదుర్కొన్నారు. అనేక శ్రమలకు లోనైన అతి క్రూరముగా చిత్రవధ గావించబడిరి. మత గ్రంథములు కాల్చివేయబడినవి. కాని సువార్త అగి పోలేదు. ఎన్నో బాషలలో బైబిలు గ్రంథము ప్రతి సంవత్సరము ప్రతులు అచ్చు వేయబడుచున్నవి. అతి విరివిగా సువార్త ప్రకటించబడుచున్నది. ఇట్టి పరిశుద్ధ గ్రంథం మరొకటి లేదు.

క్రీస్తు సువార్తను అడ్డగించిన రాజులు పడిపోయిరి మతాధిపతులు మాయమైంరి. బహుబల పరాక్రమశాలులైన గ్రీకురోమన్ దేవుండ్లనబడిన అగ్రగణ్యులు కొన్ని దేశములలో దేవతలు తమ పూర్వపు వైభవమును పూర్తిగా కోల్పోయి కాల పరిస్థితులకు తలయొగ్గి తమ మనుగడనెట్లో నిల్పుకొనుచూ వున్నవి.

9. క్రీస్తు సువార్త జనాంగాలలో కల్గించిన మార్పులను మహా అద్భుతములు, ఆరోగ్యము, విద్య నాగరికత అన్ని దేశములలోను క్రీస్తుజనులు మధ్య హెచ్చినవి. వెనుకబడిన జాతుల వారు ముందుకును అణగ ద్రొక్కబడిన వారు పైకి క్రీస్తు ప్రభావముచే వర్ధిల్లు చున్నారు. పశువుల వలె అమ్ముడు పోవుచున్న ప్రజలు స్వతంత్రలైరి. నరమాంస భక్షకులు నవ నాగరికులైరి. నరబలులు శిశుహత్యలు మొదలగు సాంఘిక మతాచారములు రాక్షస కృత్యములు రూపు మాసినవి.

10. ఇతర మతముల వారు క్రీస్తును ఘన పర్చుట బహు ఆశ్చర్యము కల్గించి అనేకులు క్రీస్తును నమ్ముటకు మార్గములు తెరువబడుచున్నది. మహమ్మదీయుల ఖురానులో క్రీస్తు ప్రవక్తలలో మిన్నయి యున్నారు. ఆయన దేవుని ఆత్మఅనియు, దేవుని వాక్యమని లిఖించబడుట అభినందనీయము.

11. ప్రజాపతి స్వయముగా తానే బలిపశువుగా అర్పించబడి పాప పరిహార సంబంధమగు యజ్ఞము చేయునన్న హిందూ వేదసత్యము క్రీస్తునందే నెరవేరినది. తన తరువాత 500 సంవత్సరములకు లోర రక్షకుని బుద్ధుడు చెప్పినది క్రీస్తును

గూర్చియేనని ఆశ్చర్యం కల్గిస్తుంది.

క్రీస్తు శిష్యుల ద్వారా ప్రపంచమంతా క్రీస్తు సువార్త అందగా శిష్యులలో ఒకరు సెయింట్ థామస్ దక్షిణ ఇండియాలో పశ్చిమ తీరం తూర్పుతీరము వరకు క్రీస్తుబోధలు విరివిగా ప్రచారము చేయగల్గెను. రాజా రామ్మోహనరాయ్, కేశవ చంద్ర సేను మొదలగు బ్రహ్మ సమాజ మతస్తులు క్రీస్తు బోధలు అవలంభించారు. గాంధీజీ కూడా అహింసా విధానం క్రీస్తు బోధల సారాంశమే.

12. వేద విద్యా పారంగతులు కృష్ణమోహన్ బెనర్జీ కాళీ చరణ్ బెనర్జీలు మహారాష్ట్ర కవిపుంగవుడు నారాయణ వామన్ తిలక్ ఆ విద్రోత్కళక విశేఖరుడు పురుషోత్తం చౌదరి.

సంస్కృత భాషాకోవిధురాలు పండిత్ రామాబాయిల వంటి బ్రాహ్మణ విద్యాంసులు లాల్‌బిహారిజీ వంటి వైశ్య ప్రముఖులు మైకెల్ మధు సూధన్ దత్త వట్టి కాయస్థకుల కవులు, మహమ్మద్ ఇమాదుద్దీన్ జానీ అలీ, మౌల్వీసప్దర్ ఆలీ వంటి మహహ్మదీయ పండితులు, మహారాజ దీలిప్‌సింగ్, శ్రీరాజ సరోహర్ నాంసింగ్, సాధుసందర సింగ్ వంటి శిక్కురాజు సింహులు కొచ్చిన్‌రా కుమారుడు జేకబ్ రామవర్మ, కూర్గో రాజకుమారి విక్టోరియా గౌరమ్మ, కపూర్తల మహారాజ తనయ, లీలావతిసింగ్‌ల వంటి రాజ్యాధినేతల సంతానము.

శ్రీ రాజామంత్రి ప్రగడ భుజంగరావు బహుద్దురుల వంటి క్రైస్తవాభిమాన కవివరేణ్యులు జోనల్ ప్రఖ్యాతి గాంచిన డాక్టరు యల్లా ప్రగడ సుబ్బారావు వంటి ఆంగ్ల వైద్య శిఖామణులు సంస్కృతాంధ్రాంగ్ల పండితులు ధర్వారామశాస్త్రి, గానుగపాటి కృష్ణయ్య, గోగులపాటి శ్రీరాములు పండితులు ధన్నవాడ అనంతం, పులిపాక జగన్నాథం, మండపాక కేశవరాయ శర్మల వంటి ఆంధ్ర బ్రాహ్మణోత్తములు పెక్కురు క్రీస్తు పిలుపు నంగీకరించి ఆయన నిజతత్వమును గ్రహించారు.

క్రీస్తు నిజతత్వము గ్రహించి, ఆయన శిష్యులగుట భాగ్యమని యెంచి, క్రీస్తుసువార్త కేవలము నిమ్న జాతుల వారికే నన్న అపోహను పారద్రోలిరి.

యిట్టి గొప్ప క్రీస్తు నన్ను రక్షించి నిత్య జీవ నిత్యానందము నాకు ప్రసాదించగల సమర్థుడు కాక యింకెవ్వరిని గ్రహించి తడవు చేయక దాసోహం

ఆ ప్రభువు పాదాలకు దండప్రమాణింబులు గావించి ఆయన పాదములపై పడి ఆయన సొత్తుగా మారెను. ప్రభువు నన్ను లేవనెత్తి నా గుండెల్లో భారమంతా తీసివేయగా ధన్యుడనయ్యాను. యిదే నా సత్యాన్వేషణాను సార సాక్షము.

నేను క్రైస్తవుడనయి నందులకెంతో ఆనందించుచూ గొప్పభాగ్యమని దేవుని స్తుతించుచూ నావలె అందరూ క్రీస్తే రక్షకుడని నమ్మాలని కోరుచూ దేవుని ప్రార్థిస్తున్నాను. ఆమెన్. హల్లెలూయా...

*** ***

# క్రీస్తు నా గొప్ప రక్షకుడని కనుగొన్నాను

**అనుభవానంద శ్రీ కేశవ శర్మ,** మండపాక

రోమా 2:11



"దేవునికి పక్షపాతము లేదు" నేను సనాతన హిందూ కుటుంబములో పూజారుల వంశంలో జన్మించాను. చాలా నిష్ఠతో హిందూ ధర్మాల్ని ఆచరించాను. ప్రకృతి రీత్యా శాస్త్ర రీత్యా మానవుడు ఎంతో ప్రగతి సాధించిననూ ఆద్యాత్మికంగా సమాజము అవినీతి అక్రమముల మూఢాచారాలతో మునిగిపోతుంది.

అనేకుల జీవన శైలి అంతము సమాధి అని తలంచి మరణ తరువాత సంగతులన్ని విస్మరిస్తున్నారు. నిరాశ, అశాంతి నిరుత్సాహము, నిస్పృహలు, పాప స్వభావం వల్ల కల్గుచూ ఈ దుస్థితిని తప్పించుకోలేక పోతున్నాడు. దేవాది దేవుడు మన దురవస్థ నుండి పాపము నుండి రక్షించదలచాడు.

ఈ లోకంలో జన్మించిన క్రీస్తు రక్తము దేవుడే బలిదానముగా అర్పించాడు. ప్రజాపతి యజ్ఞ అనగా దేవుడే బలి అర్పణ. ఈ ప్రజాపతి ఎవరు ? ఈ అన్వేషణలో నేను క్రీస్తును కనుగొన్నాను.

నా పేరు కేశవరాయ శర్మ. విశాఖపట్టణము జిల్లా భీముని పట్టణములో మా తల్లిదండ్రులు, వేగినాటి శాఖకు చెందినవారు. నేను తెలుగు సంస్కృతమును నేర్చుకొన్నాను. హిందూ ధర్మ శాస్త్రాన్ని గూర్చి బాగా తెలిసికోగల్గాను. ఇంగ్లీషు నేర్పు

స్కూలులో క్రైస్తవులతో పరిచయం కల్గింది. దొరలు, నిమ్న జాతివారు అవలంభించే మతమని అపోహలోనుండేవాడ్ని.

అది 1986వ సంవత్సరము నా హిందూమత స్నేహితుడు ఆదివారపు సండే స్కూలునకు రమ్మని ఒక రోజు ఆహ్వానించాడు. నేను మంచి విషయాలు నేర్పించగలరని చెప్పగా ఆశించి వెళ్ళినందుకు ఆదివారము ఎట్లు ఆచరించాలో వివరించాడు.

ఆదివారము ఆచరించే రీతి మేము హిందూమతంలో ఏకాదశిని పర్వదినాలు ఆచరించుట కంటె క్లిష్టమని కష్టతరమనియు, చాలా ఆద్యాత్మిక నిండినదని గ్రహించాను. నా మనస్సులో క్రైస్తవ మతమనగా మంచి ఆద్యాత్మిక పవిత్ర మతమై యుండవలెనన్న అవగాహన ఏర్పడినది. గతంలో 1887వ సంవత్సరములో యేసుక్రీస్తును గూర్చి తెల్పుభాగమును బైబిలులో కొన్ని సార్లు చదివాను. క్రీస్తు ఒక్కడే రక్షకుడని నమ్మె, స్థితి కల్గిననూ, నా జీవితములో సంపూర్ణ మార్పు రాలేదు. అసంతృప్తితో గడిపాను. ఒక క్రీస్తు విశ్వాసి మాటలను బట్టి ఒకని జీవితములో మారు మనస్సు లేనిచో హృదయములో గొప్ప భారము లుండుననియు, క్రీస్తు వున్నచో భారము పోయి శాంతి ఆనందము లభ్యమగునని తెల్పారు. అట్టి అనుభవము కొరకు తపించేవాడిని. నా పాపములన్ని నా ఎదుట నిలిచేవి. వాటిని బరువుతో మోస్తున్న భావం కల్గెది. కాని, నేనున్న కులము, నా కుటుంబ గౌరవము విడువలేక హిందువుగా నుంటూ, క్రీస్తునందు విశ్వాసించ వచ్చునని నమ్మాను.

1897వ సంవత్సరము జూలై 6వ తారీకున ఒక ప్రార్థనా సమావేశానికి హాజరయ్యాను. ఆ రోజు బోధించిన క్రైస్తవ మత బోధకుని బోధల సారాంశమును బట్టి క్రైస్తవుడే క్రీస్తువాడనియు, అట్టివారు తప్ప క్రైస్తవులమని చెప్పుకొనేవారు మోక్షము చేరరని బోధించాడు. అంతేకాదు క్రీస్తును నమ్మువారు ఆయన నిమిత్తము లోకము వలన బుద్ధిహీనులుగా ఎంచబడలేరు. లోకంలో శ్రమలు కల్గుతాయని తెల్పారు. ఆ మాటలు నా హృదయములో గుచ్చుకున్నాయి. నేను హిందూ మతాన్ని వదలుకో దలించలేదు. ఆ క్షణం ఎదో ఒక గాలి అదే పరిశుద్ధాత్మ కావచ్చును.

నా హృదయములో ఆక్షణం స్పర్శించినాలో వింత మార్పు కల్గింది. అద్భుత రీతిగా నా అనుమానాలు ప్రశ్నలన్నీ సమసిపోయాయి. వింతగా నాలో ప్రశాంతత నెలకొన్నది. అదియే నా ఆత్మకు నూతన జన్మము నేను మరింత సన్నిహితంగా క్రీస్తును వెంబడించిన వారి సహవాసంలో ఆత్మీయంగా బలాన్ని పొంది బైబిలు చదువుట

ద్వారా నమ్మి బాప్తీస్మ అనుభవం పొందాలని ప్రేరేపించబడగా 1887 జులై 19వ తేది బాప్తిస్మము పొందాను. మరునాటి నుండి నా స్వీకీయంతా నా తండ్రితో సహా నేను క్రీస్తును, క్రైస్తవ మతాన్ని వదిలి పెట్టాలని ప్రోత్సహించారు. నేను ఏ మాత్రము అంగీకరించలేదు. నా తల్లి నన్ను చేరి బోరున ఏడ్చి తల బాదుకొని బాధపడిన దృశ్యము నన్ను వేదించినది కానీ క్రీస్తు ప్రేమ నన్ను శక్తితో నింపి ధైర్యముగా నిలబెట్టినది. నా తండ్రి నన్ను వెంటాడి, క్రీస్తును వదిలి వేయమని దానికి తగిన ప్రాయశ్చిత్తం చేస్తామని పదే పదే నిర్భంధించ సాగాడు. నాకు ఉత్తరాలు వ్రాసారు. దానికి జవాబుగా 1889 జూన్ రెండవ తేది మా నాన్నకు జవాబుగా ఉత్తరము వ్రాసాను. "నేను క్రీస్తు నందు నాకున్న ఆత్మశాంతి సంతోషము పూర్వ మతమందు నాకు లేదు. క్రీస్తు యేసు మరణము పునురుద్దానము నందే ఆత్మ చిరసౌఖ్యము గలదు. యిదే క్రైస్తవ మత సిద్ధాంతము. దానినే అనుసరించాలని స్థిర నిశ్చయత కలిగి యున్నాను. యీ నిర్ణయము అబద్ధమని మీకు తోచినచో నాకు చిరకాలము సౌఖ్యము ఎక్కడ పొందగలనో నాకు మీరు చెప్పి నన్ను ఒప్పించగలరా ? ఆ రీతిగా నన్ను యితర మతములో నిత్య జీవమున్నదని నమ్మించ గల్గితేనే నేనీ నమ్మకాన్ని దూరం చేసికోగలను. మీరు నా శరీరమును బాధించి చీల్చి వేసినను నేను భయపడును. అది నాశనమయేది గనుక దానిని అక్ష్యపెట్టక నిత్య జీవమగు నా అత్మయొక్క నిత్య సంతోషముకై ఈ మతమును విడువలేను.

ప్రతి వ్యక్తి తాత్కాలికంగా ఈ లోకంలో జీవించి నాశనమగు శరీరము గూర్చియే ప్రాధాన్యత వహించి చింతిపంగా శాశ్వతముగా నుండే ఆత్మనరకమును చేరక తప్పించబడి రక్షించబడి స్వర్గము చేరు మార్గమునే మొదటిగా ఆలోచించాలి. ఆత్మను అర్పక రక్షించుకోవాలి. ఏ వ్యక్తి అయినను పుణ్య కార్యములు చేయుట ద్వారా దాన ధర్మాకార్యాలు చేయుట ద్వారా స్వర్గమును పొందలేడు గానీ దయమయుడగు దేవుడు తన ఆత్మతో మనుష్య శరీరమందు పుట్టి పాపికి చెందిన నరకమరణమునకు బదులుగా తన శరీరమును త్యాగం చేసి విలువైన రక్తము కార్చి మరణించి, తాను మృత్యుంజయుడై లేచి పరము చేరాడు. గనుక ఎవడైనను దైవ మనుష్యడే యేసుక్రీస్తు గనుక అట్టి విలువైన యేసుక్రీస్తును వెంబడించుట మాని ఎట్లు జీవించగలను. విడువలేను. యిట్టి శాంతి సంతోషకరమైన జీవితాన్ని మీరు పొందాలంటే యేసుక్రీస్తును వెంబడించి నిత్య సంతోషము నొందుదురు గాక " అని ఉత్తరము వ్రాసాను.

నా విశ్వాసము కాపాడుకున్నాను. ప్రభువు నాకు ప్రతిఫలము దయ చేయగలరనే నిండు నమ్మకం గలదు. యిదే అనుభవా నంద శ్రీ కేశవ రాయ శర్మ మండపాక అను నేను వ్రాయు అనుభవసాక్ష్యము. ప్రభువు సదా మనలో నుండుగాక. ఆమెన్....

*** ***

.

# నరకమున్నదని హెచ్చరించు భారము ప్రభువే యిచ్చారు

**పాస్టరు ఎస్.జేమ్స్**

మత్తయి 12:40



దేవుడు నమ్మదగినవాడని.

“ నా విమోచకుడు సజీవుడని నేనెరుగుదును” అని యెూబు చెప్పిన మాటలు నేను అంగీకరిస్తాను. సజీవుడుగానున్న క్రీస్తు పరలోకమందున్నాడు. నరకమున్నది. నరకం తప్పించుటకే క్రీస్తు మన కొరకు ఈ లోకానికి వచ్చి, సుబోధలు తెల్పి, యవ్వన రక్తం చిందించి మరణించి రెండవ రాకడలో రానై యున్నాడు.

**<u>నా అనుభవం:</u>**

నేను యవ్వనంలోనే క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. నేను చదువుకొనే రోజుల్లో ఒక మంచి విశ్వాసిగా నున్న యవ్వనస్తుడు నన్ను వెంబడించేవాడు. అతను వస్తున్నాడంటే మా స్నేహితులమంతా తలోక దిక్కునకు పారిపోయి దాక్కోనేవారము సుత్తికొట్టి చంపుతాడు భక్తి కబుర్లు చెప్పి విసిగించేస్తాడని తలంచి చిరాకు పడేవారము.

బైబిలు చేత పట్టుకొని సుదీర్ఘ బోధలు చేసి చంపేస్తాడు బాబోయి, పరిగెత్తి బాత్‌రూములో గానీ మంచం క్రింద గాని దాగి వుందామని నవ్వుకొని హేళన చేసేవారము. కొన్ని సార్లు తలుపులు మూసికొన్న వారుండేవారు. అతని పేరు వర్గీస్‌నైనాన్.

ప్రభువు చిత్రంలో నేను ఆయన బిడ్డగా చేర్చుకోవాలని యిష్టతతో ఒక సమయం నాకొరకిచ్చారు. నా గదిని తట్టి ఆ రాత్రి 11 గంటల వేళ నా హాస్టలులో నాతో మాట్లాడాలని ఆశించాడు. నా గదికి ఒకే తలుపు ఒకే కిటికీ వుంది. నేను

బయటకు వెళ్ళే ప్రయత్నం చేయలేని అసహాయ స్థితిలో అతని దృష్టికి చిక్కాను. నేను లోపలికి రావచ్చా జేమ్స్ అని అడిగాడు. నేను అయిష్టంగా లేచి నిలబడ్డాను. దయచేసి నీతో కాసేపు మాట్లాడే అవకాశమివ్వ గలవా ? కాస్త ప్రశాంతంగా కూర్చోని వినాలని కోరుకుంటున్నానన్నాడు. ఏదో బైబిలు తీసి చెప్పటం ఆరంభించాడు. నా కేమీ తలకెక్కడం లేదు. చివరిగా మనము ప్రార్ధన చేసి కుందామా ? నేను క్యాథలిక్ మతానికి చెందిన వాడనైనందున వాక్యాను భవము లేదు. ఏమీ చేయలేక సరే వర్గీస్ అన్నాను. “ సర్ నాతో మోకరించి నేను చెప్పిన మాటల్ని తిరిగి చెప్తేచాలన్నాడు.

“ప్రభువైన యేసూ, నా హృదయములోనికి రండి. నేను నా హృదయ స్థితికై పశ్చాత్తాప పడుచున్నాను. నా హృదయం లోనికి దయతో రండి. నేను నిన్ను ఆహ్వానిస్తున్నాను. ఆమెన్.

తెలియని రీతిగా ఆ మాటలు నా నోటి నుండి పలుకు చుండగానే నా హృదయంలో అలజడి ఆరంభమైంది. తెలియని స్పందన వల్ల కన్నీటితో చేసిన ప్రార్ధన నాలో మారు మనస్సు ద్వారా మార్పు కల్గింది. నా జీవితంలో నా ఆలోచనా సరళి ఆక్షణంలో పూర్తిగా మారింది. అది అంతటితో ముగింపు కాలేదు. మరుసటి రోజు వర్గీస్ మరలా వచ్చాడు. నాలో గతంలో చిరాకు లేదు. నీవు క్రీస్తును హృదయంలోకి చేర్చుకున్నావని గ్రహించాను. నీవు ఈ రోజు బైబిలు స్టడీకి రాగలవా. చాలా ఆసక్తికరంగా వుంటుంది అని చెప్పి, ఏ రీతిగానైనా నీవు తప్పించుకోలేవు ఎందుకనగా నీవు రక్షణాను భవంతోనే వున్నావు. నేను ఇక ఏ మాత్రము అభ్యంతరము చెప్పకుండగనే బైబిలు స్టడీకి వెళ్లాను. సరిగ్గా ఒక వారం తర్వాత ఒకవారం బైబిలు స్టడీకి వెళ్లావు కదా. ఇక నీవు ప్రసంగించుటకు సిద్దంగా నున్నట్లే అన్నాడు. నాకు కాధలిక్ క్రైస్తవునిగా తెలిసిన ఒకే ఒక బైబిలు వాక్యభాగమునికోదేముతో క్రీస్తు సంభాషించినదే గనుక నా మొదటి ప్రసంగము.

యోహాను 3:3 : 1984వ సంవత్సరములో ఆరంభిమైంది. ఆ తర్వాత క్రమంగా 23 సంవత్సరాలుగా అవిరామంగా ప్రసంగీకునిగా స్థిరపడ్డాను.

నా అనుభవంలో క్రీస్తును ఎరుగని వారిని వేటాడి వెంటాడి వారు విసుగు చెందిననూ ఓర్పుతో దేవుని గూర్చిన సువార్త ప్రకటించు బాధ్యత భారము ప్రతి విశ్వాసిపై ఉంటుందని సూటిగా చెప్పగలను.

చాలా మంది నేను చెప్పినట్లే సువార్త వినుటకు వ్యతిరేకంగా ఎన్నో సాకులు

చెప్పుట సహజము. నీకు నరకమున్నదని ఎరిగినప్పుడు నీవారు ఆ నరకంలో చేరనీయక వారిని రక్షించుభారము వహించాలి. చాలా సార్లు ఎన్నో అవమానాలు ఎదుర్కొంటాము. వ్యతిరేఖతల నెదుర్కొంటాము. ప్రభువు నిమిత్తము అనేక నిందలు భరించుటకు సిద్ధపడాలి.

మత్తయి 8:11 జనులు మిమ్ములను నిందించి హింసించి మీ మీద చెడ్డ మాటలెల్లా పలుకునప్పుడు మీరు ఆనందించాలి. పరలోకమందు మన ఫలము అధికమగునని తెల్పారు. కొందరి యిళ్లు దర్శించి సువార్త బోధించవలసి వచ్చినప్పుడు ఎన్నో గంటలు కనిపెట్టి ఒక వ్యక్తిని కనుగొని బోధించుట కిష్ట పడిననూ అతని భార్య మాకీ దేవుడు, యీ మతము వద్దండి. మేము హిందూ మతమునకు చెందినవారము అంటుంది. కొన్నిసార్లు అలాగే ఒక్కొక్కరి యింటి బయట వేచి యున్నప్పుడు జాలి పడి రండి అనిపించుట పరిపాటి. భర్త సువార్త అందుకొని రక్షణానుభవం పొందుట ఆనందం కల్గించేది. కొన్ని సార్లు కొన్ని యిళ్ళల్లో వ్యక్తులు ముఖం ముందే తలుపులు మూసుకొని కిటికీ కర్టెన్ గుండా చూచి మమ్ములను చూచి నవ్వేవారు. ఏ రీతిగానైనా పట్టువదలక ఆ గృహాలకు వెళ్లుచూ కొన్ని గంటలు వేచి, కొన్ని సార్లు వారాలు నెలలు గడిపి కొందిరికైనా ఒర్పుతో సువార్త నందించాలనే పట్టుదల కల్గియుండేవాడను.

సువార్త ప్రకటించు పాదాలు ఎంతో సుందరములు క్రీస్తు కొరకు శ్రమ పడుటలో మహానందం దాగి వుంటుంది. పై లోకంలో ప్రవేశించువారు అనేకులను కనుగొనలేము గాని నరకము గూర్చి ఆలోచించిన తరువాత " నా దేవా, నా వారు గాని నాకు తెలిసిన వారెవరైననూ నరకంలో ప్రవేశించుట నేను సహించలేనని భావిస్తాను. సాక్షమిచ్చుచూ నరకము గూర్చి పదేపదే హెచ్చరించు బాధ్యత మనకుంది. పరలోకం చేరాలనే కాంక్ష కల్గించాలి. ప్రతి వ్యక్తికి మరణమెప్పుడు సంభవిస్తుందో తెలియదు.

2013 సెప్టెంబరు 3వ తేది డిట్రాయిట్‌లో ఒక అపార్టుమెంటు వద్ద పోస్టు చూచుకుంటూ కారు తాళాలు కొరకు జేబులో చేయిపెట్టగా ఆ జేబులో పిస్టల్‌కి తగిలి గుండెల్లోకి దూసుకు పోయి ఆ క్షణంలో చనిపోయాడని వార్తల్లో వచ్చింది. మరణము కిటికీలలో గుండా తొంగి చూచే రోజులు.

యిర్మియా 9:17

మన స్నేహితుల కొరకు సదా ప్రార్థిస్తూనే వుండాలి. కొన్నిసార్లు వారికి అర్థం కాకపోవచ్చు. ఒకసారి ఇద్దరు చిన్న పిల్లలకు దేవుని గూర్చి చెప్పాను. ఒక రోజు స్కూలుకు వెళ్లే సమయంలో వాళ్ళ ఆటోలో నున్న ఆంద్రూసాయి వున్నారు. సాయి ఆంద్రోని అడిగాడు, " నీవు పెద్దవాడివయ్యాక ఏమి పని చేద్దామను కుంటున్నావు ఆంద్రూ అన్న ప్రశ్నకు జవాబుగా నేను పాస్టరుగా నుండుట నా కిష్టమని తెల్పాడు. మరొక చిలిపి కుర్రవాడు వెంటనే " ఓహో నీవు బ్లాస్టరుగా నుంటావా అనినవ్వాడు. త్వరలో పెద్దయ్యాక పాస్టరు అంటే ఎవరో ఎట్టుంటారో గ్రహించగలరు. వెంటనే ఆంద్రూ చెప్పిన దేమనగా, నీవు నమ్మితే దేవుని నమ్ము లేదా వినక మిగిలిపోతావు చాలా మందికి కోపం రావచ్చు. పిచ్చివాడను కుంటారు మమ్ములను పిచ్చి ఎక్కించు చున్నాడంటారు, కానీ నరకములో కాలిపోకుండా వుంటే పిచ్చి వాళ్లయినా పర్యాలేదు. సువార్త అందరికీ అందాలి.

సువార్త ప్రకటించుట ప్రతి విశ్వాసి కర్తవ్యము. అంత్య దినములలో నా ఆత్మ అందరిపై కుమ్మరిస్తున్నానని తెల్పు చున్నారు. అందరూ పరలోకం చేరాలి. ఎవరూ నశించి పోకుండా జాగ్రత్త పడాలి. సువార్త బోధించుటలో నరకం గూర్చి హెచ్చరించుటలో అజాగ్రత్త వద్దని పదేపదే చదువరులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి వ్యక్తి సాక్షులుగా ఒర్పుతో కనిపెట్టి ప్రకటించు సువార్తికులుగా మారాలి.

పరలోకమందున్న తండ్రి, నిన్ను గూర్చి తెలిసికొనే నీ జ్ఞానవగాహన మాకివ్వండి.

నా హృదయద్వారాలు తెరువండి. ఏ నిరీక్షణకై మమ్ములను సిద్దపర్చేవో గ్రహించే ఆత్మనీయండి. రోజు నీ వాక్యాన్ని ద్యానిస్తూ వుండగా నాలో విశ్వాసాన్ని అధికము చేయండి. నీ చిత్తము నా జీవితంలో జరిగించండి. నరకం గూర్చి యితరులకు తెలియ చేసి పరలోక వారసులగునట్లు సువార్త బోధించుట నేర్పండి. యేసు నామంలో ప్రార్థిస్తున్నాను. ఆమెన్....

*నన్ను ఘనపర్చువారిని నేను ఘనపర్చుదును .. 1 సముయేలు 2:30*

❋❋❋ ❋❋❋

# దేవుని పరిశుద్ధ అగ్ని సంఘం
## సజీవ సాక్ష్యము

**శ్రీమతి బస్వ మణెమ్మ**



**ఉపోద్ఘాతము:** మన ప్రభువును ప్రియుడైనటువంటి యేసుక్రీస్తు పరిశుద్ధ నామములో వందన శుభములు. నా సాక్ష్యమును చదువుచున్న పాఠకులకు దేవుని సొత్తుగా మార్చబడిన జనాంగమునకు, చదువురులకు ప్రశస్త వందనములు, శుభములు తెలియ చేస్తున్నాము.

నా సాక్ష్యము దేవునికి మహిమకరముగాను, చదువుచున్న పాఠకులకు దీవెనకరముగా వుండులాగున ఈ నా సాక్ష్యమును, ధర్శనములను, కలలును, స్వరము ద్వారాను, స్వస్థతలను, కొన్ని మహత్తరమైన కార్యములును మీ ముందు మన ప్రభువైన యేసుక్రీస్తు నామఘనత కొరకు మాత్రమే నా సాక్ష్యమును తెలియ పర్చుకుంటున్నాను.

నేను ఒక హిందువుల కుటుంబములో జన్మించాను. కనుక మేము అనేక పూజలు చేస్తూ వుండేవారము. పరిశుద్ధ గ్రంధము యిర్మియా 1:4,5వ వచనముల ప్రకారంగా.

“గర్భములో నేను నిన్ను రూపించక మునుపే నిన్నెరిగితిని నీవు గర్భము నుండి బయలుపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని ” అని, పరిశుద్ధ గ్రంథం చెప్పిన విధంగా నా తల్లిగారు ఈ విధముగా చెప్పింది. నేను నా తల్లి గర్భములో వున్నప్పుడు మా కుటుంబమును సాతాను చాలా శోధించాడట.

ఒక చిన్న శోధనను మీ ముందు తెలియ పరుస్తున్నాను. నా తల్లి గర్భములో నేను ఎనిమిదవ నెలలో వున్నప్పుడు ఒకరోజు మా నాన్నగారైన సుబ్బారావు గారు బహిర్భూమి కొరకు పొలములో చెట్లు కలిగిన ప్రదేశములోనికి వెళ్ళారు. అక్కడ ఒక పెద్ద పుట్ట వున్నది. ఆ పుట్టలో నుండి ఒక పెద్ద సర్పము పడగ విప్పి మా నాన్న గారి వైపు చూస్తూ బుసలు కొడుతోంది. ఆ శబ్ధమును విని అటు చూడగా యింకా పెద్ద శబ్ధముతో పైకి లేచి పడగవిప్పి ఆడుతోంది. నాన్నాగారు భయముతో, వణుకుచూ, తెచ్చుకున్న నీటితో కాళ్ళు, ముఖము కడుగుకొని ఆ సర్పము వైపు తిరిగి దణ్ణము

పెట్టుకుంటూ తన మనసులో ఒక తీర్మానం చేసుకున్నారు. అబ్బాయి పుట్టినా, అమ్మాయి పుట్టినా నీ నామకరణం పెట్టుకుంటాను అని ఇక్కడ జరిగినదంతా తన భార్యయైన సుబ్బాయమ్మ గారికి చెప్పటం మరిచిపోయారు. ఒక నెల రోజుల తరువాత చక్కని కుమార్తెను పొందారు. మా అమ్మగారు నాకు సీతామహాలక్ష్మిగా నామకరణం చేసుకున్నారు. మా నాన్నగారు తను చేసుకున్న తీర్మానమును మరచిపోయారు.

ఒకరోజు ఉదయ కాలమున మా అమ్మగారు నన్ను ఊయలలో పడుకోబెట్టి ఇంటిలో పనిచేసుకుంటూ నా వైపు చూసింది. ఆ ఊయలకు కట్టిన త్రాళ్ళను మెలివేసుకొనివున్న ఒక పెద్దపామును చూచి వెంటనే పెద్దగా కేకలు వేస్తూ బయటకు పరుగులు తీసింది. అక్కడ ఇరుగు, పొరుగు వారు అందరు వచ్చి చూచినప్పుడు ఆ పాము మెల్లగా క్రిందికి దిగి కనిపించకుండా పోయింది. వెంటనే అందరు ఆ ఊయల తొట్టిలో వున్న నన్ను కదిపి చూశారు. పరీక్షించారు. క్షేమముగా వున్నది అని గ్రహించారు. అదే రోజుల్లో మా నాన్నగారు కూడా చాలా అనారోగ్యముగా వుండేవారు. చెవినొప్పి, కళ్ళు కనిపించకపోవడం ఇలాంటివి జరుగుచూ వుండేవి.

ఈ విధముగా కొన్ని రోజులు జరిగిన తరువాత మా నానమ్మ గారికి పూనకము వచ్చి నేను నాగదేవతను ఈ గృహములో మీకు శోధనలు, సమస్యలను తెస్తువున్నది నేనే అని చెప్పింది. అప్పుడు మా నాన్నగారు గతమును గుర్తు చేసుకొని నాన్నగారు చేసుకున్న తీర్మానం ప్రకారంగా సీతామహాలక్ష్మిగా వున్న నాకు నాగమణిగా నమకరణం చేశారు.

**మొదటి కూతురును బలి అడుగుట:**

అప్పటి నుంచి కొన్ని సంవత్సరములు మా కుటుంబంలో మేము మంచిగానే జీవించాము. తదుపరి కొన్ని సంవత్సరములు జరిగిన తరువాత మా నాన్నగారు నాకు ఒక సంబంధంను చూశారు. సాధారణ ఉద్యోగము చేస్తూ వున్న భీమవరపు వాసి సూర్యనారాయణ గారితో నా వివాహం జరిపించారు. వివాహము జరిగిన తరువాత రెండవ సంవత్సరములో నేను గర్భమును ధరించి మొదటి కుమార్తెను పొందాను. తదనంతరం మరలా మూడు సంవత్సరాల తరువాత రెండవ కుమార్తెను ప్రసవించినప్పుడు నా మొదటి కుమార్తెను బలి యివ్వమని ఒక కురువృద్ధురాలు తెల్లని జుట్టుతో నాతో కలలో మాట్లాడుతోంది. నీవు చాలా శ్రమలు, కష్టాలు పడుతున్నావు.

నీ మొదటి కుమార్తెను నాకు బలిగా అర్పిస్తే నేను కొంత ధనము ఇస్తాను. నీ కష్టాలు, శ్రమలును తీర్చేస్తాను అని చెప్పింది. నేను ఆమె మాటలను తిరస్కరించి వెళ్ళిపొమ్మని చెప్పాను. వెంటనే వెళ్ళిపోయింది.

నేను రెండవ కుమార్తెకు జన్మనిచ్చిన 21వ రోజున అర్ధరాత్రి ఒంటి గంట సమయములో నాకు వాంతులు, విరోచనములతో, ప్రాణాపాయ స్థితిలో వుండి స్పృహ తప్పి పడిపోయాను. నా భర్తగారు చూసి మంచంపై పడుకొనబెట్టి తన బంధువులను తీసుకురావటానికి వెళ్ళాడు.

**సిలువలో నుండి మాట్లాడిన దేవుని స్వరము:**

" ఆ సమయములో దేవుడు నా ప్రక్కన సిలువలో వ్రేలాడుతున్న రూపంలో కనిపించి ఆ సిలువలో నుండి తన కుడి హస్తమును నాపైన వుంచి స్వరముతో అమ్మా! మరణభయము వద్దు. నేను నీకు తోడుగా వుంటాను అని చెప్పుతూ వుండగానే నా ఆత్మ కొంతదూరము వెళ్ళినట్లుగా నేను చూస్తున్నాను. దేవుడు నాతో పలికిన మాట వినగానే నా ఆత్మ నాలోనికి తిరిగి వెలుగువలె ప్రవేశించింది ". ఇదంతా జరిగిన తరువాత మా భర్తగారు వారితో కూడా కొందరు బంధువులు వచ్చారు. నాకు కనిపించిన దృశ్యమును నేను వారితో చెప్పాలనుకున్నాను. నాలో వున్న శరీర బలహీనతను బట్టి ఈ జరిగిన విషయమును చెప్పలేక పోయాను. వెంటనే హాస్పిటల్‌కు తీసుకువెళ్ళారు. సంస్థకు చెందిన పాస్టర్ నికోలస్ " నాగమణి గారు చాలా అనారోగ్యముతో వున్నదని చర్చ్ గంట కొట్టినప్పుడు వెంటనే ఇద్దరు వైద్యులు వచ్చి పరీక్షించారు. నాగమణి గారు చనిపోయారని తెలియపర్చారు. ఈ విషయము నా భర్తగారు చర్చి ఫాదర్ నికోలస్ గారితో చెప్పారు. వెంటనే మరణ అత్యవసర గంట కొట్టమని చెప్పారు. మరలా ఆ గంటను కొట్టినప్పుడు సీనియర్ వైద్యులు వచ్చి పరీక్షించి చూచి చివరి ప్రాణముతో వున్నది అత్యవసర వైద్యానికి (ఐ.సి.యు.) తీసుకువెళ్ళి వైద్యమును చేయమని చెప్పారు. వెంటనే నికోలస్ గారు తన ప్రత్యేకమైన గదిలోనికి వెళ్ళి నిలువు మోకాళ్ళపైన నిలబడి నా కొరకు ప్రార్ధన చేయుచుండగా దేవుని స్వరము నికోలస్ గారితో ఈ విధముగా మాట్లాడుచున్నది. " ఈమె నా కుమార్తె " నా నిమిత్తమై భూలోకములో సాక్ష్యమిచ్చుటకై నేను ఏర్పరచుకున్న నా కుమార్తె ఈమె చనిపోదు అని మాట్లాడారట". నికోలస్ గారు ప్రార్ధన ముగించుకొని తన రూమ్‌కి వెళ్ళి హాస్పిటల్‌కు వచ్చారు. నికోలస్ గారు వచ్చి చూడగా నా ఆరోగ్యం మంచిగా వుంది.

**మండుచున్న పొదలో నుండి మాట్లాడిన దేవుని స్వరము :**

ఒక రోజు నేను పడుకొని నిద్రిస్తున్నప్పుడు ఒక దర్శనమును చూస్తున్నాను. ఒకాయన నన్ను చెట్లు కలిగిన అడవి ప్రాంతమునకు తీసుకువెళ్ళాడు. అక్కడ అన్ని మొగలిరేకులు లాంటి పొదలు అనేకముగా వున్నాయి. అయితే మధ్యలో ఒక పొద వున్నది. పచ్చగా వున్న ఆ పొదలో అగ్ని మండుచూ వున్నది. కాని పొద కాలిపోవటం లేదు. నేను తదేకంగా చూస్తున్నాను. ఆ పొదలోపల నుండి ఒక స్వరము నాతో మాట్లాడుచున్నది. నేను యెహోవాను, నేను యెహోవాను, నేనే యెహోవా యీరేను అని గొప్ప స్వరమును వింటున్నాను. అప్పటి వరకు మండుచున్న పొద క్షణంలోనే ఆగిపోయింది.

మోషే గొర్రెలను మేపటానికి హోరేబు పర్వతముకు వచ్చాడు. అక్కడ ఆయనకు ఒక పొద మండుతూ కనిపించింది. కానీ అది కాలిపోలేదు. వింతగా వుంది. దగ్గరకు వెళ్ళి చూద్దాం అని అనుకున్నాడు. అలా వెళ్ళేసరికి దగ్గరకు రావద్దు నీ చెప్పులు విడువు నీవు నిలబడివున్న స్థలము పరిశుద్ధ స్థలము అని పొదలో నుండి ఒక స్వరము వినిపించింది. దేవుడే తన దూత ద్వారా మాట్లాడుతున్నాడు. కనుక మోషే తన ముఖాన్ని కప్పుకున్నాడు. నిర్గమ 3:1 నుండి 5 వరకు.

ఈ విధముగా నన్ను పిలుచుకొని నా స్థితిని చూస్తూ పోషిస్తూ వున్నాడు నా దేవుడు. నికోలస్ గారి ద్వారా మాట్లాడిన విధానము ప్రకారము నాతో కూడా ప్రత్యక్షంగా మోషేను పిలచిన విధంగా నన్ను దర్శనము చూపిస్తూ పిలవడము జరిగింది. మా సొంత గ్రామములో పాస్టర్ ఇస్సాకు గారితో దేవుడు పరిచయం చేశాడు. అక్కడ దేవుని సన్నిధిని ఆరాధించుటకు వెళ్ళేదానను. ఆ పాస్టర్ గారితో నేను సువార్తను ప్రకటించు చున్నాను.

**రెండవ కుమార్తె చనిపోవడము, నా భర్త త్రాగుడు బానిసత్వమును కొనసాగించడం:**

నా దేవునితో కూడా దగ్గరగా నేను సహవాసం చేస్తూ వున్నప్పుడు నేను బాగా ఆత్మీయంగా కొనసాగుచూ వున్నప్పుడు ఒక విషాదమైన సంఘటన జరిగింది. నా రెండవ కుమార్తె చనిపోయింది. ఒక్కసారిగా ఈ దుర్ఘటనతో కుమిలిపోయాను. దు:ఖ శోకముతో నిండిపోయాను. అయినను దేవుడు ఇచ్చాడు. ఆయనే తీసుకున్నాడు అన్న లేఖనములతో నన్ను, నా సహచరులు బలపరిచారు. సరే! జరిగినదంతయు మరచిపోయి నా దేవుని యొక్క సన్నిధిలో కొనసాగుచూ బలపడుచూ వున్నాను.

ఈ సమయంలో రెండవ కుమార్తె చనిపోయిన తరువాత నా భర్త గారు త్రాగుడు బానిసత్వానికి, చెడు వ్యసనములకు లోబడి యున్నాడు.

తదుపరి మూడు సంవత్సరముల తరువాత నేను నా దేవునితో అడుగుచున్నాను. నాకు ఒక కుమారున్ని దయ చేయమని అప్పుడు నాకు గర్భము తెరవబడింది నేను గర్భినిగా వున్నాను. నా భర్తగారు త్రాగి నానా హంగామాతో భయంకరముగా భూతులు మాట్లాడుచూ వస్తూవున్న సమయంలో నేను ఇంటిలో తిను బండారములు చేయుటకు ఒక బాండిలో నూనె వేడి చేస్తూ వున్నాను. ఆ బాండిలో వున్న నూనెను తీస్తూ నా చేత్తో పట్టుకొని వున్నాను. నా భర్తగారు దూషిస్తూ వస్తుండగా నా చేతిలో వున్న ఆ బాండీలో నూనె కంగారులో నా కాళ్ళపైనే పడిపోయింది. నేను ప్రసవ దినాల్లో వున్నాను. కనుక నా కాళ్ళు చాలా వాపులు వున్నవి. నీరు పట్టింది. ఆ సమయంలో నా కాళ్ళపైన పడిన నూనె ద్వారా నాకు ఎలాంటి అపాయము కలుగలేదు. నా భర్తగారు నన్ను కొట్టడానికి వచ్చి అక్కడ జరిగిన విధానము చూసి ఆశ్చర్య పోయి ఏమి అనలేదు. కారణమేమిటంటే దేవుని యొక్క మహిమ నాపై ఉన్నది కనుక నాకు ఏమీ అపాయము కలుగలేదు. క్రమేపి కొన్ని దినముల తరువాత నా ప్రసవ దినములు నిండి నేను ప్రసవించాను. చక్కని కుమారున్ని నా దేవుడు నా మనవి విని ఆలకించి ఇచ్చాడు.

**బాప్తిస్మము తీసుకొనుట:**

నేను ఒక తీర్మానం కలిగివున్నాను. నా దేవుడు మంచి కుమారుడ్ని ఇచ్చాడు. మరి ఇప్పటి వరకు నేను ప్రార్ధనకు పోతున్నాను, వస్తున్నాను, కానీ నా జీవితములో ఏదో ఒకటి కొరతగా వున్నట్లుగా వుంది. ఇప్పటి వరకు కూడా నేను రక్షణ అనుభవములో వున్నాను. కానీ బాప్తీస్మము మాత్రము తీసుకొనలేదు.

ఇది మొదలుకొని నేను బాప్తీస్మమును తీసుకొని సంపూర్ణంగా మార్చబడాలి అని ఒక ధృఢమైన సంకల్పముతో ముందుకు కొనసాగి మా భర్త గారికి తెలియకుండా బాప్తీస్మము తీసుకొనుటకు ఇస్సాకు గారి ద్వారా నేను భీమవరం పాస్టర్ గారు టి.టి. సామేలు గారి దగ్గరకు వెళ్ళి నేను ఆయన గారితో చెప్పాను. వెంటనే సంతోషముతో పాస్టర్ గారు నన్ను ప్రోత్సహించారు. మూడు దినములు ఉపవాసము వుండి దేవుని సన్నిధిలో ప్రార్థించి సిద్ధపాటు కలిగి వున్నాను. వారి ద్వారా బాప్మీస్మము తీసుకొన్నాను. అప్పటి వరకు నాగమణిగా వున్న నా పేరును మణెమ్మగా మార్చి నూతన జీవితమును ప్రసాదించాడు నా దేవుడు.

నా యొక్క ననూతన జీవితమును ప్రారంభించాను. అయితే నేను బాప్తీస్మము తీసుకున్నట్లుగా మా  భర్త గారికి తెలిసిపోయింది. మద్యము త్రాగి, డ్రగ్స్ లాంటివి సేవించి ఎప్పుడు నిషాలో వుండేవాడు. కనుక నన్ను ఎప్పుడూ హింసించేవాడు. అయితే నేను  బాప్తీస్మము తీసుకున్నాను అని తెలిసినప్పుడు మునుపటి కంటే ఎక్కువగా బాధపెట్టాడు, కొట్టాడు, ఒక దినము మధ్యాహ్న కాలములో పొయ్యి మీద అన్నము ఉడికించుచూ ఇంటిలోపల వున్నప్పుడు నా భర్తగారు దూషిస్తూ వచ్చి నా జుట్టు పట్టుకొని కొట్టడం జరిగినది. ఆ కొట్టిన సమయంలో నేను అన్నం పొయ్యి మీద పెట్టి వచ్చాను కనుక ఆ ఉడికిన అన్నమును కలియ తిప్పలేదు. ఆయన కొట్టిన కంగారులో త్వరగా వెళ్ళి గరిట పెట్టి తిప్పవలసినది, కానీ నేను నా యొక్క చెయ్యి పెట్టి త్రిప్పాను. కానీ నాపైన దేవుని యొక్క మహిమ వున్నది కనుక నాకు ఏమీ కాలేదు. దేవునికి మహిమ కలుగును  గాక !

**దైవ ప్రేరణతో ఉపవాస దినములు:**

" నా కుమారునికి మూడు సంవత్సరములు కలిగి యున్నప్పుడు, నాతో ప్రత్యేకరీతిగా నా ప్రభువు మాట్లాడటం జరిగింది. నలభై దినముల ఉపవాసములు వుండమని చెప్పాడు ". అప్పుడు నా సహదాసుడు ఇస్సాకు గారితో చెప్పాను. ఆ బ్రదర్ అన్నాడు ఇప్పుడు మన వూరిలో వర్షాలు బాగా పడుచున్నవి. వద్దమ్మా ఆలోచించు అని చెప్పారు. మీరు హిందువులు కనుక ఉపవాసము వున్నప్పుడు ఏదైనా జరిగరానిది జరిగితే మీ వాళ్ళు మమ్ములను ఈ ఊరిలో వుండనివ్వరు వద్దు అన్నారు. కాని దేవుడు చెప్పాడు కనుక నేను ఉపవాసం వుంటాను అని చెప్పాను. నాపైన దేవుడు ఒక భారాన్ని పెట్టాడు అని గ్రహించాను.

ఆ రోజుల్లో నాతో దేవుడు ఆ విధంగా ఎందుకు చేయించాడంటే మా గ్రామములో యేసుక్రీస్తు ప్రభువు వారంటే ఎవరికి తెలియదు. కారణం యేసుక్రీస్తు ఒక తక్కువ జాతికి, తక్కువ కులాలకు చెందిన దేవునిగానే చూసేవారు. వారితో పాటు దేవుడు నన్ను ఏర్పాటు చేసుకున్నాడు. ఈ నలుబది దినములు ఉపవాసములో కూర్చున్నప్పుడు ఇస్సాకు బ్రదర్‌తో మా హిందువులు చెప్పేవారు. ఏమి తెలియని మణెమ్మను మీ కులము లోనికి దింపి ఆమెతో ఉపవాసాలు చేయిస్తున్నారు. ఆమెకు జరగరానిది జరిగితే ఈ గ్రామంలో క్రైస్తవులు అనేవారు మిగలరు జాగ్రత్త అని హెచ్చరించారు.

నేను ఉపవాసములో వుంటూ దేవుని సన్నిధిలో ప్రార్ధనలో వున్నప్పుడు వర్షాలు పడటం ఆగిపోయినవి. అప్పటి వరకు వర్షాలు కురుస్తున్నవి. నేను ముందుగానే చెప్పాను. ఉపవాసములో వుంటున్నాను వర్షము ఆగిపోతుంది అని చెప్పాను. అయితే నా ప్రభువు చెప్పినట్లుగానే వర్షము ఆగిపోయింది. ఒక ఇరవై ఐదు రోజులు జరిగిన తరువాత గ్రామ పెద్దలు అందరు కూడి ఏమిటి ఇంత ఘోరముగా ఎండలు కాస్తున్నవి. చెరువులు ఎండిపోయినవి. పంటలన్ని ఎండిపోయినవి. పశువులకు గడ్డి లేకుండా పోయింది. త్రాగడానికి నీళ్ళు లేకుండా పోయింది. ఏమిటి ఇంత దుర్భరమైన పరిస్థితి ఏర్పడింది అని ఒకరినొకరు సంభాషించుకుంటూ అందరూ కలిసికట్టుగా మాట్లాడుకొని ప్రక్కనే ఒకబాబు (పిల్లవాడి)ని పిలచి అక్కడ మణెమ్మ గారు ఉపవాస ప్రార్ధనలు చేస్తుంది. ఆమె దగ్గరికి పోయి వర్షము ఎప్పుడు వస్తుందో కనుక్కొని రమ్మని ఆ బాబును పంపించారు. నన్ను అడిగినప్పుడు వెంటనే నేను చెప్పాను. నా ప్రభువును అడిగి చెబుతాను అని చెప్పినప్పుడు ఆ బాబు తిరిగి వెళ్ళిపోయాడు. మరలా నేను ప్రార్ధనలో వున్నప్పుడు ఆ బాబు మరలా వచ్చి అడిగాడు.

అప్పుడు నేను ఆరాధిస్తున్న దేవుడు ఒక దర్శనమును చూపిస్తూ నాతో మాట్లాడుతున్నాడు. ఉరుములు, మెరుపులు ఒక గొప్ప వెలుగులో నుండి మాట్లాడాడు. మణెమ్మ నీవు ఈ నలుబది దినములు జయకరముగా ముగించిన మూడు దినములలో వర్షము పడుతుందని చెప్పారు. వెంటనే ఆ బాబుకు చెప్పాను. వెళ్ళి ఆ పెద్దలకు చెప్పాడు చిన్న పిల్లవాడు. నన్ను నలభై దినములు దేవునికి ఇష్టరాలుగా మార్చాడు. నలుబై దినములు ఉపవాసం దేవునికి జయకరంగా మహిమకరంగా జరిగించాడు. ఆయన మాట్లాడిన ప్రకారముగా ఉపవాసము ముగించిన మూడు దినములు జరిగిన తరువాత కుంభవర్షం పడటం మాకు ఆశ్చర్యమును కలుగ జేసింది.

నా యొక్క ఉపవాస దినములు ముగించుకొనిన ఆరు దినములు జరిగిన తరువాత మా గృహములో నిజ జీవితములో మమ్ములను శోధించుటకు సాతాను ఒక అర్ధరాత్రి సమయములో మా గృహమునకు చుట్టు వున్న ప్రాంతములో వాడు తిరుగుతూ నన్ను పిలుస్తున్నాడు. గొప్ప శబ్దము చేస్తున్నాడు. నన్ను భయపెడుతూ వున్నాడు. నేను నా భర్తగారిని పిలిచి చెప్పాలని ఆలోచించాను కానీ, నా భర్తకు చెబితే భయపడతాడని గ్రహించాను. అలాగే నా భర్తగారు కూడా చూస్తున్నారట. ఆ సాతాను పెడుతున్న ఆ గందరగోళాన్ని నా భార్య చూస్తే భయపడుతుంది అని గ్రహించి నా భర్తగారు అలాగే పడుకొని వున్నారు. మా యిద్దరిని భయపెడుతూ వాడి వికృత

చేష్టలతో మణెమ్మ అని నన్ను పిలుస్తున్నాడు. ఒక్కసారి బయటకు రా! నేను ఒక విషయము చెబుతాను అని అంటున్నాడు. మీ గృహము చుట్టూ అగ్ని కంచె వుంది. అందుకే నేను మీ గృహములోనికి రాలేక పోతున్నాను అని చెప్పాడు. రాత్రంతా ఈ విధముగా మాకు సాతానుకు పోరాటం జరిగింది. వాడు ధరించుకొన్న చొక్కా పైన 666 అనే ముద్ర వుంది. మూడు గంటల వరకూ పోరాడాడు. తెల్లవారింది అప్పుడు మా భర్త నాతో చెబుతున్నాడు. ఏమండి రాత్రంతా నాకు నిద్రలేదు అని చెప్పారు ఎందుకు ? అని అడిగాను. నేను చెప్పాను నాకు నిద్రలేదండీ అని. ఆయన అంటున్నారు ఎందుకు అని ? మేము ఇద్దరం ఒకరినొకరం ఆ రాత్రి జరిగిన సాతాను వికృత చేష్టలను పంచుకున్నాము. మీరు భయపడతారని నేను నిద్ర లేపలేదు అంటే నేను కూడా మిమ్ములను అందుకే నిద్ర లేపలేదు అని మాట్లాడుకున్నాం. అక్కడి నుండి ఇంకా షోధించడం ప్రారంభించాడు. భార్య, భర్తల మధ్యలో గొడవలు పెట్టడం ప్రారంభించాడు. అయినను నా దేవుని సన్నిధిని వదలక నిత్యము ప్రార్ధించుచూ నా ప్రభువుతో సహసావం చేస్తూ వున్నాను.

**నా భర్త చిత్రహింసులు పెట్టుట:**

ఈ విధంగా జరుగుచున్న తరుణములో మా భర్తగారు బాగా త్రాగిన మైకంలో వచ్చి ఇంట్లో వున్న నన్ను ఏ కారణం లేకుండా మాట మాత్రమైన పలుకరించకుండా ఒక్కసారిగా నాపైన పడి కొట్టడం ప్రారంభించాడు. నన్ను ఎందుకు కొడుతున్నాడో అర్ధం కావడం లేదు. నేను ఒక్క మాటయైన మాట్లాడలేదు. తలపగిలి పోయేలా కొట్టాడు. రక్తమంతా దారలుగా కారుతోంది. ఆ రక్తపు మడుగులో పడిపోయాను. అయినను నన్ను కొట్టి పట్టించుకోకుండా వెళ్లిపోయాడు. అప్పటి నుండి నా మొదడు లోపల రక్తము గడ్డలు కట్టడం వలన చాలా దినములు బాధతో దేవుని ఆరాధిస్తూ వున్నాను. ఒకరోజు రాత్రి నేను భరించలేనంతగా బాధ కలిగింది. ఇదంతా జరిగిన రెండు సంవత్సరాలకు (నా వెనుక భాగమున నా తలను పట్టుకొని అపరేషన్ చేస్తున్నట్లుగా ఒక వ్యక్తి నిలబడి వున్నారు. నా తల వెనుక భాగమును తెరచి నా మెదడులో వున్న రక్తపు గడ్డలను తీసి క్రింద పడవేశాడు. వెంటనే నేను వెనక్కి తిరిగి చూశాను. అప్పుడు ఒక గొప్ప ఎత్తు వున్న వ్యక్తి నిలువుటంగి వేసుకొని వెళ్లి పోతూ కనిపించాడు. క్రిందకు చూసే వరకు క్రింద రక్తపు గడ్డలు పడివున్నవి. అప్పటి నుండి నా తలలో మంచి ఆలోచనలు వచ్చాయి. నా తలను నా ప్రభువు స్వహస్తములతో నన్ను తాకి స్వస్థపరచాడు. నేను ఏమిచ్చి ఆ ఋణం తీర్చుకోగలను. నా చెడిపోయిన

హృదయమును తప్ప ఆ శోధనల్లో కూడా నా దేవుని మరచి పోకుండా ఆరాధించేదానను. అందరూ నాతో పాటు వుండే స్నేహితులు, చుట్టు ప్రక్కల వారు అంటూ వుండేవారు ఎంత హింసించినా ఆమె మరల తిరిగి ఒక్కమాటైన తన భర్తను అనదు. ఎంత మంచి హృదయమును దేవుడు ఆమెకు అనుగ్రహించాడు అని అంటూ వుండేవారు.

మరల రెండవసారి మా భర్త నన్ను కొట్టి చిత్రహింసలు పెట్టుచున్నప్పుడు "దేవుడు నాతో ఒక మెల్లని స్వరముతో మణెమ్మా ! అని పిలిచాడు, దర్శించాడు. నీ భర్త నిన్ను హింసిస్తున్న హింసను నేను చూశాను. నీవు పడే శ్రమను, నీవు పడే వ్యాకులమును నేను చూస్తున్నాను. అయితే నీకు ఆటంకముగా వున్న నీ భర్తను నేను తీసుకుంటాను " అని నాతో మాట్లాడినప్పుడు నా హృదయంలో నుండి గొప్ప ఆవేదనతో గట్టిగా అరచి బిగ్గరగా కేకవేస్తూ ఏడ్చాను. ఒక క్షణములో నా గుండెల పైన ఏదో పెద్ద రాయి పడినట్లుగా నా హృదయమంతా బరువెక్కింది. నేను దు:ఖముతో ఏడ్చాను ! ప్రార్ధించాను. నా ప్రార్ధన ఆలకించి మరలా నా భర్తకు ఆయుష్షును పెంచాడు ఆ ప్రభువు.

<u>2 రాజులు 20:1 :</u>

అప్పటికి దేవుని యందు నా యొక్క జీవితము ధన్యకరముగా కొనసాగుతూ వుంది. నా భర్తగారు మారి నూతన జీవితమును కొనసాగిస్తారేమో ! అనుకున్నాను కాని పాత జీవితంలోనే వున్నారు. పలుమార్లు హింసిస్తూ వస్తున్నాడు. మరలా పదునైదు సంవత్సరాలు చివరి ఒక దినమున నా భర్తగారు మద్యమును సేవించి ఆ మైకములో ఇంటిలో నేను పని చేసుకొనుచుండగా ఒక్క ఉదుటున నాపై పడి నా జుత్తు పట్టుకొని బాగా కొట్టాడు. నేను సృహ కోల్పోయి పడిపోయాను. అయినను మరలా ఒక పెద్ద కఱ్ఱను తీసుకొని కొట్టటానికి వస్తున్నప్పుడు మా అక్కయ్య గారి అబ్బాయి వచ్చాడు. నా భర్త నన్ను కొట్టడమును ఆ అబ్బాయి చూచి పరుగు పరుగున వచ్చి ఆ యొక్క కఱ్ఱను వెనుక భాగము నుండి పట్టుకొని బాబాయ్ ఎందుకు చిన్నమ్మను అలా కొడుతున్నావు ? ఏమైంది నీకు అని ఆ అబ్బాయి ఆయన ఇద్దరు కూడా ఆ కఱ్ఱతో అటు ఇటు లాక్కుంటు కొంత సేపు పెనుగులాడారు. తరువాత ఆ అబ్బాయి ఆ కఱ్ఱను వదివేశాడు. వదిలిన వెంటనే ఆ స్పీడ్‌లో మా భర్తగారు క్రింద పడిపోయారు. అక్కడ ఒక పెద్ద రోలు వున్నది దానిపై పడిన తరువాత ఇక లేయలేదు. వెంటనే మా బాబు చాలా భయపడి నా దగ్గరకు పరుగెత్తి సృహ కోల్పోయి వున్న నన్ను బలవంతంగా

లేపుతూ భయంతో అరుస్తూ చిన్నమ్మా బాబాయ్ పడిపోయారు తొందరగా రామ్మా ! అని బిగ్గరగా అరుస్తూ నా ముఖము పైన నీళ్ళు చల్లిలేపారు. అప్పుడు నేను పరుగెత్తుకుంటూ వెళ్ళి నా భర్తను కదిపి చూశాను. తనలో చలనం లేదు. ఏడుస్తూ మరలా లేపాను. ఏ మాత్రము కదలటము లేదు. నాకేమి అర్థం కాలేదు. నా కళ్ళు మబ్బులు కమ్మాయి. అబ్బాయి మరల నీళ్ళు చల్లి లేపాడు. నా భర్తను చూస్తూ ఏడుస్తూ వున్నాను. నా ప్రభువు మాట్లాడుచున్నాడు అది గ్రహించాను. అలా పైకి కన్నులు ఎత్తి ఆకాశం వైపు చూశాను. మణెమ్మ నీతో కొన్ని సంవత్సరముల క్రితము నీ దేవుడునైన యెహోవాను మాట్లాడాను జ్ఞాపకము ఉందా ! అని చెప్పాడు. నేనైతే మరచి పోయాను. నా ప్రభువు మరచిపోలేదు. అందుకే లేఖనములు చెబుతూ వున్నవి. నీ తల్లిదండ్రి నిన్ను మరచినా నేను నిన్ను మరువను అని చెప్పిన " దేవుడు " వెంటనే నాకు గుర్తు చేస్తున్నాడు. "నీకు ఆటంకముగా వున్న నీ భర్తను నేను తీసుకుంటాను అని చెప్పాను గదా ! " ఆ సమయం, ఆ నిర్ణయం కాలం ఇప్పుడే వచ్చింది కనుక నీ భర్తను నేను తీసుకుంటాను అని చెప్నాడు. వెంటనే పెద్ద స్వరముతో ఏడ్చాను. మా ఇంటికి ప్రక్కన ఉన్నవారు ఇక్కడ జరిగిన విధానమును చూసి వెంటనే పోలీసు వారికి సమాచారం అందించారు. పోలీసు వారు వచ్చి ఏమి జరిగింది ? అని అక్కడ వున్న వారి నందరిని విచారించారు.

**దైవ ప్రణాళికలో జైలు జీవితము:**

నా దగ్గరకు వచ్చి నన్ను అడుగుచున్నారు ? నేను చెప్పాను సార్ ! నా భర్తగారు నన్ను బాగా కొడుతున్నాడు. ఒక కర్రను తెచ్చుకొని నన్ను కట్టడానికి వచ్చారు. వెంటనే నేను ఆ కర్రను పట్టుకొన్నాను. ఆయన నేను ఇద్దరం ఆ కర్రతో పెనుగులాడుచూ వున్నాము. అంతలో నేను ఆ కర్రను వదిలేశాను. అక్కడ వున్న రోటిపై పడి ప్రాణము విడిచాడు అని చెప్పాను. అయితే మీరు రండి పోలీస్ స్టేషన్‌కు అని నన్ను తీసుకెళ్ళారు.

నేను పోలీస్ వారితో ఒక అబద్ధం చెప్పాను. ఏమిటి అనగా అక్కడ మా అక్కయ్య గారి అబ్బాయి మమ్ములను ఊరి నుండి చూడటానికి అతను వచ్చాడు. ఆ సమయంలో నా భర్తగారు నన్ను కొట్టి పడేశారు. నేను స్పృహ కోల్పోయాను మా అక్కగారి అబ్బాయి నా భర్త పెనుగులాడారు. ఆ అబ్బాయి ఆ కర్రను విడిచి పెట్టినందున ఆ రోటిపై పడి ప్రాణము విడిచాడు. మమ్ములను చూడటానికి వచ్చిన ఆ అబ్బాయి పైన నింద పెడితే మా అక్కగారు బాధ పడుతుందని, నన్ను ఎంత మంది పోలీసులు అన్ని విధాలుగా అడిగినా నా మీదనే ఆ నిందను పెట్టుకుని నేనే పోలీస్ వారికి

లొంగిపోయి వారితో వెళ్ళి పోయాను. తరువాత పోలీస్ వారు మా యింటికి వెళ్ళి మరలా విచారణ జరిపారు. నా ద్వారా జరిగిన పనికాదని మా అక్కయ్య గారి అబ్బాయి ద్వారా జరిగిందని తెలుసుకొని నన్ను మరలా అడిగారు. అయినప్పటికి నా ద్వారానే జరిగిందని ఖచ్చితంగా చెప్పాను. చెరసాలకు వెళ్ళడం జరిగింది. అప్పుడు మా బంధువులకు మేము ఫోన్లు చేసి ఇక్కడ పరిస్థితిని వివరించి చెప్పాము. ఎవ్వరూ కూడా రాలేదు. కారణమేమిటంటే వారు ఇద్దరు ఎప్పుడూ అంతేలే ఆయన త్రాగుచూ కొడుతూ వుంటాడు అని నిర్లక్ష్యంగా ఎప్పుడూ కూడా రాలేదు.

తరువాత అసలు విషయము తెలుసుకొని బంధువులు అందరూ వచ్చారు. అప్పటికి నన్ను చెరసాలకు తీసుకుపోయారు. అందరూ చాలా బాధపడ్డారు. నేను ఆ చెరసాలకు వెళ్ళినప్పుడు సిగ్గుపడుతూ ఏమిటి ఇదంతా నాకే జరుగుతుంది. ఎందుకు నేను బ్రతికివున్నానా అనిపించింది. భారముతో బరువెక్కిన హృదయముతో నేను ఏమి చేయలేక నిస్సహాయ పరిస్థితిలో తలవంచుకొని ఎవ్వరివైపు చూడక నేను చెరసాలలో వున్నప్పుడు "నేనే నిన్ను తీసుకుని వచ్చాను. నీ ద్వారా ఇక్కడ వున్న నేరస్తులకు ఇంకా అనేకులకు నా సువార్త మానమును నీ ద్వారా వీరికి తెలియచేయుటకు నిన్ను ఏర్పరచుకున్నాను. నీవు బాధపడకు నీవు నిర్దోషివి అని నాతో చెప్పాడు ".

దేవుడు నాతో మాట్లాడిన తరువాత నా భర్తగారు చనిపోయిన 11వ రోజున మా ఆడపడుచు చెరసాల లోనికి వచ్చి నాతో స్నానం చేయించి ఆ మెట్టెలు తీసేయమని చెప్పింది. నేను స్నానం చేసి మెట్టలు తీసి బకెట్‌లో వేసి అక్కడ నాతో పాటు చెరసాలలో ఒక చాకలి అమ్మాయి వుంది. ఆమెతో ఆ మెట్టెలు తీసుకోమని చెప్పాను. ఆ అమ్మాయి అంటుంది నేను జీవిత ఖైదు అనుభవించేదానను. నాకెందుకమ్మా మెట్టెలు అని చెప్పింది. నాతో ప్రభువు మాట్లాడుతున్నాడు. ఈమె ఒక ఆరు రోజుల్లో బయటకు వెళుతుంది అని నా ప్రభువు చెప్పమన్నాడు నా ప్రభువు. నేను చెప్పాను. ఆమె అంటుంది అమ్మా ! బయకటు వెళ్ళినా నా అనేవారు నాకు ఏవ్వరు లేరంది. అప్పుడు నా ప్రభువును గూర్చి విశ్వాసమును గూర్చి మాట్లాడినప్పుడు ఆమె విశ్వాసమును చూపింది. ఆమెతో చెప్పిన రోజు నుండి ఆరో రోజున జడ్జి గారు కోర్టుకు పలిపించారు. ఆమె వెళ్ళింది. జడ్జిగారు చెప్పారు. నీకు క్షమాబిక్ష క్రింద మిమ్ములను విడుదల చేస్తున్నామన్నారు. ఆమె ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఆనందంతో ఏడ్చేసింది. ఇది కలా, నిజమా ! అని అనుకొని వెంటనే జైలర్ గారితో చెప్పింది. మేడమ్ నేను

ఒకసారి మణెమ్మ గారితో మాట్లాడి వస్తానంది. నా దగ్గరకు వచ్చి అమ్మా ! మణెమ్మ గారు మీ దేవుడే నాకు ఈ విడుదలను దయచేశారు. మీదేవుడు చాలా గొప్ప దేవుడమ్మా అని చెప్పి మీ ప్రార్ధన వలన నాకు విడుదల దొరికింది అని చెప్పి ఆ చెరసాలలో అందరికి సాక్ష్యమును చెప్పి వెళ్ళింది. దేవునికి మహిమ కలుగును గాక.

ఈ యొక్క అద్భుతమైన క్రియ జరిగిన తరువాత నాకు చాలా సంతోషము కలిగింది. తదనంతరము నేను ఒకసారి ఆలోచించాను. పరిశుద్ధ గ్రంధములో నుండి యోసేపు యొక్క జీవితమును జ్ఞాపకము చేశాడు.

ఆది 39:40: అదే విధముగా నన్ను కూడా చెరసాలలో ఈ విధంగా దేవుడే వాడుకున్నాడు. ఇంకా అనేకులను కరడుగట్టిన నేరస్తులను సైతం సాతాను యొక్క కబంధ హస్తాలలో నుండి విడిపించుటకు, దేవుడు నన్ను కూడా ఒక పాత్రగా వాడుకున్నాడు. దేవునికి స్తోత్రములు.

ప్రియులారా ! ఈ గొప్ప మొదటి క్రియ చెరసాలలో దేవుడు నా ద్వారా చేయించిన తరువాత అక్కడ వున్న చెరసాల ఖైదీలు నా దగ్గరికి వచ్చి అమ్మా ! మా కొరకు ప్రార్ధించండి అని చెప్పారు. అప్పుడు నిజంగా దేవుని మహాకృప వలన వారి అందరి కొరకు ప్రార్ధించుటకు చెరసాలలో నాకు సమయమునిచ్చాడు. నా దేవుడు, నేనప్పుడు గుర్తెరిగాను. మనుష్యుల ఆలోచనలు కాదు కాని దేవుని యొక్క తలంపులు ఆలోచనలు గంభీరములైనవి వున్నవారైతేనేమి, లేని వారైతేనేమి, మంచి వారైతేనేమి, చెడు వారైతేనేమి, ఏకుల, మత, వర్గ బేధములు లేకుండా అందరి పక్షమున న్యాయము తీర్చే గొప్ప దేవుడు నా యేసు అని నేను తెలుసుకొన్నాను.

అయితే నేను చెరసాలలో వారందరి కొరకు ప్రార్ధించాను. “ నాతో దేవుని యొక్క వాక్కు ప్రత్యక్షమై స్వరము ద్వారా నాతో మాట్లాడుచున్నాడు. వీరిలో అనేకులను ఒక నెలలో విడుదల కలిగించు చున్నాను అని నాతో ప్రత్యక్షముగా మాట్లాడటం ” చెరసాలలో వున్న వారికి అనేక పర్యాయములు సువార్తను ప్రకటించడం క్రీస్తు కొరకు జీవించమని నాకు దేవుడు యొక్క సహాయముతో వారిని ప్రోత్సహించడం జరిగింది. అంతలో దేవుడు చెప్పిన గడువు దగ్గరకు వచ్చింది. అందరూ చెప్పారు. మేము విడుదలై బయటకు పోతే మేము క్రీస్తుకు సాక్షులుగా వుంటాము అని చెప్పడం జరిగింది. దేవుడు వారి పక్షమున వుండి గొప్ప కార్యమును చేశాడు. జైలు సూపరింటెండెంట్ గారు అక్కడ వున్న నేరస్తులను అందరిని పిలిచి మీకు క్షమాబిక్ష క్రింద గవర్నమెంట్ వారు విడుదల చేయమని చెప్పారు అని చెప్పినప్పుడు అందరూ

ఎంతో సంతోషముతో (మణెమ్మనైన) నా దగ్గరకు వచ్చి అందరు మరలా ప్రార్ధన చేయించుకొని దేవుని నామమును హెచ్చిస్తూ వారు విడుదల పొందివెళ్ళి పోయారు. దేవునికి మహిమ కలుగును గాక !

తదనంతరం అక్కడ, నేను ఇంకా కొంత మంది వున్నారు. అయితే ఒక విచిత్రమేమిటంటే నేను ఆ చెరసాలకు పోయిన తరువాత అనేకులు విడుదలై పోతున్నారు కానీ ఎవ్వరు ఆ చెరసాలలోనికి నూతన ఖైదీలు రావటం లేదు. అది గమనించిన ఒక జైలు అధికారి నాతో అంటున్నారు మణెమ్మ గారు ! మీరు వచ్చినప్పటికి నుండి చూస్తున్నాను. అందరు విడుదలై పోతున్నారు, కానీ కొత్తగా ఎవరైనా వస్తారేమో అని చూస్తే యిప్పటి వరకు ఎవ్వరూ రాలేదు. కారణము ఏమిటి ? అని నాతో అన్నారు ఆ జైలు అధికారి.

నేను చెప్పాను అనేకులకు క్షమాభిక్ష పెట్టుటకు వారి (విడుదల) కొరకు దేవుడు నన్ను ఎన్నుకొని వారిని ఈ బానిసత్వపు బ్రతుకులో నుండి ఈ చీకటిలో నుండి వెలుగులోనికి నడిపించుటకు నన్ను పంపించాడు. నేను ప్రార్ధన చేశాను. వారి అందరికి విడుదల దొరికింది అని ఆ అధికారి గారితో చెప్పినప్పుడు అశ్చర్యముగా నా వైపు చూస్తూ మరొక ప్రశ్న వేశాడు. మణెమ్మ గారు మీకు చదువు లేదు కదా మరి ఎలా వారికి బైబిల్ గురించి బోధించి వారిని ఆకర్షించావు అని అడిగాడు. ఆ జైలు అధికారితో చెప్పాను అజ్ఞానినైన నన్ను పరిశుద్ధ పరచి ఆయన మాటలు నాలో వుంచి మాట్లాడాడు అని చెప్పాను.

<u>యుహేజ్కేలు:</u>

తరువాత జైలు అధికారి కూడా నన్ను అర్ధము చేసుకున్నారు. ఈమె మంచి క్రైస్తవురాలు అని తలంచి నా దగ్గరకు వచ్చి అమ్మగారు మీ పండుగ వస్తోంది (క్రిస్టమస్) మీరు పండుగ చేసుకుంటారా ! అని అడిగారు. నేను చెప్పాను పండుగ చేసుకుంటాము అని చెప్పాను. అప్పుడు స్వీట్స్, కేకులు తెప్పించారు. మరుసటి దినమున ఆ పండుగ జైలులో వున్న ఖైదీలు అందరము చాలా సంతోషముగా ఆ పండుగ చేసుకున్నాము, ఆనందించాము. క్రిస్టమస్ పండుగ జరుపుకున్న కొన్ని రోజుల తరువాత మరొక్క పర్యాయము దేవుని యొక్క స్వరము మాట్లాడటం నేను వింటున్నాను. నేను నిన్ను చెరసాలకు తీసుకుని వచ్చాను. ఇక్కడ నా పనిని జయకరముగా ముగించావు. నీవు వచ్చిన పని అయిపోయింది. భయపడకుము నేను నిన్ను ఇక్కడ నుండి విడుదల చేస్తాను అని చెప్పారు. దేవుడు మాట్లాడి మూడు దినముల తరువాత జడ్జిగారు నన్ను

పిలిపించి నిన్ను విడుదల చేస్తున్నాము అని చెప్పారు. నాకు సంతోషం పెరిగింది. ఎందుకనగా దేవుడు చెప్పిన మాట తూ.చ. తప్పకుండా జరుగుతూ వున్నవి. కనుక ఆనందంగా నా యొక్క జైలు దినములను సంతోషముగా ముగించుకుని రావటినికి సిద్ధపడి అక్కడ నాతోటి ఖైదీలతో చెప్పాను. నాకు ఈ చెరసాల నుండి విముక్తి దొరికింది. ఈ రోజు నన్ను విడుదల జేస్తారు అని చెప్పాను. అప్పుడు నాతో పాటు వున్నవారు అంటున్నారు అమ్మా మీరు ఇప్పటి వరకు మా అందరికొరకు ప్రార్థించారు అనేకులు విడుదల పొంది వారి వారి గృహాలకు వెళ్ళిపోయారు. మీ దగ్గర నుండి మీరు యిచ్చిన మెట్టెల వలన ఒక చాకలామెకు విడుదల దొరికింది. కనుక మీ దగ్గర ఏమైనా వుంటే మాకు కూడా ఇచ్చి వెళ్ళమ్మా మాకు గుర్తుగా వుంటాయి అని అడిగారు. నేను చెప్తాను మీకు యివ్వడానికి నా దగ్గర ఏమీ లేవు. నాకు కలిగిందల్లా మీ కొరకు ప్రార్థించడమే అని చెప్పినప్పుడు వారిలో కొందరు నేను కప్పుకున్న దుప్పటి, నా బ్రెష్, నా బట్టలు, యింకా నా చెప్పులు, యిలా నేను వాడుకున్నవి వారంతట వారు తీసుకున్నారు. సరే ఏది ఏమైనప్పటికి నేను వారి అందరి కొరకు ప్రార్థించి నా యొక్క జైలు జీవితాన్ని విజయవంతంగా ముగించుకొని నా దేవుని కృపను బట్టి జైలులో అనేకులు మార్చబడ్డారు. నేను అంతకు రెట్టింపు ఆత్మ విశ్వాసముతో నాలుగు గోడల మధ్య నుండి బయటకు వచ్చాను. దేవునికి మహిమ కలుగును గాక ఆమెన్!

**శ్రమల కొలిమిలో నుండి సువర్ణముగా మార్చబడటము:**

ప్రియ చదువరీ ! నేను జీవించిన జీవితములో నా భర్త ద్వారా పొందిన దెబ్బలతో, లోకములో పడిన కష్టాలు, శ్రమలు, నిందలు, అలాగే జైలులో జీవించిన జీవితము ద్వారా నా దేవుడు నన్ను సువర్ణముగా మార్చి మరలా ఒక సేవకురాలుగా మీ ముందు నిలువబెట్టిన, నా ప్రభువుకు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాను.

నేను చదువులేని దానను కాబట్టి చాలా మంది నన్ను పలు విధాలుగా ప్రశ్నలు వేసినారు. నన్ను నిరాశ పర్చాలని చూశారు. కాని నా దేవుడు గొప్పవాడు. నన్ను ఆ సమయంలో బలపరచే వాడు. కొందరు సేవకులు సైతం (వ్యంగ్యముగా) మాట్లాడుచూ మణెమ్మ నిన్ను దేవుడు పిలిచాడా ? ఎలా పిలిచాడు ? దర్శనము ద్వారానా ! వాక్యము ద్వారానా ! ఎలా పిలిచారు అని నన్ను చాలా శోధించేవారు. కానీ నా దేవునికి నేను యదార్ధంగా వున్నాను. కనుక నా దేవుడు ఒకదినము ప్రత్యక్షముగా నాతో తన మహిమ కలిగిన పరిచర్యను చేయిస్తూ వున్నారు. ఒక రోజు సాయంత్రము నాలుగు గంటల సమయంలో వంట చేసుకుందామని

కూరగాయలు తరుచుచున్నాను. అప్పుడు ఒక పొడవాటి వ్యక్తి చాలా అందముగా వుంటాడు. తన స్వరూపము నేను చూడలేక పోయాను. తెల్లని వస్త్రము దగదగ మెరుస్తూ ఆయన నా వైపు నడుస్తూ వచ్చి వెనుక భాగములో నా భుజములపైన ఒక కాడిని తీసుకొని వచ్చి పెట్టాడు. ఇది నీవు చేయవలసిన పని. నీ బాధ్యత ఈ కాడి ద్వారా దున్నమని నాకు నేర్పిస్తూ కొంతదూరము వరకు వచ్చారు. తరువాత ఆయన వెళ్ళిపోతు ఇది నీకు అప్పజెప్పిన పని నీవు చెయ్యవలయును అని చెప్పి అదృశ్యమై పోయాడు. అప్పటి నుండి ఆయన జ్ఞానము ద్వారా నేను అన్యుల మద్యలోకి వెళ్ళడం జరిగింది. అప్పుడు బోరబండలో నాకు చక్కని గృహమును ఇచ్చాడు నా ప్రభువు. ఆ గృహములో మేము వుండకుండా నన్ను దేవుడు ప్రేరేపించిన విధముగా ఆ గృహమును ప్రార్ధన మందిరముగా నడిపిస్తూ వున్నాను. తదనంతరం ఒక దినమున దేవుడే ప్రత్యక్షముగా ఇరవై నలుగురు పెద్దలతో వచ్చి నాపైన వారి చేతులు వుంచారు. వారితో కూడా నా ప్రభువు నా దగ్గరకు వచ్చి ఆయన చేయి నాపైన వుంచి నూనెతో తైలాభిషేకం చేసి అదృశ్యమైపోయారు. ఇదంతా జరిగిన తరువాత నేను ప్రార్ధిస్తూ వున్నాను. నా దగ్గరకు కొన్ని గొర్రెలను తీసుకొని వచ్చాడు. వాటిని ఏ విధముగా మేపాలో ఏ విధమైన ఆహారము పెట్టాలో బోధించి వెంటనే అదృశ్యమయ్యారు నా ప్రభు! ఇదంతా గ్రహించిన నేను కొందరు దైవజనులను అడిగాను. అప్పుడు వారన్నారు. నీవు సేవ చేయుటకు అర్హురాలవు. వెను దిరగక నీ సేవా జీవితములో ముందుకు కొనసాగమని సలహాలు యిచ్చి నన్ను, నా సేవా జీవితమును ప్రోత్సహించారు.

ఈ విధంగా నేను సేవ ప్రారంభించిన తరువాత బైబిల్ తర్ఫీదు పొందాలని ఆశపడి యున్నాను. అయితే కొంత మంది స్నేహితులను అడిగాను. ఎక్కడైనా సంస్థల్లో బైబిల్ తర్ఫీదు పొందాలి అని చెప్పినప్పుడు మీరు ఎంత వరకు చదివారు అని అనేవారు చదువు కోకపోతే బైబిల్ తర్ఫీదులో చేర్చుకోరుకదా అనేవారు. సరే నేను ప్రార్ధన చేస్తూనే వున్నాను. కొన్ని ట్రైనింగ్ స్కూల్స్‌కి వెళ్ళాను అక్కడ కూడా ప్రిన్సిపాల్ గారు అన్నారు ఇక్కడ చదువు వుంటేనే తర్ఫీదు ఇస్తాము అని చెప్పారు. తరువాత యూసఫ్‌గూడలోని జె.యల్.యమ్. సంస్థ వున్నది. అక్కడకు వెళ్ళి ప్రిన్సిపాల్ డేవిడ్ బొల్లం గారిని అడిగాము. అందరికి విభిన్నమైన రీతిగా మాట్లాడారు అమ్మా బైబిల్ తర్ఫీదుకు చదువుతో సంబంధం లేదు. మీలో ఆసక్తి వుందా ! దేవునికి ఇష్టకరంగా జీవిస్తావా! సైనికురాలివలే పని చేస్తావా, అని ప్రోత్సహించే మాటల ద్వారా నన్ను ఉత్సాహపరిచారు. ఆ సంస్థలో తర్ఫీదు పొందు చున్నప్పుడు గొప్ప గొప్ప సంగతులను

తెలిసి కొనియున్నాను. మర్మయుక్తమైన బోధలు నేర్పించారు. అక్కడ నుండి రెండు సంవత్సరములు కోర్సు పూర్తి చేసుకొని దైవజనులు డేవిడ్ బొల్లం గారి ద్వారా శిక్షణా ధృవ పత్రమును పొంది యింకా దేవుని సేవలో ఉజ్జీవంగా ముందుకు కొనసాగు చున్నప్పుడు దేవుడు నన్ను దర్శించారు. ఆ దర్శనము ద్వారా నేను నడిపిస్తున్న మందిరమునకు నామకరణం చెప్పారు. తదనంతరము నాతో సహ సేవకులు శ్యామ్ జాషువా గారితో ఆ దర్శన విషయమును తెలియ పరచి నప్పుడు నన్ను ఉజ్జీవింప జేసి ఆ దర్శన భావమును వివరిస్తూ (హోలిఫైర్ చర్చి) దేవుని పరిశుద్ధ అగ్ని సంఘము అని నామకరణం చేయుటకు తన దైవ జనులను అభిషేకించి దైవవాక్కులతో ప్రోత్సహించారు. అక్కడి నుండి వెను దిరగక మాకు దేవుడు చూపించిన దర్శనమును పట్టుకొని మా సేవా జీవితమును కొనసాగిస్తూ అనేకులను దేవుని రాజ్యమునకు (మార్గములోనికి) నడిపిస్తూ ఆయనకే మా జీవితమును సమర్పించి దేవుని సన్నిధిలో ఆయన చూపిన మహాకృపను బట్టి మా కుటుంబం అంతయు ఆ నిత్య రాజ్యమునకు సిద్దపాటు కలిగి నిత్యము ఆ పరిశుద్ధుడైన దేవునితో వుండాలని ఆకాంక్షిస్తున్నాము. మా కుటుంబము కొరకు మా సంఘము కొరకు ఈ సాక్ష్యమును చదువుచున్న ప్రతి ఒక్కరు ప్రార్థించగలరు.

అంత మాత్రమే కాదు నా సేవా జీవితములో నా ప్రభు అనేకమైన గొప్ప కార్యములు, చేసి యున్నారు. కొన్ని సాక్ష్యములు మీ ముందు వుంచ యిష్టపడుచున్నాను. మణెమ్మ గారిని ఏర్పరచుకొని దేవుడు చేసిన అద్భుత స్వస్థత కార్యములు దావీదు గారి – 1వ సాక్ష్యము: <u>దేవుడు మణెమ్మ గారిని ఏర్పరచుకొని చేసిన అద్భుత కార్యములు:</u>

భీమవరము దగ్గర కోడవల్లికి చెందిన దావీదు అనే ఒక యవ్వనస్తుడు కొంతకాలముగా భయంకరమైన సమస్యతో బాధపడుచూ వున్నాడు. ముక్కులోనుండి, నోటిలో నుండి రక్తము తరచు వస్తుంటుంది. ఒక దినము ఎక్కువ రాటం వలన భీమవరంలో పెద్ద ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ డాక్టర్లు చెప్పారు ఇది క్యాన్సర్ వ్యాధి అని చెప్పినప్పుడు దావీదుతో వెళ్ళిన బంధువర్గము ఒక్కసారిగా ఉలిక్కి పడింది. అప్పటి నుండి ఆ అబ్బాయితో మాకు సంబంధం లేదు అన్నట్లుగా చూశారు. దావీదు స్వతహాగా ఎవరి సహాయము లేకుండా అనేక ఆసుపత్రులు తిరిగి చూపించుకున్నాడు. అయినా ఫలితం శూన్యముగా కనిపించింది. అందరితో సంతోషముగా వుండాలని అనుకునేవాడు. కానీ ఆ సంతోషం దు:ఖముగా మారింది. అతనికి వున్న ఆ వ్యాధి

వలన ఎవ్వరు కూడా వారి దరి దాపుల్లోకి కూడా రానిచ్చేవాడు కాదు.  ఈ విధముగా వున్నప్పుడు హైదరాబాద్‌లో చూపించాలని వచ్చారు. అయితే ఎర్రగడ్డలో వారి బంధువులు వున్నారు. వారి దగ్గరకు వెళ్ళి తరువాత హాస్పిటల్‌లో చూపించుకుందామని వారి ఇంటికి వెళితే వారికి ముందుగానే వారి గ్రామము నుండి సమాచారము వచ్చింది. దావీదుకు పెద్ద రోగం వుంది. అది అంటువ్యాధితో కూడింది క్యాన్సర్ అని చెప్పారు. దావీదు వారి బంధువల గుమ్మము దగ్గరకు రాకుండానే వారి ఇంటి గేటు దగ్గర వుండి చాలా చాక చక్యముగా దావీదును బయట నుండి బయటకే పంపించారు. ఏమి చేయాలో అర్థం కాక నిర్ఘాంతపోయాడు దావీదు. వెంటనే వాళ్ళ ఊరి సేవకురాలు మణెమ్మ గారు హైదరాబాద్‌లో వున్నారు అని గ్రహించి వారి ఇంటికి వచ్చాడు.

దావీదును చూచిన వెంటనే (మణెమ్మ) నేను సాదరంగా లోపలికి ఆహ్వానించాను. నాకు ముందుగానే తెలుసు దావీదుకు క్యాన్సర్ వుంది అని. అయితే లోపలికి వచ్చాడు. అతనికి వసతి కల్పించాను. భోజనము పెట్టి, చక్కగా ఆదరణ కలిగిన మాటలు నా యేసును గూర్చి చెప్పాను. ఆ రాత్రికి మా గృహములోనే దావీదు వున్నారు. రాత్రి ప్రార్థించాను. ఉదయాన్నే చెప్పాను. ఇప్పుడు సమాధానము కలిగిన వానిగా వెళ్ళు అని చెప్పి పంపించాను. అతను వెళ్ళి హాస్పిటల్‌లో ఇంతకు ముందు ఇచ్చిన రిపోర్ట్సు మరలా డాక్టర్‌కి యిచ్చి మరలా పరీక్ష చేయించుకున్నాడు. అప్పుడు డాక్టర్ గారు ఆశ్చర్యంగా తనవైపు చూస్తూ చాలా ఆశ్చర్యముగా వుంది మీకు వున్న ఆ క్యాన్సర్ వ్యాధి ఇప్పుడు మీలో లేదు. ఏమి జరిగింది అని ప్రశ్నార్థకంగా అడిగాడు. అప్పుడు దావీదు గారు చెప్పారు. నేను రాత్రి మా గ్రామానికి చెందిన సేవకురాలు మణెమ్మగారు ఇక్కడే హైదరాబాద్‌లో వున్నారు ఆమె మంచి దైవజనురాలు. వారి గృహానికి వెళ్ళాను. నా కొరకు ఆ తల్లిగారు ప్రార్థించారు. నేను హాస్పిటల్‌కు వస్తువున్నప్పుడు సమాధానము కలవానిగా వెళ్ళు అని చెప్పారు అని చెప్పాను. డాక్టర్ గారు ఇది మనుష్యుల వలన కలిగిన కార్యము కాదు. ఇది మహా అద్భుతం ఇంత తొందరగా కోలుకోవడం నేను మొదటిసారి చూశాను. ఏదైనప్పటికి ఇది మీ ప్రభువు చేసిన కార్యమని డాక్టర్ గారు చెప్పారు. మణెమ్మ గారితో చెప్పాము దేవుడు ఈ గొప్ప కార్యము చేశాడు కనుక వెంటనే మేము ఒక గొప్ప సభను ఏర్పాటు చేసి బాప్తీస్మము తీసుకొని దేవుని సన్నిధిని నిత్యము కొనియాడుచున్నాము. దేవునికి మహిమ కలుగును గాక!

**లూథర్ గారి – రెండవ సాక్ష్యము :**
**మణెమ్మ గారి ద్వారా దేవుడు చేసిన గొప్ప కార్యం:**



మానవునికి అంతుపట్టని రోగాలు భూమి మీద కనిపిస్తూ వున్నవి. భీమవరం దగ్గర కోడవెల్లి అనే గ్రామమునకు చెందిన కోటి లూథర్ అనే ఒక యవ్వనస్తుడు వుండేవారు. అతనికి కొంత కాలముగా తనలో వున్న జబ్బుతో జీవితం మీద విరక్తి చెంది విసిగిపోతున్నాడు. ఆ యొక్క వ్యాధి ఏమిటంటే తన యొక్క అంగములో నుండి రక్తము తరచుగా వస్తూ వుంటుంది. మూత్రము రాదు. అతనిలో వున్న రక్తమంతా మూత్రము రూపములో బయటకు వస్తుంది. బాగా నీరసించాడు. శక్తి కోల్పోయి నడువలేని పరిస్థితిలో ఎప్పుడు మోకాళ్ళ మీద ప్రాకులాడుచు ఎప్పుడు పడుకొనేవాడు అతని భార్య, అతని బంధువులు ఏమి చేయాలో అర్థం కాక ఇతను బ్రతకడని ఆశలు వదిలారు. అయినా ఏదో ఒక మూలాన ఆశ కలిగి డాక్టర్‌ను సంప్రదించారు. డాక్టర్ గారు కూడా చెప్పారు. ఇతను చనిపోతాడు వెంటనే తీసుకెళ్ళండి అని చెప్పారు. చేసేదేమి లేక మరలా గృహానికి తీసుకొని వచ్చారు.

తరువాత వీరు ఏమి చేయలేని పరిస్థితుల్లో తన దగ్గర ఏడుస్తూ వున్నప్పుడు ఎవరో చెప్పారట అక్కడ మణెమ్మ గారు సేవకురాలు వున్నది చివరగా ఆమె దగ్గరకు తీసుకువెళ్ళి ప్రార్థన చేయించండి అని చెప్పారట. ఇతను నడవలేని స్థితిలో వున్నాడు. కనుక తన భార్య మణెమ్మ గారి దగ్గరకు వచ్చి అమ్మగారు నా భర్తగారు చావు బ్రతుకు మధ్యలో కొట్టుమిట్టాడు తున్నారు. చివరగా ఒక్కసారి మీరు వచ్చి ప్రార్థన చెయ్యమని చెప్పినప్పుడు మణెమ్మగారు వారి గృహానికి వెళ్ళి రెండు మోకాళ్ళపైన నిలిచి ప్రార్థన చేశారు. తదనంతరం ఒక గ్లాసుతో నీటిని తీసుకొని ప్రార్థించి ఈ నీటిని నా యేసు పరిశుద్ధ పరచిన యేసు రక్తము అని చెప్పి విశ్వాసముతో త్రాగించినప్పుడు తనలో దేవుడు ఒక గొప్ప మార్పును కలుగజేశాడు. అతను మరలా మూత్రము పోసుకోవటానికి వెళ్ళినప్పుడు తన మూత్ర విసర్జనలో నుండి రక్తము రావటం లేదు. ఇప్పుడు నీటివలె మూత్రము బయటకు వస్తుంది. అక్కడ వున్న ప్రజలు ఆశ్చర్యపోయారు. ఆ మహాదేవుని కృపవలన మంచి ఆరోగ్యము వచ్చింది. తనలో వున్న ఆ రోగము కుదుట పడింది. డాక్టర్లకు కూడా అంతుపట్టని రోగములను సహితము బాగు చేసే దేవుడు మన ప్రభువు. ఆయన చేసిన ఆ గొప్ప కార్యమును

బట్టి దేవునికి కృతజ్ఞతులుగా తన కుటుంబములో అందరు దేవుని సన్నిధిని అనుభవిస్తూ సాక్షులుగా వుంటున్నారు. మన ప్రభువుకే మహిమ కలుగును గాక! ఆమెన్.

**చంద్రం - మూడవ సాక్ష్యం :**

**మణెమ్మ గారి ద్వారా దేవుడు చేసిన అద్భుత సాక్ష్యం:**

నా ప్రభువు చేసిన ఈ గొప్ప సాక్ష్యమును చెప్పకుండా వుండాలనేది అసంభవం, నా ప్రియమైన దేవుని ప్రజలారా ! చంద్రం అనే ఒక యవ్వనస్తుడు శ్రీకాకుళం నుండి హైదరాబాద్‌కు ఉద్యోగం కొరకు వచ్చి తిరుగుచున్నాడు. చాలా రోజులు గడచిపోయాయి. అయినను ఏ ఉద్యోగం దొరకలేదు. పట్టణమునకు వచ్చి ఏ ఉద్యోగం లేకుండా వుండటం అసంభవం ఆ అబ్బాయి బోరబండలో వారి చిన్నాన్న గారి గృహములో వుంటూ వున్నారు. ఒక దినము చాలా బాధపడుతూ ఆలోచించాడు. నేను ఏదో ఒక పనిచేయాలి అని అనుకున్నాడు. అప్పుడు చంద్రం చిన్నాన్న గారు చేస్తూ వున్న పని గుర్తుకొచ్చింది. వెంటనే చంద్రం చిన్నాన్న గారితో నేను కూడా మీతో పాటు పనికి వస్తాను అని చెప్పాడు. అప్పటికే ఉద్యోగం లేక తిరుగులాడుచూ వుండటముతో వారి చిన్నాన్న పట్టణములో తాపీమేస్త్రీగా పనిచేస్తారు గనుక ఆ పనికి రమ్మని చెప్పాడు.

ఒక రోజు చంద్రం వారి చిన్నాన్న గారితో గొడను పడగొట్టే పనికి వెళ్ళాడు. అక్కడ గోడను పడవేస్తూ వుంటుండగా ప్రమాద వశాత్తు ఆ గోడ విరిగి చంద్రంపై పడింది. అక్కడ వున్న వారందరు పరుగు పరుగున వచ్చి చంద్రమును హాస్పిటల్‌లో చేర్పించారు. అక్కడ వైద్యులు ఏమి పరువలేదు. బాబు బాగానే వున్నారు అని చెప్పారు. వారు యిచ్చిన మందులు వాడుకుంటూ వున్నారు.

అలా కొన్ని రోజులు జరిగిన తరువాత హఠాత్తుగా చంద్రంకు పొత్తి కడుపులో భయంకరమైన నొప్పి వచ్చింది. ఆ ప్రాంతంలో దగ్గరగా సేవకురాలు మణెమ్మ గారు వున్నారు. అక్కడికి తీసుకొని వచ్చారు. అమ్మగారు ప్రార్థించి ఆ అబ్బాయిని వెంటనే హాస్పిటల్‌కు తీసుకు వెళ్ళమని చెప్పింది. వారు వెంటనే తీసుకు వెళ్లారు. హాస్పిటల్‌లో డాక్టర్ గారు వచ్చి పరీక్షించి కొన్ని మందులు యిచ్చి యిది వాడుతూ వుండండి అని చెప్పి వెళ్ళి పోయారు. ( అలాగే మరొక్క సీనియర్ డాక్టర్  పరుగెత్తి వచ్చి) ఈ కార్యము మేము ఎన్నడు, ఎప్పుడు చూడలేదు. ఇది ఆ మహాదేవుడైన యేసుక్రీస్తు చేసిన గొప్ప క్రియ అని చెప్పారు. తదనంతరం డాక్టర్లు ఒక పదిరోజులు అదే

హాస్పిటల్‌లో వుంచుకొని తన ఆరోగ్య పరిస్థితి మెరుగుపడింది అని చెప్పి పంపించారు. దేవునికి మహిమ కలుగును గాక !

ఇంత గొప్ప మేలు రకమైన, కార్యములను చేసిన నా దేవాధి దేవునికి కృతజ్ఞతగా ఒక గొప్ప సభను ఏర్పాటు చేసి నా సాక్ష్యమును అందరితో పంచుకొని ప్రభువులో కొనసాగుచూ వున్నాను. నా జీవితములో నా రక్షణ కర్త క్రీస్తు యేసునాథుడు నా పట్ల చేసిన అద్భుత కార్యములను, అద్భుత రక్షణను, బట్టి ఎంతో ప్రభువుకు కృతజ్ఞురాలునై యున్నాను. నా దేవుడు నన్ను ప్రేమించి, రక్షించి అన్యులలో నుండి ప్రత్యేక పరచి నా ద్వారా నా దేవునికి మహిమ కలుగుటకై ఎన్నెన్నో ఆశ్చర్య కార్యములు జరిగించి, జరిగించుచూ, నన్ను నడిపించు చున్నాడు. నా దేవునికే స్తోత్రము కలుగును గాక!.

నా ప్రభువుని ఎంత స్తుతించినా ఎంత కృతజ్ఞతాస్తుతులు చెల్లించిన నేను ఋణస్తురాలను నా పట్ల అద్భుత ప్రేమను, కార్యములను జరిగించిన దేవుడు మీ పట్ల కూడా జరిగించగలడు. కాబట్టి జీవాధి పతియైన క్రీస్తు యేసు దేవుని ఆశ్రయించి, ఆత్మరక్షణ, పాప క్షమాపణ, మోక్ష ప్రాప్తి, అద్భుత శారీరక స్వస్థత, పొందగలరని నా ఆశ. అట్లు పరిశుద్ధాత్మ ప్రభువు మీకు సహాయము చేయును గాక !

ఈ అద్భుతమైన శ్రీమతి బస్వ మణెమ్మ గారి సాక్ష్యమును విపులీకృతముగా అనేకులకు తెలియ చేయుటకు ఎక్కడో ఒక చిన్న గ్రామములో పూసలపాడు గ్రామం, ప్రకాశం జిల్లాకు చెందిన సేవకులు చాగలమర్రి పాల్‌ఎలిషాగారిని ఎన్నుకొని దైవజ్ఞానము 4- ద్వారా అభిషేకించి వ్రాయించి యున్నారు. నన్ను కొన్ని శ్రమలు, ఇబ్బందుల కొలిమిలో నుండి సువర్ణముగా మార్చారు. దేవునికే మహిమ, ఘనత ప్రభావములు కలుగును గాక! ఆమెన్!!

–ప్రభు సాక్షి, **శ్రీమతి బస్వ మణెమ్మ**

వర్ణముగా మార్చారు. దేవునికే మహిమ, ఘనత ప్రభావములు కలుగును గాక ! ఆమెన్ !! – ప్రభుసాక్షి

శ్రీమతి బస్వ మణెమ్మ

*** ***

# సత్యాన్వేషణ ద్వారా మాట్లాడే సజీవ దేవుడు క్రీస్తుని తెలుసుకొన్నాను

**నిషా,** హైదరాబాదు

కీర్తనలు 115 : 4 : "వారి విగ్రహములు వెండి బంగారువి. అవి మనుష్యుల చేతిపనులు. వాటికి నోరుండియు పలుకవు. కన్నులుండియు చూడవు. చెవులుండియు వినవు."



ప్రభుని ఘనమైన నామములో మీకు నా శుభములు. నేను తమిళప్రాంతంలో అగ్రజాతి పూజారుల వంశంలో ఆచారాలు పాటించు ఉన్నత ఉద్యోగుల కుటుంబంలో జన్మించాను. నా అసలు పేరు నాగప్రమీల. ఆ తర్వాత నిషాగా మారాను. నా అంతస్తు, కులము, హోదాలు నాకు నిజమైన ఆనందాన్ని సుఖ జీవితాన్నివ్వలేదు. నిజదేవుడెవరు? మాట్లాడే దేవుడే నేను కనుగొనాలి. ఆయననే ఆరాధించాలనే పట్టుదల ఆకాంక్ష ఉండేవి.

మా తల్లిదండ్రులను ప్రశ్నలతో విసిగించేదాన్ని. సూర్యచంద్రులు నక్షత్రకాంతివంతంగా వుంటాయి. వీటి సృష్టికర్త ఎవరు? మనిషి ఎలా జన్మిస్తారు? మనిషిలో మనిషి పుట్టుటకు తల్లి కావాలి. అయితే కన్నుముక్కు చెవులు మొదలగు అవయవాన్ని ఎవరు సృష్టించారు? తల్లియేనా? ఇక మా అమ్మ విసిగిపోయి నోరు మూసుకో అనేది. చివరకు దేవుడే గర్భంలో పిండము కలుగజేసి అవయవాలు ప్రత్యేక వేలిముద్రల ఏర్పరచగలరని తెల్పింది. అయితే మనిషిలో నుండి వచ్చిన మనిషికి మాటలు వచ్చుకదా! మనిషిని సృష్టించిన దేవుడని మనము పూజించే దేవుళ్ళందరూ మాట్లాడరెందుకని? మాట్లాడే సజీవంగా వున్న దేవుడెవరు? ఎట్లు కనుగొనగలను? యీ ప్రశ్నలు నాలో నిరంతరము చెలరేగి కలవరపర్చేది. దేవుడిని కనుగొనే తృష్ణలో 7 రోజులలో ఒక్కొక్కరోజు ఒక్కొక్క దేవుని ఆరంభించుట ప్రారంభించాను. సోమవారం శివుడు, కృష్ణుడు, సాయిబాబా, సంతోషమాత, కాళి, దుర్గ, మొదలగు దేవుళ్ళకు నైవేద్యం పెడ్తూ, పండ్లు పలహారాలందిస్తూ శ్రద్ధగా సేవించిననూ దర్శనంగానీ మాటగాని లేనందున నిరాశకల్గి బాధలో జీవించసాగాను. తమిళదేవుడు మురగన్ గార్ని ఎక్కువ ఆరాధించేవారము. ఉపవాసాలుండుట వల్ల నీర్సమయిపోగా మా తల్లిదండ్రులు గద్దించి, చదువులో శ్రద్ధ చూపమన్నారు. పురాణాలు వెదికాను. లాభం

లేకపోయింది. యిక నా డిగ్రీ పూర్తిచేశాను. మా నాన్నగారు డిఫెన్స్ ఇండియా ఎక్స్‌ప్రెస్ హైదరాబాదులో పెద్ద ఉద్యోగిగా పనిచేసేవారు. అమ్మ స్వస్థలమైన మద్రాసులో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అకాడమీలో బాధ్యతగల పదవి నిర్వహించేది.

మా నాన్నకు సిగరెట్లు త్రాగుడు మొదలగు చాల దురభ్యాసాలుండేవి. మా అమ్మ నన్ను నాన్నగారితో కలిసి తోడుగా ఉంచినచో నాన్న అలవాట్లు తగ్గించునేమోననే ఆకాంక్షతో నన్ను హైదరాబాదు పంపి నాన్నకు వంట చేస్తూ పోస్టుగ్రాడ్యుయేషన్ చదువుకోవాలని ఆశించింది. నాకు పాటలు బాగా పాడుతలాంతు ఉండేది. రవీంద్రభారతిలో పాటలు పాడుటకు నన్ను ఆహ్వానించేవారు. చాల సర్దాగా గడపాలని ఆశించిననూ నాన్నతో జీవిస్తూ నిజదేవుని కనుగొను ఆశ నాలో ఎక్కువైనందున పూజలు ఆరంభించాను. చాల తీవ్రంగా అన్వేషించుటలో గుళ్ళు గోపురాలు తిరుగుట చూచిన నాన్న చాల కలవరపడి గద్దించేవారు. పోనీ ముస్లిము ప్రజలు పాటలు గజల్స్ పాడుచూ దేవుని గొనుటలో ఆసక్తిగా వుంటారు గనుక నీవు కూడా ప్రయత్నించు అని నాన్నగారు ట్యూషన్ పెట్టించారు. మహమ్మదీయులు అల్లాహో అక్బర్, అజా అని గొణుగుచూ చెవిలో వ్రేళ్ళు పెట్టి అరుస్తూ వుంటారెందుకని? ఈ రీతిగా ప్రశ్నించాను. అల్లా మాట్లాడు దేవుడు. నీకు మాట్లాడే దేవుడు కావాలంటే నీవు ముస్లిముగా మారాలి. నాకు నిజమైన దేవుని కనుగొను కోరిక బలంగా నున్నందున నేను ఒక ముస్లింగా మారినచో మాట్లాడే దేవుని తెలిసికోగలనని దర్గాలో అధికారితో కొన్ని మాటలు అరబ్బీలో వల్లించగా నేను ముస్లిముగా మారిపోయానన్నారు. ఒకహిందూ యువతి ముస్లిము మతములో చేరుట వారికి గర్వకారణంగా ఉండి, ఆనందంగా చెప్పుకొనే వారు. ఆ తరువాత మెట్టు ఏదని అడిగాను. ఉర్దూలో ఒక పుస్తకమిచ్చారు. నమాజ్ 5 సార్లు చెప్పాలనియు బక్రీదు పండుగ ఆచరించాలన్నారు. జీవితకాలంలో ఎట్లైనా, హజ్ అనే పుణ్యక్షేత్రము మక్కా, మదీనా దర్శించాలి అని తెల్పి ఖురాను బాగా చదివితే అల్లా అర్థము కాగలదని తెల్పారు. సరే వారి మాటల్ని నమ్మి ఖురాను హిందీ ఇంగ్లీషులో కొని చదువుట కారంభించాను. ఏమీ మార్పులేని రీతిగా దేవుని తెలుసుకొని సత్యమైన నిజదేవుడిని కనుగొనలేదన్న దిగులుతో నా స్నేహితురాలిని సంప్రదించాను. నేను ఎమ్.ఎస్.సి. చదువుట కారంభించాను. ఒక హిందూమతస్తురాలు నన్ను చేరి క్రైస్తవుల గూర్చి చెప్పింది. "ప్రమీలా, నీకు తెలుసో లేదో గానీ నిమ్నజాతినుండి వచ్చిన క్రైస్తవులంతా మా దేవుడే గొప్పవాడు, నిజమైన దేవుడు, మాట్లాడే సజీవుడు అని గొప్పలు చెప్పుకుంటారు. వారు చర్చిలో ఆరాధిస్తారు.

చాల వింతమనుషులు.” అని అనగానే యింటికి వెళ్ళిన తర్వాత ఆ మాటలో రెండు సత్యాలు నన్ను కదిలించాయి. మాట్లాడే నిజదేవుడని అనుకొని ఆరాధించేవారి ద్వారా నా అన్వేషణ ఫలించగలదేమో ప్రయత్నించదలచాను.

ఒక స్నేహితురాలు క్రైస్తవులు ఆరాధించే ప్రార్ధనా స్థలము చూపించగా నేను లోనికి ప్రవేశించాను. వారిలో అందరూ నగలు లేవు. బొట్టు లేదు. ఒంగి గొఱ్ఱెలు వలె మోకరించి వున్నారు. చాలా సాధారణ వస్త్రాలతో ఆరాధిస్తున్నామన్నారు. పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు, పూలు. పండ్లు, హారతి ఏమీ లేదు. నాకు చాలా చిరాకు కల్గింది. అసహనంతోనే వారు ప్రార్థించే విధానము గమనించసాగాను. వారు అర్థవంతమైన పాటలు పాడారు. ఆరాధిస్తున్నామని తెల్పారు. నాకు అసహ్యత కల్గిన రీతి గమనిస్తే ఈ లోకస్తుల మనోనేత్రాలకు గ్రుడ్డితనము ఆవరిస్తుంది. వెఱ్ఱివారిని క్రీస్తు ఎన్నుకుంటారు. లోకం వెఱ్ఱివారిగా తెలివిహీనులుగా అగౌరవ పర్చగలదని తర్వాత గ్రహించాను. వెలుగు సంబంధులను లోకం ద్వేషిస్తుంది. నేను కూడా ద్వేషభావంతోనే ఆ స్థలములో నుండగా ఉత్సాహభరితులై ఆనందంతో యేసేమార్గం, సత్యం, జీవం క్రీస్తే సర్వాధికారి. మహోపకారి జీవనదాత, ప్రేమమయుడు. ధరలో ప్రేమలు స్థిరము కాదు. క్రీస్తు కల్వరి ప్రేమ ఆదరిస్తుంది. యీ అర్థాలుగల పాటలు వింతగా తోచాయి. మతిస్థిమితం కోల్పోయినవారా! అనిపించింది. ఆ క్షణంలో కాళ్ళలో సన్నని వణుకుతో భయం ఆవరించింది. నాకు సమీపంగానున్న స్త్రీ నన్ను పలుకరించి “అమ్మా, క్రొత్తగా వచ్చావా? భయంగా ఉందా? యేసయ్యను తలంచుకో.” అని తెల్పింది. నా గుండెచప్పుడు నాకే వినిపిస్తుంది. నన్నెవరో చంపాలని చూస్తున్నారని తలంచాను. కాళ్ళక్రింద బూమి కదిలిపోతుందా! అనిపించింది. యేసయ్యా అని మూడుసార్లు అప్రయత్నంగా పలికి నన్ను చంపకుండా వదిలిపెట్టు యేసయ్యా అన్నాను. అద్భుతరీతిగా అకస్మాత్తుగా నాలో భయమంతా తొలగిపోయి దివ్యమైన ప్రశాంతత లభించింది. ఆక్షణం నా మనస్సులో గొప్ప భారం తొలగిపోయిందనిపించింది. గతంలో ఎన్నో దేవతలను పూజించాను. మతం మార్చి ప్రయత్నించాను. ఈ క్రీస్తు ప్రభువును యేసయ్యా అని పిలువగానే నాలో కల్గిన మధురానుభూతి ఎన్నడూ అనుభవించలేదు.

నా అన్వేషణ ఫలించనున్న ఆశాభావము కల్గింది. యేసు ఆ ప్రార్థనా మందిరములోనున్నాడని నమ్మాను బైబిలు కొనుక్కొని చదువుటకారంభించాను. ఆదికాండములో సృష్టి ఆరంభము ఎంతో గంభీరంగా నుండి, నా మనస్సులో ప్రశ్నలకు

సూటిగా జవాబు లభించింది. మట్టినుండి పుట్టిన మనిషి తప్పక మట్టిలోనే కలసిపోతాడు. యోబులో నిగూఢసత్యాలు యెహెజ్కేలు కీర్తనలు, సామెతలు, ప్రకటన నన్ను చాల ఆకర్షించాయి. ఎన్నో జీవితసత్యాల సారాంశాన్ని గ్రహించాను. బైబిలు అత్యున్నత భావాలు వాగ్ధానాల సంపుటి మనస్సును వికసింపజేసి, ఆశల్ని చిగురింపజేయగల విలువైన పరిశుద్ధ గ్రంథము నాలో ఆసక్తి పెంచింది. అయితే యేసుగూర్చి నాకంతగా అవగాహన లేదు. యేసు యీ లోకానికెందుకు వచ్చారు? ఎందుకు మరణించారు? తెలియలేదు. క్రమంగా చర్చికి వెళ్ళుటకారంభించాను. నా ఆసక్తిని క్రీస్తును తెలుసుకోవాలన్న తపపను గుర్తించి మా యింటికి వచ్చారు. అమ్మా, నీవు యేసును నమ్ముచున్నావా? అని అడుగగా నాకేమీ తెలియదండి అని జవాబిచ్చాను. రక్షణ పొందుట నమ్మి బాప్తీస్మము తీసుకోవాలనే నియమాలు నాకేమీ తెలియదు అమ్మా నీ పాపాలన్నీ ఒప్పుకోవాలి అని హెచ్చరించగా, అయ్యా, నేనేమీ పాపాలు చేయలేదు. చాలా మంచిపనులు చేస్తాను. ఎన్నడూ ఎవరినీ నొప్పించలేదు.

యవ్వనకాలంలో శరీరేచ్ఛలకు దూరంగా జీవిస్తూ ఎన్నో దానధర్మాలు చేస్తూ గడిపేస్తున్నాను అని తెల్పాను. తల్లిదండ్రులవల్ల జన్మపాపము, పెద్దయ్యాక ఖర్మపాపము వుంటుంది. మన్ను తిన్నావా అని పిల్లనడిగితే వెంటనే లేదని అబద్ధం చెప్తుంది. మనిషితో దేవుడు దేవునితో మనిషి మాట్లాడాలంటే పవిత్రత కావాలి. పాపినని ఒప్పుకొని సరిచేసుకోవాలని తెల్పారు. నేను పశ్చాత్తాపంతో ప్రార్థించాలని చెప్పారని నిర్ణయించాను గాని యేసును గూర్చి కొన్ని ప్రశ్నలు నన్ను వేధించాయి. యేసును కొట్టి చంపితే నా పాపం ఎలా పోతుంది? ఎవరో నా పాపాలు తీసివేసే బాధ్యత ఎలా వహించగలరు? దేవుడు వున్నారమ్మా స్వరంతో మాట్లాడమని ఉపవాసంలో ప్రార్థిస్తే నీ సందేహాలన్నీ తీరిపోతాయి అని చెప్పిన మాటలాధారంగా ఉపవాసముండి తలపై కొంగువేసుకొని గొర్రెవలె మోకరించి ప్రభువా, సిలువలో శ్రమపెట్టి నిన్ను కొట్టినపుడు నా పాపం ఎలా పోతుందో తెల్పండని పట్టుదలతో ప్రార్థించాను. బైబిలుతీసి శ్రద్ధగా చదువుటకారంభించాను. చాలా ఏడ్చి గోడాజి ప్రార్థించగానే అద్భుత దర్శనాన్ని చూచాను. సిలువలో వ్రేలాడుచు చేతులు కాళ్ళు తల ప్రక్కలో గాయాల ద్వారా స్రవించే రక్తంతో కనబడ్డారు. “అమ్మా, నా చేతులు చూడు. నీ కోసమే శిక్షింపబడ్డాను. నన్ను నేను అప్పగించుకున్నాను. నీ తలంపువల్ల తలలో ముళ్ళకిరీటము ధరించి భరించానన్నారు. బిడ్డా, నీకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరిస్తానన్నారు. ఒకవేళ నీవు అప్పు చేసి తీర్చాలి. లేకపోతే ఆ 100 రూపాయలు సొమ్ము మీ నాన్న తీర్చారనుకో,

అప్పుడు నీ అప్పు తీరినట్లేనా? నీకు ముక్కు చెవులు రూపమిచ్చి ఆయుష్షునిచ్చింది నేనే. జీవమిచ్చింది నేనే. మరణము నా చిత్తము. నిత్యజీవము నా చిత్తమే. మరణాలు ప్రమాదాలు ఎవరి ప్రమేయంతో సంభవిస్తున్నాయి? నా ద్వారానే సమస్తము జరుగునని నమ్మగలవా? నేనే నీ రక్షకుడను అన్నారు. ప్రభూ, నేను పాపిని. నీవే నా తండ్రివి, ఈ లోకంలో తల్లిదండ్రులు నిమిత్తమాత్రులు. నాలో నున్న సందేహాలన్నీ తీర్చారు. నా పశ్చాత్తాప ప్రార్థన అంగీకరించి మారుమనస్సు అనుభవాన్నిచ్చారు. నీటి బాప్తిస్మము తీసుకున్నాను. నమ్మనశక్యమైన దివ్యానందాన్ని పొందాను.

నాకు రవీంద్రభారతిలో పాటలు పాడు ఆహ్వానం వచ్చేది. ప్రముఖులు నన్ను చేరి పాట పాడాలని బలవంతపెట్టగా పాడనన్నాను. మా నాన్నతోపాటు వారు కూడా క్రీస్తును అంగీకరించినందుకు నిందించారు. నాన్నగారు “నీవు నాకుమార్తెవు కావు” అని హీనపర్చి 4 నెలలు నాతో మాటలాడలేదు. ముఖం చూడవద్దన్నారు. మాంత్రికులు, భూతవైద్యులను పిలువనంపించి, నిమ్మకాయలు మిరపకాయలు తాళ్ళుతో మంత్రాలు జపింపజేసారు. అన్ని భయాలనుండి సైతాను శక్తులనుండి దేవుడే విడిపించారు. నా యేసు నాతో మాట్లాడి ప్రతి ఆలోచన చెప్పి క్రొత్త విషయాలు బోధిస్తూ పెంచుతూ వచ్చారు. ఎన్నో నిగూఢసత్యాలు తెల్పారు. 4 నెలల తర్వాత మా నాన్న వాళ్ళసోదరి మద్రాసులోనుండగా నన్ను వచ్చి హిందూమతంలోకి మార్చాలని తీసుకొనివెళ్ళింది. కోవెలలో వేడుకలు, పూజలు చేయించాలని విశ్వప్రయత్నాలు చేసింది. క్రైస్తవురాలనని అంటరానిదాన్నిగా బయటకు త్రోసి వెలివేసారు. దిండు దుప్పటి యిచ్చి మతపిచ్చిదాన్నని హీనంగా చూచారు.

మా అమ్మ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా పనిచేసేది. 40రోజుల్లో చేతబడి ద్వారా తిరిగి హిందూమతంలోకి లాగాలని ప్రయత్నించారు. మా మేనత్త, “మీ నాన్న నిన్ను సరిగా పెంచలేదు. హైదరాబాద్ వచ్చి మతి పోగొట్టుకున్నావని తీవ్రంగా కొట్టి గాయపర్చి బాధించి తిరిగి నాన్నదగ్గరకు పంపింది. మా నాన్నతో సంబంధం తెగిపోవు నని ఎంచి తాను కొట్టినట్లు చెప్పవద్దంది. సరేనన్నాను. మా నాన్న నా గాయాలు చూచి యేసుప్రభువు మీద ఒట్టు. ఏమి జరింగిందని అడుగగా తెలియజేసాను. ఫోనుద్వారా మేనత్తను తిట్టారు.

మా నాన్నకు సువార్త చెప్పసాగాను. నన్ను త్వరలో నీమతంలోకి మార్చ దలిచావా, కుదరదన్నారు. సాయిబాబాను పూజించేవారు బాబూషాన్ ఎస్టేట్‌లో భూతవైద్యుని దగ్గరకు పంపుటకు ప్రయత్నించగా ప్రార్థించాను. తప్పించేసారు. నాన్నలో

కొంత మార్పు కల్గిననూ అహం అడ్డువచ్చి మౌనంగా వుండేవారు. ఊపిరితిత్తులు పాడయ్యాయి.నేను క్రీస్తును నమ్మినందువల్లనే నాన్నకీగతి పట్టిందని స్వకీయులు పొరుగువారు నిందించారు. నా సృష్టికర్త అవయవాలు సృష్టించగలరు, లాజరును బ్రతికించారు కదా అనే విశ్వాసంతో యేసురక్తమునకే జయమని స్తుతిస్తూ ఒళ్ళంతా కొబ్బరినూనె ప్రార్ధించి రక్తంగా మార్చమని ప్రార్ధించాను.

వరుసగా 7 రోజులు ప్రార్ధించగా ఒకరోజు అద్భుత స్వస్థత పొంది లేచి కూర్చున్నారు. నేను మొదట భయపడ్డాను. దయ్యమా? నిజంగా బ్రతికారో అర్థం కాలేదు. "అమ్మా, నేనే మీ డేడీని. మీ దేవుడే కనికరించి తాకాడు. మీ దేవుడు సజీవుడు." అని చెప్పి, క్రీస్తును ప్రార్ధించుట తెలుసుకొని మారుమనస్సు పొంది, సంఘంలో బాప్తీస్మము తీసుకొన్నారు. ఆయన రిపోర్టు చూచిన డాక్టర్లు అవాక్కయ్యారు. యీ అద్భుతాన్ని చూచిన అనేకులు క్రీస్తును నమ్మారు. ఆ తర్వాత ప్రభువు నన్ను సేవకు పిలిచారు.

21 రోజులు ఉపవాసమున్నాను. ఆస్పత్రి రోగుల మధ్య సేవచేయమన్నారు. హైదరాబాద్‌లో ఉస్మానియా గాంధీ మొదలగు ఆస్పత్రి రోగులవద్ద ప్రార్ధిస్తూ, కేసెట్లు సిడి, టివి ద్వారా సాక్ష్యము, సువార్త తెల్పుట, పాటలు శ్రావ్యంగా పాడుట ద్వారా నా పరిచర్య కొనసాగిస్తున్నాను. 1997వ సంవత్సరంలో సంపూర్ణ సేవలోనున్న జడ్సన్ గారు అనే పాస్టరుగారిని అండమానులో సేవచేయు వ్యక్తిని భక్తులైన క్రైస్తవ విశ్వాసులు వివాహాన్ని కుదిర్చారు. మేము ఒకరినొకరము చూచుకొనలేదు.

పెండ్లి తర్వాత సేవలో ఆర్థిక యిబ్బందుల నెదుర్కున్నాము. ఆహారము సరిలేక మొదటిబాబు కడుపులోనుండగా మొఖానికి వాపు కల్గింది. నెప్పులు రానందున సిజేరియన్ ఆపరేషన్ ద్వారా బాబును పొందాను. చాల నొప్పి, శ్రమ కల్గింది. కడుపులో కత్తెరపెట్టి మర్చిపోయినందున 20 రోజులు జ్వరంతో బాధపడగా సి.టి.స్కేన్ చేసి ఆపరేషను చాల గంటలు చేశారు. జీవమిచ్చిన దేవుడికి కృతజ్ఞత చెల్లించాము. బిడ్డలు పుట్టరని చెప్పిన డాక్టర్లు ఆశ్చర్యపడు రీతిగా రెండవబిడ్డనిచ్చి దీవించారు.

నా జీవితసాక్ష్యము ద్వారా దేవుడు సజీవుడని నేను అన్వేషణ చేసి మాట్లాడే దేవుడిని కనుగొన్నాను. ఆయన సర్వశక్తిమంతుడు. ఈ లోకంలో క్రీస్తు వంటి సత్యదేవుడే ఏకైక రక్షకుడని ప్రపంచమంతా నమ్మి ఆయన స్వరం వినాలని నా దీనప్రార్ధన. అట్టి ధన్యత మీకు లభించుగాక. ఆమెన్.

*** ***

# ఒక్కొక్కరోజు యేసు యిచ్చిన దీవెనగా స్తుతించాలి

**డగ్లస్ బ్లాక్,** పోర్ట్‌ల్యాండ్, ఒరెగాన్



*ఎఫెసి 1:6 : "జగత్తు పునాది వేయబడక మునుపే ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను."*

నా జీవితంలో ఎన్నోసార్లు తీవ్రమైన నిరాశా నిస్పృహలకు లోనయ్యాను. కాని 47 ఏళ్ళ వయస్సులో కలిగిన డిప్రెషన్ మాత్రం నేను తిరిగి నిలదొక్కుకోకుండా నన్ను పూర్తిగా ముంచెత్తుతుందేమోనన్న భయం కలిగించింది. ఇక ఎప్పటికీ దానినుండి నాకు విడుదల కలగదనిపించింది. అనారోగ్యంతో శరీరం క్షీణించిన స్థితిలో నేనున్నప్పుడు విడాకులు పొందడమనే బాధకరమైన అనుభవం కూడా తోడవ్వడంతో నేనసలు నా పనిమీద మనసు లగ్నం చేయలేకపోయాను. కుటుంబసభ్యులతో స్నేహితులతో కలవలేకపోయాను. నాలో శక్తి ఎంత సన్నగిల్లిందంటే, నిత్యావసర వస్తువులు కొనడం, భోజనానికి స్నేహితులను పిలవడం లేదా వారి దగ్గరికెళ్ళడం దాదాపుగా అసాధ్యమైపోయింది. నవ్వడమెంతో కష్టమయ్యింది. కనీసం చిరునవ్వు కూడా నవ్వలేకపోయేదాన్ని.

ఒకనాడు నా మంచం ప్రక్కనే కూర్చుండి నిస్పృహలో మునిగిపోయిన స్థితిలో ఇక నేను జీవించడం అవసరం లేదనుకున్నాను. ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని ముందుగా ఒక నోట్ వ్రాసిపెడదామని పెన్ మరియు ప్యాడ్ అందుకున్నాను కూడ. ఇంతలో ఒక స్నేహితురాలు తలుపు తట్టడంతో ఉలిక్కిపడి అవి క్రింద పడేశాను. నాకేమయ్యింది? "సూసైడల్ ఐడియేషన్" (ఆత్మహత్య చేసుకోవాలన్న భావన) గా డాక్టర్లు పిలిచే ఆ మానసికస్థితి నన్ను తీవ్రంగా భయపెట్టింది. నాకు నేనే శత్రువునైనట్లనిపించింది. నా ఇన్సూరెన్స్ పరిధిలో ఒక మానసిక చికిత్సాలయానికి వెళ్ళి 9 రోజులపాటు చికిత్స తీసుకున్నాను. నాకు వాళ్ళిచ్చిన మందులవల్ల పెద్దగా మేలు జరగలేదు. అక్కడనుండి వచ్చిన తర్వాత కూడా తీవ్రమైన నిస్సహాయస్థితిలో ఉన్నాను.

అయితే అదృష్టవశాత్తు ఒక క్లినిక్ గురించి తెలిసింది. వారానికి ఐదురోజులు ఉదయం 9 గం॥ల నుండి సాయంత్రం 3.30 గం॥ల వరకు వ్యక్తిగత చికిత్స మరియు గ్రూప్ చికిత్స కొరకు అక్కడికి వెళ్ళేదాన్ని. అక్కడ ప్యాట్ రిట్టర్ అనే ఒక

రిజిష్టర్డ్ నర్సును నా కొరకు నియమించారు. ఆమె నాకు కౌన్సిలింగ్ చేసేది. మేమిద్దరం ముఖాముఖిగా ఒకరితో ఒకరము మాట్లాడడం ద్వారా చికిత్స జరుగుతుండేది. ఆ నర్సు గతంలో స్వయంగా మద్యపానానికి బానిస అయ్యి కొన్నిరోజుల పాటు మానసికంగా కృంగిపోయి ప్రస్తుతం దానినుండి కోలుకొని డిప్రెషన్‌ను అధిగమించి జీవిస్తున్న వ్యక్తి. మేము మొదటిసారి కలుసుకున్నప్పుడు నేను ఎదుర్కొంటున్న పరిస్థితులను గూర్చి ఆమె తియ్యగా మాట్లాడే ప్రయత్నం చేయలేదు. వాస్తవానికి ఆమె ఇలా మాట్లాడింది. "ఇది నీ జీవితం. కారణాలు మనకు అర్థం కాకపోయినా నీవు మానసికంగా విపరీతమైన డిప్రెషన్‌లో కూరుకొనిపోయి ఉన్నావు. నీవు దాని నుండి బయటపడడానికి నేను చేయగలిగినదంతా చేస్తాను. అయితే దానినుండి బయట పడడమనేది అంత సులభం కాదు. డిప్రెషన్ అనేది ఒక బలహీనమైన శత్రువు!

"మరినేను దాన్నెలా ఎదరించాలి?" అని అడిగాను. "మద్యపానానికి బానిసలైనవారు దానినుండి బయటపడడానికి మావద్ద ఒక ప్రణాళిక ఉంది. దానిని "24 గంటల ప్రణాళిక" అంటారు. ఇంకెప్పటికీ త్రాగను అన్న నిర్ణయం తీసుకోవడానికి బదులుగా ఏ రోజుకారోజునే లక్ష్యంగా పెట్టుకొని ఈ రోజంతా త్రాగను" అని నిర్ణయించుకొని ఒకరోజంతా త్రాగకుండా ఉండటానికి ప్రయత్నిస్తాం. ఆవిధంగా ఒక్కొక్కరోజును విజయవంతంగా ముగిస్తూ ఉంటాం. నీవు కూడ అటువంటి ప్రణాళికనే రూపొందించుకొని అనుసరించడం మంచిది" అని చెప్పింది ప్యాట్.

ప్యాట్ మరియు నేను కలిసి, నేను డిప్రెషన్‌ను అధిగమించి తట్టుకొని నిలబడడానికి సహాయపడే అనుదిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాం. దానిలోని సూత్రం సరళమైనది. నేను భవిష్యత్తును గురించి ఆలోచిస్తూ దీర్ఘకాలం డిప్రెషన్ బారిన పడకుండా ఉండాలని ఆలోచించినప్పుడల్లా తీవ్రమైన నిరాశలో కూరుకొనిపోయేదాన్ని. అయితే నా జీవితాన్ని చిన్న చిన్న భాగాలుగా అంటే ఒక్కొక్క నిమిషం, ఒక్కొక్క గంట చొప్పున విడదీసి ఆ నిమిషాన్ని లేదా ఆ గంటను ఎలా గడపాలో ఆ సమయంలో డిప్రెషన్‌ను ఎలా ఎదుర్కోవాలో ప్రణాళిక తయారుచేసుకొంటే ఆ సమయాన్ని విజయవంతంగా నిరాశలో పడకుండా గడపగలిగేదాన్ని. దానివలన కొంత ధైర్యం కలిగేది. ఆ తర్వాత కొన్నివారాల వరకు నా జీవితానికి అత్యంతావశ్యకమైన సూత్రాలను పదేపదే జ్ఞాపకం చేసుకొంటూ ఎంతకష్టమైనా సరే వాటిని ఆచరించడానికి ప్రయత్నించేదాన్ని. దానివలన నా జీవితంలో వెంటనే మార్పు

కలగలేదు. కాని కాలంగడిచే కొద్దీ నాలోని నిరాశ క్రమంగా తగ్గిపోసాగింది. నా జీవిత విధానంలో మార్పు వచ్చింది. డిప్రెషన్‌తో కృంగిపోయిన వ్యక్తిని పునరుజ్జీవింపచేసి క్రొత్తజీవితం ఇవ్వడానికి క్రింద సూత్రాలు ఎంతో సహకరిస్తాయని నా నమ్మకం. శరీరంపట్ల తగిన శ్రద్ధ తీసుకోవాలి. నాకు నేను బిల్ ముర్రే వ్రాసిన "గ్రౌండ్ హాగ్ డే" అనే హాస్యనాటికలోని పాత్రలా అనిపించేదాన్ని. చేసిన పనులే మళ్ళీ మళ్ళీ చేస్తుండేదాన్ని. జరిగిన సంఘటలనే మళ్ళీ మళ్ళీ జరిగేవి. కనీసం కదలడానికి కూడా ఇష్టంలేనంత నిరాసక్తంగా ఉండేదాన్ని. ఒక్కొకసారి కాలిలో కలుక్కుమన్న బాధతో మొదలైన ఆందోళన శరీరాన్ని ముంచేస్తుంటే పిచ్చెక్కినట్లుండేది. ఈ పరిస్తితిని చక్కదిద్దడానికి వ్యాయామం తప్పనిసరి అయింది. ఉదయం లేవగానే మా ఇంటికి అరమైలు దూరంలో ఉన్న స్విమ్మింగ్ పూల్‌కు వెళ్ళి 20-30 నిమిషాల పాటు ఈత కొట్టేదాన్ని. దానివలన నిరాశను ఒత్తిడిని తగ్గించే ఎండార్ఫిన్‌ల విడుదల ప్రేరేపించబడేది. అన్నింటికన్నా ఎక్కువగా నీటిస్పర్శ ఎంతో సేదదీర్చేది.మరొక ముఖ్యవిషయం ఆహారం. తీపిపదార్థాలు నాకెంతో ప్రమాదకరమైనవని అనుభవంతో తెలుసుకొన్నాను. అవి తిన్నప్పుడు ముందుగా ఎంతో ఉల్లాసంగా అనిపించిన, అరగంటలో నిరాశలో మునిగిపోయేదాన్ని. కాబట్టి నా ఆహారపు అలవాట్లు మార్చుకొన్నాను. ఆరోగ్యవంతమైన ఆహారం తినడం అలవాటు చేసుకొన్నాను. చేపలు, చికెన్, కూరగాయలు, రొట్టె మరియు పండ్లు ఉండేలా చూసుకొనేదాన్ని. సమతుల్యత గల పౌష్ఠికాహారం తినాలన్నది సూత్రం!

డిప్రెషన్‌లో ఉన్నవారిని బలహీనపర్చే అతి ప్రమాదకరమైన విషయాలలో నిద్రలేమి ఒకటి. ఏ కలతలేని గాఢనిద్ర వారికుండదు. నేను నిద్రలో హఠాత్తుగా మేల్కొనేదాన్ని. వెంటనే నన్ను కృంగదీసే అనేకవిషయాలు జ్ఞాపకం వచ్చేవి. వాటిని గూర్చి ఆలోచిస్తూ నిరాశలో మునిగిపోయేదాన్ని. నేనెప్పటికీ బాగుపలేదనిపించేది. నిద్రలేమితో బాధపడే వారిలో కొందరు ప్రభువు నేర్పిన ప్రార్థనను గానీ లేదా 23వ కీర్తనను గానీ పదేపదే వల్లవేసుకోవడం ద్వారా తమ హృదయాలను నిమ్మళపర్చుకొంటారు. నేను కీర్తనలలో నుండి 23వ అధ్యాయాన్నే ఎన్నుకొన్నాను కానీ ఒక అడుగు ముందుకేసి నా కళ్ళముందు ఒక ప్రశాంతమైన సెలయేరును ఊహించుకునే దాన్ని. దానిమీదుగా అవతలకు దూకుతున్న గొర్రెలను లెక్కపెట్టేదాన్ని. ఒక గొర్రెల కాపరి వాటిని జాగ్రత్తగా సంరక్షిస్తున్న చిత్రం నా మనోఫలకం మీద ముద్రించుకునేదాన్ని.

అందరితో సత్సంబంధాలు కలిగి ఉండాలి : దినమంతా ఎవరో ఒకరితో కలసి ఉండేలా దినచర్యను రూపొందించుకోవాలి. డిప్రెషన్‌కు లోనయ్యేవారిలో చాలామందికి ఎప్పటికీ ఒంటరిగా ఇంట్లోనే ఉండాలనీ పడకలోనే, పండుకొని దినమంతా గడపాలనీ బలంగా అనిపిస్తుంది. అయితే ఒంటరితనం పరిస్థితులను మరింత దిగజారుస్తుంది. మనసు మరింతగా లోనికి ముడుచుకొని పోయి తనను తాను హింసిస్తుంది. ఇతరులతో పెంచుకొన్న సత్సంబంధాలు దుఃఖంతోనూ నిండిన నా అంతరంగ ప్రపంచం నుండి నన్ను బయటకులాగి, నేను దృష్టించవలసిన అనేకవిషయాలను నా ముందుంచేవి. అటువంటి సంబంధ బాంధవ్యాలవల్ల నీవొక పెద్ద సమూహానికి చెందిన వ్యక్తివన్న భావన మరియు ఆ సమూహంలోని వ్యక్తులందరూ తమ స్వంత సమస్యలు, విచారాలు, సంతోషాలు సంభాళించుకొంటూ జీవిస్తున్నారన్న గ్రహింపు నీలో అద్భుతాలు చేస్తాయి. నీ ఆలోచనా పరిధిని విస్తృతం చేస్తాయి. శారీరక వ్యాయామంతో పాటు ప్రతి ఉదయం నేను తప్పనిసరిగా ఏదో ఒకపని చేయవలసి వచ్చేటట్టుగా ప్రణాళిక రూపొందించుకొనేదాన్ని. ఉద్యోగరీత్యా నేనొక ఫ్రీలాన్స్ రచయితనైనప్పటికీ నా పనిమీద దృష్టి కేంద్రీకరించలేక పోవడం వల్ల నేను పగటిపూట క్లినిక్‌కి వెళ్ళడం అనేది ఒక ఉద్యోగం వలె భావించాను. ఎట్టి పరిస్థితిలోనైనా తప్పనిసరిగా అక్కడికి వెళ్ళాలని నిర్మించుకొన్నాను. గృహ మరియు ఆరోగ్య విషయాలలో తోడ్పడడానికి ఒక సహాయకురాలు మధ్యాహ్నంవేళగాని సాయంత్రం వేళగాని మా ఇంటికి వచ్చేది. ఆమె నాకు అనేక విషయాలలో సహాయపడేది.

ఇంటిని శుభ్రం చేయడం, చెక్కు పుస్తకం సరిచూడడం, షాపింగ్‌కి వెళ్ళడం మొదలైన వాటన్నింటిలో నాకు సహాయపడేది. తగిన సూచనలిచ్చేది. అంతేకాకుండా "మీ సహాయం నాకు కావాలి." అని నా మిత్రులందరితో చెప్పాను. మీరు నాకు కొంత సమయం గడపగలిగితే అది  ఏవేళలోనైనా నాకు సంతోషమే. దానికొరకు మీకు కృతజ్ఞురాలనై ఉంటాను." అని అన్నాను. నా మిత్రుల ప్రతిస్పందన నేనెప్పటికీ మర్చిపోలేను. వారు వంతులు వేసుకొని ప్రణాళికాబద్ధంగా నాదగ్గరికొచ్చేవారు. ఒకరు వాకింగ్‌కి తీసుకుని వెళ్తే, మరొకరు వంట చేసేవారు. ఒకరు షాపింగ్‌కు వస్తే మరొకరు ఏదైనా గేమ్  ఆడేవారు.

"నీకు మొక్కలను పెంచడమంటే ఎంతో ఇష్టం కదా!" అని ఒక స్నేహితురాలు జ్ఞాపకం చేసేది. మీ పెరట్లో కొన్ని టమాటా మొక్కలు, కొన్ని కూరగాయల మొక్కలు పెంచుదాం" అంటూ ప్రోత్సహించింది. మేము నేలను త్రవ్వి సిద్ధం చేసిన తర్వాత

విత్తనాలు నాటుతుంటే నా చేతులు వణికాయి. కాని వాటిని మట్టితో కప్పుతుంటే నాలో ఏదో నిరీక్షణ! నేను కోలుకొంటాను. ఈ మొక్కలిచ్చే ఫలాలను చూస్తానన్న నమ్మకం కలిగింది. బాధ్యతాయుతంగా ఉండి నిన్ను నీవు బలపర్చుకోవాలి నీ ఆందోళనను నిరాశా నిస్పృహలను నీవు రూపుమాపుకోలేక పోయినా నీ లక్షణాలను గూర్చి నీవు ఆలోచించే విధానం మార్చుకోవచ్చు. అసలు విషయమేమిటంటే నిన్ను నియంత్రించుకోగలిగిన నీలోని అతి ప్రాముఖ్యమైన భాగం అంటే నీ ఆలోచనా వ్యవస్థయే రోగగ్రస్థమయింది.

ప్యాట్ సహాయంతో తరచుగా నాలో చెలరేగే నిరాశాజనకమైన ఆలోచనలను ఎదుర్కోవడం ప్రారంభించాను. నా మెదడును ప్రభావితం చేసే భారరహితమైన ఆలోచనలను ఎదరించాను. ఉదాహరణకు, నా డ్రిపెషన్ ఎప్పటికీ తగ్గిపోదు అనే ఆలోచన స్థానంలో ఏదీ ఎప్పటికీ ఒకేలా ఉండదు అనే ఆశాభావన ఉదయించింది. ఇది కూడ ఒకనాటికి గతించిపోతుంది అనుకోవడం మొదలుపెట్టాను. అటువంటి వాక్యాలను చిన్నచిన్న కాగితాలపై వ్రాసి, స్నానాలగదిలో అద్దంమీద వంటగది షెల్ఫ్‌మీద, నా కారుస్టీరింగ్ మీద అంటించేదాన్ని. నేను ఉదయం నిద్రలేవగానే ముందుగా దానినే చూసేవిధంగా ఒకటి నా పడకప్రక్కనే ఉన్న గోడమీద కూడ అంటించాను. అదేమిటంటే "వందనాలు దేవా మరొక దినం కొరకు"!

నేనుపయోగించిన మరొకచిట్కా ఏమిటంటే దినదినం నాలో తలెత్తే ఆందోళన, నిరాశా నిస్పృహలను గూర్చిన వివరాలను ఒకచోట వ్రాసి ఉండేదాన్ని. నా మూడ్‌ను రేటింగ్ చేసేదాన్ని కూడ. ఆ విధంగా రేటింగ్ చేయడం వల్ల నా మూడ్స్ (భావాల ) మీద నాకు నియంత్రణ లభించిందన్న ధీమా కలిగేది. నీవు దేనినైనా మార్చాలని అనుకొంటే ముందుగా అదేమిటో తెలుసుకోవాలి. దానిని చూడగలగాలి.

నాలోని కోపాన్ని వెళ్ళగక్కడానికి కూడ ప్యాట్ నాకు సహాయం చేసింది. గట్టిగా నేలకేసి కొట్టడం లేదా "నాకెందుకిలా అనిపిస్తుంది?" అని కేకలు వేయడం ద్వారా నాలోని ఆగ్రహాన్ని బయటకు పంపేదాన్ని. మనలోని భావాలన్నింటికి ఆరోగ్యకరమైన విధానంలో వ్యక్తీకరిస్తే రోగనిరోధక వ్యవస్థ శక్తివంతమైనదని పరిశోధనలు వెల్లడించాయి. అవి మనం తప్పించుకోవాలని చూసిన భావాలే కావచ్చు లేదా నేనలా అనుకోలేదు. అది నా ఉద్దేశం కాదు అని తిరస్కరించే భావాలే కావచ్చు. హృదయాంతరంగంలో పేరుకొన్న తీవ్రమైన వేదనకు స్పష్టత దొరికినప్పుడు దానిని వ్యక్తపరచడం ఒక ప్రత్యేకమైన అనుభూతి. బహుశా అందుకే కీర్తనల గ్రంథంలో

ఎన్ని స్తుతిగీతాలున్నాయో అన్ని శ్లోక గీతాలు ఉన్నాయి. దేవునికి మొఱపెడుతూ పాడిన వేదనా గానాలూ ఉన్నాయి. చిన్న చిన్న ఆశీర్వాదాల కొరకు ఎదురుచూడాలి : ఒకనాడు ప్యాట్‌తో సమావేశమైనప్పుడు "ఒక్కొక్క దినాన్ని విజయవంతంగా గడపడమే లక్ష్యంగా బ్రతికితే నా జీవితంలో ఏమి నాణ్యత ఉంటుంది? అని అడిగాను.

"చిన్న చిన్న విషయాలను జాగ్రత్తగా చూడు" అని బదులిచ్చింది ప్యాట్.

ఆ తర్వాత కొంతకాలానికే మా పోర్ట్‌ల్యాండ్‌లో అందమైన వేసవికాలం వచ్చింది. స్వచ్ఛమైన నీలాకాశపు కాంతులను సాయంసంధ్యలో కనిపించే గులాబి అరుణ వర్ణాలలోని సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్నప్పుడు రాబర్ట్ బ్రౌనింగ్ కవితలోని, "దేవుడు తన స్వర్గంలో ఉన్నాడు. ఈ లోకంలో అంతా సవ్యంగా ఉంది" అనే వాక్యం గుర్తొచ్చింది. మరొకసారి ఒక స్నేహితురాలతో కలిసి సి.డి.చూస్తూ సాయంత్రాన్ని గడుపుతున్నపుడు గాఢాంధకారం నన్ను కమ్మినవేళ నీవు వెలిగించిన దీపం ఎప్పటికీ ఆరిపోదు. అనే వాక్యం నన్ను కదలించింది. అటువంటి శ్రేష్టమైన సందర్భాలు నన్ను ఉత్తేజపరచడం మాత్రమే కాక నా ఆత్మీయ బ్యాంక్ ఎకౌంట్‌లో నిల్వలు పెంచాయి. తిరిగి చీకటి నన్ను కమ్మినపుడు ఆ నిల్వలనుండి మధురానుభూతిలతో కూడిన బలాన్ని పొందేదాన్ని.

విశ్వాన్ని వినియోగించాలి : మీకు తెలిసిన ప్రార్థనా బృందాలకు మీ ప్రార్థనావసరతలు తెలపండి.వారి ప్రార్థనాంశాల జాబితాలో మీ పేరు చేర్చండి. మీకొరకు ప్రార్థించమని ఇతరులను అడగడానికి సంకోచించకండి. సిగ్గుపడకండి. నావరకు, నేను చర్చ్‌కు వెళ్ళడం వల్ల నాకొక రూపం ఏర్పడింది. నా వంటి ఆలోచనా విధానం కలిగిన వ్యక్తులతో సహవాసం దొరికేది.. నన్ను ప్రేమించి నా పట్ల శ్రద్ధ వహించేవారి స్వాంతన లభించింది. క్రమంగా బైబిల్ చదువుతూ నాకు ఆదరణ కలిగించిన వాక్యాలను ఒకచోట వ్రాయవలసినదిగా ఆ సంఘస్తులలో ఒకరు నాకు చెప్పారు. "దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు. ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు." యెహోవా నాకు వెలుగును రక్షణయునై యున్నాడు, నేను ఎవరికి భయపడను? యెహోవా కొరకు ఎదురుచూచు వారు నూతన బలము పొందుదురు" వంటి వాక్యాలు నన్నెంతో బలపర్చాయి. వాటిని నేను ప్రత్యేకంగా వ్రాసి ఉంచుకొనేదాన్ని.

అయినా 8 నెలలపాటు చికిత్స తీసుకొన్న తర్వాత  కూడ "బ్లాక్ డాగ్"

(నల్లకుక్క) అని చర్చిలో పేరు పెట్టిన డి[ప్రెషన్ పట్టులో ఎప్పటికీ బందీగా ఉంటానేమో అని భయపడ్డాను. ఆ సమయంలో మా సంఘ కౌన్సిలర్‌లో ఒకరైన పాస్టర్ మేరీ నా స్నేహితులు మరియు శ్రేయోలాభిలాషులందరితో కలిసి ప్రార్థనా సమావేశం ఏర్పాటు చేస్తే మంచిదని సూచిస్తూ "మన సంఘస్తులలో ఒక స్త్రీ కాన్సర్ వ్యాధితో మరణించబోతున్న సమయంలో ఆమె సన్నిహితులను శ్రేయోభిలాషులందరినీ ఒకే గదిలో సమావేశపర్చాం. వారందరూ ఒక మనస్సుతో చేసిన ప్రార్థన బలమైన స్వస్థతాశక్తిని సృష్టించడం వల్ల ఆమె అందరూ ఊహించిన దానికన్నా ఎంతో ఎక్కువకాలం జీవించింది. నీ కొరకు కూడ మేం అలా ప్రార్థించాలనుకొంటున్నాం" అని నాతో అన్నది. ఒక సోమవారం మధ్యాహ్నం అందరూ పాస్టర్ మేరీ ఆఫీస్‌లో సమావేశమయ్యారు. నాకుచికిత్స చేస్తున్న డాక్టర్ , సోషల్ వర్కర్, మా బైబిల్ స్టడీ బృందాన్ని నడిపించే నాయకులకు మరియు మిత్రులు ఆ సమావేశంలో ఉన్నారు. ఏమాత్రం తీరిక లేకుండా ఉండే ఆ 12 మంది ప్రముఖ వ్యక్తులు నాకు సహాయం చేయడం కొరకు ఒక్కచోట చేరారన్న విషయం నన్నెంతగానో కదిలించింది. ఆ ఒక్క విషయమే కృంగిపోయిన నన్ను లేవనెత్తింది.

రాత్రి పగలుగా మారినంత నాటకీయంగా ఒక అద్భుతం అక్కడ ప్రత్యక్షంగా జరిగింది. మేరీ మమ్మల్ని ప్రార్థనలో నడిపిస్తూ "దేవునికి అన్నీ సాధ్యమే. ఏదీ అసాధ్యం కాదు." అని చెప్పింది. నేను స్వస్థత నొందడం సాధ్యమేనని తాము నమ్ముతున్నామని నా స్నేహితులందరూ అన్నారు. అంతే గాకుండా ఆ తర్వాత 30 రోజులపాటు ప్రతిదినం ఉదయం 9 గం॥లకు నాకొరకు ప్రత్యేకంగా ప్రార్థిస్తామని వారంతా వాగ్దానం చేశారు. ఆనాటి మధ్యాహ్నం ప్రార్థనా సమావేశంలో దేవుని సహాయంతో నేను స్వస్థతనొందడం సాధ్యమేనని ప్రతి ఒక్కరూ తమ నమ్మకాన్ని వెల్లడించారు. నా స్నేహితులంతా ఆ విధంగా నన్ను బలపర్చడం నాకెంతో సంతోషాన్నిచ్చింది. అద్భుతంగా అనిపించింది. కాని ఆ తరువాత ఒకటి రెండు రోజులకు పరిస్థితులు మరింత దిగజారినట్టుగా అనిపించింది. అయితే గురువారం ఉదయం ఒక అద్భుతం జరిగింది. కొన్ని నెలలుగా, బహుశా కొన్ని సంవత్సరాలుగా నననుభవించని శాంతి సమాధానం మనసునిండా అలముకొని నిద్రలేచాను. నాలోని తీవ్రమైన ఆందోళన మరియు నిస్సహాయత మచ్చుకు కూడా కనిపించకుండా పోయాయి. అదెలాంటి అనుభవమంటే కటిక చీకటి గోడ గుండా కళ్లు బైర్లు కమ్మే సూర్యకాంతి దూసుకొని వచ్చినట్టుగా ఉందని అనడం తప్ప మరొక విధంగా చెప్పలేను.

ఇదొక అద్భుతమా లేక ఎండమావేనా అని నన్ను నేను ప్రశ్నించుకొన్నాను. ఎటువంటి నిరాశా లక్షణాలు లేకుండా శుక్రవారం గడిచిపోయింది. "చాలా గొప్ప అనుభూతి, ఎటువంటి బాధాలేదు." అని నా డైరీలో వ్రాసుకొన్నాను. కాని నేను దీన్ని నమ్మొచ్చా? ఎనిమిది నెలలపాటు ఆగకుండా బాధించిన మైగ్రేయిన్ హఠాత్తుగా నయమైనట్టుంది. శనివారం రోజు నా మిత్రురాలు క్యాథిలీన్‌తో కలిసి మల్టీనోమా జలపాతం దగ్గర కెళ్ళాను. ఆ జలపాతం దగ్గర "మౌత్‌హుడ్" మీదుగా చంద్రోదయాన్ని చూడాలని అనుకొన్నాం. "డగ్ నీవింత సంతోషంగా ఉండడం చూసి చాలా ఏళ్ళయింది." అన్నది నా మిత్రురాలు.

ఆదివారం ఉదయం గుడికెళ్ళి నాలోని మార్పును గూర్చి మేరీకి చెప్పాను. మీ ఆఫీస్‌లో జరిగిన సమావేశంలో అందరూ కలిసి ప్రార్థించిన తర్వాత ఆ మార్పు కలిగిందని చెప్పాను. "అదొక మంచి సమావేశం" అన్నది మేరీ. మీ ఉద్దేశమేమిటి? అని అడిగాను? "ఆనాడు గదిలో ఆత్మీయ సన్నిధిని నేనుభవించాను. నీకు ఆత్మీయ స్వస్థత కలిగింది. అని బదులిచ్చిందామె.

నిజమే, నాకది అనుభవమయ్యింది కొన్ని వారాలపాటు డిప్రెషన్ నన్ను మళ్ళీ కృంగదీస్తుందేమో అని భయపడిన సందర్భాలున్నాయి. హఠాత్తుగా నా భావోద్వేగాలలో మార్పు వచ్చి మూడ్ మారుతుందేమో అనిపించింది. కాని స్వస్థత నొందిన అనుభవం మరియు స్థితి కొనసాగుతూనే ఉన్నాయి. ఆ తర్వాత కొన్ని నెలలపాటు నా స్నేహితులతో కలిసి దేవుని సన్నిధిని అనుభవించే అటువంటి సమావేశాలు జరుగుతూనే ఉన్నాయి. చివరి సమావేశం నాటికి నా భావోద్వేగాలలో ఎటువంటి హెచ్చుతగ్గులు లేకుండా స్థిరత్వం వచ్చింది. నేను పొందిన స్వస్థత భౌతికమైన వాటివల్ల కలిగింది కాదు గనుక అది ఎలా కలిగిందో వివరించడం అసాధ్యం. నేను పొందిన ఆత్మీయ శక్తి ఎంతమోతాదులో ఎలా వచ్చిందో ఎవరూ రికార్డు చేయలేరు లేక ఫోటో తీయలేదు. నా వద్ద ఎటువంటి ఎక్స్-రే రిపోర్ట్‌లు లేవు. పోనీ చేతిలో కర్రలను పడేసి నా పరుపెత్తుకొని నడిచానా, నా అవిటితనం పోయిందా అంటే అదీ లేదు. అయినా ఒక గొప్ప అద్భుతం అందరూ వాస్తవంగా చూడగలిగిన అద్భుతం జరిగేది. రాత్రి పగలుగా మారినంత నాటకీయంగా జరిగింది.

నిరుత్సాహంతో బాధపడుతున్న వారి సహాయార్థం పనిచేసే బృందాలకు ప్రస్తుతం నేను నాయకత్వం వహిస్తున్నాను. ఆ వ్యాధి ఎంత క్లిష్టమైందో నాకు తెలుసు. అయితే స్వస్థత ఎలా కలుగుతుందో కూడ నాకు తెలుసు. కొంతమందికి మందులు

చాలా అవసరం. ఆహారం, వ్యాయామం, జీవన విధానంలో మార్పులు కూడా అత్యవసరం. నా స్వస్థతలో దేవుని హస్తం ఉంది. దేవుని కృపయే నన్ను ఆ క్లినిక్‌కి తీసుకొని వెళ్ళింది. ప్యాట్‌ను పరిచయం చేసింది. నా చీకటి రోజులలో నాకు తోడుగా నుండే స్నేహితులను యిచ్చింది. చివరికి నాకు గొప్ప సహాయం అందించగల గుడికి కూడ తీసుకొని వెళ్ళింది ఆ కృపయే. నేను పొందిన ఆవేదనను మరెవరూ అనుభవించొద్దనీ, నేను వెళ్ళిన పరిస్థితుల గుండా ఎవరూ వెళ్ళొద్దని కోరుకొంటాను. అయితే నా స్వస్థతలో జరిగిన ప్రతిదశను బట్టి నేను దేవునికి కృతజ్ఞురాలిని. అవన్నీ నన్ను దేవునికి దగ్గర చేశాయి. దేవుని కొరకు ఎదురు చూసేవారు నూతన బలం పొందుతారు. ఆమెన్.

*** ***

# జీవము గల దేవుణ్ణి చూసాను!

**డా. నజీర్ సిద్ధిఖీ.**



1987వ సంవత్సరం. అక్టోబరు నెలలో నేను భయంకరమైన కురుపుల రోగంతో దేశంలోని టొరొంటో జనరల్ ఆసుపత్రిలో చేరాను. నాకు వచ్చిన రోగం మరణాంతకమైందని వైద్యులు నిర్ధారించారు. మరుసటి రోజు ఆ ఆసుపత్రి 8వ అంతస్తులో ఎవరూ వాడని గదిలో నుండి నేను నిద్ర లేచాను. ఎవరో నా శరీరంమీద కిరసనాయిలు పోసి అగ్గిపుల్లతో భగ్గున మండించినట్లు నా శరీరం ఉంది. ఇంకా నా శరీరం లోపలి నుండి కూడ అగ్ని దహిస్తున్నట్లు బాధపడినాను. వైద్యులు నా గదిలోకి వచ్చి నా వైపు ఆశ్చర్యంగా చూసారు. “నీ కురుపులు చాల వేగంగా, వందలాదిగా పెరిగిపోతున్నాయి. వాటి పెరుగుదల స్పష్టంగా నేను చూడగల్గుతున్నాను. అందువలన నీ శరీరం రోగాన్ని నిరోధించలేకపోతుంది” అని ఒక వైద్యుడు చెప్పాడు.

ఆ తరువాత రోజు భయంకరమైన కురుపులకు తోడుగా నా అరికాలు నుండి తలవరకు మసూచి వచ్చింది. ఆసుపత్రి గదిలో నన్ను ఒంటరిగానే ఉంచారు. ఎవర్నీ నా దగ్గరకు రానివ్వలేదు. ఆ రోజు సాయంత్రం నాకు వచ్చిన జ్వరం 107.6 డిగ్రీలకు చేరింది. వాస్తవానికి అంత తీవ్రమైన జ్వరానికి నా ప్రాణం పోవాలి. ఆ వేడివలన నా మెదడు కూడ శాశ్వతంగా చెడిపోవాలి. రోజులు గడిచే కొలది నా

ఆరోగ్యం తీవ్రగా క్షీణించిపోతూ వుంది. నా నరాలు ఎక్కడికక్కడ చిట్లిపోతున్నట్లుగా, నా శరీరమంతా వేడి ఆవిర్లతో బాధ అనుభవించాను.

నా జీవితంలో అప్పటివరకు చాల హుందాగా, ధైర్యంగా దేనినైనా ఒంటరిగా చేయగలననే నమ్మకంతో వుండేవాణ్ణి. కష్టమైన ఏ పనియైన తెగించి చేసేవాణ్ణి. అప్పుడు నా వయసు 34 సంవత్సరాలు. వ్యాపారంలో అప్పటికే లక్షలాది డాలర్లు సంపాదించాను. అయితే మరణ భయం మాత్రం నన్ను ఆవరించి వేధించింది. మరణం తరువాత ఏమి సంభవిస్తుందో నాకు ఎటువంటి అవగాహన లేదు. నేను ఇస్లాం మతాచారంలో ఎంతో నిష్ఠగా పెరిగాను. అల్లా ఒక్కడే దేవుడని నాకు బోధించబడింది. అరబ్బీ బాషలో అల్లా అంటే "దేవుడు" అని అర్థం. అల్లా నా రోగాన్ని బాగుచేయలేదు. కాబట్టి మందుల ద్వారానే స్వస్థత పొందగలనని ఆశించాను. అయినప్పటికీ, నేను మరణానికి చాల చేరువయ్యాను. ఎంతో నిస్సహాయత, నిస్పృహతో కృంగిపోయాను. వైద్యులు మాట్లాడుకుంటున్న మాటలు విన్నాను. అయితే నేను వారి మాటలు వింటున్నానని వారు తలంచలేదు. "ఇతని రోగ నిరోధకశక్తి పూర్తిగా క్షీణించిపోయింది." అని వారిలో ఒక వైద్యుడు అన్నాడు. "ఇతడు చనిపోతున్నాడు." అని మరొక వైద్యుడు అన్నాడు. "ఇతని రోగ నిరోధకశక్తి ఎయిడ్స్ వ్యాధి సోకిన వ్యక్తి వలె మారిపోయింది." అని మరొక విమర్శ విన్నాను. "నాకు ఎయిడ్స్ లేదు" అని చెప్పాలని ప్రయత్నించాను గాని ఏమి మాట్లాడలేకపోయినాను. "నీవు మరణిస్తున్నావు" అని నా వైద్యుడు చెప్పిన మాటలు నన్ను తీవ్రంగా గాయపరిచాయి. ఆ వైద్యుడే నన్ను బ్రతికిస్తాడని అప్పటివరకు నమ్మకంతో వున్నాను.

వైద్యులు నా వ్యాపార భాగస్వామితో, "అతడు కొన్ని గంటల్లో చనిపోతాడు. ఏదైనా ఒక అద్భుతం జరిగి బ్రతికినట్లయితే, అతని కుడి కన్ను చూపు పోతుంది. కుడిచెవి వినికిడి పోతుంది. అతని కుడివైపు పక్షవాతం వస్తుంది. అతని మెదడు చనిపోతుంది." అని చెప్పి, బయటకు వెళ్లిపోయారు. ఆ మాటలకు కొన్ని వేల టన్నుల ఇటుకలు నా మీద కుప్పగా పడినట్లు నాకనిపించింది. వైద్యులు నన్ను మరణానికి అప్పగించి వెళ్ళిపోయారు. అకస్మాత్తుగా మునుగుతున్న వ్యక్తి మూడవసారి మునిగిపోతున్నట్లుగా తలంచాను. అమాంతంగా ఒక పర్వతం నా మీద విరిగి పడినట్లు నలిగిపోయాను. అప్పుడు క్షీణిస్తున్న నా బలాన్నంతటిని కూడగట్టుకొని, "దేవా, నీవు నిజంగా వున్నట్లయితే నన్ను బ్రతికించు" అని ఎంతో కష్టంగా విశ్వాసంతో పెదవులు కదిపాను.

ఆ భయంకరమైన చీకటిరాత్రిలో నిద్రలేచాను. నా మంచానికి కాళ్ళవైపు ఒక వ్యక్తి నిలబడి ఉన్నాడు. నేను ఆయనను చూసి అదిరిపోయాను. గదంతా వెలుగుచున్నట్లయింది. ఆశ్చర్యమేమిటంటే, ఆయన ముఖాన్ని నేను చూడలేకపోయాను. నా నేత్రాలు చూచుటకు భరించలేనంతగా ఆయన ముఖం గొప్ప తేజస్సుతో ప్రకాశిస్తూ ఉంది. ఆయన యేసుక్రీస్తు అని నాకు అర్ధమైంది. ఈ వింతైన దృశ్యం వలన నేనెంత మాత్రం భయపడలేదు. దీనికి బదులు అంతరంగం ఉప్పొంగే సమాధానం నాలో నిండిపోయింది. తరువాత ఆయన సమాధానకర్తయగు అధిపతి అని తెలుసుకున్నాను. నేను మాట్లాడలేకపోయినప్పటికీ ఆయన వైపు చూసి ఆశ్చర్యపడి, "మరణిస్తానని ప్రతి ఒక్కరు విడిచి వెళ్లిపోగా, ముస్లింనైన నా దగ్గరకు నీవు ఎందుకు వచ్చావు" అని ప్రశ్నించాను.యేసు మాట్లాడకుండా నా మనసులో ఈ సందేశం నింపాడు. "నేను దేవుడను. నేను అబ్రహాము. ఇస్సాకు, యాకోబుకు దేవుడను" ఆయన నా రోగం గురించి లేక నా మరణం గురించి ఏమాత్రం ప్రస్తావించలేదు. ఎంత అకస్మాత్తుగా ఆయన ప్రత్యక్షమై, నన్ను నిద్రలేపాడో, అదేవిధంగా ఆయన అంతలోనే అదృశ్యమయ్యాడు.

తదుపరి ఉదయం నన్ను పరీక్షించుటకు యిద్దరు వైద్యులు వచ్చారు. "కురుపులు పెరుగుట ఆగిపోయాయి" అని ఆశ్చర్యంతో చెప్పాడు. "నీ కురుపులు ఏ విధంగా తగ్గుతున్నాయో మాకు అర్ధం కావడం లేదు" అని అన్నారు. తరువాత రోజు, యింకా తీవ్రమైన కురుపుల బాధతో వున్నాను. సూటుకేసు నిండా మందులతో ఆసుపత్రి నుండి బయటకు పంపివేయబడినాను. ఇల్లు విడిచి ఎక్కడికి పోవద్దు అని వైద్యులు నన్ను గట్టిగా హెచ్చరించారు. "కురుపులు మానడానికి కొన్ని నెలలు పడుతుంది, అవి మానిపోయిన తరువాత, చర్మంమీద తెల్లని మచ్చలు వుండిపోతాయి. శరీరమంతా తీవ్రమైన చారలు ఏర్పడతాయి. తదుపరి నీవు పడే బాధ సంవత్సరాల తరబడి వుంటుంది." అని చెప్పి, నీ విషయంలో మేము నిస్సహాయులం అన్నట్లు జాలి కనబర్చారు.

ఒక ఉదయాన్నే ఎండలో బయటకు వెళ్ళినపుడు చుట్టుప్రక్కల వారు నన్ను చూసి నా పట్ల సానుభూతి చూపారు. ఇతని గురించి ఆశలు వదులుకోవడం మంచిది అని తమలో తాము అనుకున్నారు. అయినప్పటికీ నేనెలా వున్నానో పట్టించుకోలేదు. కారణం యేసు ప్రత్యక్షత గురించి నేను ఆలోచిస్తూనే వున్నాను. నేనున్న ఆసుపత్రి గదిలో ఆయన ప్రత్యక్ష సన్నిధి వలన కురుపులకు కారణమైన సూక్ష్మక్రిములు

మటుమాయమైపోయాయి. యేసు గురించి నాకు చాల తక్కువ తెలుసు. అయితే ఇప్పుడు ఆయన సన్నిధిలో అద్భుతాలు జరుగుతాయని తెలుసుకున్నాను. ఇంకా నా మనసులో వెంటాడుతున్న ప్రశ్న వుంది. క్రైస్తవులు  చెప్తున్నట్లు యేసు దేవుని కుమారుడేనా? లేక ముస్లింలు చెప్తున్నట్లు ఆయన ప్రవక్త మాత్రమేనా?

నేను మందులు వాడుచున్నప్పటికీ ఒకరోజు సాయంత్రం, కురుపుల బాధ, దురద భరించలేకపోయాను. మరణభయంతో గోక్కోకుండా, దాదాపు నా చేతులు కుర్చీకి కట్టుకోవాలనిపించింది. ఆ సమయంలో నేను నిద్రలోకి జారుకున్నాను. మరుసటి ఉదయం పెందలకడే లేచి, టెలివిజను ఆన్ చేసాను. చానెల్స్ మార్చుతూ వుండగా, "యేసు దేవుని కుమారుడేనా?" అనే మాటలు టెలివిజన్ తెరమీద చూసి ఆశ్చర్యపడి, ఆ చానల్ వీక్షించడం ప్రారంభించాను. ఇద్దరు వ్యక్తులు (వక్తలు) ఆ అంశంమీద మాట్లాడారు. వారి సంభాషన నన్నెంతగానో ఆకట్టుకుంది.

ఆ కార్యక్రమంలో యేసుగురించి నాకున్న ప్రశ్నలన్నిటికీ సమాధానాలు లభించాయి. కార్యక్రమ ముగింపులో ఒకరు టెలివిజను వీక్షకులను ప్రార్ధనలో నడిపించాడు. నా శరీరం బాధతో మండిపోతున్నప్పటికీ నేను నా గదిలో మోకరించాను. కన్నీళ్ళు చెంపలమీదుగా కారాయి. టెలివిజన్‌లో  సేవకుడు చేసిన ప్రార్ధనలోని మాటలు నేను మరల చెపుతూ ప్రార్ధించాను. యేసును నా హృదయంలోకి ఆహ్వానించాను. వెంటనే తీవ్రమైన ఆత్మీయ ఆకలి నాలో ఉద్భవించింది.

యేసుక్రీస్తును గురించి తెలుసుకోవాలనే ఆసక్తి నాలో పెరిగింది. ఇంట్లో నుండి బయటకు వెళ్ళవద్దని వైద్యులు హెచ్చరించినప్పటికీ, తరువాత రోజు బయటకు వెళ్ళి బైబిలు కొని తెచ్చుకున్నాను. నేను మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలు చదివాను. నేను యింకా ఆత్మీయ ఆకలితో ఉన్నాను. అందునుబట్టి ఆదికాండము గ్రంథం నుండి చదవడం ప్రారంభించి, నిద్రలేని రాత్రులంతా మొత్తం బైబిలు చదివి పూర్తి చేసాను. ఆ మధ్యకాలంలో నా వ్యాపార భాగస్వామి కొన్ని పుస్తకాలు, సువార్తను వివరించే కాసెట్లు తీసుకొని వచ్చాడు. నేను దేవుని వాక్యం చదువుతుండగా, వాటిని స్పష్టంగా అర్ధం చేసుకున్నాను. విశ్వాసము గురించిన నా అవగాహన పెరుగుతూ వుండగా, కురుపుల రోగం రాకముందు తీసుకున్న నా ఫోటో చూశాను.

ఆ విధంగా మరల చేయమని దేవుడిని ప్రార్ధించాను. వేడుకున్నాను. ఆసుపత్రి నుండి వచ్చిన వారం తరువాత, నేను నిద్రలేచి చూస్తే నా తలగడ నిండా కురుపులు అంటి  ఉన్నాయి. నిద్రలో నా బాధలో కురుపుల పొక్కులను నా చేతిగోళ్ళతో పీకిపారేసి

వుంటానని తలంచాను. నేను మంచం మీద నుండి క్రిందికి ప్రాకి, స్నానం గదిలోకి వెళ్ళి, స్నానం చేస్తుండగా మిగిలిన కురుపులు పూర్తిగా పోయాయి. తెల్లని మచ్చలు, గాట్లతో వుండవలసిన నా చర్మం ఎఱ్ఱగా మారింది. అది క్రమేణా మానిపోయింది. కురుపులు రాకముందు ఏవిధంగా నా శరీరం వుందో అదే యధాస్థితికి వచ్చింది. నా ఛాతిమీద మాత్రం కొన్ని చారలు వున్నాయి.

ఆశ్చర్యం ఏమంటే, వైద్యులు ఊహించి సంభవిస్తాయని చెప్పిన శరీర రుగ్మతలు ఏవీ నాకు రాలేదు. నా చూపు యిప్పుడు 20/20గా వుంది. నా వినికిడి మామూలుగానే వుంది. నా స్వరం యధావిధిగా వుంది. నా మనసు స్థిమితంగా వుంది. నా స్వస్థత నిశ్చయంగా వేగంతో సంపూర్ణంగా జరిగిన అద్భుతకార్యం. తరువాత నేను ఎన్నడు దీర్ఘకాల నొప్పులతో బాధపడలేదు. టొరంటొ జనరల్ ఆసుపత్రి చరిత్రలో ఎన్నడు జరగని అద్భుతమైన స్వస్థత నాకు కలిగింది.

యేసుక్రీస్తు ఆసుపత్రి గదిలో మరణిస్తున్న ముస్లింను చూపించాడు. తరువాత నన్ను స్వస్థపరచాడు. అయితే అదిమాత్రమే ఆయన చేసిన అత్యంత అద్భుతకార్యం కాదు. నా హృదయంలో సంభవించిన మార్పు నా శరీరంలో కలిగిన స్వస్థత కంటె ఎంతో గొప్పది. ప్రియ చదువరీ, యేసుక్రీస్తు ప్రభువు గురించి యింకా తెలుసుకోవాలని ఆశిస్తున్నట్లయితే, బైబిలు చదవండి. సత్యము తెలుసుకొనండి.

*** ***

# నన్ను క్రీస్తు రక్షించి సాక్షిగా నిలిపారు

**వాన. యేసు. విశ్రాంతమ్మ**

నాపేరు వాన యేసన్న నా భార్య పేరు విశ్రాంతమ్మ. నేను ట్రాక్టర్ డ్రైవర్ని. నాకు ఒక అమ్మాయి. తరువాత ముగ్గురు మగపిల్లలు. అమ్మాయికి పెండ్లి చేసినాము. మా సొంత ఊరు కనిగిరివద్ద కూచిపూడి అక్కడినుండి ఒంగోలుకి వచ్చి గోడౌన్స్‌వద్ద ఇందిరాకాలనీలో అద్దెకు ఉంటున్నాము. నా భార్య ప్రార్థనకు వెళుతున్నది. మా కుటుంబము గురించి ఎక్కువగా ప్రార్ధనలో ఉంటున్నది. మగపిల్లలకు పెద్దవానికి 20 సం॥రాలు రెండవవానికి 18 సం॥రాలు మూడవ వానికి 16 సం॥రాలు పెద్దవారు బావవద్ద హైదరాబాదులో బేలుదారు పనులకి వెళ్ళినారు. చిన్నవాడు హనోకు వాడు 9వ తరగతి చదువుతూ కూడా అన్నలతో పనికి వెళ్ళినాడు.



ఏప్రిల్ నెలలో 3వ వాడు పనివద్ద ఒక అమ్మాయిని ప్రేమించి ఉదయము 8 గంటలకు పురుగులమందు త్రాగినాడు. ఆ అమ్మాయి కూడా త్రాగినది. ఉదయము 11 గంటలకు పనికి రాలేదు అని అంతా వెదకినారు. కనిపించినారు. బెంగుళూరు ఆ ఊరికి దూరంగా పనులు చేస్తున్నారు. అక్కడినుండి హాస్పటల్‌కు చాలా దూరము వెంటనే హాస్పటల్‌కు తీసుకువెళ్ళారు.డాక్టర్లు చేర్చుకోము ఈ అబ్బాయికి చాలా సీరియస్. బ్రతకడు అని చెప్పినప్పుడు వాళ్ళ అక్క రమాదేవి దండము పెట్టి ఏడుస్తూ మీ ప్రయత్నము మీరు చేయండి. మా దేవుడు మా తమ్ముని బ్రతికించుతాడు అని చెప్పి అమ్మకు ఫోన్ చేసింది. వెంటనే ఇందిరాకాలనీలో ప్రార్ధన చేసే బృందము అందరూ కలసి ప్రార్ధనలు చేస్తున్నారు. పిల్లవాడు ఎలాగున్నది ఎప్పటికప్పుడు మాకు ఫోన్ ద్వారా విషయములు తెలుస్తున్నవి. వెంటనే అందరమూ ప్రార్ధన గదికివెళ్ళి ప్రార్ధనలు చేస్తున్నారు. అర్ధరాత్రి వరకు కూడా మేము ప్రార్ధన చేసినాము. నా భార్య కొంతమంది స్త్రీలకు ఫోన్ చేసి విషయములు చెప్పుచున్నది. ఉదయము అందరము కూర్చొని బాధపడినాము. ఇక మాకు ఏమీ తోచలేదు. ఫోనుద్వారానే అన్ని విషయములు తెలుసుకుంటున్నాము. 2వ రోజు మందుకక్కిన తరువాత వానికి తెలివి వచ్చి అందరిని మా లైనులో ఉన్నవారి పేర్లు చెబుతూ నేను తప్పు చేసినాను నన్ను క్షమించండి నాకొరకు ప్రార్ధన చెయ్యండి అని ఏడుస్తున్నాడు.

3వ రోజు మా పాస్టరుగారు పేరు జోసఫ్‌గారిని నాకొరకు ప్రార్ధన చెయ్యమని చెప్పండి. నేను తప్పుచేశాను నన్ను క్షమించండి అని ఫోనుచేస్తూ బాధపడినాడు. కేవలము దేవుని కృపవల్లనే హానోకు ఇంటికి వచ్చినాడు. ఆరోగ్యముగా ఉన్నాడు. క్లొపేట 6వ లైనులో ఉంటున్న ఆలయమునకు వెళ్లి సాక్ష్యము ఇచ్చినాడు. ఇప్పుడు దేవుడు నా బిడ్డకు ఆరోగ్యము ఇచ్చినాడు. నిజముగా కేవలము ఉపవాస ప్రార్ధనలు కన్నీటి ప్రార్ధనల వలన నా బిడ్డ బ్రతికాడు. దేవునికి స్తోత్రము. నా బిడ్డ బాప్తిస్మము తీసుకున్నాడు. ప్రభువు పరిచర్యలో ఉంటూ పనికి వెళ్ళుచున్నాడు. నా బిడ్డలు అందరూ దేవునిలో ఉండాలని నాకు నా భార్య విశ్రాంతమ్మ కోరిక. ఆ విధముగా ప్రార్ధిస్తున్నాము. నా బిడ్డకొరకు ప్రార్ధించిన పాస్టరు గారికి, సంఘమునకు ముఖ్యముగా మా ఇందిరా కాలనీలో ఉన్నటువంటి కుటుంబములలో సమస్యల కొరకు ఒకరి నొకరము ధైర్యపరచుకుంటూ, ప్రార్ధించుకొంటూ దేవుని వద్ద జయము పొందుచున్నాము.

హల్లెలూయా, దేవునికి స్తోత్రము.

*** ***

# యేసూ, మీరు నిజంగా నా కొరకు జీవం పెట్టరా?

ఇవా, సుశీలా రఘునాధన్

*కీర్తనలు–126:6 "పిడికెడు విత్తనములు చేతపట్టుకొని సంతోషగానము చేయుచు పనలు మోసుకొని వచ్చెదరు."*



సాటిలేని మా ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు నామమున మీకు శుభాకాంక్షలు. మీ ముందు ఒక సాక్షిగా నిలబడి యేసుప్రభువు నామమును మహిమపరచే తరుణాన్ని నాకిచ్చినందుకు నాకు చాల సంతోషంగా ఉంది. నాపేరు సుశీల, నా భర్త పేరు ఆర్. రఘునాధన్. నేను నందిత (12 సంII) వినేష్ (10 సంII) మరియు నిషిత (7 సంII) అనబడే ముగ్గురు పిల్లలకు తల్లిని. మేము చెన్నై నివాసులం.

నేను కంప్యూటర్స్‌లో డిప్లోమా చేసిన పోస్ట్ గ్రాడ్యుయేట్‌ను. నేను సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్‌కి వెళ్ళి ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ కావడమే నా జీవితాశయంగా ఉండినప్పటికిన్నీ నేను క్రీస్తు కొరకు రాయబారిగా ఉండటాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. 2004వ సంవత్సరంలో మా ప్రభువు మాకు పిలుపునిచ్చేంత వరకు మేము ఒక దశాబ్దముపాటు మా సొంత కంప్యూటర్ వ్యాపారాన్ని కొనసాగించాము. మేము ఆయన నడిపింపు కోసం ప్రభువునందు నిరీక్షిస్తూ వుండగా, ఆయన పూర్ణసేవ కొరకై ఆయన పిలుపు మాకు వచ్చి, 2008వ సంవత్సరంలో క్రైస్తవులుగా మారిన బ్రాహ్మణులకు సువార్తను అందించి యేసునందు గుర్తింపు చేకూర్చుటకు బ్రాహ్మణ క్రైస్తవ సేవాసమితి అనే సంస్థను ప్రారంభించాము. రోమా. 10:1 ప్రకారం క్రైస్తవ అపోస్తలుడైన పౌలు అన్యులకు అపొస్తలుడని పిలువబడినప్పటికీ, ఇంకా తన హృదయంలో ఇశ్రాయేలుల కొరకు దుఃఖిస్తూ ఉండేవాడు. అదే ప్రకారము సువార్త అనే విత్తనమును, ఇంకను సంధించండని సమాజానికి అంటే ఉన్నత జాతులనబడే వారికినీ, బాగా చదువుకున్న వారికినీ, నాటాలనే మా హృదయాంతరాలలో ఒక భారము ఉండేది.

నేను కేరళలో నంబూద్రి కుటుంబంలో రెండవ బిడ్డగా జన్మించాను. ఒక హిందూ వలె మేము మా ప్రవర్తనలలో ఆచార సాంప్రదాయాలతో ఉండేవాళ్ళం. మేము మొత్తం ఐదుగురు తోబుట్టువులం. జ్యోతిష్కులు నేను పుట్టినవెంటనే నా తండ్రి

చనిపోతారనీ ఆ దోషము నివృత్తి కావాలంటే ఆయన విదేశాలకు వెళ్ళాలని చెప్పారు. అందువల్ల నా తండ్రి ప్రభుత్వ ఉద్యోగానికి సెలవు పెట్టి విదేశాలకు వెళ్ళారు. కొంతకాలం తరువాత ఆయన తిరిగి వచ్చేసరికి ఆయన ఒక ప్రభుత్వ ఉద్యోగి అయ్యుండి కూడా ఇంకొక ఉద్యోగంలో ఉన్నందుకు, ఆయనకు కానివారు ఫిర్యాదు చేసినందువల్ల నా తండ్రిని తాత్కాలికంగా పనినుంచి తొలగించినారు. మా కుటుంబం కష్టాలలో పడింది. ఈ దురదృష్టానికి కారణం నా పుట్టుకని నన్ను నిందించారు. నాలాంటి సున్నితమైన బిడ్డకు ఇది తట్టుకోలేని పరిస్థితిగా ఉండింది. మా కుటుంబంలో జరిగిన అనర్థాలన్నిటికీ నన్ను నిందించారు. నిరాశతో, నా కుటుంబ సమస్యలను కడతేర్చమని మా ఇంట్లో ఉన్న దేవుళ్ళందరినీ వేడుకున్నాను. ఇంతలో, నా తండ్రి తన సస్పెన్షన్‌ను ఎదరించి హైకోర్ట్‌లో కేసువేశారు.

నేను కేథలిక్ సిస్టర్స్ ద్వారా నడిపింపబడిన ఒక కాన్వెంట్‌లో చదువుకున్నాను. ఒకసారి నేను ఒక చర్చి గోడమీద ఇలా రాసి వుండటం చూసాను. "ప్రయాసపడి భారము మోసుకొనుచున్న సమస్త జనులారా నా యొద్దకు రండి. నేను మీకు విశ్రాంతి కలుగజేతును." ఈ వాక్యాన్ని చదివినప్పుడల్లా నేను నా కుటుంబానికి దురదృష్టాన్ని తీసుకురాలేదని నాకు ఊరట కలిగేది. నా చిన్నతనంలో పాఠశాలలో ఉన్న ప్రార్థనాలయమునకు వెళ్ళి మంత్రాలను వల్లించేదానిని. ఆ స్థలంలో ఉండే ప్రశాంత వాతావరణం నాకు చాలా శాంతిని ఇచ్చేది.

నాకు తొమ్మిది ఏళ్ల వయసులో, నాకు ఎంతో ఇష్టమైన మా ఆంటి మా ఇంటికి వచ్చారు. ఆమెతో మాట్లాడుతూ వుండగా, నా తల్లి మళ్ళీ నేను నా కుటుంబానికి దురదృష్టాన్ని తీసుకొచ్చాను అంటూ మాట్లాడటం మొదలుపెట్టారు. అదే నా ఆఖరివేదనలా భావించి, ఆరోజు పాఠశాలలో ప్రార్థనాలయం వద్ద యేసుక్రీస్తు సిలువ బొమ్మ ముందు నిలబడి ఏడ్చాను. సిలువ బొమ్మ క్రింద ఒక వాక్యం ఉంది. అదేమిటంటే "నేను నీకొరకు జీవం పెట్టాను" అప్పుడు నేను, "యేసూ, మీరు నిజంగా నాకొరకు జీవం పెట్టారా?" అని అడిగాను. "ప్రపంచంలో నన్ను ప్రేమించేవారు కూడా వున్నారా?" నా కన్నీటి ప్రార్థన సమయంలో కొంత సమయం తరువాత నన్ను ఎవరో తట్టిపిలుస్తున్నట్లుగా అనుభూతి పొందాను. నేను వెనుతిరిగి చూసాను. కానీ అక్కడ ఎవ్వరు లేరు. "నీ కొరకు నేనున్నాను" అనే ఒక స్వరం నాకు వినిపించింది. అది నాకు అద్భుతమైన అనుభవం. నా మనసులో చెప్పుకోలేనంత సంతోషం నిండింది. "క్రైస్తవులకు దేవుడైన ఈ యేసు చాలా మంచివాడు" అని నాలో నేను అనుకున్నాను.

ఆ రోజు యేసుక్రీస్తు పటాన్ని మా ఇంట్లోని దేవుని మందిరంలో పెట్టాను. గిద్యోను సంస్థ యొక్క క్రొత్త నిబంధన పుస్తకము ఒకటి మా పాఠశాలలో నాకు దొరికింది. కాని భయంతో దానికి ఒక పాత న్యూస్‌పేపర్‌ని అట్టవేసి స్కూల్ లేబుల్‌ని అంటించి, ఒక టెక్స్ట్ బుక్‌లాగా దానిని ఇంటికి తీసుకువెళ్ళాను. నాకు బైబిల్‌లోని చాలా అధ్యాయాలు అర్థం కాకపోయినప్పటికీ, కీర్తనల పుస్తకం నాలో బాధింపబడ్డ వ్యక్తిత్వాన్ని తాకింది. కీర్తనాకారుని అనేక పరిస్థితులను నేను జాలితో అర్థం చేసుకోగలిగాను. నేను కూడ ఇంచుమించు ఆయనతో నేను పోల్చుకోగలిగాను.

నా చిన్నప్రాయంలో నాకు ప్రోత్సాహాన్ని ఇచ్చింది ఈ బైబిల్ మాత్రమే. నాకు ప్రభువు ప్రార్థన కంఠతాగా తెలుసు కాబట్టి ఇంట్లో అన్ని శ్లోకాలతో, మంత్రాలతో దానిని కూడా వల్లించటం ప్రారంభించాను. నేను 9వ తరగతిలో ఉన్నప్పుడు మా పొరుగువాడైన వెస్లీ అనే ఒక పేద క్రిస్టియన్ బాలుడు, రాత్రి వీధిదీపం కింద తన పాఠాలు చదువుకునేవాడు. మా నాన్నగారు జాలిపడి ఆ అబ్బాయిని మా ఇంటికి వచ్చి మాతోపాటు చదువుకోమని చెప్పారు. నాకు యేసుమీద, క్రైస్తవుల మీద ఉన్న అభిమానము గురించి వెస్లీకి తెలుసు. క్రైస్తవులు సంతోషముగా వుండుట చూసినప్పుడల్లా నేను ఎంతో అసూయపడేదాన్ని.

ఒకరోజు, వెస్లీ నన్ను యేసును నీ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించావా అని అడిగాడు? నాకు దాని అర్థం ఏమిటో తెలియలేదు. నేను యేసును నా రక్షకుడిగా అంగీకరించుటకు ఏం చెయ్యాలి అని వెస్లీని అడిగినప్పుడు తను నాకు రక్షణా ప్రార్థన చెప్పడం నేర్పించాడు ప్రార్థన పూర్తైన వెంటనే నేను అన్యభాషలు మాట్లాడుట ప్రారంభించాను. అప్పుడు, నేను పవిత్ర ఆత్మతో అభిషేకించబడానని వెస్లీ నాతో చెప్పాడు. నేను యేసును అంగీకరించాను. ఆయనే మార్గము సత్యము మరియు జీవము అనియును ఆయన కాక మరెవ్వరు దేవుళ్ళు కారు అని ప్రభువే నాకు తెలియపరిచారు. (గలతీ 1:12). అంతవరకు ప్రతీ దురదృష్టానికి నేనే కారణం అని నేను శపింపబడిన దానినని నన్ను నిందించుకున్నాను. కానీ ఇప్పుడు నేను ఒక క్రొత్త మనిషినైనాను. పవిత్రాత్మ అభిషేకంవల్ల క్రీస్తులో నాకు ఒక క్రొత్త గుర్తింపు వచ్చింది.

కొన్ని రోజుల అనంతరం నా జీవితంలో కష్టాలను ఎందుకు ప్రభువు అనుమతించాడనే నా ప్రశ్నకు దేవుడు సమాధానం ఇచ్చారు. 2వ కోరిం. 7:10, లో చెప్పినట్లు "దైవ చిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారుమనస్సును కలుగజేయును. ఈ మారుమనస్సు దుఃఖమును పుట్టించదు." ఈ సందర్భములో

పదమూడు సంవత్సరాల తరువాత మా నాన్నగారు కోర్టు కేసును కోల్పోయారు. హైకోర్టు ఆర్డర్‌కి వ్యతిరేకంగా ఆయన సుప్రీం కోర్టుకు వెళ్ళినప్పటికీ, ఇంట్లో కలహాలు ఎక్కువయ్యి ఈ తాజా దురదృష్టానికి కూడా నా పుట్టుకే కారణమని నిదించారు. అయితే, ఈ సారి అది నన్ను అంతగా బాధించలేదు. ఎందుకంటే నన్ను దేవుని వాక్యము బలపరిచింది.

ఈసారి నేను నా ప్రార్ధనను పునఃప్రారంభించింది నా తండ్రికోసమే అయినా, యేసు నామముతో ప్రారంభించాను. మా నాన్నగారి కొరకు ప్రభువే ఈ కేసును గెలవాలి అని మరియు ఇన్ని సంవత్సరాలుగా ఆయనకు రావలసిన జీతం వడ్డీతో సహా రావాలి అని ప్రార్థించాను. సరిగ్గా ఒక సంవత్సరం తర్వాత మా నాన్నగారు సుప్రీంకోర్టులో కేసు గెలిచారు. మా నాన్నగారికి రావలసినదంతా వడ్డీతో సహా ఇచ్చి ఆయనకు తగిన పోస్టింగో, మళ్ళీ జాయిన్ అవ్వవలసినదిగా కోర్టు ఆర్డర్ ఇచ్చింది. ఈ విషయంలో అందరం సంతోషముగా ఉన్నప్పటికీ, ఈ కేసుని ప్రభువైన యేసువే పోరాడి గెలిపించాడని నాకు మాత్రమే తెలుసు. ఈ సంఘటన నా దేవునియందు ఉన్న నా విశ్వాసాన్ని ఇంకా బలపరిచింది. మెల్లగా, నేను దేవుని సువార్తను నా తోబుట్టువులతో పంచుకోవడం ప్రారంభించాను. ఒకరోజు, మా నాన్నగారు నేను “అనుదినాహారం” అనే పుస్తకం చదవటం చూసారు.

ఆయన కోపంతో ఆ పుస్తకాన్ని నా చేతుల్లోంచి లాక్కుని ముక్కలు ముక్కలుగా చింపి, దానిని కాల్చేశారు. అంతటితో ఆగక క్రైస్తవ మతగ్రంథాలను ఇంటికి తీసుకొచ్చి మా కుటుంబానికి అపఖ్యాతి తీసుకువచ్చావు అని నన్ను బాగా కొట్టారు. ఆగస్టు 14, 1995, కాలేజీలో రెండో సంవత్సరం చదువుతున్నప్పుడు నేను నా సోదరితో కలిసి ఎన్.ఎల్.ఎ.జి. చర్చి (లిటిల్ మౌంట్, చెన్నై) లో బాప్తిస్మం తీసుకున్నాను. కాలేజీలో నేను నిర్భయంగా నా స్నేహితులతో సువార్తను పంచుకునేదానిని. నా మాటలను వినినవారందరికీ యేసువే అన్ని సమస్యలకు పరిష్కారమార్గమని చెప్పాను. నాలో ఆత్మలకోసం భారం పెరిగేకొద్దీ, నేను అందరితోను యేసుక్రీస్తు ప్రేమను పంచుకోవడం ప్రారంభించాను. ఆయన రాజ్యానికి అనేక ఆత్మలను తీసుకొనివచ్చుటకు దేవుడు నాకు సహాయం చేసారు.

దేవునిమీద నమ్మకంలేని ఒక వ్యక్తితో మన జీవితం ముడిపడకూడదని బైబిల్ స్పష్టంగా తెలిపింది. అందువల్ల యేసుకి సేవలు చేసే మనసుతో ఒక రహస్య క్రైస్తవుడు భర్తగా రావాలని కోరుకున్నాను. దేవుడు నా ప్రార్ధనలను అంగీకరించినందువల్ల,

నేను నా భర్త, ఆయన ద్రాక్షతోటలో సేవకులుగా సేవచేస్తున్నాము.

దేవుని దయవల్ల, ఒక్కొక్కరిగా నా సోదర సోదరీమణులైన శశి, సుజాత, రవి మరియు ప్రియ, యేసుక్రీస్తుని నమ్మి, ఆయనను తమ రక్షకుడిగా అంగీకరించారు. దేవుని వాగ్దానమును నమ్మి అపో. 16:31 ప్రకారం నా కుటుంబానికి రక్షణ కలుగుటకు, ఇంచుమించు 15 సంవత్సరాలు నిరంతరం ప్రార్ధనలు చేసాము.

ఈరోజు, నా కుటుంబంలో అందరు యేసుక్రీస్తును ఎన్నుకున్నారు. నా తల్లి (పి.విజయలక్ష్మి) 59 సంవత్సరాల వయసులో క్రిందటి ఏడాదికాలం చెందారు. అయితే, ఆమె చనిపోవుటకు ముందు యేసును తన ప్రభువుగా అంగీకరించారు. నా సోదరులు ఇద్దరు మిడిల్ ఈస్ట్‌లో వున్నారు. వారి దినసరి పనులతో పాటు దేవుని తోటలో సేవలు కూడ చేస్తున్నందుకు నాకు సంతోషముగా వున్నది. మా నాన్నగారు (యస్. రామచంద్రన్) ఆయనకి ఇపుడు డెబ్బై ఏళ్ళు. ఆయన దేవునిలో ఐక్యమవ్వడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది.

నా జీవితంలో జరిగిన ఒక సంఘటన గురించి నేను మీకు చెప్పాలనుకుంటున్నాను.... నేను పోస్ట్-గ్రాడ్యుయేషన్ చదివేటప్పుడు, మా ప్రక్కింటి పెద్దావిడ వచ్చి నువ్వు చర్చికి వెళుతున్నావా అని రోడ్డులో నిలదీసింది. ఆమె నా తల్లిదండ్రులకు ఫిర్యాదు చేస్తుందేమోనని భయపడుతూ అవునని చెప్పాను. బాప్తిస్మం తీసుకున్నావా అని అడిగింది. అవును అని చెప్పాను. ఆమె సంతోషాన్ని అణచుకోలేక యెగిరి గంతేసింది. మా కుటుంబం కొరకు ఆమె ఎన్నో సంవత్సరాలుగా ప్రార్ధిస్తున్నానని నాతో చెప్పింది. ఆమె ప్రార్ధనలకి సమాధానాలు ఇప్పుడు దొరికాయి. నా కుటుంబంతో ఎటువంటి సంబంధము లేని ఆమె ప్రార్ధనలతో జవాబు దొరికినప్పుడు, కీర్తన 126:6 ప్రకారం, ఖచ్చితంగా మీరు నాటిన ప్రతి విత్తనం మీరు చేసే ప్రతి కన్నీటి ప్రార్ధన మంచి ఫలితం తెస్తుంది. అన్ని ప్రశంసలు మరియు కీర్తి దేవునికే దక్కునుగాక! సకల మహిమలు, స్తుతులు దేవునికే చెందునుగాక!

❊❊❊ ❊❊❊

# మానవసేవే... మాధవసేవ

**బిషప్ గంటా జాన్‌బెంటన్**



కళ్ళముందు కనబడే మనిషిని ప్రేమించని వాడు కళ్ళకు కనబడని దేవుని ఎలా ప్రేమించగలరని ప్రముఖ సమాజసేవకురాలు మదర్‌థెరిసా చెప్పినవిధంగా బిషప్ గంటా జాన్‌బెంటన్ గారు వివాహం చేసుకోకుండా బ్రహ్మచారిగా తన జీవితాన్ని ప్రభుసేవకు సమర్పించుకొని సమాజసేవా కార్యక్రమాల ద్వారా ఎంతగానో కృషిచేసిన దైవజనులు 15 సం॥లుగా పేదప్రజలకు ఎన్నో రకాలుగా సహాయసహకారాలు అందించి 42 సంవత్సరాల వయస్సులోనే మహిమాప్రవేశం చేసిన సందర్భంగా వారిసేవాజీవిత విశేషాల కవర్‌స్టోరీగా అందించుచున్నాము. పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన పాల్ జి.యన్.మూర్తి, మేరీ సుందరీబాయి దంపతులకు నాలుగవ సంతానంగా బిషప్ గంటా జాన్‌బెంటన్‌గారర 9-1-1971న జన్మించారు. వీరి తండ్రి జి.యన్.మూర్తిగారు హైందవ విశ్వాసంలో పెరిగి పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం చేయుచున్న సమయంలో దైవజనులైన తారా అబ్రహాం ద్వారా రక్షణ సువార్తను తెలుసుకొని 1969లో బాప్తీస్మం తీసుకున్నారు. నాటినుండి చర్చ్ ఆఫ్ గాడ్ సంఘ సహవాసంలో తారా అబ్రహాంగారి ఆత్మీయబోధల ద్వారా ఆధ్యాత్మికంగా ఎదిగారు. సుందరీబాయి కూడా లూథరన్ సహవాసంలో ఆత్మీయంగా పెరిగి స్కూలులో టీచర్‌గా ఉద్యోగం చేయుచుండిరి.

పాల్ జి.యన్.మూర్తి, మేరీ సుందరీబాయి దంపతులకు ఏడుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు మొత్తం పదకొండుమంది సంతానం. పిల్లలందరిని బాల్యం నుండి దేవునియెడల భయభక్తితో పెంచారు. జాన్‌బెంటన్ పుట్టిన తరువాత 4సం॥ల వయస్సులో అస్వస్థతకు గురైనారు. వైద్యులను సంప్రదించగా గుండెచిన్నదిగా ఉంది. ఇతను ఎక్కువకాలం బ్రతకడు అని చెప్పారు. ఈ మాటవిన్న తల్లిదండ్రుల గుండె పిండేసినట్లయింది. వైద్యులకు అసాధ్యమైనది పరమతండ్రికి సాధ్యమవుతుందని భావించి దంపతులిరువురు కన్నీటితో దేవుని ప్రార్థించి ఈ బిడ్డను బ్రతికిస్తే మీ సేవకు సమర్పించుకుంటామని దేవుని సన్నిధిలో నిశ్చయించుకున్నారు.

జాన్‌బెంటన్ ప్రాథమికవిద్య భీమవరంలోని నల్లవారి స్కూలులో ఉన్నతవిద్య లూథరన్ హైస్కూల్‌నందు అభ్యసించారు. అనంతరం కె.జి.ఆర్.కాలేజిలో ఇంటర్ పూర్తిచేసి తల్లిదండ్రుల ఆశయసాధన మేరకు వేదాంతవిద్యనభ్యసించుటకు మద్రాసులోని యూత్ విత్ ఎ మిషన్ వేదాంత కళాశాలలో మూడున్నర సంవత్సరాలపాటు వేదాంత విద్యనభ్యసించారు. వేదాంతవిద్య పూర్తిచేసిన అనంతరం 1994లో జాన్‌బెంటన్ గారిని పాస్టర్‌గా అభిషేకించి స్వతంత్ర్యంగా సేవచేయుటకు ప్రోత్సహించి పంపించారు. వేదాంతవిద్య పూర్తిచేసిన అనంతరం భీమవరంకు వచ్చి ఇండిపెండెంట్ సంఘ కాపరియైన పాస్టర్ శామ్యూల్‌గారి వద్ద సంఘసేవాకార్యక్రమాలలో కొంతకాలంపాటు సహకరించి సేవా అనుభవం పొందారు. అనంతరం 1997లో Jesus Save World Ministriesను స్థాపించి చిన్నచిన్న సమాజ సేవాకార్యక్రమాలు ప్రారంభించారు.

బిషప్ గంటా జాన్‌బెంటన్‌గారు తన సంస్థద్వారా పశ్చిమగోదావరి జిల్లాలోని ఇరగవరం మండలంలో సామాజిక కార్యక్రమాలు ప్రారంభించారు. చర్చ్‌లు కట్టుటకు ఆర్థికసహాయం, పేదసేవకులకు నెలసరి వేతనం ఉచిత బైబిల్ పంపిణి, పేదపిల్లలకు ఉచితంగా బట్టలు మొదలగు సహాయకచర్యలు చేపట్టారు. క్రమేణా వీరి పరిచర్య తణుకు మండలానికి కూడా వ్యాపించింది. బిషప్ జాన్‌బెంటన్‌గారికి ఇంగ్లీషులో ఎక్కువ ప్రావీణ్యత కలిగియున్నందున విదేశీయులతో పరిచయాలు పెంచుకున్నారు. అమెరికా ది చర్చ్ ఆఫ్ గాడ్ న్యూటెస్ట్‌మెంట్ జూడిజం (యన్‌టిజె) సంస్థవారు బిషప్ జాన్ బెంటన్‌గారి పరిచర్యకు చేయూతనిచ్చుటకు ముందుకు వచ్చారు. బిషప్ బెంటన్‌గారు పరిచర్య నిమిత్తం గ్రామాలలో సంచరించేటప్పుడు పేదవారి స్థితిగతులు చూచి చలించేవారు. పేదసేవకుల అగచాట్లు మరియు సేవపట్ల వారికి గల ఆసక్తిని గమనించి వారికి ఎక్కువగా చేయూతనిచ్చుటకు తన స్వంతసంస్థయైన జీసస్ సేవ్స్ వరల్డ్ మినిస్ట్రీని అమెరికాలోని ది చర్చ్ ఆఫ్ గాడ్ న్యూటెస్ట్‌మెంట్ జూడిజం సంస్థలో 1998లో విలీనం చేసారు.

యన్.టి.జె. సంస్థ ద్వారా వచ్చే విరాళాలతో పశ్చిమగోదావరి జిల్లాలో సువార్తసేవ మరియు సమాజసేవా కార్యక్రమాలు విస్తృతపర్చారు. అనాథలకు, విధవరాండ్రకు, వృద్ధులకు, పేదవారికి ఆర్థికసహాయం అందించుచు వారి అవసరతలు తీర్చేవారు. పేదపాస్టర్ల చర్చ్ కట్టడాలకు ఆర్థికసహాయం అందించేవారు. చిన్నచిన్న సంఘాలున్న గ్రామసేవకులకు ప్రతినెలా వేతనంగా కొంతజీతంను ఇస్తూ వారిసేవను ప్రోత్సాహపరచారు. బిషప్ జాన్ బెంటన్‌గారి సేవలను గుర్తించిన వారి విదేశీదాతలు

1998లో అమెరికాలోని చర్చ్ ఆఫ్ గాడ్ సంస్థ జనరల్ ఓవర్‌సీస్ సామ్యూల్ క్రామర్ గారు జాన్‌బెంటన్‌గారికి బిషప్‌గా పట్టాభిషేకం చేశారు.

బిషప్ జాన్‌బెంటన్‌గారు అమెరికాలోని చర్చ్ ఆఫ్ గాడ్ సంస్థలో బోర్డ్ మెంబర్‌గా బాధ్యతలు నిర్వహించారు. దాదాపు 12 సార్లు అమెరికా, యూరప్ దేశాలలో పర్యటించి ఇండియాలో తాను జరిగించుచున్న పరిచర్య గురించి వివరించారు. బిషప్ జాన్‌బెంటన్ చేయుచున్న సేవను ప్రోత్సహించుటకు విదేశీయులు ముందుకురావడంతో పశ్చిమగోదావరి జిల్లాలోని తణుకు, జంగారెడ్డిలలో బెంటన్ పబ్లిక్ స్కూల్స్‌ను ప్రారంభించి పేదవిద్యార్థులకు ఉచితవిద్యను అందించారు.

త్వరితగతిన సేవ విస్తృత పరచుటకు ఎక్కువమంది సేవకులను తయారుచేయాలనెడి ఉద్దేశంతో వేదాంత పాఠశాలను స్థాపించి సేవపట్ల ఆసక్తి వున్న పేదయువకులకు వేదాంతవిద్యను బోధించి వారిని సువార్తసైనికులుగా తీర్చిదిద్దారు. కుల, మత, జాతి, సంఘ భేదం లేకుండా అన్ని వర్గాలవారితో తత్సంబంధాలు కలిగి పశ్చిమగోదావరి జిల్లాలోని పలుప్రాంతాలలో సువార్తసేవ మరియు సమాజ సేవాకార్యక్రమాలు అభివృద్ధి పరచారు. కొండజాతులమధ్య, గిరిజనుల మధ్యకూడా సరిచేసి వారికి చేయూతనిచ్చారు. కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, తణుకు ప్రాంతాలలోని మహిళలకు కుట్టుమిషన్ ట్రైనింగ్‌ను స్థాపించి ఎంతోమంది మహిళలకు కుట్టుశిక్షణ నేర్పించి వారిని వాళ్ళ కాళ్ళమీద నిలబడి జీవించేలా ఉపాధి అవకాశాలు కల్పించారు. దాదాపు ఇరవై చర్చ్‌ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించారు. ముప్పైమంది సేవకులకు నెలసరివేతనం చెల్లిస్తూ వచ్చారు. అనాథలకు, విధవరాండ్రకు, అంగవైకల్యం కలవారికి, వృద్ధులకు ప్రతినెలా ఆర్థికసహాయం అందిస్తూ వారి జీవనానికి ఎంతగానో సహకరించారు. వైద్యసేవల సౌకర్యంలేని గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి, గ్రామస్థుల ఆరోగ్య పరిరక్షణ కొరకు పాటుపడ్డారు.

**జగమంత కుటుంబం ఏకాకి జీవితం**

బిషప్ జాన్‌బెంటన్‌గారికి తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ళు, బంధుమిత్రులు అందరూ ఉన్నప్పటికినీ ఒంటరిగా జీవించడం తనకిష్టం. అందుకే వివాహంకూడా చేసుకోకుండా బ్రహ్మచారిగానే ఉంటూ ఒంటరి పయనంలో తోడు పరమతండ్రి పాదాలచప్పుడుగా నల్లజర్లలో జీవనం సాగించేవారు. బిషప్‌స్థాయికి ఎదిగినప్పటికినీ సాధారణ జీవితం గడిపేవారు. స్కూటర్‌లోనే గ్రామగ్రామాలు తిరుగుతూ సువార్త పరిచర్య చేసార. తాను మరణించేవరకు కూడా తనకంటూ

స్వంతకారు లేదు. విలాసాలకు వెచ్చించే సొమ్ముతో పదిమందికి సమాజసేవా కార్యక్రమాలు చేయవచ్చునేది తన ప్రగాఢ విశ్వాసం.



బిషప్ జాన్‌బెంటన్‌గారు తన సోదరుడైన సువా॥ సుమంత్‌కుమార్ గంటా వారితో సోదరప్రేమకంటె స్నేహపూర్వకంగా ఎక్కువగా మెలిగేవారు. ఈ స్నేహమే తన తమ్ముడిని సువార్తసేన వైపుకు మరల్చింది. వీరిద్దరు ఎప్పుడు కలిసినా బైబిల్ గురించి చర్చించుకునేవారు. బిషప్ జాన్ బెంటన్‌గారి ఆశయాలు, పేదప్రజల పట్ల సేవాదృక్పథం తనను ఎంతగానో సేవపట్ల ప్రభావితం చేసిందని ప్రముఖ సువార్తకులు సుమంత్‌కుమార్ గంటా అన్నారు. మరణం అంటే బెంటన్ గారికి భయంలేదని ఎప్పుడైనా మరణం గురించి చర్చ వచ్చినపుడు జననమరణాలు పరమతండ్రి అధీనంలో ఉన్నాయి. మన చేతిలో ఏమీ లేవని అనేవారని సుమంత్‌కుమార్‌గారు తెలిపారు. తన సోదరుడైన బిషప్ జాన్ బెంటన్‌గారి బోధలు, సమాజసేవా కార్యక్రమాలు తనను సువార్తీకునిగా మలిచాయని అన్నారు.

**మహిమ ప్రవేశం**

బిషప్ జాన్‌బెంటన్‌గారు 2013 జూలై 26వ తేదీ సాయంత్రం 6.30 గం॥లకు నల్లజర్ల నుండి కొయ్యలగూడెం వైపుకు స్కూటర్‌పై వెళ్ళుచుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీ కొట్టడంతో బిషప్ జాన్ బెంటన్ గారు అపస్మాకరస్థితిలో పడిపోయారు. వెంటనే హాస్పిటల్‌కు తరలించగా తలకు బలమైన గాయం తగిలి రక్తం ఎక్కువగా పోవడం వలన 30 నిముషాల వ్యవధిలో తుదిశ్వాస విడిచారు. భీమవరం రెస్ట్‌హౌజ్‌రోడ్డులో జరిగిన భూస్థాపన కార్యక్రమానికి బిషప్ పద్మారావు, బిషప్ బూసి సుగుణరావు, బిషప్ అప్పికట్ల జాషువా, రెవ.మామిడిశెట్టి యెషయా, రెవ.మార్టిన్స్ తదితరులు హాజరయ్యారు. పేదప్రజలపట్ల ఎంతో ప్రేమ కలిగిన తన సోదరుని కోల్పోవడం తమ కుటుంబసభ్యులకే కాక పేదప్రజలకు ఎంతో మనస్థాపం కలిగించిందని సువా॥ సుమంత్‌కుమార్ గారు అన్నారు. తన సోదరుని ఆశయాలు ఆగిపోకూడదనే ఉద్దేశంతో జాన్‌బెంటన్ ఛారిటీని 013 ఆగస్టు 6న ప్రారంభించి ఆ సంస్థ ద్వారా తన అన్నగారి ఆశయాలు నెరవేర్చుటకు సమాజసేవా కార్యక్రమాలు

కొనసాగిస్తున్నట్లు సువా॥ సుమంత్‌కుమార్ గారు తెలియజేసారు. బిషప్ జాన్ బెంటన్‌గారి మరణవార్త తెలుసుకున్న అమెరికా ది చర్చ్ ఆఫ్ గాడ్ (యన్‌టిజె) సంస్థవారు ఎంతో దిగ్ర్భాంతి చెంది ఒక మంచి సేవకుని కోల్పోయామని సందేశం పంపించారు. వారి సంస్థ తరపున ఆంధ్రరాష్ట్రంలో బిషప్ జాన్‌బెంటన్ గారి ద్వారా జరుగుచున్న కార్యక్రమాలు కుంటుపడకుండా వాటిని కొనసాగించే బాధ్యత తాత్కాలికంగా సువా॥ సుమంత్‌కుమార్ గారికి అప్పగించారు.



**మా అన్న సామవేదం ఎలిషా గారి సాక్షము**

రోమా 12 : 12 నిరీక్షణ గలవారై సంతోషించుచూ ప్రార్థనయందు పట్టుదల కల్గియుండిడి.

వేదిక నలంకరించిన పెద్దలందరికీ నా నమస్కారాలు. ఈదినం (ఆగస్టు 22) యొక్క ప్రత్యేకతను బట్టి మా అన్నయ్యను గురించిన మా అనుభూతులను మీతో పంచుకోవాలని చిన్నఆశతో మా ముగ్గురు అక్కచెల్లెళ్ళు తరపున నేనిక్కడ నిలుచున్నాను. ఇక్కడ ఎందరో మహానుభావులున్నారు, వారి ఎదుట మాట్లాడగలిగేశక్తి, సామర్థ్యాలు నాకులేవు కాని మా అన్నకు చెల్లిని కావడమే నా ఏకైక అర్హత. ఈ చర్చి నాకు కన్నవారిల్లు. మా అమ్మ ఈ ముందు వరుసలో కూర్చుని సంతోషిస్తున్నట్లు తలుస్తూ నేనే ధైర్యం చేసాను.

మాది ఒక అందమైన, ప్రశాంతమైన చిన్న పట్టణం. పేదల ఊటీగా పిలవబడే మా ఊరి (శ్రీకాకుళం) మధ్యనుంచి ప్రవహించే నాగావళి దానిపూ వందేళ్ళనాటి బ్రిడ్జి. ఏటిఒడ్డున మా ఇల్లు. ఇంటిముందు పూలమొక్కలు పెరట్లో పండ్లచెట్లు. మా వీధి చివర రామాలయం. ఒక ఫర్లాంగ్ దూరంలో కొండమీద వెంకటేశ్వరుడి గుడి. మాది బ్రాహ్మణవీధి. ఎదురు వరుసలో వేర్వేరు కులాల వాళ్ళు ఉండేవారు. మా పక్కింటి అరుగుమీద కొందరు పిల్లలు వేదం నేర్చుకునేవారు. అందరిదీ ఇంచుమించు ఒకే ఆర్థిక స్తోమత కాబట్టి ఏ తేడాలు లేకుండా అన్ని కుటుంబాల వాళ్లు ప్రేమగా ఐకమత్యంగా ఉండేవాళ్ళం.

మా నాన్నగారు కోఆపరేటివ్ బ్యాంకు సూపర్‌వైజర్‌గా పనిచేసేవారు. ఆయన మంచి రచయిత. రాజకీయ నాయకుడైన బొడ్డేపల్లి రాజగోపాలరావు కుడిభుజంలా

ఉండేవారు. మా అమ్మ గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూలులో టీచరుగా పనిచేసేవారు. పెద్దక్క అమ్మమ్మదగ్గర ఉండేది. యిర్మీయా 1:5లో రాయబడినట్లు గర్భంలో ఉండగానే నిన్ను ఏర్పరచుకొన్నాను అన్నట్లు శ్రీ సామవేదం శివరామమూర్తి, శ్రీమతి కనకరత్నం గార్ల ఏకైక కుమారుడుగా 1953, ఆగస్టు 22న విజయనగరం మహారాజా హాస్పిటల్ నందు అన్న జన్మించాడు. ఆయన పుట్టిన ఊరే నేను మెట్టిన ఊరు కావడం యాదృచ్ఛికమే గాని ఆనందదాయకం. చిన్నప్పుడు అన్న చాలా అందంగా, ముద్దుగా ఉండేవాడట. ఆ వీధిలో వాళ్ళందరికీ మొదట 'బాబు' పరిచయం. బాబును బట్టి వాళ్ళ అమ్మ పరిచయం. అన్న తర్వాత చిన్నక్క, ఆ తర్వాత నేను. మా ఇంట్లో పెద్ద దిక్కు ఎవరూ లేకపోవడంతో అటు ఉద్యోగం, ఇటు ఇల్లు అమ్మే చూసుకోవలసి వచ్చేది. నన్ను ఊయలలో వేసి అన్నకు అప్పచెప్పేదట. పాపం అన్న ఆడుకుంటూనే మధ్యమధ్యలో వచ్చి నన్ను హైస్కూలుకు వెళ్ళేటపుడు నేను ఎలిమెంటరీ స్కూలులో చదివేదాన్ని. అన్న కాలేజి నుండి వచ్చి నాకు భోజనం పెట్టేవాడు. నేను వీధిలో ఎవరింట్లో ఆడుకుంటున్నానో నన్ను వెతుక్కోవడం అన్నకు రోజూ పరీక్షే.

మా ఇంటికి అప్పుడు ఇంకా కరెంటు లేదు. హరికేన్ లాంతరు చుట్టూ కూర్చుని చదువుకొనేవాళ్ళం. ఆ వెలుగును పంచుకోవడానికి వంతులు. పండుగలప్పుడు నాన్నగారి వెండిపళ్ళెం బీరువాలోంచి బయటికి వచ్చేది. దానిలో భోంచేయడానికి పోటీలు పడేవాళ్ళం. ఏదైనా అన్నకి ప్రాధాన్యత ఇచ్చేది అమ్మ. అది మాకూ ఇష్టమే. చిలిపి అల్లరిచేసే మా అన్న అంటే మాకందరికీ అపురూపమే. మా పెద్దక్కకూడా మా అన్నను బాగా ముద్దుచేసేది. నేను కొంచెం పెరిగాక నాకు లెక్కలు చెప్పమనేదాన్ని. నాది పెద్దచదువు, నాకెక్కడ కుదురుతుంది, అయినా ఇది నా మాటవినదు అనేవాడు అన్న. అలాగైతే నీ నోట్సులో నువ్వు వ్రాసుకున్న కథల సంగతీ, పాటల సంగతీ అమ్మకు చెపుతానుండి అని బెదిరించేదాన్ని. మా చిన్నక్క ఎక్కువ అల్లరి చేసేదికాదు. చక్కగా చదువుకోవడము, కుట్లు, అల్లికలు, ముగ్గులు, కుదురుగా ఇంట్లో ఉండి అమ్మకు సాయం చెయ్యడం, చాలా మంచిపేరు తెచ్చుకుంది.

అన్నకి ఊరంతా ఫ్రెండ్సే. వేద పండితులు గంటి తాతగారి మనవడి నుంచి శెట్టిగారి అబ్బాయివరకు. అన్నకేరమ్స్, చెస్ ఆటలలో చాంపియన్. ఎన్.జి.ఓ. హోంలో పెద్దపెద్దవాళ్ళతో ఆడేవాడు. నాగావళి నది అన్నకు ఎంతో ఇష్టమైన క్రీడావేదిక. మేము ఏటిఒడ్డున ఇసుకలో ఇల్లు కట్టుకుంటూ ఉంటే అన్న ఈ ఒడ్డునుంచి ఆ ఒడ్డుకు ఈతకొట్టేవాడు. నా ఫ్రెండ్స్‌తో నేను ఆడేటప్పుడు ఓడిపోతే అన్ననే సాయం

తీసుకెళ్ళేదాన్ని. నా బదులు ఆడటానికి. మా అన్న మా తాతగారి పోలిక. ఆయన పేరే పెట్టారు సాంబశివరావు అని. నాగదేవత మా కులదేవత మేము అన్ని పండుగలు, సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో జరిపేవాళ్ళం. వినాయక చవితికి పాలవెల్లి కట్టడం, దసరాకి బాణాలు, దీపావళికి మతాబులు, చిచ్చుబుడ్లు తయారుచేయడం సంక్రాంతికి గాలి పటాలు పందాలు, శివరాత్రికి జాగారాలు, ఇలా అన్న వీటన్నిటితో బిజీ.. తను రాసిన ట్యూన్‌కట్టిన పాటలతో రామమందిరంలో రాత్రంతా భజనలు లీడ్ చేసేవాడు. ఎందుకంటే మాకప్పుడు యేసు ఎవరో తెలీదు. కాని యేసుకు మేమెవరమో తెలుసు... యోహాను 15:16లో ఉన్నట్లు మేము ఆయనను ఎన్నుకోలేదు కాని ఆయన మమ్మును ఎన్నుకున్నారు. ఎఫెసీ 1:5,6 తనకు కుమారులనుగా స్వీకరించుట కొరకు జగత్తు పునాది వేయబడకమునుపే మమ్మును ఏర్పరచుకొన్నారు. 2 థెస్స 2 : 13 చొప్పున రక్షింపబడుటకు ఆదినుండి మమ్ము ప్రత్యేకపరచారని తదనంతరకాలంలో తెలుసుకున్నాము.

ఈలోగా మా నాన్నగారు కాలం చేసారు. నాన్నగారి ఉత్తరక్రియలు జరపడానికి అన్నకి ఉపనయనం చేయించాలని ప్రయత్నించింది అమ్మ. కాని దేవుని ప్రణాలిక వేరేవిధంగా ఉండటంవల్ల అది జరగలేదు. ఇహ మాకు అమ్మ, అమ్మకు మేము. గూట్లో గువ్వలలాగా మేము. మాకు అమ్మ ఉంది అని భరోసా. మా కువకువలు చూసి ఎన్ని కష్టాలైనా భరించేది అమ్మ తానెన్ని బాధలు పడినా ఆ చేదు మాకు తెలియకుండా మమతల పందిరివేసింది మా అమ్మ. అమ్మకు అన్ని విషయాలలోను అండగా అన్న, మేము నలుగురము ఒకరిని విడిచి ఒకరం ఎప్పుడూ ఉండలేదు. ఆటా, పాటా తిండి అన్నీ అందరం కలిసే చేసేవాళ్ళం. అమ్మ ఉద్యోగానికి వెళ్ళి సాయంత్రం ఇంటికి వస్తూ ఇరుగు, పొరుగును పలకరిస్తూ వచ్చేది. వీధి చివర అమ్మగొంతు నా బాల్యంలో నేను ఆస్వాదించిన అత్యంత మధురమైన సంగీతం. మా పుట్టినరోజులయితే చిన్నచిన్న బహుమతులు సర్ప్రైసింగ్‌గా పంచుకొనే వాళ్లం. ఒకళ్ళకోసం ఒకళ్ళు ఆలోచించడం అలా మాకు అలవాటైంది. అలాగే నేను పదవతరగతి, ఇంటర్, డిగ్రీ పాస్ ఐనపుడల్లా అన్న నాకు బహుమతులిచ్చేవాడు.

అప్పుడే అమ్మకి అనారోగ్యం కలగడం, డా॥ గోడి సామ్యేల్ అయ్యగారి ప్రార్థనవల్ల అది తగ్గడం ఆ విశ్వాసంతో అమ్మ యేసుకు సాక్షిగా మారడం గతంలో మీరు వినే ఉంటారు. మా ఆత్మీయ తండ్రిగారైన గోడిగారు నాటినుంచి నేటివరకు మాకు అత్యంత ఆప్తులై మాకుటుంబాన్ని ఎంతగానో ప్రేమించారు. వారి ప్రార్థన

మమ్ము అన్నివిధాలా అభివృద్ధి పరచాయి. నేడుకూడా ఎంతో ప్రయాసకోర్చి వారిక్కడ ఉన్నారు. వారు ఉండడం ఈ పండగకు సోభస్కరం.

ఇహదేవుని నమ్మారు కనుక పద్ధతులన్నీ మారాలి. అంతవరకు ఏమార్గం ముక్తినిస్తుందనుకున్నారో అది బొత్తిగా వ్యర్థమని తేలిపోయింది. 1 పేతురు 2 : 9 ప్రకారం చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన వెలుగులోకి పిలువబడ్డారు. ఆ పిలుపుకు వీరు విధేయులయ్యారు. అంతవరకు చేసిన భక్తిని వదిలేసారు. విగ్రహాలు తీసిపారేశారు. అదేవీధి, అదేఇల్లు, చుట్టూ ఆ స్నేహితులే ఉన్నారు. కాని ఆరాధించే దేవుడు మారాడు. పూజించే పద్ధతి మారింది. ఆంతర్యంలో శాంతి కల్గింది. ఒక నిరీక్షణ దొరికింది. ఆ రోజుల్లో ఇది ఒక సాహసం. ఒక తల్లి, కొడుకు సృష్టించిన ఆధ్యాత్మిక విప్లవం. పండుగలన్నీ ఆపేశాము. ప్రార్థనా కూటాలు పెట్టించుకున్నాము. సత్యదేవునికి సాక్షులమయ్యాము. సాతానుడు అనేక చిక్కులు పెట్టాడు. అమ్మ, అన్న కలసి జయించారు. అప్పటికి అన్నకు 18 సం॥ టీనేజ్ ఇంకా అల్లరి చేసే వయసు. దేవునికి అర్పించాడు. నాటినుంచి మరి వెనుదిరగలేదు. యేసు చెయ్యి గట్టిగా పట్టుకునే ఉన్నాడు.

వాక్యంలో ఎదురుగూ, పాటలు పాడుతూ తన తలాంతులు దేవునికి అర్పిస్తూ డబుల్ మేథ్స్ గ్రూప్‌తో బి.ఎ. చదివాడు. టైపు షార్ట్‌హ్యాండ్ పాస్ అయ్యాడు. వెంటనే జిల్లా పరిషత్‌లో మంచి ఉద్యోగం వచ్చింది. అమ్మ తన కష్టాలు తీరాయని ఎంతో సంతోషించింది. కాని అన్న నాకు ఉద్యోగం చేయడం ఇష్టలేదు. దైవసేవ చేస్తాను అన్నాడు. అమ్మ హతాశురాలైంది. మంచి భవిష్యత్తు కాలదన్నుకుంటున్నాడని ఇంకా ఇద్దరు ఆడపిల్లలు పెళ్ళికి, తన సహాయం లేకుండా ఎలా సమర్థించగలనని అమ్మ బాధపడింది. అమ్మంటే అన్నకు చాల ఇష్టం. ఏనాడూ ఇంట్లో భిన్నాభిప్రాయాలు లేవు. అమ్మకు తన ఆసరా అవ్వాలి అని తనకు తెలుసు. చదువుకునే రోజులలోనే కూరలు, సరుకులు తేగా మిగిలిన చిల్లర కూడబెట్టి అమ్మకు చీర కొని తెచ్చిన వాడు తను ఉద్యోగం చేసి కుటుంబాన్ని పైకి తేవలసిన సమయం వచ్చేసరికి ఇలా అవడంతో అమ్మ చాల దుఃఖపడింది. కాని అన్న నిర్ణయం మారలేదు. గోడిగారు కూడా చెప్పి చూసారు ఉద్యోగం చేస్తూ కూడ చేయవచ్చని. అయినా అన్న వినలేదు. ఇహ అమ్మకు ఒప్పుకోక తప్పలేదు. దేవుడు నమ్మదగినవాడు విధవరాలికి న్యాయం చేసేవాడు కీర్తన 68:5. తండ్రిలేని పిల్లలను ఆదుకొనే వాడు కీర్తన 146:9. అన్నదేవునికి సమర్పించుకున్నందుకు అన్న బాధ్యతలను దేవుడు తీసుకున్నాడు. తల్లిదండ్రులిద్దరూ

ఉండి కూడా కొన్నిసార్లు వారి పిల్లలను సెటిల్ చేయలేకపోవచ్చు. కాని మాకు దేవుడు చదువూ, ఉద్యోగం వివాహం. అన్నీ సునాయాసంగా సమకూర్చాడు. దేవునికి స్తోత్రం. అన్న నన్ను డాక్టర్‌గా చూడాలనుకున్నాడు. ఆయన ప్రార్థనవల్ల మా అబ్బాయి డాక్టర్ అయ్యాడు. మా చిన్నక్క పాప నీలిమ అన్న వద్దనే రక్షణ పొందింది. నీలిమ భర్త రెవ. ప్రేమ్‌బాబు గారి సంబంధం అన్నీ చూసాడు. పెద్దక్క పిల్లలు కూడా అందరూ చక్కగా స్థిరపడ్డారు.

1976లో అన్నకు వివాహము జరిగింది. మా వదిన ఒక అమూల్య ముత్యము. ఆమె మమ్మల్ని ఎంతో ప్రేమించారు. వారిద్దరి అన్యోన్య దాంపత్య ఫలాలు మీ కళ్ళముందే ఉన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో గోడిగారి శిష్యునిగా ఉన్న అన్నసేవకొరకు హైదరాబాద్ వచ్చినపుడు మేము చాలా బాధపడ్డాము. చాలాదూరం, తరచూ కలవలేము. ఇక్కడ తెలియని మనుషుల మధ్య దేవుని ప్రకటించడము కఠినతరమైన పరిచర్య. చాలాచాలా కష్టపడి జయించాడు అన్న. దేవుడిచ్చిన మార్గానికి లోబడి దేవుని పనిలో ముందుకు సాగాడు. ఈనాడు దేవుడు తనను ఇంతగా హెచ్చించాడంటే అది కేవలం దేవుని కృప. అన్న సమర్పణ.

అన్న ఏరోజూ తన కష్టం ఎవరితోనూ చెప్పుకోడు. అనారోగ్యం లెక్కచేయడు. ఏనాడూ తనకి ఒంట్లో బాగోలేదని తననుంచి వినలేదు. మేమే ఎన్నోసార్లు అనుకున్నాము. అన్నదమ్ములుంటే బాగుండేది. తనకి కొంచెం సాయంగా ఉండునేమో అని వృద్ధులను ఆదరించడం కరువైన ఈ రోజులలో అమ్మను అన్న, వదిన చాలా బాగా చూసుకున్నారు. మా అమ్మ అన్నదగ్గర ఎంతో హాయిగా ఆనందంగా గడిపింది. మనుమలను, మునిమనుమలను చూచి పండు వృద్ధాప్యంలో అన్నవదినల చేతిమీదుగా దైవసన్నిధికి చేరుకొంది. ఆమె నమ్మిన దేవుడు చివరి వరకు ఆమెను నడిపించాడు. అమ్మ తుదియాత్రను అన్న ఎదుర్కొన్నతీరు, దేవునిలో ఆదరింపబడిన విధానం నేనెప్పటికీ మరిచిపోలేను. మేడ్‌ఫర్ ఈచ్ అదర్ అయిన మా అన్న, వదినల మధ్య ఒక చిన్న విషయంలో కంప్లైంట్ ఉంది. “వేదం” ఉంటే ఇంకేమి అక్కరలేదు మీ అన్నకి, అంటారావిడ. వేదం మాసపత్రిక మా అన్నకు ఎంతో ఇష్టమైన సేవారూపం. ఈ ఎలక్ట్రానిక్ యుగంలో పాఠకుల శాతం చాల తక్కువ ఐనప్పటికీ పత్రిక ద్వారా యేసును ప్రకటించడంలో అవిశ్రాంత యోధునిగా పోరాడుతున్నాడు అన్న. ‘వేదం’ మా ఇంటిపేరులోంచి పెట్టారా అని కొందరు నన్ను అడిగారు. వేదం అంటే ఏ

మనిషిచేత రచింపబడనిది, భగవంతుని చేత తెలుపబడినది అని అర్థం. కావలసిన వాటిని తీర్చి, అక్కరలేని వాటిని రాకుండా చేసే ఆధ్యాత్మిక ఉపాయమే వేదము. ఎవరికీ అర్థంకాని భాషలో వ్రాయబడి శుష్కవిలువలను ప్రోత్సహించే నిర్జీవ విధానాలకు స్వస్తిచెప్పి నిత్యజీవప్రదాతను లోకానికి పరిచయం చేయడమే ఈ వేదం ఉద్దేశ్యం.

స్నేహితులను మనం ఎంచుకొంటాము. జీవిత భాగస్వామిని కూడా మనం ఎంచుకోవచ్చు. కాని తల్లిదండ్రులను తోబుట్టువులను దేవుడే సమకూరుస్తాడు. దేవుడు మాకు అనుగ్రహించిన గొప్ప దీవెన మా అన్నయ్య. దేవుని ఘన నామానికి ఎల్లప్పుడూ స్తుతులు. మా తోబుట్టువుల ప్రేమాభిమానాలు జీవితాంతం కొనసాగాలని మా కొరకు ప్రార్థించాలని కోరుతూ ఈ అవకాశం నాకిచ్చిన సభాధ్యక్షుల వారికి వందనాలతో సెలవు తీసుకుంటున్నాను.

*** ***

# నా పితరుల దేవుడే నా రక్షకుడు

**వి.జె. పట్నాయక్,** జాయింట్ డైరెక్టర్,
అగ్రికల్చర్ రిటైర్డ్, సికిందరాబాదు.

*పేతురు 4 : 6 "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధననుభవించిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచవలెను."*

ప్రభువు నామములో మీకు శుభములు. నా పేరు పట్నాయక్. హిందూ నమ్మకమునుండి క్రీస్తును స్వీకరించాను. ప్రతి మానవుడు పుట్టుకతోనే పాపస్వభావము గలవాడుగా జన్మించి పాపము చేస్తూ బలహీనుడై పాపమునకు దాసుడైపోయాడు. గనుక మానవుని ప్రేమించిన దేవాధిదేవుడు మన దురవస్థను చూచి మన పాపములనుండి శిక్షనుండి తప్పించి మన ఆత్మలను రక్షించుటకై తానే మార్గము సత్యము, జీవము లోకంలో జీవించి పరమార్థము బోధించి మరణించి లేచి సజీవుడైన ఏకైక రక్షకుని నేను పూర్తిగా విశ్వసించాను. నేను క్రైస్తవుడనైనందుకు బహుగా సంతోషించుచున్నాను. ఎందుకనగా సత్యమునెరిగిన అనేకులు కాదనలేనిసత్యము. అవును అనతని మనస్సుల మధ్య నలిగి సతమతమగుచున్నారు. నా తాతలు శ్రీ గంద్రేటి అప్పలనరసయ్య పట్నాయక్ (మెంటాడ) ఆయన సతీమణి జానకమ్మ (పిట్టాడ) ఆమె తండ్రి బంధువులైన శ్రీ పంగ అప్పన్నదొర (సోంపేట). ఆయన సతీమణి

రాధామణమ్మ (పర్లాక్మిడి) ఆమె పుట్టింటి బంధువులు కులము, ఆస్తి, స్వకీయులను వదలి క్రీస్తే నా రక్షకుడని నమ్మి నా సాక్ష్యానుభవముల స్ఫూర్తి చేత యింత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె నివారించి ధైర్యమునిచ్చి నిర్భయముగా క్రీస్తును అంగీకరించు ధన్యత కల్గినందుకు పరమానందభరితుడనయ్యాను.

ఆరోజుల్లో ఉన్నతకులంలో నున్నవారు క్రీస్తును అంగీకరిస్తే సమాజంలో వారికి చాలా ఇబ్బందులుండేవి. త్రాగుటకు బావి నీటిని పొందుయోగ్యత దూరం చేసేవారు. చాకలివారు మంగలివారు వారి సహాయమందు కొనే అనర్హులుగా వెలివేయగా యీ యిబ్బందులన్నీ ఎదుర్కొనలేక వారి గొప్ప యిళ్ళను, ఆస్తులను వదిలిపెట్టి భీముని పట్టణమునకు వలసపోయారు. అప్పటికే వారు విద్యావంతులై నందున ఉపాధ్యాయులుగా మంచి సువార్తకులుగా స్థిరపడి జీవితాన్ని కొనసాగించారు. వారిలో శ్రీ పంగ అప్పన్నదొర గారి భార్య తన కులమునకు కుటుంబ గౌరవమును ప్రేమించి భర్త విశ్వాసమును స్వీకరించలేక లోతు భార్యవలె తన పుట్టింటికి తరలివెళ్ళిపోయినది. ఆ తర్వాత మరణించినది. ఈ హింసలకు గురియైన రాధామణమ్మగారు ప్రజలచే స్వకీయులచే తృణీకరింపబడి దిక్కులేక క్రైస్తవుల వసతి గృహములో తలదాచుకొని క్రైస్తవ విశ్వాసము కాపాడుకొన్నసాక్షానుభవము గూర్చి తెలిసికొని శ్రీ పంగ అప్పన్నదొరగారు భార్య మరణము తర్వాత రాధామణమ్మను రెండవ వివాహము చేసుకున్నారు. వీరంతా మా పితరులే.

ఈ రీతిగా అనేక కష్టనష్టము లనుభవించి అనేక తృణీకార అనుభవాలతో సత్యముకై చిత్రహింసలను పొంది వారు చేపట్టిన క్రీస్తుపట్ల విశ్వాసపూరితమైన సత్యానుభవాల్ని నిలకడగా కాపాడుకొన్నందువలననే నేడు నేనును నా యింటివారును నిర్భయముగా శ్రమలకు దూరమై క్రీస్తును రక్షకునిగా స్వీకరించి ఆత్మశాంతియు వాడతారని మహిమ యుక్తమైన ఆనందమును అనుభవించు యోగ్యతను పొందాము. యేసుక్రీస్తు స్వయంగా చెప్పిన మార్గము యిరుకైనది. అయినను అదే మోక్షము చేర్చేది. ఆయనే మార్గము సత్యము జీవమై యున్నారు. నా పితరులు నా భార్య స్వకీయులు క్రీస్తుకొరకు నిందలు బాధలు భరించి సిగ్గుపడక క్రీస్తును మహిమపర్చిరి. ఈ లోకంలో శ్రమకల్గును. ధైర్యం తెచ్చుకోమన్నారు. క్రీస్తును నమ్మిన మనందరకు మనము పూజించి ఘనపర్చే వేల్పునొద్దకు మరణానంతరము నిత్యజీవాన్ని పొందగలమనే నిరీక్షణ చదువరులకున్నదా?

నాకయితే మరణము మోక్ష ప్రవేశమనే నా దృఢనమ్మిక. ఎందుకనగా మృత్యుంజయుడైన క్రీస్తు తాను వాగ్ధానము చేసినట్లుగా నా అవసాన సమయములో

నన్ను తనతో నిత్యముండునట్లుగా తనయొద్దకు నా ఆత్మను స్వయముగా తీసుకొని పోవును. అయితే శరీరము మాత్రమే సమాధి చేయబడును. యేసుక్రీస్తు త్వరలో పెండ్లికుమారునిగా వచ్చునపుడు ఈ శరీరము లేచి ఆకాశమండలమునకు కొనిపోబడును.

యేసునామమునకు జై....నేనీ సాక్షాన్ని యితరుల ప్రేరణవలన కానీ సహాయము వలన కానీ వ్రాయుట లేదు. యేసుప్రేమయే దీనికి కారణము. ఈ వేదములు హరిజనులకు గిరిజనులకు మాత్రమే కాదుగానీ సర్వమానవాళికి యిదే రాజమార్గము. చదువుచున్న మీకు ఈ సత్యము నంగీకరించినందున లాభముగాని నష్టముగాని నాకు యిహముందు లేదు. తత్ఫలితమును రహస్యమును చూచు దేవుడు మోక్షముతో తీర్పు దినమున యిచ్చుననే నా నమ్మకము. సాక్షము మీకు ఆశీర్వాదము నిచ్చుగాక. మిక్కిలి ప్రేమతో విజె పట్నాయక్.

*** ***

## చీకటిలో ప్రకాశించే చిరు దీపంగా నన్ను నిలిపిన క్రీస్తు నా ప్రభు

కృపమ్మ, విజయవాడ.

బలమును, ఘనతయు ఆమెకు వస్త్రములు సామెతలు 31:25.



ప్రభువు దివ్య నామమునకు సదా మహిమ కల్గుగాక. చీకటిలో ప్రకాశించిన దీపమనె చిన్న పుస్తకము ద్వారా కృపమ్మ అనే నా జీవితాన్ని ప్రభువుచే వాడబడిన పాత్రగా రచన చేసారు. నా సాక్ష్యము యితర విశ్వాసులకు ఆదర్శము కావాలని నా దీన ప్రార్థన.

**1. బాల్యము :-** మాది గుంటూరు జిల్లాలో నంబూరు అనే గ్రామము. మా తల్లిదండ్రులకు ముగ్గురము సంతానములో నేను కనిష్టురాలను. నా రెండవ ఏట నాన్నను కోల్పోయాను. నాన్న లేనందున తల్లి చాలబాధ్యతగా పేదరికంలో మమ్ము పోషించింది. నేను పొలము పనులను నేర్చుకున్నాను. 40 కిలోల బియ్యము మూటను మోస్తూ 5మైళ్ళు ప్రయాణము చేయవలసి వచ్చేది. చిన్నవయస్సులో 15వ ఏట వివాహము చేసారు. నా భర్త బిక్షాలు గారు రాడ్ బెండింగు పని చేసేవారు. 1962 జూన్ 12వ తేది మా వివాహము

జరిగింది. ఆయన రంగస్థలనటుండు. బాపట్లలో పని వున్నందున కాపురము మార్చాము. సినిమా ప్రభావము ఎక్కువగా నుండి లోకాశలు నిండిన అమాయకపు రోజులుగా గడిపాము. ఆ తర్వాత కాకినాడలో పని దొరికింది. క్రీస్తులేని జీవితం మరణము శ్వాసించుటని తెలియలేదు. 1967లో పాప పుట్టి మూడవ రోజు మరణించింది.

అనుకోని రీతిగా ఒక విశ్వాసి నాకు పరిచయమై హన్నా ప్రార్థనా జీవితం గూర్చి తెల్పింది. హన్నా ప్రార్థన వలె "ప్రభువా నా కొక కుమారునిస్తే నీ సేవకై యిస్తాను" అని దీనంగా ప్రార్థించాను. ఆ తర్వాత విజయవాడలో గిరిపురము చేరాము. అప్పట్లో యిల్లు అద్దె 15 రూపాయలు. శ్రమవల్ల నా భర్త ఆరోగ్యం క్షీణించింది. శరీరముపై మచ్చలు ఏర్పడి, కళ్ళల్లో శుక్లములు వచ్చాయి.

**2. మారుమనస్సు అనుభవం :-**

ఒక రోజు నా భర్త స్నేహితుడు గాబ్రియేలు గారు వచ్చి నా భర్త యింట్లో వున్నారా? అని ప్రశ్నించారు. నిద్రపోతున్నారండీ అన్నాను. వెంటనే భర్తకు బాగలేకపోతే స్త్రీ అయి నిద్రపోతారా? జ్ఞానవంతురాలు తన యిల్లు కట్టును మూఢరాలు తన యిల్లు ఊడబెరుకునన్న మాట తెల్పారు. నాకు ఆ మాటలు హృదయాన్ని తాకి పశ్చాత్తాపంతో ప్రార్థించసాగాను. "ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యం చేస్తే ఏలాగు తప్పించుకందువు? అనే గద్దింపు కల్గింది. ఒక దైవజనురాలు నాకు అండగా నిల్చి ఆదరించి భక్తుల చరిత్రలు ఆత్మీయంగా జీవించుట నేర్పింది. విరోధభావమున్న వారితో నా కోపం పట్టుదల తగ్గించుకొని సమాధానపడ్డాను.

**3. రక్షణ తర్వాత శోధనలు :-**

నా రక్షణానుభవం తర్వాత ఆత్మల రక్షణ భారం నాలో కల్గింది. ఒక రోజొక అందమైన అమ్మాయి దర్శనంలో కన్పించి "నీ వయస్సెంత? నీ కిప్పుడే దేవుడు కావాలా అని పసరు తీసి నా తలపై పోసింది. నాలో శక్తి పోయింది. ప్రార్థన కొనసాగిస్తూ ఆమెను త్రోసివేసాను. మరొక ముగ్గురు ఆమెకు అండగా వచ్చి నన్ను బెదిరించగా నేను గదివిడిచి వచ్చేసాను. "నీవు వెళ్ళే భక్తి మార్గంలో ఎన్నో శోధనలు ముళ్ళతుప్పలు, గచ్చపొదలుంటాయి. రక్తం వస్తుంది. సొలిపోతావని బెదిరించారు. "ప్రభువే సొమ్మసిల్లిన వారికి బలమిస్తాడు నన్ను నడిపించగల శక్తిమంతుడు మీరు నన్ను వదిలి యేసు నామములో వెళ్ళండి" యీ గద్దింపువల్ల శోధనను జయించాను.

**శ్రమలారంభము :-**

నా బాబు శరీరంలో మచ్చలు ఏర్పడ్డాయి. నా భర్తకు శక్తి లేక పనిలోకి వెళ్ళలేక పోవుటచే ఆర్థికంగా చాల చిదికిపోయాము. ప్రభువా, కుమారుని యిచ్చారు

గానీ పోషించుటకాహారం లేదు. కనికరించండి అని ప్రార్థించాను. ప్రభువు ఆయన వాక్కుద్వారా" ఇబ్బంది కొలిమిలో నిన్ను పరీక్షించాను" అని తెల్పారు. నా భర్త స్నేహితుడు ఆయన స్థలములో చిన్న పాకవేసికోమన్నారు. తాటాకు పాక వేసికొనగా వర్షము వేళల్లో కారిపోయేది. నా పసిబాబు చేతులెత్తి "కారకుండా కాపాడు దేవా" అని ప్రార్థించేవాడు.

మా చిన్న పూరింట్లో గోనెపట్ట వేసి ప్రతి దినము ప్రార్థించేదానను. నా భర్తను ఏకీభవించమని అడిగినపుడు "ఇద్దరి బదులు నీవే ప్రార్థన చేయి. నేను రాను" అనేవారు. ఓ స్త్రీ నీవు నీ భర్తను రక్షించుకొందువేమో అనే వాగ్దానము నమ్మి భారంతో ప్రార్థించేదానను. నాకు కూడా ఆరోగ్యం క్షీణించింది. నా యూరిన్‌లో రక్తము కన్పించింది. నా భర్త ప్రక్కవారిని సహాయమడిగారు. వారు నూనె రాసి ప్రార్థించారు. పరిస్థితి క్షీణించగా అమెరికన్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్సకు సొమ్ములేదు. నా భర్తకు ఆఖరు మాటలు చెప్పాను. కాని ప్రభువును ప్రార్థించాను. "ఇక మీ చిత్తము దేవా! సజీవురాలిగా తెస్తారో శవంగా తెస్తారో అని తలస్తూ వుండగా ఒక పాస్టరు గారు నన్ను దర్శించి ప్రార్థించారు. బాబు చాటుగా నా మంచం క్రింద దాక్కొనేవాడు. తోటి విశ్వాసులు బార్లీ నీళ్ళు తెచ్చేవారు. ధైర్యపరిచేవారు. బిల్లు కట్టుసమయంలో నా దగ్గర 15 రూపాయలు మాత్రమే ఉందండి. 10 రూపాయలు కట్టగలనని వేడుకున్నాను. మెల్లగా యిల్లు చేరి శుభ్రపరచదలచగా నీర్సంతో కూలి పోయి ప్రార్థించు సమయంలో ఒక కలలో నాకు రెండు రెక్కలు వచ్చాయి. నాకు స్థంభాలు గల కట్టడం ముందు ఆగాను. "అమ్మా, యిది నీ కొరకైన పునాది. యిట్టి పునాది గలవారు ఎన్ని నిందలైన, అవమానాలైనా, శోధన యిబ్బందులను భరిస్తారు అని ప్రభువు ఆదరించి ధైర్యపర్చారు.

ఒక రోజు ఆనమ్మగారనే విశ్వాసి మా యిల్లు దర్శించి నా వద్ద బియ్యం కూడా లేవని గ్రహించి చెంబుతో బియ్యమిచ్చి రూపాయ పావలా చేతిలో పెట్టి వెళ్ళిపోయారు. మరొక విశ్వాసి తడుస్తున్న మా పాకను చూచి అద్దెయివ్వనవసరం లేదమ్మా, మీ ప్రార్థన చాలని తెల్పి ఆహ్వానించారు.

ఆకలి గొంటిని ఆహారమిచ్చితిరి. యీ వాక్యము వారిపట్ల నెరవేరింది. ఆ రోజుల్లో విధవరాలైన అక్క, అనారోగ్యంతో వున్న అన్న యిల్లు చేరారు. నా భర్తకు కూడా బలము లేని నీర్సంతో నుండగా నా బిడ్డ సుధాకర్‌తోపాటు వీరందరినీ సంరక్షించి ప్రార్థించే భారము నాపై పడింది. నేను సోమరిగా లేక చురుకుగా ప్రార్థించే దానను. నా భర్త 1000 రూపాయలు వడ్డీకి తెచ్చిన సొమ్మునకు వడ్డీ

కూడా చెల్లించలేని స్థితిలో అద్దె కూడా భారమైపోయింది. కీర్తనలు 145:9 యెహోవా అందరికీ ఉపకారి అనే మాట ధైర్యమిచ్చింది. గోడపై ఆ వాక్యం వుంచి ప్రార్థించగా నా భర్తకు పని లభించింది. ఒకరోజు 50 రూపాయల కట్ట నా భర్త నా చేతిలో నుంచి "నీవు ప్రార్థించావుకదా! అని సంతోషంగా తెల్పారు. ఒకే చీర కట్టుకొని సర్దుకొన్న నేను ఆ డబ్బుతో వస్తువులు కొనగల్గాము.

**దేవునికి ఇవ్వడం నేర్పించారు :-**

మలాకి 3:10 "నాకు ఇచ్చి శోధించండి అనే వాక్యం ద్వారా ఒక బోధను విన్నాను నేనొక ముంతను కొని దశమభాగం దానిలో దాచేదాన్ని 1976వ సంవత్సరంలో బాబుకు టయిఫాయిడ్ జ్వర తీవ్రతలో పేగులకు రంధ్రాలు పడ్డాయన్నారు. సెలైన్ ఎక్కించారు. అమెరికన్ ఆస్పత్రిలో నుండగా కన్నీటితో ప్రార్థించగా ఉదయానికి జ్వరం తగ్గిపోయింది. డాక్టర్లు ఆశ్చర్యపడ్డారు. ఆపత్కాలములో నమ్మదగిన దేవుడు. యెహోవాకు అసాధ్యమైన దేదైనా కలదా? గిరిపురంలో చిన్న స్థలము అమ్ముచున్నారని తెలిసి ప్రార్థించగా యుద్ధము యెహోవాదే అనే వాగ్దానమిచ్చారు. పాములున్నాయి. సైతాను ప్రభావముందని చాలా మంది నిరుత్సాహపర్చారు. యెహోవా నీతిమంతులను కాపాడువాడు. ఆయన కాపుదల లభిందింది. 1977 నవంబరు 19వ తేదీ భయంకర తుఫాను సమయములో డేవిడ్ గారి యిల్లు ఆశ్రయించాము. యిల్లు కూలిన వారికిచ్చిన సొమ్ముతో బిల్లీగ్రహం గారిని చూడాలని మద్రాసు వెళ్ళాము.

దేవుని రాజ్యము నీతిని వెదకితే సమస్తము లభిస్తాయనే వాగ్దానం నమ్మి ప్రార్థించి యిల్లు బాగుచేసికోగల్గాము.

**భర్త మారుమనస్సు అనుభవం :-**

ఒకసారి నా భర్త స్నేహితుడు నా భర్త రక్షణ భారంతో "తేనెపట్టు నుండి పడు తేనె చుక్కలు" అనే పుస్తకము చదవాలని యిచ్చాడు. నేను నా భర్తను చదువుకోమని తెల్పి మందిరానికి వెళ్ళిపోయాను. అద్భుతంగా నేను తిరిగి వచ్చేసరికి నా భర్త మోకాళ్ళపై నిలిచి ప్రార్థించు దృశ్యాన్ని చూచి దేవుని స్తుతించాను. నా భర్త "నేను కూడా నీతో పాటు మందిరానికి వస్తానన్నారు. వాక్యాధారంగా రక్షణ పొందారు. వాక్యము ప్రార్థన ఆయనకు ఆహారమైనవి అద్భుత వరము వల్ల మంచి పాటలు వ్రాయసాగారు. యాత్రికుడనై నా బసలో పాటలు పాడుటకనే పాటను ప్రథమంగా రచించారు. అనేకుల ప్రసంగాలను యింట్లో నుండే వినేవారు చాల నీర్సంగా వ్యాధివల్ల బాధపడేవారు. నాకు తోడుగా కొందరి విశ్వాసులతో యింటి యింటికీ వెళ్లి సువార్త తెల్పి గృహిణులను హెచ్చరించేవారము.

నా బాబుకు 11 సంవత్సరాల వయస్సులో నా తల్లి ఒక కోడిపెట్ట నిచ్చి గ్రుడ్లు వాడుకోమంది. వాటిని పొదిగించి లాభం పొందాను. ఉసిరిచెట్టు సీమతమ్మ చెట్లు కాయలు అమ్మగా డబ్బు వచ్చేది అపాయములో ఉపాయము లేనివారం కాము.

నా భర్త ఆరోగ్యం క్షీణించగా సి.బి.యం. ఆస్పత్రి ఉయ్యూరులో చేర్పించగ సహో. ఇమ్మానుయేలుగారు దర్శించి ప్రార్థించేవారు. అకాల వృద్ధాప్యం దిశ చేరారు కంటి చూపు తగ్గింది. ఆపరేషను చేయించాము. బాబు యీ దీనస్థితిలో కిరోసిన్ లైటులో చదువుకొని 10వ తరగతి వరకు చదివి ప్రథమ శ్రేణిలో విజయం సాధించాడు. బాబు ఇంటరు తర్వాత డిగ్రీ చేరే సమయంలో మా స్థలములో యిల్లు తీసివేయాలన్నారు. ఇన్స్పెక్టరు గారు దయతో సహాయం చేసారు. ఆత్మీయ కుమార్తెలు జీవమ్మ, భాగ్యం, మరియమ్మలు సహాయపడ్డారు. దేవుని బిడ్డలను చేర్చుకున్నవారికి దేవుడెన్నడు అచ్చి ఉండదు అనే సత్యాన్ని కళ్ళారా చూచాను. నా బాబు సుధాకర్ డిగ్రీ పూర్తి చేసాడు. ఆ తర్వాత న్యూ గిరిపురంలో 3వ లైన్‌లో స్థలం ప్రభువే మాకిచ్చారు. వాక్యమును బట్టి విశ్వాసంతో సాగిపోయాము. క్రొత్త గృహము చేరగా “ఓ దేవా నీ కృపను తలంచగా నా హృదయము ఉప్పొంగెనుగా అనే పాట వ్రాసికున్నాను. నా భర్త కూడా రమ్యమైన రచనలు చేసేవారు. 1993లో గోడలు లేని మెట్ల ద్వారా 8 అడుగుల ఎత్తు నుండి జారి పడ్డాను. డాక్టరు కె.యస్. రామ్ గారి సలహా మేరు లైఫ్ ఆస్పత్రిలో చేరాను. రామ్‌గారు “ఆంటీ నీ పాదములకు రాయితలగలకుండా దేవదూతలు ఎత్తిపట్టుకొంటారన్న వాక్యం ప్రత్యక్షంగా చూచానని సాక్ష్యమిచ్చారు.

మరణము తప్పించుట ప్రభువైన యెహోవా వశము అన్న మాట నెరవేర్పు చూచాను. బాబు బి.యిడి. చదివి టీచరుగా ఉద్యోగం చేసేవాడు. బాబుకు వివాహ ప్రయత్నాలు ఆరంభించాము. విజయరోహిణి అనే అమ్మాయిని చూచి ఆగిపోయాము. 1994 లో నా భర్త పరిస్థితి సరిలేదు. నా బాబు పుట్టిన రోజు సూట వేసికోమనికోరారు ఆ వారం తర్వాత 1994 సెప్టెంబరు 1వ తేదీ మరణించారు. అందరము దుఃఖంలో మునిగిపోయాము. ఎందరో ఆత్మీయులు ఆదరించారు. ఆ తర్వాత ముందుగా చూచిన అమ్మాయిని నా బాబు 1955 ఫిబ్రవరి 6వ తేదీ వివాహము చేసికున్నారు. ఎందరోవచ్చి వారిని దీవించారు. వారికి ముగ్గురు కుమార్తెలనిచ్చారు. ఆ తర్వాత ప్రార్థించగా ఒక మగబిడ్డనిచ్చారు. జ్ఞానవివేకములు గలవారిగాను, మనుష్యులదయలోను దేవుని దయలో ఎదుగునట్లు ప్రార్థిస్తున్నాము. దైవాశీస్సులు సదా మీతో నుండుగాక!

*** ***

# మరణపు అంచులను చేరిన నన్ను చేరదీసి రక్షించిన క్రీసు నా రక్షకుడు

**పి. యోబు.** విజయవాడ.



*"మీరు దేవుని ఆలయమైయున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నదనియు మీరెరుగరా?"*

ప్రియమైన యేసుక్రీస్తు నామములో మీకు నా వందనములు. నా పేరు పొదిలి యోబు. నా నివాసస్థలము ఆంధ్రప్రదేశ్‌లో విజవాడ సమీపమునగల గ్రామము ఎనికేపాడు. నా తల్లిదండ్రులు క్రీస్తును ఎరుగనివారు. విగ్రహారాధనలో జీవించాము. నాకు బాల్యములో 9 సంవత్సరాల వయస్సులో భయంకరమైన వ్యాధి రక్తకేన్సరు గా డాక్టర్లు నిర్ణయించారు. ఆరంభములో నాకు తీవ్రమైన జ్వరము వచ్చింది. మామూలు జ్వరమని తలంచి మందులిచ్చి పంపేసారు. రక్త పరీక్ష చేయాలని తలంచి కామేర్లని తెల్సి మందులు వాడిననూ, ఏమీ మార్పు లేనందున చాల క్షీణించి పోసాగాను. విరోచనములతోపాటు వాంతుల వల్ల ప్రమాదస్థితిలో విజయవాడలో పిల్లల ఆస్పత్రిలో చేర్పించారు. మా నాన్నగార్ని డాక్టరు పిలిచి ప్రశ్నించారు.

"అయ్యా, మీకు ఎంతమంది సంతానమున్నారు? దీనికి జవాబుగా యిద్దరమ్మాయిలు, ఏకైక కుమారుడు బాబూ అని జవాబిచ్చాడు. ఇక యీ అబ్బాయి మీకు దక్కడు గనుక ఆశ వదులుకోవచ్చు, ఇక మూడు నెలల కంటె ఎక్కువకాలము బ్రతికే అవకాశము లేదని తెల్పాడు. మా నాన్నకు చాలా కోపము వచ్చి డాక్టరును కొట్టబోయాడు కానీ, యిది నిజము అని వాదించారు. ఇక మరొక డాక్టరును సంప్రతించగా హైదరాబాదు తీసికెళ్ళి చూపించుకోండని సలహాయిచ్చారు. ఆ రోజుల్లో నా తల్లికి పాస్టరుగారైన పీటరు సింగ్‌గారు ప్రసాదంపాడులో సంఘకాపరిగారిని ఒక స్త్రీ పరిచయము చేసారు. మొదటిగా అమ్మకు క్రీస్తు దేవుడు గొప్ప శక్తిమంతుడనియు స్వస్థతనిచ్చే రక్షకుడని గ్రహింపు కల్గింది. ఆ రోజుల్లో ఆస్పత్రిలో మరొక వ్యక్తి మాకు కలిసారు. ఫోను చేసే స్థలమునుండి డాక్టరును సమీపించు వేళలో మా ఊరి మనిషి మాత్రమే కాదు, మా నాన్న స్నేహితుడుగా గుర్తుపట్టి పలుకరించాడు. వాళ్ళ అమ్మగార్కి గర్భకోశంలో కేర్సరు వ్యాధివచ్చినప్పుడు మద్రాసులో

వైద్యము చేయించుకొనగా స్వస్థత లభించిందని మాతో చెప్పారు. అదే రాత్రి త్వరపడి మద్రాసు వెళ్ళి ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకొనగా కేన్సరు వ్యాధిగా నిర్ధారణ చేశారు. మా నాన్నగారితో ఉత్తరము వ్రాయించుకొన్నారు. కేన్సరు చికిత్సా సమయములో జుట్టు రాలిపోతుంది. నోటిలో ముక్కులగుండా రక్తస్రావము జరుగవచ్చు, ఎన్నో విధాలుగా వ్యాధివల్ల బాధలకు మేము డాక్టర్లుగా బాధ్యత వహించలేము అని ప్రతి పరీక్షను అంగీకారంలో చేయించుకుంటున్నామని వ్రాసి యిచ్చాము. ఈ రీతిగా చికిత్సా సమయములో నాకు కామెర్లవల్ల శరీరమంతా పసుపు రంగులోకి మారింది. మీ అబ్బాయి యిక మీకు దక్కడు. మీ ఇష్ట దేవునికి ప్రార్థన చేసికోండని పంపివేయదలచి చివరిగా ఐ.సి.యుకి ఎమర్జెన్సీకి మర్చారు.

ఆ సమయములో ఒకమ్మాయి చనిపోవుటవల్ల మమ్ములను జనరల్ వార్డ్‌లోనికి తరలించి, చివరిగా బంధువులందరినీ పిలిపించుకోమన్నారు. మా అమ్మ అప్పటికే యేసుక్రీస్తే నిజరక్షకుడని నమ్మినందున, ఆపత్కాలములో నమ్మదగిన దేవుడని ప్రార్థించుకో బాబూ అని చెప్పింది. ప్రార్థన అనగా ప్రభువు సన్నిధిలో పరిశుద్ధ స్థలములో ప్రవేశించుట. బిడ్డ తండ్రితో మాట్లాడినట్లు మాట్లాడుట, రక్షించగలవానికి కేకలు వేయుట, మనకంటే గొప్పవాడగు ప్రభువుకు మొఱ్ఱపెట్టి మనల్ని ఆదరించే ప్రభువునకు మన బాధలు చెప్పుకొనుట అందుబాటులో నున్న దేవునికి అర్చన యాచన చేయడమేనని వివరించింది.

అమ్మతోపాటు చర్చికి వెళ్ళేవాడిని గాని చిన్నవయస్సులో ఏమీ అర్థం అయ్యేదికాదు. మా నాన్నకు చాలా దురలవాట్లుండేవి. అమ్మ మాటలు ఆ అసహాయస్థితిలో గ్రహించాను. నా మంచం మీదనుండి అమ్మ నేర్పిన ప్రార్థన చేస్తూ ఉండగనే గొప్ప అనుభవాన్ని పొందాను. "ప్రభువా పాపినైన నన్ను క్షమించి కనికరించి నా రోగము తొలగించండి. నా బాధ తీసివేసి దయచూపండి యేసు నామమున ప్రార్థిస్తున్నాను" యీ ప్రార్థన పూర్తి చేయకముందే అకస్మాత్తుగా తెల్లగా కాంతితో నిండిన ఆకృతితో చిన్న గడ్డము కల్గి ధగధగా మెరిసే అంగీధరించిన వ్యక్తి నన్ను సమీపించి ఒక డైరీ పట్టుకొని నా మంచాన్ని సమీపించి దుఃఖంతో నుండగా చూచాను. అమ్మతో చెప్పగా, అమ్మ చాలా ఆశ్చర్యము, ఆనందముతో "బాబూ దేవుని దయ నీకు కల్గుచున్నదయ్యా, యింకా ప్రార్థించుచూ వుండు అని తెల్పింది. నేను ఎంతో వింతైన అనుభూతితో వచ్చీరాని మాటలతో ప్రార్థన చేస్తూవుండగానే నన్ను ప్రేమతో సమీపించి నా నుదిటిపై ముద్దు పెట్టి "బాబూ యోబూ, నీకేమీ అపాయము కలుగదు.

నీవు స్వస్థత పొంది త్వరలో యింటికి వెళ్ళిపోతావు అని తెల్పారు. అంతేకాదు నా గుండెను, నా పేగులను ముట్టి శుభ్రపరచుట నేను స్పష్టంగా చూచాను. నేను చూచిన దర్శనాన్ని మా అమ్మకు వివరించి చెప్పాను. అమ్మ చాల సంబరంతో చెప్పినదేమనగా "బాబూ యింకా ప్రార్థించు. ఎన్నో విషయాలు తెలుపుతారని మా పాస్టరు గారు చెప్పారు అని తెల్పింది. యిర్మియా 33:3 "నాకు మొఱ్ఱ పెట్టుము నేను నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును" నేను అమాయకంగా నమ్మి ప్రార్థించుచుండగా రెండవ దర్శనము చూచాను మా అమ్మ దర్శించే బేతనీ సంస్థ ద్వారా నిర్వహించే షాలోం బాప్టిస్టు చర్చి పాస్టరుగారు గంటా పీటరుసింగ్ గారు, భార్య విదేశీ వనిత ఎల్విగారు కన్పించారు. చర్చి వేదికపై కుర్చీలో ఆసీనులై యుండగా చూచాను. నేను ఒక బల్లపై పరుండి యుండినట్లుగానూ, నా ప్రక్క పరుపుపై యేసుప్రభువు పరుండియుండి వారి రక్తాన్ని నాకెక్కించుట చూచాను. ఆక్షణంలో విగ్రహాలను పూజించేవారము గనుక మా గత దేవుడు వినాయకుడు మమ్ములను చంపాలని విశ్వ ప్రయత్నాలు చేయుట చూచాను. అతని తొండముతో నన్ను పట్టుకొని నేలకు కొట్టి బాధించుచుండగా నా తల పగిలింది. రక్తం విపరీతంగా కారుచుండగా ప్రభువు నన్ను సమీపించి మోకాళ్ళపై నిలిచి నా కొరకు విజ్ఞాపనా ప్రార్థన చేస్తూవుండగానే ఆకాశమునుండి అగ్నిదిగివచ్చి వినాయకునిపై పడి ఆ విగ్రహాన్ని పూర్తిగా దహించివేసింది. హల్లెలూయ.

నా తల పగిలినప్పుడు కారిన రక్తాన్ని అంతటినీ ఒక సీసాలోనికి ఎత్తిపెట్టి తిరిగి నా తలలోకి పోసిన వెంటనే తిరిగి ఆరోగ్యవంతుడనయినట్లుగా దర్శనంలో చూచాను. ప్రభువు చేతిలో గాయాలు చూచి ఆయనను ప్రశ్నించగా, నీ కొరకు సిలువలో నేను అనుభవించిన శిక్ష ఫలితమని చెప్పి చూపించారు. యీ అనుభవము గూర్చి అమ్మతో చెప్పగానే ప్రభువు నీకు రక్షణానుభవం, స్వస్థత తప్పక యిస్తారు బాబూ అని అభయమిచ్చింది. పాప ప్రాయశ్చిత్త ప్రార్థనను నా నోటితో మా అమ్మ చెప్పి ప్రార్థన చేయించింది. మా నాన్నతో అమ్మ చాలాసార్లు వాదించుట వినేదాన్ని "ఏమయ్యా, నీవు దురభ్యాసాల బానిసవు గనుక నీ క్రియల ఫలితంగా నా బిడ్డకు భయంకర వ్యాధిసోకింది. నీవు నీ బ్రతుకుమార్చుకుంటేనే మన బిడ్డకు స్వస్థత లభిస్తుందని గ్రహించుకో అని హెచ్చరించింది. నేను బాగుపడాలన్న ఆశ నా తండ్రిలో కలిగింది గనుక వెంటనే సవాలు చేసాడు." సరే నీవు నమ్మిన దేవుడు నిజమైన దేవుడయితే, నా బిడ్డకు స్వస్థతనిస్తే నేనీరోజునుండి త్రాగుడు, సిగరెట్లు, పేక మొదలగు

దురలవాట్లన్నీ మానుకొని నీ దేవుడే మహిమగల రక్షకుడని నమ్మి వెండిస్తాను" చెప్పిన వాగ్దానానికి లోబడి ఆ రాత్రి మందు సీసాను నేలకేసి పగులగొట్టాడు. దురభ్యాసాలకు దూరమయ్యాడు. ఆ దినము నుండి నా ఆరోగ్యములో గణనీయమైన మార్పు కల్గి కామెర్లు తగ్గుముఖం పట్టి క్రమంగా స్వస్థత పొందాను. పూర్తిగా స్వస్థత పొందుటకు ఆస్పత్రిలో 7 నెలల 15 రోజులున్నాము. ఒక్క సంవత్సరము మాత్రమే మందులు వాడాను. ఒక రోజు అన్ని రకాల పరీక్షల తదనంతరము కేన్సరు వ్యాధిలక్షణాలన్నీ దూరమయ్యాయని వైద్యులు తెల్పారు. మా నాన్న రక్షణానుభవం పొంది అమ్మతోపాటు షాలోమ్ ప్రార్థనామందిరములో పీటరుసింగ్ పాస్టరుగారి సహవాసంలో నిలిచారు. మేము మా కుటుంబమంతా యేసు ప్రభువు నా పట్ల చేసిన అద్భుత అనుభవాలను బట్టి క్రీస్తుకొరకు సాక్షులముగా జీవించు ధన్యత పొందాము.

నోరు హృదయము బ్రతుకు పరిశుద్ధపరచబడకుండా దేవుని చేతిలో వాడబడలేము. ఆత్మలను సంపాదించలేము. అవిశ్వాసము అన్నిటికంటే పెద్దపాపము. అనేకమంది బోధకులు స్వస్థతలు ఆశీర్వాదాలు అభివృద్ధి గూర్చి బోధిస్తున్నారు గానీ పశ్చాత్తాపము ప్రార్థన పరిశుద్ధతలను గూర్చి బోధించాలని తెలిసికోగల్గాము. నేను స్వస్థత పొందిన తర్వాత చదువకొనసాగించాను. నా చదువుపట్ల దేవుడే అద్భుతంగా సహాయము చేసారు. నా కుటుంబ పరిస్థితిని బట్టి నేను ఎమ్మెస్సీ చదువుట అసాధ్యమేగానీ ప్రభువు అసాధ్యాలను సాధ్యముచేయు అద్భుత దేవుడని అనుభవం ద్వారా గ్రహించాను. నేడు మా ప్రియతమ పాస్టరు గారు గంటా పీటర్ సింగ్‌గారు ప్రభువునందు నిద్రించారు. వారి ఆశయాలు, వారు రచించిన వందల పాటల భావాలు మా గుండెల్లో నిలిచిపోయాయి. సంఘపరిచర్యలో మా సహకారం ఎంతో అవసరమని తెలిసి సమిష్టిగా సేవలో ఏకీభవిస్తూ గొప్ప విశ్వాసిగా సాగిపోతున్నాను. నా కొరకు నాకుటుంబం కొరకు, సంఘంకొరకు ప్రార్థించమనవి. ప్రభువు మనతో నుండు గాక. ఆమెన్.

*** ***

# నిజక్రైస్తవ విశ్వాసి ఆత్మీయ వలలోపడిన చేపనై క్రీస్తును కనుగొన్నాను.

**నూకల సత్యన్నారాయణ,** మచిలీపట్నం.

*"నేను నా గొఱ్ఱెలను ఎరుగుదును నా గొఱ్ఱెలు నన్ను ఎరుగుదురు" యోహాను 10:15.*



ప్రభువు దివ్యనామములో మీకు నా శుభములు. నా పేరు నూకల సత్యన్నారాయణ. హిందూ సాంప్రదాయములలో నా బాల్యము గడిచింది. మా స్వగ్రామము కానుమోలు. మా పూర్వీకులంతా గొప్ప ధనవంతులుగా 100 ఎకరాల పొలమును కల్గి, కొందరు స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తింపు పొందిన యోధులు. రాజకీయాల రొంపిలో కూరుకొనగా ఆస్తులన్నీ క్రమంగా కోల్పోయారు. మా నాన్న బట్టల వ్యాపారము చేసేవారు. 1952 వ సంవత్సరంలో మా పెద్దతాతగారు, ఎమ్.ఎల్.ఎ గా నుండేవారు. మా తాతకూడా గన్నవరము తాలుకాలో కాంగ్రేస్ ప్రెసిడెంటుగా గుర్తింపు పొందిన వ్యక్తి. ఆస్తులన్నీ హరించిననూ, అంతస్తులో నున్న గతాన్ని బట్టి చాల అహంభావులుగా నుండేవారము. లోలోపల పేదరికమనుభవిస్తూ గొప్పవారిగా నటించేవారము. స్టేటస్, డిగ్నిటీ నిలుపుకోవాలనే తాపత్రయంగా జీవించేవారము. మా పూర్వీకులంతా విగ్రహపూజలలో చాల దైవభక్తిని పాటించేవారు. పుణ్యక్షేత్రాలు దర్శించుట, గుడులలో పూజలన్నీ ఆచరించుటలో క్రమాన్ని పాటించేవారు. మేమంతా వేదాలలో ప్రావీణ్యత గలవారముగా భారత రామాయణము, భగవద్గీత భాగవతము పఠించేవారము. యీ భక్తి ముసుగులో ఏ పాపాలు చేసినా తప్పులేదనే వాతవేయబడిన మనస్సాక్షితో జీవించేవారము.

యితరుల కష్టనష్టాలు బాధలన్నీ వారి కర్మను బట్టి అనుభవిస్తారని భ్రమించి నిర్లక్షంగా జీవించేవారము. నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించు, నీ స్వంత కార్యాలు కాక ఇతరుల కార్యాలపట్ల ఆసక్తి చూపు. ఒక మైలురమ్మంటే రెండవమైలు వెళ్ళుటకు మంచి మనస్సు కల్గి వుండు అని క్రైస్తవ సిద్ధాంత బోధలను గూర్చి అప్పటిలో మాకెట్టి అవగాహన లేని వారంగా చాల జీవితాన్ని వ్యర్థముగా గడిపాము. సాత్వీకంగా జీవించుట తెలియని వారముగా గర్వభావంతో జీవించేవారము. నేను బి.ఎ. వరకు

చదివిన తర్వాత ఉద్యోగము చేయదలచి బందరు (మచిలీపట్నంలో) ప్రయత్నించి చివరకు రోల్డు గోల్డు వ్యాపారములో స్థిరపడి 10 సంవత్సరములు స్వయంగా చేసిన వ్యాపారంలో చాల డబ్బును సంపాదించుకోగల్గాను. ఆస్తి సంపాదించి గొప్ప అంతస్తులో జీవించాలనే లోకాశ నాకెక్కువగా ఉండేది.

పద్మతో వివాహమయింది. యిద్దరు బిడ్డలు కల్గారు. ఉన్నత విద్యనందించగల్గాను. నా భార్య బట్టల వ్యాపారము చేయుటకాసక్తి చూపించేది. నా భార్య రైతు కుటుంబము నుండి వచ్చింది. కుటుంబపరంగా బాధ్యతలు ప్రాముఖ్యమని తలస్తూ నా ఆశయాలకు వ్యతిరేఖంగా ఉంటూ నాతో ఏకీభవించలేక పోయేది. ఉమ్మడి కుటుంబము నుండి వేరై స్వతంత్రంగా జీవించాలని ఆశించేవాడిని. మా యిద్దరిలో నున్న విభిన్న ఆలోచనలకు ఫలితంగా నా భార్య స్వతంత్రంగా బట్టల వ్యాపారం చేయగా నేను రోల్డుగోల్డు వ్యాపారం చేస్తూ బేధాభిప్రాయాలన్నీ నాలుగు గోడల మధ్య నిలిపి ఐక్యంగా నున్నట్లు సుఖజీవనంగా మాదాంపత్య జీవితాన్ని కొనసాగించాము. మేము కాపురమున్న ప్రాంతంలో హైనీ అనే పేరుగల క్రైస్తవ మిషనెరీ గారు సేవార్ధము స్కూలు నడిపించి గొప్ప క్రీస్తు విశ్వాసిగా ఆత్మల జాలరిగా సేవించుట మాకు చాల ఆశ్చర్యం కల్గించింది. వారి సంస్థలో నున్న వారికి బట్టలు కొనుగోలు చేయుటకై మా యిల్లు దర్శించేది మాతో చాల ఆప్యాయంగా మాట్లాడేది. మాకు ఆమె జీవితం చాల వింతగా తోచేది. ఒకసారి మేము ప్రశ్నించాము. “అమ్మా, విదేశములో మీ సుఖ జీవనాన్ని త్యాగము చేసి మా ప్రాంతంలో విరామ మెరుగక శ్రమపడుట అవసరమా? అని అడిగాము. క్రైస్తవులు క్రీస్తు కొరకు ప్రతిచోట సాక్షులుగా జీవిస్తారని చెప్పి క్రీస్తు ఎవరు? క్రైస్తవమత ఆశయాలేమి? క్రీస్తు కొరకు ప్రయాసపడితే ఫలితాలేమి? క్రీస్తును వెంబడించుటలో గల ఆనందం గూర్చి వివరించి వారి మత గ్రంథమైన బైబిలులో ముఖ్యాంశాలు తెల్పింది. దేవునితో సంభాషించుట ప్రార్ధన అనియు, దైవసహాయము వలన శాంతి సౌఖ్యము లభిస్తాయని తెల్పింది. ప్రార్ధనాపరులు విద్యుక్త ధర్మములను శక్తివంతంగా నమ్మకముగా చేయగలరని బోధించింది. నా భార్య ఆమె మాటలకాసక్తి చూపింది. క్రైస్తవుల సహవాసం కోరి వారి పద్ధతులన్నీ తెలిసికోసాగింది. మొదటిగా హైనీ మిస్సమ్మగారి జీవితమును ఒక పత్రికగా చదివాము. ఆమె ఆశయాలు మాకు ఆకర్షణ కల్గించాయి. యేసుప్రభువు పిలుపునకు విధేయత చూపించి, ప్రభువిచ్చిన దర్శనమునకు లోబడి దూర ప్రాంతానికి ఒంటరిగా తన స్వకీయులందరినీ వదులకొని; ఎన్నో కష్టనష్టాలు సహించి, బాష రాని ప్రాంతంలో, ఆహారపు అలవాట్లు తేడాను

కూడా సర్దుకొని శ్రమలనుభరించి ఒంటరిగా ఒక స్త్రీగా ఈ మారుమూల ప్రాంతాలకు చేరి, గుర్తింపు కోరని త్యాగజీవితం కోరుకొని జీవించుటకు ప్రముఖ కారణమైన ఆమె సేవించే దేవుని శక్తిని తెలిసికోవాలని ఆశించాము.

ఆమెకు ఆ దైవమిచ్చిన ధైర్య సాహవాసము, ఆమెను నడిపిస్తున్న మార్గము సత్యము జీవమైన క్రీస్తును వెంబడించాలనే సవాలు చేయబడ్డాము. ఆమె వెలుగైన క్రీస్తును చీకటిలో జీవించే మాకు కాంతిని అందించినది. ముందుగా నా భార్య పాప పశ్చాత్తాపము ద్వారా రక్షణపొంది బాప్తీస్మము ద్వారా మొదటిగా క్రైస్తవ మతాన్ని స్వీకరించగా, నేను కూడ ఆమె పొందిన శాంతి ఆనందమును గుర్తించి వెంటనే క్రైస్తవుడనయ్యాను. మా కుటుంబము యెహోషువావలె నిత్యము ఆయననే సేవించెదమను నిర్ణయము తీసికొన్నాము. మా బిడ్డలు కూడా క్రీస్తును వెంబడించుట మాకెంతో ఆనందము సంతోషము కల్గుట ప్రభుని కృపగా గుర్తించి దేవుని స్తుతిస్తున్నాము. నేడు హైనీగారు మా మధ్య లేరు. మాకందించిన గొప్ప క్రీస్తు ప్రేమతో ఆమె సంఘములో పెద్దలుగా నిలిచి దైవసేవ చేయుట గొప్ప భాగ్యముగా భావిస్తున్నాము. తోటి సహవాసులైన డేవిడ్‌రాజు గారి వంటి స్నేహితులతో ప్రార్థన చేయుట ద్వారా అనేకులు ఆత్మీయ మేలు పొంది, దురాత్మల ప్రభావము నుండి విడిపింపబడుట ఆత్మల జాలరులుగా హైనీగారి వలలో మేము చేపలుగా పడ్డాము. అట్లే అనేకులను మనుష్యులను పట్టు జాలరులుగా నిలిచి ఆయన సేవలో తరించుట మా భాగ్యము. మా బంధువుల రక్షణకై ప్రార్థించండి. ప్రభువు కృప సదా మనతో నుండుగాక! ఆమెన్!

*** ***

# తోటివారి పట్ల ప్రేమ

## మాటంటే మాటే - జరిగిన కథ

**- రూబెన్ టెల్లిస్**

*యోహాను 15:12 - నేను మిమ్మును ప్రేమించిన ప్రకారము మీరు ఒకని నొకరు ప్రేమించవలెను.*



శ్రీమతి విద్య తన భర్త వినోద్‌ను అసహనంగా పిలుస్తూ 'ఎంతసేపు ఆ న్యూస్ పేపరులో మునిగిపోతారు? మీ ముద్దుల కూతురును కాస్తపట్టించుకొని తనకు తినిపించవచ్చుగా!' అంటూ అరచినట్లుగా అన్నది. ఆ పేపరు ఓ ప్రక్కపడేసి పరుగెత్తినట్లుగా వినోద్ పనికి ఉపక్రమించాడు.

అతణ్ణి చూడగానే వారి ఏకైక కుమార్తె సింధు భయంతో కన్నీళ్ళు కారుస్తోంది. తన ముందు పెరుగన్నంతో అంచుల వరకు నిండిన పాత్ర వుంది. సింధు చాల మంచి అమ్మాయి, తన వయసుకు మించిన తెలివితేటలు గలది, కొద్ది రోజుల క్రితమే ఎనిమిదేళ్ళు నిండాయి. కాని పెరుగన్నమంటే తనకు అస్సలు ఇష్టముండదు. సింధు తల్లి విద్య, అమ్మమ్మ కూడా సనాతనంగా అనగా అతిపురాతనంగా ఆలోచించేవారు, మరియు పెరగన్నము ద్వారా ఒంటికి కలిగే చల్లదనం గూర్చి చాలా గట్టిగా నమ్ముతారు.

వినోద్ తన గొంతు సర్దుకుంటూ ఆ పెరుగన్నం పట్టుకొని "సింధు తల్లీ' ఈ పెరుగన్నం కొన్నిముద్దలు తినవచ్చుకదమ్మా' ప్లీజ్ మీ డాడీ కోసం తినవూ? నువ్వు తినలేదనుకో ఇదిగో మీ అమ్మ నామీద అరుస్తుందమ్మా" తన వెనుకనే నిలిచివున్న భార్య ఉనికిని గుర్తించి అన్నాడు వినోద్. సింధు కాస్త మెత్తబడింది. వెనక్కి పెట్టిన చేతులతో కళ్ళు తుడుచుకొని సరే డాడీ నేను తింటాను. కొన్ని ముద్దలు కాదు మొత్తం గిన్నెలోని అన్నమంతా తినేస్తాను - కాని... కాస్త సంశయంగా 'నేను అన్నం తినేస్తే నువ్వు నేనడిగినది చేస్తావా? అని సింధు అడిగింది.

ఓ... అలాగే... తప్పకుండా - ఇదిగో ప్రామిస్ (మాట ఇస్తున్నాను) ఆ చిట్టితల్లి ముందుకు చాచిన గులాబిలాంటి చేతిలో తన చెయ్యి వేసి అన్నాడు తండ్రి! 'మరయితే

అమ్మను కూడ నీలాగే ప్రామీస్ చెయ్యమను' సింధు నొక్కి చెప్పింది. సింధు తల్లికూడ సింధుచేతిలో చెయ్యి వేసి మాటయిచ్చింది.

తండ్రి కాస్త తేరుకొని "సింధు నాన్నా – నువ్వు మాత్రం కంప్యూటర్ కావాలనో, మరే ఖరీదైన వస్తువునో కోరకేం! నా దగ్గర అన్ని డబ్బులు లేవమ్మా' అన్నాడు.

"లేదు డాడీ – నేను ఖరీదైన వాటిని వేటినీకోరను" అంటూ నెమ్మదిగా అతికష్టంగా ఇష్టంలేని పెరుగన్నాన్ని పూర్తిగా తినేసింది. అది చూస్తున్న వినోద్‌కు తన చిట్టితల్లిని బలవంతంగా తినేలా చేసిన తన భార్యమీద అత్తగారి మీద చాలా కోపం వచ్చింది.

ఆ ఘట్టం పూర్తయ్యాక సింధు తన తండ్రియొద్దకు ఎంతో ఆశతో కళ్ళు పెద్దవి చేసుకుంటూ వచ్చి "డాడీ వచ్చే ఆదివారం లోపు నా తల పూర్తిగా క్షవరం చేయించాలి" అని ఖచ్చితంగా చెప్పింది. దారుణం! గర్జిస్తున్నట్లుగా అరుస్తూ ఒక ఆడపిల్ల తన తలవెంట్రుకలు క్షవరం చేసుకోవడమా! అసంభవం!" – "మన ఇంటా వంటాలేదు" అని తల్లి విద్య అంటూంటే – " ఈ మధ్య అది టి.వి.ని తెగ చూస్తోంది. ఈ టి.వీలలో వచ్చే చెత్తకార్యక్రమాలు మన సాంప్రదాయాలను తుడిచిపెట్టేస్తున్నాయి అని అమ్మమ్మగారు వాపోయారు.

"సింధూ తల్లీ నువు మరేదైనా కోరుకో అమ్మా – నీ తల క్షవరం చేసుకొని గుండులా ఉంటే మేము చూడలేము కదరా!" అంటూ తండ్రి తనను సముదాయించ ప్రయత్నించాడు. "లేదు నాన్నా నాకు వేరేదేమీ వద్దు" నిశ్చయంగా అంది సింధు. "ప్లీజ్ సింధూ – మమ్మల్ని కాస్త అర్థం చేసుకో అమ్మా" అంటూ తనను బ్రతిమాటాడు తండ్రి. "డాడీ – ఆ పెరుగన్నం నేనెంత కష్టపడి తిన్నానో నీకు తెలుసుగా" అంటూ కన్నీరు పెట్టుకోవడం మొదలెట్టింది సింధు. "అదీకాక నేనేమి అడిగినా యిస్తానని ప్రామిస్ చేసి ఇప్పుడు నీవు మాటమారుస్తావా? 'మన మాట అవునంటే అవును – కాదంటే కాదు' అని బైబిలులో వుందని చెప్పావుగా?" అంది సింధు. "అవును మనమాట మనం నిలుపు కోవాలి." అన్నాడు తండ్రి. "మీకేమన్నా మతిచలించిందా" అని తల్లి ధ్వజమెత్తితే, అత్త వంతపాడింది. "కాదు – మనవాగ్దానం మనం ఇప్పుడు జరిగించకపోతే ఇక ముమ్ముందు ఎప్పుడూ తనమాట తను నెరవేర్చదు – అంటూ – సింధూ నీ కోరికి తీరుతుంది" అన్నాడు వినోద్!

తల క్షవరమయ్యేసరికి సింధు ముఖం గుండ్రంగా అయ్యి, ఆమెకళ్ళు పెద్దవిగా అందంగా కనబడ్డాయి. సోమవారం ఉదయం సింధును స్కూలు దగ్గర వదిలాడు

తండ్రి. తనక్లాసు రూమువైపు ఆమె నడుస్తూ వెళుతుంటే చూస్తున్న తండ్రికి కొత్తగా అనిపించింది. ఆమె కొంత దూరం వెళ్ళాక వెనక్కితిరిగి తండ్రివైపు చేతులూపితే తానుకూడ చిరునవ్వుతో చేతులూపాడు.

అదే సమయంలో ఒక కారు వచ్చి ఆగింది. అందులోంచి దిగిన ఓ అబ్బాయి "సింధూజా... నేను కూడా వస్తున్నాను కాస్త ఆగు" అన్నాడు. ఆ దృశ్యం చూస్తున్న వినోద్‌కు వెంటనే స్ఫందించిన విషయమేమంటే ఆ అబ్బాయి తల గుండుగానున్న ఆ తలను చూచి బహుశా సహజంగానే అలా పుట్టాడేమో అనుకున్నాడు.

ఏవండీ మీ కుమార్తె సింధూజ చాలా గొప్ప అమ్మాయండీ" అంటూ కారులోంచి దిగిన ఆవిడ తనను పరిచయం చేసుకోకుండానే గట్టిగా అంది. "అదిగో మీ అమ్మాయితో నడిచి వెళ్తున్న ఆ అబ్బాయి నా కొడుకు హరీష్. వాడు లుక్టేమియా అనే కేన్సరు వ్యాధితో బాధపడుతున్నాడు." దు:ఖాన్ని ఆపుకుంటూ అంటోంది. "గత నెలంతా హరీష్ స్కూలుకు రాలేదు. కీమో తెరపీ చేయిస్తే సైడ్ ఎఫెక్ట్ వల్ల తలమీద జుత్తంతా ఊడిపోయింది. అందుకని క్షవరం తప్పలేదు. స్కూలులో పిల్లలు తమకు తెలియకుండానే వాడిని ఎగతాళి చేస్తారేమోనని జడిసి వాడు స్కూలుకు రానని మారాం చేస్తున్నాడు. గతవారం సింధూజ వాడిని చూచి 'నీవేం భయపడకు – అలాంటి గేళి జరగకుండా నేను చూచుకుంటాను' అని చెప్పింది. అయితే యిలా నా కుమారుని కొరకు ఇంత త్యాగం చేసి తన తలక్షవరం చేసుకుంటుందని నేనూహించలేదు. మీరూ మీ భార్య ఇంతమంచి కుమార్తెను కన్నందుకు నిజంగా అభినందిస్తున్నాను." అన్నదామె.

ఇప్పుడు అవాక్కవడం వినోద్ వంతయింది. అలా ఎంతోసేపు బొమ్మలా నిలుచుండిపోయి చివరకు తనకళ్ళ చెమరుస్తూండగా "నా చిట్టి దేవతా! నిస్వార్థమైన ప్రేమ అంటే ఏమిటో నువు నాకు నేర్పించావు తల్లీ" అని అప్రయత్నంగా అన్నాడు.

పసిపాప క్రీస్తు ప్రేమకు సాక్షిగా నిలిచింది. నీ సాక్షమేది?

*** ***

# నేను నమ్మిన దేవుడు సర్వ శక్తిమంతుడు సమర్ధుడు

**– పొట్టి రాధమ్మ పిళ్ళై**

*కీర్తన 113:9 – ఆయన సంతు లేని దానిని ఇల్లాలి గాను, కుమాళ్ళ సంతోషము గల తల్లిగా చేయును. నేను నమ్మిన దేవుడు సర్వ శక్తిమంతుడు సమర్ధుడు.*



మేము తెలుగువారమే. కాని మా పూర్వీకులు ఎప్పుడో తమిళనాడులో స్థిరపడ్డారు. అయితే 20 సం. క్రితము నేను (పొట్టి రాధమ్మ) నా భర్త రాము పిళ్లై గారు ఇంగువ కంపెనీలో పనికొరకు మా ఇద్దరు (అసలు ముగ్గురాడపిల్లలు, పెద్దమ్మాయి చనిపోయింది) ఆడపిల్లలను తీసికొని ఒంగోలు వచ్చాము. వారానికి నాలుగు రోజులు పూజలు, పునస్కారాలు ఎక్కువగా చేసే దానిని. మావారికి కొద్దిగా చాదస్తము వుండేది. మగ పిల్లల కోసం ఎక్కువగా పూజలు చేస్తుండే దానిని. నాల్గవసారి మగపిల్లవాడు పుడతాడని ఎన్నో దేవతల పటాలు ఇంట్లో పెట్టుకొని నిత్యము పూజలు చేసేదానను. అయితే ఈ సారి కూడా ఆడపిల్లే పుట్టింది. ఇక మా దు:ఖమునకు, కోపమునకు అంతులేకుండా పోయింది. మా ఆయనైతే నీ ముక్కోటి దేవతలు ఏమైనారని కోప్పడి బిడ్డను సరిగా పట్టించుకోలేదు.

మేము వుంటున్న ఇంటివెనుక చర్చి వుండేది. (ప్రభువు సంఘము) మా ఇంటి ప్రక్కన వున్న ఒక టీచర్‌గారు యేసు ప్రభువుని గూర్చి చెప్తుండేవారు. అయితే మాకు క్రైస్తవులంటే అసహ్యం. కానీ ఆ టీచరుగారు ఎంతో ప్రేమతో మాకు సహాయం చేసేవారు. మా కోసం ప్రార్థన చేసి యేసు ప్రభువు గురించే చెప్తుండేవారు. యేసు ప్రభువు బొమ్మ చూస్తే ప్రభువులాగా కనబడలేదు గానీ (భుజకీర్తులూ, కిరీటాలు, అట్టహాసాలు యేమీ లేవు కనుక) ఒక మంచి స్వామి లాగా కనబడేవారు. నా భర్తగారు కూడా వాక్యము వినేవారు. అయితే మాకు రక్షణ, విశ్వాసం, నిరీక్షణ అనే పదాలు అర్థమయ్యేవి కావు. చర్చికి అప్పుడప్పుడు ఆమెతో వెళుతుండేదానిని. కానీ నా ధ్యాసంతా మగ సంతానం కొరకే.

ఈ స్వామిలో మహత్యం వుంటే నాకు మగసంతానం కలుగుతుందని నేను, నా భర్త అనుకుంటుండేవారం. అదే విధంగా నేను గర్భవతినయ్యాను. క్రమంగా కాక పోయినా అప్పుడప్పుడూ చర్చికి వెళ్ళేదానిని. ఒకరోజు నా భర్తగారికి ఒక కల వచ్చింది.

ఆ కలలో తెల్లటి అంగీ ధరించి, పొడవాటి గడ్డం, చేతిలో కర్రతో ఒక వ్యక్తి క్షణకాలం కనబడి ఈ సారి నీకు తప్పకుండా మగసంతానం కల్గుతుంది. తల్లీ, బిడ్డ నా ఆలయానికి వచ్చి కానుక సమర్పించమని మాయమైపోయాడు. ఇక మా సంతోషమునకు అవధులు లేదు. 9 నెలల తరువాత మగపిల్లవాడు పుట్టాడు. మాకెంతో సంతోషం. యేసు ప్రభువు మీద గురి కుదిరింది.

అయితే మా ఆచారాలు, దేవతలను పూజించడం మానలేదు. యేసుప్రభు ఫొటో కూడా ఆ బొమ్మల మధ్యలో పెట్టి ఈ దేవుడు కూడా చాలా భక్తిగల దేవుడు అనుకునేవాళ్ళం. యేసు ప్రభువంటే ఇష్టమే కానీ ఆయన మీద భక్తి రాను రాను తగ్గిపోయింది. విగ్రహ పూజలే ఎక్కువైపోయాయి. యేసు ఒక్కడే నిజమైన దేవుడని గుర్తించలేదు.

పుట్టిన బిడ్డకు శ్రీనివాసులు అని పేరు పెట్టాము. పైగా ప్రభువు పేరు పెట్టుకుంటే అందరూ చులకనగా చూస్తారని, మాకున్న ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు కావని ఇరుగుపొరుగు వారికి, బంధువులకు భయపడినాము. ఇంట్లో కూడా అసమాధానం ఎక్కువై పోయింది. మమ్ములను పనిలో పెట్టుటకు ఇక్కడకు తెచ్చిన ఇంగువ కంపెనీవారు చాలా అన్యాయం చేసి వెళ్ళిపోయారు. ఆర్థికంగా చాలా చిక్కుల్లో పడ్డాం. భోజనానికి కూడా కష్టమై పోయింది. మావారే స్వయంగా ఇంగువ తయారుచేసి అమ్మటం మొదలుపెట్టారు. కానీ వ్యాపారం అంతగా రాణించలేదు. ఇంట్లో నెమ్మది లేదు. ఎప్పుడూ ఏడ్పులూ, జబ్బులే. మావారు త్రాగుటకు అలవాటు పడి కుటుంబాన్ని ఇంకా భ్రష్టుపట్టించడం మొదలు పెట్టారు. లేకలేక పుట్టిన మగబిడ్డకు 3 సంవత్సరాలు వచ్చినా మాటలు సరిగా రాలేదు.

ఇటువంటి సమయంలో ఆ కరుణామయుడు మేము నశించిపోవడం ఇష్టం లేక తన దాసులను మా ఇంటికి పంపించినాడు. వారు రోజూ మా ఇంటికి వచ్చి, దేవుని - వాక్యం చెప్పి, ప్రార్థనలు చేసి వెళుతుండేవారు. కుటుంబము గడవడము కష్టమైనందున రెండవ అమ్మాయి చదువు ఆపివేసి తోటిపిల్లలతో చాక్లెట్ కంపెనీకి వెళ్ళి పనిచేసి డబ్బులు తెచ్చి ఇచ్చేది. ప్రతి ఆదివారం చర్చికి కూడా వెళ్తూండేవారు. చర్చికి వెళ్తున్నప్పటి నుండి వారిలో చాలా మార్పు వచ్చింది. ప్రత్యేకమైన పిల్లలుగా మారిపోయారు. అయినా ఇరుగుపొరుగువారు ఏమంటారోనని భయపడుతుండే వారము. అయితే చర్చి పాస్టర్ జోషన్నగారు తరచు మమ్ములను బలపరుస్తూ వుండేవారు.

ఇంతచేస్తున్నా పిల్లలకు బాప్తీస్మం తీసుకుంటామంటే ఒప్పుకోలేదు. జోషన్నగారు ఇంటికి వచ్చి వాక్యం చెప్పి బిడ్డల రక్షణకై తల్లిదండ్రులు ఆటంకం కాకూడదని చెప్పారు. అంతే వెంటనే నాకు భయం వేసింది. వెంటనే ఒప్పుకున్నాను. 1984 సం.లో మా రెండవ కుమార్తె మొదటిగా బాప్తీస్మం తీసుకొన్నది. పిల్లలకు పెళ్ళిళ్ళు జరగవని భయపడుట వలన మేము ఎవరమూ బాప్తీస్మం తీసుకోలేదు. అయితే సంఘకాపరి జోషన్నగారు "నీవు నమ్ముకున్న దేవుడు సమర్ధుడు" నీ పిల్లల పెళ్ళిళ్ళు చేయడా? అని నన్ను బలపరిచాడు. తర్వాత మా కుటుంబమంతా బాప్తీస్మం తీసుకున్నాం. అయినను అన్యులైన మా అన్నదమ్ములు మా పిల్లలను వాళ్ళ కోడళ్ళుగా చేసుకోవడానికి వచ్చారు. అయితే దేవుని యందు పరిపూర్ణమైన విశ్వాసంతో అన్యులకు మాత్రం ఇవ్వమని పంపించివేశాము. అయితే సమర్ధుడైన దేవుడే నా పెద్దకుమార్తె వివాహం ఒక దైవదాసుడైన యౌవనస్థునితో ఘనంగా జరిగింది. 1989లో నా పెనిమిటి ప్రభువునందు నిద్రించారు. అయిననూ ప్రభువు ఏలోటూ లేకుండా మమ్ములను పోషిస్తున్నాడు.

మా కుటుంబములో ఎవ్వరూ చదువుకొన్నవాళ్ళు లేరు. కానీ నా కుటుంబములో పిల్లలందరూ చదువుతూ దేవుని సేవలో వాడబడుచున్నారు. యెహోవా మా కాపరి. మా కొరకు ప్రార్థించండి.

*** ***

# పరమ వైద్యుడైన దేవుడు నా రక్షకుడు

**– సువర్ణ రాజు**

*కీర్తనలు 23:1 – యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు.*



నా పేరు పెనుముచ్చ సువర్ణరాజు. మాది కృష్ణా జిల్లా, మొవ్వ అనే గ్రామము. మా పూర్వీకులందరూ విగ్రహా రాధికులు, మమ్ములను తూర్పురాజులని అంటారు. నేను M.A. ఎకనామిక్స్ చదివాను. జూనియర్ లెక్చరర్‌గా పని చేసిన వాడను. చిన్న వయసులో ఉన్నప్పుడు క్రైస్తవులన్నా, క్రైస్తవ్యం అన్నను చాలా అసహనంగా ఉండేవాడిని. బిడ్డలు పుట్టి చనిపోతున్న సమయంలో మా అమ్మగారు ప్రభువును నమ్ముకొనగా మా అమ్మగారికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కలిగారు. నేను మూడవవాడను. మా అన్నగారు

చిన్న వయసులో ఉన్నప్పుడు పొయ్యిలో పడగా వళ్ళు బాగా కాలిపోయింది. మా ప్రక్క ఇంటిలో ఉన్న క్రైస్తవ సోదరులు ప్రార్థన చేయగా అద్భుతమైన స్వస్థత కలిగింది. అందును బట్టి మా అమ్మగారు ప్రభువును అంగీకరించి రక్షణ పొంది క్రమంగా సహవాసంలో ఉంటున్నారు. మా అమ్మగారిని బట్టి నేను కూడా క్రమంగా మందిరానికి వెళ్ళడం ప్రారంభించాను. నాకు తెలియనిరీతిగా ఒక దైవసేవకుడు ప్రార్థన చేయుచుండగా దేవుని ఆత్మచేత సంధింపబడ్డాను, రక్షణపొందాను. ఆ తరువాత కాలంలో ఎంతో అనారోగ్యానికి గురయ్యాను. ఆకలి ఉండేది కాదు. నిద్ర కూడా ఉండేది కాదు ఏదో జరుగబోతుంది అన్న భయంతో ఉండేవాడిని. నెమ్మది ఏ మాత్రం నా ప్రాణాత్మలకు ఉండేది కాదు. చనిపోతేమేలని అనేకసార్లు భావించాను. నా తల్లిదండ్రులు ఎప్పుడూ నాకు కాపలా కాసేవారు. మా తల్లి నన్ను చిన్న వయస్సులోనే దేవుని సేవకు సమర్పించింది. ఈ విషయం తెలుసుకున్నాను. ఒక దైవజనుడు (వేమూరి ఇశ్రాయేలు గారు మొవ్వ) నా గురించి ప్రవచిస్తూ నేను దైవసేవ చేయవలసి ఉన్నదని చెప్పారు. 3 వారాల పాటు మందిరంలో ఉండి ప్రార్థన చేయగా నేను సంపూర్ణ స్వస్థత పొందాను. అందును బట్టి దేవుని సేవకు సమర్పించుకున్నాను. ఆ తర్వాత కృష్ణా జిల్లా, గుడివాడలో ఉన్న నావలెనే దీ.జశీఎ., చదివిన అన్యులలో నుండి రక్షణ పొందిన హెప్సీరాణి పరిశుద్ధ వివాహం చేసుకొన్నాను. దైవసేవకుల ప్రోత్సాహమును బట్టి ప్రభువు ఇచ్చిన ప్రేరేపణను బట్టి స్వగ్రామం విడచి, జిల్లాని విడచి బంధుమిత్రులను విడచి గుంటూరు జిల్లా, నూజెండ్ల మండలం వచ్చి రవ్వారం గ్రామములో పరిచర్య ప్రారంభించి దేవుని సేవలో కొనసాగుతున్నాను. ఎంతో ఆరోగ్యంగా ఆనందంగా ఉ న్నాను. జీవితాంతము ప్రభుసేవలో ఉండిపోవాలన్నది నా ప్రగాఢమైన ఆకాంక్ష. దేవుని బిడ్డలైనవారు నా పరిచర్య కొరకు ప్రార్థన చేయగలరు.

ఇట్లు - ప్రభు సేవలో

**పాస్టర్ పి. సువర్ణరాజు**

నూజెండ్ల. సెల్: 9505957238

*** ***

# దేవుని సమయంలో దేవుని పని జరుగును గనుక సేవకు పిలిచారు

**– అగస్టీన్ సోరిన్ – ఒరిస్సా**

*మత్తయి 7:7 – అడుగుడి మీ కియ్యబడును.*



మా తల్లిదండ్రులైన రెవ. సత్యరంజన్ సోరిన్, మరియు షినోసోరిన్ గారలకు నేనొక్కడినే కుమారున్ని. మిషినెరీ కుటుంబంలో పుట్టి పెరిగాను గనుక, సండేస్కూల్‌కి వెల్తు ప్రతిరోజు దేవుని గూర్చి వింటున్నప్పటికిని, నేరుగా పరలోకం వెళ్తాననుకొని, వ్యక్తిగతంగా దేవున్ని తెలుసుకోవాలన్న ఆశ లేకపోయింది. 2009లో IEM ఒరిస్సా రాష్ట్ర మిషినెరీ సభలకు హాజరవుటకు అవకాశం దొరికింది. "విశ్వాసమును గట్టిగా చేపట్టుము" (1 తిమోతి 1:19). అనే అంశంపై రెవ. జోనాతాన్ చౌహాన్ గారు మరియు రెవ. జెన్ని క్రిష్టాఫర్ గారలు వాక్య సందేశాన్నందించారు. ప్రతి వర్తమానము కూడా నాతో మాట్లాడుతున్నట్లే ఉంది. నా జీవితం ఎటువైపు వెళ్తుందో గ్రహించటానికి ప్రతి వర్తమానం నాకు సహాయపడింది. ఆఖరిరోజున హెబ్రిపత్రిక 12వ అధ్యాయము నుండి వర్తమానం వింటుండగా నాలో గొప్ప పోరాటం జరిగింది. "ఆగస్టీన్, నీ విశ్వాసం ఎవరిమీద ఉంది? నీవు ఎక్కడో మొదలుపెట్టే విశ్వాసం ఇక్కడే ఎందుకు మొదలు పెట్టకూడదు? వేరొక సమయంలో నిర్ణయిస్తానని అనుకుంటున్నావేమో అది ఇప్పుడే ఎందుకు కాకూడదు?" అని ఎవరో నాతో మాట్లాడినట్లు గ్రహించాను. "నేను ఘోర పాపినని, కేవలం దేవుని కృప వల్లనే రక్షింప బడగలను" అని నేను గ్రహించాను. నాతో ఎవరు మాట్లాడుతున్నారో తెలియదు కాని, ఆ మాటలు చాలా శక్తివంతమై నన్ను బలవంతం చేసినందువల్ల నాకు తెలియకుండానే లేచి నిలబడ్డాను. 2009 సెప్టెంబర్ 19 నుండి నేను క్రొత్త జీవితాన్ని ప్రారంభించాను. యేసుక్రీస్తును నా రక్షకుడిగా అంగీకరించిన తర్వాత బైబిల్‌లో నుండి నాకు ఎన్నో ప్రశ్నలు కలిగేవి, జవాబు కోసం చాలా మందిని సంప్రదించాను. శ్రీ G.S.P. దాస్ గారి వద్ద దేవుని గూర్చి నేను చాలా తెలుసుకున్నాను.

2012లో నేను చాలా బాధతోను, అనుమానంతోను, అయోమయ స్థితిలో ఉండగా, అనారోగ్యంవల్ల, నేను 12వ తరగతి పరీక్షలు వ్రాయలేకపోయాను.

కొంతమంది నన్ను హేళన చేసారు. అయినా నేనేమి విచారించలేదు. అదే సంవత్సరంలో మా తల్లిదండ్రులు రాంచీకి బదిలి అవ్వడంతో నేనూ వెళ్ళాను గాని ఒక ఎడారిలోకి వచ్చానే అనుకున్నాను. నేను బాధతో ఒంటరిగా ఫీల్ అయ్యాను, అయితే దేవుడు నాలో పనిచేస్తూ, బైబిల్‌లో నుండి క్రొత్త విషయాలు నేర్పిస్తూ, నన్నెంతగానో ప్రోత్సహించాడు. నేను EU సహవాసంలో చేరగా, బ్రదర్ జాన్ గారు తరచుగా, నాతో మాట్లాడుతూ, దేవుని వాక్యంతో నన్ను బలపరిచారు.

ఈ సంవత్సరం మయూర్ భరజ్‌లో జరిగిన యౌవనస్థుల కూడికకు, జాన్ గారితో కలిసి పాల్గొనేందుకు అవకాశం దొరికింది. జాన్‌గారు ఆ కూడికకు ప్రధాన ప్రసంగీకులు. నాకు ఆశ్చర్యం కలిగిన విషయమేమంటే అక్కడే నేను కూడ ఒక ప్రసంగీకున్నీ. జాన్ గారు నన్ను ప్రోత్సహిస్తూ "నీవు ఏం నేర్చుకున్నావో అది చెప్పటానికి ఇది మంచి సమయం" అని చెప్పాడు. దేవుడు నాతో మాట్లాడగా, విశ్వాసంతో నేను బోధించాను. మా ఇద్దరిని దేవుడు వాడుకున్నందువల్ల చాలా మంది యౌవనులు ఆశీర్వదించబడ్డారు, వారిలో 28 మంది యేసుక్రీస్తును తమ స్వంత రక్షకునిగా అంగీకరించారు. కొంతమంది సహాయంతో నేను రాంచీలో బైబిల్ స్టడీ నిర్వహించ గలుగుతున్నాను. నన్ను పిలిచిన దేవునికి వందనములు, నా జీవితంలో దేవుని చిత్తం జరగాలని, దయచేసి ప్రార్థించండి. ఇప్పుడు నేను డిగ్రీలో సైకాలజీ చదువుతున్నాను. నా చదువు నిమిత్తం ప్రార్థించండి.

అగస్టీన్ సోరిన్ – ఒరిస్సా

*** ***

# చరిత్ర సృష్టించిన చిన్నారి 57 పైసలు పెన్నులు

*యోహాను 6:9  "ఇక్కడ చిన్నదాని వద్ద అయిదు యవల రొట్టెలు, రెండు చిన్న చేపలు ఉన్నవి. గాని యింత మందికి యివి ఏ మాత్రమని ఆయనతో అనెను.*



ప్రభువు తేజరిల్లు అని తెల్పే స్థలాలు ఎట్టివనగా దీపకాంతి నిండిన గదుల కోసం కాదు లేక పగటి వెలుగు కోసం కాదు. ఎక్కడ అవమానము, దుష్టత్వము, నేరాలు పుట్టునో పుడమిలోని ఆ అంధకార స్థలాల కొరకే వెలుగు రేఖగా వెలుగైన ప్రభువు నిలుస్తారు. ఎక్కడ గొర్రెలు త్రోవతప్పి సాయం సంధ్యా నీలి చ్ఛాయలలో దిక్కు తెలియక తిరుగులాడునో అక్కడ మార్గమైన ప్రభువుంటారు. ఎక్కడ ఆత్మలు ఆయున కోసం తడవులాడుచున్నవో అక్కడ లెమ్ము తేజరిల్లుము నీ కొరకు వెలుగు వచ్చిందని చెప్తారు. కాబట్టి మానవాళిని ఆయన నామమున మహిమ పరచునట్లు ఆయన జీవిత జ్వాలగా చిన్నారి సండేస్కూలు పాపవలె ప్రకాశించే జీవితాలు అందరికీ కావాలని తెలిసుకో నేస్తమా !

అమెరికాలో ఫిలడల్ఫియాలో నేటికి అందరినీ ఆకర్షించిన చిన్నారి చిత్రం వెనుక విచిత్ర అనుభవం ఎందరినో హృదయాన్ని కదిలించివేసి ప్రభువు ద్వారానే ప్రేరణ నిచ్చి ఆ పాప స్ఫూర్తిని అభినందించాలి. తద్వార దేవునికి నిండు కృతజ్ఞత చెల్లించి దేవుని మహిమ పర్చుచున్నారు.

యిది జరిగిన కథ. అమెరికాలో ఒక చిన్న చర్చి ప్రాంగణములో చిన్నారి ఏడుస్తూ నిలుచుంది. ఆమె చాలా పేద కుటుంబములో నుండి వచ్చినందున ఆమె వస్త్రధారణ చాలా పేదరికాన్ని తెల్పుచూ మాసిన బట్టలతో దు:ఖంలో దూరంగా నిలుచుంది. అది చాల చిన్న చర్చి అయినందున ఎక్కువ మంది బాల బాలికలు వసతితో కూర్చొనే అవకాశం లేక ఆమె ఆకృతి గమనించి స్థలము లేనందున బయటకు నెట్టివేయ బడింది. దు:ఖ భారము అవమానము ఆవేదన వల్ల ఆమె ఏడుస్తూ నిలిచింది. మంచి కాపరి తన గొర్రెల స్వరాన్ని వింటాడు. వారి అవసరత గుర్తించి పచ్చిక గల చోట మేతనిస్తాడు. శాంతి నిస్తాడు. సేద తీర్చుతాడు. ఆ సంఘకాపరి ప్రతి బిడ్డ అవసరతలు ఆద్యాత్మికమైనవి ఆర్థిక పరమైనవని గ్రహించి వారిని ఆదుకునే ప్రయత్నం చేయుట పరిపాటి.

ఎంతో బిజీగా ఉన్న ఆదివారం ఒక చిన్నపిల్ల అసహాయతతో రోదించుట అతని దృక్పథములో చలనాన్ని కల్గించి ప్రతిస్పందించాడు. "అమ్మా ఎందుకేడ్చుచున్నావు?" క్రీస్తు కూడా మన పట్ల అట్టి ప్రేమను కనపర్చును కదా! కన్నీరంత తుడుచును, కనికరించి కాపాడున్, కారుమేఘముల వలె కష్టములు వచ్చినను కనికరించి నిన్ను కాపాడును.

సండే స్కూలు గది బయట ఆ చిన్నారి దు:ఖించుట ఆ లోపలి స్థలమంతా కిక్కిరిసిన పిల్లలతో నుండుట గమనించిన పాస్టరుగారు ఆమె చేయిని ప్రేమతో పట్టుకొని లోనికి తీసుకొని వెళ్ళాడు. పిల్లలందరినీ ప్రక్కకు జరగమని తెల్పాడు ఆమెకు తగిన స్థలము కల్గించి ఆమె సండే స్కూలులో పాఠాలు సరిగ్గా వినేటట్లు అవకాశాన్ని కల్గించాడు. ఆమె యీ పాస్టరుగారి ఆదరణ అనుభవించిన వైనము ఆమెను ముగ్ధురాలిని చేసింది. పరమానంద భరితురాలై తన పడక చేరి దేవుని స్తుతించి ప్రార్థించింది. "ప్రభువా, నా వలె అభాగ్యులైన పసివారంతా నీ ప్రేమను గ్రహించే రీతిగా తగిన స్థలమున్న సండేస్కూలు బిల్డింగు ప్రసాదించండి". ఆ తర్వాత రెండు సుదీర్ఘ సంవత్సరాలు గడిచాయి ఆమె నివసించే పరిసరాలు ఆరోగ్య కరమైనవి కానందున, ఆమెకు సరియైన పోషణ లభించని కారణాన అకాల మరణము పాలైంది. ఆమె తల్లి వెంటనే ఆమెను అతి ప్రేమతో గమనించి ప్రేమించే పాస్టరుగారికి కబురు చేసి అంత్యక్రియలు చేయుటకు ప్రాధేయ పడింది.

పాస్టరుగారు ఆ పాప చెంత చేరాడు. చాలా దు:ఖముతో ఆమె పడక గదిని పరిశీలించాడు. ఆమె తల క్రింద దిండు ప్రక్కన ఒక చిన్న పర్స్ అతి పాతదిగా ఉంది చిరుగులతో కన్పించగా ఆసక్తితో చూచాడు. ఆ పర్సు అట్టడుగున 57 పెన్నులు లభించాయి. దాని ప్రక్కగా వచ్చీరాని మాటలలో కుదురుగా వ్రాయలేని అసహాయతతో వ్రాయబడిన ఉత్తరము లభించింది. "ఈ కొద్ది సొమ్ముతో అనేక పేద బిడ్డలు సండే స్కూలు గదిలో విశాలమైన స్థలంలో కూర్చుని ప్రభుని ప్రేమను తెలిసుకోవాలని నా ఆశ" సరిగ్గా పాస్టరు గారు కన్నీటితో దానిని తాకి ప్రార్థించారు.

అహ ! యీ చిన్నారి రెండు సంవత్సరాలుగా భధ్రంగా దాచిపెట్టిన సొమ్ము కదా ! ఆమె ఆశయమెంత ఉన్నతమైనది ! చిన్నపాపకు అంత గొప్ప ఆలోచన కల్గి జ్ఞానంగా ఆలోచించుట దేవుని పట్ల భయభక్తులు జ్ఞానమునకు మూలము. పుచ్చుకొనుట కంటె యిచ్చుట ధన్యత, పేద బాలుడు 5 రొట్టెలు చిన్న చేపలు గల బాలుడు ఆకలి గొన్ననూ 3 రోజులు తినకుండా ఆసక్తిగా ప్రభుని మాటలు విని తినుట మరచి త్యాగము చేసిన

బాలుని జ్ఞాపకం తెస్తుందని ఆమె స్మారక సభలో ఆమె త్యాగాన్ని వివరించారు. పత్రికలలో యీ వార్త ప్రకటన చేసారు. ఎందరో దాతలు ప్రభావితులై స్పందించారు. ఎన్నో వేల డాలర్లు ఖరీదు చేయు స్థలమును ఒక గొప్పదాత ప్రభు సేవకై సమర్పించాడు. పెద్ద మొత్తంలో చందాలు సమ కూడాయి. మారు మూలల నుండి చెక్కు ద్వారా సొమ్ము చేరింది. సరిగ్గా 5 సంవత్సరాలు పూర్తగు సరికి ఆమె ఆరంభించిన 57 సెంట్లు చివరకు 250 వేల డాలర్లకు చేరింది. ఆ రోజులో అది చాల గొప్ప మొత్తము ఆ శతాబ్ధము చివరలో నిస్వార్థ ప్రేమతో అందించిన చిన్నారి కానుక, ఆమె ఆశయము ప్రసిద్ధమైన పెద్దనిదైన సండేస్కూలు హాలుగా రూపొందింది. నేడు అమెరికాలో ప్రముఖ విద్యాసంస్థ టెంపిల్ విశ్వ విద్యాలయము. ఎన్నో వేల మంది విద్యావంతులకు స్థలము ఫిలడల్ఫియాలో న్యూ జెర్సీ సమీపంలో టింపిల్ బాప్టిస్టు చర్చి నేటికి ఘనతతో కొనసాగుతుంది. ఆ సమీపంలో మంచి సమరయుని పేర ఆస్పత్రి గలదు. (Good Samarian Hospital) ఆ సమీపాన సండే స్కూలు బిల్డింగులో సండే స్కూలు అనేక వందల విద్యార్థులు కూర్చొను విశాలమైన బిల్డింగు వుంది. యిక ఆ చిన్నారివలె బయటనిలుచునే అవకాశమెన్నడూ రాదు ఆ గదులలో ఒక గదిలో 57 సెంట్లు ప్రభు సేవకు కానుకగా యిచ్చిన ఈ చిన్నారి ఫొటో యిదే రూపంలో నేటికి ఉంది.

ఆ ఫొటోతో పాటు ఆమెను దయతో ప్రేమించిన పాస్టరు రస్సెల్.. హెచ్. కాన్‌వెల్ (Pastor Dr. Russel. H conwell) (Acres of Diamonds) ఒక ప్రముఖ పుస్తకరచయిత ఫొటో ఉంది. చిరస్మరణీయులైన వీరి జీవితాలు ధన్యములు. ఆమెన్.

*** ***

## షాన్ పోలాక్ స్కాటిష్ - సాక్షము

# శ్రద్ధతో శ్రమిస్తే దేవుడే మంచి ఫలితమిస్తారు

**- దక్షిణాఫ్రికా**



*ఫిలిప్పీ 3:14 - క్రీస్తుయేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానము పొందవలెనని గురి యొద్దకే పరుగెత్తు చున్నాను.*

*సామెతలు 4:18 – పట్టపగలగు వరకు వేకువ వెలుగు తేజరిల్లు నట్లు నీతి మంతుల మార్గము అంతకంతకు తేజరిల్లును.*

నీతిమంతులు వర్ధిల్లి ప్రతిఫలించెదరని నా జీవితంలో తెలిసికొన్నాను.

షాన్ పోలాక్ స్కాటిష్ సామాన్య కుటుంబంలో జన్మించాడు. 1973 సెప్టెంబరు 16న దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌లో జన్మించాడు. అతని తండ్రి పీటర్ పోలాక్ కూడా జాతీయస్థాయిలో క్రికెట్ ఆటగాడు. దక్షిణాఫ్రికా క్రికెట్ చరిత్రలో అత్యంత ప్రసిద్ధి చెందిన గ్రేమ్ పోలాక్‌కు షాన్ పోలాక్ తమ్ముడి కొడుకు. కాబట్టి షాన్ క్రికెట్ రంగంలో అడుగు పెట్టిన వెంటనే భారీ ఆశలు నెలకొన్నాయి. 1995లో ఇతడు తన ప్రథమ టెస్ట్ మేచ్ ఆడాడు. అద్వితీయమైన ప్రదర్శన, నిలకడైన ఆటతీరుతో షాన్ జాతీయ జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. మరో దక్షిణాఫ్రికా బౌలింగ్ దిగ్గజం అలెన్ డోనాల్డ్‌కు భాగస్వామి బౌలర్ అయ్యాడు. దక్షిణాఫ్రికా జాతీయ జట్టుకి వీరిద్దరూ అనేక సంవత్సరాలపాటు సేవలందించారు. ప్రపంచ క్రికెట్‌లో మేటి బాట్స్‌మెన్‌ను తమ బౌలింగ్‌తో శాసించారు.

ఆఫ్రికా ఖండం నుండి 400లకు పైగా వికెట్లు తీసిన ఏకైక బౌలర్ పోలాక్. విజయవంతమైన క్రికెట్ క్రీడాకారుడు / క్రైస్తవుడు. అత్యంత తక్కువ పరుగులిచ్చిందీ ఇతనే. అలాగే ఒకరోజు జరిగే అంతర్జాతీయ 50 ఓవర్ల పోటీలలో 360 వికెట్లు తీశాడు. పోలాక్ మంచి బాట్స్‌మన్ కూడా. రెండు రకాల ఆటల్లోనూ సెంచరీలు సాధించాడు. టెస్టు మేచ్‌లలో 30, ఒకరోజు పోటీలో గొప్పగా పరుగులు చేశాడు. ఒకానొక సమయంలో ఇతణ్ణి ప్రపంచంలోనే అత్యుత్తమ ఆల్ రౌండర్‌గా పరిగణించారు.

దక్షిణాఫ్రికా, ఆఫ్రికా XI, వరల్డ్ XI వంటి జట్టులకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. 2003లో విస్‌డెన్ పత్రిక ఇతణ్ణి శ్రేష్టమైన ఆటగాడుగా ఎన్నుకుంది. తాను ఆడే రోజుల్లో దక్షిణాఫ్రికా వన్ డే ఆటగాడిగా, ఆటగాళ్ళలో ఆటగాడుగా అవార్డులు అందుకున్నాడు. అతని కెరీర్ అంతా సాఫీగా, వివాదరహితంగా సాగింది. క్రికెట్ ప్రపంచం అంతా షాన్ పోలాక్‌ను గౌరవించింది. అభిమానించింది. తన కుటుంబానికున్న పేరును నిలబెట్టడమే కాకుండా దానికి మరింత వన్నె తెచ్చాడు.

పరిచయము:– షాన్ పోలాక్ ఒక సాధారణ దక్షిణాఫ్రికా కుటుంబంలో పుట్టి పెరిగాడు. ఈస్టర్, క్రిస్మస్‌లకు చర్చికి వెళ్ళేవాడు. ఆధ్యాత్మిక విలువలతో పెరిగాడు. చిన్నతనంలో సండేస్కూల్‌కి వెళ్ళేవాడు. అక్కడ మంచి చెడుల మధ్య వ్యత్యాసం తెలుసుకున్నాడు. అయితే అప్పటికి నిజదేవుణ్ణి తెలుసుకోలేదు. యేసుక్రీస్తును తెలుసుకోవడం అంటే ఏమిటో సరియైన జ్ఞానం అతనికి లేదు. ఆ సమయంలో అతని తలిదండ్రులిద్దరూ యేసుక్రీస్తును రక్షకుడిగా అంగీకరించారు. వారి జీవితాలు, దృక్పథాలు, ధోరణులు మారిపోయాయి. ఆ మార్పును షాన్ పోలాక్ గమనించాడు. వారిప్పుడు విభిన్నంగా జీవించడం అతడు గమనించాడు ఆ మార్పు తనలో కూడా కలగాలని కోరుకున్నాడు.

ఒకరోజు తాను పాపిననీ తన కొరకు ప్రార్థించమనీ తన తల్లిని షాన్ పోలాక్ కోరాడు. ఆ ప్రార్థన అయిన వెంటనే తనలో కలిగిన మార్పును గుర్తించాడు. తాను నూతన జన్మ పొందిన క్రైస్తవుడనని గ్రహించాడు. ఆ తరువాత పోలాక్ ఇలా అన్నాడు, "నువ్వు క్రైస్తవుడివైతే జీవితంలో పోరాటాలన్నిటినీ ఎదుర్కోవడం ఎంతో తేలికవుతుంది. ఒక్కో విషయాన్నీ సరియైన కోణంలో గ్రాహ్యం చేసుకునే జ్ఞానం కలుగుతుంది. బైబిల్ చదువుతూ ఉండగా నీవు విధేయత చూపాల్సిన అంశాలు నీకు తెలుస్తాయి. బైబిల్‌లోని సత్యాలను అంటిపెట్టుకుని ఉంటే తప్పులు చేసే అవకాశాలు మృగ్యమౌతాయి." జీవితంలో ఏదో నాటకీయ పరిస్థితి తనను క్రైస్తవుడిగా మార్చలేదంటాడు పోలాక్. సన్నిహితులైనవారు చనిపోవడం, ఏదో కష్టమైన పరిస్థితి లాంటివి తన క్రైస్తవ జీవితానికి కారణం కాదంటాడు. క్రీస్తును అంగీకరించిన వారి జీవితాల్లో మార్పును గమనించాడు పోలాక్. అనేక జీవితాలను ప్రభావితం చేసిన క్రీస్తు తననూ ప్రభావితం చేయాలని కోరుకున్నాడు.

తన జీవితాన్ని క్రీస్తుకు సమర్పించిన నాటినుండీ ఆయనే అతని జీవితాన్ని నడిపించాడు. "క్రికెట్ ఆడే తలాంతును దేవుడు నాకనుగ్రహించాడు. నేను ఈ లాంతును వాడుకుంటున్నాను. దీని అర్థం నేను గట్టిగా శ్రమించి ఆడడం లేదని కాదు. నేనూ

ఇతర క్రీడాకారుల్లాగా ఎంతో పోటీతత్వంతో సాగుతాను. క్రైస్తవులంటే మెత్తగా ఉంటారని అంతా అనుకుంటారు. కానీ పోటీ సమయంలో వారు ఇతరుల వలే కఠినంగా ఉండగలరు." క్రీడా మైదానంలోనూ, బయటా సరైన దృష్టికోణం కలిగి ఉండడానికి తన విశ్వాసం తనకు ఉపకరించిందని పోలాక్ చెప్పాడు. తన సామర్థ్యానికి మించి శ్రమించి ఆడినా, విజయాలు సాధించినా వాటి వెనుక దేవుడున్నాడనే స్పృహ కలిగి ఉంటాడు. తన విజయాపజయాలను ఒకే రీతిలో తీసుకోగలుగుతాడు.

ప్రస్తుతం IPL లో షాన్ పోలాక్ ముంబై ఇండియన్స్ జట్టుకి ప్రధాన సలహాదారునిగా, బౌలింగ్ కోచ్‌గా ఉన్నాడు. తాను ఆడే రోజుల్లో జట్టులోనే ఉన్న ప్రార్థనా బృందానికి నాయకుడిగా ఉండేవాడు. ఆ బృందంలో జాంటీ రోడ్స్, గ్యారీ కిర్‌స్టన్, హాన్సీ క్రోనియా, ఎ.బి. డివిలియర్స్ వంటి ఆటగాళ్ళు ఉండేవారు. ఇతడో అరుదైన క్రీడాకారుడు. మద్యం ముట్టడని ఇతర కుటుంబ సభ్యులు అతణ్ణి పరిహసిస్తూ ఉంటారు. షాన్ పోలాక్ భార్య పేరు పెట్రీసియా. వీరికి ఇద్దరు కుమార్తెలు జెమీమా, జార్జియా.

**ముగింపు:-** షాన్ పోలాక్ జీవితంలో అన్ని రంగాల్లోనూ దేవునికి సమీపంగా ఉండాలన్న సత్యాన్ని మనకు నేర్పిస్తున్నది. కొన్నిసార్లు కష్టాల్లోనే దేవుని వద్దకు వచ్చేవారు ఉంటారు. జీవితంలో ఎలాంటి పరిస్థితి ఉన్నా దేవుని అవసరం ఉంటుందనీ షాన్ పోలాక్ జీవితం నేర్పిస్తుంది. ఫలవంతమైన, అర్థవంతమైన జీవితం కావాలంటే దేవుణ్ణి తెలుసుకోవాలని నేర్పిస్తుంది. దేవునితో సదా సంబంధం కలిగి ఉండడానికి ప్రయత్నం చేయమని షాన్ జీవితం నేర్పిస్తుంది. అట్టి ప్రతిభ పొందాలంటే క్రీస్తును ఆశ్రయించు.

*** ***

# ఆయన మరణించియు మాట్లాడుచున్నాడు

## ఒక నిస్వార్థ వైద్యుని గా సేవచేయు భాగ్యం కలిగింది.

**– డా॥ జయసింగ్** గారి జీవిత గాథ

*హెబ్రీ 11:4 – అతడు మృతిపొందియు ఆ సాక్ష్యము ద్వారా మాట్లాడుచున్నాడు.*



మద్రాసులో నేనొక ప్రఖ్యాత వైద్యునిగా ఉన్న దినములలో నేను మొదటిసారిగా సహవాసమునకు వచ్చాను. సాధారణ వైద్యుడైన నా హిందూ స్నేహితుడు, నేను కలిసి పనిచేసేవారము. మాకున్న రెండు ఆస్పత్రులలో ఒకదానిలో నేను గౌరవ శస్త్ర వైద్యునిగాను మరియొక దానిలో నా స్నేహితుడు గౌరవ సాధారణ వైద్యుడుగాను ఉంటూ ఒక వైద్య కళాశాలలో బోధనా పదవులను కూడా నిర్వహించేవారము. సౌకర్య విలాసములతో కూడిన భవంతులు మాకుండేవి. నాకు బ్యాంకులో చాలా డబ్బు వుండేది. ఆ సమయములో ఒక వైద్య విద్యార్థి నన్ను ఫెలోషిప్ కూటములకు ఆహ్వానించాడు. నేనతనితో 'ఆదివారములు క్రికెట్ మరియు విహారయాత్రల కొరకు ఉద్దేశించబడ్డాయి కనుక నేను ఆరాధనా స్థలమునకు రాలేనని' చెప్పాను. లోకము కోసమే నేను జీవిస్తూ ఉండినందున నా ఆత్మీయ స్థితి గురించి నాకెటువంటి గ్రహింపు లేకుండా ఉండినది.

నా జన్మ స్థలము అనేకులు క్రైస్తవులుగా పిలువబడుచుండే ఒక పురాతన గ్రామము. ఒక శతాబ్దము ముందునుండి అక్కడ క్రైస్తవ పరిచర్య జరుగుతూ ఉండినది. నేను క్రైస్తవ పాఠశాలల్లోను కళాశాలల్లోను చదివినప్పటికి నాకెవ్వరు ఎన్నడు పశ్చాత్తాపమును గూర్చి తెలియజేయలేదు. ఒక దినమున దేవుని ఎదుట నిలువబడవలసిన ఆత్మ ఒకటి నాలో ఉందని నాకెన్నడు తెలియలేదు. దానితో నాకు దేవునితో సమాధానపడే ప్రశ్నే ఉదయించలేదు.

నేనొక మంచి క్రీడాకారుణ్ణి, క్రీడల్లో మంచి పేరును కోరుకుని సంపాదించాను కూడా. కొన్ని క్రీడాంశాల్లో మద్రాసు విశ్వవిద్యాలయము తరపున పాల్గొన్నాను. అందరూ నా గురించి మంచిగా మాట్లాడుకునేవారు. క్రీడలలో నా ప్రతిభతో అనేక పెద్ద మనుషులతో పరిచయము సంపాదించాను. నాకు వివాహమై ఇద్దరు పిల్లలు కూడా పుట్టారు. అయితే నాకు ఏ మాత్రము ఆత్మను గూర్చిన గ్రహింపు లేకుండా ఉండినది.

బాల్య దినములనుండే చాల గర్విష్టుడిగా ఉండేవాడిని. డబ్బు దొంగిలించి స్వంతానికి ఖర్చు చేసేవాడిని. తొలి యౌవనదశలోనే అపవిత్రమైన పాపములకు లోబడినాను. కళాశాలలో చదివే దినాల్లో నా పాపేచ్ఛ పెరుగుతూ వచ్చింది. చర్చికి వెళ్ళడముగాని, భక్తి సంబంధమైన దేనినైనాగాని అసహ్యించుకునేవాడిని. ఆత్మ సంబంధమైన విషయములను నా హృదయము పూర్తిగా తృణీకరించేది.

ఇహలోక సమృద్ధిచేత గ్రుడ్డివాడినై నాకు అంతా బాగానే జరుగుతుంది అనుకునేవాడిని. ఆదివారములు మరి ఎక్కువ పనిలో ఉండేవాడిని . ఆపరేషన్లు చేయడానికి మద్రాసునుండి డెబ్బై, ఎనభై మైళ్ళ దూరమువెళ్ళి రాత్రివేళకు జేబులనిండా డబ్బుతో తిరిగి వచ్చేవాడిని. అటువంటి సమయములో నా బంధువులలో ఒకరు ఆదివారము ఉదయం 10.00 గం॥లకు జరిగే సహవాస ఆరాధనకు ఆహ్వానించారు. ఆదివారమునాడు నా వృత్తి సంబంధమైన పని దెబ్బతినకుండా ఆరాధనకు ఏ విధంగా వెళ్ళాలని నా మనసులో మధనపడేవాడిని. అదే సమయములో నగరములోని బ్రాడ్వే చర్చిలో సహవాసము ద్వారా కొన్ని వరుస కూటములు జరిగినవి. నా భార్య ఆ కూటములకు వెళ్ళవలెనని కోరింది. నేను మాత్రము కూటము ముగించబడిన తర్వాత ఆమెను తీసుకు రావడానికి చర్చికి వెళ్ళేవాడిని.

దేవుని కృపనుబట్టి చివరకు నేను నా బంధువు యొక్క ఆహ్వానాన్ని మన్నించి ఆదివారపు కూటములకు హాజరవ్వడం ప్రారంభించాను. మరియు దేవుని వాక్యమును విన్నాను. అయితే నేనంతవరకు బైబిలు చదువకుండినందున సహవాసములో బోధించబడిన సత్యములు నాకు చాలా వింతగా కనబడేవి. అయితే మెల్ల మెల్లగా దేవుని వాక్యము నా హృదయములో క్రియ చేయడం ప్రారంభించింది. దీనితో కృపయొక్క ఒక అద్భుతమైన కార్యము ప్రారంభించబడింది. అయితే నా హృదయము ఎంతో కఠినంగా ఉన్నందున నాకు చాలా నెమ్మదిగా వాక్యము గ్రహింపు అయ్యేది. దేవుని బిడ్డలు నా కొరకు ప్రార్థిస్తూ ఉండగా దేవుడు నా హృదయ స్థితిని గూర్చి నాతో మాట్లాడటం ప్రారంభించాడు.

దేవుని దృష్టిలో నేనొక దొంగనని ఆయన నాకు తెలియజేసెను. నా ఆదాయపు పన్ను లెక్కలు మరియు ప్రభుత్వ ఆస్పత్రిలో నా జీవితము సరిగా ఉండేవి కావు. ప్రభుత్వ మందులను నా స్వంత ఆస్పత్రి కొరకు వాడేవాడిని. దీనిని దొంగతనముగా దేవుడు చూపించెను. పెద్దవాడినైన తరువాత కూడ అర్థ టికెట్లు కొని రైల్వే వారి యొద్ద దొంగిలిన సంగతిని, నా ఆస్పత్రిలో అధిక ఫీజులు వసూలుచేసి పేదలను

దోచుకొనిన సంగతిని ఆయన నాకు చూపించెను. చక్కగా ఆరోగ్యముతో ఉన్నవారిని సహితము వారు అనారోగ్యముతో ఉన్నట్లు తప్పుడు మెడికల్ సర్టిఫికెట్లను ఇచ్చెడివాడను. నేను ఆయన కట్టడలన్నిటిని మీరినట్లుగా ప్రభువు నాకు చూపించెను. అందువలన నాకు సమాధానము లేకుండెను.

నేను ప్రభువు యొద్ద కూడ దొంగిలినట్లుగా చూపించెను. దశమ భాగములను, అర్పణలను దేవునికిచ్చుటకు నేనెన్నడు తలవంచలేదు. ఎంతో ధనమును సంపాదించి ప్రోగుచేసుకుని, అంతా నా స్వంతానికే వాడుకునేవాడిని. ఇది సమాజమునకు కూడ విరోధమైన గొప్ప పాపమై యుండినది. ఆ సమయములో నేను సహో.దానియేలుగారి యొద్దకు వెళ్ళితిని. వైద్యులు రోగులను చేతులు వేసి పరీక్షించినట్లుగా ఆయన నా తలపై చేతులుంచి “సహోదరుడా! నీలో చీకటి ఉన్నందున దేవుడు నీతో చెప్పుచున్న సంగతులను నీవు అర్థము చేసుకొనలేక పోవుచున్నావు” అని చెప్పారు. నేను బైబిలును చదువవలెనని ఆయన కోరెను. బైబిల్ పఠనమందు నేను నా సమయమును కుమ్మరించడం ప్రారంభించాను. ఆయన నా కొరకు ప్రార్థించుచుండినారు. కొంతకాలము తర్వాత దానియేలుగారు మరల నా కొరకు ప్రార్థించి “చీకటి నిన్ను విడిచిపోయింది. నీవు ఇప్పుడు చేయవలసిన దానిని ప్రభువు నీకు చూపించును” అని చెప్పారు.

నా పాపముల నిమిత్తము నేను పశ్చాత్తాపపడ్డాను. ఆదాయపు పన్ను అధికారి యొద్దకు వెళ్ళి తప్పుడు లెక్కల వలన దాచిపెట్టిన డబ్బును తిరిగి ఇచ్చివేశాను. అదే విధముగా ఆస్పత్రిలో దొంగిలించిన మందుల నిమిత్తము మూల్యమును చెల్లించాను. నేను చాల గర్విష్టుడను. గర్విష్టుడనైన నా త్రాగుబోతు జీవితమును, వ్యభిచార జీవితమును ప్రభువు నాకు చూపించాడు.

నా తల్లి యొద్ద నా పాపములను ఒప్పుకొంటిని. నా భార్యదగ్గర క్షమాపణ కోరితిని. నా హృదయ రహస్యములను దైవజనునికి చెప్పుకొంటిని, నా మనస్సాక్షిని సరిచేసుకొనే అన్ని విషయములలో ఆయన నన్ను నడిపించాడు. పిమ్మట నా ఇంటివారిలో కూడా ఆత్మీయ మెలకువ ఆరంభమై నా పిల్లలు కూడా పశ్చాత్తాపపడటం ప్రారంభించారు. గొప్ప సంతోషము నా హృదయమును నింపసాగింది. నేనెన్నడు అట్టి ఆనందమును అనుభవించలేదు.

ప్రతి దినము నేను బైబిల్‌లోని అనేక అధ్యాయములు చదువసాగాను. ప్రతిదినము వాక్యమునుండి అనేక వచనములను కంఠస్థము చేయవలెనని బలముగా కోరు

కొనేవాడిని. అయితే దేవుని బిడ్డలు నాతో “సహెూదరుడా! నీకును దేవునికిని మధ్య ఇంకను కొన్ని సంగతులు ఉన్నాయి” అని చెప్పినప్పుడు నేనా మాటలను అర్థము చేసుకోలేకపోయేవాడిని. నా ప్రస్తుత ఆత్మీయస్థితితో సంతృప్తిపడి, పూర్తిగా విడుదల పొందనటువంటి సగము నిండిన ప్రమాదకరమైన స్థితిలో వుంటిని. కొన్నిమార్లు ప్రభువు కొన్ని వాక్య వచనముల ద్వారా గద్దించుచున్నట్లుగా కనుగొన్నాను. కీర్తన 50.16 ద్వారా ఆయన నాతో మాట్లాడినాడు.

“భక్తిహీనులతో దేవుడు ఇట్లు సెలవిచ్చుచున్నాడు – నా కట్టడలను వివరించుటకు నీకేమి పని? నా నిబంధన నీ నోట వచించెదవేమి? నాలో ఇంకను నిజమైన దేవుని భయములేదని ఆయన నాకు చూపించెను.

లేవీయకాండము 19.30 ద్వారా ఆయన నా హృదయముతో మాట్లాడినారు. “నేను నియమించిన విశ్రాంతి దినములను మీరు ఆచరింపవలెను. నా పరిశుద్ధ స్థలమును మన్నింపవలెను.... నేను మీ దేవుడనైన యెహెూవాను”. మందిరములో నేను దేవుని భయమును నేర్చుకొనలేదు. చాలా గర్విష్టుడనై దేవుని సేవకులను గౌరవించేవాడిని కాను. ప్రభువు నాతో రోమా 2:4 నుండి మాట్లాడినారు. “దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నదని ఎరుగక, ఆయన అనుగ్రహైశ్వర్యమును, సహనమును, దీర్ఘ శాంతమును తృణీకరింతువా?” నేను సాధ్యమైనంతవరకు ప్రతి కూటమునకు హాజరవడం ప్రారంభించాను. అది నాకు కొంచెము తృప్తి కలిగించింది. కాని ప్రభువు నాతో కొలస్సీ 2:23 ద్వారా “అట్టివి స్వేచ్ఛారాధన విషయములోను, వినయ విషయములోను, దేహశిక్ష విషయములోను జ్ఞానరూపకమైనవిగా ఎంచబడుచున్నవేగాని శరీరేచ్ఛానిగ్రమ విషయములో ఏ మాత్రమును ఎన్నిక చేయదగినవి కావు.'' అని మాట్లాడెను. ''నీ వింకను లోబడుచున్నట్లుగా కనబడే స్వంత ఊహలతో కూడిన ఒక పై పై భక్తిరూపమును సాధనచేసి స్థాయిలోనే ఉన్నావు. గనుక నేను నిన్ను అంగీకరించలేదు” అని కూడా చెప్పినారు. విశ్చయముగా ఇంకా చాలా సంగతులు నాలో తప్పుగాను, వంకరగాను ఉన్నటువంటివి తిన్నగా చేయడబవలెనని ప్రభువు చూపించినారు.

దీనితో నేను ప్రభువు సన్నిధిలో ఆసక్తిగా నా హృదయమును సరిచేసుకోవడం ప్రారంభించాను. సహెూ॥ దానియేలుగారి యొద్దకు నేను వెళ్ళగా ఆయన ప్రార్థించి “నీకును దేవునికిని మధ్య ఇంకను కొన్ని సంగతులున్నాయి కనుక నీవు వెళ్ళి ప్రార్థించు, నేను కూడా నీ కొరకు ప్రార్థిస్తాను” అని చెప్పారు. ఆ సమయములో విద్యార్థుల

రిట్రీటు జరుగుచూ ఉండినది. కొందరు యౌవనస్థుల సాక్ష్యములు విని నేను లోతుగా సవాలు చేయబడ్డాను. కూటములలో ప్రసంగిస్తున్న దానియేలుగారు "నీవొక వైద్యుడవో లేక ఉపాధ్యాయుడవో కావచ్చును. అయితే నీకును, ఒక అన్యునికిని బేధమేమి?" అని ప్రశ్నించారు. ఆ ప్రశ్న నా హృదయములో లోతుగా నాటబడింది. నేను నా పాపముల నిమిత్తము పశ్చాత్తాపపడినానే గాని నా హృదయాంతరంగములో నేనింకా ఒక ఘోరపాపిననే గ్రహింపు నాకు కలుగలేదు. ఘోరవ్యాధి కలిగిన నా హృదయ దుష్టత్వము నాకు దు:ఖము కలిగించలేదు. నా కుటుంబమునకు నేనొక అడ్డుబండగా ఉంటిని. ఈ సంగతుల విషయమై నేను ఆలోచిస్తుండగా దానియేలు గారు తన ప్రసంగములో కొలస్సీ 2:10 ద్వారా "మరియు ఆయన యందు మీరును సంపూర్ణులైయున్నారు. ఆయన సమస్త ప్రధానులకును అధికారులకును శిరస్సైయున్నాడు" అని చెప్పుటద్వారా నాకొక నిరీక్షణను, మార్గమును చూపినారు.

ఆ దినముననే నేను ఇంటికి వెళ్ళి దేవుని సన్నిధిలో మోకరించాను. నా స్వీయ వ్యర్థత్వమును గూర్చిన లోతైన గ్రహింపు నన్ను పట్టుకొన్నది. దేవుని యెదుట ప్రార్థనలో నేను పూర్తిగా విరిగిపోయాను. నేను నరకశిక్షకు మాత్రమే తగిన దిక్కుమాలిన పాపినని గ్రహించుకున్నాను. నాకును ఆయనకును మధ్యనున్న ఆ గొప్ప గోడను చూపించమని ప్రభువును అడిగాను. ప్రభువు 2 కొరింథీ 6:14-18వ వచనములను నాకు చూపించారు. "మీరు అవిశ్వాసులతో జోడుగా నుండకుడి, నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు? క్రీస్తునకు బెలియాలితో ఏమి సంబంధము? అవిశ్వాసికి విశ్వాసితో పాలెక్కడిది? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక?మనము జీవముగల దేవుని ఆలయమైయున్నాము" అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు.

"నేను వారిలో నివసించి సంచరింతును. నేను వారి దేవుడనైయుందును. వారు నా ప్రజలైయుందురు. కావున మీరు వారి మధ్యనుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి; అపవిత్రమైన దానిని ముట్టకూడదని ప్రభువు చెప్పుచున్నాడు....."

నా జీవితముకొరకు నూతన మార్గములను ప్రభువుయొద్ద నుండి పొందడం ప్రారంభించాను. నా ప్రియుడైన హైందవ స్నేహితుడు నా క్రొత్త జీవితవిధానముతో సర్దుకోలేడని ఇకమీదట నేను ఒంటరిగానే నడవాలని గ్రహించాను. సముద్రానికి అభిముఖంగా నాకు, నా స్నేహితునికి కలిపి ఒక పెద్ద సౌకర్యవంతమైన భవనము ఉండేది. అయితే నేను దానిని విడిచిపెట్టాలని ప్రభువు చెప్పెను. ఒక చిన్న అద్దె

ఇంటిని ఆయన నాకు చూపించాడు. నేను నా స్నేహితునితో 'దేవుడు నన్ను వేరే విధమైన వైద్యసేవలో వాడుకొనగోరుచున్నాడు గనుక అతని నుండి నేను వేరై పోతున్నట్లుగా' చెప్పాను, ఎటువంటి విభేదములు లేకుండానే మేము విడిపోయాము.

మేము అద్దె ఇంటిలోనికి మారినప్పుడు నేను ప్రభువుతో "ప్రభువా! నీకును నాకును మధ్య ఇంకేమైనా ఉన్నట్లయితే వాటిని సరిచేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను" అని చెప్పాను. ఒక సాయంకాలము ప్రభువు నాతో జెకర్యా 34 ద్వారా మాట్లాడినారు. "దూత దగ్గర నిలిచియున్నవారిని పిలిచి ఇతని మైల బట్టలు తీసివేయుడని ఆజ్ఞాపించి – నేను నీ దోషమును పరిహరించి ప్రశస్థమైన వస్త్రములతో నిన్ను అలంకరించు చున్నాను" అని సెలవిచ్చెను.

గొప్ప సమాధానము నా హృదయములోనికి ప్రవాహములా వచ్చింది. ప్రభువు నాలో నివసించడం ప్రారంభించాడని నేను మొదటిసారిగా తెలుసుకున్నాను. ధనాపేక్ష, లోకేచ్ఛల యొక్క మూలాలు నాలోనుండి పెరికి వేయబడ్డాయి. ప్రభువును, ఆయన వాక్యమును ప్రేమించడము మరియు ఇతరులకు సమాధాన మార్గ విషయమై సహాయము చేయడము ఆరంభించాను. నా క్రొత్త పరిచర్య విషయమై ప్రభువు నాతో 1 దిన 28:10 ద్వారా మాట్లాడినారు. "పరిశుద్ధ స్థలముగా ఉండుటకు ఒక మందిరమును కట్టించుటకై యెహోవా నిన్ను కోరుకొనిన సంగతి మనస్సునకు తెచ్చుకొని ధైర్యము వహించి పని జరిగింపుము" ప్రభువు నాకెన్నో వాగ్దానముల నిచ్చినారు. నా యింటిలో ప్రతి ఒక్కరినీ ఆయన దర్శించినారు. క్రీస్తు ప్రభువు నా ఇంటికి, జీవితానికి కేంద్రమైపోయారు. దేవుడు నా కిచ్చిన పిలుపు ఎంత ఉన్నతమైనదో, ఎంత పవిత్రమైనదో అప్పటికి నేను గ్రహించుకున్నాను.

మా క్రొత్త అద్దె ఇంటి ఆవరణలో ఒక ఆస్పత్రి ప్రారంభించి దానికి "గుడ్‌న్యూస్ క్లినిక్" అని పేరు పెట్టాము. వచ్చుచూ ఉండే రోగులకు వైద్య సహాయముతోపాటు రక్షకుని యొక్క ప్రేమను గూర్చిన సువార్తను కూడా అందించబడాలనేది దాని ఉద్దేశ్యము. వైద్యము నిమిత్తము అనేకమంది రోగులు రావడం మొదలుపెట్టారు. ప్రతిరోజూ 150 నుండి 200 మంది మన సువార్త క్లినిక్‌కు వస్తారు. కొందరు కొంతమంది సహోదరీ, సహోదరులు నాకు క్లినిక్‌లో సహాయము చేయుచున్నారు. రోగులకు దేవుని వాక్యమును మేమందించుచున్నాము. వైద్య సహాయము వారు పొందుచున్న సమయములో ముందుగా రికార్డు చేయబడిన వర్తమానము కేసెట్లను వారు వినగల్గుచున్నారు. లోకరక్షకుడును ప్రభువైన యేసుక్రీస్తు యొక్క ప్రేమను, శక్తిని

గూర్చి మేము రోగులకు సాక్ష్యమిచ్చుచున్నాము. వారిని ఆదివారపు కూటములకు ఆహ్వానించుచున్నాము. మా బృందములోని సభ్యులు ఆస్పత్రిలోనే రోగులయొక్క హృదయములు కదిలించబడేటట్లుగా వారి విషయములో వారికి సహాయము చేస్తూ ఉంటారు. సహోదరులు దయ్యములు పట్టినవారి కోసం ప్రార్థించినప్పుడు అనేకులు జీవితకాల బాధలు, భయములనుండి విడిపింపబడినారు.

ప్రతి శని, ఆదివారములు హాలులో కూటములు జరుగును. దాదాపు 1000 మంది దేవుని వాక్యమును వినుటకు వస్తారు. వారములోని మిగతా సాయంకాలములు, మేము దగ్గరలోని గృహ సముదాయములకు, పేదల గుడిసెల కాలనీలకు వెళ్ళి దేవుని వాక్యమును అందిస్తాము. శలవు దినములలో ఇప్పటికీ సువార్త అందని గ్రామములను దర్శిస్తాము. ఇదివరకటివలె సాయంకాలములు విపరీతమైన వైద్య సంబంధమైన పనిలో మునిగిపోకుండా ఆత్మీయంగా విద్యార్థులకు, ఇతరులకు సహాయం చేయడం నేర్చుకున్నాను. చుట్టూ ఉన్న పేదలకు, అవసరతలలో ఉన్నవారికి మరింత సహాయం చేయడానికి ప్రభువు మమ్మల్ని బలపరిచారు. కొన్ని విరిగిపోయి ముక్కలైన కుటుంబములు కట్టబడగా, కొందరు దయ్యములు పట్టినవారు విడిపించబడిరి. మత్తుకు బానిసలైన ఎందరిలో ప్రభువు ముట్టుచుండగా వారు మార్పు నొందుచున్నారు. యౌవనుల మధ్య పరిచర్య అవసరత ఎంతో ఉన్నదని మేమనుకొనుచున్నాము. వారిలో అనేకులు ఇంకను ప్రభువు నొద్దకు పూర్ణ సమర్పణతో రావలసియున్నది. నా భార్య చదువులేనివారికి, వారి కుటుంబములకు తరగతులు నిర్వహించుచున్నది. సహవాసము యొక్క ప్రార్థనలకు నేనెంతో కృతజ్ఞుడను.

ఒకప్పుడు నేను ఆదివారములు డబ్బు సంపాదించడానికి బయటకు వెళ్ళేవాడిని గాని ఇప్పుడైతే ఇతరులకు ఆయన వాక్యమందించడానికి ప్రభువు నాకు సహాయము చేయుచున్నాడు. అనేకమంది నామకార్థ క్రైస్తవులు, అన్యులు మారుమనస్సు పొంది నూతన జీవితములను జీవించుచున్నారు.

*ప్రభువునకే మహిమ కల్గుగాక ఆమేన్.....*

ముగింపు

డాక్టరు జయసింగ్ గారు ఆయన మాటలలో సత్‌ప్రవర్తనతో వృత్తిపరంలో వైద్యునిగా ఆత్మీయతతో దైవదాసునిగా జీవించి LEF లో గొప్ప సేవ చేసి 20-7-2005లో ప్రభువును చేరారు.

*** ***

# క్రీస్తుకొరకు బహుగా ఫలించిన ఒక జీవితము

**– డా॥ జోబ్**

*దానియేలు 12:3 – నీతి మార్గము అనుసరించునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రము వలె నిరంతరము ప్రకాశించెదరు.*



టార్చర్డ్ ఫర్ క్రైస్ట్చే ఇటీవల ప్రచురించబడిన పుస్తకము. డా॥ జోబ్ను తోటి సువార్తికునిగాను, తండ్రిగాను వీరి కుటుంబమును ఎరిగిన వారి జ్ఞాపకముల నుండి చేయబడిన సంకలనము. దీనితో డా॥ జోబ్ గారి సందేశములో భాగముగా ఆయన చివరి టెలివిజన్ ఇంటర్వ్యూయు, గతములో ప్రచురించబడిన "టార్చర్డ్ ఫర్ క్రైస్ట్" పత్రికలో ఎంపిక చేయబడిన సంపాదకీయములు కూడా ఉన్నవి. ఈ పుస్తకము మైఖేల్ జోబ్ సెంటర్లో. 13వ అంతర్జాతీయ క్రైస్తవ హతసాక్షులు మరియు హింసింపబడుచున్న వారి స్నేహితుల సదస్సులో, 2013 జూలై 6న ఆవిష్కరింపబడెను.

# క్రైస్తవ జీవితములో సవాల్ యొక్క సంకల్పము

**– డా॥ మేరీ జోబ్**

ప్రేమ జీవితము; శాంతి జీవితము; ఆనంద జీవితము; యిచ్చు జీవితమును పోలిన జోబ్ జీవితమును కోరని వారెవరు? అయితే యేసే యోహాను 16:33లో సెలవిచ్చియున్నాడు – "లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాను" యేసే మార్గము, ఆయనే జీవితము, దేవుని వాక్యమును లోకమును ఏలాగు జయించగలమో బైబిలు తెలుపుతుంది. చికాగోలో రొమేనియా టెలివిజన్ నెట్వర్క్ను డా॥ పి.పి. జోబ్ ఇచ్చిన ఇంటర్వ్యూలో, ఇంటర్వ్యూ చేయు వ్యక్తి. అతనిని "నీ జీవితములో బాధపడిన విషయములేమైనా ఉన్నవా?" అని అడిగినపుడు, డా॥ జోబ్ ఇచ్చిన సమాధానము – "విచారములు లేవు – అదే నా జీవితమునకు సౌందర్యము. నేనెంతో ఘోరమైన సవాళ్ళను ఎదుర్కొంటిని. నా ఇద్దరు బిడ్డలను నేను కోల్పోతిని. నా పనికై నేను విమర్శింపబడ్డాను. అయినా నాకు విచారములు లేదు. లోకమంతటా శ్రమలను

అనుభవించిన ఎంతో గొప్ప చిత్రహింసలను నేను చూచితిని. దేవుని చిత్తము లేకుండా ఏమియు జరుగదని నేనెరుగుదును. ఆయన దేనిని జరుగనాజ్ఞాపించునో దాని వెనుక ఒక సంకల్పము ఉన్నది. ఒక విశ్వాసిగా నా కర్తవ్యము ఏమనగా దాని అత్యున్నత సంకల్పము చూచుటయే కానీ దేవునిపై అభాండము మోపుచూ ప్రతిచర్య చూపటము ఎంతమాత్రము కాదు. నాకు విచరములు లేవు ఏలననగా నా జీవితములో ఆయన తన ప్రణాళికను రూపము దాల్చిస్తున్నాడు".

ఆయన విడిపించును. జీవితములో ఇష్టము లేని స్తితులన్నిటిని అణచివేయుటకై దేవుడు మనకు విరోధముగా లేడు. మన చేతులను బట్టి నడిపించుటకు ఆయన అక్కడే ఉన్నాడు. అందుమూలముగా ప్రతి ఆటంకమును మనము ఆయన మహిమకై విజయధ్వనిగా మార్చుకొనగలము. ఒకప్పుడు డా॥ జోబ్ అమెరికా ప్రయాణములో, ఇల్లినొయిస్ యూనివర్శిటీలో బోధ చేయుటకై వెళ్ళుచుండగా, అతడు ఎయిర్‌పోర్ట్‌లో నిలిపివేయబడెను. అది 9/11 అమెరికాలో బాంబులు లేసిన సమయము పిదప కాలము, ఏసియా నుండి వచ్చిన వారందరినీ ఎంతో అనుమానాస్పదముగా పరీక్షించెడివారు. అతని పాస్‌పోర్టులో చాలా మిడిల్ తూర్పు మధ్య దేశాలైన సౌదీ అరేబియా, యెమెన్, బెహరన్‌ల ముద్రలు వేయబడియున్నవి. మైఖేల్ జోబ్ సెంటర్‌ను దర్శించిన ఒక స్నేహితుని నుండి వచ్చిన లెటరు కూడా అతనితో ఉన్నది. ఆ వ్యక్తి చిన్నబిడ్డలు ప్రతి ఉదయము మందిరములో పాడిన పాటలతో ఎంతో కదిలించబడి దానిని బట్టి ప్రతి ఉదయము సెంటర్‌లో పరలోకము దిగివచ్చింది అని వ్రాసాడు. అమెరికన్ పోలీస్ ఆఫీసర్, జోబ్ లగేజీని పరీక్షించిన వ్యక్తి ఈ లెటర్ చూచి, తీవ్రవాద చర్యలకు అదేదో కోడ్ అనుకున్నాడు. జోబ్ బట్టలు తీయించేసి నిర్భందించారు. తాను ఎంతగా వివరణ తెలుప ప్రయత్నించినా వారు వినలేదు. ఒక గంట ప్రశ్నోత్తరాలు సమయము పిదప, ఆఫీసర్ తన పై అధికారిని పిలుచుటకై వెళ్ళెను. పై అధికారి వచ్చేసరికి, జోబ్‌ను వెంటనే బట్టలు వేసుకొనుమని చెప్పగా జోబ్ ఆశ్చర్యపడ్డాడు. ఆపై క్షమించమని అడిగాడు. జోబ్ ఎదుర్కొన్న చిత్రహింస ఘడియలో దేవుడు కార్యము చేస్తున్నాడు. పై పోలీస్ అధికారి తనను హత్తుకొని, తాను యౌవనస్థునిగా నుండినపుడు, డల్లాస్ యూనివర్శిటీలో జోబ్ జరిగించిన కూడికలకు హాజరై, తన బోధన మూలముగా క్రీస్తును అంగీకరించినాడని తెలిపినాడు.

దేవుడు తనను ప్రత్యక్షపరచుకొనుటలో కనుపరిచిన గొప్ప విధానము అయిపోలేదు. పై అధికారి జోబ్‌ను తన గదిలోనికి తీసుకొని రాగా, జోబ్ అతనితో

"అయ్యా, మీ అధికారులకు నేను రెండు మాటలు చెప్పి, పరలోకము దిగి వచ్చెనని ఈ లెటర్‌లో ఉన్నదానిని వివరిస్తాను. మరియు ఆ సవాల్ వేళ ప్రభువు యొక్క నామమును మహిమపరచుటకు జోబ్‌కు గొప్ప అవకాశము దొరికినది".

సవాల్ యొక్క సంకల్పము ప్రభువు నిమిత్తమై ఎదుర్కోవాలి. హింస యొక్క సంకల్పము మనలను నిత్యజీవములోనికి విడిపించుటయే. తన విశ్వాసమును నూతన పరచుకొనుచూ, దేవుని అద్భుత సంకల్ప చిత్తమును గ్రహించునట్లు మనమంతా కలిసి నిలువబడి, ప్రార్థించుదాము. తద్వారా ప్రతి వ్యక్తియు ఆ బలమును పోగు చేసుకొనగలడు.

2012 ఆరంభము నుండియు ఫలములిచ్చు చెట్లను క్రమముగా సాగుచేయుట అనగా పపాయా, జామ, అరటి, కొబ్బరి చెట్లు వంటివి నాటబడినవి. వాటిలో కొన్ని అనగా పపాయా, అరటి వంటివి ఫలములిచ్చుట ప్రారంభించగా మిగిలినవి రానున్న సంవత్సరములలో పంటనిచ్చుట ప్రారంభిస్తాయి. కాలానుగుణ కూరగాయలు, ధాన్యము కూడా పండించబడుచున్నవి. ప్రస్తుతము ఆ భూమిలో కొంత భాగమునే మేము అభివృద్ధి చేస్తున్నాము. ఫారమ్‌లో కొన్ని ఆవులు, గొఱ్ఱెలు, కోళ్ళు కూడా ఉన్నవి. ఆవులు, గొఱ్ఱెలు ద్వారా అందించబడుచున్న పాలు అనాధాశ్రమములోని పిల్లలకు పంపబడుచున్నవి మరియు వాటి ద్వారా పెరుగు, జున్ను, వెన్న వంటివి ఉత్పాద మగుచున్నవి. కోళ్ళ నుండి వచ్చిన గ్రుడ్లు కూడా వీజీజ పిల్లల పోషణకై ఇవి సహకారముగా ఉన్నవి. చివరిగా వీరి పరిచర్య ఫలితాలలో చాలామంది మేలు పొందారు.

### గ్రెటా జీవితం, జోబ్ గారి పరిచర్య ఫలితాలు -1

నేను తూర్పు ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ నివాసిని. నా అసలు పేరు మోయి లున్ చింగ్. నేను 10వ తరగతి, మైఖేల్ జోబ్ హైయర్ సెకండరీ స్కూలులో చదువుచున్నాను, నేను కష్టపడి చదివి, సాధించిన స్త్రీని కావాలన్నది నా గురి.నేను ఏ ఉద్యోగమును ఎన్నుకుందునో నాకు తెలియదు, అయితే నేనేమి ఎన్నుకున్నా, దానికొరకు కష్టపడి పనిచేస్తానని నాకు తెలుసు. నేను ఆర్థికపరముగా వెనుకబడిన కుటుంబమునకు చెందిన దానను గనుక నేను మైఖేల్ జోబ్ సెంటర్‌కు వచ్చితిని. నాకు ఒక తమ్ముడు, ఒక చెల్లి ఉన్నారు. నా తల్లిదండ్రులిద్దరూ పని చేసేవారు గాన మాకు లోటు లేదు. మాకున్నదాంతో మేము సంతోషముగా ఉంటిమి. మేము నిద్రించే ముందు మా తల్లి

మాకు కథలు చెప్పేది, బలమైన క్రైస్తవ విలువలతో పెరుగవలెనని ఆమె ఎల్లప్పుడు మాకు సలహానిచ్చుచుండెడిది. మా తల్లి జీవనోపాధికై చాలా కష్టపడి పనిచేసెడిది, కొన్నిసార్లు ఆమె బాధతో ఉండేది, ఆమె బాధ ఏమిటో తాను మాతో చెప్పేది కాదు ఏలననగా మేము విచారముగా ఉండుట ఆమెకు నచ్చేది కాదు. నేను 9 సంవత్సరముల వయస్సులో, నా తమ్ముడు 7 సంవత్సరములు, నా చెల్లి 4 సంవత్సరముల వయస్సులో నున్నపుడు, మా తల్లికి మా మామ్మ–తాతలు రమ్మని ఆహ్వానిస్తున్నట్లు వారితో భోజనము చేసినట్లు కలలు వస్తున్నవని తెలిపింది.

విషయమేమిటంటే నేను జన్మించక ముందే వారు చనిపోయారు. ఈ కలను సుమారు ఒక వారము కంటె ఎక్కువ రోజులు ఆమె చూస్తూనే వచ్చింది. ఒక వారము పిదప, మా తల్లి తన అనుదిన పనికై వెళ్ళినది. మరొక వింతైన కలను చెప్పిన తరువాత వెళ్లినది. నా చెల్లి, ఆమె పై కేకలు వేసి, “అమ్మా త్వరగా వచ్చెయి. నువ్వు లేకపోతే నేనుండలేను”. అని చెప్పింది. ఆమె తిరిగి మాకు చేతులు ఊపి వెళ్ళినది. ఆదే ఆమెను సజీవముగా మేము చూచిన చివరిసారి. ఆ రాత్రంతా నేను నా తండ్రితో వేచియున్నాను. అయితే నా తల్లి ఇక తిరిగి రాలేదు. మరుసటి ఉదయానికి మేమెంతో విచారములో ఉన్నాము. ఆమెను వెదకుటకై చాలామంది వెళ్ళారు. 3 రోజుల తర్వాత ఆమె శవమును కనుగొన్నారు. నా జీవితము ఇక ఆగిపోయిందను అనుభూతి పొదాను. నా తల్లికి నిజానికి ఏమి జరిగినదో నాకు తెలియదు అయితే నా జీవితము ఇక ఎన్నడు అదే రీతిలో లేదు. మా ఇల్లు నాకు ఒక విచారమైన స్థలమైనది. మేము తరచు ఏడ్చుచుంటిమి. మా తండ్రి మేమంతా తినుటకై తగినంత ధనము సంపాదించుటకై శాయశక్తులా ప్రయాసపడెడివాడు అయినా అది సరిపోయెడిది కాదు. ఆయన మమ్ము‌ను నవ్వేలా చేయ ప్రయత్నించేవాడు కానీ జరిగేది కాదు. ఇంటి పనిలో, బయట పనిలో నేను సహాయము చేయ ప్రారంభించితిని. ఇంటి దగ్గర నివసించడము త్వరలోనే అసాధ్యమైనది. నా స్థితిని చూచి, మా పాస్టర్ నన్ను మైఖేల్ జోబ్ సెంటర్‌కు పంపమని సలమా ఇచ్చినారు. మాక డబ్బులు లేవు అయితే పాస్టర్ గారే నన్ను దయతో కోయంబత్తూర్‌కి తీసుకొని వచ్చారు.

నేను సెంటర్‌కు వచ్చినపుడు నేను చాలా దిగులుగా ఉండెడిదానను ఏలననగా నేను సంతోషముగా ఉండలేని వ్యక్తినని నేను నిశ్చయముగా ఎరుగుదును. అయితే ఒక రోజు కాలములోనే నేను చిరునవ్వు నవ్వటము ప్రారంభించాను. నేను అంకుల్ జోబ్‌ను కలుసుకొని, తన ఇద్దరు బిడ్డలను కోల్పోయినా మిగిలిన అనేక బిడ్డలతో

ఆయన ఆనందముగా ఉండుట చూచాను. నేను నా తల్లిదండ్రులిద్దరినీ కోల్పోతే అదే నా పరిస్థితి యగునేమో అనుకున్నాను. తాను ఆనందముగా ఉంటే నేను కూడా ఆనందముగా ఉండగలను. ఎంతోమంది పిల్లలతో ఉంటూ నన్ను ఆహ్వానించి, వారి కథలు నాకు చెప్పినాడు.

నా జీవితము మరొక్క సారి ప్రారంభించుటకు బలమును ఇచ్చినాడు. గతములో అయితే దేవా నీవు నాకు మరియొక తల్లిని ఇవ్వండి అని ప్రార్థించేదానను అందును బట్టి ఇతర పిల్లల వలె నేను ఆనందముగా ఉండగలను. ఇప్పుడు దేవుడు నాకు మరొక ఆవకాశము ఇచ్చినందులకై కృతజ్ఞత ప్రార్థన ప్రభువుకు తెలుపుచున్నాను. ఆయన మరలా తండ్రిని తీసుకొనిపోయినను అనగా డా॥ జోబ్‌ను తాను పరమునకు పిలిచినపుడు, నేనిప్పుడు బలముగా ఉన్నాను. ఆయన మార్గములలో నేను నమ్మకస్థురాలను, ఏ విధమైన కష్టములు నా మార్గములో వచ్చినను నేను ప్రభువు కొరకు నిలుచుటకై నేర్చుకొంటిని. ప్రభువు నా పట్ల అద్భుతమైన సంకల్పము కలిగియున్నాడని నేనెరుగుదును. మరియు నా సహాయకుడు, ఆత్మీయ తండ్రి డా॥ పి.పి.జోబ్ కోరినట్లుగా నేను ఒక "గొప్ప స్త్రీ"ని గావలెనని అభిలాషిస్తున్నాను. ప్రార్థించండి ఆమెన్.

## <u>దైవజనుడైన జోబ్ గారి పరిచర్య ఫలితాలు-2 -: సుజాత</u>

అభాగ్యులైనే ఎందరో బాల బాలికలకు ఆశ్రయాన్నిచ్చి తల్లి దండ్రులకు మించిన వసతులు ఆప్యాయత ప్రేమలనందించే జోబ్ గారి సంస్థకు చేర్చబడిన బాలికలలో సిక్కిమ్‌నకు చెందిన బాలిక పేరు సుజాత. 5వ సంవత్సరములో ఎల్.కేజీ లో చేరింది. తల్లి అదే సంస్థలో పని చేస్తుంది. గతములో చేదు అనుభవాల బాధలో ఎందరో భారతదేశంలో స్త్రీలు పొందు నిరాదరణకై గురయ్యిన కుటుంబంలో నలిగిపోయారు. పెద్ద పట్టణాలలో సామాన్యంగా ఎదుర్కొనే ఈ సాంఘిక దురాచారానికి గురైన వారు కొందరైతే పల్లెటూరి వారు పేద గొప్ప అంతస్తుల తేడాలు కులములో అగ్రజాతి వారు నిమ్నజాతి వారిని చిన్న చూపు చూచుట పరిపాటి. వీటి వల్ల గాయపడిన మానసిక గాయాలచే బాధింపబడేవారు చాలా మంది వుంటారు.

సుజాత తల్లి ఆ బిడ్డను గర్భములో మోసే రోజుల్లోనె తండ్రి మరణించాడు. తండ్రి రూపు దూరమై ప్రేమ కరువైన దీనస్థితిలో సుజాత బాధపడేది. యవ్వనంలో భర్తలేని విధవగా సుజాత తల్లి చాల అవమానాల నెదుర్కొన్నది. అత్తగారు తీవ్రంగా

బాధించేది. హిందూ సమాజంలో ఎదుర్కొనే నిరాదరణ వల్ల సుజాత ఆమె తల్లి చాల దయలేని హీన పరిస్థితుల ననుభవిస్తూ దు:ఖంతో కాలము గడిపేవారు. సుజాత తండ్రి చాలా మంచి వాడనియు, చాల జాగ్రత్తగా సుజాత అమ్మను సంరక్షించేవాడు. తల్లి చెప్పిన వివరాలను బట్టి తెలుసుకున్నది.

అందరివలె తల్లి దండ్రి బంధువుల ప్రేమ నాకు కరువైన కుటుంబ జీవితము యిదేనా అని తలంచేది. దీనికి తోడు పేదరికము వల్ల తల్లి కూలిపనులు చేస్తూ సుజాతకు పసితనంలో తల్లి పాలు కూడా యిచ్చే అదృష్టము కోల్పోయింది. సుజాత అమ్మమ్మను తోబుట్టువులు పోషించాలంటే ఆమె భర్త లేనందున శ్రమతో డబ్బు తెచ్చుకోవలసి వచ్చింది. సరిపడినంత భోజనము బిడ్డలకు అందించే ధన్యత లేనందున నీర్సముతో దేవుని చేరి మోకరించి కన్నీటితో ప్రభుని ప్రార్థించేది. వారంతా క్రమంగా చర్చి ఆరాధనలలో పాల్గొనేవారు. పాస్టరు గారు సుజాత తల్లి దైవభక్తిని గమనించేవాడు. మంచి కాపరిగా అతి శ్రద్ధ కనపర్చి ప్రార్థించేవాడు. ఒకసారి సంఘవేడుకలు ప్రత్యేక ప్రార్థనా సమావేశాలలో విచ్చేసిన అతిథి పాస్టరు గారి ద్వారా మికాయేలు జోబ్ సెంటరు పరిచర్యలు గూర్చి వివరణ తెలిసుకున్నారు. ప్రభు దయ వీరిపై ఆవరించాలని వారంతా ప్రార్థించి సుజాత తల్లి కష్టాలలో ఆదుకోవాలని ప్రయత్నించారు. సుజాత సంరక్షణ ఆ సంస్థలో తీసుకొనగలమని చదువు చెప్పించి, భోజన వసతిని అందించాలని వారు నిశ్చయించిన పేపరు పోస్టు ద్వారా సుజాతకు లభ్యమయింది. సుజాత స్వీయానుభవాన్ని తన స్వకీయులకు చర్చి సభ్యులకు తెల్పింది. ప్రభువు మా యెడల చాలా దయ చూపినందున నేను చేరిన క్రొత్త సంస్థలో చాలా ఆనందంగా శాంతి యుతంగా జీవిస్తున్నాను. ఎన్నడూ మూడు పూటలా భోజనము తినలేని పేద వారిగా నున్న మేము,నేడు మంచి భోజనము మూడు సార్లు పొందగల్గు చున్నాము. భిక్షమెత్తుకొని జీవించుటకు బదులుగా, యింటినుండి తరిమి వేయ బడతామన్న తీవ్ర భయాలనుండి సంపూర్ణ విడుదల లభించింది. మా కొరకు ప్రార్థించి సహాయ పడిన ప్రతి వారికి ప్రత్యేకంగా జోబ్‌గారి సంస్థకు నా నిండు కృతజ్ఞతలు. అన్నిటికన్నా మిన్నగ నా యేసయ్య నాకు అమ్మకు ఆశ్రయమిచ్చి ఆదరించారు. ఆయనకే స్తుతి మహిమ. ఆమెన్.

*** ***

**జోబ్ గారి పరిచర్య ఫలితాలు -3 -:అంజలి**

## ప్రభువు నన్ను పచ్చికగల చోట్లకు నడిపించుచున్నాడు

నా పేరు అంజలి జోబ్. మైఖేల్ జోబ్ సెంటరుకు నేను రాకమునుపు నన్ను అంజలి షెర్వా అనెడివారు. నేను పుట్టుకతోనే క్రైస్తవురాలను, వెస్ట్ బెంగాల్ రాష్ట్రవాసిని. నేను గడచిన సంవత్సరము వీజీజ కి వచ్చినపుడు నాకు 12 సంవత్సరములు నేను 6వ తరగతి చదువుచున్నాను.

నా తండ్రి చనిపోయినపుడు నేను చాలా చిన్నదానను. మేము చాలా బీదవారము, నా తండ్రి ఒక్కడే సంపాదించు వ్యక్తి కావున అతని మరణము మమ్మునెంతో కృంగజేసింది. నా తల్లి కొంతమంది ఇండ్లలో యింటి పని చేసేది, అయినను, ఆ ధనము మా కనీస అవసరతలకు కూడా సరిపోయేది కాదు. సరియైన ఆహారము లేనందునను మరియు కష్టపడి పనిచేయుట వలనను నా తల్లి ఆరోగ్యము కూడా నెమ్మదిగా క్షీణించింది. మాకున్న బంధువులు కూడా మావలె పేదవారు గనుక వారు కూడా ఏమి సహాయము చేయలేకపోయిరి. ఇతరుల పిల్లల జన్మదినోత్సవము లేదా మిగిలిన వేడుకలలో కొన్నిసార్లు కొంత సహాయము క్రైస్తవ సమాజము నుండి మాకు దొరికెడిది. నా జీవితములో రెండు విషయములు ఎల్లప్పుడు అనుసరించి సాగిపోవలెనని నా తల్లి నాకు చెప్పుచూ ఉండేది. నేను ఫీజు కట్టలేని పరిస్థితిలో స్కూలు మానివేసినపుడు మా పొరుగు వ్యక్తి నాకు పాఠములు నేర్పించేది. మా చర్చికి ఒక రోజు క్రొత్త పాస్టరు గారు వచ్చారు. మా పరిస్థితిని విన్న తర్వాత, నన్ను వీజీజ కి పంపించమని నా తల్లికి ఆయన సలహా యిచ్చాడు. నన్ను పంపుటకై ఆమె ఏడ్చినను దేవుడు నాకు ఈ అవకాశమిచ్చుటలో దేవుడు తప ప్రార్థనలకు జవాబిచ్చినాడని చెప్పింది.

దేవుని కృపచేత నేను వీజీజ కి క్షేమముగా చేరితిని. ఈ సెంటరును నేనెంతో ప్రేమిస్తున్నాను. నా తోటి సహోదరీలు ఎంతో సహకరిస్తారు. నా కుటుంబముగా ఉంది. మేము కలసి ఆడుతాము, నేర్చుకొంటాము. పాటలు పాడుతాము, ప్రార్థిస్తాము, ఆదరణకై మా జీవిత కథలను పంచుకొంటాము. మంచి ఆహారము, శుభ్రమైన వస్త్రములు నాకు దొరుకుచున్నవి. మరి విశేషముగా, నా తల్లి నాకు ఎల్లప్పుడు అను సరించాలని చెప్పిన రెండు విషయములు నాకు దొరికినవి. ఆత్మీయ ఎదుగుదల మరియు విద్య నేను కష్టపడి చదివి, చదువులో మంచి మార్కులు తెచ్చుకోవలెనని నా గురి. నేను ప్రభువైన యేసును ప్రేమిస్తున్నాను. ఆయన నా చేయి పట్టుకొని “పచ్చికగల

చోట్లకు నడిపిస్తున్నాడని” నా భావన. డా॥ జోబ్ చెప్పుచుండేటట్లుగా వీజీజ లో ఉన్న ప్రతీ విద్యార్థిని ఒక గొప్ప స్త్రీగా ఎదగాలి. ఆయన మాకిచ్చిన శ్రేష్టమైన సందేశమిది అని నేనెరుగుదును, అంకుల్ జోబ్‌ను, మదర్ ఆంటీ జోబ్‌ను నన్ను బట్టి గర్వించునట్లుగా చేయుచున్న నిరీక్షణ నాకు ఉంది. దయతో నా కొరకు మా చక్కని యింటి కొరకు, మా టీచర్స్ కొరకు, మాకు సహాయ సహకారములను అందించుచున్న వారి కొరకు ప్రార్థించండి. ప్రభునకే వందనాలు ఆమెన్.

## పాస్టరు. సామ్యూల్ లేంబ్ గారి జీవిత వివరాలు

*మత్తయి 5:11 – సత్యమునకై చిత్రహింస పొందిన నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీ మీద అబద్ధముగా చెడుమాటలు పలుకుదురు అట్టి వారు ధన్యులు.*



చైనాలో బహుగా పేరొందిన క్రైస్తవ నాయకులలో ఒకరైన పాస్టరు సామ్యూల్ నేంబ్, ఆగష్టు 3న గువాంగ్సులో మరణించెను. అతని వయస్సు 88. పాస్టరు లేంబ్ కీ॥శే॥ డా॥పి.పి. జోబ్‌తో కలిసి చైనా ప్రజలకు పరిచర్య నందించెను.

పాస్టరు సామ్యూల్ లేంబ్ అసలు పేరు లిన్ క్వింజావొ. అతడు 1924లో చైనాలో క్రైసత్వ కుటుంబములో పుట్టెను. అతని తండ్రి ఒక చిన్న బాప్టిస్టు చర్చి కాపరిగా ఉన్నాడు. కావున లేంబ్ క్రైస్తవుడిగా పెరిగెను. తాను 19వ ఏట మొదటి ప్రసంగము చేసెను.

పాస్టరు. లేంబ్, క్రీస్తు కొరకు గొప్ప యోధుడై, తన జీవిత కాలములో తరచు ఊచలో వెనుక ఉండెను. అతడు మొదటిగా 1955లో మావొచైనా హింసలలో అరెస్టు చేయబడి, 2 సంవత్సరములు జైలులో గడిపెను. అతడు ప్రభుత్వముచే టార్గెట్ చేయబడినవాడు. ఏలననగా తన చట్టరహిత గృహసంఘమును గుర్తించబడిన మూడు సంఘములతో కలుపుటకు తిరస్కరించినందున, రాష్ట్ర విధాన చర్చితో కలుపలేదు. చైనా అధికారులు రెండవ సారి అతనికి జైలు శిక్షను 1958లో విధించగా అతడు 20 సంవత్సరములు వెట్టి చాకిరి దండులో గడిపెను. అతనికి ఐదు నెలలో రిమాండు ఇవ్వబడినపుడే తన భార్యతో తాను గడిపిన చివరి సమయము; ఆమె 1977లో మరణించింది. లేంబ్ శిక్షాకాలము పూర్తయ్యే ఒక సంవత్సరమునకు ముందు యిది జరిగింది.

అతడు విడుదలైన తర్వాత, తిరిగి తాను పాస్టరు బాధ్యతను చేపట్టినాడు. ఈ సమయములో చైనా సంఘపు అమిత పురోగాభివృద్ధిని తాను చూడగలిగినాడు. 1979లో తన గృహ సంఘమును 35 డామా జాన్, గువాంగ్సులో ప్రారంభించినాడు. చిన్నగానున్న విశ్వాసుల మంద సముద్రమంతగా పెరుగగా, అదే పట్టణములో పెద్ద బిల్డింగులోనికి తన సంఘమును మార్చవలసి వచ్చింది. నేడు అతని పట్టణపు గృహ సంఘము ఇంకా నమోదు చేయలేదు. అయినను అధికారులు సహనము కలిగియున్నారు. అదే కాలములో చైనాలోని కోట్లాడిమంది విశ్వాసులకు తాను మాదిరియైనాడు. అతని స్థిరబద్ధ పరిష్కారము మరియు తీర్మానములు చైనాకు అవలనున్న కోట్లాదిమంది క్రైస్తవులకు ప్రేరణయైనవి. యితనిని గూర్చి ఒక పుస్తకము అమెరికాలో ప్రచురించబడినది. లేంబ్ యొక్క వేదాంతము ప్రభుత్వమును, తన చర్చికి హాజరైనవారిని, చైనాకు ఆవల మరియు చైనాలో వున్న వారందరికి సవాల్‌గా నిలిచినది. ఒకవేళ నాయకులు దేవునికి విరోధముగా చట్టాలు నిర్బంధనలు తెస్తే మినహా లేనియెడల క్రైస్తవులు ప్రభుత్వమునకు విధేయులుగా ఉండాలని తాను ఉపదేశించినాడు. “మనుష్య చట్టములకంటే దేవుని చట్టములెంతో ప్రాముఖ్యమైనవి”. అని తాను చెప్తుండేవాడు. లేంబ్ ప్రసంగములలో శ్రమలు ఎంతగానో ప్రస్తావించబడుచుండెడివి. “ఎక్కువ శ్రమలు, ఎక్కువ అభివృద్ధి” అని తిరిగి తిరిగి చెప్పుచుండేవాడు. ఈ వాక్యము కేవలము ‘విశ్వాసుల సంఖ్యకు వర్తించినది మాత్రమే గాక ఆత్మీయ అభివృద్ధికిని దోహదకరము.

చైనా చర్చిలో ఇతని మరణము ఒక ఖాళీ ఉంచింది. మిగిలిన పేరుగాంచిన వాంగ్ మిండావొ, అలెన్ యువాన్ వంటి వారితో కలసి ప్రపంచ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో పెరిగిన సంఘపు అభివృద్ధికి యితడును ప్రత్యేకమై ఉన్నాడు.

నీతిమంతులను జ్ఞాపకము చేసికొనుట ఆశీర్వాదకరము.

*** ***

# శ్రమలో ఆదరించి విలువైన నా క్రీస్తు సాక్షి జీవితాన్నిచ్చారు

**- విజయ సాగర్** (కొప్పాక విశాఖజిల్లో)

1 తిమోతి 4: - "నీ యవ్వనమును బట్టి ఎవడును నిన్ను తృణీకరింప నీయకుము"



ప్రభువైన యేసుక్రీస్తు ప్రశస్త నామములో మీ కందరికీ వందనాలు నా పేరు బి. విజయసాగర్. నేను 1988వ సంవత్సరము 1వ నెల 19వ తారీఖున రాధరాజా గార్ల పేరుగల తల్లి దండ్రులకు జన్మించాను. నా స్వస్థలము కొప్పాక గ్రామము అనకాపల్లి మండలము. విశాఖ పట్నం జిల్లా. ఆంధ్రప్రదేశ్. చాలా హిందూ భక్తిలో నుండి పూజలు పుణ్యకార్యాలు చేసే వాడను. తల్లిదండ్రుల పూజా భావాన్ని నాలో నుండేవి. ప్రభువు చిత్తము నా పట్ల ప్రత్యే సేవ చేయు ప్రణాళికతో నున్నందున నేను 17వ సంవత్సరములో నుండగా క్రీస్తు విశ్వాసి కృపమ్మ గారు నాకు క్రీస్తు అనగా ఎవరు? ఆయన ఎందుకీలోకానికి విచ్చేసారు.

ఆయన బోధనల సారాంశము, క్రీస్తు సిలువ మరణ త్యాగము, తిరిగి మృత్యుంజయుడై లేచుట యివన్నీ వివరంగా బోధించారు. నేను అప్పటిలో కొన్ని సమస్యల వల్ల చాలా బాధలో నున్నాను. ఆమె బోధనలను నమ్మలేక ఆమెతో వాదించి యిల్లు చేరాను. ఆ రాత్రి నిద్రపట్టలేదు. చాలా కలవరము కల్గింది. నేను శ్రద్ధతో పూజించి సేవించిన దేవుళ్ళెవరూ నాకు సహాయ పడలేదు. అందరూ అర్థవంతమైన పాటలు ఉజ్జీవంతో పాడుట విన్నాను. స్తోత్రం చెల్లింతుము యేసు నాద మేలులు తలచి స్తోత్రం చెల్లింతుము. గాడాంధకారములో కన్నీటి లోయలలో కృషించి పోనీయక, కృపలతో బలపరచితివి యీ అర్థము నా కొరకేనని భావించగా నాలో కరెంటు షాకు తగిలిన భావాలు కల్గాయి. నా నోటిలో నుండి అస్పష్టమైన మాటలు భాష రూపంలో వెలువడ్డాయి. పరిశుద్ధాత్మ సన్నిధి నన్ను ఆవరించింది.

దేవుని పరిశుద్ధాత్మ నాకు వివేకాన్ని కల్గించిన స్పర్శ తెలిసింది. అసహనముతో వారాలు, నెలలు గడిచిపోయాలి. నాలో నిరాశ చోటు చేసుకుంది. జీవితం పట్ల ఆసక్తి నశించిగా మరణించాలనే కోరుకున్నాను. ఎందుకో కృపమ్మ గారి మాటలు నాకు జ్ఞాపకమునకు వచ్చాయి. వెంటనే ఆ మాటల్ని ధ్యానిస్తూ నిద్రపోయాను. నిద్ర కాక మెళకువగా నున్న సమయములో ఒక దివ్యమైన అనుభవాన్ని ఉదుర్కొన్నాను.

నాకు మరలా బ్రతకాలనే ఆశ కల్గింది. ఆ తర్వాత క్రైస్తవులు ఆరాధించే ప్రార్థనా మందిరానికి వెళ్ళాను. క్రీస్తును ద్యానించిన వెంటనే నాలో శాంతి నెమ్మది కల్గింది కదా! అని ఆనందించాను. నా బలహీనతలు, నిర్లక్షము, అపనమ్మకము, చిరాకు, అసహనము గూర్చి పశ్చాత్తాప పడి క్రీస్తు రక్తం ద్వారా రక్షింపబడి రక్షణానుభవాన్ని పొందాను. నాలో వింతైన ఆనందం శాంతి నిలిచాయి. నమ్మి బాప్తీస్మము పొందిన వాడు రక్షింపబడు ననే వాక్యము నాలో చలనము కల్గించింది. క్రమముగా యుద్ధోపకరణాలైన ప్రార్థనా, వాక్యము కన్నీరు పరిశుద్ధాత్మలను వాడి క్రీస్తు బిడ్డగా నిలిచి క్రమముగా ఆరాధనలలో పాల్గొని మంచి వ్యక్తిగా మారిపోయాను. బాప్తీస్మ అనుబంధం ద్వారా సంఘ సభ్యుడనయ్యాను. నా విశ్వాసము గూర్చి తెలిసుకున్న స్వకీయులు క్రొత్త మతం స్వీకరించానని నన్ను దూరం చేసారు. నేను వారందరికీ దూరంగా వెళ్ళి క్రీస్తును గూర్చి మరెక్కువగా తెలిసికొని ఆయన సేవ చేయాలని నిశ్చయించుకొని కాకినాడలో గల చర్చ్ ఆఫ్ గాడ్ ఇన్ ఇండియా (Church of God in india) లో వేదాంత కాలేజీలో చేరాను. నా పట్ల దేవుని పిలుపును గ్రహించాను. యేసయ్య స్వయంగా మెల్లని స్వరంలో ఎన్నో బోధించారు. ఆయన దివ్య దర్శనమును పొందాను. ఆయన సనిధిలో సేవకొనసాగిస్తున్నాను. నా కొరకు ప్రార్థించండి ఆమెన్

*** ***

# దారితప్పిన రాబర్టు ఏసన్ రక్షకుని నమ్మాడు

**– జీవిత సంగ్రహము**

1 తిమోతి 6:6 – "సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్పలాభసాధనమై యున్నది"



రాబర్ట్ ఏసన్ 1840 సంవత్సరము నాటికి యవ్వనునిగా ఎన్నో దురభ్యాసాలతో వ్యర్థజీవితాన్ని గడిపేవాడు. నిర్భయంతో ఈతలో ప్రావీణ్యత గలవాడు. దేహదారుఢ్యం గలవాడు. అతనికి స్నేహితులంతా జలశునకమని పేరు పెట్టారు. త్రాగుబోతుల సహవాసంలో ఉండేవాడు. అతని 14 సంవత్సరాల వయస్సులో చాల వృత్తి విద్యలు మారాడు. ఒక వ్యాపారి వద్ద తర్ఫీదునకు చేరాడు. అది వదలి తండ్రితో తాపీపని చేసాడు. త్రాగుడు గొడవల వల్ల జైలుపాలయి

3 నెలలు శ్రమపడ్డాడు. ఆ తర్వాత పశ్చాత్తాప పడి తిరిగి తన జీవితాన్ని మార్చుకుంటానన్నాడు. తండ్రి అతని మాటలు నమ్మి అమెరికా వెళ్ళుటకు డబ్బులిచ్చాడు. ప్రయాణంలో ఓడ ప్రమాదంలో దేవుడే తప్పించగా తిరిగి పాప జీవిత మారంభించాడు. తమాషా చేయుటకు రైలు పట్టాలపై పరుండగా మరలా దేవుడే రక్షించాడు. డబ్బులన్నీ ఖర్చు చేసాడు. తప్పిపోయిన కుమారునివలె పందులు మేపాడు. సరియైన ఉద్యోగం దొరకనందున బ్రిటీషు సైన్యంలో చేరాడు. అక్కడ నుండి లండను పారిపోయాడు. బట్టలు చిరిగిపోయాయి, బూట్లు సరిలేవు చివరకు నావికా దళం చేరాడు. నిబ్రాల్లర్ ప్రాంతంలో తనతో పని చేసిన వారిని చూచాడు. భయం చేరింది. తన తండ్రికి ఉత్తరం వ్రాయగా తండ్రి క్షమించి ఆహ్వానించగా డండీ చేరాడు. చెడు వ్యసనాలు మానాలని ప్రయత్నించి విఫలుడయ్యాడు. 1860లో ఆ ప్రాంతంలో జరిగే సువార్త కూటాలకు వెళ్ళాడు. ఏమీ మార్పురాలేదు. ఆ గంభీర సందేశం భారభరిత హృదయానికి శాంతినివ్వలేదు. అర్ధరాత్రి రాబర్ట్ పాస్టరు ఇంటి తలుపు బాదాడు. ఆయన భయపడ్డాడు. కానీ రాబర్టు భయపడ సాగాడు.

అపొ 16:30 – “రక్షణ పొందాలంటే నేనేమి చెయ్యాలి” యీ ప్రశ్న పౌలుతో చెరసాల యజమాని చెప్పాడు. యీ పర్యాయము రాబర్టుకు పాస్టరు గారు రక్షణ మార్గాన్ని తెల్పారు. యింకనూ నిరాశ పూర్తిగా పోలేదు. నేరుగా కొండ ప్రాంతము “లా” పేరున ఉండగా ఆ కొండవలె నా పాపం పెరిగింది కదా! అనే పశ్చాత్తాపం ఆరంభమయింది. దేవుని ఉగ్రత పొగమంచువలె అతని కళ్ళకు గ్రుడ్డితనం కల్గించింది. చివరకు యిల్లు చేరాడు. అటక ఎక్కి పడుకొని కృప కొరకు దేవునికి మొఱ్ఱపెట్టాడు. కనీసము రోజంతా అక్కడే ఉండగా ఊరికి వెలుగు వచ్చింది. హృదయంలో చీకటి పోలేదు. స్వకీయులంతా యింట్లోకి రమ్మని పలిచినను రాలేదు గానీ 3 రోజులు అటక మీదనె నిద్రాహారాలు మాని గడిపాడు. “నీపాపాలు క్షమించ బడ్డాయనే” మాట వస్తుందని చాల ఆశించి నిరాశ పొందుచున్న సమయంలో యిద్దరు విశ్వాసులు యిల్లు చేరారు. మంచి మాటలు తెల్పారు. దేవుడు వాక్యరూపంలో కూడా మాట్లాడగలరు. “ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము. అప్పుడు నీవు రక్షింపబడుదువు. నా యొద్దకు వచ్చువారినెంతమాత్రము త్రోసివేయనని యేసు చెప్పుచున్నారు గ్రహించుకో అన్నాడు.

సరిగ్గా పాపాలు క్షమించ బడ్డాయనే మాట విన్పించే వచ్చే నిర్భయము సరిగ్గా వాక్యాన్ని నమ్మగా లభించింది. ప్రశాంతతతో రక్షణ స్థిరతతో చెప్ప శక్యము కాని

శాంతితో ప్రభువును స్వీకరించాడు. అతనిలో మార్పును త్రాగుబోతు స్నేహితులు గుర్తించారు. ముఖంలో రక్షణానందం ప్రకాశించింది. రక్షణ పొందిన వెంటనే నశించే ఆత్మల వల్ల భారం కల్గింది. తన స్నేహితులను వాక్య ధ్యానానికి ప్రార్థనకు ప్రోత్సహించాడు. వ్యాధిగ్రస్తులను దర్శించేవారు. పేదవారి గృహాలలో ప్రార్థనా సమావేశాలు ఏర్పాటు చేసేవారు. వారి ప్రాంతమైన డండీలో ఎక్కడ చూచినా రాబర్ట్ కన్పించేవాడు. పగలు కష్టించి తాపీమేస్త్రిగా పనిచేసేవాడు. సాయంత్ర సమయాలు వీధి మూలలో ప్రసంగం చేసేవాడు. పరిసర ప్రాంతాలలో వాక్యాన్ని ప్రకటించుటలో ఆసక్తి చూపేవాడు. కొన్నిసార్లు పని చేయక సేవలో ఉంటు ఉన్న తక్కువ సొమ్ముతో జీవించి సువార్తకు ఆసక్తి చూపేవాడు. చాలా హేళనలను భరించేవాడు. గ్రామాలకు నడిచి వెళ్ళి కొన్నిసార్లు పరిగెత్తేవాడు. రాబర్టు హృదయ మంతటిలో పాటపాడగా జనాలు గుంపులుగా చేరేవారు. తండ్రిని ఆనుకున్న చిన్న బిడ్డవలె భక్తితో ప్రార్థించేవాడు. "ఓ తండ్రీ నీ ఆశీర్వాదం కోరడానికి పేదపాపులకు నీ రక్షణ సువార్త ప్రకటించడానికి చేరాము. నిత్యత్వం కోసం మాట్లాడడానికి వినుటకు సహాయము చేయడానికి నీ పరిశుద్ధాత్మను పంపండి మా హృదయాలను నీ ప్రేమతో నింపి మేము సంతోషించునట్లు చేయండి. మా ఆత్మలను బలపర్చండి. చలిలో నున్న వారికి నీ అగ్నితో వేడిమి కల్గించండి. నీ ప్రేమ గ్రహించడానికి వేడిమి కల్గిస్తుంది. ఈ సైతాను శక్తులకు అధికారం లేక ఆటంకపర్చనీయరాదు. సైతాను బారినుండి ఆరాత్రి విడిపించి కూటమును దీవించండి. యేసునామమున అడుగుచున్నాము. ఆమెన్.

దేవుని సమాధానము గొప్ప అనుభవం. ఆ సమాధానం నీకుంటే దేవుడు నీ స్నేహితుడు. దేవునితో సమాధానం మధురమైనది. చెరసాలలో పాటలు పాడు ఆనందాన్నిస్తుంది. హత సాక్షులు ధైర్యంగా పెండ్లికి వెళుతుననట్లు మరణాన్ని ఎదుర్కోగలరు. జలములలో అగ్నిలో దాటి వెళ్ళారు. మరణ సమయం అతి మెత్తని క్షేమకరమైన దిండులాంటిది ఆయన భుజంపై పడుకొని మరణిస్తే ఆయన హస్తాలలో సమస్త జ్ఞానమునకు మించిన సమాధానం పొందగలవు. రాబర్టు ఉనికి చాలా యిష్టంగా ఆనందించేవారు.

రాబర్టు 1862లో వివాహం చేసుకొన్నాడు. భార్య బాగా ప్రేమించేది. టోపీ కొనాలని భార్య కోరగా మంచి హృదయం కావాలని మంచి టోపీ కాదు. లోక విషయాలు వద్దు దేవుని కృప కావాలి. డబ్బు సంపాదన కన్నా ఆత్మల సంపాదన అవసరముని భావించేవాడు. ఒక కోటు కావాలి చాల పాతది అయిందని భార్య

కోనాలని ఆశిస్తే ప్రభువుతో చెపుదామన్నాడు. నిజంగా ప్రార్థించాడు. తెలియని వ్యక్తి నుండి మరుసటి రోజు కోటుకు కావలసిన సొమ్ము లభించింది.

అది 1867 జూలై 24వ తేదీ ఒంటరిగా ప్రార్థించు సమయంలో రక్షకుని సన్నిధి అనుభవించాడు. పరలోకం చేరానా? అని ఆశ్చర్య పడ్డాడు. ఆ సమయంలో నీటిలో తెప్పలో ఒక్కడే తేలుతూ ఉన్నప్పుడే యా భావం కల్గింది. తనను సమీపించిన వారితో "దేవుడు నీటి వద్ద నున్న నా దగ్గరకు వచ్చాడు నేను పరలోకం చేరానని నమ్మాను. నిజమైతే ఆశ్చర్యం వద్దు" అన్నాడు. ఆదివారం ఆరాధన సమయంలో ప్రభుని చేరగలనని ధైర్యంతో తెల్పాడు. వచ్చే ఆదివారం నేను లేకపోవచ్చు పరలోకం చేరవచ్చు నని ప్రవచనాత్మకంగా తెల్పాడు. ఆ తర్వాత బుధవారం ఉదయాన్నే చాలాసేపు ప్రార్థించి తన గేటుమీద "మరణం" అని చాక్‌పీస్‌తో వ్రాసాడు. ఆ తర్వాత వంగి నిత్యత్వం అని నేలపై వ్రాసి రేవులో పనికి వెళ్ళిపోయాడు. ఆరోజు పని సమయంలో 11 సంవత్సరాల బాలుని ఆర్తనాదం విన్పించింది. బాలుని రక్షించుటకు నీటిలోకి దూకాడు. గజ ఈతగాడే గాని కుర్రవాడిని ఒడ్డుకు చేర్చునని తలంచాడు. రాబర్టు రాలేదు. బలమైన అలలు లేచాయి. అతని బలము చాలలేదు. రెండు పడవలలో రక్షించాలని వెళ్ళారు. రాబర్టు కుర్రవానిని రక్షించి రాబర్టు నీటిలోపలకు వెళ్ళిపోయాడు. ప్రభువు సన్నిధి చేరాడు. ఆ ఊరివారంతా బ్రతికినపుడు అతని సేవా భారాన్ని గ్రహించలేదు గానీ మరణించాక చాలా దు:ఖపడ్డారు. రెండు రోజులు అవిరామంగా ప్రజలు యింటికి చేరి ఆదరించారు. జ్ఞాపకార్థ కూడిక సమయంలో రాబర్టు చాక్‌పీస్‌లో వ్రాసిన మరణం నిత్యత్వం మాటలను అంతా చూచి ఆశ్చర్యపడ్డారు.

ఆది 5:27 - హనోకు దేవునితో నడిచిన తర్వాత దేవుడు తనని తీసుకొనిపోయెను. గనుక అతడు లేపోయెను మరణము అనే ద్వారం గుండా నిత్యత్వములోనికి దావీదు వెళ్ళాడు.

భూలోక సంఘాన్ని విడిచి పరలోక సంఘానికి వెళ్ళాడు. శరీరాన్ని విడిచి ప్రభువును చేరాడు. రాబర్డు నడిచిన చోట దేవుని ప్రేమ విరబూసింది. వింతైన కాంతులతో అత్యంత సౌందర్యంతో నిత్య వెలుగు నిత్యము వికసించింది. హల్లెలూయ.

*** ***

# బలహీనులను బలాఢ్యులుగా మార్చు ప్రభువు నా రక్షకుడు

**– డాక్టరు లిలియన్ స్టాన్లీ**

*యాకోబు 4:10 " ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి. అప్పుడాయన మిమ్మును హెచ్చించును".*




ప్రభు నామమునకు సదా మహిమ కల్గు గాక.

**పరిచయము :–** నా పేరు విలియన్ ముత్తయ్య పాండియన్ గారు సనాతన హిందూ కుటుంబములో జీవిస్తువారి నివాసము తమిళనాడు తంజావూరులో నుండేవారు మా నాన్నగారు డాక్టరు పదవిలో నుండగా మా తాతగారు తండ్రి అబ్రహాము పాండియార్ మ్యుజిషియన్ మరియు మందులు తయారీలో నుండేవారు. మా తాత గారికి 8 మంది సంతానంలో మా నాన్న గారు ప్రధమ పుత్రుడుగా జన్మించారు ఆయన భార్య అనగా మా అమ్మ డానియేల్ థామస్ గారు పాలయం కొట్టాయిలో మద్రాసు రాష్ట్రానికి మినిష్టరుగా నుండేవారు. మా నాన్న కంటె డాక్టరుగా నుండే వారు. నేను ప్రధమ సంతానముగా ఆడపిల్ల నైనందుకు ఆనందం లేదుగానీ తర్వాత పుట్టిన ఇద్దరు మగ బిడ్డలు నిమోనియా జ్వర పీడితులై 6 నెలల లోపు మరణించారు. బలహీనంగా పుట్టిన నేను చిన్నప్పటి నుండి వాంతులు చేసుకొని ఆహారము లోన లేనందున బలహీనంగా జీవించాను. విరోచనాలు ఎప్పుడూ వుండేవి. ఎలర్జీలచే బాధపడేదాన్ని. నన్ను బ్రతికించుకొనుటకు ధనికులైన నా తండ్రి అమెరికా నుండి పాలడబ్బాలు తెప్పించేవారు. దేవుని కనుగొను అవసరత లేని గొప్ప ధనవంతులైనను బిడ్డల మరణము వల్ల దీనులను చేసి దేవునిపై ఆధారపడు కృపనిచ్చారు.

మొదటి రోజుల్లో "ప్రభూ నా యిద్దరి బిడ్డలను నీ సన్నిధికి పిలిచావు, యీ బిడ్డ నెందుకు బ్రతికించావయ్యా అంటూ బాధతో విలపించి ప్రార్థించేవారు. ప్రభువు కనికరించి మరొక యిద్దరు మగ బిడ్డలనిచ్చారు. ఆశీర్వాదకరమైన బిడ్డతో నన్ను తీర్చిదిద్దారు. నా బలహీన స్థితి వల్ల యింటిలో ఆక్సిజన్ సిలిండరు ఉండేది. ఉబ్బసము తీవ్రంగా ఉండేది కానీ స్కూలు చదువులలో ప్రధమస్థానాన్ని పొందేదాన్ని రాత్రివేళ నా దగ్గు బాధ చూడలేక అమ్మ నాన్న నిద్ర లేమితో బాధపడి ప్రార్థించేవారు.

ఆ వయస్సులో ఆడుతూ పాడుచు గెంతుతూ తిరగవలసిన నేను ప్రాణభయంతో నీర్సంగా పడి ఉండేదాన్ని ఎన్నో ఆస్పత్రులు తిరిగి వైద్యం చేయంచేవారు.

గతంలో విగ్రహాలనన్నీ తొలగించి ప్రార్థనలు జరుపుట స్వస్థతకై కనిపెట్టు భక్తిలో ఆచార భక్తికి దూరమై క్రీస్తును ప్రేమించసాగారు. బాల్యంలో నా కొక కలవచ్చింది. చల్లని, నీటిలో నేను మినిగిపోగా ఊపిరి అందక నరకము అని అరచినట్టుగా మేల్కొన్నాను. ఆ తర్వాత కలలో గోడపై నున్న పేర్లు లిస్టులో నా పేరు లేదని గ్రహించాను. గట్టిగా దు:ఖభారంతో అరుద్దామంటే నోరురాలేదు. చాల నిరాశ కల్గింది. మరణిస్తే మేలని భావించాను.

**క్రీస్తు ప్రేమ విత్తనము నా పసి హృదయంలో నాటుకొనుట:–** మా మేనత్త గారు కౌసల్య ఆమె భర్త కరుణా కరన్‌గారు మంచి క్రైస్తవ విశ్వాసులు క్రీస్తు కౌన్నత్యాన్ని పాటలు రూపంగా కథలుగా ఆసక్తితో నాకు విన్పించేవారు. క్రీస్తు పట్ల నా హృదయంలో ప్రత్యేక ప్రేమ యిష్టత కల్గించింది. వీరిద్దరేనని చాల గౌరవాన్నిస్తాను.

రెండవ జ్ఞాపకంగా బాల్యంలో వొకేషనల్ బైబీలు స్కూలు నిర్వహించిన సేమ్ అన్నాచీ గారు అతి నైపుణ్యంతో బైబీలు కథలు పచ్చని ప్లానెల్ గడ్డి పై బొమ్మల నుంచి ఆకర్షణీయంగా వివరించగా ఎంతో శ్రద్ధతో ఏకాగ్రతతో వింటూ ఆనందించే దాన్ని. ఒకసారి సామన్న కండ్లనిండా నీటితో నరకమును గూర్చి వర్ణించాడు "పాపా నీవు క్రీస్తును రక్షకునిగా అంగీకరించనిచో నరకము చేరుకుంటావు జాగ్రత్త అని హెచ్చరించగా బాల్యములో నాకు నీటిలో మునిగిపోవునట్లు నరకము బాబాయ్ అని గట్టిగా అరిచి ఏడ్చిన కల గుర్తుకు వచ్చింది. నా గుండెల్లో దడ ఆరంభమయింది. కన్నీటితో మోకరించి పశ్చాత్తాపంతో ప్రార్థించుకున్నాను. పరలోకం కావాలని వాంఛతో వేదికకు రమ్మని ఆహ్వానించగా ఒక్కొక్కరముగా కొందరము చేరి క్రీస్తును అంగీకరించాము. ఆ రోజు చాలమంది రక్షింపబడ్డారు. మరణించాలన్న ఆశ దూరమయింది చెప్పనవక్యమైన ఆనందంతో నా నమ్మకాన్ని కాపాడుకోగల్గాను. నా జీవితానికి ప్రత్యేక అర్థమిచ్చారు. నా జీవిత శైలి మారింది. చెడ్డవారితో పేకాడడం, పిచ్చి జోకులతో నవ్వడం మానివేసాను. క్రీస్తును గూర్చి సాక్షమివ్వాలనే ఆశ ఆరంభమైంది.

ఏ రోజు కారోజు నా డైరీలో నేర్చుకున్న క్రొత్త పాఠాలు చేసిన పొరపాట్లు వ్రాసికొనేదాన్ని. (1) అమ్మ మాటల్లో చిరాకు కల్గింది. (2) కాలము నిర్లక్షం చేసాను.

ఆ తర్వాత క్షమించమని ప్రార్థించు కొనేదాన్ని ఒక సారి ఒక అందమైన కల వచ్చింది. ఒక అందమైన పర్వతం మంచుతో కప్పబడి ఉంది. వెండిపూత గానున్న దానిపై సుందరమైన పావురము నిలిచింది. క్రింద పడిన దాని ఈకలు ఏరాలని ప్రయత్నించాను. కాని ఆ పక్షి ఎగిరిపోయింది. ఆ పక్షి పేరు సిల్వర్ ఏరో (Silver arrow) అని తెల్పారు. కీర్తనలు 68:13 "క్రీస్తు నన్ను స్త్రీల మధ్య "

పరిచర్యకు పిలుచుట ఆరోజే ఆరంభమని తర్వాత గ్రహించును మరొక సారి కలలో ఒంటరిగా ప్రయాణం చేస్తూ దారి తప్పాను చాల దూరం వచ్చాక ఒక పోస్టుమేన్ నా కొక ఉత్తరమిచ్చాడు. అది విప్పి చూస్తే "

మత్తయి 11:20 "ఇట్లు యేసు."

నా హృదయం ఉప్పొంగింది. అవును సదాకాలము ప్రభువు నాతో ఉంటారని సంతోషించాను. నేను తంజావూరులో సేక్రెడ్ హార్ట్ స్కూల్లో చదివే రోజుల్లో టెన్నీస్ ఆట, నెట్ బాల్ ఆడేదాన్ని నా తల్లి చక్కగా వ్యాసాలు వ్రాసి పెట్టగా నేను చక్కగా ఉపన్యాసాలనిచ్చి ఆనందించేదాన్ని. నాన్న ప్రేమించే వేదం అనే ఆంటీ ఒకసారి నన్ను పిలిచి సండేస్కూలు నిర్వహించాలని కోరింది. ప్రతి ఆదివారం మధ్యాహ్నము 2 గంటలకు సండేస్కూలు తీసుకొనే సమయంలో చాల నిద్ర వచ్చి కళ్ళు తిరిగేవి. బద్ధకంతో చాల సార్లు వెళ్ళుటకు తిరస్కరించేదాన్ని కానీ నీ పరిచర్యకు అదే పునాదిగా నిలిచింది. ఎందరో సాక్షాలు క్రీస్తు ప్రేమను సండే స్కూలు క్లాసులలో కనుగొన్నామని తెల్పేవారు. మరింత శ్రద్ధగా చేయవలసినదని తలంచాను. దేవుని పనిని నిర్లక్షంగా చేస్తే శాపము ఎదుర్కొంటామని భయం కల్గింది. నా తల్లిదండ్రులు సంఘసేవలో నిమగ్నమయ్యేవారు. పేద బిడ్డలకు వస్త్రాలు, ఆహారము అవసరాలు గమనించి చూచేవారు. నేను ఎస్.ఎస్.ఎల్.సి మంచి మార్కులతో పాస్ అయ్యాక ఆ రోజుల్లో నాన్నగారి స్నేహితుడు "అమ్మా నీవు పెద్దయ్యాక ఏం చేస్తావు? అని అడిగారు.

డాక్టరు కోర్సు చదవాలని ఉంది అని జవాబిచ్చాను. మంచి ఇంగ్లీషు మాట్లాడాలి, రాత్రి వేళల్లో ఎమర్జెన్సీగా రోగులను చూడాలి ఓర్పుతో శ్రమించాలి. అవన్నీ చేయగలవా? పెండ్లి చేసుకోవాలి కదా! అమ్మాయిలు పెండ్లయితే పని మర్చిపోగలరని నవ్వాడు. ఏదైనా డాక్టరు కోర్సులో సీటు రాగానే బాగా చదువు సాగింది. నాతోపాటే చదువుచున్న కుర్రాడు ప్రేమలో దింపాలని చూచాడు.

ఆ శోధనను ప్రార్థన ద్వారా జయించాను. యింతో డాక్టరు ట్రయినింగ్‌లో రోగులకు దైవ వాక్యాన్ని బోధించేదాన్ని. నా అనుభవాన్ని గమనించి పెద్దడాక్టరు గారు అభినందించి నీవు మంచి సేవ చేయగల సమర్థత పొందావు అని దీవించి సేవ చేయాలని ప్రోత్సహించారు.

**ఉద్యోగములో చేరుట వి వాహము**

నా కోర్సు పూర్తయిన వెంటనే క్రిష్టియన్ మెడికల్ కాలేజీలో ఉద్యోగిగా చేరాను. అయితే చాల ఒంటరి తనం పీడించగా పెండ్లి వద్దనుకున్నాను తోడుంటే మంచిదని భావించాను. దానిపై ప్రార్థించాను.నేను కాజ్యుయాలిటీ మెడికల్ ఆఫీసరుగా నుండి చాలా బిజీగా పనులు చేయు రోజుల్లో మా అమ్మ ఉత్తరం అందింది. స్టాన్లీ పేరుగల భక్తిగల ఇంజనీరు, వయసు 24 సం॥లు. నీకు సంబంధము వచ్చింది. పొడుగ్గా నల్లగా గంభీరంగా ఉండి చక్కగా ప్రసంగం చేసినపుడు గతంలో ఆయనను చూచాను.

ప్రసంగీకుని పెండ్లాడి ఎలా బ్రతకాలో ఆలోచించసాగాను. ఆ తర్వాత వివాహము జరిగింది. చాల ఆనందంగా రోజులు గడిచాయి. యిద్దరి ఉద్యోగ ప్రాంతాలు దూరంగా ఉండేవి. నా భర్త నన్ను పిల్లల డాక్టరు కోర్సులో చేరమన్నారు. దానికై సీటు సంపాదించుట చాల క్లిష్టమైనదే కాని 1000 అప్లికేషన్లు రాగా నలుగురికి ప్రవేశముందన్నారు. నాకు ఆ సీటు ప్రభువే యిప్పించారు. నా భర్త కూడా వెల్లూరు ఆస్పత్రిలో ప్రాజెక్టు ఇంజనీరుగా చేరారు. నాకు ఉద్యోగంలో చాల ఒత్తిడి ఉండేది. వివామ జీవితంలో ప్రభువు గర్భవతిగా దీవించారు. నా ప్రసవ కాలంలో చాల ప్రమాద కరమైన పరిస్థితి ఎదుర్కొన్నాను. ఎమర్జెన్సీ గదిలో అతి కష్టము మీద బిడ్డను బయటకు తీసారు. ఆస్పత్రి పరికరాల తాకిడికి చిన్న పాప కుడిచేయి పడిపోయి చలనము లేనిదిగా మిగిలింది. కుడి కనురెప్పలు చిదికి పోయాయి. పలు చోట్ల ఎముకలు విరిగాయి అపుడే పుట్టిన బిడ్డకు ఎన్నో అవక తవకలతో అవయవలోపాలతో నున్న బిడ్డను చేతిలో పెట్టుకొని మౌనంగా రోదించాను.

నమ్మకంగా దేవుని సేవించినందుకు ఫలితమిదేనా? నాలుగు నెలల వయస్సులో మూర్ఛలు ఆవరించాయి. వైద్య పరీక్షల ఫలితంగా చేతికి చలనము కల్గించలేమని డాక్టర్లు చెప్పారు. నా భర్తతో కలిసి కన్నీటితో ప్రార్థించగా మంచి వాగ్దానమిచ్చారు. మానవుల కసాధ్యమైనది దేవునికి సాధ్యమే. ఆ తర్వాత ఫిట్సు రాలేదు. ఓర్పుతో పాప స్వస్థతకై ప్రార్థించసాగాము. ప్రార్థన అద్భుత ఫలితాలనిస్తుందని నాకు ప్రభువు పాప ద్వారా నేర్పారు. ఒక రోజు చలనము లేని చేతిలో కదలిక చూచి ఆత్సాహ భరితులమై

డాక్టర్లకు తెలిపి చికిత్స ఆరంభించగా 50% చేయి బాగయింది 3వ ఏట స్కూలులో చేరింది ఆమె తన టీచరును ప్రశ్నించగా ఆశ్చర్యం కల్గించింది.

"అమ్మా, మీరు యేసు బిడ్డగా నున్నారా?" ఆ పాప మెడికల్ చార్టులో అద్భుతంగా కోలుకుంటుంది. అని వ్రాసారు. జీవిత మంతా సమస్యలు సవాళ్ళ నెదుర్కొంటూ దేవునిపై సంపూర్ణంగా ఆధార పడుటయే నా పాప పేరు ఎవాంజిలిన్ బాల్యం నుండి బైబీలు వాక్యాలు వల్లించుట చాల నేర్పు చూపేది. సండేస్కూలు పాఠాలలో పిలిప్పీ పత్రికలు, 1తిమోతి పూర్తిగా తప్పులు లేకుండా వల్లించి టీచర్లకు ఆశ్చర్యం ఆనందం కల్గించేది. దేవుని స్తుతించి మహిమ పర్చేవారము. ఆమె పూర్తిగా మూడు డిగ్రీలు పొందింది.

(1) బి.ఎ. పూర్తి చేసింది
(2) క్రిష్టియన్ కౌన్సిల్ విదేశాల్లో
(3) చదివి సై కాలేజీలో మాస్టర్స్ చేసింది. క్రైస్తవ కళాశాలలో ఉద్యోగం చేస్తుంది. బలహీనురాలైన నాకుమార్తె నేడు సమర్థత గలదై మిషనెరీ మనస్సు గల మంచి క్రైస్తవురాలిగా నిలిచి, ఆమె భర్తతో కలసి నమ్మకంగా సేవ చేయుటను బట్టి బహుగా ఆనందించి దేవుని స్తుతిస్తున్నాము. రోజంతా నేను నా భర్త ఎవరి ఉద్యోగాల్లో వారము పగలు పనిపూర్తి కాగానే రాత్రివేళ సేవా వివరాలు చర్చించి సేవకు సహకరించేవారము మేము ఎక్కువ డబ్బు సంపాదించి దానిలో కొంత సొమ్ము సేవకు వినియోగించాలని ఆశించగా "మీరు నా పని చేయాలి నేనే ఆర్థికంగా మీకు సహాయం చేస్తానని ప్రభువు స్పష్టంగా తెల్పారు.

**నా జీవిత దృక్పథం మారింది**

నా ఉద్యోగాన్ని విరమించి సంపూర్ణ సేవలో నుండాలన్న సమయం వచ్చిందని గ్రహించాను. మొదటిగా స్త్రీల సదస్సు ఆరంభించాము. నా భర్త నన్ను స్త్రీలకై ప్రత్యేకంగా వ్యాసాలు సందేశాలు వ్రాయమని ప్రోత్సాహించారు. సరేనని వ్రాసి రాత్రంతా తరచి తరచి పరిశీలించి వ్రాసి నా భర్తకందించగా "అరె యిది ప్రింటింగు చేయుటకు సరిగ్గా లేదనగానే వెంటనే కోపంతో చింపి పడేసాను. కాసేపు ఏడ్చాను. ఇక ఎన్నటికీ ఏమీ వ్రాయరాదని తలంచాను. నా పేరు లేకుండా ఒక వ్యాసాన్ని పబ్లిష్ చేయగానే మంచి జవాబు ప్రతి స్పందన లభించింది. ఎల్.ఎస్ అని వుంచేదాన్ని యీ రీతిగా చాల స్పష్టంగా నా తలంపులను దేవుడు దీవించి ఎన్నో సందేశాలు పంచ గల్గినాను.

రెండు గదులున్న యిల్లు ఆఫీసుగా ఏర్పరచి ఆ తర్వాత పెద్ద బిల్డింగు నిర్మయించాము. మీటింగులు నిర్విఘ్నంగా సాగాయి. పరిశుద్ధాత్మ దిగివచ్చి అనేకులపై ప్రభావము చూపగా ఆత్మ వరాలతో భాషల ద్వార మాట్లాడి ఆశ్చర్య పర్చారు.

ఒక ప్రోగ్రాము నిమిత్తము గల్ఫ్ వెళ్ళవలసి రాగా దారిలో పాస్‌పోర్టు పోగొట్టుకున్నాము. దు:ఖంతో ప్రార్థించిన రెండవ రోజు చాలా అద్భుతంగా ప్రభువు దొంగకు పశ్చాత్తాపం కల్గినందున మరియు కోరిన సొమ్ము లభించినందున ఆ కవరును పోస్టు బాక్సులో నుంచాడు. అపుడు దేవుని స్తుతిస్తూ అందుకొని దుబాయి చేరాము

నా కుమార్తె అస్వస్థత అనే శోధన ఆమెకు 10వ ఏట ఎదుర్కొన్నాము

1981వ సంవత్సరములో ఒక ట్రయినింగు క్యాంపు నుండి తిరిగి వస్తుండగా నా కుమార్తెకు తీవ్రమైన తలనొప్పి అని తెల్పింది. ఒక నెల తర్వాత వాంతులు ఆరంభమయ్యాయి. క్రమంగా ఆమె మంచము చేరింది. ఆమె కళ్ళల్లో నరాలన్ని వాచిపోయాయి. చివరిలో ఆమెకు మొదడులో కణితి (ట్యూమర్) ఉందని డాక్టర్లు తెల్పారు. ఏమీ తినలేని స్థితిలో ఉంది.

ఆమె శ్రమ పడకుండా ప్రశాంతంగా మరణించిననే చాలనిపించింది. కళ్ళు మూతలుపడి బలహీనతతో శ్రమపడుట సహించరాని బాధకల్గేది. చిన్నపుడు రూపాయి నాణాలు కావాలని నా పాప అడిగేది. మంచము మీదనున్న నా కుమార్తెకు 80 రూపాయి నాణాలనందిస్తే చేతులతో అందుకోలేని అసహాయరాలైంది. చాలా దు:ఖంతో ఏడ్చి "క్షమించు తల్లీ నీవు అడిగినపుడు నీ కందించలేదు గానీ చిరాకు పడ్డాను అని క్షమాపణ కోరాను. ఆమె కళ్ళల్లోపల రక్తము స్రవించేది. అనేక విశ్వాసుల విశ్వాస ప్రార్థనలు ధైర్యము కల్గించేవి. కళ్ళ ఆపరేషన్ అని సిద్ధపర్చిన రోజు ఆక్సిజన్ లేదని వాయిదా వేసిన ఆపరేషన్ వల్ల బలమైన ప్రార్థనలందుకున్న ప్రభువు అద్భుత స్వస్థత నిచ్చారు. సంపూర్ణ స్వస్థతతో మిషన్ వలె నేను నా కుటుంబము నేడు యెహోవాను సేవిస్తున్నాము. మేము ఆరంభించిన సేవసంస్థ పేరు డీవీ. కర్ణాటకలో ఆరంభించి ఒరిస్సాలో కొందరు మిషనెరీలతో కలసి సేవ చేసాము. బైబిళ్ళు పంచుట వాక్య పరిచర్య సాక్షాలు వివరించుటలో క్షణం తీరిక లేని దైవ సేవ కొనసాగించుటలో బహుగా ఆనందిస్తున్నాము. సమస్త చింతలను వదలి సేద తీర్చు ప్రభుని ఆశ్రయించి అనారోగ్యాలతో నలిగి కృంగిన రోజుల్లో అద్భుత స్వస్థత ద్వారా సేవలో నిలిపిన క్రీస్తుకు మహిమ చెల్లుగాక ఆమెన్.

*** ***

# చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన వెలుగులోనికి మమ్మును నడిపించారు దేవుడు

**జాన్‌రెడ్డి - ఉయ్యూరు**



నా పేరు చాగంటి జాన్‌రెడ్డి మా స్వస్థలం క్రిష్ణజిల్లా ఉయ్యూరు దగ్గర బద్రిరాజుపాలెం. నాన్న పేరు వీరారెడ్డి అమ్మ రామానుజమ్మ వారు హిందువులుగా ఉన్నప్పుడు 1955 వ సం॥లో వారికి హిందు వివాహ చట్టం ప్రకారం పెండ్లి జరిగినది. మా అమ్మగారికి పూజలు, పునస్కారాలు, వ్రతాలు చేయటం బాగా ఇష్టం వారి వివాహజీవితంలో వారికి పిల్లలుపుట్టడము చనిపోవటం జరిగేది. అలా చనిపోతుంటే మా అమ్మ మరియెక్కువగా పిల్లల కొరకు విగ్రహారాధన చేయడం శుక్రవారం వ్రతాలు చేస్తూ చుట్టుప్రక్కల వారిని ఆహ్వానించి ఫలహారాలు పంచటం పరిపాటి. అలా చాలా సంవత్సరాలగా చేసింది. తిరుపతికి వెళ్ళుట, ఎక్కడ దేవుడు ఉన్నాడని తెలిసినా వెళ్ళటం మ్రొక్కటం చేసేది అలా అనారోగ్యం పాలై చావు బ్రతుకులు మధ్య ఉయ్యూరు సి.బి.ఎమ్. హాస్పటల్‌లో చాలా కాలం ఉన్నారు. ఆ సమయంలో అక్కడ ఉన్న డాక్టర్సు, నర్సులు అందరూ వైద్యం, చేస్తూ ప్రార్థిస్తూ వాక్యం చెప్తూ వచ్చారు. ప్రభువు స్వస్థపరిచాడు.

మా అమ్మ హస్పటల్ నుండి వెళ్ళేటప్పుడు వారు సువార్త చెప్పి ఒక క్రొత్తనిబంధన బైబిల్ ఇచ్చి యేసుప్రభువును నమ్ముకొనుము. యేసయ్య తప్పక నీకు పిల్లలను ఇస్తాడు. అని చెప్పారు. అలా ఆరోగ్యంతో హస్పటల్ నుండి ఇంటికి వచ్చింది. అప్పటికే మా ఊర్లో మా బంధువులలో కొద్ది మంది యేసు ప్రభువును నమ్ముకున్నారు. వారు చర్చికి తీసుకువెళ్ళారు. పాస్టర్‌గారు కూడ వాక్యం చెప్పి విశ్వాసంతో బలపరిచారు. అలా బాప్తిస్మం కూడా తీసుకున్నారు. ఆ తరువాత గర్భమున దేవుడు నన్ను అనుగ్రహించినాడు.

అమ్మా నాన్న వివాహం అనంతరం 19 సం॥కి వారు యేసుప్రభువును నమ్ముకున్నాక 1974 వ సం॥లో నేను పుట్టాను. నా పేరు జాన్‌రెడ్డి అని పెట్టారు. నేను పుట్టిన కొద్ది సంవత్సరములకు మేము ఖమ్మం జిల్లా సత్తుపల్లికి వెళ్ళాము. అక్కడ బాల్యం గడిచినది నేను చిన్నప్పుడు మా అమ్మతో చర్చికి వెళ్ళటం ఆదివారం

సండే స్కూల్స్‌కి అలవాటుకావటం జరిగినది. నేను హైస్కూల్‌స్థాయికి వచ్చేటప్పటికి లోకం నాలో ప్రవేశించటం ప్రారంభం అయినది. ఆదివారం చర్చిలో చందా డబ్బులు వేయవలసిన సౌకర్యాలు సినిమాలకు ఉపయోగించడం. ఇంట్లో డబ్బులు దొంగతనం చేయడం, తల్లీ దండ్రులను ఏడిపించడం కాలేజ్‌కి వచ్చేసరికి సిగరెట్లు, బీరు త్రాగడం కూడా ఆలవాటు అయింది. మాకు ఉన్నపెదరికాన్ని బట్టి డబ్బులులేవని నేను తల్లిదండ్రులను అసహ్యించుకొనటం ఈ రీతిగా నిర్లక్షంగా జీవించాను.

ఇలాంటి పరిస్థితి ఇంట్లో ఉన్నా, మా అమ్మ మాత్రము నా కోరకు ప్రార్ధన చేస్తూ ఉండేది. మా ఇంటికి వచ్చే సేవకులకు కూడా మా అమ్మ నా గురించి ప్రార్ధించమని చెప్పేది. వారు ప్రార్ధిస్తూ వచ్చారు. నేను 1992వ సం॥లో ప॥గో జిల్లా నిడదవోలు ప్రాంతానికి వెళ్ళటం జరిగింది. అక్కడ అనుకోకుండా ఒక ప్రార్ధన కూడికకు హజరు అయ్యాను దైవజనుని ద్వారా దేవుడు నన్ను హెచ్చరించారు. పిరికివారు అవిశ్వాసులుగా ఉండరాదు (యింటింటి సువార్త) (ప్రకటన 21:8) నా స్థితిగతులను నేను గుర్తించి కన్నీరు విడిచాను. జీవితంలో ఇక నుండి ప్రభువుకోరకు జీవించాలని ఒక తీర్మానం తీసుకున్నాను. సంఘానికి క్రమంగా హజరు అవుతూ ప్రార్ధనలో గడుపుచూ సేవ చేయ్యాలని తలంపు కలిగిఉన్నాను. India Every Home Crusade అనే Ministry కి రావటం జరిగింది. 1993 వ సం॥లో జనవరి 1వ తేది ప్రార్ధనా పూర్వకంగా నేను చేసిన వాగ్దానం ద్వారా దేవుడు స్పష్టంగా నాతో మాట్లాడినాడు (యెషయా 43:1) భయపడుకుము పేరు పెట్టి నిన్ను పిలిచియున్నాను. నీవు నా సొత్తు అన్నాడు.

సేవలో నేను మొదట రాయలసీమలో కడపజిల్లా వెళ్ళాను. అప్పుడు అక్కడ ఎన్నో వ్యతిరేఖతలు కష్టనష్టాలు ఎదుర్కోన్నాను. చాలాకాలం శ్రమలు గుండా వెళ్ళవలసి వచ్చినది. ఏడుపు వస్తా ఉండేది. ప్రార్ధన చేసుకుంటూ ఉండేవాడను. దేవుడు నన్ను వాక్యం ద్వారా బలపరిచాడు. ఒకసారి తెల్లవారుజామున కలలో (మత్తయి సువార్త 24:13) వచనం కనపడుచున్నది. వెంటనే లేచి ఆ వాక్యం చదివి ధైర్యపరచబడ్డాను. ప్రభువు నన్ను చేరదీశాడు.

మొదట గ్రామాలలో సేవచేశాను. తరువాత ఒక పదిమంది కలిగిన టీమ్ కి లీడర్‌గా ఐదు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్‌లో దాదాపుగా ఒక వంద నగరాలు, పట్టణాలకు సువార్త ఆ టీం ద్వారా అందించాము. 2001 వ సం॥లో ప్రమీల

అనే అమ్మాయితో వివాహం జరిగింది. నాకు ఒక అమ్మాయి పేరు షారోన్, ఒక అబ్బాయి డోయల్ దేవుడు కుటుంభరీత్య నన్ను స్థిరపరిచాడు. దేవుడు నాకు అనుగ్రహించిన ఈ ఆశీర్వాధం అంత నా తల్లి ప్రార్థనలే ! నా తండ్రీ గురించి చెప్పాలంటే నేను పుట్టిన తరువాత మా నాన్న యేసుప్రభువును కాని పూర్తి విశ్వాసం లేదు సేవలోనికి వచ్చాక నేను అతని కోరకు ప్రార్థించాను. మా నాన్న చనిపోవటానికి 5 సం॥ల ముందు పక్షవాతం వచ్చింది. ప్రార్థన ద్వారా స్వస్థపడి బాప్తిస్మం తీసుకొని సంఘానికి వెళ్తూ మంచి విశ్వాసంతో ఉండి. చివరికి తల్లీదండ్రులు ఇద్దరు ప్రభువు నందు నిద్రించారు. ఏ ప్రార్థనలు వ్యర్థంగా పోలేదు. ఈ రోజు వారు నాతో లేరు కాని వారు నాకు పరిచయం చేసిన యేసు ప్రభువు నాతో ఉన్నాడు. నా కోరకు, సేవ కోరకు కుటుంభం కోరకు ప్రార్థించండి.

ప్రభువునందు సహోదరుడు.. హల్లెలూయ.. ఆమెన్.

*** ***

## అన్యజనాంగాల నుండి క్రీస్తు కొరకు సాక్షిగా నన్ను పిలిచారు

**సయ్యద్‌బాషా, విజయవాడ.**

భూదిగంతముల వరకు నాకు సాక్షులైయుందురు. అపొ 1:8



దేవునికి మహిమ కలుగునుగాక... నాపేరు సయ్యద్‌బాషా. నేను యేసుప్రభుని సొంతరక్షకునిగా అంగీకరించిన తర్వాత నా పేరు సయ్యద్ ఇస్సాకు నేను ముస్లీం మతానికి చెందినవాడను. నా తల్లిదండ్రులు సయ్యద్ కాలేషాగారు మరియు సయ్యద్ కరిమున్‌గారు నాకు ఒక సహోదరి కలదు ఆమె పేరు సయ్యద్ ఆషా. మేము విజయవాడలోని యనమలకుదురు గ్రామములో నివసించే వాళ్ళం. బాల్యజీవితంలో నేను ఒక రౌడిలాగా ప్రవర్తించేవాడిని యేసుప్రభు అంటే నేను చాలా ద్వేషించేవాడిని. నేను నా చిన్నతనములో దొంగతనాలు చేస్తూ పిల్లలకు నేర్పించేవాడిని, చెడు వ్యసనాలకు బాగా అలవాటు పడేవాడిని. మా ఇంటికి ఎదురుగా ఒక ప్రార్థనామందిరం ఉండేది. నేను యేసుప్రభువు అంటే తక్కువ

కులానికి చెందిన దేవుడు అంటూ అక్కడికి వచ్చే విశ్వాసులను కూడా హేళన చేస్తూ ఉండేవాడిని. అంతమాత్రమే కాకుండా మా ఇంటి ఎదురుగా ప్రార్థనా మందిరాన్ని తీసివేయాలని పాస్టర్ గారిని కొట్టడానికి కూడా వెళ్ళాను. ఇస్లాం మతం అంటే చాలా గొప్పదని మేమే అగ్రకులమని భావిస్తూ ఉండేవాడిని. అలా నా జీవితాన్ని గడుపుతుండగా మా నాన్నగారు ఆ గ్రామంలో ఎక్కువగా అప్పులు చేయుట వలన మేము తెనాలికి దగ్గరలో ఉన్న మా అమ్మమ్మగారి ఊరైన రేవేంద్రపాడు గ్రామంలో నివసపించడానికి వచ్చాము. రేవేంద్రపాడులో ముస్లింలు అధికంగా ఉండటంతో ఇంకా ఎక్కువగా నేను క్రైస్తవ మత వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ ఉండేవాడిని. ఇలా నా జివితాన్ని గడుపుచుండగా ఒక రోజు రాత్రి నేను నా కుటుంబ సభ్యులతో నిద్రిస్తుండగా ఆరోజు అది అర్థరాత్రి నా కలలో నేను చనిపోయాను. నా ఆత్మ నా శరీరాన్ని విడిచి  వెళుతుండగా నా తల్లిదండ్రులను చూస్తూ “నాన్న, అమ్మ నేను వెళ్ళిపోతున్నాను. నన్ను రక్షించండి, రక్షించండి” అంటూ గట్టిగా కేకలు వేస్తుండగా, నా ఆత్మఘోష ఎవ్వరికీ వినబడటం లేదు. ఏవో కొన్ని దురాత్మలు నా ఆత్మని లాక్కొని వెళుతున్నాయి.

అప్పుడు నేను నన్ను రక్షించేవారు ఎవరూ లేరా అని నా ఆత్మలో అనుకొనుచుండగా “యేసు రక్తం జయం” “యేసు రక్తం జయం” అని ఎవరో గొప్ప శబ్ధంతో అనడం నేను వింటున్నాను. ఆ శబ్ధం విని నేను కూడా నా ఆత్మలో అనడం ప్రారంభిస్తుండగా ఆ శక్తులు నా ఆత్మను విడిచిపెట్టాయి. ఒక చెయ్యి ఆకాశం నుండి నా ఆత్మను నా శరీరంలోనికి నెట్టగా అప్పుడు నేను భయంతో కళ్ళుతెరిచి మా తల్లిదండ్రులకు ఈ విషయాన్ని చెప్పినప్పుడు  వారు నన్ను ఎగతాళి చేసి నువ్వు నిద్రలో కల కని ఉంటావు అనివారు నమ్మలేదు. మరల రెండవ దినమున నేను మా తల్లిదండ్రులతో మాట్లాడుతుండగా సడెన్‌గా పెద్ద, పెద్ద కేకలు వేస్తూ పడిపోయాను. పదినిముషాల తర్వాత లేచి నేను మొదట రోజు చేప్పినదే మరలా చెప్పాను. వారు భయపడి నన్ను ఒక మాంత్రికుని దగ్గరకు తీసుకువెళ్ళారు. అతడు బాబుకు దెయ్యం పట్టిందని ఎదో ఒక తాయిత్తు కట్టాడు ఒక రోజు వరకు బాగానే ఉంది. మరలా రెండవ దినమున ప్రాణభయంతో పెద్ద పెద్దగా కేకలు వేయడం ప్రారంభించాను. ఈ విషయాన్ని గమనించిన మా అమ్మమ్మ మా ఇంటిముందున్న (యనమలకుదురు గ్రామంలో) చర్చికి తీసుకువెళదామన్నారు. మా తల్లిదండ్రులు మా అమ్మమ్మని కోప్పడ్డారు. మా అమ్మమ్మకు అప్పటికే యేసుప్రభు అంటే చాలా విశ్వాసం. మన

కులం కాదు ముఖ్యం మన బాబు ప్రాణం అని నన్ను తీసుకొని మా ఇంటి ముందున్న చర్చ్‌కు తీసుకునివెళ్ళారు. నేను ఎవరినైతే కొట్టడానికి వెళ్ళానో వారి దగ్గరికే దేవుడు నన్ను నడిపించాడు. నా పరిస్థితి మొత్తం ఆర్. దెబోరమ్మగారికి మా అమ్మమ్మ వివరించారు. నేను మాత్రం పాస్టరమ్మగారితో మాట్లాడలేదు. అయినా అమ్మగారు ఎంతో ప్రేమతో నన్ను పలకరించి నా పరిస్థితి వివరించమనగా నేను వివరించాను. అమ్మగారు నన్ను ధైర్యపరిచినారు. ఆమెకు 70 యెళ్ళ వయస్సు ఉన్నప్పటికీ నా కొరకు 15 రోజులు దేవుని సన్నిధిలో ఉపవాసముండి ప్రార్థిస్తూ నాకు కూడా ప్రార్థనా నేర్పించడం ప్రారంభించారు. నేను ఎప్పుడైతే ప్రార్థిస్తూ ఉన్నానో నాకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో ప్రభువు నాకు చూపిస్తూ నాతో మాట్లాడటం ప్రారంభించారు. నా సొంతవారే నన్ను చంపాలని ఆలోచనలతో నా మీదికి దృష్టశక్తులను ప్రయోగం చేశారని ప్రభువు నాకు చూపించటం నాతో మాట్లాడటం ప్రారంభించారు.

నేను ఈ విషయాన్ని పాస్టరమ్మగారితో చెప్తూఉండగా అమ్మగారు బాబు నీవు చేసిన పాపాలను దేవుని ఎదుట వాటిని ఒప్పుకొని వాటిని ఇంకెప్పుడు చేయకుండా విడిచిపెట్టు అని చెప్పగా నేను ప్రభువు ఎదుట నా పాపాలను ఒప్పుకుని విడిచిపెట్టాను. వెంటనే ప్రభువు నాతో దర్శనంలో మాట్లాడి “నా కుమారుడా బాషా ఇకనుండి నీ పాపాలు క్షమింపబడినవి కావున నీవు నా మందిరంలో ఉండి నా సేవ చేయమని చెప్పారు” నాకు సేవ చేయటం అంటే ఎంటో నాకు తెలియదు. యేసుప్రభువు నాతో మాటలాడుతున్నా నేను అంతా అబద్ధం అనుకొనేవాడిని అలాంటి సమయంలో ప్రభువు నాతో మరల మాట్లాడి ఇలా అన్నారు. “నా కుమారుడా నువ్వు నా సేవ చేయనిచో నేను నీ ఆత్మని దుష్టుల చేతికి అప్పగించెదను అనగా నేను నీ సేవ చేస్తాను ప్రభువా అని ఒప్పుకున్నాను. ఈ విషయాన్ని నా తల్లిదండ్రులకు చెప్పగా వారు నన్ను విడిచిపెట్టారు. అప్పటినుండి నా బాధ్యతంతా నా ఆత్మీయ తల్లియైన దెబోరమ్మగారు తీసుకోని పరిచర్య ఎలా చెయ్యాలో ఉపవాస ప్రార్థనలు ఎలా చెయ్యాలో నేర్పిస్తూ ఉండేవారు. అలా నేర్చుకుంటూ ప్రభువు సన్నిధిలో ఎదుగుతూఉన్నాను. నేను దేవుని సేవ చేయడానికి నిర్ణయించుకొన్న విషయం తెలిసిన నా బంధువులు నన్ను చంపాలని 7 సార్లు ప్రయత్నించారు. ఈ సంగతులు జరిగిన తదుపరి నా ఆత్మీయ తల్లి నన్ను బైబిల్ కాలేజీకి వెళ్ళివిద్యనభ్యసించమని చెప్పినప్పుడు వెంటనే దానికి నేను అంగీకరించి ప్రభువు సన్నిధిని ప్రార్థించి బాప్తిస్మము పొంది నా పేరును సయ్యద్ ఇస్సాకుగా మార్చుకొని బైబిల్ కళాశాలకు వెళ్ళి Dipth నుండి Mth వరకు బైబిల్

విద్యనభ్యసించాను. దాని ఖర్చంతా కూడా నా ఆత్మీయ తల్లిగారే భరించారు. నేను కళాశాలలో ఉండి ప్రార్థిస్తుండగానే నా తల్లి రక్షించబడ్డారు. ఇప్పుడు దేవుని కృపను బట్టి నా కుటుంబమంతా కూడా ప్రభువుని నమ్మారు. నేను నా విద్యను పూర్తిచేసిన పిదప అనేక మంది ప్రజలు దేవుని గూర్చి ఆయన జ్ఞానమును గూర్చి తెలియక నశించిపోతున్నారు. వారి కొరకు విజయవాడలో 2010 సంవత్సరములో 77 మంది విద్యార్థులతో మోరియా బైబిల్ కళాశాలను స్థాపించి వారికి సాయంత్రం క్లాసులు ప్రారంభించాను. క్లాసులు విని చాలామంది స్పందించి మరలా రెండవ బ్యాచ్ 30 మంది విద్యార్థులతో ప్రారంభించాను. అందులో ఒకరు విద్యార్థి రాంబాబుగారి ద్వారా చల్లపల్లిలో కూడా బైబిల్ కళాశాలను ప్రారంభించాను. ఇలా అనేక మంది ప్రజలను ప్రభువు వైపుకు త్రిప్పి వారిచే సంఘాలను కూడా కట్టాలని చాలా భారంతో ప్రార్థిస్తున్నాను. మా కుటుంబం గూర్చి, నేను చేస్తున్న పరిచర్య గురించి ప్రార్థించండి. ఈ సాక్ష్యంను దేవుడు దీవించును గాక.

ఎందుకోనన్నింతగా నీవు ప్రేమించితివో దేవా.... అందుకో నా దీన స్తుతిపాత్ర హల్లెలూయా, యేసయ్యా

ఆమెన్....

*** ***

## రుచి చూచి ఎరిగితని. యెహోవా ఉత్తముడైన రక్షకుడు.

**మమతాసానిరాజు , సామ్యూల్.**

యెషయా 40:31

యెహోవా నా కొరకు ఎదురు చూచువారు నూతన బలం పొందెదరు.



ప్రభువు నామములో మీకు వందనాలు. నాపేరు మమతాసాగిరాజు సామ్యూల్. నేను బాల్యంలో ఒక సంవత్సరం వయస్సులో నుండగా నాకు భయంకరమైన వ్యాధి కల్గింది. మెదడువాపుతో పాటు మెలంజెటిస్ వల్ల కొన్ని గంటలు బ్రతుకుతానన్నారు. నుదిటిపై పెద్దగా వాపు వచ్చింది. మరణానికి చివరి అంచులో నున్నాను. మేమున్న అస్పత్రి దగ్గర ఒక క్రైస్తవ దేవాలయం మా అమ్మ చూచింది.

నేను బ్రతాకాలని అమ్మ మోకరించి నీ వు నిజమైన దేవుడవని నమ్ముతున్నాను. నా బిడ్డను బ్రతికించు అని ఏడ్చి ప్రార్థించింది. నేను మరణిస్తాన్న చివరి అంత్యక్రియలు జరపాలని బంధువులందరినీ పిలిచింది. అద్భుతంగా నా నుదిటి మీద వాపు తగ్గి శాంతంగా నిద్రపోవుట చూచింది. నేను పెద్దయ్యాక మా అమ్మ నీనెలా బ్రతికానో వివరించింది. మేముపెద్ద కులంలో జన్మించి హిందువులుగా నున్నందున చర్చికి వెళ్ళుటకు అనుమతి లేదు. క్రైస్తవ మతం స్వీకరిస్తే అందరూ చిన్నచూపు చూచేవారు.

1995లో నేను నా స్నేహితులతో దొంగతనంగా చర్చికి వెళ్ళి సండే స్కూలులో పాఠాలు క్రీస్తు గూర్చి వినేదాన్ని. నేను చర్చికి వెళ్ళకపోయినా నా యింటిలో నిర్భందించినా రహస్యంగా బైబీలు చదువుకొనేదాన్ని. మా అమ్మ క్రొత్త విశ్వాసం గూర్చి అలోచించుట మానివేసింది. నేను వాక్యంలో మంచి మాటలు చదివి ధ్యానించి ఆనందించేదాన్ని. నాకు యిష్టమైన వాగ్ధానాన్ని ఆశ్రయించాను. నేను వాక్యం కొరకు ఆకలి దప్పికలో తపనతో నుండి రెస్ట్‌రూమ్‌లో కూడా వాక్యం చదువుకొనేదాన్ని. అందరూ నిద్రపోవు సమయంలో ఆయనను ప్రార్థించేదాన్ని. ఆయన నా చేయిపట్టి నడిపించేవారు. 11వ తరగతిలో నాకిద్దరు క్రైస్తవులు స్నేహితులుండేవారు. వారు నా ఆత్మీయ ఎదుగుదలకు సహకరించేవారు. కాలేజీ ఆరంభించక ముందు ఒక గంట ప్రార్థించుకొనేవారము. నాపై ఎవరో చేతులుంచలేదు కానీ నాకే పరిశుద్ధాత్మ అభిషేకం అధికంగా వచ్చింది. దేవుని సన్నిధి కొరకు వాక్యం కొరకు చాల తపనతో నుండేదాన్ని. అందువల్ల పరిశుద్ధాత్మభిషేకం వల్ల నా జీవితము మారింది.

నా తండ్రి నేను యేసును ప్రేమిస్తున్నట్లుగా గ్రహించినను రాత్రివేళ యింటి నుండి బయటకు త్రోసేసాడు. ఖాళిగా న్ను రోడ్డున పడ్డాను. నా స్నేహితులు నన్ను గుర్తించి నా బందువుల యింట్లో దింపారు. ఆ రోజుల్లో మా నాన్నగారి వ్యాపారము పూర్తిగా కూలిపోయింది. మా ఫ్యాక్టరి సంపద అంతా యితరుల చేతికివ్వవలసివచ్చింది. మా నాన్న మమ్ములను వదిలి శ్రమలను తప్పించుకుని ఒంటరి వాళ్ళను చేశాడు. నేను పని చేసికొని ఆపనితో కాలేజీ చదువవలసి వచ్చింది. ఆ తర్వాత 3 సంవత్సరాలు చదువు ఆపివేసాను. నా ముఖంపై చిరునవ్వు తోలగిపోయింది. నా పడక దిండు కన్నీటితో తడిచిపోయేది. ఒక్క పూట భోజనము చేసేవారము. నేను యవ్వనంలో నుండి సిగ్గుపడే మనస్థత్వంతో నుండేదాన్ని. ఈ ఆర్ధిక ఒత్తుడులన్నీ తట్టుకోలేకపోయేవాడిని. ఈ పరిస్థితులన్నీ అద్భుతరీతిగా ఆశ్చర్యంగా మార్చారు.

రోమా 5:3,5

శ్రమలలో ఆనందించమని వాక్యం తెల్పుతుంది. శ్రమ ఓర్పు నీరిక్షణ కల్గిస్తుంది. ఈ నిరీక్షణ సిగ్గు పర్చనేరదని నేర్పింది. దేవుడు తన అపార కృపను కుమ్మరించారు. ఈ బాధల్లో ఆయన నన్ను మరింత సన్నిహితుల్ని చేసారు. నన్ను మంచిచ వ్యక్తిత్వంతో మార్చుదలిచారు. నాకు చర్చికి స్వేచ్ఛగా వెళ్ళే అవకాశం కల్గించారు. ఆ తర్వాత 22 పరీక్ష పేపర్లు వ్రాసి నా 76% మార్కులతో నా చదువు పూర్తి చేయగల్గాను. దేవుడు నా బంధువులు స్వకీయుల మధ్య ఆయన దయ ప్రసన్నతతో నిలిపారు. నా నమ్మకాలను గౌవించసాగారు. నా కుటుంబము ఏ పాపములో గాని దురలవాట్లలో పడకుండా కాపాడుకోగల్గాను.

నా తల్లి తన విశ్వాసాన్ని తిరిగి క్రీస్తులో నిలిపింది. నాకొక మంచి ఉద్యోగము నా 21 సంవత్సరాల వయస్సులో పొందగల్గాను. నన్ను యింటివారు గౌరవించుట మా నాన్న తిరిగి యిల్లు చేరుట అద్భుత అనుభావాల్ని దేవుడిచ్చారు. చర్చి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనగల్గాను. 2001లో న్యూ లైఫ్ అసెంబ్లీస్ ఆప్ గాడ్‌లో యువజనుల కార్యక్రమాల్లో పాల్గొని ఆత్మీయ మేము పొందాను. ప్రార్ధనలను నడిపించే ప్రార్ధనా సెల్‌లో చేరాను. ప్రముఖ పాత్ర వహిచాను. మంచి స్నేహితులను సంపాదించుకోగల్గాను. సువార్తను సాక్షాన్ని యితరులతో పంచుకోగల్గాను. నేను నా ఉద్యోగాన్ని విరమించి ప్రత్యేకంగా నడిపింపు దేవుడు యివ్వగలడని నిరీక్షించాను. నా పెండ్లి విషయము ప్రత్యేకంగా ప్రభుని ప్రార్ధించాను. శాంతిదూత అయిన క్రీస్తు నా తల్లిదండ్రులకు కూడా శాంతినిచ్చి సరియైన సమయంతో సరియైన వ్యక్తితో దేవుడు జతపర్చగలడని నమ్మాను. నా నమ్మకాన్ని బట్టి అద్భుతంగా నా పెండ్లి నిర్ణయించారు. క్రీస్తును నమ్మిన వ్యక్తిని భర్తగా స్వీకరించుటకు నేను ఎక్కువ శ్రమపడలేదు. అది దేవుని వల్ల కల్గిన కార్యాము. అందరికీ శాంతి లబించింది. రూతువలె నమ్మకంగా పని చూచుకుంటే ప్రభువే బోయాజును నీకు సమీపానికి తెచ్చి అందిస్తారు. యిదే నా అనుభవం.

యీ దినాల్లో చాలమంది యవ్వనస్తులు లోకాశలకు లోంగిపోతున్నారు. మగవారిని ఆకర్షించుటకు వింత వస్త్రధారణను ఉపయోగిస్తున్నారు. మనుష్యుల దయతో దేవుని దయలో మనము వర్ధిల్లాలని గ్రహించాలి. మన జీవితాల్లో మన సాక్షాన్ని నిలుపుకోవాలి. మన ప్రవర్తన, మన నడక, మన పొరపాట్లు మన మాట, మన వస్త్రధారణ యివన్నీ మన ప్రవర్తన వ్యక్తిత్వాన్ని తెలియజేస్తాయి. నిర్లక్ష జీవితం వల్ల చాల సమస్యల నెదుర్కొన వలసివస్తుంది. నా బాల్యం చాల చేదు అనుభవాలతో నిండియుండగా మీ కట్టి అనుభవాలు లేకపోవచుచ. మంచి దైవికమైన కుటుంబము

సంఘము, స్వేచ్ఛగా ఆరాధించగల అవకాశాలుండవచ్చు. మంచి స్నేహితులు మంచి ఉద్యోగము వసతులన్నీ లభించవచ్చు. యివన్నీ వుండగా నీ ఆశీర్వాదాలన్నీ నిష్ప్రయోజనం చేస్తూ వ్యర్థమైన చెడు సహవాసాలు జోలికిపోవద్దు. నీ జ్ఞానాన్ని స్వేచ్ఛను దర్వినియోగ పర్చవద్దు. కొందరు దుఃఖకరమైన యింటిలో జీవించువచ్చు. దీనిని బట్టి నీ జీవితం పాడుచేసికోవద్దు. యేసు నీకు మాదిరిగా నున్న గొప్ప హీరోగా నిలుపుటలో నీవు నీ నిజమైనసత్య దేవునిపై నమ్మకాల్ని మోసము పోకుండా జాగ్రత్త వహించు. ప్రభువు నిన్ను ప్రేమిస్తున్నారని గ్రహించు. నీవింకా దేవుని ప్రేమను రుచి చూడకపోతే నా అనుభవం నీకు మంచి నేర్పుగాక. ఆమెన్.

*** ***

## దురాత్మ శక్తులను దూరపరచేది యేసురక్తమని నమ్మాను.

**పర్మింధర్, పూరి.**

కీర్తనలు 91:13



కొదమ సింహములను నాను బాములను అణగద్రొక్కిదవు. యేసు పరిశుద్ధ నామములో మీకు శుభములు. యేసుక్రీస్తునకు నా నిండు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన.

"ప్రభువా, నన్ను నీవు నీ బిడ్డగా ఎన్నుకున్నందుకై వందనాలు. నీవిచ్చిన ప్రేమ, శాంతి పరిశుద్ధాత్మకై వందనాలు. ఆమెన్.

**పరిచయము:-**

నాపేరు పర్మింధర్ (సన్నీ). నా ప్రాంతము ఢిల్లీ, ఇండియా. నేను గతంలో సిక్కు కుటుంబంలో జన్మించి క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. నేను పంజాబ్‌లో బాటూలా ప్రాంతంలో జన్మించాను. సినిగెరియాలో కూడా నివసించాము. మాది క్రైస్తవ కుటుంబము కాదుగానీ, మా మతంలో భక్తితో ఉండేవారము. ఎవరికీ బాధ కల్గించే వారము కాదు. మా నాన్నగారు లెక్కల చెపు లెక్చరర్‌గా ఉండేవారు. అమ్మ యింటిపని చూచేది. చాల మంచి ప్రేమతో ప్రేమించేది. మేము మా కుటుంబుమలో

5 మంది వుండేవారము. చిన్న తమ్ముడు పెండ్లయిన సోదరి ఉంది. మేమే మా కుటుంబము క్రీస్తును తెలిసికొను సందర్భమేమనగా మా అక్క జీవితంలో విలువైన ఘట్టము అద్భుతములను బట్టియే.

**సోదరి జీవితంలో అద్భుతము :-**

1998వ సంవత్సరములో మా సోదరి మరణపు అంచులను తాకినపుడు ఒక్క ఫోను ద్వారా క్రైస్తవ భక్తుని ప్రార్ధన వల్ల హిందూ కుటుంబీకులమైన మేము నిజమైన దేవుని కనుగొన్నాము. గతంలో ఎన్నో సంవత్సరాలుగా హిందూ పూజలెన్నో చేసాము. గురువులను సన్మానించి ఆశ్రయించాము. కానీ యేసు విజేతగా మా జీవితాల్లో గొప్పగా నిలిచిపోయారు. 1980వ సంవత్సరంఓ సైతాను శక్తులచే తీవ్రంగా పీడించబడినది. ఆరోజుల్లో జ్యోతిష్కులు, పండితులు, మహ్మదీయు మతగురువులు, దేవాలయాలు, దర్గాలు గురుద్వారాలు యివన్నీ తిరిగాము. ఎక్కడా విడుదల లభించలేదు. మీ కుటుంబానికి కుటుంబ బాబజీ చాల దయగలవాడు వరా కొరకు వేదాలు మంత్రాలు చెప్పేవాడు. సిక్కు మత గ్రంధాలు ధ్యానం చేసేవారము. మీకీ పరిస్థితిలో ఒత్తిడి, అశాంతి, విశ్రాంతి లేని స్థితి, వాగ్వాదాలు, యివన్నీ సంభవించాయి. యీ బంధాల నుండి మాకు విడుదల లభిస్తుందా లేదా అని చాలా దుఃఖపడేవారము. రాత్రివేళ నల్లని చీకటి నీడలు మా చుట్టూ వెంటాడేవి. మీ అమ్మగారికి తరచుగా కనబడేవి. రాత్రి వేళల్లో నిద్రవుండేది కాదు. ఎవరూ కనబడేవారు కాదుగానీ ఎవరో సంచరిస్తున్న భావముండేది. మా అమ్మ చిన్నతనం నుండి సిక్కు ఆచారాల్లో ఏమి తినకూండా ఉపవాసంలో సిక్కు వేదాలు చదివి దేవాలయాలో పూజలు నిష్టతో చేసేది. యింట్లో వుందని ఎన్నడనూ ఆలోచించని మా నాన్న కూడా నమ్మారు. సిక్కుమత గ్రంధాలు కొన్నిసార్లు మాత్రమే వాటిని ధ్యానిస్తే ఉపశమనము కల్గేది. గురువుల పటాల ముందు ఎన్నో గంటలు నిలిచి ప్రార్ధన ధ్యానాలు చేసేదాన్ని. ఈ సైతాను శక్తి ప్రభావవము విభిన్నంగా ఉండేది. ప్రమాదాలు గానీ అనారోగ్యంగానీ సంభవిచేది. నా చదువు, నా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తూ బాధించేది. శాంతి, స్వేచ్ఛకై తపించేదాన్ని. నెలల తరబడి పానీయలతో బ్రతికేదాన్ని. తరచుగా కడుపులో నొప్పి వచ్చేది. ఎవరూ కారణం తెలిసికోలేకపోయేవారు. 1992 వ సంవత్సరంలో నా బరువు తగ్గిపోయింది. నేను సిక్కు గురువులను సూటిగా ప్రశ్నించాను. మీకు శక్తి ఎంతవరకు వుంది? మా బాధలు తొలగించలేరా? మీ బాధలు మీకు వాటిని రాయివలె అడ్డుగా నిలిచాయి. శాశ్వతంగా తొలగించుట కుదరదు. వాటినోక అంచుకు తెచ్చి వుంచగలము అంతే అన్నాడు. కనీసం ఆ జవాబుకై నెమ్మది పొందాను. ఆ బాధలట్లు బాధించు చుండగా

మా యిల్లు అమ్మడం జరిగింది. అది 1992 వ సంవత్సరములో దగ్గరగా నున్న యింట్లోకి చేరాము. మా ఆంటీ రాకపోకలు ఆగలేదు. 1998లో మా ఆంటీ స్వటరు వాడునపుడల్లా మా అక్క ఆరోగ్యం గణనీయంగా దిగజారిపోయేది. మరలా గురువులను అశ్రయించాము. మా అక్క ముఖం ఛాయ తగ్గిపోయేది. ఆమె కండ్లు భయంకరంగా మారాయి. ఏవో పిచ్చి చూపులు మాయగానున్నట్లు కన్పించేది. మా పిలుపుకు జవాబునిబ్బని మరోలోకంలో వుండేది. అక్కా, నీవు చెడు సహవాసంలో ఉన్నావా? అని ప్రశ్నించాను.

నా శరీరము నల్లగా మరింది. ముఖమంతా ముడతలు వచ్చేసాయి. కాఫీగానీ టీగానీ నోటిలో పెట్టుకోలేకపోయాను. సమోసా కూడా తినలేకపోయేదాన్ని. మా అక్క దగ్గు వచ్చి దగ్గినందున చాల బలహీనమైన మరణ స్దితి చేరేది. యీ సైతాను శక్తి ప్రభావాలన్నీ మా యింట్లో వున్న ఆంటీ ప్రయోగించేది. ఆమె మాతోనే నివసించేది. ఒకసారి స్వెటర్ బహుమతిగా నిచ్చిన తర్వాత అక్క దానినుపయోగించగానె కూలిపోయింది. మా తమ్ముడు కూడా ఈ శక్తులకు బలైపోయాడు. మా పరిస్థితులన్నీ గమనిస్తూ మా తల్లి దుఃఖంచేల బాధ కల్గించేది. ఆమె శ్రమను చూచి చాల బాధతో ఏడ్చేదాన్ని. మా కుటుంబం పట్ల అసూయతో మా కుటుంబం నాశనమవ్వాలని పట్టుదలతో నుండేది అది బహిరంగంగా ఒప్పుకొన్నది. మా అమ్మకు దర్శనాల్లో ఎవరీ పనులు చేయిస్తున్నరో తెలిసేది. ఈ బాధలను తీసివేసే శక్తి సిక్కు పూజలలో లేదుగాని కారణం తెలిసేది. అక్కకు నీళ్లందించి ధైర్యం చెప్పారు. ఆక్షణంలో మా అక్క అమ్మ ఒడిలో పడిపోయి కూలిపోయి సృహ కోల్పోయింది. మా అమ్మకు మతిపోయి పిచ్చి కేకలు వేస్తూ, “నీ అక్క యికలేదు. ఆమె పని అయిపోయింది” అంటూ అరిచింది. మా ప్రక్కగా నున్నసిక్కు డాక్టరును పిలిపించాము. కళ్ళు పట్టి చూస్తే ఆమెకు కదలిక లేదు.

**అద్భుతమైన ములపు, దేవుని ప్రణాళిక :**

నా అక్క అచేతనంగా పడి వుండగా వెంటనే నేఉ మధ్యగదికి చేరి, మా అక్కను ఎలా బ్రతికించాలో ఆలోచించసాగాను. అది దేవుని ప్రణాళికయే. గతంలో నేను 3 నెలల డిప్టమో చదివే రోజుల్లో నాకు క్రైస్తవ స్నేహితులుండేవారు. వారి ద్వారా విన్సంట్ అనే భక్తుడు శక్తిమంతుడనియు ఆయన క్రీస్తు నామంతో ప్రార్థిస్తే దేవుడు తక్షణము వింటాడని తెల్పారు. నా డైరీ వెదికాను. వెంటనే ఆ పుస్తకము ఆయన ఫోన్ నెంబరు లభించింది. మా ఆంటీ అక్కకిచ్చిన స్వెట్టరు పై మరలా

కాల్చబడిన బూడిద జల్లబడింది. అది మాకు తెలిసింది గానీ దానిని, దాని దోషాన్ని తొలగించుట మా వేదాలకు శక్తి లేదని ఒప్పుకున్నాడు. మాకు గొడ్డలిపెట్టు వంటి సత్యము తెలిసి చాల దుఃఖపడ్డాము. మా గురువు మమ్ములను తప్పించుకొని తిరిగేవాడు. ఇక మీరే మీ ప్రార్ధనలు చేసికోవచ్చునన్నాడు. ఆ దుష్టశక్తులు ఆయనపై ప్రభావము చూపిస్తాయని ఖంగారుపడ్డాడు. ఒక రోజు మా అక్క చాలా భయపడుతూ, మా కుక్కను హత్తుకొని ఖంగారుగా చెప్పినదేమనగా ఒక గడ్డమున్న వ్యక్తి సమిపించి నన్ను ఒక ప్రత్యేకంగా ఒక సమయంలో నన్ను తీసికొని వెళ్ళిపోతానన్నాడని తెల్పింది. 4.30 గంటల ఉదయకాలంలో లేచి కిటికీ దగ్గర నిలిచి ఒక వ్యక్తి నన్ను చూస్తూన్నాడని తెల్పింది. మా మామయ్య అమ్మ అక్కను దగ్గరకు తీసికొన్నారు. ధైర్యం చెప్పారు. వెంటనే ఆయనను ఫోను చేసాను. నీనెవరినో గుర్తించలేదుగానీ దేవుని సేవకుడు వినయంతో విధేయతలో నుంటాడు. గనుక ఏ సమస్యలో నున్నానో అడిగారు.

నా అక్క చలనం లేని స్థితిలో పడి వున్నది. మీరు ప్రార్థింగచలార? సరిగ్గా 5 నిమిషాలు మాట్లాడాను. నీవెళ్ళి నీ అక్కను గమనించండి అన్నాడు. ఆ క్షణంలో ఆమె కళ్ళు తెరిచింది. హల్లెలూయా. మీ అక్కను యేసయ్య అకారమ్మా. నూతన జీవితము యేసు యిస్తున్నారని తెల్పాడు. అంతేకాదు. కొంత సమయమిస్తే ఆమె కోలుకోగలదని తెల్పారు. యేసుకు అసాధ్యమైదేమి లేదు. సర్వశక్తి మంతుడు సమస్తము తెలిసినవాడు స్వస్థపర్చు యేసు నా అక్కను దర్శించాడు. "అమ్మా, మీ యింట్లో బైబీలున్నదా? కాస్త ఆలోచించాను. బైబీలు గూర్చి నాకొక గత చరిత్ర ఉంది. 1992వ సంవత్సరములో మేమంతా ఉమ్మడి కుటుంబంగా నివసించేవారము. ఐ.ఐ.టి కోర్సులో వార్షిక వేడుకల సమయంలో రోడ్డుపై తిరిగి వచ్చు వేళలో కొందరు అమెరికాకు చెందిన యవ్వనస్తులిద్దరు, 20 లేదా 23 సంవత్సరాల వయస్సున్నవారు కన్పించార. మాకు వింతగా తోచి వారిని సమీపించాము. మీరు ఎక్కడ ఏమి చేస్తున్నారని ప్రశ్నించగా, యేసుక్రీస్తు సువార్త బోధిస్తున్నాయని తెల్పారు. మీకు క్రీస్తు గూర్చి తెలుసా? అని అడిగారు. క్రిస్మస్ పండుగకు దేవుడనా? అన్నాను. నమ్ముటలేదు గాని అన్ని మతాలు గౌరవిస్తాము అన్నాను. మేము యేసు నామంలో ప్రార్థిస్తూ మా తలలు వంచి కండ్లు మూస్తారా? ఒక చేయి మీ హృదయంపై నుంచండి అన్నారు. మీరు మంచి మాటలతో ప్రార్థించారు. పరలోక ప్రార్ధన చెప్పారు.నల్లగట్టి వున్న పుస్తకాన్ని బహుమతిగా యిచ్చారు. అదే గిడియన్స్ క్రొత్త నిబంధన బైబీలు గ్రంధము.ఆ దినాల్లో మా యింట్లో వారికి చాల ఉత్సాహంగా తెల్పాను. ఆ పుస్తకాన్ని చదవాలని ప్రయత్నించగా ఏమి అర్ధం కాలేదు.

సువార్తలు కవుల వలె తోచాయి. యిది పరిశుద్ధ గ్రంధ లేఖనాలు కాకపోవచ్చు ఆత్మీయంగా తోచాలి కదా! అని తలంచాను. తిరిగి యీ పుస్తకము యిచ్చేయాని తలంచాను. ఎలా వదిలించుకోవాలని చూచాగా కుదరలేదు. పాత పుస్తకాలు కొనే వాడికిద్దామని ప్రయత్నించాము. ఆ తర్వాత దాని విషయాలుపూర్తిగా మర్చిపోయాము. 1992లో ఆ యిల్లు అమ్మేసాము. అనుకొని రీతిగా ఆ పుస్తకం మీతో క్రొత్త యిల్లు చేరిన్లు గమనించాము. "బాబూ, నీవు బైబిలు చూచావా? మాయింట్లో నల్లట్ట పుస్తకముండాలి చూస్తానండి అన్నాను. అద్భుదరీతిగా వెంటనేనేను ఆ పుస్తకాన్ని చూడగల్గాను. గిడియన్ న్యూటిస్ట్‌మెంట్ పుస్తకము దొరికిందని తెల్పాను. వెంటనే బైబిలు చివర కీర్తనలు సామెతలు వున్నాయి. 41, 91, 23, 35 అధ్యాయాలను కీర్తనలో పేజీలు తీసి చదివి అక్క వినే రీతిగా గట్టిగా ఉచ్చరించాలని హెచ్చరించాడు. జాకబ్ సతీమణిగారు ఆయన గృహంలో దైవ వాక్యబోధన జరుగుతుందని తెల్పారు. దేవునిక కృతజ్ఞత తెల్పడని కూడ సలహాయిచ్చారు. ఆ తర్వాత కీర్తనలు మా జీవితంలో ఒక భాగంగా ధ్యానాంశముగా గౌరవంగా చదువుకుంటున్నాము. మా అక్క ఆరోగ్యము కుదుటపడింది. మేమంతా ప్రార్ధనకు వారింటికి వెళ్ళాము. మా జీవితాలకు క్రొత్త శకము ఆరంభమైనంది. ఆ ప్రార్ధనలో అందరూ గట్టిగా అరుస్తూ స్తుతి చిల్లిస్తూ ప్రార్ధన చేస్తూ ఆరాధించుట చాల వింతగా తోచింది. మేము వింతగా ముఖాలు చూచుకున్నాము. మేమారాధించే క్రమము వేరుగానుందని తలంచాము. కాని మా అక్కకు చర్చిలో మంచి దర్శనము కల్గింది. మంచి వ్యక్తిలో వివాహమయింది. అందమైన జీవితం ఆరంభించింది. ఆమె ఆరోగ్యముతో పాటు నా ఆరోగ్యము సరియై ఆనందంతో జీవించసాగాము. మా విశ్వాస జీవితాన్ని బట్టి స్వకీయులు స్నేహితుల నుండి విమర్శలు పోరాటలుఆరంభమయ్యాయి. సజీవుడైన సృష్టి కర్తతో మేము అతి సన్నిహితులుగా జీవించగలమని ఎన్నడూ తలంచలేదు. యితరుల కొరకు కూడా మేము ప్రేమించి విజ్ఞాపన ప్రార్ధనలు చేయగలమని తలంచలేదు. చాలమందికి క్రీస్తుశక్తి, ప్రభావము ప్రేమ గూర్చి వివరించసాగాము. మా ఇంట్లో ప్రతివారము ప్రార్ధన సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాము.

బైబిలులో కనుగొన గల్గిన వాగ్ధానాలు మరెక్కడైనా చూడలేమని నమ్మాము. పాపముల నుండి విమోచించగల వారెవరూ ప్రపంచంలో ఏ గురువు లేరని నమ్మాను. ఎందరో మహాను భావులు ఈ లోకంలో జన్మించి మంచి చేయవచ్చు గురువులు గానీ ఎవరైనా పాపమును గ్రహించలేరు. ఏ దేవుడూ దేవుళ్ళని పిలిపించుకొని ఆరాధించేవారు. దెయ్యపు శక్తి నుండి మా అక్కను రక్షించలేపోయారు. పాపాలు క్షమించు అధికారం

కలవారు కారు. నిత్యజీవం పట్ల నిరీక్షణనివ్వలేదు. యేసు మాత్రమే చనిపోయి సిలువ మరణం పొంది తిరగి లేచారు. సైతాను మరణం పొంది తిరగి లేచారు. సైతాను శక్తులను జయించారు. సజీవుడై మనలను సంరక్షిస్తూ మన ప్రతి ప్రార్ధన ఆలకించగలరు. నిజమైన గురువు యేసే. నీనే పునరుద్ధానము జీవమునైయున్నానన్నారు. నన్ను నమ్మిచో మరణం లేదుగాని జీవిస్తారు. ఎంత గొప్ప నిరీక్షణ! అవధులు లేని ప్రేమలో ప్రేమించే దేవుడు మనకున్నారు. నియమాలు పరిధిలు లేని ప్రేమ చూపిస్తారు.

1998 నుండి ఆత్మీయంగా మా ఆత్మీయ ఎదుగుదలలో క్రమమొంది శ్రమలున్నను నిన్ను విడువను. ఎడబాయనని తెల్పిన దేవుడన్నాడు. ఆయన చిత్త కృప ద్వారా పరిశుద్ధత్మ నడిపింపులో నిత్యము నడిపిస్తున్నారు. కొంతకాలము క్రితము మా యింటిలోనె సహవాసాన్ని ఏర్పాటు చేసి రక్షణ పొందిన హిందూ కుటుంబాన్ని ఆహ్వానించాము. ఎన్నో అద్భుతాలు మాపట్ల ప్రభువు చేసారు. గతంలో చేసిన పండుగలు దీపావళి వంటివి చేయలేదు. యింటి ప్రక్క వారు కొందరు బంధువులను పిలిచి ప్రార్ధించమని అడిగారు. దేవుడు మా ప్రార్ధనలాలకించాడు. మరొక కుటుంబము ప్రభువు తెలిసికొనుటకు సిద్ధంగా ఉంది. నా తల్లి సంపూర్ణంగా ఆత్మలో నింపబడివుంది. ఆమెకు ఆత్మ వివేచన వరము ప్రభువిచ్చారు. యితరులు జీవితంలో ఏదైనా వివరంగా చెప్పగల్గుట ఆశ్చర్యం కల్గిస్తుంది. చాల మందికి ప్రభువు నా తల్లికి యితరుల ఆత్మీయ అవసరాలు తెలియజేసి సువార్త బోధించుటలో సమయము గడిపుచుండుట ప్రభువును ప్రేమించు పనియే. ప్రభువు మన పట్ల చూపిన ప్రేమకు ఏమివ్వగలము? నా గుండె చీల్చి చెప్పాలనే ఆశ ఉంది అంతగా ప్రభువుని ప్రేమించగలను. ఎందరో యింకనూ చీకటిలో జీవిస్తూ నిజదేవుని ఉనికి గ్రహించేలేనివారిగా నున్నారు. క్రీస్తు మీ కుటుంబము పట్ల చూపిన ప్రేమను వర్ణించుటకు మాకు మాటలు చాలవు. మా అక్కను రక్షించిన క్రీస్తు శక్తి మా చీకటి బ్రతుకులను మార్చింది. మరణం నుండి జీవమిచ్చింది. స్వంత వారే మా నాశనం కోరి చేతబడి చేసి వివిధ కష్టాలపాలు చేసిన పాడులోకం భయంకరమైంది. ఎవరూ రక్షించలేని నిస్సహాయులమయ్యాము. కానీ ఏ గురువు ఏ పూజలు మాకు రక్షణ యివ్వలేదు. కేవలము క్రీస్తు నామంలో చేసిన ప్రార్ధన విజ్ఞాపన జీవితాల్ని గొప్పగా మార్చగల్గింది. అట్టి క్రీస్తును అందరూ రక్షకునిగా స్వీకరించాలి. సిక్కుమతం నుండి క్రైస్తవ మతంలోనికి మార్చగల్గిన శక్తి యేసునామమే. నీ రక్తమే నన్ను శుద్ధీకంచున్. నీరక్తమే నా బలం.

*** ***

# ప్రభుని దర్శనము ద్వారా తిరిగి నడిచాను.

**లెన్ని, లెట్టి.**

యెషయా 35:5

"గ్రుడ్డివారి కన్నులు తెరవబడును. చెవిటి వారి చెవులు విప్పబడును. కుంటివాడు దుప్పివలె గంతులు వేయును".



క్రీస్తు దేవుడు జనులు ధన్యులు. గొప్ప అద్భుతాలు చవిచూస్తారని నా జీవితమే సాక్షము. నాపేరు లెన్నీ, నా 15వయేట ప్రమాదానికి గుయ్యాను. నా తల్లి విశ్వాసము, భక్తుల ప్రార్థన సందేశాలు, క్రీస్తు ప్రేమ నన్ను తిరిగి నడిచే ధన్యతను ప్రసాదించాయి. నా తల్లి నా కొకు చాల ప్రయాసపడింది. ఆమె అనుభవం నా స్వస్థతకు ప్రధాన అంశమైనందున ఆమె సాక్షము వివరిస్తాను.

నా పేరు లెట్టి మారెల్లి. ఆమెరికాలో పెన్సిన్ వెలియాలో నివసిస్తున్నాను. నా జీవితంలో సుదీర్ఘ రాత్రి నేను న ఆ15వ సంవత్సరాల వయస్సున్న నా బాబు గదిలో సుదీర్ఘ ఆలోచనలు బాధ చింత ఆవరించగా గడిపాను.

అది (Rehab Hospital) రిహేబ్ హస్పటల్, ఆపరేషన్ తర్వాత చికిత్స చేయు ప్రాంతము. ప్రశాంతంగా ననన వాతావరణము నా కుమారునికి ప్రమదములో వెన్ను విరిగి తీవ్రంగా గాయనపడ్డాడు. లేచి నడవలేని స్థితిలో మండము మీద గడిపే స్తితి కల్గింది. అప్పట్లో నేను 6వ తరగతి ఉపాధ్యాయినిగా ఉద్యోగము వదిలిపెట్టాను. నా భర్త యిద్దరు కుమార్తెల ఆలనాపాలనా వారికే వదిలేసాను. నా ప్రాణమంతా మంచం మీద అసహాయ స్థితిలో నున్న నా కుమారినతో అంకితమయ్యాను. ఒకరోజు మంచులో స్నేహితులతో ఆటలాడే సమయంతో గుండె భాగము నుండి క్రింది వరకు చలనము లేని స్థితి సంభవించింది. నేను ఆస్పత్రి గదలో నిద్రరాని రాత్రి వేళల్లో నేను నమ్మిన నా ప్రభుని ధ్యానిస్తూ ప్రార్థనలో గడుపుట ద్వారా సమయము వెచ్చించుట కలవాటయ్యాను.

ఒకరోజు ఫిబ్రవరి నెల వాలంటైన్ వేడుక సమయంలో నేను నా భర్తతో మంచి పార్టీలో వినోదంగా గడిపే రెస్టారెంటులో నుండగా అపరిచిత వ్యక్తి నుండి ఫోను వచ్చింది. "మీ అబ్బాయి మంచులో పడిపోయి నేకు ఒరిగిపోయి తీవ్ర

ప్రమాదస్థితిలో నున్నాడు. యాక్సిడెంట్ వల్ల అసహాయస్థితికి చేరాడండీ” యిపుడు ఎమర్జెన్సీ వార్డుకు చేర్చాము రండి” అని తెల్పారు. పరుగెత్తి మేము ఆస్పత్రి చేరగా లెన్నీ వెడ్డె పెద్ద పట్టీతో కన్పించాడు. బగ్గరగా ఏడ్చాను. “అమ్మా, నేను బాగున్నాను. నాకేమి నొప్పి తెలియడం లేదు. క్రింద భాగమంతా స్పర్శలేదు అని ప్రశాంతంగా చెప్పాడు. ఆపరేషన్ కై సిద్ధం చేసారు. ఆ సమయమంతా నా రక్షకుని ధ్యానంలో ప్రార్ధనలో కన్నీరు కార్చాను. డాక్టర్లు తుంటి ఎముకను కొసి తీసారు. వెన్నెముక కీలక భాగమైన మెడకు అమర్చామని తెల్పారు. యీ ఆకస్మిక ప్రమాదస్థితిలో మా కుటుంబము యీ శ్రమను తట్టుకొనె ధైర్యాన్ని ప్రసాదించమని తల్లిగా ఏడ్చి ప్రార్థించుట తప్ప నేను చేయగల్గిదేమి లేదు. డాక్టరు చెప్పినదేమనగా “చూడండి, మీ అబ్బాయి ప్రమాదము, గాయాలు గతంలో ఎవరికైనా జరిగిన ప్రమాదం వంటిది కాదు. ప్రతి ప్రమాదమూ, విభిన్నాలు ఆపరేషన్ పూర్తయిన వెంటనే (Rehab Center) ఎక్సర్‌సైజులు చేయించు పునరావత కార్యక్రమాల నిర్వహించు ఆస్పత్రికి చేర్చారు. రోజులలో చికిత్స కాదుగానీ కొన్ని నెలలుగా ఆ ప్రాంతంలో గడిపాము. ఎన్ని గంటలు చికిత్స జరిగిననూ, తిరిగి నడిచి తిరిగే సూచనలేమి కన్పించలేదు. మెదడు యిచ్చే సందేశాలననుసరించి కాలుకదపాలి. కడ్డీల సహాయంతో లేచి నిబడాలంటే అతి క్లిష్టంగా తోచేది. ఇక డాక్టర్లు చెప్పినదేమనగా 95% తిరిగి నడిచే అవకాశాలు లేవు. 5% మాత్రమే ఛాన్సు వుందని చెప్పేసారు.

నాకు తెలిసిన సత్యమేమనగా 5శాతము అవకాశమున్నది. అదే విశ్వాసంతో దేవుని సన్నిధిలో గోజాడి ప్రార్థించే అవకాశము కల్గించింది. నా కమారుడెపుడూ సర్దాగా ఉండేవాడు. యితరులను నవ్విస్తూ నవ్వుతూ ఉండేవాడు. నేను నా బిడ్డకు ధైర్యము చెప్పే అవకాశమివ్వకుండా నా బిడ్డ నాకు ధైర్యము చెప్పి సంతోషపెట్టుటకు ప్రయత్నించేవాడు. నా కుమారునికి ఆటలంటే ప్రాణము. బేస్‌బాల్, పుట్‌బాల్, బాస్కట్ బాల్ యివన్నీ సర్దాగా యిష్టంగా ఆడేవాడుగాని ఇప్పుడు మంచము మీద పరుండి కాళ్ళు కదపలేని దుస్థితికి చేరాడని నాకు చాల చింత, బెంగతో కుమిలి ఏడ్చేదాన్ని. ప్రతి ఆటలో నేర్పించే కోచ్ చేసే ప్రముఖులతో నా బిడ్డకు సుపరిచిన అనుభవాలున్నాయి. ఒక రోజు నా కుమారునికి చికిత్స చేసే వ్యక్తి పలుకరించి “బాబూ, నీ యింటి పేరు (Martelli) మార్టెల్లీ అన్నారు కదా! ప్రముఖ బాస్కెట్ బాల్ కోచ్‌గా నున్న (Phil Martelli)ఫిల్ మార్టెల్లీ గారు నీకు సమీపబంధువా? అని ప్రశ్నించాడు. ఫీల్‌గారు సెయింట్ జోసెఫ్ విశ్వ విద్యాలయంలో ప్రముఖుడు. ఆయన ఫిలడెల్ఫియాలో వుంటారు.

ఆయన ప్రతిభ దేవమంతా మంచి క్రీడాకార్లను తర్ఫీదు చేయగల సమర్ధత గలవాడని పేరుంది. వెంటనే లెన్నీ జవాబుగా, లేదండి కానీ నాకు పరిచయం కల్గి నన్ను కలిస్తే, నేను చాల ఆనందిస్తాను. ఆయన పేరు తెలసు అని తెల్పాడు. ఆయన వెంటనే ఫిల్ గారి ఆఫీసుకు ఫోన్ చేయగా ఒక గంటలో తగిన జవాబు వచ్చేసింది. నా కుమారుని ఆనందం రెట్టింపు కాగల జావాబుగా “ బాబూ , నేను నిన్ను చూడడానికి వాస్తను. సరిగ్గా బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు అనుకూలమేనా? అని ప్రశ్నించారు. అనుకొని రీతిగా ఆఫోను నేను అందుకున్నాను. నా కుమారుడి లెన్నీ వింత ఆశలు పెట్టుకున్న తర్వాత ఫిల్‌గారు రాలేకపోతే నాబిడ్డ నిరుత్సాహపడగలరని తలంచి, ఆకస్మాత్తుగా ఆయన ప్రవేశం నా కుమారుని ఆనందపర్చాలని తలంచి ఓర్పుగా వేచియున్నాను.

అనుకున్న రీతిగా చెప్పినట్లే సరిగ్గా బుధవారం నాలుగు గంటలకు నా కమారుని దర్శింఇచ ఆదరించుటకు ప్రముఖ ఆటగాడు విచ్చేసారు. సరిగ్గా మగతగా నిద్రలో నున్న నా కుమారుడు ఫిల్‌గారిని చూడడంతో అవాక్కయ్యాడు. ఆనందోత్సాహంతో కరచాలనము చేసాడు. పేరు ఒకటైనా ఏ రీతిగా బంధువులు కానప్పటికీ ఎంతో ఆప్యాయత కనపర్చి బాబూ లెన్నీ, నీకు ఆస్పత్రి చికిత్స ప్రోత్సాహకంరగా ఉందా? అన్ని ప్రశ్నించాడు. “నేను యింకనూ నడవలేని స్థితిలోనె ఉన్నానండి” అని తెల్పాడు. బాబూ లన్నీ, నీవు త్వరలో నడుస్తావు. నిన్ను నేను నా ఆటలాడే గ్రౌండ్‌లో సెంటరులో నాతో నిన్ను నిలబెట్టి అభిమానులందరి సమక్షంలో చేతులూపి ఆనందంగా కన్పించుటకు సిద్ధపడు. త్వరలోనె యీ అనుభవంకై ఎదురుచూడు. సరేనా? యీ మాటలు నా కుమారినిలో క్రోత్త జీవాన్ని కల్గించాయి. “సరేనండి, తప్పక త్వరలో కలుద్దాము. ధన్యవాదాలు” అన్నాడు. ఆరోజు మొదలు నూతన ఉత్సాహంతో శ్రమలో ప్రాక్టీసు చేయుట కారంభించాడు. ఆ తర్వాత తరచుగా ఫోనులో ఫిల్‌గారు మాట్లాడి ధైర్యం చెప్పేవారు. లెన్నీ స్నేహితులు తరచుగా వచ్చి ఆనందపర్చేవారు. ఆస్పత్రిలోనే పాఠాలు నేర్చుకోనేవాడు. నావంతు ప్రార్ధనా భారం పెరిగింది. స్వస్థత 51% మాత్రమేనన్న నిరీక్షణ నన్ను నిలిపింది. ఒక రోజు నా కుమారుని దర్శించి ప్రార్ధించిన విశ్వాసి ఒక ప్రార్ధన వ్రాసిన కార్డును నా చేతిలో నుంచింది. ఆకార్డు పై ఒక పునీతుని ఫోటో ఉంది అయన పేరు ఫ్రెడ్రిఫో ఇటలీ వాస్తవుయడు. గొప్ప భక్తుడు. ఆయన ఫోటోతో పాటు ఆయన ఆదర్శాలు ముచ్చటగా మూడు మాటలున్నాయి. (Pray, Hope and don't worry) ప్రార్ధించు, నిరీక్షించు, చింతవద్దు. నా బిడ్డ నడవలేని స్థితిలో నుండగా ఎలా చింతించకుండా వుండగలను?

ఎన్నో రీతులుగా కనిపెట్టి అసిపోయాను. లెన్నీ వున్న కిటికీ గుండా కొంచెము వెలుతురు కన్పించగా కార్డు మీద మాటలన్నీ మళ్ళీ చదివాను. ఆ కార్డు చివర ప్రింటు చేసివున్న ప్రార్ధన కన్పించగా ఆశతో చదివాను. ప్రభూ, నమ్మకంతో నీదరి చేరాను.

నా బిడ్డ స్వస్థతకై తగిన కృపనివ్వండి. ఇదే మాటలు నా కొరకే దేవుడు తగిన సమయంలో అందించాడనే నమ్మకంతో పదేపదే చదువుట కారంభించాను. ఆ ప్రార్ధన అతి క్లుప్తంగా వుంది గానీ నేను కొరిన స్వస్థత చాల పెద్ద కోరికగా నా ముందుంది. నాకు నిద్రలో కూడా అదే ప్రార్ధన వల్లించసాగాను. ఆ రాత్రి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాను. మగత నిద్రలో నుండగా నేను నా కుమారుడు మాత్రమే కాక మరొక వ్యక్తి నా గదిలో నుండుట గమనించాను. ద్వారము ప్రక్కగా ఒక స్పష్టమైన వ్యక్తి ఆకారాన్ని గమనించాను. సరిగ్గా గుర్తించుటకు ప్రయత్నించాను. ఆ వ్యక్తి డాక్టరు కాదు. నర్సుకూడా కాదు.

ఒక వ్యక్తి పొడవైన అంగీ ధరించి వున్నారు. ఆ అంగీ చాల మెత్తగా వుండి. నడుమునకు త్రాడు కట్టి ఉంది. ఆ వ్యక్తి వునికి వల్ల గదంతా వింతైనా శాంతి, కాంతి కన్పించింది. మెల్లగా ఒక చేయి నా కుమారుని కుడి కాలును తాకింది. అదేకాలు సరిగ్గా నిలువలేని స్థితిలో బాధ కల్గించేదిగా వుండేది. ఆ చేయి ఆ కాలుపై నెమ్మదిగా నిలిచింది. ఆ తర్వాత మెల్లగా ఆ చేయి కాలికి దూరమైంది. ఆ ఆకారము కదిలి గది నుండి దూరమగుట గమనించాను. ఒక్కసారిగా ఊపిరి బలంగా పీల్చుకున్నాను. ఏమి వింత? ఏం జరిగింది. నిజంగా నేను చూచింది భూమిపై జరిగే అద్భుతమేనా? అనిపించింది. వెంటనే ఆ ప్రార్ధన కార్డును తీసి గమనించి ప్రార్ధించు, నిరీక్షించు, చింతవద్దు. ఒక్కసారిగా ప్రశాంతత కల్గింది.

ఒక్కసారిగా నాలో నుండి బాధించిన చింత మొత్తము నాలో నుండి తీసివేయబడి, భారమంతా తొలిగిపోయిన భావన కల్గింది. మెల్లగా నా కళ్ళు మూత పడగా నిద్రించాను. నా నమ్మకంలో క్రీస్తు ఉనికిని నేను చూచానా? లేదా పటంలో నున్న పునీతుని ఆకారమా నాకు తెలియదు. దేవుని సన్నిధిని అనుభవించుట నిజమైన అనుభవం. ఏది ఎట్లున్నా, ఆ తరువాత రోజు నేను అద్భుతాన్ని చూచాను. నా కుమారుడు లెన్నీని చిక్సి నిమిత్తము నడిపించే ప్రయత్నంలో యిద్దరు నర్సులుధెరఫీ చేయటకు నడింపించే ప్రయత్నంలో బరువును కాలిపై మోపారు. అద్భుతంగా నా కుమారుడు కాలు చక్కగా నిలిపాడు. క్రొత్త విధములో నన్నేమి చేయమంటారు? అని అడిగాడు. నడిచేసెయ్ అన్నారు. మెల్లగా ఒక్కొక్క అడుగు వేస్తూ ముందుకు సాగాడు.

ఆ హాలే పొడుగునా అడుగులు వేసేసాడు. కాస్త చేయూత అందుకొవలసిన వచ్చింది. "ఎలా నడవగల్గావు బాబూ" అని అడిగాను. నేను నడిచాను అమ్మా, అదంతే అంటూ కళ్ళల్లో నీరు నిండగా అరిచి చెప్పాడు. ఆ రోజు మొదలుకొని నా కుమారుడు మెల్లగా నడుచుట కారంభించాడు. చివరకు సన్నని కఱ్ఱలు చేయుతగా తీసికొని స్వయంగా ఎవరి సహాకారము లేకుండగనె నడుచుట నిజంగా ఒక గొప్ప అద్భుతమే. 95% లెన్నీ నడిచే యోగ్యత లేదని డాక్టర్లు నిర్ణయించగా పరమ డాక్టరయిన ప్రభువు, నేను చెప్పుకున్న చిన్న ప్రార్థనను ఆలకించి నన్ను చేరి నా బిడ్డకు అద్భుత స్వస్థత నిచ్చారని స్పష్టంగా సాక్షము చెప్పుకోగల్గుచున్నాను. ఆ తర్వాత కొద్దిరోజులలో ఆస్పత్రి జీవితం వదిలి, ఇల్లు చేరాము. తిరిగి స్కూలులో చదువుటకు ప్రయత్నాలన్నీ ఆరంభించి విజయము పొందాడు. సరిగ్గా ఫిల్‌గారు ప్రోత్సహించి ఆభయమిచ్చిన రీతిగా కొద్ది రోజులలో సెయింట్ జోసెఫ్ విశ్వవిద్యాలయము బాస్కట్ బాల్ కోర్టులో కోచ్ ఫీల్‌గారి సమక్షంలో అనేకమంది విద్యార్థుల చప్పట్లు కేరింతల మధ్య నిలిచాడు. దేవుని స్తుతించి ఘనపర్చు అవకాశం లభించింది. ప్రతి రంగంలో ప్రతిభను కనపర్చగల్గినను పరుగెత్తి ఆట ఆడుటకు సమర్థుడుగా లెన్నీ లేడు. అయినను నడిచాడు బ్రతికాడన్న నిజము నాకు గొప్ప అద్భుతమే. ఆ ర్త్రారి ప్రభువు సన్నిధిని నేనుచూచాను. స్వస్థత ఆరోజే ఆరంభమయింది. ప్రార్థించు, నిరీక్షించు చింతవద్దు. దేవుని చిత్తములో ఆయన సమయంలో, ఆయన పద్ధతిలో ప్రతి పని జరుతుందని నమ్మాను. లెన్నీ స్వస్థతలో ప్రాముఖ్యత వహించినది దేవుని తర్వాత డాక్టర్లు, ఫిజియోథెరఫి, కోచ్‌ఫీల్‌గారు, లెన్నీ స్నేహితులున్నారు. ప్రతి పనికి సమయముంది. సమయముగా గాయాల్ని మాన్పుతుంది. నిజంగా ఆమాట నిజము. నా జీవితంలో మిగిలిన పని ఒక్కటే. ప్రార్థించు, నిరీక్షించే, చింతవద్దు. యిదే నాకు మీకు కావాలి. హల్లెలూయా.

*** ***

# స్వస్థత దేవుని నుండి లభిస్తుంది గాని రోగులను ఆదరించే వ్యక్తిగా నన్ను నిలిపారు.

**లిల్లీ, మేరిల్యాండు, అమెరికా.**

ముత్తయి 25



రోగినై యుంటిని నన్ను చూడవచ్చితిరా? నాపేను లిల్లీ షాక్‌న్నీ. నా బాల్యము నుండి నీనొక నర్సుగా నుండి రోగుల పరిచర్య చేయాలని ప్రత్యేక కోరికతో ఉండేదాన్ని. నేను నాల్గవ సంవత్సరముల వయస్సులో నుండగా మా అమ్మ ఒక బొమ్మకు బ్యాండేజీ కట్లు కట్టి నన్నునర్స్ వేషములో ఫోటో తీసి తరచుగా నాకు చూపించి ఆనందిచేది. ప్రపంచములో అతి ప్రఖ్యాతి గాంచిన (John Hopkins) జాన్ హపిన్స్ ఆస్పత్రిలో నేను నర్సుగా పరిచర్యలోనున్నాను. గత 29 సంవత్సరాలుగా నా పరిచర్యను గుర్తించి నన్ను ఎన్నో రీతులుగా అభినందిస్తూ 40 అవార్డులనిచ్చారు. గత డిసెంబరులో (Most Amazing nurse award) ప్రతిభకు గుర్తింపుకు గొప్ప నర్సుగా గుర్తించి గౌరవించారు. యీ అనుభవం ప్రపంచములో కొందరికే లభిస్తుంది. యీ ప్రగతికి ఆధారము నాలో అచంచల భక్తి విశ్వాసములేనని నమ్ముతాను.

నాలో యీ భక్తి విశ్వాసాలాలకు అంకురార్పణ కావించింది క్రీస్తు విశ్వాసులైన నా తల్లిదండ్రులే. నా జీవితంలో నాకు రొమ్ము కేన్సర్ వ్యాధి సంభవించింది. నా భర్త ఆదరణ అప్యాయత అవధులు లేని ప్రేమను మరువలేను. ఆయన సహకారంతో నేడు నావలె వ్యాధిగ్రస్తుల నెంరదినో ధైర్యపరిచి ప్రార్థించే సదవకాశం వినియోగించు కోగల్గుచున్నాను. నా పరిచర్యలో వేలాది మంది ఆదరణ పొందుటను గుర్తించిన నా భర్త నేను ఎన్ని ఫోనులు చేస్తున్ననూ ఎంత ఆలస్యంగా ఉద్యోగంలో నుండి యింటికి చేరిననూ సహృదయంతో సహకారాన్నందుకొనుట నా భాగ్యము. దేవుని కృపలో నా వెబ్‌సైట్‌ను గుర్తించి నేను డైరెక్టరుగా ప్రధాన బాధ్యతలు స్వీకరించినందున నా గూర్చి తెలిసికొని నా సంప్రదింపులకై వేచియుండువారెందరో సలహాలను పాటించి మేలుపొందుట దేవుని నడిపింపుగా భావిస్తాను.

ఒకరోజు ఎంతో ఆందోళనతో నిండిన ఫోను కాల్ అందుకున్నాను. ఆమె గొంతులో భయం, ఆతృత నన్ను కదిలించింది. "అమ్మా, నీవెలా భావిస్తున్నావో నేను గ్రహించగలను. నాకు కూడా యీ అనుభవం కల్గింది. నాకు కూడ రొమ్ము కేన్సరు

వచ్చింది. ఎన్నో శ్రమలనెదుర్కున్నాను. నేను చేస్తున్న ఉద్యోగంలో మెదడులో కణితులు ఆపరేషన్ చేయు సమయంలో కొన్ని గంటలు గడుపవలసివచ్చింది. గడ్డ సమస్యతలో నలిగిపోతున్న రోగుల బంధువర్గము కనిపెట్టుపోతున్న రోగుల బంధువర్గము కనిపెట్టు గదిలో దుఃఖిస్తూ నిలిచిన వేళల్లో నేను ఆపరేషన్ గదినుండి బయటకు వచ్చి వారిని దర్శించి " అంతా సవ్యంగా జరిగిపోతుందండి. ధైర్యంగా వుండాలి. మనము నమ్మిన దేవుడు మన పట్ల శ్రద్ధ వహిస్తారిని నమ్మండి. ప్రార్ధించండి, నరీక్షించండి. దిగులుపడకండని హెచ్చరించేదాన్ని. నిజానికి ఆస్పత్రి జీవనం సులభమైనది, సుఖంగా సంతోషంగా గడిపే జీవితం ఎన్నడూ కాదు. అది శ్రమ బాధలో నిండినది, స్వస్థత లభించే స్థలము. నేను యవ్వనంలో నేను కోరిన ఉద్యోగములో చేరిన వెంటనే చూచిన దృశ్యాన్ని మరవలేను. మేరిల్యాండ్‌లో మా ఆస్పత్రి ఆవరణములో ఎదురుగా పది అడుగుల ఎత్తులో పాలరాతిలో చెక్కబడిన క్రీస్తు విగ్రహము నిలచి ఉంటుంది. ఆయన ముఖంలోకి చూస్తూ ఆయన పాదాలు తాకుట నాకిష్టంగా ఉండేది. విగ్రహాలను గౌరవించుట లేని నా స్నేహితులు హెచ్చరించేవారు గాని నేను నా హృదయంలో దేవునిని తలంచుకోనే ప్రార్ధనా స్దలంగా ఎంచుకున్నాను. అది నా ప్రార్ధనా గదిగా ఎంచి " ప్రభువా ఈ రోజు నా ఉద్యోగంలో నా రోగులకు ఆదరణనిస్తూ దుఃఖితులకు ఓదార్పుగా కారుచీకట్లో నిలిచిన వారికి కాంతి కారణంగా నా జీవితాన్ని మలచండి అంటూ దీనంగా ప్రార్ధించేదాన్ని. దేవుడు ఆరోజు అవసరమగు సమయోచిన జ్ఞానాన్ని అందించమని అర్ధించినపుడు నాకు ఆరోజంతా దేవుని సన్నిధి ప్రసన్నత నాలో నిలిచి ఉండేది. ఏ విశ్వాసికయినా ప్రతి దినము అనుదినాహారమివ్వండి అని ప్రార్ధించి దేవుని హస్తం నిత్యం తోడుగా వుండాలని కోరుకొను బాధ్యత నిర్వహించే డైరెక్టరుగా ఎన్నికోబడుట వలన నా స్నేహితులనేవారు "లిల్లీ నీకు 40 సంవత్సరా వయస్సు వచ్చునాటికి నీలో శక్తి అగ్నికి ఆహుతి అయిపోగలదు. ఎక్కువ శ్రమ చేస్తున్నావు. జాగ్రత్త" అనేవారు.

ఒకరోజు, నా 38 సంవత్సరాల వయస్సులో నా రొమ్ముపై గడ్డను గమనిచాను. గతంలో లేని భయం కల్గింది. మెమోగ్రాము చేయించుకున్నాను. నేను భయపడిన రీతిగా నాకు బయాప్సీ అవసరమని గ్రహించాను. ఆ పరీక్ష ఫలితము నేను భయపడినట్లే రొమ్ము కేన్సరుగా స్థిరమయింది. భయం నాలో పెరిగింది. ఆందోళనతో నేను ప్రార్ధనా స్థలమును చేరి ప్రార్ధించే ప్రశాంతత కోల్పోయాను. నా భర్త ఒక ట్రక్కు డ్రయివర్. ఆయన పేరు ఏల్. మంచి ఆదర్శాలున్న ప్రేమమయుడు. నేను యింటికి వెళ్ళి నా భర్తతో నా పరిస్థితి తెల్పాను. నాకు రొమ్మ కేన్సరని డాక్టరు తెల్పారని చెప్పగానే

ఆయన అవాక్కయ్యాడు. నన్ను ఆలింగనము చేసికొని, లిల్లీ నేవీమి భయపడకు. నీవు నేను కలసి ఈ బాధను భరిదాము. నీకు తోడుగా నీ బాధలో నేనుంటాను. అధైర్యపడవద్దు అని అభయమిచ్చారు. ఆ తర్వాత కొద్ది వారాలకు నాకు ఎడమ భాగము రొమ్ము తీసివేయుటకు ఆపరేషన్ నిర్ణయించారు. ఆరోజు తెల్లవారిన వెంటనే నా భర్త నన్ను ఆస్పత్రికి కారులో తీసికొని వెళ్ళారు. ఆస్పత్రి చేరగానే అనుకొని రీతిగా పాస్టరు గారు కన్పించగానే ఆశ్చర్యపడ్డాను. ఏమిటండీ వేళగానీ వేళలో యిక్కడున్నారు. అఓ ఉన్నారేంటి? అని అడిగాను. అమ్మా, దేవునికి వేళగాని వేళ గంటలు వుండవు. అన్ని సమయాల్లో దేవుడు మనలో ఉంటారు అన్నారు. నిజమే సర్వ సమయాల్లో దేవుడు మనకుతోడు. నేను మౌనంగా దేవుని స్మరిస్తూ ఆస్పత్రిలో ఆపరేషన్‌కు సిద్ధమయ్యాను. నా భర్త నన్ను దగ్గరకు తీసికొని ధైర్యం తెల్పారు. ఆస్పత్రి బల్లపై నన్నుంచి ఆక్సిజన్ పెట్టి లైట్లు వెలిగించారు. నా గుండె వేగంగా కొట్టుకోసాగింది. మౌనంగా ప్రార్థించుకోగల్గాను. "ప్రభూ, నేనీ పరిస్థితిలో చేయగల్గిన దేమిలేదండి. కేవలము నిన్ను సంపూర్ణంగా నమ్ముకుంటున్నాను. అంతే నాకు తెలుసు. మీరు నాతో ఉన్నారు. వందనాలు. ఆమెన్.

వెనువెంటనే నేను అపస్మారక స్థితికి చేరాను. వెంటనే నాకు స్పష్టంగా ఒకపాట విన్పించింది. అది నా బాల్యంలో అమ్మ నాకు నేర్పిన పాట. 30 సంవత్సరాలుగా నాకు జ్ఞాపకము రాని పాట. " ఈరోజు రహదారిలో నేను ఆయనను చూచాను. నేను చూచినపుడు నా చూపులో చూపు కలిపి నావైపు తేరిపార చూచినవ్వారు. నేను రహదారిపై ఆయనను కనుగొన్నాను. ఆయనే గలలయలోని క్రీస్తు, నాకు అద్భుత స్వస్థత అందించు గొప్ప ప్రభువు. యీ పాట నా చెవికి తాకుచుండగా ఆపరేషన్‌పూర్తయింది. త్వరలో కోల్కోన్నాను. నా రొమ్ముపై గాయాన్ని చూచి నా భర్త చాల బాధపడేవారు. నా భర్త నన్ను అప్యాయంగా చూస్తూ త్వరలో మామూలు వ్యక్తివి కాగలవవు, బాధపడవద్దు. నేను నీకున్నానంటూ అభయమిచ్చేవారు. నా ఆపరేషన్ జరిగిన కొన్ని రోజుల్లోనే నాకు ఫోన్ కాల్ వచ్చింది. అది మా ఆస్పత్రిలో పనిచేసే డాక్టరు సెక్రటరీకి నావలె రొమ్ము కేన్సరన్నారట. విపరీతంగా భయపడుచూ వణికిపోతూ అధైర్యపడుచున్న ఆమెకు ధైర్యం చెప్పుటకు నీవె తగిన వ్యక్తివన్నారు. నాకు కల్గిన సహాను భవం నావంటి శ్రమలో నున్న వారికి సరియై సలహానివ్వగల సమర్థత వుంటుందని నాకు స్పష్టంగా అర్థమయింది. క్రీస్తు తను శ్రమపడి, శ్రమలో వున్న మనకు ఆదరించుటకు సంసిద్ధుడైన రీతిగా నేను ఆరోజు మొదలు ఎంతో మంది కేన్సర్ బాధితులకు మాట ద్వారా ఊరటనిచ్చే భాగ్యం లభించింది. ఎందరో

కుటుంబీకులు నామాటకై వేచియుండేవారు. నాకు ఆ తర్వాత రెండు సంవత్సరాలకు మరోక ప్రక్క రొమ్ము తీసివేయవలసి వచ్చి ఆపరేషన్ జరిగింది. ఆ తర్వాత నేనుప్రతిభగల వాలంటీరుగా రొమ్ము కేన్సరు రోగులకు కౌన్సిలింగ్ చేస్తూ ఆదరిస్తూ నేటికి నా ఉద్యోగాన్ని సవ్యంగా కొనసాగిస్తున్నాను. ప్రతిసారి ఫోను వచ్చినపుడు ఏదో ఒక భయంకర వార్తతో బాధతో వారిగోడు చెప్పుకోనేవారు. నేను వారికి తగిన జవాబునిచ్చుటకు సర్వదా ససిద్ధంగా వుంటున్నాను. పాస్టరు గారు చెప్పినట్లు మనకెన్నడూ దేవుడు దగ్గరలేని సమయాలుండవు. ఇమ్మానుయేలుగా మనలో నుండి మనలో నుండి మనకు తన సంకల్పము చొప్పున సమయోచితంగా మాట్లాడి ఆదరించి ధైర్యం చెప్పే సమర్ధులుగా నిలుపుతారని నా స్వీయానుభవం. ప్రతి వ్యక్తి తలాంతులలో పనిచేయాలని మనలను పుట్టించారని గ్రహించాలి. యితరులకు సహాయపడుటలో దైవన దీవెన వుందని తెలిసికోవాలి. అట్టి రీతిగా సహయకులుగా నిలవాని నా ఆకాంక్ష. హల్లెలూయా.

*** ***

## క్రీస్తులోనె గొప్ప పెన్నిధి కనుగొన్నాను.

**సునీల్‌రానె, గోవా.**



రోమా 12:2

"దేవుని చిత్తమేదో పరీక్షించి తెలసికోనునట్లు మీ మనుస్సు మారి నూతన మగుట వలన రూపాంతరము పొందుడి".

నాపేరు సునీల్. గోవాలో జన్మించాను. సనాతన హిందూ ఆచారాలతో పెరిగాను. దేవుని గూర్చి తెలిసికోవాలని నిత్యమూనాకు ఆశుండేది. విగ్రహాలను రోజూ పూజించే సమయంలో కొన్ని కంఠతాగా చెప్పు శ్లోకాన్నీ వల్లించేవాడిని. చాల విషయాల్లో పండితులను ప్రశ్నించాలని ఆశించేవాడిని.

నేను విగ్రహాల ముందుగా కొన్ని తీపిపదార్థాలు అర్పించేవాడిని. తెల్లవారేసరికి అవి కన్పించపోగా, నా అర్పణ అంగీకరించారని సంతోషపడేదాన్ని, తెల్లవారు వరకు ఒక రోజు కనిపెట్టి చూడగా నాకు నిరుత్సాహము కల్గురీతిగా దేవుడుకాదుగానీ ఎలుకలు తినుట చూచాను. ఒకసారి పూజలు చేసే వేళలో మంత్రాలు వల్లించే

సయంలో ఒకరిని ప్రశ్నించుచున్నట్లు విన్నాను. నీవేమి వల్లిస్తున్నావో నీకు అర్థమవుతుందా? సంస్కృతంలో నున్న శ్లోకాలలో ఒక్క మాట కూడా నాకు అర్థం కాలేదు. ఆ తర్వాత నేను పూజలు చేసిననూ చాల కంగారుగా సంశయంతో చేయసాగాను. దేవాలయాలను దర్శించుట ఆపివేశాను. తర్వాత ఏం చేయ్యాలి? ఎలా ప్రార్థించాలి?

ఒక రోజు ఆరుబయట పండుకొని ఆకాశం వైపు చూస్తూ తెలియని దేవుడికి ప్రార్థించసాగాను. "ఓ భగవంతుడా! విశ్వాన్ని సృష్టించిన వాడా, నీవెట్లుంటావో తెలిసికోవాలని ఉంది. నీవుంటే నాతో మాట్లాడండి. నాకు సహాయము చేయండి. నిన్నే అన్వేషిస్తున్నాను. ఆ తర్వాత దేవుని కనుగొనాలనే ఆశతో చాల స్థలాలు సంచరించాను. ధ్యానిస్తూ ఆశ్రమాలకు వెళ్ళాను. గుఉవులను దర్శించాను. ఎన్నో ఆధ్యాత్మిక పుస్తకాలు చదివాను. 1996లో ఉద్యోగము కూడా కొనసాగించేవాడిని కానీ ఆధ్యాత్మిక అన్వేషణ మొదటి పనిగా ఎన్నో షాపులు తిరిగి వేదాల పుస్తకము విష్ణుపురాణము కొని దాన్ని గూర్చి చదివి తెలిసకోగల్గాను. ముఖ్యంగా ఋగ్వేదము 10వ పుస్తకంలో చెప్పబడినట్లు, ఆదియందు దేవుడు అత్యున్నతమై ఉండెను". ఆదేవుని నోటి నుండి మొదటి మాట ఆరంభమయింది. అది వెలుగు రూపమై ఆయన ద్వారా సర్వం సృష్టించబడిన దేమనగా, "ఈ లోకంలో పాపమంతా ప్రథమపుత్రుని ద్వారా సమసిపోతుంది". అతను చెక్కబండపై త్యాగం చేయువాడై యుంటాడు. అతని వస్త్రాలు బలిగా అర్పిస్తారు. అది అతని బాడీ రక్తసిక్తమగును". ఈ వచనా లేమి నాకు అర్థం కాలేదు. ఆ తర్వాత ఖురాను, బైబీలు కూడా చదివాను. క్రొత్త నిబంధన అను క్రైస్తవుల మత గ్రంథంలో నాకున్న ప్రశ్నలకు సరియై జవాబు లభించింది. నా మనస్సుకు వికాసము కల్గింది. బైబీలు చదువు చున్నప్పుడు నాలో గొప్ప తపన, ఆసక్తి, ఆనందమతో నా మనోభావాలు గత పుస్తకాలు చదివినపుడు వలెకాక, భిన్యంగా బావించుట నాకే ఆశ్చర్యము కల్గింది. నేను భోజనము స్నానము చేయుట మరిచపోయి ఆ బైబీలు చదువుటలో లీనమయ్యేవాడిని. క్రీస్తు వాక్యము రెండు అంచుల ఖడ్గమై నా హృదయాన్ని తాకింది. నాలో వింత పరిణామాలు కల్గించింది. నజరేయుడైన యేసు ఊమకందని రీతిగా నాలో మార్పు తెచ్చారు. ప్రతి వాక్యము సరిగ్గా గ్రహించగల్గాను. క్రీస్తు జ్ఞానము గురించిన నిధికి బంధించిన పెట్టెకు తాళము దొరికినంత ఆనందం కల్గింది. ముఖ్యంగా కొన్ని వాగ్ధానాలు నన్ను అశ్చర్యపర్చాయి. ఉన్నతమైన దేవుని నోటినుండి వచ్చాను. అన్ని జీవరాసులలో ప్రథముడను. నేను సృష్టించిన వెలుగు ఎన్నటికీ సమసిపోదు. వేదాలలో చదివిన వాక్యానికి సన్నిహితంగా తోచింది. నా జీవితంలోయేసు గూర్చిన

సత్యాలను తెలిసికోనుటకు బట్టి చాల ఆనందించాను. ఆ క్షణం నేను సాక్షంగా పడి కన్నీటితో ప్రార్ధించాను. పరిధుద్ధాత్మ తాకిడి నన్ను తాకగా కరంటు ప్రవహించినంతగా భావించాను. నా శరీరములో వణుకు ఆరంభమైంది. ఏడ్చుటకారంభించాను. నా పాపాల కొరకు మరణించన క్రీస్తే నా రక్షకుడని పూర్తిగా చాటి చెప్పు వచనాలెన్నో వేదాలలో కన్పించాయి. బలిపశువు క్రీస్తే ప్రధమ పుత్రినిగా జన్మించిన వాని యందు నమ్మినవారు ఆయన నామాన్ని నోటితో ఉచ్చరించువారు. ప్రపంచములోనె విడుదల పొందగలరు. మరే నామముతో రక్షణ లభించదు. బైబీఉలులో యీ రీతిగా వర్ణించు వచనాలు చాల వున్నాయి.

రోమా 10:9

"యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయంలో విశ్వసించిన యెడల నీవు రక్షించబడుదువు". భగవద్గీతలో చెప్పినదేమనగా మతపరమైన నియమాలు క్షీణించగా ప్రభువు వేంచేసి పవిత్రులను సంరంక్షించి దేవుని స్మరించునట్లు స్ధిరపరిచి, చివరి అవతారంలో ఆయన సజీవులను మరణించిన వారిని తీర్పు తీర్చుటకు తెల్ల గుఱ్ఱమెక్కి కత్తి చే బూని (కళికావతారం) వస్తాడని వ్రాసారు.

ప్రకటన 19:11-16

క్రీస్తు రెండవ రాకడను గూర్చి వ్రాస్తూ తెల్ల గుర్రము ఎక్కిన వస్తారని ఉంది. యీ విషయాలు గ్రహించిననూ నీనొక హిందూవుగానే ఉన్నాను. నా కుటుంబీకులకు స్నేహితులకు ఏమని చెప్పాలి? క్రీస్తును విశ్వసిస్తున్నాని చెపుటకు సందేహించాను. క్రైస్తవ జీవితాన్ని వాస్తవంగా ఎలా గడపాలి? ఆచారాలన్నీ మంచి క్రొత్త ఆచరాలనెట్లు అలవర్చుకోవాలి? క్రీస్తు శరీర రక్తములో పాలు పొందాలంటే ప్రభు రాత్రి భోజనం స్వీకరించలికదా! క్రీస్తు పాదాల వద్ద నా సమస్యలన్నీ సమర్పించి ప్రార్ధించాను. 1999 అక్టోబరులో దుబాయి చేరాను. ఆ ప్రాంతంలో నాకు ఉద్యోగం లభించింది. సమీపంలో ఒక సంఘాన్ని దర్శించాను. పాటలు పాడుట చూచాను. నాకు కాథలిక్ సంఘము, టస్లాంటు సంఘములో శాఖల గూర్చి అవగాహాన లేదుగానీ, క్రీస్తే నా రక్షకుడు క్రీస్తే నా సృష్టికర్త. సజీవుడై నా కొరకై మరణించి లేచి పనరుద్ధానుడయ్యాడని నమ్మాను. ఆయన శక్తి ప్రభావం ద్వారా నేను సంఘంలో వాక్యము ప్రార్ధన సహవాసంలో భాగమై క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాను. హల్లెలూయా.

*** ***

# క్రైస్తవ్యము మతము కాదు క్రీస్తుతో సస్సంబధమేనని తెలసికున్నాను.

**శారీన్ శారిఫి, అమెరికా.**

కీర్తనలు 23:

"కృపాక్షేమమే లేమీ వెంట వచ్చును".



ప్రభువు నామములో మీకు వందనాలు. నా పేరు శారీన్. కెనడాఓ జీవిస్తున్న ముస్లింమతమునకు చెందిన కుటుంబంలో నున్నాను. నా కుటుంబము గొప్పగా ఆచారాలేమి పాటించేవారము కాము. ప్రభువు నన్ను వెదకి రక్షించగా నేను మాత్రము క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. గతములో నేను దేవుని నమ్మాను. అందరు దేవుళ్ళూ ఒకటేనని నమ్మకంతో ఆరాధనలు విభిన్నంగా వుండవచ్చునని తలంచాను, నా బాల్యంలో చర్చికి, హిందూ దేవాలయలకు వెళ్ళి ఆదాధనలు జరిగించేవారము. నిజమైన దేవుని తెలిసకొని సత్యారాధన జరిపించాలనే ఆశతోనె మా అమ్మ మమ్ములను విభిన్న దేవుళ్ళను వెంబండించేవారని గ్రహించాను. చాలకాలము వరకు నిజదేవుడును కనుక్కోలేకపోయాము. నేను వెదకిన స్థలాల్లో నిజదేవుని కనుగోలేదు.

హస్తసాముద్రిక జ్ఞానంతో ఆధారపడ్డాను. వారైనా సరైన జవాబు చెప్పాతరని తలంచాను. నేను చాల మంచి వ్యక్తిగా జీవించాను, త్రాగుడు వంటి దురభ్యాసాలేమిలేవు. చెడు స్నేమితులెక్కువ వుండేవారు. వారు నాకు చింత చివరకు మిగిల్చేవారు. చాలమంది స్నేమితుల కుటుంబాలన్నీ విచ్ఛిన్నమైన గతముగలదే. అందరికీ మంచి జరగాలనే మా కోరిక. నా జీవితంలో నిజమైన తండ్రి కావాలనే నా ఆశయము ఎందుకనగా నా తండ్రి త్రాగుబోతు. నా తల్లి ఏ రీతిగా బ్రతికిన తండ్రినయినా గౌరవించాలని కోరక నా తండ్రితో నేను మనస్సు విప్పి మాట్లాడే వాడిని కాదు. నాకు ఏడు సంవ్తసరాల వయస్సుండగానే మా నాన్న అమ్మను వదిలి వెళ్ళిపోయారు. నేను కాస్త పెద్దయ్యాక నాన్న యెడల ప్రేమ గౌరవము కల్గిన తర్వాత ఆయన మరణించాడు. నాకు వయస్సు 20 సంవత్సరాలుంటాయి. అప్పటి నుండి చీకటిదారిలోనె ప్రయాణిస్తూ వచ్చాను. నేను కనుగొన్న మార్గము గర్వకారణము కాకపోయిననూ క్రీస్తే మార్గమని చెప్పిన ఆ దివ్యమార్గాన్ని కనుగొన్నాను. నేను ఒక మహామద్దీయురాలిగా పుట్టినందున చాల

దుఃఖపడ్డాను. క్రైస్తవ మతాన్ని గూర్చి వివరంగా తెలసికోదలిచాను, ఎలా కొనసాగాలో అర్థము కాలేదు. సరిగ్గా ఈ నిర్ణయము తీసికొన్న 2 వారాలలో మా అక్క అమ్మ వారి ఉద్యోగాలు పోయాయి. మేము ఒక చిన్న యిల్లు కొనుక్కున్నాము. డబ్బు చాలక కోన్ని వస్తువులను అమ్ముకున్నాము. డబ్బు లేక ఒంటరిగా అసహాయలుగా మిగిలిపోయాము.

నా స్నేహితురాలు హిందూ మతం నుండి క్రైస్తవునిగా మారినట్లుగా తెలిసి ఆమెను పలుకరించగా బైబీలు స్టడీకి తన యింటికి నన్ను ఆహ్వానిచ్చింది. నా తల్లికి తెలియకుండా నేను ఆ ప్రార్ధనలకు వెళ్ళాను. ఆ స్థలములో వారి ఉజ్జీవము, విజ్ఞాపన ప్రార్ధనల ఫలితంగా నాలో నా పాప స్ధితిని గుర్తించి పశ్చాత్తాపంతో సిలువ శక్తిని ఆయన రక్తధారలు నా పాపములు కడిగి వేసిన అనుభవంతో నేను అత్యంత ఆనందభరితురాలనై నా జీవితం క్రోత్త మలుపును చేరింది. నేను క్రీస్తులో పొందిన ఆనందమును బట్టి నా తల్లి ఎట్లు భావిస్తుందోనని కనిపెట్టాను. గతంలో నా బాల్య స్ధితిలో చర్చికి తీసికొని వెళ్ళిన అనుభవమును బట్టి నన్ను నా విశ్వాసాన్ని అంగీకరించ గలదని ఆశించన నాకు పూర్తి నిరాశ ఎదురైంది. ఆమె నాపూ చాల ఆగ్రహాన్ని కనపర్చింది. నేను చర్చికి వెళ్ళుచున్నందున ఆమె తననుండి దూరంగా వెళ్ళిపోమ్మని తృణీకరించింది. నేను భయపడలేదు. చర్చికి వెళ్ళుట మానలేదు. నేను బైబీలు చదువునపుడల్లా నాపై ఆగ్రహించేది. నా బైబీలు తీసి నాపైకి విసిరివేసింది. నాకు కల్గిన ధైర్యాన్ని బట్టి నేను చాల సంతోషిస్తాను. క్రీస్తును వెంబడించుటలో ఆసక్తిని చూపించి కొనసాగాను. నాలో నున్న పట్టుదలను నాకున్న సంతృప్తి ఆనందం గమనించి నా తల్లి నాతో చర్చికి వచ్చింది. నా కుటుంబీకులు చర్చిని దర్శించారు గానీ ఎవరూ క్రీస్తును నమ్మలేదు.

ఏదో ఒక సమయాన క్రీస్తు ప్రతి వ్యక్తిని తన బిడ్డలుగా మార్చుకొనగలరని నా విశ్వాసము నేను క్రమంగా చర్చిని దర్శించుటకు ఆరంభించగానే నాకు ఉద్యోగమునకు అవకాశాలెన్నో దేవుడే తెరిచారు. కొంతకాలుమ ప్రార్ధన ధ్యానము ద్వారా దేవుని చిత్తము గ్రహించసాగాను. చర్చిలో ఆరాధించే గుంపులో నేను చేరాను. నేను స్కూలు పనిలో చేరగా ఎంతో ఆనందంతో నాపని చేచుకోగల్గాను. నేను స్కూలుకు వెళ్తూ పని కూడా చేసేదాన్ని. పని ఒత్తిడి అధికము కాగా నేను దేవుని కార్యాలను నిర్లక్షము చేసేసాను. మరలా నా జీవితం సుడిగుండాలలో చుట్టుకుంది. చర్చికి వెళ్ళుట మానివేసాను, నిరాశతో నిండిపోయాను. యేసుక్రీస్తు షరతులు లేని ప్రేమతో ప్రేమించుటను బట్టి మరొక సారి దేవుడు నన్ను దర్శించి ఆయన బిడ్డగా స్ధిరపరచదలచారు. మరోక విశ్వాసి నన్ను చర్చిలో యూత్ మీటింగులకై ఆహ్వానించింది.

నాలో ఉజ్జీవము పునరుద్ధీకరించబడగా ప్రార్ధనలు వాక్యధ్యానము నేను తిరిగి ఆరంభించగా మొదటి క్రీస్తు ప్రేమను చవి చూచాను. నేను క్రీస్తునందు కొన్ని విలువలు తెలుసికోగల్గాను. కేవలము చర్చికి వెళ్ళుట మాత్రమే కాదుగానీ దీనికంటే క్రొత్త విషయాలెన్నో తెలిసికోవాలని గ్రహించాను. దేవుడే నన్ను ఆయనకు సన్నిహితంగా చేర్చుకున్నారు. నేను క్రీస్తును ఆరాధించుట నా భాగ్యంగా తలంచాను. ఇతరులను క్రీస్తుకు ఆదాధికులుగా మార్చాలని నేను కూడా భారంతో విజ్ఞాపన చేయు విశ్వాసిగా నీ జీవితాన్ని మార్చుకున్నాను. బాప్తీస్మము ద్వారా సంఘ సభ్యత్వము స్వీకరించి, ఆత్మల జాలరిగా నా పరిచర్య కొనసాగించాను. నా జీవితము ద్వారా ప్రభువు నాకిచ్చిన సంతృప్తి ఆనందాలను బట్టి చాల కృతజ్ఞత కల్గియున్నాను. గతంలో నాశనకరమగు దొగ ఉబినుండి నన్ను పైకి లేవనెత్తారు. నా జీవితం నేను అర్ధవంతంగా ముగిసింది. క్రీస్తు అనే బండ పై నా అడుగును నుంచారు. క్రీస్తులోనే నా నిజమైన ఆనందము సంతృప్తిని పొందాను. నా పరలోకపు తండ్రికి ప్రియ కుమార్తెగా జీవస్తూ అర్ధవంతమైన జీవితం జీవించే ధన్యతకై క్రీస్తుకే స్తుతి.హాల్లెలూయా.

*** ***

# జైలు జీవితం నుండి రక్షించి జయ జీవితమిచ్చి జీవముగల క్రీస్తు నన్ను జీవింపజేస్తున్నారు.

**జేమ్స్ జగ్‌జీత్‌సింగ్,** సింగపూరు.

యెహాను 8:12

" నేను లోకమునకు వెలుగును. నన్ను వెంబడించు వాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగి యుండునని యేసు వారితో చెప్పెను".



సిక్కు మతము నుండి క్రీస్తు నుండి క్రీస్తు వెలుగైయున్నాడన్న సత్యాన్ని నమ్మినవారిలో జగ్‌జీత్‌సింగ్ ఒక ప్రభుని శిష్యుడుగా గణనీయమైన సేవలందిస్తూ వెబ్‌సైట్ నిర్వహించు భూపింధర్ సింగ్ గారికి ముఖ్య స్నేహితుడు. ఆత్మీయంగా అతి సన్నిహితుడు. వెబ్‌సైట్ చూచి పరిచయం పెంచుకున్నారు. భూపిదర్ అమెరికాలో నుండగా వేలకొలది మైళ్ళ దూరంలో సిక్కులు, ముస్లిమ్‌లు, హిందూవులు వారి

అద్భుత సాక్ష్యాలను వెబ్సైట్లో ప్రచురణ కందించారు. కొందరు వ్రాసిన పుస్తకాలు ప్రపంచమంతా చదివి ఆత్మీయ మేములు పొందుచున్నారు. మారుమూల ప్రాంతాలకు చేసి క్రీస్తు సువార్తనందించు జగ్‌జీత్ సింగ్ గారికి పరిశుద్ధాత్మాభిషేకము ద్వారా దేవుని పిలుపు వుంది. ఆత్మీయ నేత్రాలు తెరువలేని వారెందరో వీరి పుస్తకాలు, ప్రసంగాల ద్వారా నూతన దృష్టితో చల్లారిన వీరి జీవితాలు ఉజ్జీవ జ్వాలలల ద్వారా రగిలించబడ్డారు. నిజ వాస్తవాలను గ్రహించలేనివారంతా క్రోత్త అనుభవాలు పొంది క్రోత్త జ్ఞానావగాహనతో విలువైన సేవలు చేస్తున్నారు. ప్రపంచంలో మారు మూలప్రాంతాలలో మంగోలియా, మాలేషియా, తూర్పు ఐరోపా, సింగపూర్‌లలో వేదాంత పాఠశాలలను స్థాపించి దైవ సేవలకులకు తర్ఫీదునిస్తున్నారు. నాలుగు విలువైన పుస్తకాలకు రచయితగా గుర్తింపు పొందారు.

Journey with God through prayer you shall near my voice, Simeon's prophetic call and his name is satnam. యీ పుస్తకాల సందేశాలన్నీ హృదయాలను కదిలించగలవు. ఆయన సాక్ష్యము యీ రీతిగా అందించారు. నా పేరు జగ్‌జీత్‌సింగ్. బాల్యము నుండియు దేవుడున్నాడని నమ్మేవాడిని. కానీ లోతైన రీతిగా అదే ధ్యాసలో జీవించలేదు. నేను పాపినని నాకు తెలసుగానీ, లోకనమునకు వెలుగు అని చెప్పిన దేవునికి ఆమాట సరితూగలేదని భావించాను. నేను పాపంలోనె జీవించసాగాను. నామనస్సులో భావన ఏదనగా నా లోపలి పాపాన్ని తొలగించుకోవాలి, ఏదో రీతిగా భారంతీరాలని భావించేవాడిని. మిలటరీ సర్వీసులో నుండగా సింగపూరు దేశంలో నేను చేసిన తప్పును బట్టి ఆ సర్వీసు నుండి నన్ను తొలగించారు. చెరసాల పాలయ్యాను. అంతములేని రీతిగా శోక సముద్రములో మునిగిపోయాను. నాకు జైలులో సరియైన పడకలేదు. చెక్కబల్లపై తలవాల్చి అదే దిండుగా వాడేవాడిని. తలక్రింద గట్టిగా తోచింది. అందువలన నా స్నేహితుని వద్దనున్న బైబీలు అడిగాను. దానిని తలక్రింద పెట్టుకోవాలని కోరాను. అది నా తలకు తలంపులకు మంచి విశ్రాంతినిచ్చింది. అది నాటకీయంగా నా జీవితాన్నే మార్చింది. ఏదో సరదాగా దాని పేజీలను తిరగేసాను. బైబీలులో మాటలన్నీ నాకు చాల అద్భుతంగా కన్పించాయి. నా హృదయంలో సూటిగా దూసుకొని పోయాయి. నా పాప స్థితిని జ్ఞాపకము చేసాయి. నా జీవితమంతా ఒక్కసారి సింహావలోకనం చేసికున్నాను. నేను మరణిస్తే ఏమవుతాను? నన్ను నేను సంరక్షించుకోనే మార్గమే లేదు. నా స్నేహితుడి సలహా పాటించి నేను దేవుడిని ప్రార్థించుట నేర్చుకోగల్గాను. సాధారణ వ్యక్తితలో మాట్లాడినట్లే దేవునితో

సంభాషించడమే ప్రార్థనగా తెలిసికొని పాటించాను. బైబీలు వాక్యాన్ని చాల శ్రద్ధతో పఠించుట కారంభించాను. నా జైలు సెల్‌లో చెక్కపై వినయంతో మోకరించి నా చేతులు ఆకశమందున నా రక్షకుని రక్షించమని అర్ధిస్తూ కన్నీటితో పశ్చాత్తపంతో ప్రార్థించాను. గతంలో అందుకోలేని అద్భుత ఆనందానుభూతిని పొందాను. నా హృదయం వింత సమాధానంతో నిండింది. నాకే కాదు నావలె దుఃఖంతో ప్రార్థించిన నా జైలులో స్నేహితులు కూడా ఈ అనుభవాన్ని పొందారు. నేను ఏనాడైతే నా క్రీస్తు నా హృదయములోకి ఆహ్వానించాను. ఆనాడే గొప్ప రక్షణ శాంతిన పొందాను. నేనారోజు రెండు విషయాలను స్పష్టంగా గ్రహించాను. ఎన్నటికీ సత్యమే నిలుస్తుంది. జయమునిస్తుంది. ఆపజయము నిలిచేదికాదు.

యెహన్ 8:32

"మీరు సత్యమును తెలిసికుంటారు. ఆ సత్యము మిమ్ములను స్వతంత్రుల్ని చేస్తుంది. ఈ సందర్భంలో సత్యము క్రీస్తును గుర్తించినది. వాస్తవమని నమ్మాను. సగము సత్యము అసలు సత్యమే కాదు. ఒక విధంగా ఈ ఉదాహరణ వాస్తవమైన సత్యము వివరిస్తుంది. ఒకసారి పదిమంది గ్రుడ్డివారు ఏనుగును వర్ణించమని తెల్పారు. ఒక్కొక్క అవయవభాగమును వారు తోచిన రీతిగా వర్ణించారు. ఎవరూ వారిని వారించలేదు. అసలు ఆకృతిని గూర్చిన సత్యాన్ని తెలుపుటకు వారి అమాయకత్వాన్ని తెలుపుటకు వారి అమాయకత్వాన్ని అవివేకాన్ని ప్రదర్శించుట గ్రహించగలము. రెండవ సత్యం నేను గ్రహించనదేమనగా మా సిక్కు వేదాలన్నీ అభ్యసించిన తర్వాత కనుగొన్న సత్యమేమనగా వారంతా సిక్కు గురువల అన్వేషణ కేవలము సత్యాన్ని గ్రహించుట కోరకేనని. శ్రీ గురునానక్ దేవ్‌జీగారి అభిప్రాయంలో సత్యముగా జీవించాలంటే సత్యము చాల ఉత్తమమైన ఆదర్శము నమ్మాలి. ఆయన ఈ సత్యాన్వేషణలో ఎన్నో ప్రాంతాలు దర్శించారు. ఆయన హిందూ మతము, ఇస్లాం, మతాల్లో నున్న ఆచార వ్యవహారాలో నున్న ఒడుదుడుకులన్నీ గ్రహించారు. విభిన్న మత నమ్మకాల్లో నున్న మూఢాచారలను వర్ణించారు. యివన్నీ చదివినను ఏ సత్యాన్ని సరిగ్గా గ్రహించ లేకపోయారు. సత్యము రెక్కలు వచ్చి ఎగిరిన భావం కల్గింది. గురు అనే మాటలో గురు అనగా చీకటి, వెలుగుల కలయిక, గు అనగా చీకటి, రు అనగా వెలుగు. గురువనేవాడు మతము ముసుగులో నున్న చీకటిని తొలగించువాడే నిజమైన గురువు. నిజమైన విజ్ఞాపన వికాసము లభించేది. కేవలము సత్యాన్ని పూర్తిగా అంగీకరించి ఆశ్రయించుట వలనని ఆ గురువు తెల్పారు. సత్యాన్ని ఒప్పుకొనే అనుభవమెన్నడూ యితరులపై ఒత్తిడి చేసి పొందలేమని నమ్మాలి.

రోమా 10:9,10

"క్రీస్తు ప్రభువుని నోటితో ఒప్పుకోవాలి". ఆయన మృతిని గెల్చి లేచిన హృదయంలో నమ్మాలి. అప్పుడే రక్షణ లభిస్తుంది. హృదయంలో కల్గిన నమ్మకాన్ని బట్టి, దృఢపర్చబడుతుంది. మనలో మనకే స్వచ్ఛందంగ ఒప్పుకొనే అనుభవం కల్గాలి. అది మన నమ్మకముంచిన స్థాయినిబట్టి ఆధారపడుతుంది. సిక్కు మత గురువు తెల్పిన సత్యాల 14వ ఆధ్యాయము అ వచనంలో పూర్తిగా మరింత స్పష్టంగా అధికారయితంగా తెల్పారని నేను నమ్మాను. ఎందరో ఈ సత్యాన్ని ఉన్నదున్నట్లు గ్రహించి క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. "నేనే మార్గమును, సత్యమను జీవమునైయున్నాను".

క్రీస్తు చెప్పిన గొప్ప సత్యము ఏదనగా నా ద్వారానే తండ్రిని చేరగలరు. నిజమైన సత్యాన్ని అర్ధవంతంగా తెల్పిన క్రీస్తు సత్యాత నన్ను అద్భుతంగ ఆకర్షించాయి అవి నమ్మాను. ఈ సత్యము ఆధారంగా మరణం గూర్చి సరిగ్గా గ్రహించగల్గాను. అన్ని స్థాయిలలో నున్నవారంతా తప్పక మరణము నెదుర్కుంటారు. ప్రతి వ్యక్తికి మరణము తప్పదు. అది ముందుగా రావచ్చు లేదా ఆలస్యము కావచ్చును. అతి ప్రాముఖ్యమై ప్రశ్న ఏదనగా మనము మరణించాక ఎక్కడి చేరతాము? ప్రతి వ్యక్తి ఆఓచనలు చాల విభిన్యంగా వుంటాయి. కొందంరు పునర్జన్మ వుంటాయంటారు. ఏది స్థిరమైన నమ్మకమో గ్రహించాలి. బైబీలు మాత్రమె పరలోకం గూర్చిన సరియైన అవగాహన కల్గిస్తుంది.

యోహాను 14:1,2

"మీ హృదయము కలవరపడనియ్యకుడి. దేవుని యందు విశ్వాస ముంచు చున్నారు. నాయందును విశ్వాసముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసము కలవు. లేని యెడల మీతో చెపుదును. మీకు స్థలము సిద్దపరిచి వెళ్ళచున్నాను". ప్రతి వ్యక్తి స్థిరమైన నిర్ణయాన్ని చేసికోవాలి. అదే నిత్యత్వంతో నిర్ణయాన్ని సూచిస్తుంది. నేను చెరసాల సెల్‌లో నుండగా క్రీస్తు కొరకు జీవించాలని నిర్ణయించుకున్నాను. నేను జైలు నుండి బయటపడిన వెంటనే క్రీస్తుకొరకు జీవించుటకై నిర్ణయించుకొని ఆయన మహిమార్ధమై జీవించుట ద్వారా అనేక ఆత్మలకు ప్రోత్సాహమిస్తూ క్రీస్తు నన్ను తన చిత్తంలో వుపయోగించుకొనుచున్నారు. నా హృదయము స్పందించి ఆనందిచగల వాక్య భాగమేమనగా.

యెహోను 1:4

ఆయనలో జీవముండెను. ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను. ఆ వెలుగు చీకటిలో ప్రకాశించు చిన్నదిగాని చికటి దానిని గ్రహింపకుండెను. అంతేకాదు నీనే లోకానికి వెలుగునై యున్నానన్న క్రీస్తు నా మార్గనికి మార్గమై నాటి నుండి నేటి వరకు నడిపిస్తూ అనేకులకు వెలుగు చూపించే ఆత్మల జాలరిగా మార్చారు. క్రీస్తే సర్వాధికారి, క్రీస్తే కాంతి మన హృదయ జ్యోతి. మీకా స్థిర నిశ్చయత ఉందా? రక్షణానుభవంలో శాంతి కానిది క్రీస్తు లోనె లభిస్తాయి అని ప్రకటించు. ఆమెన్.

❋❋❋ ❋❋❋

# మతము కన్న క్రీస్తుపై మమతే ముఖ్యమైనదని గ్రహించాను.

**సుఖదేవ్ సింగ్, సింగపూర్.**

యిర్మియా 29:11



"నేను మిమ్ములను గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును. రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములేగానీ హానికరమైనవి కావు. ఇదే యెహోవా వాక్కు".

ప్రభువు హస్తము నాపై నా కుటుంబముపై నిత్యము వున్నందున ఆయనకే సదా స్తుతి ఆరాధన చెల్లిస్తున్నాను. నా పేరు సుఖదేవ్‌సింగ్. నా బాల్యమంతా సిక్కు మతాచారాలతోనె గడిపాను. ఉన్నత విద్యావంతుడనయ్యాను. క్రైస్తవులంటే అసహ్యత కల్గియుండేవాడిని. ఎందుకనగా అవకాశము దొరికిన వెంటనె క్రీస్తును గూర్చి బోధించి బాధిస్తారు. ఎప్పుడైనా కాస్త చనువుగా మాట్లాడినపుడు నీకు నిజమైన సజీవుడైన దేవునితో సరియైన సంబంధాలు లేవని చెప్పేవారు. అది నాకు చిరాకు కల్గించేది.

నేను యవ్వనంలో నుండగా ఒకమ్మాయితో పరిచయము కల్గింది.ఆమె క్రైస్తవులు వెళ్ళున్యూక్రియేషన్ చర్చికి వెళ్ళుట నాకాశ్చర్యం కల్గింది. ఆమెతో కాసేపు కాలం గడపవచ్చుననే ఆశతో ఆమెను వెంబండిచాను. ఎక్కువసార్లు ఆమెను చూడదలచి

ప్రేమలో పడుటవలన ఆచర్చిని దర్శించుట నాకు తప్పలేదు. ఎవరో వారి కోసము మరణించాడన్న ఆపేక్షతో ఆరాధించే పిచ్చి ప్రజలను చూచి భ్రమలో నున్నారని భావించి, ప్రసంగించే సమయంలో చెవులు మూసికొని ఆ అమ్మాయిని చూస్తూ గడిపేవాడిని. 9 నెలలుగా ఆమెను వెంబడించిననూ, నా ప్రేమను నిరాకరించేసరికి చాల షాక్‌లో నుండిపోయాను. నాకేమి తక్కువయిందనినన్ను కాదని చెప్పిందని చాల బాధపడ్డాను. అప్పటికే చాల ఉన్నతమైన ఉద్యోగినా కెడెటో స్కూలులో ఆఫీసరు ట్రయినించుగలో నున్నాను. నా కుటుంబము కూడా చాల సమస్యలతో చిక్కుకొని ఉంది. నా నిరాశ నుండి ఏదోరీతిగా విముక్తి పొందాలనే తపనతో తిరిగి చర్చికి వెళ్ళదలచాను. ఒంటరిగా నా పని స్థలంలో ఏడ్చేవాడిని. నాకేయి దుఃఖ పరిస్థితులన్నీ ఎదురయ్యాయికదా! అని తలంచాను గానీ నా కృంగిన స్థితి కల్గించి నా రక్షకుడు నాకు దగ్గరవ్వాలనే ప్రయత్నించాడు తర్వాత గ్రహించాను.

చర్చిలోనే నా హృదయాన్ని వాక్యానికి అప్పగించగానే అది రెండంచుల ఖడ్గమై నాతో పని చేయగా నా పాపస్థితిని గుర్తించి కన్నీటితో ప్రార్థించి రక్షణానుభవాన్ని ప్రభువునిలో గొప్ప ఆనందాన్ని శాంతిని తృప్తిని పొందాను. నన్ను చర్చికి ఆహ్వానించిన స్నేహితునికి కూడా నేను పొందిన రక్షణానుభవం గూర్చి తెలుపక రహస్యంగానే వుంచాను. దేవుని చిత్తము పరి పూర్ణమూనదని నమ్మాను. నా సంతోషకరమైన జీవితాన్ని, నాలో మార్పును నా స్నేహితుడు గుర్తించాడు. అతనితో నా అనుభవాన్ని తెల్పినపుడు చాల ఆశ్చర్యపడి, ఆనందించాడు. ప్రభుని కృపలో ప్రేమలో సాగిపోవుటలో గొప్ప నెమ్మది పొందాను. నేను చర్చికి వెళ్ళుచున్నానన్న వార్తను యింటి వారితో చెప్పలేదు. ధైర్యము చాలలేదు. వారు చాల నిష్టగల సిక్కుమతస్తులు గనుక క్రైస్తవులంటే యిష్టపడేవారు కారు. కానీ నాలో వింతైన ధైర్యాన్ని చర్చిలో బోధించే వాక్య శక్తితోనె పొందాను. నేను రక్షింప బడిన నాలుగు నెలల తర్వా నా రక్షకుడు గూర్చి యింటివారితో చెప్పాలని చెప్పగల్గాను. ప్రధమంగా నన్ను వారు చాల బాధించి హింసించసాగారు. దీని వల్ల ప్రతి దినము యింటిలో వాగ్వాదాలు గొడవలు ద్వారా అల్లరి చెలరేగింది.

ప్రభుని ప్రేమ నన్ను వెన్నంటి వున్నందున చాల ఓర్పుతో సహనంతో నేను ప్రతి అడ్డంకులను ఎదుర్కొనగల్గాను. దేవునికే వందనాలు. ఆ తర్వాత ఆశీర్వాదాలు ఒక్కసారిగా తుఫాను వలె రావడం ఆరంభమాయ్యయి. మొదటిగా నా పెద్దక్క వివాహమయినను ఒక్క సంవత్సరంలో కొన్ని చిక్కులు చేరాయి. నేను నా అక్క దుఃఖపడుచున్న అక్కతో క్రీస్తు ప్రేమ గూర్చి వివరించి నాతో చర్చికి ఆహ్వానించాను.

ఆ రోజు గురువారమైనందున బైబీలు స్టడీ ఉంది. నాతల్లి నా పరిస్థితి గ్రహించి అక్కకు తోడుగా వస్తానని తెల్పగా అందరమూ చర్చికి వెళ్ళాము. ఆ స్థలములో ప్రభుని ప్రసన్నత నిలిచి నందున ఆప్రేమ గల వాతావరణములో విలువైన పాటల భావాలు "రండి సమస్తమైన భారాలు తీరి విశ్రాంతి పొందండి. నేనే మార్గం సత్యం జీవము నేను లోకాన్ని ప్రేమించే మంచి కాపరిని అను వాక్యధ్యానాల ఫలితంగా మా అమ్మ అక్క యిద్దరూ తన జీవితాలను తక్షణము క్రీస్తునకు సమర్పించుకోగల్గారు. వారి జీవితంలో అంత ప్రేమతో నిండిన వాతావరణాన్ని ఎన్నడూ అనుభవించలేదని సాక్షమిచ్చారు. ఆయన నామమునకే సదా స్తుతి మహిమ కల్గుగాక.

మరొక తుఫాను వంటి రెండవ ఆశీర్వాదముగా మా అమ్మమ్మ మంచము పై నుండగా మా అక్క సాక్షాధారంగా క్రీస్తును నమ్మింది. సిక్కు మతాచారాలలో నిండిన తల్లి, అమ్మ, అక్క జీవితాలు క్రీస్తు విశ్వాసంలోకి మారు మానాన్నగారు చిన్న చెల్లి స్పష్టంగా గ్రహించారు. ఒక ఆదివారము చర్చికి మా నాన్నగారు చెల్లి ప్రప్రధమంగా చర్చికి వచ్చారు. ఆరోజు పాస్టరు లియన్‌గారు వాక్యము బోధించారు. వారి అనుభవసాక్షాన్ని తెలిపారు. ఆయన డాక్టర్లుకు అంతు తెలియని వ్యాదితో నుండగా వారి తల్లి క్రీస్తును నమ్మి ఆయన వాక్కుల ప్రభావంతో తన కుమారునికి స్వస్థత లభించినందున దైవసేవకు అంకితము చేయగల్గింది.

దీని ఫలితంగా పాస్టరుగా వేదిక నిలిచి దేవుడే నిజమైన రక్షకుడని చెపుప సాహసము చేస్తున్నాని చెప్పగా మా నాన్నగారు ఆశ్చర్యంతో ప్రభుని అంగీకరించారు. మేమంతా మా నానమ్మ మంచము మీద మా అంకుల్ గారింట్లో పడి యుండగా దర్శించాము. ఆమెకు ఊపిరి సరిగ్గా అందకపోవుట వల్ల బాధలో నుండి మా అమ్మను ప్రార్ధించమని కోరింది. మా అమ్మ ప్రార్ధనకు నిలువగానే మా నానమ్మ ఏడ్చుట కారంభించింది.

మా అమ్మ ప్రార్ధించి యేసు ప్రేమిస్తున్నారనియు ఆయన పరలోకంలో మంచి స్థలము సిద్దపరుస్తున్నారని వివరించు చుండగా ఆమె ముఖమంతా ప్రకాశిస్తూ ఎఱ్ఱని రంగుగా మారింది. ఆమెను ఆస్పత్రిలో చేర్చగా బంధువులంతా చేరారు. ఆమె ప్రశాంతగా ప్రభుని చేరింది. డాక్టర్లు చెప్పిన దేమనగా ఆమె కొంతకాలము జీవించగలదు కాని మరణించిందని తెల్పారు. ఆమె బాధ నుండి ప్రభువే విముక్తినిచ్చారని మేమే నమ్మాము. ఆమె ముఖంలో నెమ్మదిని ప్రశాంతత చూచాము.

ఆమె క్రీస్తునందు నిద్రించిందని మేమంతా నమ్మి స్తుతించాము. మా రక్షణ అనుభవాలన్నీ 2 నెలలో సంభవించాయి. యీ సంఘటనలాధారంగా మా నాన్నగారు, చెల్లి క్రీస్తు అనుచరులయ్యారు. మా కుటుంబమంతా క్రీస్తును సేవించువారిగా కృపకై క్రీస్తుకే ఘనత మహిమ కల్గుగాక మనస్సారా స్తుత్తిస్తున్నాము. మీకు కూడా యిట్టి ధన్యత కల్గాలని మా ప్రార్ధన. ఆమెన్.

*** ***

## పూజారుల కుటుంబంలో జన్మించి క్రీస్తును ఆరాధించు విశ్వాసిగా మార్చారు.

**డాక్టరు శ్రీనివాసభట్టాచార్య, నేపాల్.**

ప్రకటన 3:20



ఇదిగో నేను తలుపువద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవరైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేయుదుము. ప్రభువు దయగల దివ్యనామముతో మీకు నా శుభాకాంక్షలు. నేను వైష్ణవ భట్టాచార్యా పూజారి వంశంలో జన్మించాను. యిప్పటికీ మా తాతగారు రఘుబట్టాచార్యా శ్రీ లక్షమనేషస్వామి దేవస్థానములో పూజారిగా పని చేస్తున్నారు. పొన్యాగలత్తూర్ ప్రాంతంలో మా పేర్లు అందరికి తెలుసు. కన్నులుండి చూచలేని, చెవులుండి వినలేని ముక్కు వుండి వాసన చూడలేని, చేతులుండి తాకలేని, కాళ్ళుండి నడవలేని దేవుళ్ళనే మా తరము వారంతా సేవించగా నేను జీవముగల క్రీస్తు కృపలో ప్రభు క్రీస్తు కై భట్టా చార్యుడనయ్యాను. నా బాల్యంలో 6 సంవత్సరాల వయస్సులోనె జంధ్యము వేయాగా గాయత్రి దీక్ష, ఓంభూహు, ఓంభూహ, ఓం సుభాగ, ఓం మహా, ఓం జనగా, ఓం లెపకా, ఓం సత్యం, ఓం ధాతు సర్వధరినమ్, ఓం బార్చు, ఓం దేవస్తిమగం, ఓం దివ్యయోగనమ, ఓం ప్రత్యుధాయ, ఓం జ్యోతిరకసం, ఓం అమర్తవరము, ఓం భూరోజసరం. యీ రీతిగా జాపాలన్నీ వల్లించే వేదము నేర్పు ఆశ్రమముకై వెళ్ళి చదివాను. బాల్యం నుండి ఋగ్వేదము, యజర్వేదం, సామవేదము, అధర్మణవేదము నాలాయిరామ్ లిజ్య ప్రభువంతా యితి హాసాలు పురాణ రామయణము,

మహాభారతము, భగవద్గీత యివన్నీ చదివాను. గ్రాంధిక భాషలో సంస్కృతలంలో ఎన్నో విద్యలు నేర్చుకోగల్గాను. దక్షిణ భారత దేశంలో నేర్చుకోగల చదువు పూర్తయిన వెంటనె ఉత్తర దేశానికి బయలుదేరాను.

డాక్టరేటు చదువుకై బెనారస్ విశ్వవిద్యాలయంలో చేరాను. ప్రముఖ గ్రంథంలో పి. హెచ్. డి. పొందాను. నేను ఆ విద్యాభ్యాస సమయంలోనె బాబ్రీ మసీదు గొడవలు రేగాయి. అది అయెధ్యాలో జరిగింది. నేను భట్టాచార్యుడిగా నుండి, హిందూ విశ్వవిద్యాలయంలో రెండు డిగ్రీలు సంపాదనలోనున్నాను. నన్ను ఆర్. ఎస్. ఎస్. యువజన లీడరుగా నియమించారు. దీని ఉద్దేశ్యాలన్నీ విదేశీయుల మతాన్ని ఆపియేవాలి. క్రీస్తును గూర్చి ప్రకటించరాదు. నిరోధించేపని చేస్తుంది. మహమద్దీయులు మసీదును పడగొట్టాలనె తీవ్ర ప్రయత్నాలుండేవి. నేను స్వయంగా ఫ్రాన్స్ వెళ్ళి డైనమెట్ బాంబును పెట్టాను. అదే యిండియా తెచ్చి మసీదులో సమాధి వద్ద కంప్యూటరు సహాయంతో అమర్చాను. మమ్ములను అరికట్టాలని ప్రయత్నించిన వారి చేతులు కాళ్ళు నరికేసాము. తలలనను కూడ ఆఖండించి చిత్రహింసలపాలు చేయగా 3000 మంది శవాలు సయూర్ నదిలో పడవేసాము. దీనిని బట్టి హిందూ మతాచారాల పట్ల అతి భక్తి శ్రద్ధలు పాటించాను. ఆ తర్వాత లైబ్రరీలో రీసెర్చ్ పని కొనసాగించాను. నా కోర్సులో ముగించవలసిన అంశమేమనగా “ఒక వ్యఇక్త మరణించాక దేవుని రాజ్యాన్ని చేరు విధమేమి”?. ఒక వ్యక్తి బ్రహ్మోపధాన్ని లేక సివాన్ నిర్యాణ పధాన్ని అనుసరిస్తూ దైవ రాజ్యాన్ని చేరగలదు. ఆ సమయంలో ఒక వృద్ధ సన్యాసి మా లైబ్రరీలో కలిసాదు. ఆశ్చర్యంగా ఆయన న్ను సమింపించినన్ను పలకరించాడు. ఆయనకు పొడవైన జుట్టుంది. పొడవైన గడ్డముంది. అతి సాసాన్యమైన వస్త్రాలు ధరించాడు. నా చేతికొక చిన్న కరపత్రాన్నిచ్చి వెళ్ళి పోయాడు. ఆయన ఎవరో నాకు తెలియదు. పోనీ ఎందుకు వచ్చడో కూడా అర్థము కాలేదు. ఆ కాగితము మీద యెహాను 3:16 అని వ్రాసింది. దేవుడ లోకమును ఎంతో ప్రేమించెను. కాగా తన అద్వితియ కుమరుని యందు విశ్వసించువాడు. నశింపక నిత్య జీవాన్ని పొందుతాడు. ఎందుకో నా హృదయంలో అతి తీవ్రమైన ప్రకంపా స్పందన ఆరంభమైంది. నాకు క్రీస్తుతో అనుభవం కల్గిన తర్వాత చదివిన వాక్యభాగంలో యెహాను 1వ అధ్యాయములో వాక్యములో జీవమున్నదనే సత్యము గ్రహించగలము. నేను అనేక మంది గురుజీలనన్వేషించాను. ఆ అద్వితీయ కుమరాఎడెవరు? ఇంకెవరు? కృష్ణపరమాత్ముడు లేదా రామ పరమాత్ముడే కదా! అన్నారు. యేసే ఆ అద్వితీయ కుమారుడని ఎవరూ

నాకు చెప్పలేకపోయారు. ఒక నెల రోజులుగా నిజాన్ని తెలిసికోవాలను చాల వెదికాను. ఒక రోజు నా గది వరండాలో తిరుగుచూ అ సాధువిచ్చిన కాగితసారాంశాఇన్న చదివే కొలదీ నా కన్నీళ్ళు ఆగలేదు. చాల దుఃఖము ఆవరించగా నా శ్లోకం చదువుకున్నాది వల్లించుకున్నాను. "Pevrak asayanam, pathamana bam sures ham vishwakaram mekavaram. lakshikantham yo gi kir tham vandal bashumban survlokayita" దీని అర్థము యెహాను 3:16లో వ్రాసి ఉంది.

అ ద్వితాయ కుమారుని గూర్చి వ్రాసిన వాక్యము బైబీలు క్రీస్తునుద్దేశించినవని నమ్మాను. నేను చనిపోతే యీ అద్వితీయ కుమరుని మాత్రమెనమ్మాలని ఆశించాను. ఆయనకే నా సర్వమూ అర్పించదలిచాను. అంతలో నా పరీక్షలు, నా డాక్టరేటు పేపర్లు సిద్ధపర్చుకున్నాఉ. నాకు ఫలితమురాగా రెండు డాక్టరేటు డిగ్రీలలో క్రీస్తు ప్రభుని కృపవల్ల యిండియాలోనె ప్రధముడిగా విజేతగా నిలిచాను. నన్ను ఢిల్లీ వారు ప్రెసిడెంట్ స్వయంగా అందించే గోల్డ్ మెడల్‌కై నన్ను సిద్దపరిచారు. పార్లమెంటులో ప్రముఖుల సమక్షంలో యీ సన్మానము నిర్వహించాను. యివన్నీ నాకు నిజమైన ఆనందాన్నందించలేదు. నేపాలులో అధిక సంపన్న కుటుంబంలో జన్మించాను. రాయల్ పెంపకములో 13 ఏనుగులు పెంచుతాము. 108 దైవపూజలు చేయు దేవాలయాలు మా ఆధీనంలో నున్నాయి. మేమంతా ముఖ్య పూజారులము. ఎన్నో డిగ్రీలు ఘనతలున్నాయి. శాంతి లేక హృదయం శూన్యంగా ఉంది. ఒక వ్యక్తి సర్వలోకాన్ని సంపాదించుకొని తన ప్రాణాన్ని పోగొట్టుకుంటే ఏమిలాభము? నా హృదయంలో అశాంతి, శాన్యతతో మద్రాసు చేరదలిచాను. అప్పటికి యేసును రక్షకునిగా లోకంలో శాంతి ప్రధాత, ప్రపంచ పాప విమోచకుడు నాకు తెలియదు. గంగా కావేరీ ఎక్స్‌ప్రెక్స్ రైలు టికెట్టు కొన్నాను. దారిలో మధ్యప్రదేశ్ దాటాను.

ఆ మార్గమంతా యెహాను 3:16 వచనాన్నే మాట్లాడినట్లుగా ఆ వాక్యము ధ్యానించమని తెల్పిన భావం కల్గింది. ఏదో ఒకసర్వం నన్ను ఆ మధ్యప్రదేశ్‌లో మార్గమధ్యలో దిగిపోవాలి ప్రయాణమును ఆపాలనే బ్రోత్భలం కల్గింది. నాకా ప్రాంతంలో ఎవరూ తెలిసినవారుగానీ, బంధువులుగానీ లేరు. నేను లక్ష్య పెట్టరాదని తలంచిన కొలదీ నాలో భారము పెరిగింది. నేను తెగించి రైలు దిగాను. కొన్ని నిమిషాల్లో రైలు సాగిపోయింది. నేను ఒక్కడినే ప్లాటుఫారం పై మిగిలియున్నాను. దైవశక్తి నడిపింపు ప్రభావము చాల గొప్పది. మరలా నాకొక మెల్లని మృధుర స్వరాలే

విన్పించింది. "నీవు తిన్నగా నడిచి వెళ్ళు". యీ రీతిగా సాగిపోగా 3 మైళ్ళ ప్రయాణము చేయగా భారత్‌పూర్ అనే గ్రామము చేరాను. అది జబల్‌పూర్ సిటీ ప్రాంతంలో ఉంది. ఆ ప్రాంతంలో సిమెంటుతో చేయబడిన ఆర్చివంటి కట్టడము కన్పించింది. నేను చూచిన వ్యక్తిని గమనించి అవాక్కయ్యాను. నేను చదివిన ప్రాంతం నుండి 800 కి.మీ దూరంలో నున్న సన్యాసి ఎవరో కాదు, ఒకరోజు లైబ్రరీలో పొడవైన గడ్డము, జుట్టులో నా చేతిలో యెహాను 3:16 వాక్యంతో నున్న కాగితమందించిన అసలు వ్యఇక్తని చూచాను. ఆయన నా పై ఆప్యాయంగా చేతూలుంచి ఆహ్వానించాడు. "బాబూ, నీవు వెదికే నిజమైన సజీవుడగు దేవుడు ఎవరోకాదు అ ద్వితీయ కుమారుడు యేసుక్రీస్తు మాత్రమేనని నమ్ము. ఆయన కొరకే నీ అన్వేషణ అని నేను గ్రహించాను. నిన్ను ఆయన ప్రేమిస్తున్నారు. నీ పాపలన్నీ రూపుమాపి క్షమించుటకే ఈ లోకానిని వచ్చారు. నీకు నూతన జీవిత ఏ మాత్రమూ నిబ్బరంగా నిలువలేకపోయాను.

నేను చూస్తున్న వ్యక్తి సాధారణమైనవాడు చాల వృద్ధుడు. ఆయన ఆకృతి తేజోమయమై ప్రభుని శక్తితో నిండి వుంది. సువార్తను సూటిగా బోధిస్తున్నాడు. నాకెందుకో గర్వము అహంకారాన్ని వదులుకొని ఆయన మాటలకు లొంగిపోయాను. నన్ను ఆయన మరొక ప్రాంతానికి తీసికొని వెళ్ళాడు. ఆ స్థలము పేరు బిడాఘర్. ఆ ప్రాంతంలో నర్మదా నది అతి వేగంగా పరవళ్ళు త్రొక్కుతూ ప్రవహించు చోటు. ఆనదిని దాటి చాల నిర్మానుష ప్రాంతం చేరాము. ఆ తర్వాత అడవి ప్రాంతంలో చిన్న గృహవంటి నివాసానికి నన్ను తోడ్కొని వెళ్ళగా మౌనంగా వెంబడించాను, నేను అతి కష్టము మీద గుహలోనికి ప్రవేశింపగా నాకాయన క్రీస్తు సువార్తను అతి స్పష్టంగా వివరించాడు.

అతి కష్టములో చిన్న గుహలో ఆ వృద్ధుడు మోకరించి, బైబిలు తెరిచి ప్రసంగించుట కారంభించాడు. క్రీస్తు ఔనత్యాన్ని, అద్వితీయ దేవుడు క్రీస్తేనని, దేవుడే సృష్టికర్త, భూమి, ఆకాశము, సముద్రాలు నదులు జంతువులు సమస్త జీవరాసులను సృష్టించాడని తెల్పాడు. ఆది మానవుడు పాపములో ప్రవేశించటు, క్రీస్తు ఈ లోకానికి వచ్చిన అవసరత, వింతైన కన్యక జన్మము బోధించిన సూక్తులు, సిలువ మరణు పునరుద్ధానము, ఆయన శక్తిలో శిష్యుల సేవా వివరాలన్నీ తెల్పాడు. నీనీ విరాలీన్న విన్న తర్వాత నాలో నున్న ప్రశన్నను వివరించాను. ముక్కోటి దేవుతలు మా హిందూ మతంలో నుండగా, ఎవరూ పాప ప్రాయశ్చితం కొరకు మరణించలేదు కదా! అని నాలో నేను ఆలోచించాను.

హిందూవులు మత గ్రంథంలో సామవేదంలో ప్రతి వ్యక్తి పాపి గనుక ప్రతి వ్యక్తి రక్తంలో పవిత్రీకరణ పొందాలి. అప్పుడే దైవరాజ్యవారసులు కాగలరు. క్రీస్తు రక్తము చిందించి పాపాల వియోచనకై త్యాగం చేసి ప్రాణంపెట్టారు. నా హృదయాన్ని దేవునికి సమర్పించి వినయంగా దుఃఖంతో ప్రార్ధించి ప్రభువా నేను నా పాపాలకై చాల చింతిస్తున్నాను. నేను నా హృదయాన్ని తెరిచి ఉన్నపాటున నిన్ను చేరాను. నా పాలకై నీ కాళ్ళు చేతులలో మేకులు దించారు. నా తలంపులలో పాపలకై తలలో ముళ్ళ కిరీటము ధరించాము.

నా పాపములకై ప్రక్కలో బళ్ళెం పోట్లు భరించాము. నన్ను దయతో క్షమించు నాకు నీరిక్షణనిచ్చి నీ బిడ్డగా నన్ను మర్చుకో ఈ రీతిగా ప్రార్ధించాను. క్రీస్తు దయగలవాడు. బైబీలులో వ్రాయబడిన రీతిగా అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడుగానీ ఒప్పుకొని విడచి పెట&ఇటనపుడే కాని కరం పొందగలము. యీ సత్యాన్ని నమ్మాను. నా బాల్యము నుండి చేసిన పాపాలను బట్టి పశ్చాత్తాప పడ్డాను. ప్రభువు నా ప్రార్ధనాలన్నీ ఆలకించి అంగీకరించారు.

ప్రకటన 3:20

“ఇదిగో నేను తలుపు యొద్ద నిలిచి తట్టుచున్నాను. ఎవరైనా నా స్వరము వని తలుపు తీసిన యెడల వారితో సహవాసము చేస్తాను. కలిసి భోజనము చేస్తానన్న వాగ్దానమును నమ్మాను. ఎందుకనగా ఆయన తన బిడ్డలుగా స్వీకరించాలని కోరుకొని మాత్రమే మన హృదయ ద్వారాన్ని తట్టుట జరుగుతుంది. అంతేకాదు నిత్య రాజ్యావారసులుగా చేస్తారు. సైతాను తలుపు తట్టదు . చిన్న సందు దొరికితే మనలోకి దూరిపోయి మనల్ని నాశనము చేసి దేవుని సన్నిధి నుండి దూరపరచగలదు. దేవుని బిడ్డగా క్రీస్తు రక్షించుకున్న తర్వాత కూడా దాగిన పాపాలను నాకు స్పష్టంగా చూపించారు. నేను ఒప్పుకొని విడిచిపెట్టి పరిపూర్ణ శాంతిని పొందాను. నేను అవృద్ధుని సహవాసంలో రెండు నెలలు గడిపాను. మేమిద్దరము కలసి వినయంగా మోకరించి ప్రార్ధించేవారము. వాక్యధాన్యంతో చాల ఆనందించి పరవశించేవారము. ఆ తర్వాత నన్ను నర్మదా నదీతీరానికి తొడ్కోని వెళ్ళి నీటి బాప్తీస్మమిచ్చారు.

ఆ వృద్ధుడు యేసు నామంలో తండ్రి కుమార పరిశుద్ధాత్మ పేర పరిశుద్ధాత్మ సన్నిధి అనుభవించు అవకాశము నాకు నూతనానుభవం. ఆరోజు అనుభవం మరపురానిది, విలవైనది. నూనెతో నా తలను అంటియున్నాడు. నా శత్రువలు యెదుట నాకు భోజనము సిద్ధపర్చువాడు యేసే. కృపా క్షమాలు మనల్ని వెంబడిస్తాయి, ఇక

నిరంతరము యేసు మందిరములో నివసించు యెగ్యత ప్రభువిస్తారు. నేను క్రీస్తుతో ఆయన సోత్తుగా స్థిరపడిన తర్వాత ఆ విశ్వాసి వృద్ధుడు నాతో చెప్పిన దేమనగా నీవిప్పుడు యూదా ప్రాంతం చేరావు, సమలియ మొదలు భూదిగంతాల అంచులకు చేరి సాక్షిగా జీవించాలని దేవుని చెత్తమైయున్నదని తెల్పారు.

సమరయ ప్రాంతమనగా నా స్వంత ప్రాంతము, సమాజము నేను నా ప్రాంతమైన నేపాలులో క్రైస్తవ విశ్వాసిగా నిలిచి జీవించాలని నిర్ణయించుకున్నాను. నేను యిల్లు చేరేసరికి నేను క్రైస్తవుడునగుటకు యిష్టపడనందున నా తండ్రి నన్ను యింటిలోనికి ఆహ్వానించలేదు. "నేను నిన్ను ఉన్నత విద్యనభ్యసించుటకు గొప్ప స్థానాన్ని విశ్వవిద్యాలయంలో పొందాలని ఆశించాను. ప్రెసిడెంటు సమక్షములో గొప్ప ఘనతను, రెండు బంగారు పథకాల్ని, సంపాదించావు. తిరిగి యిల్లు చేరేసరికి, బహిష్కరించదగిన పేదవానిగా అంటరాని వాడిగా నీవు నలిచావు. ఏమయింది? నిన్ను పవిత్ర పర్చుకొని మాత్రమే నా యింటితలో అడుగుపెట్టాలి తెలిసిందా అని ఆగ్రహంతో గంగా జాలాన్ని నా పై ప్రోక్షించాడు.

నా బాహ్య శరీరము శుద్ధి కావచ్చుగానీ, నా అంతరంగ భావాలు అపవిత్రత ఎవరికి తెలుస్తుంది? నా కొరకు దొడ్డిదారిలో నుండి పూజచేయు పూజారుల వద్ద ఆవు మాత్రమును సీసాలో తెచ్చి నాకు త్రాగుటకు బలవంతము చేసారు. మా నాన్న మా యింటిలో చంధశాసనుడు. ఆయన మాట వేదవాక్కు ఎవరూ ఎదిరించలేరు. ఆయన మాట వ్యతిరేకించి అగౌరపర్చుట సమించలేడని తెలిసి, నేను విధేయత చూపాను. నేను మౌనంగా నాతో తలంచిన దేమనగా "యేసు రక్తంలో విజయమున్నది". యిదే మాట పదేపదే ఉచ్చరిస్తూ మౌనంగా త్రాగేసాను. అపుడే నా తండ్రి యింటిలో ప్రవేశింపగల్గాను. నేను మెల్లగా యిల్లు వదలి నేపాలు క్రైస్తవ చర్చికి వెళ్ళిపోతానని చాల భయపడ్డారు. రెండు లేదా మూడుసార్లు వారు భయపడినట్లే చాటుగా విశ్వాసమందిరాలకు వెళ్ళాను. యీ వివరాలు తెలిసకున్న మా నాన్న వెంటనే నాకు చాల పని అప్పగించి నన్ను చాల బిజీగా ఉండే రీతిగా నిలిపాడు. ఆయన పూజారి ధర్మ చేసే విగ్రహాలన్నీ శుభ్ర పరిచే పనినిచ్చాడు.

ప్రతి పనిని కూడ ఆమా నాన్న మాటకు విధేయత చూపుచూ, యేసు రక్తంనకే విజయమని ధ్యానిస్తూ చేయసాగాను. ఒక రాత్రి ఆ దేవాయలయంలో ఒక రాత్రింతా నిర్భందంగా ఉంచేసాడు. నేను శుభ్రపరిచి పరిచర్య చేయు దేవాలయాలన్నీ అతి ప్రాచీనమనైనవి కనీసము 2లేక 3వేల సంవత్సరాల క్రితము నిర్మించబడినవి. ఆ

దేవాలయ ఆరంభము మూల సరపాగ్రహ నుండి దాదాపు 3 కిమీ దూరం ప్రయాణం చేయవలసివచ్చేది. దానిపై కప్పు 1లేక 2 వందల అడుగులు ఎత్తుగా నిర్మించబడిన చీకటిగా నిలిచిన కట్టడము ఎలక్ట్రీసిటీ వసతి లేదు. పాములు తేళ్ళు సంచారం చేయు ప్రాంతముగా నిలిచింది. కొన్ని రోజులుగా సరియైన ఆహారము లేదు, సరియైన వస్త్రాలు ధరించే స్థితి లేదు. ఆ పరిస్థితులలో నేను నమ్మిన నా క్రీస్తుపట్ల ప్రేమతో వినయంతో మోకరించి ప్రార్థించేవాడిని. ప్రభువా ఈ పరిస్థితులన్నీ నీ చిత్తము లేకుండా సంభవించనేరవు. నీవే కారణముతో నన్నీ చీకటి నిలయంలో నివసించుటకు అనుమతించావో నాకు తెలియదు. నీ నామ ఘనత కొరకు నిన్ను ప్రచురించుటకై నన్ను పయోగించుకొనంది.

కీర్తనలు 116:12

యెహోవా నాకు చేసిన ఉపకారములన్నిటికి నేనాయన కేమి చెల్లింతును? రక్షణ పాత్రను చేతపుచ్చుకొని యెహోవా నామమున ప్రార్థన చెసెదను. నాకింత రక్షణానందం కల్గించిన క్రీస్తు నామాన్ని పిలుచుకొని నేను దావీదు వలె కృతజ్ఞతార్పణ చెల్లించాలని ఆశించాను. అది ప్రజల సమక్షములో అందించాలని కోరాను. ఆరోజు ఉదయాన్నే 60 మంది భట్టాచార్యులు దేవాలయ ద్వారాలు తెరచి వారి పూజలు చేయుటకై విచ్చేసారు. నేను ఆత్మాభిషేకంలో నింపబడి పరిశుద్ధాత్మ అగ్ని నాలో తీవ్రంగా రగిలిపోగా "రండి, దేవుని గూర్చి మీ వేదాలన్నీ యేమి చెపుచున్నాయో తెలుపండి. హిందూ దేవతలలో నిజమైన దేవుడెవరో తెల్పండి. దేవుని కుండవలసిన గుణలక్షణాలు హిందూ శాస్త్రాలలో ఏమని వుందో తెలుపగలరా? దేవుని రాజ్య వారసులగుటకు ఏం చేయాలో తెలుపగలరా? మానవాళికి రక్షణ సంపాదించగలవారెవరు? ఉదాహరణకు ఓం శ్రీ బ్రహ్మపుత్రాయ నమహ! అనగానేమి? నేను ఆరాధించేది. అ ద్వితీయ కుమారుడనియే అర్థము కదా! ఆ ద్వితీయ కుమారుడెవరు?

ఆయన ఎవరో కాదు ప్రభువై యేసుక్రీస్తు. ఒమ్ శ్రీమార్తనమహా! పరిశు ద్ధాత్మ దేవా నిన్ను ఆరాధిస్తున్నాను. అసలు పరిశుద్ధాత్మ దేవుడెవరు? ఆయనే యేసుక్రీస్తు ప్రభువు. ఓమ్ శ్రీ కన్నిసుతాయెహనమహా! అనగ ప్రభువు కణ్యక ద్వారా జన్మించినవాడు. ఓమ్ విధిష్టాయహనమహా! చేయబడిన ప్రభుని నేను ఆరాధిస్తున్నాను. ఓ శ్రీ ద్రిక్టుల అరుదాయక నమహద్రిపొంధమార్పల్ శులాధల్ ఎవ్వరైతే Om Shri panchkayakka namaha పంచగాయాలు మానవళి కోసం భరించారు. శిలుధాయల్ బాలియనవారె, ఉంచామ నాన్నామక్షరికునెన్ Om Sri vriksh shela arude yaka ma varsha

pondhamarhel shrlatil కల్వవి సిలువ నొందిన ప్రభువెవరు? యీ వివరాలన్నీ క్రీస్తు యేసు ప్రభునకే చెందును. మన దేవుడు సజీవుడు. జీవము లేనివాడు కాడు. మెస్సియగా ఈ లోకానికి వచ్చినవాడు యేసుక్రీస్తే. ఆయన సువార్త బోదించాడు. సైతాను శక్తులను పారద్రోలాడు. రోగులను స్వస్థపర్చాడు.

అనేకులకు రక్షణ ప్రసాదించుటకై చనిపోయి సిలువలో మరణించాడు. పాతి పెట్టబడి మట్టిగా మార్చబడలేదుగానీ Om Shri mri thyee naya namaha అర్థమేమనగా ఆ ప్రభువు పునరుద్ధానుండగా భూమి నుండి తిరిగి లేచిన వ్యక్తినే పూజిస్తున్నాము. ప్రభువు కృపలో బట్టాచార్యులలో 13 మంది వెంటనే క్రీస్తును నమ్మాను. వారిలో 6మంది బాప్తిస్మలు తీసికొన్నారు. ఈనాడు వారంతా శక్తిగల విశ్వాసులుగా సువార్త బోదిస్తున్నారు. ఆయన మహిమార్ధమే

ఈ గొప్ప అనుభవాలన్నీ జరిగాయి. ఈ రీతిగా 6నెలలుగా దేవాలయంలోనె నివసించాను. ఈ లోగా ఆర్.ఎస్.ఎస్ బి.జే.పి.వారు, శివసేన మొదలకు హిందూ సంస్థల వారంతా ఉగ్రలై నాపై విరుచుకుపడ్డారు. నా కొరకు నేపాలు వచ్చారు. నన్ను నన్ను దేవాలయం నుండి బయటకు లాగి దయలేకుండా అతి దారుణంగా హింసించి నా చేతులు విరుగగొట్టరు. నేడు నాకున్న చేయి సహజమైనదికాదు. నా చేతిలో 16 స్కూలు బిగించారు. స్టీలు బ్లేడులు అమర్చారు. కుత్రిమమైన ఔడు చేతులతో జీవిస్తున్నాను. జనులు మిమ్ములను హింసించి, మీ మీద చెడ్డ మాటలు పలుకునపుడెల్లా మీరు ధన్యులు అని క్రీస్తు తెల్పారు. చేతులు గాయపర్చుటతోపాటుగా నన్ను రోడ్డుపైకి ఈడ్చారు. యాసిడ్ నాపై పోసి మండేరీతిగా బాధించారు.

నా తల్లిదండ్రులు నన్ను వెలివేసి తరిమికొట్టారు. వారి జీవనానికి నేను ప్రమాదకరంగా మారాను. నా స్వంతవారి దూషణ నన్ను వింతగా ఆశ్చర్యపర్చి చాల దుఃఖపర్చింది. నా స్వకీయులు, నా సమాజము, స్నేహితులు, నా ఊరివారంతా చాల బాధపర్చగా నేను ఏమీ చేయలేక నిస్సహాయస్థితిలో మోకరించి ప్రభువుని ప్రార్ధించాను.

"ప్రభువా, నా యీ దీనస్థితిలో నీవు నన్నేమి చేయాలని కోరుచున్నారో తెలుపండి". వెంటనే దేవుని వాగ్ధానాలను జ్ఞాపకము చేసారు. శ్రమలోఎ నాకు మొఱ్ఱపెట్టుము. నేను నిన్ను విడిపిస్తాను. నీవు నన్ను ఘనపర్చగలవు. క్రీస్తు సాక్షిగా నుండమన్న స్థలాలో యూదయ, సమరయ ప్రాంతాలన్నీ సంపూర్ణమయ్యాఇ గనుక భూదిగంతాలకు వెళ్ళి సాక్షిగా జీవించాలన్న మాట నెరవేరనుందని దేవుని

స్తుతించగల్గాను. ఆయన చిత్తాన్ని నెరవేర్చుటలో చాల సంతోషించాగల్గాను, “నీవు నీ పరిధిదాటి బయట ప్రపంచములో కదుగిడినపుడు నేను నిన్ను విడువలను ఎడబాయమను. నీకు తోడుగా నేనుంటాను. భయపడకని అభయమిచ్చి ధైర్యపర్చారు. నేను మరియెక్క వాక్యాధారమైన స్థిరతగల ఆజ్ఞకై కనిపెట్టాను.

“ఆయనలో జీవముండెను”.

యెహాను 1:5,12

ఆ జీవము మనుష్యులకు వెలుగై యుండెను. నన్ను ఎందరంగీకరించాలో వారికందరికీ అనగా తన నామమునందు విశ్వాసించిన వారికి దేవుని పిల్లలనుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. దీనిని బట్టి వెలుగైన క్రీస్తు పిల్లలలో ఒకనిగా ఎంచుకన్నాను. ఈ వాక్యాలధారంగా నేను దేవునికి ప్రియమైన బిడ్డనని నిబ్బరము గలవాడనై ముందుకు ధైర్యంగా విశ్వాసంతో అడుగుపెట్టాను. మొదటిగా నేపాలులో విశ్వాస గృహాన్ని చేరాను. నా దగ్గర సొమ్మూ లేదు. బొంబాయి ప్రయాణించుటకు నాకు విమాన ప్రయాణమునకై టికెట్టు ప్రభువే సమకూర్చారు.

నా శరీరములో నున్న విరిగిన భాగాలకై వైద్యమునకు ప్రథమ చికిత్సతతో పాటు ప్రముఖ ఆస్పత్రిలో వైద్యసేవలు పొంఆను. పూర్తిగా ఆరునెలలుగా చికిత్స అవసరము శారీరక శ్రములు ప్రభువు కొరకు భరించాను. తిరిగి మా ప్రాంతమైన నేపాలు చేరాను. మా యింటికి వెళ్ళి తలుపు తట్టాను. వారు నన్ను ఆహ్వానించి అంగీకరించలేదు. మరొక్కసారి తలూనాడి వెళ్ళగొట్టేసారు.

నా జీవితంలో నేనేమి చెయాలో ఏమిపాలు పడలేదు. మా ప్రాంతంలో అప్పటికే ఎన్నో మతశాఖలవారున్నారు. రోమన్ కాథలిక్కులు, యెహోవా సాక్షులు, మార్తమైట్లు, మొదలగు వారున్నారుగానీ వారందరి కన్నను తండ్రియైన దేవుడే నాకు సుపరిచితుడు, అద్వితీయ కుమారుడు, ఆదరణకర్తగా నున్న పరిశుద్ధాత్మ దేవుడే. నేను నేపాలులో నున్న మారుమూల ప్రాంతంలో నున్న గ్రామాలకు వెళ్ళి క్రీస్తు సువార్తను, నా సాక్షాన్ని ప్రకటించుటకారంభించాను. నేపాల్‌లో నన్ను బోధించవద్దని వెలివేసారు. ఆ తర్వాత టిబెట్‌కు చేరాను.

అక్కడ నుండి ఉత్తర భారతదేశం పర్యటించాను. నేను ప్రస్తుతము దక్షిణభారత దేశ ప్రాంతంలో సేవలోనున్నాను. ఆ తర్వాత కన్యాకుమారి మొదలు కాశ్మీరువరకు దేవుని శుభవర్తమానము ప్రకటించు భారము ప్రభువు నాకందించాడు. భారతదేశం

దాటి విదేశాలకు పర్యటించు అవకాశం కల్గింది. సింగపూరు, మలేషియా, హాంకాంగ్, ఫ్రాన్స్, స్వీడన్, జర్మనీ, యుగొస్లేవియా, ప్రాంతాలన్నీ తిరిగి క్రీస్తుకు సాక్షిగా నిలిచి దేవుని ఘనపర్చాను. ఎన్నో ప్రాంతాలు తిరిగినను నాకెన్నడూ ఆకలి దప్పిక తీర్చుకొనుటకు లోటురాలేదు. అనుదిన అవసరాలన్నీ ప్రభువే తీర్చారు. తమిళనాడు ప్రాంతం నుండి రాజస్థాన్ ప్రయాణించే సమయంలో ఆర్.డి.డి. వారు నన్ను చుట్టుముట్టి నాకున్న సమస్తమూ దోచుకున్నారు. ఆర్.ఎస్.ఎస్. వారి హిట్‌లిస్ట్‌లో బాధించటుకు నన్ను ఎన్నుకున్నారు. నేనీ సాక్షాన్ని వ్రాయుట ద్వారా చదువరులంతా గ్రహించవలసిన సత్యమేమనగా కల్వరిలో సిలువ శ్రమపడిన మన రక్షకుని చెంతకు మరింత చేరువగా రండి. నుదిటి మీద చేయు వేని వెనుతిరుగవద్దు.

అట్టి వారు దైవరాజ్యానికి అర్హులు కారు. దేవుని మహిమకై సేవలో మప్పదంతలు అరువదంతలునూరంతలుగా ఫలించుటకు ఆయనను మహిమపర్చుటకు ధైర్యముగా ముందంజ వేయండి. పౌలు చెప్పిన రీతిగా మంచి పోరాటము పోరాడితిని నా పరుగు తుదముట్టించాను. జీవకిరీటము సంసిద్ధంగా వుందని మనమంతా నిరీక్షించేవారముగా సంసిద్ధం కావాలి. నీ కిరీటము మనముందు ప్రభువుంచారు. పౌలు గతంలో క్రైస్తవులను హింసించాడు. కానీ దయతో మార్గంలో క్రీస్తు అతనిని మార్చ ఆసియా సంఘాలలో సేవకు సిద్దపర్చి పరలోకంలో నీతి కిరీటంకై అనేకులను సిద్ధపర్చాడు.

క్రీస్తును నమ్మి బాప్తస్మం పొందిన చాలు. ప్రభువే ఆత్మవరాలతో అభిషేకించి దీవిస్తారు. నా సుదీర్ఘ సాక్షమును బట్టి నీ హృదయం స్పందించింది? క్రీస్తు కొరకు క్రీస్తు సంఘం కొరకు నీవేమి చేయదలిచావు? నీ ధనమ ఉసమయము తలాంతులనర్పించుటకై సంసిద్ధమా? నీవు క్రీస్తు కొరకు సేవ చేయుటకుఏ పని రూపంలో అంకితమవ్వాలిన నిర్ణయించుకున్నావు? మీరు ఆత్మీయ సహాయానికై యీ క్రింది వెబ్‌సైట్ ద్వారా సంప్రదించండి, ప్రార్ధించండి. ప్రభువు దీవెన అందరితోనుండుగాక. ఆమెన్.

e-mail : email@gospelmi.org
www. gospelmi.org.

*** ***

# చారిత్రాత్మక ముస్లిం జాతి నుండి నిజరక్షకుడు క్రీస్తేనని తెలిసికొని వెంబడించాను.

**ఇమామ్ బక్స్‌చావా, పర్షా**

ప్రకటన 13:7



"ప్రతి వంశము మీదను ప్రతి ప్రజల మిదను ఆయా భాషలు మాటాలాడువారి మీదను ప్రతిజనము మీదను అధికారము దానికియ్యబడును"? వీరే గొప్ప సమూహముగా కనబడి తెల్లని వస్త్రములు ధరించుకొని సింహాసనా సీనుడైననూ దేవునికి గొఱ్ఱెపిల్లకు మా రక్షణకై స్రోత్తమని ఎలుగెత్తి చెప్పిరి. నా పేరు ఇమామ్ బక్స్‌చావా. ముస్లిం సంతతిలో నుండి జన్మించాను. చాల గొప్ప చారిత్రాత్తక కథలున్న వంశములో నుండి వచ్చి క్రీస్తే రక్షకునిగా అంగీకరించాను. ప్రకటన గ్రంథంలో అన్ని జాతులవారు, ప్రతిజనము, విభిన్న భాసలు మాట్లాడువారు నిత్యత్వంలో స్తుతించుటకై పిలువబడుదరన్న సత్యాన్ని నమ్ముచున్నాను. ముందుగా నా తరము వారి జీవితాన్ని వివరించి నా సాక్షం వివరించదలచాను.

**చరిత్ర :-**

1295 నుండి 1315 ఎ.డి వరకు అల్లావుద్దీన్ ఖల్జీయులు హిందూ దేశాన్ని పాలించారు. రెండవ అలగ్జాండరుగా చాల మార్పులు తెచ్చారు. హిందూ దేశాన్ని జయించాడు. అతను గుజరాతీను ఆక్రమించుకొని ఆ రాజును చంపి, అతని భార్య కమల్‌కున్‌వార్‌ను స్కీరించాడు. ప్రతి వ్యక్తిని ముస్లిం మతంలోనికి మార్చాలనే తపనతో నుండేవాడు. మరణం తప్పించుకోవాలని చాల మంది ముస్లిం మతాన్ని అంగీకరించునట్లు నటించేవారు. లోలోపల హిందువుగానె ఉండేవారు. ఈ రోజుల్లో పర్షియా (Iran) ఇరాన్ నుండి ఒక తెగ కలిసారు. సింద్, పంజాబ్ వారిని కలుపుకున్నారు. అంతలో పార్సీ రాజు (Anoushekkham) అనోవ్‌షేషన్ జ్ఞానార్జన గలవాడై యితర మతాలలో విశ్వాసమెట్లుండునో తెలిసికొనదలచాడు. చాల సంస్కృతములో నున్న మత గ్రంథాలు తర్జుమా చేయించాడు. దీని వల్ల పర్షాలో (Advita) అద్విత అనే ప్రిన్సిపల్స్ వెలసాయి. ఆ తర్వాత ముస్లిము జాతివారు పర్షా వారిని ముస్లిములుగా మార్చారు. చాలమంది అలి అల్లాహిని నమ్ముచూ, మహమద్

అల్లుడు దేవుని అవతారమని నమ్మారు. ఇండియాకు వచ్చి ఆలీకి అనుచరులుగా విష్ణువు తొమ్మిది అవతారాలలో ఒకటన్నాడు. ఈ ఆలి అల్లాహి మతంవారు పర్షా, టర్లీ అరేబియా, దిగుప్తు ఆఫ్గనిస్ధాన్ ప్రబలింది. ఆలి అనుచరులు యీ నమ్మకం వారు విష్ణువు యొక్క పదవ అవతారమని, కలంకి అవతారమని (Nikalnki) నికళంకి అని పేరు పెట్టారు. (Satpanthi) శల్ వంటివారు ఆరోజుల్లో హింసించబడ్డారు. ఆ రోజుల్లో పర్షాలో వ్యాపారస్తులను "క్వాజాస్" పర్షన్ భాషలో పిలిచేవారు. ఆ ప్రాంతపు వారు ఉచ్చరించుటలో కష్టం తోచగా ఖోజా (khoja) అని పిలిచేవారు. ఆలీ అనుచరులు చివరకు ముంబాయి చేరారు. ఖజావారు సింధివారు మస్కట్ అరేబియా, పర్షా, బెహరాన్ మొదలగు ప్రాంతాలకు విస్తరించారు. వ్యాపారరీత్యా కలకత్తా, రంగూన్, చైనా, జపాన్ చేరారు. వీరు మాత్రం కోటీశ్వరులయ్యారు. మిగిలిన వారంతా పేదవారిగా నిలిచారు.

## మా కుటుంబ చరిత్ర.

కొందరు సుఫిస్ ప్రజలు ఇరాన్ నుండి ఖోఖోజాస్, సత్‌పాత్ (Sat Paith) గూర్చి తెలియజెప్పగా ఆచారాలన్నీ నేర్పారు. వారిని బాబాలని పిలిచేవారు. పర్షియన్ భాషలో బాబాలని పేను చివరకు మా యింటి పేరు (Bawa) బావాగా మారింది. మా పూర్వీకులంతా పర్షా నుండి మతం ప్రచారం చేయు ప్రధానులుగా నుండేవారు. మొదట్లో జామ్‌నగర్ కథియా వాడ్‌లో నుండి ఆ ప్రాంతం ముంబాయి చేరారు. నేను ముంబాయి చేరి ఇంగ్లీషు నేర్చుకున్నాను. యింటిలో పర్షన్ భాష మాట్లాడేవారము. స్కూల్లో గుజరాతి భాష నేర్చుకున్నాము. నా బాల్యం నుండి మత సంబంధమైన విషయాలు నేర్చుకోవాలనే ఆసక్తి వుండేది. బైబీలు మాత్రం అసహ్యంచుకొనేవాడిని. క్రైస్తవులను ముట్టకొనుటగానీ, వారి బైబీలు తెలిసికొనుట చాల పాపమని భావించేవాడిని. మంచి విద్యాభ్యాసంతో పాటు క్రమశిక్షణ కొరకు రోమన్ కాథలిక్కు స్కూలు కోరేవారము. నీతిబోధ చరెప్పు సమయంలో బైబీలు తెలిసికొనుటకు యిష్టత చూపేవాడిని. నీనైతే హిందూస్థాన్ రాజునైతే క్రైస్తవులను గ్రైండర్‌లో వేసి హింసించేవాడినే, నని తలంచేవాడిని. 1857 వంసవత్సరములో ముస్లిమ్ ప్రజలు క్రైస్తవులను చాల దారణంగా హింసించేవారు. విదేవీయులైన ఇంగ్లీషువారిని అవమానించేవారు. వారి పిల్లలతో బంతాట ఆడేవారు. కత్తుల మధ్య నిలిపి విన్యాసాలు చేస్తూ వినోదించేవారు. వారి గాథలన్నీ విని మనుస్సులో ఆనందించేవాడిని. మతం కోసం మంచి చేస్తున్నారని భావించేవాడిని. క్రైస్తవుల పేరు నాలుకతో ఉచ్చరిస్తే

పాపముగా భావిస్తూ చెవులు వినకుండా మూసికొనేవాడిని. నా అంతరంగంలో ఖోజా మతం దాచుకొని ఖురాన్ చదివి ఆచారాలన్ని పాటించేవాడిని. నేను పెద్దవాడినయ్యాక (Kathiawad) కాథియా వాడ్ ప్రాంతం వెళ్లి ఆ ఖోజా విశ్వాసాన్ని గూర్చి బాగా తెలిసికున్నాను. రెండు మతాల సారాంశము తెలసికొని క్రైస్తవులను ద్వేషించాను. ఆ రోజుల్లో అగాఖాన్ బంగ్లాలో ప్రసంగము చేయు యిట్లవుండేవి. ఆయన చాల ధనికు, విజ్ఞానవంతుడు. ఇరాన్ నుండి ప్రసంగించుటకై వేంచేసాడు. వివిధమతాల సారాంశాలన్నీ చాల వివరంగా తెలిసికోగల్గాను.

## క్రొత్త అనుభవాలు ఎదుర్కొనుట :

ఒక రోజు నేను షికారుగా విక్టోరియా గార్డెన్‌లో తిరుగుచుండగా చాల మంది జానాలు ఒక ఇంగ్లీషు ప్రాంతపు వ్యక్తి చుట్టూ చేరినట్లు గమనించాను. అది ముంబాయిలో జిజిమాతా ఉద్యానవనమంటారు. నేను ఆతృతగా వెళ్ళి చూడగా పర్షియన్ భాషలో ప్రసంగిస్తున్నాడు. నాకు వెఱ్ఱి కోపం కల్గింది. వెంటనే నీవొక గాడిదవు, అబద్ధీకుడవు, ఇడియట్, దొంగ, మోసగాడివి అంటూ దూషించసాగాను. అతను దీనికి ప్రతిగా నాపై ఎదురుతిరిగినచో ఆ ప్రాంతంలో ముస్లిం వారంతా చితక బాధేవారిని తలంచాను. ఆయన చాల వృద్ధుడుగానున్నాడు. ఆయన లేచి నెమ్మదిగా నన్ను సమీపించి మాట్లాడాడు. “ బాబూ, నా తెల్లని గడ్డంచూచావా? నెరసిన వెంట్రుకలు గమనించావా, నేనునీకు తాత వయస్సులో నున్న వ్యక్తిని. నీవు కాస్త సౌమ్యంగా మర్యాదగా మాట్లాడినచో నీ వయస్సు నీ స్టేటస్‌కు తగిన రీతిగా ప్రవర్తించితే బాగుండేది” అన్నాడు. అంతేకాదు నీవు చెప్పిన మాటలను బట్టి నిజంగానే నేను గాడిదను, విలువ తక్కువ గల వ్యక్తినే, నీనొక మూర్ఖుడిగా ఎంచుకున్నాను. దేవుని దృష్టిలో ఆయన నా యెడల చాల దయతో ప్రవర్తిస్తున్నారు. నా మాటల కాన్న దయగల విలువైన మాటల్ని క్రీస్తు బైబిల్లో వ్రాసారు. ఆయన మాటలు మాత్రమే మీకు వివరించాలని వచ్చాను. నేను మిమ్ములను బైబిలు చదువుకోవాని ప్రాధేయపడుటకే వచ్చాను. దేవునిపట్ల ఆయన సందేశాలను గౌరవిస్తూ వాటిపై మనస్సు కేంద్రీకరించుకోండి. నాలాంటి వాని పొరపాట్లు, తప్పులు మన్నించండి. ఒక్కసారిగా ఆయన మాటలు వింటూ అవాక్కయ్యాను. అప్పటికే ఆయన ఎవరో నాకు తెలిసింది. చాల ఉన్నత విద్యనభ్యసించినవాడు, నాకు వచ్చిన భాసలైన అరాబిక్, ఉర్ధూ, పర్షియన్, మరాటి, గుజరాటి, ఇంగ్లీషు భాషలలో అధిక ప్రావీణ్యము గలవాడు. నేను ఆయన ముందు చాల తక్కువవాడిగా గ్రహించాను. ఆయనితో వాగ్వాదము పెంచు అవకాశమేమిలేదు.

చేసేదేమి లేక నన్ను నేను సమర్ధించుకొనుటకై ఆదినుండి అంతము వరకు నాకు మీ వేద గ్రంథ సారామంతా తెలుసును అన్నాను. చాల సౌమ్యంగా వినయంగా ఆయనే జవాబిచ్చారు. "నేను ఈ మతగ్రంధాన్ని 33 సంవత్సరాలుగా అధ్యయనము చేస్తున్నానుగానీ, నాకు సర్వం తెలుసు అన్నభావం రాలేదు. యింకనూ నేను గ్రహించవలసిన దెంతో వుంది. నన్ను నీవు గాడిద అన్నావు. నీవంటి యవ్వనస్తుడు నన్ను గాడిద అని పిలిచినందుకు ఆనందిస్తున్నాను. కనీసం నీకు కొంచెముగా అర్థమయింది. సరే బాబూ, నేను నిన్నోక ప్రశ్నవేయనా? ప్రభువైన యేసుక్రీస్తు సమరయ స్త్రీతో ఏమి చెప్పారు? నాకయితే సమాధానము తెలియదు గానీ, నేను పాతనిబంధన సరిగ్గా చదవలేదని ఏదో చెప్పాలికదా! అని జవాబివ్వగా నీవు గ్రహించుకోవాలి,

ఏదనగా నేను అడిగిన ప్రశ్న నూతన నిబంధనలోనె ఉంది. ఆయన మాటలకు కొద్దిగా తడబడ్డాను. నా స్నేహితులు యితర ముస్లిం సోదరులంతా ముసలివ్యక్తి నా నోరు మూయించేసాడని గ్రహించేసారు. దారిలో నా స్నేహితుడు మాత్రం నేను ఆ వ్యక్తిని ఎదుర్కొన్నానని అభినందించి చాల పోగిడాడు. ఇక నేను చాల తెలివైన వాడినని గర్వపడ్డాను. ఒక పెద్ద క్రైస్తవ స్పీకరును ఎదిరించి వాదించగల్గానన్న అతిశయము నాలో చాల రోజులు నిలిచంది. ఆ రాత్రి నాకు నిద్ర రాలేదు. నన్ను నేను చాల అతిశయంతో గర్వించి గొప్ప జ్ఞానినని భ్రమించానుగానీ, అంతరాత్మ నన్ను వేధించింది. ఎంతో జ్ఞానము గల వృద్ధుడు నాతో చాల మర్యాదగా ప్రవర్తించి అతి వినయంగా జవాబిచ్చాడు. నేను నిదించినను ఆవేశపడక సహించి భరించాడు. ఆయన గొప్పతనం ఉన్నత భావాలు కన్పిచాయి కదా! యీ లక్షణము ఉత్తమ వ్యక్తులలోనె వుంటుంది. చాల ప్రత్యేకమైన గౌరవించదగిన ఔన్నత్యము ఆ వ్యక్తిలో కన్పించాయి అని భావించాను. ఖచ్చితంగా యీ గొప్ప నడవడి అంతా క్రీస్తులో నుండి సంక్రమించి ఉంటుందా? ఎవరి సందేశాన్ని ఆయన ప్రకటిస్తున్నాడు? నాతో ఏమి చెప్పారు? కేవలము బైబీలు చదవండి అని ఉచితంగా విలువైన సలహానిచ్చాడు. మంచిమాటగా తలిస్తే పాటించాలి లేదా తిరస్కరించాలి అంతేకదా! ఒకవేళ ఆయన సలహా పాటించి బైబీలులో ఏముందో చదివితే ఏమి గ్రహించగలనో తెలిసికోవచ్చునన్న చిన్నకాంతివంతమైన ఆలోచన చీకటిలోనున్న నాకు కాంతిరేఖగా తోచింది.

## బైబీఉలు మనల్ని మార్చగలదు :

బైబీలు చదవాలన్న జిజ్ఞాస నాలో చెలరేగి నన్ను చాల కలవరపెట్టింది. కనీసము బైబీలు చదువుటకు అసహ్యాత కల్గిననూ దానిలో తప్పులను గ్రహించి

విమర్శించాలనే కోరికతో చదువుటకు నిర్ణయించుకున్నాను. ఇక క్రైస్తవులందరినీ జ్ఞానంతో అవమాన పర్చాలన్న దృఢ సంకల్పంతో బైబిళ్ళను అమ్మే స్థలానికి బయలుదేరాను. బైబిలు సొసైటీ సెక్రటరీ నా ముందుగా వచ్చి ఆహ్వానిస్తూ " అయ్యా, నేను మీకెట్టి సహాయాన్ని చేయానలి కోరుతున్నారండీ". అంటూ అతి వినయంతో మర్యాదగా పలుకరించాడు. బొంబాయిలో ఎన్నో షాపులలో ఎన్నో పుస్తకాలు కొన్నాను గానీ, నాకిట్టి మర్యాద ఏనాడు లభించలేదు. ఆయన చూపపిన అతి మర్యాదను గూర్చి ఆలోచిస్తూ తన్మయత్వంలో మాటలాడుటకు మరచిపోయి చూస్తూ నిలిచిపోయాను. చివరకు నెమ్మదిగా అడిగాను "నాకు ఒక బైబిలు కాపీ కావాలండి". వెంటనే చాల రకాల బైబిళ్ళను చూపించి వాటిధరలను కూడ చూపించారు. ఒక బైబిలు తీసికొని డబ్బు చెల్లించి తిరిగి షాపు విడిచి బయటకు వెళ్ళుచుండగా ఆయనే నన్ను వెంబడిస్తూ "అయ్యా, మీరు యీ బైబిలు చదువునపుడు చాలా ప్రశ్నలు ఎదురవుతాయి, అంతేకాదు చాల కష్టాలు కూడా రావచ్చు. నాకు చాల పనులుంటాయి. ఖాళీ సమయము చాల స్వల్పంగా వుంటుంది. అయినను మీరు వస్తే నాకున్న కొద్ది సమయంలో మీ సంశయాలన్నీ తీర్చుటకై ప్రయత్నించగలను". నాకా అపరిగి షాపులో నున్న వ్యక్తి ఆదరణ వాక్యాలు చాల ఆనందపర్చాయి. ఎంత దయగల మాటలు చెప్పగల్గాడు! ఎంతో కృతజ్ఞాతా భావం అభినందన పొంగిపోర్లింది. మెల్లగా మెట్లు దిగి వీధిలో ప్రవేశించాను. నాలో నేను ప్రశ్నించుకున్నాను. క్రీస్తును నమ్మిన వ్యక్తులలో ఎంత వినయము విధేయత దయ ప్రేమ వుంటాయా? నాలాంటి అభాగ్యుడిపై యిట్టి దయ చూపించారు కదా! క్రీస్తు మత ప్రచారాన్ని చేయుటయే వీరి కర్తవ్యమా? ఈ ప్రేమ వీరికి ఎలా లభించింది? దేవుని నుండి పోందారా? వారెవరిని వెంబడిస్తున్నారు? క్రీస్తు ప్రభుని సేవిస్తూన్నారా? కొన్నిసార్లు సైతాను శోధన వల్ల బైబిలు విసిరిఏసెయి అని ఆలోచన కల్గింది. ఆ పని చేయలేకపోయాను గానీ ఆ రోజు మొదలుకొని బైబిలు చదువుటకారంభించాను. మత్తయి సువార్తతో ఆరంభించాను. మత్తయి సువార్తతో ఆరంభించాను. మత్తయి 5వ అద్యాయము చేసాను. నాకు అతిగా ఆశ్చర్యం కల్గించిన వాక్యాలెన్నో మత్తయి 5వ అధ్యాయములో క్రీస్తు బోధలో కన్పించాయి.

## కొండమీద క్రీస్తు చేసిన ప్రసంగము :

శుద్ధ హృదయాన్ని కల్గియుండుట, గ్రహింపు కల్గి జీవించుట, యితరులను ప్రేమించుట, కేవలము స్త్రీని మోమహపు చూపుతో చూస్తే కూడా అది వ్యభిచారం కాగలదన్నారు. కోపము ఆగ్రహము కూడా హత్యతో సమానమన్నారు. పగ

తీర్చరాదన్నారు. అది ఆయన పని అనికూడ చెప్పారు. మంచి ద్వారా కీడును జయించాలన్నారు. శపించిన వారిని దీవించాలన్నారు. శపించిన వారిని దీవించాలన్నారు. క్రీస్తు కొండపై కూర్చొని చెప్పిన మాటలన్నీ ఆణిముత్యాలు మృదు మధురమైన తేనెలోలికే తీయని మాటలు విలువ ఎంత గొప్ప గలవో గ్రహించాను. యింతకంటె ఉన్నత భావాలనెవరు బోధించు సమర్ధత కల్గి వుండగలరు? ఈ మాటలన్నీ అర్థం చేసికోగల్గిన తర్వాత ఎవరి హృదయము స్పందించక రాయివలె వుండగలరా. నా హృదయంలోనికి లోతుగా ఈ భావాలు పాతుకుపోయాయి. భావోద్రేకానికి లోనయ్యాను. మరలా నాలో ఒక ప్రశ్న చెలరేగింది. ఎవరైనా యింత క్లిష్టమైన పనులు నిజ జీవితంలో చేయగలరా? యిది ఎవరికి సాధ్యమగుననగా, పరలోకపు తండ్రి పరిశుద్ధాడు గనుక మీరు పరిశుద్ధులై యుండాలన్న ఆజ్ఞను పాటిస్తే అట్టి పవిత్ర హృదయంతో ప్రతి పనిని దేవుని శక్తిలో కొనసాగించి విజేతలు కాగలము. నేడు నేను పరిశుద్ధాత్మ సహకారంతో ఆయన నడిపింపు ప్రోత్సహము నాలో నున్నాయని స్పష్టంగా చెప్పగలను.

## మత గ్రంధాలు పోల్చి తెలిసికొనుట :-

నేను ముస్లిం మత గ్రంధాలు పారవేయదలచగా అది కుదరలేదు. అవి కూడా చదవాలని తలంచాను. యీ రెండించి తేడా చూడదలచాను. నేను నిష్టగల ముస్లిం మతస్తుడనైనందున క్రీస్తు పట్ల కూడా లోతైన భక్తి భావం ఏర్పడింది. రెండు మత గ్రంధాలు కూడా శ్రద్ధగా చదువసాగాను. నేను నా స్నేహితులను హెచ్చరిచి క్రైస్తవులకు దూరంగ ఆవుండాలని హెచ్చరించాను. నాకు క్రైస్తవుల పట్ల ద్వేషభావమంతా తగ్గిపోయింది. కుటుంబీకులంతా యింట్లో లేని సమయంలో బైబీలు చదువు చుండగా గొప్ప వెలుగు కన్పించింది. ఎవరో సూటిగా ప్రశ్నించారు. నా మార్గాన్ని ఈ రీతిగా వ్యతిరేకిస్తూనే వుంటావా? ఎందుకో చాల బాధ కల్గింది. "ఓ ప్రభువా, నేను నీవాడిని. నీవాడిగానే వుంటాను అని చెప్పి బైబీలు ముద్దుపెట్టుకున్నాను. యీ సంఘటన జరిగి 47 సంవత్సరాలు గడిచాయి. ప్రభువు నడిపించి కాపాడుచునె వున్నారు. పాపంకు దూరంగా వుంటూ నిన్ను విడువను ఎడబాయనన్న వాగ్దానం నా పట్ల నెరవేర్చారు. విచారాల్లో ప్రమాదాలలో, సమృద్ధిలో వ్యతిరేఖతలలో నిరాశలో నిరుత్సాహాలలో నాతో లో సదాకాలం వుంటానన్న క్రీస్తు నాతోనె వుంటున్నారు. నిరంతరమూ తోడూ నీడగానున్నారు. బైబీలు చదివి అర్థం చేసికున్న తర్వాత నా స్వకీయులు స్నేహితులు నన్ను నిరసించిననూ ధైర్యంగా వుండాలని ఆశించాను. నా లోపల కోటు భాగంలో

బైబిలు దాచుకొని ఒంటరిగా దూరంగా వెళ్ళి చదువుకొనేవాడిని. వింతైన శాంతి నాలో నిలిచేది.

ఆ రోజుల్లో జనానా పనివారి యింటింటికి వచ్చి వాక్యం బోధించేవారు. మిషనరీలు బంగళాలో నివసించేవారునేను వారిని చేరి కొన్ని ప్రశ్నలు అడిగి క్రీస్తు గూర్చి ఎక్కువ తెలిసకోవాలనే తపనతో వెంటాడేవాడిని. ఆడవారిలో మాట్లాడుట క్లిష్టపరిస్థితిగా తోచినందున మగవారు దైవసేకులైన మిషనరీలకు పరిచయం చేసారు. ఒక మిషనరీ కొరకు కొన్ని గంటలు వేచియుండవలసి వచ్చింది. ఒకసారి ఎందుకొచ్చావు? ఏం కావాలి అని పెద్ద పుస్తకాలు నాముందించేసి నీవే చదివి నేర్చుకో అని చెప్పి వదిలిపెట్టారు. అయనను నేర్చుకోవాలన్న ఆశ నన్ను వెంటాడగా మరొక మిషనరీని మెదడిస్తు చర్చి వల్ల కలిసాను. ఆయన సమయం చెప్పి ఆహ్వానించారు. ఆయన మొదటిగా మంచి ప్రార్ధనలపో ఆరంభించి నా ప్రశ్నలకు చాల ఓర్పుతో నేర్పుతో ప్రేమలో జవాబులిచ్చారు. చిన్న పుస్తకాలనిచ్చారు. నాకు చాల బాగా అర్ధమయింది. ఒక వారంలో కొన్ని సమయాలు నిర్ధేశించినన్ను ఆహ్వానించగా చాల ఆనందంగా నేను వెళ్ళి క్రీస్తు గూర్చి నేర్చుకొని సంతోషించగల్గాను. ఆయనతో పరిచయం ద్వారా నాతో క్రీస్తుపట్ల చాల ప్రేమ నా హృదయంలో నిలుపుకోగల్గాను. ప్రభువు చిత్తంలో మంచి వ్యక్తుల పరిచయము కల్గించిన  దేవునికి వారికి చాల కృతజ్ఞత కల్గియుంటాను. వీరందరి సహకారం కల్గించిన క్రీస్తు నా మనస్సులో సత్యమనె వెల్గును నింపి నేను క్రీస్తు కొరకెంత చేయాలో స్పష్టంగా నేర్పించసాగారు.

## రహస్య క్రైస్తవుడిగా వుండగలనా?

క్రీస్తును నమ్మిన తర్వాత రహస్యముగా నా భక్తిని దాచుట భవ్యమా? నన్ను క్రీస్తు బిడ్డగా ఈ లోకంలో ఒప్పుకోనిచో పరలోకములో నన్ను ఎరుగనని అంటారుకదా! అని ఆలోచించాను. ఆయనను ప్రేమిస్తే ఆయన ఆజ్ఞలను గైకొంటారుకదా! నేను ప్రభువను నమ్మిన వార్త నా స్నేహితులను, నాప్రియమైన తల్లిని, నాకిష్టమైన సోదరీలను పోగొట్టుకోవాలనా? యీ ఆలోచనలన్నీ నన్ను చాల వేధించి పదేపదే బాధించసాగాయి. నేను రెండు విశ్వాసాల మధ్య నలిగిపోయాను. నన్ను క్రైస్తవునిగా తల్లి భరించలేదు. ఎవరైనా నన్ను చంపితే బాగుండుననిపించింది. నా తల్లి నిస్వార్ధ ప్రేమ గుర్తుకు వచ్చింది. ఆమె అతి అప్యాయత చూపిన వ్యక్తిగా నా హృదయానికి అతి దగ్గరగా నున్నప్రియమైన తల్లి విధవరాలుగా నాపై ఆశలు పెట్టకొన్నది. ఆమె పొందదగిన జ్ఞానము నాకిచ్చింది. ఆమె కను దృష్టి నాపై కేంద్రీకరించింది. నా నిర్ణయంలో నేనామెను

వదిలి ఉండాలని లేదు. నా తల్లి ఆమె ఖోజామత విశ్వాసంలో చాల నిష్ఠగలది. ఆరాధించే ఆలయంలో నమాజ్ చేస్తూ 5సార్లు మోకరిల్లి ప్రార్థిస్తుంది. ఆమె భోజనం కూడా నమాజ్ చేసే స్థలంలో తినేది. 75వ యేట మరణించక ముందు చాల బలహీనమయింది. ఆమె భక్తి భావం నాపై ప్రభావితమయింది. క్రీస్తు కొరకు తల్లినైనా తండ్రినైనా విడనాడనిచో నా శిష్యుడు కానేరడన్నారు. ఆమె బలహీన స్థితిలో నేను క్రైస్తవుడనయ్యాన్న ఉత్తరం చూచి కూలబడింది. అకస్మాత్తుగా జబ్బుపడి మరింతగా బలహీనమై కృంగిపోయింది. నా తల్లి పూనాలో నుండగా నా అన్న నా పరిస్థితి గ్రహించాడు. నన్ను గాయపర్చురీతిగా ఉత్తరము వ్రాసాడు. “ నీ చేతులలో నీ తల్లిని నీ నిర్ణయాలతో చంపేస్తున్నావు. తక్షణము బయలు దేరి రావాలి! నేను వెంటనే పూనా చేరాను. నా తల్లి అపస్మారకస్థితిలో నుండి. నా గూర్చి కలవరిస్తూ “ నా ప్రియమైన కుమారుడా, నన్ను నీవు తృణీకరించావు. నా వంశానికి కళంకాన్ని ఆపాదించావు. నేనునీకేమి అపకారం చేసాను? నీవే కత్తితో నన్ను చంపినా సహించేదాన్ని. అంతా అయిపోయింది. నాముఖాన్ని యితరులకెట్లు చూపించగలను? నా బిడ్డ నాకు శాశ్వతంగా దూరమయ్యాడు. అతను లేకుండా ఎట్లు జీవించగలను? ఓ మరణమా, నీవు దయలేని భయంకర శత్రువంటారుగానీ నన్ను చేరవేమి? నాకు మరణం రాదేమి? అని విలపించింది. నాకు కన్నీరు ఆగలేదు. నా మరణాన్ని కోరాను. ఆ రాత్రి నదీతీరాన ప్రార్థించాలని వెళ్ళాను.

నదిలోపడి మరణిస్తే శవం కన్పించదు కదా అని తలంచానుగానీ ధైర్యం చాలలేక తిరిగి వచ్చేసాను. నా విశ్వాసం కాపాడు కోలేక నేను నీతో ఉంటూ నమ్మా, క్రీస్తును వదిలేస్తానులె అనగానే మా అమ్మ నెమ్మది పొందింది. ఆమె తిరిగి ఆరోగ్యం పొందగానె బొంబాయి చేరాను. నా హృదయం తీవ్రంగా గాయపడింది. చేయరాని పాపం చేశాను. ఒక పాస్టరు గారిని చేరి సంప్రదించాను. మీ తల్లికి పొరపాటుగా క్రీస్తును వదిలి నేరం చేసానని తల్లికి ఉత్తరము వ్రాయమని సలహా యిచ్చారు. నా ఉత్తరం చూచి పెద్దన్నయ్య మా అమ్మతో బొంబాయి చేరారు. నన్ను కొందరు చంపాలని చూచి క్రైస్తవుడిగా మారదలచావా అని బెదిరించారు. నిజమే, నేను క్రైస్తవుడనే అన్నాను. నిన్ను చంపమని నన్ను పంపారు. నేను చాల మూర్ఖుడను. కానీ నిన్ను చంపాలని లేదు. నీవు దూరంగా పారిపో అని తెల్పాడు. ఖాజా సమాజమంతా తీవ్రంగా నా గూర్చి నా క్రైస్తవ విశ్వాసాన్ని బట్టి ఉగ్రులయ్యారు. నేను వీరందరికీ దూరంగా అహమద్‌నగర్ పారిపోయాను. 1879 వ సంవత్సరము నవంబరు 16 ఆదివారము

నా 19 సంవత్సరాల వయస్సులో రెవరెండు యస్.బి. ఫయిర్ వ్యాంక్ గారు అమెరికా మిషను చర్చి ద్వారా నీటి బాప్తీస్మం పొందాను. నేను నిజంగా ఏమి పొందాను? ఒక మతం నుండి మరోక మతాన్ని మారాను. క్రైస్తవ మతము తలలో నిండినందికాదు హృదయంతో నమ్మే మతము. నా హృదయము పూర్తిగా ప్రేమతో నిండిపోవాలని సలహాయిచ్చారు.

ప్రేమ నిండిన జీవితమే జీవించాలి. ఒక క్రైస్తవ భక్తుని ఆలోచనలధారంగా నా హృదయంమంగా క్రీస్తుతో నిండిపోయింది. క్రీస్తు నాకు అతి సన్నిహితుడయ్యాడు. భూమిని చూస్తే ఆయన ప్రేమ కన్పిస్తుంది. ఆకాశము నక్షత్రాలు, సూర్యుడు చంద్రుడు, చెట్లు, సముద్రము నదులంతా క్రీస్తు ప్రేమతో వ్యాపించివున్నాయి. నాకట్టి ప్రేమ కావాలిన కోరాను. కానీ నాలో నిరుత్సాహం పూర్తిగా పోలేదు. నేను మోకరించి వినయంతో యాకోబువలె నన్ను నీవు దీవించి నా జీవితంలో నీ చిత్తం తెలిసికొనె వరకు లేవలేనని మొండిగా ప్రార్థించాను. కొన్ని రోజుల్లో రుచి చూచి ఎరిగి తిని అన్నమాట నిజమయింఇ. నేను తపించిన ఆశ నెరవేరింది. చీకటి బదులుగా ఎటు చూచినను కాంతి ప్రత్యక్షమయింది. మాటలలో చెప్పలేని ప్రేమగల క్రీస్తు సన్నిధిని అనుభవించాను. దైవ కృప వల్ల నేను కోరిన అద్వితీయ ప్రేమను అనుభవించగల్గాను. నా హృదయము వింతగా నాట్యమాడిన ఆనందంతో ఉప్పొంగింది. నా హృదయానందం ఎంత ఉదృతమైనదనగా నా క్రీస్తును ప్రేమించినంత అధికంగా నాతోటివారిని ప్రేమించే కృపలభించింది. నా ఊపిరి ఉచ్ఛ్వాస నిశ్వాసలతో కూడా యితరుల ఆత్మల గూర్చిన భారం అధికమైనది. యింత గొప్ప రక్షణను తప్పించుకొనే ప్రజానీకం పట్ల జాలి భాద కల్గింది. ఎంత ఆశార్వాదాన్ని పోగొట్టుకొని నిరుత్సాహమైన ఖాళీ జీవితాలు జీవించేవారికి నా వలె క్రీస్తు ప్రేమతో నిండాలని అరిచి చెప్పాలన్న ఆతృత అధికమైనది. క్రీస్తు వలె మరణించిన నా యితరులకు నీతిమార్గాన్ని బొధించాలనియు, నా శక్తి నంతటినీ ప్రయోగించి నా జ్ఞానమంతా వుపయోగించి క్రీస్తునేసేవించానలి నిర్ణయించుకున్నాఉ. యిట్టి ధన్యతకై క్రీస్తు సన్నిధి ఆశ్రయించమని ప్రభువు నామముతో ప్రార్థించి వేడుకుంటున్నాను. అట్టి అద్భుత దీవెన లభించుగాక ఆమెన్.

*** ***

# నా బలము, నా గానము నా రక్షణ యేసే, ఆయనను వర్ణించి స్తుతించెదను.

**మనోజ్‌కుమారి చోప్రా, పంజాబ్.**

న్యాయాధిపతయి 16:28



"అప్పుడు సమ్సోను యెహోవా ప్రభువా, దయచేసి నన్ను జ్ఞాపకుము చేసికొనుము. దేవా దయచేసి నన్ను జ్ఞాపకము చేసికొని నన్ను బలపర్చుము".

ప్రభువు గొప్ప దేవుడు ఆశ్చర్యకరుడు. ఆలోచనకర్త. బలవంతుడగు దేవుడు. నిత్యడగు తండ్రి సమాధాన కర్త. ఆయన బలవంతుడు నగుక బలమిచ్చే సామర్థ్యం గలవాడు. సాలోమోను జ్ఞానం అడిగాడు. జ్ఞానం వివేకం రెండూ యిచ్చారు. నేను బలము శక్తి అడిగాను, అదినాకిచ్చి ప్రపంచం గుర్తించే ప్రత్యేక వరం బలమునిచ్చి దేవుడిచ్చే ఆశక్తిని గూర్చ సాక్షం చెప్పు ధన్యతనిచ్చారు. నాపేరు మనోజ్ కుమార్ చోప్రా. ఇండియా అంతటలో బలమైనవాడను. ఆసియాలో బలమైనవాడను ప్రపంచంలో 14వ బలమైనవాడిగా ఆ ప్రభువలే నిలిపి గౌరవాన్ని పొందు ధన్యత నిచ్చారు. నా ఎత్తు 6 అడుగుల 2 అంగుళాలు బరువు 352 పౌనులు. నాకుమారుడు 18 సంవత్సరా వయస్సులో 372 పౌనులు బరువున్నాడు. ఎన్నో కాంపీటీషన్లలో ప్రంపచమంతా పర్యటిస్తున్నాను. గత 7 సంవత్సరాలుగా నాకు పోటీ ఎవరూలేరు. నేను ఒక పంజాబీ హిందూవుగానే జీవించాను. నాకు ఒక కుమార్తె ఒక కుమారుడు కల్గారు. పెద్ద గౌరముగల కుటుంబములో దర్జాగా జీవించే రోజులో ఒక వ్యక్తిని నా బలమంతటితో కొట్టాను. అతను క్రిందపడి లేవలేదు.

నీరు జల్లాను. ప్రమాద పరిస్థితి ఎదుర్కున్నాడు. పోలీసు కేసులో ఇరుక్కుపోయాను. నా జీవితం తారామారైంది. జైలుపాలయ్యాను. నా పాప నాన్నగారెక్కడున్నారు అని అడిగి ఏడ్చేది. మా తల్లిదండ్రుల పరువుపోయి నా భవిష్యత్తు నాశనమయిందనే బాధలో చాల దుఃఖపడేవారు. మా పరిస్థితి గమనించి నా బాధను తొలగించు ప్రయత్నంలో ఒక పాస్టరుగారు బైబీలు తెచ్చి చదువుకొమని యిచ్చారు. నీనొక హిందూ మతస్తుడను. నీనెందుకు చదవాలి? పాస్టరు నన్ను చేరి మంచి

జీవితం నీకు దేవుడిస్తారు. బైబీలు నమ్ముకో అని చెప్పారు. నాకు చిరాకుతో చాల తలనొప్పి కల్గింది. నా మనస్సు బాధతో బరువైంది. నన్ను స్వకీయులు స్నేహితులు అసహ్యంచుకొను ఒంటరి జీవితం జైలులో గడిపాను. నా స్నేహితుని బ్రతిమలాడి అడిగాను. ఒక బాటిల్‌లో నీరు తెచ్చి జైలులో నాకివ్వగలవా. ఆ రోజు తలనొప్పితో నున్న సమయంలో పాస్టరు ఎదురయ్యాడు. ఈ వ్యక్తి యేసు పేరు నా ముందు ఉ చ్ఛరించినట్లయినా నా మనస్సులో నమ్మకం వుంచుకోగలనని తలంచగా సరిగ్గా యేసు సమర్ధత వివరించుట నాకాశ్చర్యం కల్గించింది. నాకు ప్రార్థించానలే మనస్సు కల్గింది. ప్రభువా, నీవు నాకు మూడు వరాలనివ్వాలి. మొదటిగా నీవు నన్నుక్షమించాలి. రెండవదిగా నన్నందరూ ద్వేషిస్తున్నారు. నన్ను అందరూ ప్రేమించగల ప్రసన్నత నేను పొందే భాగ్యమివ్వండి. నీనొక అతి బలాద్యుడిగా శక్తి సంపన్నుడిని కావాలి అనుగ్రహించండి. వాక్యము ద్వారా దేవుడు నాతో సూటిగా మాట్లాడారు. నాలో నమ్మకము కల్గించి నా జీవితాన్ని తారుమారుచేసారు.

"నాకు మొఱ్ఱ పెట్టుము. నేను నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును".

యిర్మియా 33:3

నేను క్రమంగా 6 నెలలు ప్రార్థించాను. దినదినము ప్రభువు నాకు కావలసిన ఆదరణ ధైర్యము నమ్మిక విశ్వాసము కల్గించి బలపర్చారు. నా భార్య బైబీలును నమ్మి చదువుట కారంభించింది. 15 గంటలు దేవుని ఘనపర్చుట ధ్యానించుట ఒకరోజులో వినియోగించుట ఆసాధ్యమే. నేడు ఆమె ఎంతో గొప్ప దైవ భక్తురాలిగా ప్రజలను ఆశ్చర్యపరుస్తుంది. బైబీలులో ఏ వాక్యం చెప్పినను అది ఏ అద్యాయమో, ఏ పుస్తకమో ఏ వచనమో చెప్పగల సమర్ధత గలది. వాక్య జ్ఞానంతో నింపబడిన స్దితి అమెరికా నుండి విచ్చేసిన జాయిస్‌మేయర్ ప్రాంక్లిన్ గ్రహెంగారి లక్షల శ్రోతల సమక్షంలో ఆశ్చర్యం కల్గించింది. కొన్ని లక్షల బైబీళ్ళ పంచుటలో మేము సేవచేయు ధన్యత పొందగా దేవుని స్తుతించి ఘనపర్చుచున్నాము. నా పాప అమెరికాలో ఒక్క సంవత్సరం చదివిన విద్య వల్ల అమెరికా జీవనం నచ్చక ఇండియా చేరింది. నాకుమారుడు నేడు అమెరికాలో విద్యనభ్యసిస్తూ ఉపవాసంతో దైవధ్యానంతో వుంటాడు. వాక్యాలు కంఠత నేర్చుకుంటాడు. 91వ దావీదు వల్లించుకుంటాడు. నేను నా కుటుంబము నేడు దేవుని సేవిస్తున్నాము.

నా పాపాలు క్షమించాడన్న నిశ్చయంత ద్వారా నా మొదటి కోరిక నెరవేర్చారు. రెండవదిగా నన్ను ఏకాంతంలో అవమానంను కొట్టివేసి అందరూ ప్రేమించి గౌరవించే తరుణాన్ని యిచ్చారు. నేను జైలు నుండి బెయిలు ద్వారా బయటపడ్డాను. క్రీస్తు నెరిగిన భక్తుడినయ్యాను, నా స్నేహితుడి ఆహ్వానం వల్ల బెంగుళూరులో మొదటిగా స్పోర్ట్సుడే రోజు నేను చేయగల్గిన సమర్థవంతమైన ఫీట్స్ చేయుటకు ఆహ్వానం వచ్చింది. నేను యిచ్చిన ప్రదర్శనను బట్టి 2000 మంది విద్యార్థులు కేరింతలతో స్వాగతం కల్గారు. ఫోటోలు తీసుకున్నారు. ఆటోగ్రాఫ్ అడిగారు. నాలో ఉండే సమర్థత దేవుడిచ్చినందో బైబిలులో సరిపోనుకిచ్చిన అసాధారణ శక్తిని నాకిచ్చి అనేకులు ఆశ్చర్యపడే రీతిగా దీవించి కనికరించారు. నేను నును ప్రముఖ ఆటగాడ్ని కాదుగానీ, ప్రముఖునిగా ప్రపంచమంతా ఉత్సాహ భరితంగా అందరిని ఉద్రేకవంతుల్ని చేస్తూ అన్ని సంస్కృతుల వారిని కలిస ముఖ్యంగా యువజనులందరికీ ఆనందం కల్గిస్తున్నాను. యవ్వనస్తులను వారి అందమైన కలలు నెరవేర్చుటకు స్ఫూర్తినిస్తే ఉత్తమపౌరులు కాగలరని నా ఆకాంక్ష. ప్రతి సమాజములోని వారికి విజయవంతంగా జీవించే కుటుంబ విలువను గౌరవ ప్రధంగా జీవించే స్ఫూర్తిగల సందేవాలనందిస్తారు అంటూ అందరూ ప్రశంసించేందుకు కారణమేమనగా జీవితానికి ఔనని చెప్పాలి. డ్రగ్స్ వద్దు అని చెప్పాలి. భూమి మీద అనేక మూల గ్రామాలలో కూడా మత్తు ద్రవాలకు బానిసలై జీవితాన్ని వ్యర్థం చేసికుంటున్నారు. నేటికి నేను 3000 స్కూళ్ళు, కాలేజీలు దర్శించాను. తరగతులలో బయట కూడా నా సందేవ్శాలు వారికి సందేశనాత్మకంగా జీవితాన్ని ఆశావాదంతో ఎదుర్కొనే ధన్యత ప్రార్థనా శక్తితో అందించుట ప్రభుని కృపయే. నా జీవితాను భవసాక్ష్యాన్ని అనేక చోట్ల వివరించుట నాకు ప్రభువిచ్చాన అవకాశమే. ఏ పనినయినీ ఆరంభించుపుడెవరూ ప్రముఖులుగా నుండరుగాని గొప్ప ప్రముఖులుగా రూపొందుటకు మాత్రము మంచి ఆరంభం తప్పకకావాలి.

నేను ఎన్నో విషయాలు నేర్చుకొనుటకు జ్ఞానాన్ని సంపాదించుటకు, పెంపొందించుటకు మంచి భవిష్యత్తు కల్గియుండుటకు సాధ్యమైనంద ఉత్తమ ఆదర్శాలు గల మార్గాలన్నీ ఎన్నుకొని జీవితాన్ని సుఖమయం చేసికోవాలి. యిదే సందేశాన్ని అనుభవాలలో అందించి ఆనందం పంచుట నా ఆశయము. నాకు చ్ని పిల్లలలతో ముచ్చటించుట చాల ఆనందం కల్గిస్తుంది. వారు నాతో మాట్లాడినపుడు గొప్ప హీరోతో కలసినంత ఆహ్లాదాన్ని పొందుతారు. సూపర్‌మేన్‌గా గౌరవిస్తారు. యవ్వనస్తులంతా అవాక్కయి పోయే రీతిగా ఏమి తింటారు? పెద్ద ట్రక్ మోస్తారా? నా తండ్రి స్థానంలో

నుంటరా? అని ప్రశ్నించుట నాకు చాల ఆనందం కల్గిస్తుంది. నేడు నేను అంతర్జాతీయంగా వేదికపై ప్రదర్శనలనివ్వగల్గుటకును ఆశావాదంగా ప్రోత్సాహాన్నిందిస్తూ హాస్యములతో అందరిని అలరిస్తున్నాను. నా వ్యక్తి గత అనుబవాలు విజయాలు, అపజయాలన్నీ యితరులకు ఉపయోగిస్తున్నాయి. ఎన్నో సవాళ్ళకు ప్రోత్సహాం కల్గించుట ప్రభువు నాకిచ్చిన తలాంతని స్తుతిస్తాను. నేను వేదిక ఎక్కి చేస్తున్న ఫీట్స్ చేస్తూ కేరింతలలలో శ్రోతలు ఆనందించుట చాల సంతోషం కల్గిస్తుంది. ఎన్నో విదేశాలు పర్యటించు ధన్యత పొందాను. అమెరికా, ఆస్ట్రేలియా, దక్షిణ ఆఫ్రికా, కెన్యా, గ్రీస్, డెన్వార్క్, వియత్నాం, ఈక్వేడర్ థ్యాయ్‌లాండ్ యింకా ఎన్నో ప్రాంతాలలో ఫీట్స్ చేసి అందరినీ ఆశ్చర్యపర్చాను.

Fun facts abow manoj chopre,

Indian's strongest man,

Asia's strongest man,

World's 4th strongest man, యీ బిరుదులన్నీ దేవుడు నాకందించిన బహుమానాలేనని తలంచి దేవుని స్తుతిస్తాను.

నేను చేయుటకు సమర్ధత గల ఫీట్‌లిస్ట్ :-

1.వేడినీటి సీసా పగులగొట్టుట
2. టెలిఫోన్ డైరక్టరీ పెద్ద బైబీలు సైజు పుస్తకము మధ్యగ చించుట.
3. కార్ లైసెన్సు ప్లేటు మధ్యకు పగులగొట్టుట.
4. ఇనుపరాడ్ మధ్యకు వంచుట.
5. గుఱ్ఱపు నాళము గొట్టం వంచుట.
6. సోడా క్యాన్ పగులగొట్టుట.
7. పెనమును చేతితో చుట్టుట.
8. బేస్‌బాలు బేట్‌ని విరుగగొట్టుట.
9. ఇనుపరెంచ్ వంచుట.
10. జైలులో వాడు చేతి సంకెళ్ళు విరుగగొట్టుట.
11. యిద్దరి వ్యక్తులను రాడ్‌పై ఊపుట.

డబ్ల్యూ.డబ్ల్యూ.యి. పోటీ కుస్తీలలో ఆసియవాడిగా విశ్వవిద్యాలయములో ఎన్నికగుట. ఏథెన్స్ గ్రీక్ 2004 ఒలింపిక్స్‌లో ఆహ్వానమందుకొనుట.

కెనడాలో ప్రపంచ బలమైన వ్యక్తుల పోటీలో పాల్గొనుట.

ఒకటిన్నర లక్షల ప్రజల ముందు ఇండియాలో ఇతర దేశాల్లో వేదికపై ఫీట్స్ చేయుట.

4 మిలియన్ల యువతకు సందేశాలిచ్చుట. ఈ అనుభవలన్నీ ప్రభువిచ్చిన తలాంతుల ద్వారా సాధ్యమయ్యాయి. యేసే నిజరక్షకుడని నమ్మండి. ఆయనకే స్తుతి. ఆమెన్.

*** ***

## అన్ని నామముల కన్నపై నామము యేసుని నామమని నమ్మాను.

వందనాఖన్నా

యెషయా 41:10

“భయపడకుము, నీను నీ దేవుడునై యున్నాను. దిగులు పడకుము. నేను నిన్ను బలపర్చెదను.



ప్రభువు గొప్ప నామములో మీకు శుభములు. నాపేరు వందనా ఖన్నా. ఉత్తర భారతంలో నా బాల్యాన్ని గడిపాను. నేను సత్యాన్వేషిగా నుండేదాన్ని. అన్ని దేవుళ్ళ నామాలను స్మరించేదానను. హిందూ దేవతలు ముస్లిము , క్రైస్తవులు సిక్కులు చైనా దేవతలు, బుద్ధుడిని పూజించే బౌద్ధ మతాన్ని జైనుమతాన్ని అందిరి దేవుళ్ళనూ తలంచేదాన్ని. అన్ని రకాల గురువులను కూడా వెంబడించేదాన్ని. అన్ని రకాల గురువులను కూడా వెంబడించుట కాశించేదాన్ని. ఎవరైనా సత్యాన్ని నిజదేవుడిని గూర్చి చెప్పగలరేమోనని తపించేదాన్ని. బాల్యము నుండి భక్తి పారవశ్యంతో జీవిచాను. మంచి జీవితాన్ని జీవించాలి. మంచి పనులు చేయాలి. యితరులను బాధించకూడదు. అందరితో ప్రేమలో మెలగాలని తలంచేదాన్ని. ఎన్ని తలచినా ఎందరిని వెంబడించిననూ మనస్సుకు నెమ్మది లేని అశాంతితో గడిపాను. దేవాలయాలకు, చర్చి స్దలాలలకు, మసీదులకు గురుద్వార్ ప్రాంతాలకు అన్ని స్థలాలు తిరిగాను. 12, 13 సంవత్సరాలలోనే నాకు వైరాగ్యం కల్గింది. అద్దం ముందు నిలిచి, నా జీవిత పరమార్ధమేమి? నా జీవితంలో నేనేమి చేయాలి? నేను మరణిస్తే నేనేమయిపోతాను? విశ్రాంతి దొరకని స్థితి కల్గింది. రాత్రి 12 గంటలు లేదా 1గంట ఉదయాన్నే అందరూ నిద్రించే

సమయంలో దేవాలయం చింత కూర్చుని ఉండేదాన్ని. ఎన్నో దేవతల పటాలుండేవి.

ప్రపంచంలో విచారాన్ని స్వీకరించమని అన్ని ప్రార్ధనలు పటాల ముందు చేసేదాన్ని. నేను మీతో మాట్లాడాలి, నా ముందు నిలిచి కన్పించండి. కనీసం కలలోనైనా సరే కన్పించరా అని ప్రార్ధించేదాన్ని. నా హృదయం చాల ఖాళీగా నుండేది. ప్రతి వ్యక్తితో సృష్టికర్తను గూర్చిన ఆలోచన కల్గుతూనే ఉంటుంది. తెలిసికోవాలనే తపన తప్పదు. అన్ని దేశాలలో విభిన్న దేవుళ్ళ ఉండరు. కనీసము అన్నిటికి గొప్పశక్తి తప్పన వుండి వుంటుంది. విభిన్న మార్గాలు ఉండవచ్చును. ఈ లోకంలో నీనెందుకు జన్మించాననే ప్రశ్న ఉదయించకమానదు. చాల సంవత్సరాలు గడిచాయిగానీ ఏదేమయినా జవాబు దొరకలేదు. నా హృదయంలో ఆరాటము ఎక్కువైంది. ఒకరోజు నిద్రలేక అందరి దేవుళ్ళ పేర్లు పలుకుచూ, నాకు దర్శనమిమ్మని ప్రార్థించే సమయంలో వింత అనుభవం ఎదురైంది. ఒక్కసారిగా కాంత వంతమైన మండే నిప్పులలో మండు చున్న క్రీస్తు మరణించిన సిలువ కాంతితో కన్పించింది.

అది చాల ప్రవిత్రంగా శుద్ధమైనదిగా కన్పించింది. ఆ కాంతిలో నుండి స్వరమల విన్పించింది. నేను సత్యమును. ఆ తర్వాత రోజు ఒక ఫోను విన్పించింది. సరిగ్గా రెండున్నర సంవత్సరాలు గడిచిన తర్వాత నా స్నేహితురాలు పలుకరించింది. నిన్ననె నాకు సిలువ కన్పించింది. నాకేమి చేయుటకు తెలియుట లేదన్నాను. క్రీస్తు నిన్ను చేరుటకు హృదయమనె ద్వారం తట్టుచున్నారు. అని నా స్నేహితుడు విదుష్ చెప్పాడు. దేవుడే నాలో ప్రశ్నలకు జవాబిస్తున్నారని తలంచాను ఆరోజు నుండి బైబీలు చదువుట కారంభించాను. క్రీస్తును గూర్చి మరెక్కువగా తెలిసికోవానలి ఆశించాను. దైవవాక్యం పట్ల మరింత తపన ఆపేక్ష అధికమైంది. మొదటి రాత్రి 21 అధ్యాయాలు మత్తయి సువార్త చదివేసాను. తెల్లవారేవరకు చదువుగా ఆ పుస్తకములో ఎన్న సత్యాలు గొచరించాయి. నా హృదయావసరాలన్నీ తీరినట్లుగా తలంచాను. నా ఉద్యోగము చాల సమర్ధవంతమైన పదవి నిర్వహణ చేయవలసియుండగా నాతోటివారందరికీ నా అనుభవాల్ని సాక్షంగా తెల్పాను. నాకు దేవుడు సత్యమైయున్నాడని గొప్ప సృష్టికర్త స్వరంతో నాకు బొధించాడు. ఆ గొప్ప అనుభవం నాలో నిత్యమూ నిలిచిపోయింది. దేవుడు సమస్యలు లేని జీవితాన్నివ్వరు గానీ, సమస్యలు జీవితంలో ఒక భాగము దేవుని గొప్ప శక్తితో ప్రతి సమస్యలు సాధించగలము. నా విశ్వాసము ఎదుగుటకు బాప్తిస్మము అనుభవము సహవాసం కొరకు సంగమును కనుగొన్నాను. సహ

విశ్వాసులతో క్రీస్తులో మరింత ఆధ్యాత్మికతను పెంపొందించుకొని సాక్షిగా జీవించి సాక్షిగా నిలిచాను. హల్లెలూయా. యెహోవా నాకు వెలుగాయె, యెహోవా నా రోణ యేసు నా ప్రాణ దుర్గమయెను.నేను ఎవరికి ఎన్నడు భయపడను. హల్లెలూయా!

*** ***

# సజీవ యాగముగా నా జీవితాన్ని క్రీస్తుకు సమర్పించి ధన్యుడనయ్యాను.

**వీరాంజనేయులు,** గొండిరెడ్డిపల్లి, అనందపురం జిల్లా.

కీర్తనలు 115:4



" వారి విగ్రహములు వెండి బంగారువి. అవి మనుష్యుల చేతి పనులు వాటికి నోరుండియు పలుకము. కన్నులుండియు చూడవు. చెవులుండియు వినవు.

ప్రభువు పవిత్ర నామములో మీకు నా వందనములు. నాపేరు వీరంజనేయులు. మా తాతగారు బ్రతికినపుడే సజీవ సమాధి కావాలని కోరుకున్నారు. పూజారిగా నున్న కుటుంబాల నుండి జన్మించాను. రాయలసీమలో అయెధ్య ఉద్యమంలో పాల్గొన్న కుటుంబము. క్రీస్తును నమ్మినందున్న మా స్వకీయులు వెలివేశారు. ఎన్నో గ్రామలు పడి నేను మా నాన్న ప్రభువును నమ్మి సేవిస్తూ సాక్షులుగా జీవించు ధన్యత పొందాము. సుదీర్ఘ సాక్షము సవివరంగా మీకు వివరిస్తాను.

బాల్యము, పరిచయము:

నేను 1981 వ సంవత్సరము జూలై 10వ తేదీన జన్మించాను. మా తల్లిదండ్రులు శ్రీ ఆదినారాయణచారి, అమ్మ లక్ష్మీదేవిగార్లు. ఉన్నత కులంలో జన్మించి అధిక పూజలు చేయు పూజారులుగానున్నాము. మేము నివసించింది గొండిరెడ్డి పల్లి, అనంతపురము జిల్లాలో కుగ్రామము. మా తాత ధ్యానంతో నుండేవారు. మా తాత గారి పేను వీరాంజనేయులని పేరు పెట్టారు. మా తాత చెట్టు క్రింద తల్లక్రిందులుగా నిలిచి తపస్సులో ధాన్యంతో కాలం గడిపారు. పిల్లల అల్లరికి క్రిందపడి గాయపడ్డారు. సగము చచ్చినంతంగా తీవ్రంగా నీరసపడ్డారు. ఆయన బ్రతికి ఉండగానే సమాధి

చేయమని కోరి అట్టే మరణించారు. ఆయన తపస్సులో నున్న పుణ్యాత్ముడని ఆయన సమాధికై దేవాలయము నిర్మించారు. ఆరాధనలు జరిగించేవారు. యితర దేవుళ్ళు దేవతలను కూడా ఆరాధించి పూజించేవారు. ఆదేవాలయానికి శ్రీశ్రీశ్రీ వీరయ్యస్వామి ఆశ్రమము. మా నాన్నగార్ని ఆ దేవాలయ పూజారిగా నియమించారు.

30 సంవత్సరాలుగా పూజారిగా మంత్రాలు, కీర్తనలు, భజనలు చేస్తూ హస్త సాముద్రిక విద్యని ప్రయోగిస్తూ భవిష్యత్తు తెల్పేవారు. నేను మా యింట్లో యిద్దరు అక్కల తర్వాత పుట్టిన చిన్నవాడిని. నా తల్లి తండ్రి పూజలకు సహకరించగా కుటుంబమంతా పూజలు నిర్వహణలో పాల్గొనేవారము. మేము శాకాహారము. కోడిగ్రుడ్లు కూడా ముట్టే వారము కాదు. మాకు సంస్కృతం నేర్పే గురువు మా పెదనాన్నగారు. ఆర్.ఎస్.ఎస్. పెద్దగా నుండేవారు. 1992 అయెధ్య డిబేటులో రామజన్మ భూమి ఊరేగింపులో ప్రముఖ పాత్ర వహించేవారు. మేమంతా తీర్థయాత్రతలోపాల్గొనేవారము. పాములు మా ఆరాధ్యదైవంగా భావించి పూజించేవారం. మా కులదైవంగా వీరబ్రహ్మేంద్రస్వామిని కొలిచేవారము. కాలజ్ఞానము తెల్పే దేవుడిగా గౌరవించేవారం. ఆ దేవుని జీవిత చరిత్ర వివరించే బాధ్యత మా నాన్న నిర్వహించేవారు. పండుగ వేడుకలన్నీ మేమే జరిగించేవారము.

సంవత్సరమునకు 3 రోజులు పండుగలో ఊరంతా భోజనాలు అన్నదానాలు జాగరణలు, హరికథ కాలక్షేపం చేసేవారము. స్కూలు అసెంబ్లీలో నేను సంస్కృతములో శ్లోకాలు చెప్పేవాడిని. స్కూల్లో సరస్వతి పూజ జరుగునపుడు నేను ప్రముఖ పాత్ర వహించి చదువుల దేవత పూజ ఘనంగా చేసేవాడిని. పైకి భక్తిగా ఉంటూ లోపల తుంటరిగా ప్రవర్తించేవాడిని చెడు సహవాసాలు వల్ల చెడ్డ స్నేహితులుండేవారు. శ్రీనివాస్ అనే రౌడి వల్ల అతని కొరకు గొడ్డలి మోసేవాడిని. గొడవల ప్రభావంతో అతను చంబడగానే నేను చాల భయపడ్డాను. మేము సనాతనా చారాలతో నిమగ్నమయిన రోజులలో ఒక వింత సంభవిచింది. మా పెద్దక్క నాగరత్నం స్నేహితురాలు కమల పెద్ద కులంలో జన్మించి క్రీస్తునకు రహస్యంగా ప్రార్థించే విశ్వాసిగా జీవిస్తుంది. చాల శ్రమ హింస అనుభవిస్తూ క్రీస్తును వదలలేదు. బి.కామ్ చదివే రోజుల్లో చాల విశ్వాసంతో తనకు క్రీస్తు పట్ల భక్తిని మా అక్కతో తెల్పింది. మెల్లగా అక్క కూడా క్రీస్తును రక్షకునిగా నమ్మింది.

ఆ నమ్మకం వల్ల పూజలు ఆరాధన మానివేసింది. ఆమె విశ్వాసం మాలో ఆశ్చర్యాన్ని కల్గించింది. ఆమెను ఆమె విశ్వాసాన్ని గమనించిన మా చిన్నక్క అశ్వర్థమ్మ

కూడా అక్కవలె విశ్వాసిగా మారింది. వారిద్దరూ గొప్ప భక్తితో బాప్తీస్మము తీసికొని క్రైస్తవ మతాన్ని స్వీకరించారు. క్రీస్తులో గల ప్రత్యేకతను గూర్చి నాకు కూడ వివరించారు. క్రీస్తు పాపాల్ని క్షమించే రక్షకుడని తెల్పి క్రొత్త నిబంధన గ్రంథాన్నిచాచరు. అందం దేవుళ్ళలో ఒకరిగా ఎంచానుగాని మా అక్కల జీవితాల్లో గల వింత ప్రవర్తన మార్పు సహనాన్ని చూచి నేను ప్రభావితుడనయ్యాను. క్రీస్తులో ప్రత్యేకత ఏమి? నేను ఆరాధించేది నిజదేవుడునేనా? నాలో అశాంతిని ఎవరు తీసివేయగలరు. యీ మూడు ప్రశ్నలు నన్ను వేదించసాగాయి. క్రీస్తు ప్రేమకు ప్రత్యేకతకు పరిశుద్ధతకేదీ సాటిరాదని గ్రహించాను.

యెహాను 14:6

నేనే మార్గమును, సత్యమును, జీవమును అని చెప్పిన క్రీస్తును గూర్చి చదివినపుడు ఆశ్చర్యపడ్డాను. నా అంతరాత్మలో మెల్లని స్వరం, నేను నిజదేవుడను, నీ పాపాలను తొగించే ఏ మార్గము లేదు. నీనే మార్గాన్ని అన్న మాటలు నాలో స్థిరత కల్గించసాగాయి. పైకి భక్తి నటిస్తూ ఆచారాలు జరిగిస్తున్న నాలో ఆశాంతి పాపాల భారం క్రీస్తు మాత్రమే తీసివేయగలరని నమ్మాను. గొప్ప మహిమాయుతమైన దినము నాకు వచ్చింది. క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. నా ఆధ్యాత్మిక జీవితంలో గొప్ప మార్పు కల్గి జాన్ న్యూటన్‌గారి పాట నాకు అన్వయించుకున్నాను. అనిర్వచనీయ అజేయుని ప్రేమ నీచాతినీచుడనైన నన్ను తాకింది. ఒకపుడు గ్రుడ్డివాడిగా నుండగా నా ఆత్మీయ నేత్రాలు తురువబడ్డాయి. ఆమేజింగ్ గ్రేస్ అనే పాటను నమ్మాను. “మీరు సత్యమును తెలిసి కొందరు సత్యము మిమ్ములను స్వతంత్రునలు చేస్తుంది. యీ వాక్యం మా కుటుంబాలతో పని చేసింది. మా నాన్న కూడా నేను క్రైస్తవుడయ్యానన్న సత్యాన్ని తేలిగ్గా అంగీకరించలేకపోయారు. పూజారిగా నా పనులు చేయుట ఆపివేసాను. స్కూల్లో నా విశ్వాసాన్ని గూర్చి సాక్షమిచ్చుట కారంభించాను. సంస్కృత ప్రార్ధనలు నిలిపివేసాను. ఆయన ఆజ్ఞలను పాటించుట కారంభించాను. నేను క్రీస్తును నమ్మనిచే ఒక స్మగ్లర్‌గా గానీ హంతకునిగా మారేవాడినేనని తలంచి ఎల్లప్పుడూ దేవుని స్తుతిస్తాను. మా యింటిలో ముగ్గురము ప్రభుని నమ్మినందున కలసి ప్రార్ధించి మా తల్లిదండ్రుల రక్షణకై వేచియున్నాము. అద్భుత రీతిగా దైవసేవకులు మా నాన్న అమ్మలను దర్శించి క్రీస్తు జీవితము మరణము, పునరుద్ధానము గూర్చిన సువార్తను వివరించగా ఏ మాత్రమూ సందేహించక ధైర్యంగా క్రీస్తు నమ్మారు. మా ప్రార్ధనలకు త్వరగా జవాబు లభించిన రీతిగా బట్టి చాలా ఆశ్చర్యపడ్డాము. మా నాన్న జ్యోతిష్కశాస్త్రాలు వేదాలు

పూజలన్నీ మానివేసి క్రీస్తును వెంబడించుట. అనేకులు ఆశ్చర్యచకితులయ్యారు. తక్కువ జాతి వారి దేవుడే క్రీస్తని మా బంధువుల అభిప్రాయము గనుక మేమంతా క్రీస్తు అనుచరలముగా జీవించుటను బట్టి చాల అవమానము, అవహేళన, తృణీకారము అసహ్యించుకొను అనుభవాల్ని ఎదుర్కొన్నాము. మేము అపఖ్యాతి తెచ్చిన హిందూ మతస్తులముగా హీనపర్చారు.

మత్తయి 5:11

“జనులు మిమ్ములను నిందించి హింసించి మీమీద చెడ్డ మాటలు పల్కునపుడు మీరు ధన్యులని వాక్యము తెలియజేస్తుంది. మా పెద్దనాన్నగారు మా విశ్వాసమును బట్టి మమ్ములను బెదిరించి ఒక్కవారంలో మా విశ్వాసం వదలి తిరిగి పూజలు చేయాలని డబ్బులు కూడా ఎరగ యివ్వదలిచారు. క్రీస్తు కొరకు మేము అవన్నీ నిరాకరించాము. మా విశ్వాసం వదులుకోలేదు. కాషాయ వస్త్రాలు తీసివేసి మా నాన్న నిజ క్రైస్తవుడిగా మారాక డబ్బంతా పోయింది. ఆదాయము పూజల ద్వారా లభించేది. పేదవారమయ్యాము. లోకమంతా వెలివేసారు.

1 పేతేరు 4:16

క్రీస్తు కొరకు అవమానాన్ని భరిస్తే సిగ్గుపడరాదు. ఆయన నామాన్ని ధరించినందుకై స్తుతించాలి అని వాక్యము తెల్పుచున్నదని ధైర్యపడ్డాము. మమ్ములను ఆవూరి నుండి తరిమివేసారు. చిన్న యింటికి మారము. మా విశ్వాసానికి చాల పరీక్షలను ఎదుర్కొన్నాము. చివరకు ఒక సంస్థకు వాచ్‌మెన్‌గా పని చేయుటకు సిద్ధపడి యింటిని పోషించారు. నిజ క్రీస్తును గూర్చిన జ్ఞానము తెలిసికొన గౌరి సమస్తాన్ని నీచంగా ఎంచుకోగల్గారు. క్రీస్తు కొరకు శ్రమలు భరించుటలో అత్యంత ఆనందభరితులమై నేను మా తల్లి దండ్రులతో కలసి 1996 మార్చి 20వ తేది బాప్తీస్మము తీసికున్నాము.

లూకా 9:33

క్రీస్తును వెంబండిచ గోరువారు తమ సిలువ నెత్తుకొని వెంబడిచాలి. సత్భక్తితో బ్రతుగ గోరు వారు హింస పొందుతారు. యీ వాగ్దానాలు మాలో ధైరం కల్గించాయి.

ప్రభువు మా అక్కతో సూటిగా మాట్లాడారు. గతంలో ఆ దేవతలకు పూజారులుగానున్నారు. యిపుడు నా పూజారులుగా నా సేవ చేయండ. ఆ ప్రకారమే దైవ సేవ చేయుటకు సంసిద్ధమయ్యాము. మేము ముగ్గురము వేదాంత విద్యను

చదివాము. బైబీలు జ్ఞానముతో ప్రతిభతో దైవసేవ ఆరంభించాము. నేను ఎమ్.ఎ.సోషయాలజీ, థియాలజీ అన్నీ చదివేసాను. మా అన్ని అవసరాల్లో చాలిన దేవుడిగా దేవుడే మమ్ము ఆదరించాడు. గతంలో నా జీవితము వ్యర్థంగా గడిచింది. గురిలేని అర్థంలేని జీవితాన్ని గడిపాను. వ్యర్థపూజలు ఆచారాలన్నీ గ్రుడ్డీగా నిర్వహించాను. మరణాంతరం నా జీవితం ఏ రీతిగా నుంటుందో గ్రహించి ఆలోచిందచలేదు. యింత గొప్ప రక్షణనిచ్చి గొప్ప శాంతితో మా కుటుంబాన్ని నిలిపిన క్రీస్తుకు నిండు హృదయంతో కృతజ్ఞత చెల్లిస్తూ స్తుతి గానాలతో నిత్యమూ ఆరాధిస్తున్నాము. థియాలజీ చదివిన మేమంతా క్రీస్తు సువార్త ప్రచారకులముగ క్రీస్తే నిజదేవుడని నిత్యము ప్రకటంచే మనుష్యులను పట్టు జాలరులుగా జీవిస్తున్నాము. క్రీస్తు ప్రేమ మమ్ములను బలవంతము చేయుటను బట్టి అనేకులకు క్రీస్తు ప్రేమను చాటుచున్నాము. భూదిగంతాలలో సాక్షులుగా జీవించాలని అందరికీ రక్షణ సువార్తనందించి మా కుటుంబాలలో క్రీస్తును ఎరుగని వారికి ప్రకటించు సవాలు ఎదుర్కొనుచూ క్రీస్తు అందించు శక్తితలో సాగిపోవు ధన్యులముగా భావిస్తున్నాము. హల్లెలూయా.

యేసుక్రీస్తుని మంచి శిష్యులముగా విశ్వాసముతో సాగెదము. మనమందరము ఏకమై సదా ప్రభుసేవ చేసెదము. ఆమెన్. నేనీ రోజుల్లో సృష్టి కర్తయగు దేవునితో సిన్నహిత సంబంధం కల్గి, నా తండ్రి నా స్నేహితుడు, నా దేవుడని దరికి చేరగల్గుచున్నాను. నేడు నా మరణం పట్ల భయంలేదు. నిత్య జీవ వారసుడననే నిశ్చయత నాకుంది.

రోమా 6:23

"పాపమునకు జీవితము మరణము దేవుని యందు నిత్యజీవము ఒక వరము అది క్రీస్తు ద్వారా లభిస్తుంది. అట్టి గొప్ప వరాన్ని క్రీస్తులో మేముంతా పొందాము. మేమే నమ్మిన క్రీస్తు తక్కువ జాతివారి దేవుడు కానేరడు. అందరికీ ప్రభువు. మనమంచి క్రియలు ఆచారాలు రక్షణ నివ్వలేవు, క్రీస్తు పుట్టుక, మరణము పునరుద్ధనము నిజమైనవి. అవి నిత్య జీవానికి మార్గాలు. క్రీస్తు స్వర్గలోకానికి సృష్టికర్త రక్షకుడు. ఆయన శాంతినిచ్చి జీవితానికి అర్థము కల్గిస్తాడు. నా సమాజానికిచ్చే సందేశమేమనగా క్రీస్తే రక్షకుడు నిత్య జీవ ప్రదాత శాంతిదూత.

# క్రీస్తే సర్వాధికారి, మహోపకారి, నిజ దేవుడని నమ్మాను..

**సహానా**

నిర్గ 15:26



ప్రభువు అద్భుత నామానికి ఘనత కల్గుగాక. నా పేరు సహానా. నేను సాంప్రదాయముగల హిందూ అగ్ర కులములో జన్మించి, చాల ఆచారాలను పాటించు కుటుంబములో బాల్యము గడిపాను. నా విద్య, ఉద్యోగము ఫిల్మ్‌తీయుట, మాటలు చెప్పుటలో ప్రజ్ఞకల్గియున్నాను. బెంగుళూరులో క్యాంపస్ క్రూసేడ్ క్రీస్తు కొరకు 1979లో డబ్బింగు చేయు ఉద్యోగిగా వారి టీమ్‌తో కలిసి పని చేయవలసి వచ్చింది. ఆ క్యాంపస్ గ్రూపువారు చాల గొప్ప విశ్వాసులు. వారంతా క్రీస్తే నిజమైన దేవుడనియు, ఆయన బోధలు విభిన్నమై గొప్ప సత్యాలు దాగియున్నాయనియు, ఆయన జీవిత జన్మము కన్యకనుండి పుట్టుట, సువార్త ప్రకటించుట, రోగులను స్వస్థపరచుట, మరణించుట, చనిపోయి తిరిగి బ్రతుకుట.. యివన్నీ ఏ దేవుడూ చేయలేని అనుభవాలు అని తెల్పారు. నేనీ మాటలనేమీ పట్టించుకోలేదు. నాకున్న చాల దేవతల పూజలు, ఆచారాలతో సంతృప్తిగా ఉండేవాడిని. నేను ఉద్యోగరీత్యా, క్రైస్తవ ఫిల్ములో నా గొంతు ఉపయోగించవలసి వచ్చింది. యేసు జీవిత విధానాన్ని ఫిల్మ్‌లో గమనించి ఎందువల్లనో ఆకర్షింపబడ్డాను. కానీ క్రీస్తుకు నా జీవితాన్ని అర్పించుటకు మనస్సు రాలేదు. తిరిగి నా పని పూర్తిచేసుకొని బెంగుళూరునుండి కలకత్తా ప్రయాణముచేయు 3 రోజుల కాలంలో క్రీస్తు సూటిగా నాతో మాట్లాడిన అనుభవము వింతగా సంభవించింది.

నిజదేవుడు క్రీస్తు అవునా కాదా అనే సంశయము నాలో చెలరేగింది. క్రీస్తు నానుండి సంపూర్ణ సమర్పణను కోరుచున్నారని గ్రహించాను. చివరకు క్రీస్తును ఉ పేక్షించి జీవించుట నాకు చేతకానందున, నా బలహీనతలు, పాపాలన్నీ ఒప్పుకొని క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించాను. 1980 జనవరినుండి నేను మారిపోయిన జీవితాన్ని గడిపాను. క్రీస్తుతో నా పయనము చాల ఉత్తేజభరితముగా ఆహ్లాదాన్ని కలిగించింది. అప్పటికే నేను వివాహము చేసుకోదలచిన వ్యక్తితో నా విశ్వాసాన్ని ఉ త్తరాలద్వారా ఫోనుద్వారా తెలియజేసాను. హృదయములో నున్నది నోరు మాట్లాడుతుందిగనుక నా కాబోయే భర్త అనిత్ అధికారి అప్పటికే చాల సమర్థవంతమైన వ్యాపారిగా నుండేవాడు. నా అనుభవాలన్నీ చాల వింతగా తోచాయి. ఆయన కూడా

అగ్రకులంలో జన్మించి సదాచారాలు పాటించి విగ్రహారాధన పూజలు యాజకధర్మాలు చేయు కుటుంబీకుడు.

నా విశ్వాసం క్రీస్తులో స్థిరపడి వాక్యపఠనము, ప్రార్థన, సహవాసము, పరిశుద్ధాత్మ నడిపింపులో కొనసాగు క్రొత్త జీవితాన్ని చాల వివరంగా గమనించాడు. అనిత్, తానుకూడ ఈ క్రొత్త దేవుడైన క్రీస్తులో ప్రత్యేకత ఏమయివుంటుందోనని చాల కుతూహలంతో బైబిలు నన్ను ప్రభావితం చేసిందని దానిని చదువుట కారంభించాడు. బైబిలు పరిశుద్ధ గ్రంథము, అది రెండంచులు గల ఖడ్గము, వాక్యము పాదాలకు దీపము త్రోవలకు వెలుగైనది. సజీవవాక్యం ప్రభావము గలది గనుక అనిత్ దానిని తపనతో, ఆసక్తితో చదవగానే హృదయాన్ని తాకింది. 1980 నవంబరులో నా కాబోయే భర్త క్రీస్తును నమ్ముట ద్వారా నేను అత్యానందభరితురాల నయ్యాను. యిద్దరము ఒకే విశ్వాసముతో 1985లో వివాహము చేసుకోగలిగాము. మా విశ్వాసము మా బంధువులెవ్వరికీ యిష్టములేనందున మమ్ములను చాల ద్వేషించారు. వెలివేసిన పరిస్థితి కలిగింది. మమ్ములను అంటరానివారిగా చూసేవారు. మేము మా ప్రేమను కనపర్చుటకు నిరాకరించక క్రీస్తు ప్రేమలో అందరినీ చేరాము. ఒంటరిసమయములో కన్నీరు కార్చేవారము. వారి ఆత్మల రక్షణకై భారంతో విజ్ఞాపన చేస్తూ, మావలె నిజరక్షకుని తెలిసికోవాలని చాల కోరేవారము. అనుకోని రీతిగా మా మామగారు, నా భర్త తండ్రికి పక్షవాతము సంభవించింది. మెదడులో చాల మార్పులు కలిగాయి. ఆకస్మిక అనారోగ్యము ప్రమాదమై ఆయన 48 గంటలలో మరణించగలరని డాక్టర్లు తెలిపారు. మేము క్రీస్తు స్వస్థపర్చు దేవుడని దృఢంగా నమ్మాము గనుక యిద్దరమూ మోకరించి మా మామగారి పడక చేరి కన్నీటితో విజ్ఞాపన చేయసాగాము. "ప్రభువా, మీ చిత్తమయితే మా విశ్వాసమునకు తగిన ఫలితమునిచ్చి, మా మామగారి శరీర ఆత్మలకు సంపూర్ణ స్వస్థత దయచేయండి. మేము నమ్మిన క్రీస్తు అద్భుతాలు, ఆశ్చర్యాలు చేస్తాడని నిరూపించండి. ఆమెన్". ఈ రీతిగా దీనంగా కన్నీటితో ప్రార్థించుట కారంభించాను. ప్రభువు ప్రార్థనలను ఆలకించువాడు. ఆయనకు నిజముగా మొఱ్ఱపెట్టు వారికి అతి సమీపంగా నుండువాడు గనుక మా ప్రార్థనలను ఆలకించి నా మామగారికి క్రీస్తే నిజరక్షకుడని ప్రత్యక్ష పర్చుకొనునట్లు దర్శనమిచ్చారు. ఆయన దివ్య దర్శనముతో పాటు స్వస్థత లభించింది. ఆ స్వస్థత తర్వాత మూడు సంవత్సరాలు బ్రతికి క్రీస్తు విశ్వాసిగా జీవించి మరణించాడు. క్రీస్తే సజీవుడు అందరికీ సాక్షమిచ్చారు. ఆయన స్వస్థత, అద్భుత దర్శనసాక్షాన్ని నమ్మిన మా అత్తగారితోపాటు, నా భర్త సోదరులు

ముగ్గురు ఒకే సమయంలో క్రీస్తును ఆరాధించసాగారు. నా స్వంత కుటుంబములో పూర్తి రక్షణ లేదుగానీ వ్యతిరేఖత లేదు. నాన్నగారు క్రీస్తు గూర్చి తెలుసుకొవాలనే ఆశతో నున్నారు. ఆ స్వకీయులంతా క్రీస్తు నిజదేవుడని నమ్మి క్రీస్తుకు గొప్ప మిషనరీలుగా మారి జీవించాలని నా ప్రగాఢవాంఛ. మీరంతా ప్రార్ధించమనవి. హల్లెలూయా.

*** ***

## యేసు అన్ని జాతుల వారికి అందరికీ ఒకే రక్షకుడు ప్రభువని నమ్మాను.

**సరస్వతి , హైదరాబాద్.**

కీర్తనలు 32:8



"నీకు ఉపదేశము చేసెదను. నీవు నడవవలసిన మార్గమును నీకు బోధించెదను. నీ మీద దృష్టి యుంచి నీకు ఆలోచన చెప్పెదను".

ప్రభువు కృప మన అందరితో ఉండాలని నా ప్రార్ధన. నాపేరు సరస్వతి. నేను 2010వ సంవత్సరములో ఇంజనీరింగ్ రెండవ సంవత్సరము చదువే రోజుల్లో నా అన్యదేవతల పూజలనుండి క్రీస్తు ప్రేమను కనుగొన్నాను. యాజకుల కుటుంబంలో అగ్రకులంలో జన్మించి పూజలను చేస్తున్న కుటుంబంలో ఆచారాలతో మునిగిపోయాను. నా కుటుంబం సంపన్నులైనందునఏమి లేని సమృద్ధి జీవితంలో చాల సుఖజీవితాన్ని గడిపాను. నేను ఏకైక పుత్రికను గనుక అతిగారాభంగా పెరిగాను. అంతేకాదు నాకు ఏది కావాలంటే అది నేను పొందేదాన్ని. నాస్వేచ్ఛ జీవితాన్ని బట్టి నా విద్యాభ్యాస కాలంలో నాకన్నా రెండు సంవత్సరాల సీనియరుగా నున్న విద్యార్ధితో నేను ప్రేమ వ్యవహారం కొనసాగించాను. అతను పేదవాడు మా కులస్తుడుకాడు గానీ హిందూవుగా నుండగా నా పాకెట్ సొమ్మునిచ్చి ఆర్ధికంగా ఆదుకునేదాన్ని. 12వ తరగతి పాసయ్యాక ఉన్నత విద్యకై కాలేజీలో చేరాను. బి.యి. ఎలక్ట్రానిక్స్ ప్రత్యేకతలో విద్య కొనసాగించాను. నేను ప్రేమించిన వ్యక్తి అదేశాఖలో మూడవ సంవత్సరంలో నుండేవాడు. నాకు దొరికిన స్వేచ్ఛను బట్టి అతనితో అతి సన్నిహితంగా కాలుమ గడిపే అవకాశం వుపయోగించుకోగల్గాను.

ఒకరోజు మేమిద్దరము పార్కులో సమయం గడిపే సందర్భములో అతని సంచిని గమనించాను. ఒక్కసారిగా అవాక్కయి నిరుత్సాహపడ్డాను. అతని సంచిలోనున్న వస్తువులు భయము కల్గించాయి. మత్తు కల్గించే డగ్స్, సిగరెట్లు, యిద్దరమ్మాయిలు గొప్ప ధనవంతులని నాకు తెలిసిన వ్యక్తుల ఫోటోలున్నాయి. వారిలో సన్నిహిత స్నేహమున్న ఆధారాలతో ఉత్తరాలను చూచాను. ఆ క్షణంలో అతనిలో స్నేహాన్ని వివరించాను. అతని మోసకరమైన జీవితం రెండు పూర్తి సంవత్సరాలుగా కొనాసిగినందున చాల దుఃఖపడ్డాను. వెంటనే బిగ్గరగా ఏడ్చాను. వెంటనే నేనుచూచిన ఫోటోలో నున్న అమ్మాయిలను దర్శించి అతని భయంకర మోసజీవితాన్ని బయట పెట్టాను. దీనిని బట్టి నా తరగతిలో ఒంటరిగా నున్నసమయంలో స్నేహితులతో దూసుకొని వచ్చి హింసించాలని ప్రయత్నించాడు. ప్రభువు నన్ను కనిపెట్టి చూస్తున్న దేవుడు గనుక ఆగ్రహంతో నున్న అతని దగ్గరకు ఆ కాలేజీ వాచ్‌మెన్ వచ్చి రక్షించాడు. ఆ తర్వాత విచారంతో అంధోళనతో నేను భయంతో యిల్లు చేరాను.

నాకు భద్రత లోపించిందని తలంచాను. నేనిక ఆకాలేజీ నచ్చలేదని చెప్పి గత చరిత్ర ఏమి వివరించలేదు గానీ, నామీద వారికున్న ప్రేమను బట్టి క్రొత్త కాలేజీలో నన్ను ప్రవేశపెట్టారు. నేను ప్రవేశించిన క్రొత్త కాలేజీ గతంకంటే భయంకర స్థితిలో నున్నట్లు గమనించాను. ఆ విద్యార్థులంతా మత్తు పదార్ధలకు బానిసలుగా నుండేవారు. నేను ఆ స్నేహం వల్లను, గత గాయాలు మానుటకు వారితో సహకరించి మత్తు పదార్ధలకు బానిసనయ్యాను. ఇక నేను కంప్యూటరు ముందు రాత్రంతా కూర్చొని వ్యర్ధమైన కార్యక్రమాలు చూస్తూ కాలాయాపన చేయసాగాను. నా పాప జీవితము గూర్చిన సమాచారము మా తల్లిదండ్రులు నా స్నేహితుల ద్వారా తెలిసికున్నారు. వారు చాల కలవరపడ్డారు. నన్ను సరిచేయాలంటే వీరంతా నన్నుపుణ్య క్షేత్రాలు దర్శించగల్గితే నాలో చెడు నిర్మూలముకాగలదని తలంచాను. కన్యాకుమారి, వారణాసి రామేశ్వరము మొదలగు పుణ్యక్షేత్రాల యాత్రలకు సన్నాహాలు ఆరంభించారు. మా తల్లిదండ్రులు నన్ను పుణ్యక్షేత్రాలన్నిటికి తీసికొని వెళ్ళి ఆనదీ జలాలతో స్నానం చేసిననూ నాకు శాంతి నెమ్మది కలుగలేదు. మద్రాసు మీదుగా కన్యాకుమారి నుండి హైదరాబాద్ చేరాము. ప్రయాణంలో 2001 మార్చి 15వ తేదీ మద్రాసు ఎక్స్‌ప్రెస్ రైలులో పాస్టరుగా పని చేస్తున్న డేవిడ్ గారిని కలిసాను. దేవుని గూర్చి సువార్తను బోధింపగా విన్నాను.

పాపికై చేయు ప్రార్ధన నా హృదయాన్ని చలింపజేసింది. ఆ రోజు మొదలు నమ్మకమైన జీవితాన్ని జీవించుట కారంభించాను. నేను ఆ ఒక్క ప్రసంగము వినుట

ద్వారా నా జీవితం ప్రభావితమైనది. బైబిలు సంపాదించుకొని చదువుట ద్వారా గొప్ప ఆదరణ నెమ్మది పొందాను. నా జీవితము యితర విద్యార్ధులకు మేల్కొలుపు కావాలని నా ప్రగాఢవాంఛ. క్రీస్తు రక్తమే సమస్త పాపాలను క్షమించగలదని నమ్మిన సత్యాన్ని నేను యితరులు నమ్ముటకు సాక్షమిస్తున్నాను. నా మనస్సుకు గొప్ప నెమ్మది కల్గింది. డేవిడ్‌గారి బోధలో గొప్ప ప్రభావము క్రీస్తును నాతోపాటు నా తల్లిదండ్రులు కూడా అంగీకరించి ధన్యత నిచ్చింది. యవ్వనస్తుల కొరకైన ప్రత్యేక పుస్తకాలు, కరపత్రాలు ఆత్మీయ అభివృద్ధికెంతో తోడ్పాడుతున్నాయి. నాకు లభించిన ఆనందము శాంతి నా తోటి వారంతా పొందాలనే ఆశతో వారికి నా అనుభవాలన్నీ తెలియజేస్తున్నాను. నాకివ్వబడిన ఈ జీవితంలో క్రీస్తు కొరకు గొప్ప సాక్షిగా ఉండాలని ఆశిస్తున్నాను. దేవుని కొరకు జీవించుటెట్లు? అనే కరపత్రమును చదివిన తర్వాత నాలో గొప్ప చైతన్యము కల్గింది. ప్రతి వ్యక్తి భూదిగంతాలలో సాక్షిగా నుండి క్రీస్తు శక్తిను పొందాలని నా తపన ఆపేక్షతో సమయాన్ని సద్వినియోగం చేస్తూ ప్రభువుని ప్రకటిస్తున్నాను. నా కివ్వబడిన జీతంలో కొంత క్రీస్తు సేవకై వినియోగించుటలో ఆనందిస్తున్నాను. ప్రియచదువరీ, క్రీస్తు ప్రేమ నిన్ను ప్రభావితం చేసిందా? మేల్కొని క్రీస్తుకై జీవించు. ప్రభువు కృప మనందరితో నుండాలని నా దీన ప్రార్ధన. ఆమెన్. “ఎంతో గొప్ప రక్షణనిచ్చి వింతైన జనముగ మేమే చేసెను. హల్లెలూయా”.

*** ***

# క్రీస్తు కొరకు సాక్షమిచ్చు ఘనమైన పాత్రగా నుండాలనే ఆపేక్షతో సాక్షిగా నున్నాను.

**నవజీత్‌కౌర్, పంజాబ్.**

కీర్తనలు 23:1

“ యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు”.



పచ్చిక గల చోట్ల నన్ను పరుండజేయుచున్నాడు. ప్రభువు గొప్ప నామముతో మీకు శుభములు. నా పేరు నవజీత్‌కౌర్. నా తండ్రి వ్యవసాయకుడు. నేను ఆచారము గల సిక్కు కుటుంబములో జన్మించాను. సిక్కు మత సిద్ధాంతములోనె మా బాల్యం గడిచింది. శాంతి సంపాదించాలని చాల పూజలు చేసాము. మా సమస్యలు తోలగిపోలేదుగాని మా పూజలవల్ల

శ్రమలురెట్టింపయ్యాయి. మేమే కుటుంబాలలో  చాల గొడవలు అశాంతిలో అలమటించే వారము. ఎవరిలో సమాధనం లేదు. మానసికంగా, శారీరంగా ఆధ్యాత్మికంగా చాల శ్రమమలో నలిగిపోయాము. మా తల్లిదండ్రుల ఆరోగ్యము క్షీణించింది. మా తల్లిదండ్రుల సంపాదనంతా మందుల కొరకు పూజల కొరకు పూర్తిగా వెచ్చించేవారు. సిక్కు మత గురువులను ఆశ్రయించాము. సిక్కు దేవాలయాలు చేరాము. మా తల్లిదండ్రుల అనారోగ్యానికి డాక్టర్లు మందులు సూచించలేక పోయారు.

అన్ని దేవుళ్ళకు పూజలు చేసి చివరకు శివుడికి పూజలు చేసేవారము. భూతవైద్యులను కూడా చివరకు ఆశ్రయించాము. మా సమస్యలకేమి జవాబు దొరకలేదు. చివరకు దేవుడే లేడనే నాస్థిక అభిప్రాయానికి చేరాము. ఆయన వుంటే మా తల్లి దండ్రులకు ఆరోగ్యము లభించేది. అట్టి కారుచీకటి గల మానసిక స్థితిలో చిరు దీపము అనుకొని రీతిగా వెలిగింది. మేమేన్న పట్టణంలో క్రైస్తవులు నిర్వహించే ఉజ్జీవ ప్రార్ధనా సమావేశాలకు వెళ్ళమని మా అమ్మమ్మగారు సలహాయిచ్చింది. కనీసం క్రొత్త దేవుని ఆశ్రయిస్తే మనస్సుకు శాంతి, రోగాలకు స్వస్థత కల్గుతుందని ఎవరో చెప్పుకోనుట ద్వారా విని విశ్వాసము కల్గింది. మా అమ్మమ్మ పేరు రాధాస్వామి. ఆయిష్టంగానే మేము ప్రార్ధనలకు వెళ్ళాము.  ఆ ప్రార్ధనలో అందరూ అర్ధవంతమైన పాటలు పాడారు. క్రీస్తు వెలుగైయున్నాడు. సజీవుడు. పాపులను ప్రేమించేవాడు. ప్రజల బాధలు సమస్యలను తొలగిస్తాడు. సకల వ్యాధులను స్వస్థపరచును. రమ్మనుచున్నాడు నిన్ను ప్రభు యేసు వాంఛతో తన కరము చాచి రమ్మనుచున్నాడు. ఎటువంటి శ్రమలందును ఆదరణ నీకిచ్చునని గ్రహించి నీవు యేసును చేరినా అంతులేని యింపు పొందినవు. కన్నీరంతా తుడుచును, కనికరించి కాపాడున్, కారు మేఘమువలె కష్టములు వచ్చినను, కనికరించి నిన్ను కాపాడును. ఈ పాట ద్వారా మనస్సుకు ఆహ్లాదము, శాంతి నెమ్మది మా తల్లిదండ్రులు పొందగల్గారు. గతంలో లేని గొప్ప శాంతి హృదయంలో చేరింది. వారు వచ్చి నాతో యీ అనుభవాలన్నీ తెల్పారు. యింత గొప్ప మార్పును కల్గించిన దేవుని గూర్చి తెలిసికోవాలనే ఆశ నాకు కల్గింది. నేను ఆ దేవునికి ప్రార్ధించుట కాశించి నాకు తెలిసిన మాటలలో ఆ దేవుని ప్రార్ధించాను. " యేసు, నీవు మా తల్లిదండ్రుల హృదయాల్లో శాంతిని అందించావు. నాలనో నీవు ప్రవేశించి అట్టి శాంతిని నాకివ్వండి నేనే దేవుడిని నమ్మే స్థితిలో లేను. నీవే గొప్ప ఆదరణనివ్వాలి అని ప్రార్ధించాను. నేను నా ప్రార్ధనలకు జవాబుగా మంచి అనుభవాన్ని పొందాను. ఆయన ప్రసన్నత అనుభవించాను. అంతా సవ్యంగా

జరుగుతుంది అన అభయాన్ని పొందాను. మా కుటుంబంలో నున్న ప్రతి దుష్టశక్తుల ప్రభావాన్ని తొలగిస్తారని భయపడవద్దనియు, నేను నిత్యము తోడుగా నుండి దీవిస్తానని అభయమిచ్చారు. ప్రప్రధముగా నా హృదయంలో గొప్ప ప్రశాంతత ఆనందం నెమ్మది నెలకొన్నది. గతంలో ఏనాడూ పొందని వింత అనుభవం మా కుటుంబంలో నిలిచి ఎంతో సమాధానం, శాంతితో ఆనందంగా జీవించసాగాము. హల్లెలూయా. మా అమ్మమ్మ చెప్పిన ప్రార్ధనా స్థలానికి క్రమంగా వెళ్ళుట కారంభించాను. ప్రార్ధనలు నచ్చాయి. బైబిలు సంపాదించి చదువుట కారంభించాము. ప్రార్ధన వాక్యము సహవాసంలో మేము క్రమంగా సహవాసంలో మేము క్రమంగా ఆధ్యాత్మిక జీవితంలో కొనసాగు ధన్యత పొందాము. ఆజ్ఞానాంధకారం తో నిత్య చింతలో నున్న మూడు నిరీక్షణ లేనపుడు ఆయనమాకు జ్ఞానవగాహాన గల ద్వారాలు తెరిచి ఆయన కృపాక్షేమాలు మా వెంట నుంచారు. 2004వ సంవత్సరమునాటికి మా కుటుంబమంతా క్రీస్తు విశ్వాసలముగా రక్షణ ద్వారా బాప్తీస్మ అనుభవంతో క్రీస్తు బిడ్డలమయ్యాయి. మాకు క్రీస్తును గూర్చి ఎక్కువగా తెలిసికోవాలన్న తృష్ణ తపనతో వాక్యాన్ని ఆశ్రయించాము. వేదాంత విద్య ద్వారా బైబీలు జ్ఞానం పొందుటకై బైబీలు కాలేజీలో చేరాను. సిక్కు జాతికి చెంది బైబీలు కాలేజీ విద్యార్ధిగా నుండుట అనేకులకాశ్చర్యం ఆనందం కల్గించింది.

2వ కొరింధి 5:17

" ఎవడైనా క్రీస్తునందున్న యెడల నూతనసృష్టి. సమస్తము క్రొత్తవిగా మారగలవు. నేను నా కుటుంబము క్రీస్తును గూర్చి తెలిసికొనుటకై బైబీలు బాల శ్రద్ధతో చదువుట కారంభించాము. ప్రతి ప్రతి ఆలోచనా సరళి బైబీలు వాక్య ఆధారంగా చేయుటకాంభించాము. మా జీవితాలన్నీ గణనీయంగా మారిపోయాయి. దివారాత్రము వాక్యము ధ్యానించు ధన్యులమయ్యాము. నేడు మా జీవితమంతా ఆయనను సేవించి మీ జీవితమంతా ఆయనను సేవించి సాక్షులుగా నుండాలనే ఆకాంక్షతో ప్రతి చోట ఆయనకు సాక్షలుగా నిలిచి క్రీస్తు సువార్త బోధించుట కారంభించాము. అనేక ఆత్మ జాలరులమయ్యాము. క్రీస్తు మాకు అద్భుత శక్తినిచ్చి అనేకులు ఆత్మీయ మానసిక రోగాలకు స్వస్థతనిచ్చే పరిచర్యలో సఫలతనిచ్చి విజేతలుగా నిలిపి వాడుకొనుచున్నారు. మా సేవకొరకై ప్రార్ధించమనవి. క్రీస్తుకు రాయబారులమై సర్వదా సేవిద్దాం. హల్లెలూయా. "రుచి చూచి ఎరితగితిమి యెహోవా ఉత్తమడనియు".

# 50 సంవత్సరాల జన్మదినం ప్రభువు దీవెనగా స్తుతిస్తున్నాను.

- బ్రదర్ డా॥ దేవ



క్రీస్తునందు మా ప్రియ పాఠకులకు నవంబరు మాసం శుభాకాంక్షలు.

కీర్తనలు 139:13-17

"నా అంతఃంతరింద్రియములను నీవే కలుగజేసితివి. నా తల్లి గర్భమందు నన్ను నిర్మించినవాడవు నీవు. దేవా, నీ తలంపులు నాకెంతో ప్రియమైనవి, వాటి మొత్తమెంత గొప్పది."

**కుటుంబం:-** ప్రభువు నా జీవితంలో చేసిన ఆశ్చర్య కార్యాలను వివరించుటకు సంతోషిస్తున్నాను. మా పూర్వీకులందరూ విగ్రహారాధకులు. మా నాన్న గారు యేసయ్యను స్వంత రక్షకుడుగా అంగీకరించటంతో క్రీస్తు శకం మా వంశంలో ప్రారంభమయింది. నాన్న గారు అబ్రహాం గారు, అమ్మ శారమ్మ. ప్రభువును నమ్ముకోక పూర్వం లింగయ్య, లక్ష్మమ్మలుగా పిలువబడేవారు. నాన్న గారు ప్రస్తుతం ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో గత 40 ఏళ్లుగా మోరియా ప్రార్ధనా మందిరం సేవను ప్రారంభించి కొనసాగిస్తున్నారు. అమ్మ 2010 జులై 2న ప్రభువు చెంతకు వెళ్లింది. మా అమ్మ నాన్నలకు మేము ఎనిమిదిమంది సంతానం. ఏడుగురు కుమారులు ఒక్క కుమార్తె. నేను అందరిలోకి పెద్దవాణ్ని. దేవుని సహాయము వలననే నేను జన్మించి, జీవించానని మా అమ్మ నాకు ఎప్పుడూ చెబుతూ వుండేది. నా కంటే ముందుగా ఓ కుమారుడు పుట్టిన కొన్ని రోజులకే చనిపోయాడు. నేను పుట్టాక ఆ భయం మా తల్లిదండ్రులకు వుండేదట! దేవుని దయవలన నేను బతికాను కాబట్టి నేను పుట్టిన తరువాత నాకు 'దేవసహాయం' అని పేరు పెట్టినట్లు మా అమ్మ అనేక సార్లు చెప్పేది.

**చదువు:-** నా ప్రాథమిక విధ్య ప్రకాశం జిల్లా పడమటి తక్కెళ్లపాడు అనే నా స్వంత గ్రామంలో జరిగింది. 5 నుండి ఇంటర్ వరకూ ఒంగోలు ఎబియం హై స్కూలు, కాలేజిల్లో చదివాను. సివిల్ ఇంజనీరింగ్ నాలుగేళ్ళ కోర్సు ముగించి పార్ట్‌టైమ్‌గా హైదరాబాద్ గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజీలో చేశాను. ఆచార్య ఆరార్కే మూర్తి గారి సహచర్యం సేవలో నన్ను నిలువబెట్టింది.

**మారుమనస్సు:-** నా 19వ సంవత్సరంలో ప్రభువైన యేసుక్రీస్తు వారిని నా స్వంత రక్షకునిగా అంగీకరించాను. ఓ యువకునిగా లోకాశకు లొంగిపోయాను. జీవితంలో

శాంతి లేదు, సంతోషం లేదు. జరిగిన ఓ సంఘటన బదులుగా చనిపోదాం అని నిద్రమాత్రలు మింగేశాను. అర్జంటుగా హాస్పటల్‌కు తీసుకెళ్లారు. లోపలికి ట్యూబులు పంపి విషమంతా తీసేశారు. ప్రమాదం నుంచి బయటపడ్డాను. దాదాపు రాత్రి 11 గంటలకు నేను మగతలోనుండి నిద్రలోనికి వెళుతున్నాను. నా కోసం నా పడక ప్రక్కనే మోకరించి నాన్న ప్రార్థన చేస్తున్నారు. "ప్రభువా, నీవు నాకిచ్చిన బహుమానం, పెద్ద కుమారుడు. రక్షణ ప్రసాదించయ్యా! నా బిడ్డను కరుణించయ్యా!" అంటూ నా కోసం కన్నీటితో ప్రార్థన చేస్తున్నాడు. 'ఆ, నా కోసం నాన్న ఎప్పుడూ చేసే ప్రార్థనే కదా' అనుకుంటూ నిద్రపోయాను. ఉదయం 5 గంటలకు మెళుకువ వచ్చింది. నాన్న ఇంకా మోకాళ్లమీదనే వున్నాడు. నా కోసం కన్నీటితో విజ్ఞాపన చేస్తున్నాడు. నా కోసం రాత్రి 11 గంటల నుండి ఉదయం 5 గంటల వరకూ మోకాళ్ల మీద నాన్న నా కోసం ప్రార్థన చేస్తున్నాడు అనే విషయం తెలియగానే నా హృదయం పులకించి పోయింది. నా పడకలోనే కన్నీటితో ప్రభువును వేడుకున్నాను. 'ప్రభువా, నన్ను క్షమించు నాయనా! నేను తెలిసి, తెలియక చేసిన ప్రతి పాపాన్ని పరిహరించు. ఈ రోజునుండి నా తండ్రిని సంతోష పరచే కుమారుడుగా, పరలోకపు తండ్రివైన నీకు విధేయుణ్నయి జీవిస్తాను. నాకు సహాయం చేయి తండ్రీ' అంటూ పశ్చాత్తాపంతో ప్రార్థించాను. నా హృదయంలో గొప్ప సంతోషం నిండిపోయింది. నాటినుండి అమ్మనాన్నలకు చేదోడు వాదోడుగా వుండటానికి ప్రభువు కృప చూపారు.



అమ్మ శారమ్మ, నాన్న అబ్రాహాం గార్లు

**సేవా పిలుపు:-** హైదరాబాద్‌లో విశ్వవాణి రేడియో పరిచర్యల్లో పగలంతా పనిచేస్తూ రాత్రి కాలేజిలో సివిల్ ఇంజనీరింగ్ చదివాను. రేడియో ప్రసంగాలు చాలా జాగ్రత్తగా వినేవాణ్ని. అనుమానాలు వస్తే అవన్నీ రాసుకునే వాణ్ని. ఆ అనుమానాలు తీర్చుకోవటానికి ఆరార్కే గారిని కలిశాను. అలా దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి గారితో పరిచయం ఏర్పడింది. అది దేవుని మహాగొప్ప ప్రణాళిక. ఓ రోజు నేను ఆరార్కే గారు ప్రార్థనలో వున్నాము. తన చూపుడు వేలును నా వైపు చూపిస్తూ "నీవు దేవుని సేవకు రావాలి. దేవుడు నిన్ను తన సేవకు పిలుస్తున్నాడు" అని గంభీర స్వరంతో ఆరార్కే గారు అన్నారు. అప్పటికే ఆరార్కే గారి ప్రభావం నా మీద చాలా ఎక్కువగా వుండేది. వారితో గడిపే సమయం ఎంతో ప్రశాంతంగా, సంతోషంగా,

ఆనందంగా వుండేది. ఆ తరువాత సమయం ఏదో తెలియని వెలితి. మరలా ఎప్పుడెప్పుడు మూర్తి గారి దగ్గరికి వెళదామా, ఆయన మాటలు వింటూ ఆయనతోనే సేవలో ఉండిపోదామా, అనిపించేది. ప్రార్ధనా పూర్వకంగా దేవుని సేవకు జీవితాన్ని సమర్పించుకోవటానికి ప్రభువు కృప చూపారు. తదాదిగా ఆరార్కే గారితో దాదాపు 30 ఏళ్లపాటు సేవలో వుంటూ వచ్చాను. ప్రారంభంలో రేడియో పరిచర్యలో ఉత్తరాల సేవలో, స్పందన మాస పత్రిక సేవలో వుండేవాణ్ని. 1990లో స్పందన పత్రిక ప్రచురణ, సంపాదక బాధ్యతలు ఆరార్కే గారు నా కప్పగించారు.

**నా కుటుంబం:-** 1989 మే 24న నా వివాహం జరిగింది. నా భార్య దైవకృప. దేవుడు మా వివాహ జీవితాన్ని దీవించి కుమారుడు జోయల్‌ను 1990 మే 14న, కుమార్తె ఏంజల్‌ను 1993 మే 29న బహుమానంగా ప్రసాదించారు. బాబు ప్రస్తుతం లండన్ యం.యస్ ముగించి దేవుని చిత్తానుసారమైన జీవిత భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నాడు. కుమార్తె యంబిబియస్ మూడో సంవత్సరము చేస్తుంది. ప్రభువు పిలుపు వుండి పిల్లలు సంపూర్ణ సేవకు వచ్చినా లేదా ఉద్యోగాలు చేసుకుంటున్నా సేవలో వుండాలని, సేవను కొనసాగించాలని చిన్నతనం నుండీ నేర్పుతున్నాము.

**సేవా వార్యక్రమాలు, అనుభవాలు:-** సేవలో ప్రవేశించిన నాటినుండి ఆచార్య ఆరార్కే గారు నన్ను తమ ఆత్మీయ కుమారుడుగా ఎంచి సేవలోని అనేక విషయాలు నేర్పిస్తూ వచ్చారు. వారి తర్ఫీదులో దేవుని వాక్యాన్ని ప్రార్ధనాపూర్వకంగా బోధించటం, పత్రికకు వ్యాసాలు రాయటం ఆధ్యాత్మిక గ్రంధాలు, పాటలు రాయటం ఆరార్కే గారే నేర్పించారు.

1991 విశ్వవాణి రేడియో, ఫీబారేడియోల్లో స్పందన కార్యక్రమాలను ప్రసారం చేయటానికి ప్రభువు కృపచూపారు. ఈ రేడియో కార్యక్రమాల్లో నేను దైవజనులు ఆరార్కే గారు మాట్లాడేవారము. ఆరార్కే గారితో సేవలో ఉండటం వలన చాలా త్వరగా, సుళువుగా గుర్తింపు వచ్చేది. ఆరార్కే గారు కూడా ఎవరికైనా పరిచయం చేసేటప్పుడు గాని రేడియో, టివి కార్యక్రమాల్లో మాట్లాడేటప్పుడు గాని నా 'ఆధ్యాత్మిక కుమారుడు' అని పరిచయం చేసేవారు.

1997లో మొదటిసారిగా ఇతర దేశాలకు వెళ్లటానికి దేవుడు ద్వారాలు తెరిచాడు. అమెరికా వెళ్లటానికి అవకాశాలు వచ్చాయి. అమెరికాలో అనేక కష్టతరమైన అనుభవాలగుండా దేవుడు తీసుకువెళ్లి అనేక జీవిత పాఠాలు నేర్పించాడు. ఆ తరువాత ఆరార్కే గారితో కలిసి 2007లో దుబాయ్, అబుదబి దేశాలకు సేవార్ధమై వెళ్లాము. 2008లో అమెరికా, యూరప్ దేశాలను దర్శించటానికి ప్రభువు కృప చూపారు.

1998లో మొదటి స్పందన టివి కార్యక్రమాన్ని తేజ టివిలో ప్రసారం చేశాము. ఆ తరువాత 'మా' టివిలో కొంత కాలం ప్రసారమయ్యాయి. తరువాతి రోజుల్లో శుభవార్త, రక్షణ, ఆరాధన టివి ఛానళ్లు వచ్చాయి. ఆరార్కే గారి కార్యక్రమాలు ప్రతి రోజు వచ్చేవి. స్పందన కార్యక్రమాలు వారానికి ఒక రోజు ప్రసారం చేసేవాళ్లము.

1999లో సేవియర్స్ హార్టబీట్ అనే పరిచర్యలు రిజిస్టరు చేయటానికి ప్రభువు కృపచూపారు. ఆరార్కే గారు గౌరవ అధ్యక్షుడు గాను, నేను అధ్యక్షులుగాను మరి కొందరు దేవుని సేవకులు కలిసి రిజిస్టరు చేశాము. ప్రస్తుతం మన సేవా కార్యక్రమాలన్ని ఈ పేరుమీదే జరుగుతున్నాయి. అదే సం॥రంలో అనాధలు, పేదలయిన బాలల కోసం 'లిటిల్ ఏంజల్ హెూం' దైవజనులు ఆచార్య ఆరార్కే గారి ప్రార్థనాశీర్వాదాలతో ప్రారంభించాము. యాకోబు 1:27 ప్రకారం అనాథలకు, పేద విధవరాళ్లకు అనేక విధాలుగా సాయపడటానికి ప్రభువు కృప చూపుతున్నారు. అంత మాత్రమే కాకుండా కుష్టువ్యాధి కాలనీకు అలాగే ప్రతి సం॥ క్రిస్మసుకు అనేక మంది పేదలకు క్రిస్మసు విందు, చలిరోజుల్లో దుప్పట్లు పంచటానికి ప్రభువు కృప చూపుతున్నారు.




గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో సువార్త సభలు నిర్వహించటానికి ప్రభువు కృప చూపారు. సువార్త ప్రకటన తరువాత ప్రజలు ప్రభువును వ్యక్తిగత రక్షకుడుగా అంగీకరించటానికి పిలుపు నివ్వటం మనం నిర్వహించే సభలలోని ప్రాముఖ్యత. 'రక్షణ కోసం పిలుపు న్విటం' రక్షణ తీర్మానం చేసుకున్న వారు ఏదైనా సంఘానికి వెళ్లేటట్లు ప్రోత్సహిస్తాము. ఏ సంఘమూ లేకపోతే అక్కడ ఓ సంఘాన్ని ప్రారంభిస్తాము.

✻✻✻ ✻✻✻

ఇప్పటి వరకూ దాదాపు 12 ప్రాంతాలలో ప్రార్ధనా మందిరాలు నిర్మించటానికి ప్రభువు ద్వారాలు తెరిచారు. మారుమూల ప్రాంతాల్లోని బోధకులకోసం ఎన్నో సెమినార్‌లు దేవుని దయ వలన నిర్వహించ గలిగాము.

**చేయాలని ఆశ :-** దేవుని మహిమ కోసం ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆశ. బలమైన శరీరము, ఆరోగ్య పరిస్థితులు లేకున్నా అనుదినము బలహీనతలో తన బలాన్ని ప్రదర్శిస్తూ ఆయన సేవలో దేవుడు వినియోగించి వాడుకుంటున్న దేవునికి స్తుతులు సమర్పిస్తున్నాను. స్పందన మాస పత్రిక సర్కులేషన్ బాగా పెరగాని ప్రార్థించండి. ప్రజలకు ఆసక్తికరంగా ఆశీర్వాదంగా ఉండే వ్యాసాలు ప్రచురించటానికి ప్రార్ధనా పూర్వకంగా ప్రయాసపడుతున్నాము. అలాగే టి.వి. పరిచర్య కూడా నిర్విరామంగా కొనసాగేట్లు మీ ప్రార్ధనలు కోరుతున్నాము. వందనములు. ప్రభువు మిమ్ములను దీవించు గాక ఆమెన్.

"లెక్కించలేని స్తోత్రముల్ దేవా ఎల్లప్పుడు నే పాడెదన్ యింత వరకు నా జీవితంలో నీవు చేసిన మేలులకై"

*** ***

# నిజమైన శాంతిని నేనెట్లు కొనుగొంటిని?

(అనుభవ సాక్ష్యము)

**సహో॥ దైవప్రసాద్,** దైవసేవకులు

నా పేరు వెంకట సత్యవరప్రసాద్. నేనొక నిష్టగల హైందవ కుటుంబము కాపు కులములో 1960 డిసెంబర్ 18న జన్మించాను. మా స్వగ్రామము చెరుకువాడ, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం సమీపంలో ఉంటుంది. మా తల్లిదండ్రులు చాలా భక్తి గలవారు, భక్తిగల వాతావరణంలో పెంచినారు. దేవుడు ఉన్నాడని చాలా నమ్మకం. ఎక్కువ ఆలోచించేవాడిని. వీధులలో అన్నం కొరకు అడుక్కునేవారిని చూసినా, గ్రుడ్డివారిని, కుంటివారిని చూచినా దేవుడు ఎందుకు ఈ విధంగా సృష్టించినాడని బాధపడేవాడిని. ఎవరైనా చనిపోతే ఆ ఇంటివారు కన్నీరు కారుస్తుంటే ఎన్నో ఆలోచనలు ఇచ్చేవి. దేవుడు మనిషిని ఎందుకు పుట్టించుచున్నాడు. మనిషి ఎందుకని చనిపోవుచున్నాడు, చనిపోయిన తరువాత ఎక్కడికి వెళ్ళు చున్నాడనే ప్రశ్నలు నాలో ఆశాంతిని కలిగించేవి. అయితే వీటికి సరైన జవాబులు ఎక్కడా దొరకలేదు.




నాన్నగారు హైదరాబాద్‌లో హైకోర్టులో ఉద్యోగం చేసేవారు. 9వ తరగతి వరకు హైద్రాబాద్‌లోని మలక్‌పేటలో చదువుకున్నాను. నాన్నగారు 1975లో పులివెందులకు (కడప జిల్లా) కోర్టు మేజిస్ట్రేటుగా ప్రమోషన్ వచ్చింది. 10వ తరగతి కడపలో చదువుకున్నాను. అది 1979వ సంవత్సరం. అప్పుడు నేను భీమవరంలో డిగ్రీ బి.యస్‌సి., 2వ సంవత్సరం చదువుచున్న దినములు. అప్పటికే నేను సినిమాలకు బానిసనయ్యాను. మానివేయాలని ప్రయత్నించినా నా వల్ల కాలేదు. ఇంట్లో అబద్దాలు చెప్పి ఎక్కువ డబ్బు తెచ్చుకొని స్నేహితులతో ఖర్చుపెట్టెడివాడను. నా తలంపులలో, ఊహలలో, చూపులలో పాపమున్నదని తెలుసు. మానాలని అనుకున్న మానలేకపోయెడి వాడను. నా హృదయం నా స్వాధీనంలో ఉండేది కాదు. నా తలంపులు, నా మాటలు, నా క్రియలే నాకు అసహ్యంగా ఉండేవి. నన్ను మార్చగలవారు ఎవరైనా ఉన్నారా? అని తలంచెడి వాడను. నా భక్తి కార్యములు, వ్రతములు, జపములు, నా మతము, నా హృదయమును మార్చలేక పోయినవి. అనేకసార్లు మనశ్శాంతిని కోల్పోయినాను.

1979వ సంవత్సరము ఆగష్టులో నిడదవోలు సమీపములో శెట్టిపేట అనే గ్రామములో ఒక ఉన్నత కులానికి చెందిన ఒక వ్యక్తి నాకు ప్రభువైన యేసుక్రీస్తును గురించి చెప్పినారు. ఆయన ఒక్కడే నిజమైన దేవుడని చెప్పినారు. నేను ఆయనతో నాకున్న జ్ఞానం కొలది అందరి దేవుళ్ళు ఒక్కటే అని చాలా వాదించినాను. చివరకు ఆయన ఒక సలహా ఇచ్చినారు. అది ఏమిటంటే ఏ పేరు పెట్టకుండా సృష్టికర్త దేవునికి ప్రార్థన చేయమన్నారు.

ఈ క్రింది విధంగా చేయమన్నారు.

“సృష్టికర్తయైన ఓ దేవా! భూమిని, ఆవాశమును, సూర్యచంద్ర నక్షత్రములను సృష్టించిన దేవా, నీ పేరు ఏమిటి? నీ అవతారము ఏమిటి? నన్ను పుట్టించిన దేవా?

గాలి, నీరు, వెలుతురు ఇచ్చిన దేవా నాకు కనబడుము, నాతో మాట్లాడుము.”

పై ప్రార్థన ఏ మతానికి చెందినది కాదు. మతాలన్నిటికి అతీతమైన ప్రార్థన. ఆయన ఇచ్చిన సలహా నాకు నచ్చింది. ఎందుకు ఆ ప్రార్థన నేను చేయకూడదు అని ఆలోచించి పై విధంగా ప్రార్థించడం మొదలు పెట్టినాను. ఆయన ఇచ్చిన సలహాలో ఇంకో విషయం కూడా ఉంది. “ఏ గుడికి, ఏ చర్చికి వెళ్ళనక్కర లేదు.ఏ రూపమునకు మ్రొక్కవద్దు”. పై విధంగా 4 నెలలు ప్రార్థించినాను. ఒక అద్భుతం జరిగింది. 1979 నవంబరులో ఒక రాత్రి నాకు కల వచ్చింది. నేను చూచుచుండగా ఆకాశంలో ఒక పెద్ద సిలువ కనబడినది. ప్రభువైన యేసుక్రీస్తు చేతులలో నుండి రక్తము కారుట చూచితిని. చాలా ఆశ్చర్యమైనది. ఈయన క్రైస్తవుల దేవుడు గదా అని తలంచుచుండగా ఒక స్వరము వినబడినది.

“మానవులందరూ చేసిన పాపములు పరిహరించుట కొరకు నేను సిలువలో రక్తమును చిందించితిని”.

నేను ఇంకను ఆలోచించుచుండగా వెనుక నుండి ఒక గంభీర స్వరము వింటిని. “యేసే నిజమైన దేవుడు, యేసే నిజమైన దేవుడు.” వెంటనే నిద్ర నుండి మేల్కొంటిని. నేను చేసిన పాపములు, దోషముల కొరకు ప్రభువైన యేసుక్రీస్తు సిలువలో నాకు బదులుగా శిక్షపొందెనని గ్రహించి యేసుప్రభువా! నేనొక పాపిని, నన్ను కరుణించుమని ప్రార్థించుచుండగా నాకు తెలియకుండానే కన్నీరు కార్చుచు పశ్చాత్తాపపడితిని. ప్రభువైన యేసుక్రీస్తు నన్ను క్షమించెననుటకు గుర్తుగా నా హృదయములో ఉన్న పాపభారము దొర్లిపోయి గొప్పశాంతి నాలో ప్రవహించెను. అంతకుముందు ఎంత ప్రయత్నించిన మానలేని చెడుతలంపులు, చెడు ప్రవర్తన నా నుండి వాటంతట అవే తొలగిపోయినవి. అది ప్రభువు చేసిన కార్యం. యేసుప్రభువుకే మహిమ కలుగును గాక ! నూతన హృదయము, నూతన స్వభావము నాకు కలిగినది. యెహెజ్కేలు 36:26. అంతకు మునుపున్న మరణ భయము తొలగిపోయినది. పరలోకపు నిరీక్షణ కలిగినది. వెంటనే ఒక పాస్టర్‌గారి ఇంటికి వెళ్ళి ఒక బైబిల్ తెచ్చుకొని క్రమంగా చదివినాను. నా సంతోషం అధికమైనది. నా అనుమానములు, ప్రశ్నలు అన్నింటికి బైబిల్‌నందు జవాబు కనుగొంటిని. నేను బాప్తీస్మము తీసుకున్న తరువాత నా పేరు దైవప్రసాద్‌గా మార్చినారు.

ప్రియమైన స్నేహితుడా ! అయ్యా అమ్మా, మీరెవరైనా కావచ్చు. సృష్టికర్త ఎవరో అన్వేషించి కనుగొనిన యెడల నిజమైన శాంతిని, సమాధానమును, మోక్ష భాగ్యమును పొందగలరు. ఇది నేను అనుభవ పూర్వకముగా ఎరిగిన సత్యము. ప్రభువైన యేసుక్రీస్తు క్రైస్తవులకు మాత్రమే కాదు. అందరికి ప్రభువు, నిజముగా లోకరక్షకుడు, శాంతిదూత, ముక్తిదాత, ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచి ప్రార్థించిన ఎడల ఆయన నిన్ను క్షమించి, నీ పాపముల నుండి నిన్ను విడిపించును. నూతన జీవితమును మీకు ప్రసాదించును. పవిత్రమైన, నీతియుక్తమైన జీవితమును మీకు అనుగ్రహించును. మన ప్రేమగల దేవుడు అలాగున మిమ్మును దీవించును గాక!

ఒకవేళ ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచుటకు మీరు అనుమానించుచున్న ఎడల ఈ క్రింది విధంగా ప్రార్థించండి. "సృష్టికర్తయైన దేవా ! నాకు కనబడుము, నాతో మాట్లాడుము, నీ పేరు ఏమైనది నాకు తెలియజేయుము". దేవుడు మీకు నిజశాంతి నిచ్చును గాక !

– – –

## నీవు నన్ను ఎరుగకుండి నప్పటికి నిన్ను సిద్ధపరచితిని.

యెషయా: 45. 6

**యమ్. జ్ఞాన ప్రసన్న**

నేడు దేవుని చేత ఒక సేవకురాలిగా సిద్ధపరచబడిన నేను తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన ఇళ్ళ వెంకట్రావు మరియు క్రిష్ట లకు జన్మించాను. నా తల్లి నేను పుట్టిన ఆరునెలలకే ఇంజక్షన్ రియాక్షన్ వలన మరణించారు. తల్లిలేని నన్ను నాన్నగారు ఎంతో అమితమైన ప్రేమతో చూచుకునేవారు. నేను చిన్నమ్మగారి చేతిలో పెరిగాను. ఆమె నన్ను ఎంతో క్రమశిక్షణలో పెంచారు.

ఐతే మా కుటుంబం దేవుని ఎరుగని మధ్య తరగతి కుటుంబం. నాకు ఊహ తెలిసే కొలది నా పితరులు చేసిన కడుగబడని పాపాలు శాపాలుగా నన్ను వెంటాడేవి. ఎప్పుడూ ఏదో భయం నెమ్మది లేని పరిస్థితి నన్ను తరుముచున్నట్లుండేది. నాన్నగారు నాకు ఏలోటు రాకుండా, ఇది కావాలి అని అడగకుండా అన్నీ ఇచ్చేవారు.

నాకు తొమ్మిదవ సంవత్సరం వచ్చేసరికి విగ్రహారాధన అధికంగా చేసేదానను. నాన్నగారు జాతకాలను ఎక్కువగా నమ్మేవారు. ఒకరోజు ఒకాయన అగ్గిపెట్టెలో చెయ్యిపెట్టి చేతికి వచ్చిన పుల్లలు తీయమన్నారు. నేను తీసి అతని చేతికిచ్చాను. అతను వాటిని లెక్కపెట్టి నాకు శని పట్టుకుందని, జలగండ ముందని శాంతులు చేయాలని చెప్పాడు. నాన్నగారు అవన్నీ చేయించారు. నేను కూడా భయంతో సోమవారం ఒక గుడికి, మంగళవారము ఒక గుడికి, గురువారం ఒక గుడికి, శు క్రవారం ఒక గుడికి వెళ్ళి భక్తి చేసేదానను. నాన్నగారికి ఏసుక్రీస్తంటే అస్సలు ఇష్టం ఉండేదికాదు. ఎవరైన ప్రభువుని నమ్ముకున్నవారు కనిపిస్తే హేళన చేసేవారు. నేను చాలా నవ్వేదానను.

ఏసుక్రీస్తు క్రిందజాతి వాళ్ళ దేవుడని ఆమెరికా వాళ్ళు ఆయనను ఇక్కడకు తెచ్చిపెట్టారని, మనదేవుళ్ళే దేవుళ్ళు అని అంటుండేవారు. ఇలా ఉండగా మా కుటుంబంలో కలతలు, కలవరాలు పెరిగిపోతుండేవి. నెమ్మది ఉండేది కాదు. నాన్నగారు నా చేత తమ్ముని చేత రుద్రాక్షమాల పూజ చేయించేవారు. ఎన్ని చేసిన మా పరిస్థితులు మారేవి కాదు. నాకు జ్ఞానము, జ్ఞాపక శక్తి ఉండేవి కాదు. చదువుకోవాలనిపించేది కాదు. ఎప్పుడు నన్ను తిడుతూనే ఉండేవారు. నేను చనిపోతే బాగుండును అనుకునే దానను.

ఒకరోజు ఈ పరిస్థితుల నుండి దూరంగా వెళ్ళిపోవాలను కున్నాను. అప్పుడు నాకు తొమ్మిది సంవత్సరాలు. ఆ రోజు ఏదో తెలియని భయం నన్ను వెంటాడింది. నేను ఇక్కడే ఉంటే చనిపోతానేమో అని భీమవరంలో ఉన్న మా అమ్మమ్మగారి ఇంటికి వెళ్ళిపోవాలి అని అనుకున్నాను. ఎవరితోను చెప్పకుండా ఇంటినుండి బయలుదేరాను.

అప్పుడు రాత్రి 10 గం.. అయ్యింది. అప్పటికి మేము నర్సరావు పేటలో ఉంటున్నాం. నాకు మేము ఉంటున్న వీధి తప్ప దారి తెలియదు. 30 రూపాయలు తీసుకుని ఒక రిక్షా కొబ్బరికాయలతో వెళుతుంటే దాని వెనుక పరిగెత్తు కుంటు బస్టాండ్ చేరుకున్నాను. అప్పుడు కదులుచున్న బస్సు దగ్గరకు వెళ్ళి ఖంగారుగా ఈ బస్సు భీమవరం వెళుతుందా అన్నాను. అది విన్న ఒకాయన 'వెళుతుంది' అన్నాడు. అంతే గబగబా బస్సెక్కి నన్నెవరైన దించేస్తారేమోనని భయపడి లగేజ్ వెనకాల దాక్కున్నాను. ఉదయమయ్యేసరికి మా అమ్మమ్మగారి ఊరు భీమవరం చేరలేదు గానీ శ్రీశైలం చేరుకున్నాను. బస్టాండ్ పైన ఉన్న పేరు చదివి చాలా ఏడుస్తూ ఏంచేయాలో తెలియక అక్కడే మూడురోజులు ఉండిపోయాను.

నా చేతిలో ఉన్న 30 రూపాయలతో రెండు రోజులు కడుపు నింపుకున్నాను. తరువాత నుంచి భరించలేని ఆకలితో ఏడ్చేదానను. నన్ను గమనించిన ఒక కానిస్టేబుల్ నువ్వెవరవు? ఎక్కడినుంచి వచ్చావని నన్ను నిలదీస్తూ, దొంగల ముఠాకు సంబంధించిన వ్యక్తివి. మీ అమ్మా నాన్న ఎక్కడని అడుగుతుండగా చాలా మంది గుంపులు గుంపులుగా కొండలవైపు వెళుతున్న వారిని చూచి వారి మధ్యకు పరుగెట్టి తప్పించుకొని ఊరిలోనికి వెళ్ళాను. ఆకలి తట్టుకోలేక ఇంటింటికి వెళ్ళి నాకు ఏదైనా పని చెప్పండి చేస్తాను. నాకు డబ్బులొద్దు కొంచెం అన్నం పెట్టండి చాలు అని అడిగాను.

ఎవరూ కనికరించలేదు. పైగా దొంగల ముఠావాళ్ళు ముందు చిన్న పిల్లల్ని ఇలాగే పంపుతారు. రాత్రి వచ్చి దోచేసుకుంటారు అని నా ముఖం ముందే తిట్టేవారు. అలా మధ్యాహ్నం మూడు గంటల వరకు తిరిగాను, గాని పట్టెడన్నం దొరకలేదు. ఒక సత్రం కనిపించింది. అక్కడ పెద్దపెద్ద గిన్నెలు కడుగుతున్నారు. నేను వాళ్ళతో – ఏమండీ ఆ గిన్నెలన్నీ నేనే కడిగేస్తాను కొంచెం అన్నం పెట్టండి అన్నాను. వాళ్ళు – ఆ గిన్నెలో సగం లేవు నువ్వు వీటిని కడిగేస్తావా.... అని ఛీ కొట్టారు. ఎందుకో నా మీద ఎవరికి దయ కలగలేదు.

నేను నా ఊహ తెలిసినప్పటి నుంచి ఎంరికి చేయి చాపకుండా నా తండ్రి

నన్ను పెంచారు. అది జ్ఞాపకం చేసుకుని చాలా ఏడుస్తూ వెళ్తుండగా భార్య భర్తలు ఇద్దరు తమ చంటి బిడ్డతో ఆడుకుంటూ.... భర్త పాపను చూచుకోవడానికి ఎవరినైన పెట్టుకో, పని మనిషిని చూచుకో అని తన భార్యకు చెప్పడం విన్నాను.

వెంటనే వాళ్ళ దగ్గరకు వెళ్ళి అమ్మా – నేను అన్ని పనులు చేస్తాను. పాపను కూడా ఆడిస్తాను. నన్ను పెట్టుకోండి అన్నాను. వారికి నీ మీద నమ్మకం కుదరలేదు. కాని ఆమె నా మీద జాలిపడి తన భర్తతో – కొద్ది రోజులు దీనిని పరీక్షిస్తాను అని చెప్పి నన్ను పనిలో పెట్టుకొంది. ఆమె ఇంటిలో తన పనులన్నీ చక్కబెట్టి వారి బిడ్డను ఆడిస్తూ వారు తిన్నాక మిగిలే అన్నం కోసం ఎదురు చూస్తూ ఉండేదానను.

నేను వారిని మోసం చేస్తానేమో అని నన్ను బయట గుమ్మంలోనే ఒక కుక్కటా చూచేవారు. ఆ ఇంటికి దగ్గరలోనే ఆమె అక్క గారు (ఎస్.ఐ. భార్య) ఉండడంతో ఆమెకు కూడా పని చేయమని నన్ను పంపించేది. ఆమె నన్ను చాలా యాతనలు పెట్టేది. అర్ధరాత్రి వరకు తనకు గుర్తొచ్చిన పనులన్నీ చేయించుకునేది. నేను చేయలేక ఏడుస్తుంటే – నా భర్త పోలీస్ నిన్ను సెంట్రల్ జైల్‌కి అప్పగిస్తారు అనేది. ఇలా ఉండగా అక్కడే మూడు నెలలు గడిచిపోయాయి. వేసవిలో వారు తమ పుట్టింటికి వేళుతు తమ పనిమనిషిలా నన్ను కూడా తీసుకు వెళ్లారు. అది అనంతపురం. వారు చుట్టాల హడావడిలో పడి నాకు భోజనం పెట్టడం మరచి పోయేవారు.

ఒక రోజు వంటింటిలో ఆకలితో ఉండగా ఎవరూలేరని చూచి కొంచెం ఆహారం తినబోయాను, అది చూచిన నా యజమానురాలి తమ్ముడు – ఉండు మా అక్కతో చెబుతాను. మేము తినకుండా నువ్వు ముందుగా తింటావా అని అరుచుకుంటూ వెళ్ళిపోయాడు. ఆమె వచ్చి నన్ను చంపేస్తుందేమో అనే భయంతో అక్కడి నుంచి పారిపోయి పరుగు పెట్టడం మొదలు పెట్టాను.

అదంతా ఆడవిలా ఉంది. మనుషులెవ్వరూ కనిపంచలేదు. మా నాన్నగారిని తలచుకుంటూ ఏడుస్తూ చీకటి పడే సరికి ఆశ్చర్యకరంగా బస్టాండ్‌ను సమీపించాను. చాలా సంతోషంతో భీమవరం బస్సు ఎక్కడుందీ అని ఒకాయన్ని అడిగాను. తెలుగురాని ఆయన నాకు బెంగుళూరు బస్సు చూపించి అదే అన్నాడు. ఇక నేను మా నాన్నగారిని అమ్మమ్మను చూడబోతున్నాననే సంతోషంతో బస్కెక్కి టిక్కెట్ లేనందున వెనుక సీటు క్రింద కాళ్ళ వద్ద పడుకుని నిద్రపోయాను.

ఉదయమైపోయినా బస్సు వెళుతూనే ఉంది. క్రొత్త భాష మాట్లాడే వాళ్ళు

ఎక్కుతూ ఉన్నారు. నేనేదో తెలియని ప్రదేశానికి వెళిపోతున్నానని నాకు అర్ధమైంది. పైకి లేస్తే వారు నన్ను పట్టుకుని పోలీసులకు అప్పగిస్తారని భయపడి అలాగే ఏడుస్తూ రెండు రోజులు ఉండిపోయాను. మరుసటి రోజు సాయంత్రం అయ్యేసరికి అడవుల మధ్య అక్కడక్కడా బస్సులో ఉన్నవారంతా దిగిపోయారు. ఇద్దరు దిగడానికి చివరిగా ఉండగా వారితో పాటు నేను కూడా దిగిపోయి చుట్టూ చూచేసరికి ఆ ఇద్దరు కూడా కనిపించలేదు.

కనుచూపు మేరల్లో ఇల్లు గాని మనిషిగాని ఎవరు లేరు. చాలా భయంతో ఇక అవే నాకు ఆఖరి క్షణాలు అనుకుని చనిపోయిన మా అమ్మను పిలుస్తూ నాన్నగారిని పిలుస్తూ పరుగు మొదలు పెట్టాను. ఎతైన స్థలంలో చిన్న మార్గంలా ఉన్న ఆ కొండపైకి ఎక్కి పరుగు పెడుతూ స్పృహ తప్పి పై నుంచి క్రిందకు దొర్లుకుంటూ పడిపోయాను.

చాలాసేపటి తరువాత తెలివి వచ్చి చూసే సరికి కొంతమంది మనుషులు తమ భాషలో నన్ను చాలా ప్రశ్నలడిగారు. నాకేమీ అర్ధం కాలేదు. వారు నా మీద జాలిపడి ఒక ఇంటిలో ఆడపిల్లలు లేనందున నన్ను పెంచుకుంటామని ఆ ఊరి వారితో చెప్పి వారి ఇంటికి తీసుకువెళ్ళారు. కొద్దిరోజులకు అర్ధమయింది. నేను ఉన్నది బెంగుళూరుకు మైసూరుకి మధ్య అడవి ప్రాంతమని. వారి భాష కన్నడ భాష. నేను ఉన్న ఇంటిలో చిన్న చిన్న పిల్లలు కొండల మీద పనిచేయడానికి వెళ్ళేవారు. వారితో నన్ను కూడా తీసుకు వెళ్ళేవారు.

నేను ఆ యింటి పెద్దాయనతో మాది ఆంధ్రా, మా నాన్నగారి దగ్గరకు నన్ను ఎలాగైనా తీసుకెళ్ళాలి అని చెప్పేదానను. దారి తెలియని పరిస్థితిలో ఆ ఇంటిలోనే రెండు నెలలు ఉండిపోయాను. నేను వారికి అన్ని పనులు చేస్తూండేదానను. కొంచెం కొంచెం వారి భాష వచ్చేసరికి వాళ్ళ భాషలో నాకు మా నాన్నగారు కావాలి. నేను వెళ్ళిపోతా అని అనేదానను. పెద్దాయన సరే అనేవాడు.

ఒకరోజు ఉదయాన్నే లేపి ఊరి పెద్దల రచ్చబండ దగ్గరకు నన్ను తీసుకెళ్ళారు. ఆ పెద్దాయన వారితో మాట్లాడుతూ నా దగ్గరకు వచ్చి నువ్వు ఇష్టమే అని కన్నడలో చెబితే తొందరలో మీ నాన్నను చూస్తావు అన్నాడు. నేను జాగ్రత్తగా ఆ పరిస్థితిని పరిశీలించి చూస్తే నేను అన్నా అని పిలిచే ఒక అబ్బాయిని నా ప్రక్కన నిలబెట్టి ఈ అమ్మాయికి ఎవరూ లేరు గనుక మా అబ్బాయికి పెళ్ళిచేసి ఇక్కడే

ఉంచేసుకుంటామని పెద్దాయన వారితో చెప్పడం విన్నాను. చాలా ఏడ్పువచ్చింది. ఆ

ప్రాంతంలో చిన్న చిన్న పిల్లలకు పెండ్లిండ్లు చేయడం వారి ఆనవాయితి. ఇక నేను మా నాన్నగారిని చూడలేనని ఇక్కడే చనిపోతానని అనిపించింది. నేను ఆ పెద్దలతో చెప్పడానికి భాష రాదు, కాదంటే చంపేస్తాడని ఆలోచించి ఏడుస్తూ ఇంటికి వచ్చి మామూలుగానే పనులు చేస్తూ వారందరూ కొండకెళ్ళాక ఇక్కడ నుంచి వెళ్ళిపోవాలి అని తీర్మానించుకున్నాను.

ఆ రోజు వారందరు ఏమి నిర్ణయించుకున్నారో తెలియదు గానీ కొండకు వెళుతూ రొట్టెలు చేసుకురమ్మని చెప్పి వెళ్ళిపోయారు. అప్పుడు ఉదయం పదకొండు గంటలు అయ్యింది. నా హృదయంలో ఉన్న వేదన మాటల్లో వివరించలేను. ఒకటి అనుకున్నాను. నిజంగా దేవుడు వుంటే నా పరిస్థితిని చూచి నన్ను మా నాన్నగారి దగ్గరకు చేర్చాలి, అని అనుకున్నాను. అక్కడ నుంచి ఒక కొండ ప్రాంతం గుండా పరిగెడుతూ ఒక వేళ ఎక్కడైతే ఆగితే వాళ్ళువచ్చి నన్ను తీసుకెళ్ళిపోతారేమోనని, భయంతో సాయంత్రం ఆరు గంటల వరకు చాలా దూరం పరుగెట్టి చీకటిలో ఒక తోటలో పడిపోయాను.

నా మనస్సులో నేను తెలియక చేసిన ఆ మనవి నా సృష్టికర్త విన్నారు. (కీర్తనలు 25-7) నేను ఏ తోటలో పడి ఉన్నానో ఆ తోట యజమాని చామంతి పూల వ్యాపారం కోసం త్వరలో బెంగుళూరు వెళ్ళనైయున్నాడు. అంతేకాదు అతనికి తెలుగు కూడా వచ్చు. అతని నోట తెలుగు మాటలు వినగానే మా నాన్నగారిని చూచినంత ఆనందం కలిగింద. అతను నన్ను చూచి జాలిపడి వచ్చిరాని తెలుగు భాషలో నా బాధలన్నీ విని ఆదరించి నన్ను తనతో కూడా బెంగుళూరు తీసుకెళ్ళి ఆంధ్రా బస్సు ఎక్కిస్తానని మాటఇచ్చి తన యింటికి తీసుకువెళ్ళాడు. తన ఇంటనున్న పదిరోజులు కన్న కూతిరిలా చూచుకుంటుండేవాడు.

కాని ఆయన భార్య ముగ్గురు కుమారులు నేనంటే అస్సలు ఇష్టపడేవారుకారు. ఆ ఊరి వారు చాలామంది నన్ను పిలిచి తమ ఇంటి పనులు చేయించుకునేవారు.

ఇలా ఉండగా ఒకరోజు ఆయన నన్ను తీసుకుని బెంగుళూరు బయలుదేరాడు. ఐతే ఆయనకే టిక్కెట్టు డబ్బులున్నాయి గాని నాకు అరటిక్కెట్టుకు కూడా ఆయన దగ్గర డబ్బులు లేవు. కండక్టర్ వచ్చి ఈ పాపకు టిక్కెట్ తీయాలి డబ్బులేవి అనగానే ఆయన - నేను తప్పిపోయి వచ్చానని తిరిగి వాళ్ళఊరి బస్సు ఎక్కించడానికి తీసుకువెళు తున్నానని చెప్పాడు. అంతే అందరు గుమిగూడి ప్రశ్నలమీద ప్రశ్నలడుగుతుంటే

వారికి కన్నడంలో సమాధానమిచ్చాను. ఆ బస్సులో ఓ పోలీసు ఉన్నారు. ఆయన దగ్గరకు వచ్చి నీవు తెలుగమ్మాయివైయుండి ఇంత స్పష్టంగా కన్నడం మాట్లాడుతున్నావే తెలుగు మాట్లాడమన్నాడు. అప్పటికి నేను తెలుగు మాట్లాడి నాలుగు నెలలైపోయింది. తెలుగసలు రావడంలేదు. దాంతో ఆ పోలీస్ నన్ను స్టేషన్‌కు తీసుకు వెళ్ళాడు.

నాతోపాటు ఆ పూల వ్యాపారి కూడా వచ్చాడు. ఆ దినాలలో దొంగల బెడద ఎక్కువగా ఉండడంతో నన్ను అనుమానించి కొంతైనా నిజం కక్కిస్తామని పూల వ్యాపారితో అన్నారు. వెంటనే నేను ఆ పూల వ్యాపారి కాళ్ళు పట్టుకుని అన్నా నన్ను విడిచి వెళ్ళొద్దు నేను చచ్చిపోతాను, నాకు నాన్నగారు కావాలి అని ఏడ్చాను. నా సృష్టికర్త కనికరం నా మీద ఉన్నదేమో అప్పుడు నాకు తెలియలేదు కాని వారు దయ తలచి విడిచి పెట్టారు. అతను నన్ను బెంగుళూరు బస్టాండ్‌కు తీసుకెళ్ళాడు. అక్కడ బస్సులను చూస్తుండగా ఏలూరు బస్సు కనిపించింది. నేను చాలా ఆనందంతో బస్సులోకి పరుగెత్తి ఎక్కేసాను. అతనికి ఎంతో సంతోషంగా వీడ్కోలు చెప్పాను. అతను కన్నీరు తుడుచుకుంటూ కండక్టర్‌కి –

నేను తప్పిపోయానని దయతో ఆంధ్రా తీసుకు వెళ్ళమని చెప్పాడు. కండక్టర్ నన్ను క్రిందకు దించి స్టేషన్ పోలీసులకు అప్పగించారు. వాళ్ళు నన్ను అడ్రస్సు అడిగి మా నాన్నగారికి ఉత్తరం వ్రాయించి ఆ పూల వ్యాపారితో మరల అడవికి పంపివేశారు. నేను ఇక మా నాన్నగారిని చూడలేను. ఆయన నన్ను వెతుక్కుంటూ ఇంతదూరం రాలేరు అని ప్రతిరోజు ఆలోచించుకుంటు పదిహేను రోజులు గడిపాను.

ఒకరోజు ఉదయం ఊరిమధ్య ఉన్న పైపు దగ్గర నీళ్ళు తేవడానికి చాలా దిగాలుగా వెళ్ళి నీళ్ళు తోడుతుండగా ఒ బస్సు రావడం ఎవరో దిగడం అడ్రస్సు అడగడం జరుగుతుంది గానీ నేను పట్టించుకోకుండా నేనిలాగే ఈ అడవి ప్రాంతంలోనే ఉండిపోతానేమో అని ఆలోచిస్తూ నీళ్ళకుండతో ఇల్లు చేరాను.

ఇంతలో ఊరిపెద్ద ఒకాయన తన కుమారుణ్ణి పంపించి – నీ కోసం ఎవరో వచ్చారని పిలుచుకు రమ్మన్నారు అని చెప్పారు. అది వినగానే పరుగు పరుగున రచ్చబండ దగ్గరకు వెళ్ళాను. అందరూ నన్ను వింతగా చూస్తున్నారు. నాకు నా ప్రాణం తిరిగి వచ్చినట్లయింది. నా ఎదుట మా నాన్నగారు ఉన్నారు. నేను పరుగెత్తి ఆయన గుండెల మీద పడి ఎక్కెక్కి ఏడ్చాను. ఆ సంతోషాన్ని వివరించలేను. నన్ను పంపడానికి ఆ ఊరివారందరూ వచ్చి ఆనంద భాష్పాలతో వీడ్కోలు పలికారు.

అప్పుడు నేననుకున్నాను నేను పెరిగి పెద్దై వాళ్ళను చూడడానికి వెళ్ళాలని, ఇప్పటికి అనుకుంటున్నా ఏదో ఒకరోజు వాళ్ళఎదుట యేసయ్య తన సాక్షిగా నిలబెట్టడానికి నడిపిస్తారని. ఆమెన్. నేను పడ్డా కష్టాలన్నీ అందరికి తెలియజేయడానికి నా బాల్య సాక్ష్యాన్ని వ్రాయలేదు గాని దేవుడు ఒక వ్యక్తిని కోరుకుంటే ఆ వ్యక్తి ఎంతటి అగాధంలో ఉన్నా విడిపించి, రక్షించి తన పనికి సిద్ధపరచుకోగలడని సాక్ష్యమివ్వడానికే స్పష్టంగా వ్రాసాను.

నేను తిరిగి నాన్నగారితో ఇంటికి వచ్చాక మా చిన్నమ్మగారు – నువ్వు దొరికితే ఏసుప్రభు మందిరానికి పంపిస్తానని మ్రొక్కుకున్నాను అన్నారు. నా మనస్సులో ప్రభువుపై భక్తి లేకపోయినా అన్ని విగ్రహాలతో ఆయనను కూడా పూజించేదానను. కుటుంబంలో పరిస్థితులు ఏమి మార్పులేవు. అప్పుడప్పుడు చర్చ్‌కి వెళ్ళేదానను గాని ఆయనలో ఉన్న సత్యాన్ని గ్రహించలేదు. ఇలా కొన్ని సంవత్సరాలు గడిచాక నాకు వివాహ వయస్సు వచ్చేసరికి మా నాన్నగారు సంబంధాలు చూస్తుండేవారు. నేను ఇష్టపడేదానను కాదు. ఎందుకంటే పెళ్ళిచేసుకుంటే ఎప్పుడు నాన్నాగారిని చూచేలా ఊళ్లోనే చేసుకోవాలి లేకపోతే పెళ్ళేవద్దు అనుకునే దానను.

ఒకరోజు ఒక సంబందం నాన్నగారు తీసుకువచ్చారు. ఆయన ఇప్పుడు దేవుని సేవ చేయుచున్న బ్రదర్:వేణు గారు, ఆ రోజు ఆయన పెండ్లి చూపులలో – నీకు ఏసుప్రభువు అంటే ఇష్టమా అన్నారు. కొంచెం కొంచెం ఇష్టం అన్నాను. చర్చ్‌కి వెళ్ళడం అలవాటుందా అన్నారు. అప్పుడప్పుడు అని జవాబు ఇచ్చాను. ఇక చివరిగా ఆయన – నాకు ఏసుప్రభువు అంటే చాలా ఇష్టం. నేను ఆయనను మాత్రమే ఆరాధిస్తాను, ఇక నుంచి నువ్వు కూడా ఆయననే ఆరాధించాలని చెప్పి నిశ్చితార్థం చేసుకుని వెళ్ళిపోయారు. అది మొదలుకొని నేనెన్నడు విగ్రహారాధన చేయ్యలేదు. నన్ను మా నాన్నగారు, చుట్టుప్రక్కల వాళ్ళు చాలా హేళన చేసేవారు. ఎందుకో అవేవి నా హృదయాన్ని తాకలేదు.

మా వివాహం పరిశుద్ధంగా దేవుని మందిరంలో జరిగింది. నా భర్త యధార్థత ఆయన పట్టుదల నన్ను విశ్వాసంలోనికి నడిపించాయి. నేను రక్షింపబడ్డాను. మా ఆత్మీయ తల్లి తండ్రులైన సైమన్‌గారు, జాయ్ గారు దేవుని వాక్యంతో మమ్మల్ని ఎంతో బలపరిచేవారు. మేం ఇరువురం మంచి విశ్వాసులుగా సంఘంలో ఉండగా ప్రభువు మమ్మల్ని అన్ని విషయాలలో ఆశీర్వదించారు.

ఇలా ఉండగా ప్రభువు మమ్మల్ని తన సేవకు రమ్మని పిలవడం ప్రారంభించారు. నా భర్త – ప్రభువా నా జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవించి నీ చేత దీవించబడ్డాను. ఇప్పుడు సేవకు వచ్చి ఆ కష్టాలన్నీ నేను భరించలేను మంచి విశ్వాసులుగా ఉండిపోతాం అని ప్రార్థించేవారు. నేను కూడా మా ఆత్మీయ తల్లి పెద్దమ్మగారు – సేనంటే చావే, సేవంటే పూలబాటకాదు, ముళ్ళబాట అని వారి అనుభవాలను గూర్చి చెప్పినవి జ్ఞాపకం చేసుకుని దేవుని పిలుపుకు భయపడినా పాప శాపాలతో నశించిపోయే మమ్మల్ని వెదకి రక్షించుకుని తన పనిచేయమని పిలుస్తున్న దేవుని చిత్తానికి అప్పగించుకోవడమే శ్రేష్టం అనుకుని నా భర్తను దర్శించమని ప్రార్థించేదానను.

ఒకసారి మేమిద్దరం టి.విలో వాక్యం చూస్తుండగా ఒక దైవజనుని ద్వారా దేవుడే మాతో స్పష్టంగా మాట్లాడారు. నీవు సేవకు రాకపోతే దేవుని శిక్ష తప్పించుకోలేవని ప్రభువు హెచ్చరించారు. అప్పటికి రెండేండ్లనుండి దేవుడు సేవకు పిలుస్తున్నా లోబడని కారణం వల్ల నా భర్త పిల్లలు చాలా అనారోగ్యంతో నెమ్మదిలేని పరిస్థితిలో ఉన్నాం. ఆ రోజు ఒక తీర్మానం చేసుకున్నాం. – ప్రభువా మేం ఎక్కడికి వెళ్ళాలో ఏం చేయాలో మీరే మమ్మల్ని నడిపించండి. నీ సేవలో అరిగి పోవాలి గాని విరిగి పోకూడదు. ఏ పరిస్థితిలోనైన నిన్ను సంతోషపరిచేవారిగా ఉండాలి అని ప్రార్థించాము. అది మొదలుకొని ప్రభువు మమ్మల్ని తన సేవలో వాడుకుంటూ ఆత్మలను రక్షిస్తూ ఎన్నెన్నో అద్భుతాలు స్వస్థతలు జరిగిస్తూ అనేక మంది తమ వ్యసనాలను విడిచి ప్రభువును హత్తుకొనేలా పరిచర్యను విస్తరింపచేస్తున్నారు. నేను సేవకు వచ్చిన తరువాత ప్రభువంటే ఏ మాత్రం ఇష్టపడని నా కన్న తండ్రిని రక్షించి నన్ను తన సేవకురాలిగా రుజువు పరచమని ప్రార్థించాను. మా చిన్నమ్మగారు కూడా ఆయన కోసం ఎంతో ప్రయాసపడేవారు. అప్పటికి మా నాన్న గారు అనారోగ్యంతో ఉన్నా – చనిపోయిన వానికి ప్రార్థనేంటి ఏసు కూడా ఒక మనిషి అనేవారు. అయిన ప్రభువు తన దాసురాలి దీన మనవి ఆలకించి ఒక దినాన నా తండ్రిని మా ఇంటికి నడిపించారు. ఆయన మా ఇంటిలో ఉండగా రాజులరాజు మనయేసు ఆరాధించండి అనే పాట టి.వీ.లో వస్తుండగా మా నాన్న గారు – ఏసు రాజుల వంశములో పుట్టాడా? అని అడిగారు. నేను అవునండి అన్నాను. ఏంటీ; ఏసు క్షత్రియవంశానికి చెందినవాడా అని మరలా అడిగారు. నిజమేనండి ఆయన శ్రేష్టమైన రాజవంశములోనే పుట్టారు అన్నాను. ఆయన – మరేంటమ్మా ఏసు క్రిందిజాతి వాళ్ళ దేవుడని అనడం విన్నాను అన్నారు.

అప్పుడు నేను దేవుడాయనను దర్శిస్తున్నారని గ్రహించి నా భర్తను త్వరగా ఇంటికి వచ్చి మా నాన్నగారికి వాక్యం బోధించమని చెప్పాను. ఆ సాయంత్రం మా నాన్నగారు ఎరిగిన భారతీయ గ్రంధం నుంచి ఏసుప్రభును గురించిన మాటలు చెప్పి ప్రభువంటే ఎవరో ఆయనకు తెలియజేసి నా భర్త ఆయనను రక్షణలోనికి నడిపించారు. త్వరలోనే ప్రభువు నా తండ్రిని తన మహిమలోనికి చేర్చుకున్నారు.

దేవునికి మహిమ కలుగును గాక. యోగ్యత లేని నన్ను కరుణించి తన దాసునితో జతపరచి శక్తివంతమైన తన పరిచర్యకు పిలిచి ఊహించలేని ప్రణాళికతో నడిపించుచున్న సర్వశక్తిమంతుడైన నా దేవునికే సమస్తమైన ఘనత మహిమ ప్రభావాలు ఆరోపిస్తూ నా జీవితం అంకితం చేస్తున్నాను. ప్రభువు ఈ సాక్ష్యం చదివిన ప్రతి బిడ్డను కనికరించి తనలో ఫలింప చేయును గాక. ఆమెన్.

– ప్రభుసేవలో **ఎం. జ్ఞాన ప్రసన్న**

*************

# సిధ్ రాత్ పరిచయము

క్రీస్తు పరిచర్య ఆత్మీయతతో పరిశుద్ధాత్మ ఉనికితో చేసిన భక్తులలో ఒకరు కాధరిన్ కౌల్‌మేన్. అద్భుత స్వస్థతలు జరిగిన రోజుల్లో ఆమెతో నాకు పరిచయము కల్గింది. ఆమె ముఖంలో గొప్ప శాంతి ప్రకాశించేది. చేయుంచి ప్రార్థించి స్వస్థత ప్రార్థనలు జరుగుట ఆ రోజుల్లో పరిపాటి. అన్యభాషలు మాట్లాడుట, ఆత్మతో ఆరాధించి పాటులు పాడుట చాలా సుందరమైన ఆహ్లాదకరమైన అనుభవంగా ఉండేది.

ప్రసంగాతంలో పరిశుద్ధాత్మ తాకిడి అనుభవం ప్రత్యేకత రక్షణ పొందిన వారిలో స్పష్టంగా కన్పించేది. ఆమెతో పరిచయమున్ననూ ఆ పరిచర్యల పట్ల సరియైన శ్రద్ధ వహించలేదు. 1970వ సంవత్సర కాలంలో నేను యూదయ మతం నుండి నూతనంగా రక్షణాను భవాన్ని పొందుటను బట్టి క్రీస్తు కాలంలోనె అద్భుత స్వస్థతలన్నీ పరిమితం కాగలవని తలంచేవాడిని.

ఆ రోజుల్లో కరంటు పరిమాణం చాలా తక్కువ స్థాయిలో నుండేది. వివిధ కృత్యాలకు కరంటును నేడు వాడినంత ముమ్మరంగా గతంలో వాడేవారు కాదు. నేటి జ్ఞానావగాహన లేదు. నేడు ఆత్మీయ వెలుగు ప్రతి వ్యక్తిలో ప్రకాశించాలని నా

ఆశయము. క్రీస్తు భూమిపై సజీవునిడా జీవించిన కాలంలో జరిగిన అద్భుతాలు నేను అతి స్పష్టంగా జరుగుట చూచిన నేను ఆశ్చర్యానందాలతో వివిధ ప్రాంతాలలో వారి సాక్షాలను ప్రత్యక్షంగా వినుట, గమనించుట స్వస్థతలను అనుభవాలను కళ్ళారా చూచి వారి సాక్షానుభవాలు సేకరించి ప్రత్యక్ష ప్రసారము టి.వి. ద్వారా చేయుటయే కాదు పుస్తక రూపంలో నుంచుట నాకు ఆనందం కల్గిస్తుంది. క్రీస్తును ప్రేమించి సేవించుటలో యిదొక ప్రత్యేక అవకాశంగా భావిస్తూ దేవుని స్తుతించి ఘనపర్చుచున్నాను. నాటినుండి నేటి వరకు ఎన్నో వలమంది వ్యక్తులతో ఇంటర్వ్యూ జరుపుటలో ఖాళీలేని పని చేస్తున్నాను.

ఎన్నో పుస్తకాలను వివిధ భాషలలోనికి తర్జుమా చేసాను. చాలా పుస్తకాలు ముద్రించాను. నిత్యజీవానికి వారసులు కావాలంటే యూదుడైన క్రీస్తు ప్రభువు సజీవ మార్గమని చాటి చెప్పుటకు సాహసిస్తున్నాను.

రెండు రకాల స్వస్థతలు:- క్రీస్తు భూలోకంలో సంచరించిన కాలంలో ఎందరికో స్వస్థతలు చేసారు. జన సమూహాలు ఆయనను చుట్టుముట్టేవారు. ఆ స్వస్థతానుభవంకై వేగిరపడి ఆయనను సమీపించేవారు. క్రీస్తు సన్నిధిని ప్రేమను అనుభవించుటకై క్రీస్తును చేరి శారీరక స్వస్థత మానసిక స్వస్థత నెమ్మది పొందుట కాశించేవారు. నేను స్వయంగా ఇంటర్వ్యూ చేసి సేకరించిన అనుభవ సాక్షాలలో కొందరికి అనుకోని రీతిగా అద్భుత తక్షణ స్వస్థతలు అసాధారణ రీతిలో సంభవించేవి.

రెండవ రకము స్వస్థతలో దైవ వాక్యము చదివి ధ్యానించుట, విశ్వాసాన్ని అభివృద్ధి చేసికొనుట ద్వారా శక్తి గల అనుభవాల్ని పొందగల్గేవారు. దేవుని వాగ్దానాలను దృఢంగా నమ్ముట స్వస్థతల కాధారమగును. మన హృదయంలో వాక్యాన్ని మౌనంగా ధ్యానించుట ద్వారా అద్భుత విస్ఫోటక శక్తి ఆవిర్భవించగలదు.

1. తక్షక అద్భుతాలు:- అద్భుత స్వస్థత అని చెప్పగల్గుట కాధార మేమనగా శరీరంలో అవయవాలు తక్షణము ఏర్పడుట దేవుని శక్తి ఆయన చిత్తమును బట్టి కొందరి జీవితాల్లో అభిస్తుంది. దేవునికి వారితో ప్రత్యేక ప్రణాళిక వుంటుంది. వారికి లభించిన స్వస్థత ద్వారా ప్రత్యక్ష సాక్షులై భవిష్యత్తులో సేవానుభవంతో క్రీస్తు అద్భుత ప్రేమను ప్రకటించి ప్రదర్శించగలరు.

యిటీవల నేను దర్శించిన ఒక స్త్రీతో మాట్లాడినపుడు ఆమె అనుభవంతో గాస్టిక్ బైపాస్ ఆపరేషన్ జరిగిన తర్వాత చాలా విపరీతమైన దుష్పరిమాణాలు ఏర్పడ్డాయి. శస్త్రచికిత్స చేసిన వైద్యుడు వాడిన పరికరాల వల్ల లోపలి అవయవాలు

కొన్ని పాడయ్యాయన్నారు. ఆమె ఉదరములో నున్న భాగాలన్నీ తీసివేయ వలసి వచ్చింది. ఆమె ట్యూబు ద్వారా ఆహారాన్ని పంపించే పరిస్థితి ఏర్పడింది. ఆ స్థితిలో జీవించాలని ఆశ లేనిదిగా నిరాశతో జీవించింది.

ఆ రోజుల్లో బీల్లీ బర్క్ (Bily Burke) గారి స్వస్థత ఆరాధనలో పాల్గొనగా అద్భుతంగా స్వస్థత పొందింది. బిల్లీ గారి గత జీవితంలో 9 సంవత్సరాల బాల్యంలో మెదడు కేన్సరు నుండి అద్భుతంగా స్వస్థత పొందిన అద్భుత విశ్వాసి. బిల్లీ గారు ఆమె కొరకు ప్రార్థించగా తక్షణం నేలకొరిగి పోయింది. వెంటనే లేవలేక చాలాసేపు వరకు చలనము కోల్పోయింది. ఆ తర్వాత ఆమె లేచినపుడు స్వస్థత లభించిందని ఆశ్చర్యంతో ఆనందంతో తెలుపుట అందరిని నిశ్చేష్టులను చేసింది. ఆమె లేచిన వెంటనే చాలా ఆకలిగా ఉంది రెస్టారెంటు చేరాలని సమీపంలో మెక్‌డోగెనాల్డ్ ( Medonald's) హొటలు చేరింది. ఆమె కొత్తగా ఏర్పడిన కడుపులో అవయవాల సహాయంతో తిని అరగించుకోగల్గింది. ట్యూబుద్వారా ఆహారం తీసుకొనే అవసరత కోల్పోయింది.

ఆ తర్వాత ఆస్పత్రిలో సోనోగ్రామ్ ద్వారా ఆమె పడుపును పరీక్ష చేసిన టెక్నీషియన్ ఆమె ఎవరో నూతన వ్యక్తిగా చీకట్లో కడుపులో ఆహారమున్నదని తెల్పాడు. లైట్లు వేసి ఆ రోగి ముఖాన్ని చూచాడు. గతంలో అవయవాలు లేని స్త్రీకి ఆ క్షణము కడుపులో ఆహారమున్న ఎక్స్‌రే చూచి ఆశ్చర్యం భయంతో గది బయటకు అరుస్తూ పరిగెత్తాడు. అందరూ ఆశ్చర్యంతో గమనించి ప్రభువు చేసిన తక్షణ స్వత్థత తాము కళ్ళారా చూచి దేవుని స్తుతించి ఘనపర్చారు. గొప్ప అద్భుత మన్నారు.

దైవ వాక్యాన్ని నమ్ముట ద్వారా స్వస్తత :- క్రీస్తు వాగ్దానాలన్నీ నమ్ముటను బట్టి వ్యక్తి గతంగా స్వస్థత పొందుట రెండవ పద్ధతి. వాక్యాన్ని ఆశ్రయించి గొప్ప విశ్వాసం పెంపొందించుకొనుటను బట్టి ఒక్కొక్క సారి అకస్మాత్తుగా స్వస్థత లభిస్తుంది. లేదా క్రమంగా రావచ్చు. ఎందరో ప్రజలు యిట్టి అద్భుత స్వస్థతలను కళ్ళారా చూచి సాక్ష్యమిచ్చిన వారున్నారు. యీ అద్భుతాలు ఖర్చు లేకుండా www.sidrot.org. వెబ్ సైట్ ద్వారా వినవచ్చు.

పక్షవాతం నుండి స్వస్థత, కేన్సర్లు బాగవుట, మాదక ద్రవ్యాల ఉ పయోగమునుండి విముక్తి పొందుట, దేవని వాగ్దానాలు నమ్ముటను బట్టి వేలాది ప్రజలు గొప్ప అనుభవాల్ని పొందారు. నాకు తెలిసిన ఒకస్త్రీకి మెదడు నాశనముయినందున డాక్టర్లు బ్రతుకుట కష్టతరమని తెల్పారు. ఆమె భర్త డేల్‌గారు

దైవ వాగ్దానాలను నమ్మి ఆయన భార్య పెరల్ గారు సంపూర్ణంగా స్వస్థత పొందారు. యిద్దరూ కలిసి దివ్యంగా సేవ చేయగల్గుచున్నారు.

ఒక స్వస్థత లభించినను లేక పోయిననూ, రక్షణ స్థిరత అందరూ పొందాలని దేవుని చిత్తమై యున్నది. స్వస్థత లోపాలు, పాపక్షమాపణ ద్వారా, నిత్యజీవాన్ని పొందుట ప్రతివానికి అత్యవసరము. కొందరు అద్భుతాలు ఎదుర్కొంటూ కొందరికి స్వస్థత రాకపోవడం కేవలము దేవుని ప్రణాళిక. ఏ పరిస్థితి మనలో నున్నదో ఆలోపాలు సవరించుకోగల్గి నప్పుడు విభిన్న వ్యక్తులలో స్వస్థత లభించిన ప్రత్యక్ష అనుభవాలు సేకరించాను. దేవుని అసాధారణ అద్భుతాలు సామాన్య మానవుడు శక్తిగల విస్ఫోటపు శక్తిని పొందుట ఆశ్చర్యం కల్గిస్తుంది. యీ అనుభవాలను అర్ధము చేసికొన్నచో పాపవిమోచన, స్వస్థత, దయ్యాల శక్తుల నుండి విడుదల లభిస్తుంది.

అన్నా అనే స్త్రీ కేవలము ప్రభు రాత్రిభోజనము శక్తితో అద్భుతాలు ఎదుర్కొన్న సాక్ష్యము చాలా ఆనందం ఆశ్చర్యం కల్గిస్తుంది. మానసిక గాయాల నుండి విముక్తి పొందురీతిని పాల్ వివరించిన సాక్ష్యము చదివి మేలు పొందండి. లోపల దాగిన పగవల్ల పోగోట్టుకున్న ఆశీర్వాదాల గూర్చి డాక్టరు ఆర్ట్ మేథియాస్ వివరించగలరు. కేటీ క్రీస్తు వెలుగు అద్భుతాల నిలయమని సాక్ష్యమిచ్చారు.

దేవుని శక్తిని ఒక పెట్టెలో బంధించలేము. అది లెక్కల సూత్రము లేదా ఫార్ములావలె వాడలేము. దేవుని ప్రత్యేక ప్రణాళిక ద్వారానె స్వస్థత లభిస్తుంది. దేవునితో అతిసన్నిహిత సంబంధాన్ని బట్టికూడా అద్భుతాలు పొందగలము. దేవుని అపారశక్తి ప్రభావం అంతటా వ్యాపించి ఉంది గనుక మనము దానిని అందుకోవాలంటే సరియైన తపనతో ఆత్మీయ ఆకలితో పరివుద్ధ సన్నిధిచేరాలి. దేవుని వాగ్ధానాలన్నీ నమ్మి అద్భుత అనుభవాలను మీరుకూడా పొందాలని నా ఆకాంక్ష. నేను సేకరించిన కొన్ని సాక్షాలు చదివి మీరే గ్రహించగలరు. పాపక్షమాపణ పొందుట కూడా శారీరక మానసిక స్వస్థతలు పొందుటలో ఒక భాగమని నమ్మి విశ్వాసంతో సాగిపోవాలి. అట్టి కృప మీకు లభించుగాక ఆమెన్.

- - -

## (యోహాను 6:56) ప్రభు రాత్రిభోజన ప్రభావము గొప్ప శక్తిగలది

## Ane Mandez Ferrell

అనీ మెక్సికోలో జన్మించింది. ఆమె యవ్వనంలో అడుగుపెట్టే 18 సంవత్సరాల వయస్సు వరకు మతమును గూర్చి నిరాసక్తితో గడిపేది. ఒకసారి విద్యార్థిగా పరీక్షకు సిద్ధమగు సమయంలో క్రీస్తు దర్శనాన్ని పొందింది. ఆరాత్రి మంచము మీద నుండగా కిటికీ గుండా చూస్తూ వుండగా ఒక కాంతి వంతమైన నక్షత్రం మబ్బులలో దోబూచులాడుట గమనించింది. ఆక్షణంలో నక్షత్రం నుండి అతి కాంతివంతమైన కిరణములోను యేసు గొప్ప మహిమతో నిలిచియుండుట చూచింది. ఆయన కృప ప్రేమ అతి శక్తివంతము కాగా ఆమె నేలపైకి ఒదిగిపోయి ఆయన ప్రేమ ప్రవాహంలో తేలిపోయిన అనుభవం కల్గింది. “అమ్మా, నేను నీ ప్రభువును నీవు నా సేవకురాలివి. తగిన కాలంలో నా గూర్చి నీవు తెలిసుకోగలవు.

ఆయన ఆమెతో చెప్పిన మాటలు జ్ఞాపకార్థంగా వ్రాసియుంచింది. ఆ అనుభవం తర్వాత క్రీస్తుపట్ల ప్రత్యేక ప్రేమ పెంపొందించుకో గల్గింది.

క్రీస్తుతో ఆమె దర్శనం, అనుభవం గూర్చి చెప్పుకోదగిన ఒక్క క్రైస్తవురాలు గానీ, పాస్టరు గారి పరిచయం గాని లేనందున సమీపంగా నున్న క్యాథలిక్ చర్చికి వెళ్ళుటకారంభించింది. క్యాథలిక్ చర్చిని మించి వేరే విశ్వాస సంఘాలు ఆ రోజుల్లో అరుదుగా నున్నాయి. ఒక వ్యక్తితో పరిచయం కల్గింది. సహజంగా ఆ వ్యక్తి భూతవైద్యం తెలిసిన డాక్టరు. చాలా చమత్కారంగా మాటల ద్వారా వ్యక్తులను దుష్టప్రభావానికి మార్చగల చాకచక్యం గల సమర్థుడు. సృష్టిలో మిస్టరీ గూర్చి వర్ణించుచు, బైబీలు సత్యాలన్నీ వక్రీకరించి బోధించేవాడు.

అమాయకత్వంతో ఆయనను అనుసరించింది. “నేను ప్రభువును గూర్చి తెలెసుకోవాలని” ఆశిస్తున్నానని తెల్పింది. యోహాను 3వ అధ్యాయంలో దేవుని రాజ్య వారసులుగా మారుటకు మారుమనస్సు కావాలి క్రొత్త జన్మ గురించి తెల్పుచూ దేవుని రాజ్యాన్ని మరొక పేరుతో పిల్చాడు. మహిమ గల మ్యాజిక్ గల రాజ్యమన్నాడు. ముందుగా మరణకరమైన ఆత్మకు అప్పగించుకోవాలి. ఏదో సైతాను సంబంధిత వాతావరణంలో నాకు దయ్యము ప్రభావము ఆవరించింది. దానినుండి నేను బయట పడలేక పోయాను. మానసిక రోగినయ్యాను. సైతాను మోసగాడు, అబద్ధికుడు. (యోహాను 10:10) దొంగ దోచునొనువాడు, నశింపజేయువాడు, చంపనాశించేవాడు గనుక చేతిరేఖలను బట్టి భవిష్యత్తు చెప్పుట వంటి సైతాను తంత్రాలతో వశపర్చుకొని

క్రీస్తు మార్గం సత్య జీవం నుండి పూర్తిగా దూరపర్చుటయే దాని ఆశయం. సైతాను బంధీగా మారి ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. ఎన్నో ప్రయత్నాలు విఫలము కాగా తీవ్రంగా రక్తనాళాలు కోసుకొన్నది. మరణానికి అతి సమీపంగా చేరింది. చివరకు ఆస్పత్రి పాలయ్యింది. ఎమర్జన్సీ గదిలో మరొకసారి క్రీస్తుని స్పష్టమైన స్వరం విన్నది.

"పరలోకపు తండ్రి నిన్నెన్నడూ విడనాడడు" ఆ మాట విన్నంతనే దివ్యమైన ప్రశాంతత ఆవరించింది. జీవితాంతము పిచ్చివాళ్ళ ఆస్పత్రిలో ఆమెను నిర్బందించేసారు. పదేపదే ఆత్మహత్యా ప్రయత్నం చేయుట అసాధారణ ప్రవర్తన ఆమెనాస్థితికి చేర్చాయి.

ప్రతి ఆస్పత్రులకు ,జైలు సందర్శనాకు కొందరు క్రీస్తు విశ్వాసులు పాస్టర్లు వెళ్ళి అసహాయ స్థితిలో పడిన వారికి నిరీక్షణ కల్గించి క్రీస్తుసువార్త బోధించి సేవచేసేవారున్నారు. అనీ పట్ల దేవుని మహాకృప వుండుట వల్ల ఒక పాస్టరుగారు ఆమెను దర్శించారు. ఆయన క్రీస్తు ఆదరణకర్త, ప్రేమామయుడు, పరలోక వారసుల్ని చేయు మార్గము సత్యము జీవమునైయున్నారని చెప్పు ఆయన ముఖవర్ఛస్సు వింతకాంతితో శాంతితో ప్రకాశించుట గమనించింది. ఆయన చెప్పుమాటలన్నీ వాస్తవాలని నమ్మాలనిపించింది. ఆయన చేసిన దీనప్రార్థన ఆమె హృదయాన్ని స్పందింపజేసింది.

"అయ్యా, నేను రక్షణ పొందాలని ఆశిస్తున్నాండి అని అడిగింది. అమ్మా, నీవు నీ పాపాలన్నీ క్రీస్తు సిలువ శక్తిని ఆశ్రయించి ఒప్పుకోవాలి. భూకంపం వచ్చినట్లు భావించింది. వెంటనే మోకరించి కన్నీటి ప్రవాహంతో ఆమె పాపాలన్నీ ఒప్పుకున్నది. ఆక్షణములో క్రీస్తు దర్శనము కల్గింది. సిలువపై వ్రేలాడే క్రీస్తును చూచింది. "నీ పాపాల ఫలితంగా నేను ఈ శ్రమను అనుభవిస్తున్నాను" అనే భావం కల్గింది. క్రీస్తు అందించే క్షమాపణ ఆమెను తాకింది. ఆయన మహిమ ప్రభావము ఆమె పాపస్థితి నుండి విమోచన కల్గింది. గతంలో లేని శాంతి ఆమెను తాకింది. ఆమెలోనున్న దయ్యము ప్రభావమంతా తొలగిపోయింది. క్రొత్తవ్యక్తిగా మారింది. ఆక్షణంలో ఆమె నేర్చుకున్న సత్యమేమనగా క్రీస్తును గూర్చి తెలుసుకొనుటకన్నా క్రీస్తును వెంబడించుట మరియు వినయంతో విధేకయత చూపుట ఉత్తమమని తెలుసుకొన్నది.

ఆమె మెంటల్ ఆస్పత్రిలో యితర రోగులతో ఆమె పొందిన అద్భుత రక్షణానుభం గూర్చి తెలుపుటకు ఆతృతతో ఎదురుచూచింది. ఆమె పాస్టరుగారి ఆత్మీయ హెచ్చరికలన్నీ వినయంతో స్వీకరించగా "అమ్మా, నీవు నమ్మినచో సూచక క్రియలు

చూడగలవు. అద్భుతాలు వ్యక్తులలో సంభవిస్తాయి. నీవలె దయ్యం పట్టిన వారిని దర్శించి వారికి విడుదల నిచ్చు అద్భుతశక్తి లభిస్తుంది అని తెల్పారు.

అన్నాలో కల్గిన అద్భుత మార్పును గమనించిన జైలుఅధికారులు ఆమెను విడుదల చేసారు. ఆమెలో కల్గిన గణనీయమైన మార్పును బట్టి ప్రశ్నించారు. దయ్యాలు సహితము క్రీస్తును గుర్తించగలవు. క్రీస్తు అనుచరులను గూర్చి తెలుసు. ఈ దయ్యాల బారిన బాధలోనున్న వారికై ప్రార్థించాలని జైలు అధికారులు ఆహ్వానించగా చాలాసార్లు జైలులో వారికై ప్రార్థించింది.

హనీ మొదటిగా పొందిన ఆత్మీయ వరాలలో అసాధారణమైన శక్తి ఏదనగా నాలుగు బాషలలో అనర్ఘళంగా మాట్లాడే సమర్ధత పొందింది. ఇంగ్లీషు, ఫ్రెంచ్, పెర్చుగీస్, జర్మన్ యీ నాలుగు భాషలలో ఎన్నడూ నేర్చుకోని అనుభవంతో మాట్లాడే శక్తి క్రీస్తు అందించిన వరమే. పాస్టరు మోరిస్ సెరుల్లో గారు అద్భుత శక్తిగల దైవభక్తుడు. మెక్సికోలో ఉజ్జీవ సభలలో మాట్లాడుటకు మీటింగులు సిద్ధపర్చగా ఇంగ్లీషులో తర్జుమా చేయుటకు వ్యక్తి అవసరమయ్యారు. ఆనా సోదరికి క్రీస్తు తెల్పినదేమనగా అనా తర్జుమా చేయగలదనగా ఆమెను ప్రోత్సహించి ఆత్మీయవారలనుపయోగించి దైవసేవలో పాల్గొనమని చెప్పింది.

ఆ సాయంత్రం మిటింగులో ఆనీ తర్జుమా చేయుటకు నిలిచింది. ఆవాశము తెరువబడి అద్భుతంగా ఇంగ్లీషులో మాట్లాడి అనేకులను ఆశ్చర్యపర్చింది. ఆమె ప్రతిదినము ప్రభు బల్లారాధన ఆచరిస్తూ ఆశక్తిని ఆశ్రయించగా ఆమె సేవలో అనేక రోగులు స్వస్థపడుట, కొందరు రక్షణపొందుట, దయ్యాల శక్తులనుండి విడుదల పొందుట నులగురు వ్యక్తులు మరణ పడకనుండి సజీవంగా బ్రతుకుట ఆమె ఆత్మీయ పరిణతకు సంకేతము.

ప్రపంచ వ్యాప్తంగా ఆనా భర్తతో పర్యటిస్తూ అనేకరకాల భోజనాఉ స్వీకరిస్తూ మారుమూల ప్రాంతాలు దర్శించేవారు. క్రీస్తు రక్తము ప్రభావము గల శక్తిగలది. గనుక ఏ వ్యాధి దానిముందు నిలువనేరదని ప్రసంగాలలో చాటిచెప్పేవారు. ప్రభు సంస్కార అనుభవము ద్వారా పరలోకము భూమికి రాగలదు. అసాధ్యాలు సాధ్యము చేయు అద్భుతాలు చేయగలవు. క్రీస్తు జ్ఞాపకార్ధము ఆచరించే ప్రభు రాత్రిభోజనంతో ఆయన రక్తము త్రాగుటవ్ల ప్రతి నరంలో వెలుగు నింపుకుంటుంది. ఆరక్త ప్రభావము మన ఆత్మలను

ఉజ్జీవ పర్చి, వెలుగుతో నింపి క్రీస్తు పునరుద్ధాన శక్తి బలంతో అద్భుతాలు చవిచూచే

ధన్యతనిస్తుందని అనుభవం ద్వారా గ్రహించారు. సాక్ష్యమిచ్చారు. వారిద్దరూ రచించిన పుస్తకము పేరు నిజుఫ్ ఎఎ ఖీశ్రీవంష ఖఅం ఽతీఱఅని ఎఎ ఎశ్రీశీశీు

నా శరీరంతిని నా రక్తము త్రాగువాడు ధన్యుడనే భావం గల పుస్తకంలో ఆనా ఎన్నో అనుభవాలను పొందుపర్చింది.

ఒకసారి ఆనా దైవానుభవంతో పరలోకాన్ని దర్శించింది. అక్కడ నిబంధన బలిపీఠాన్ని చూచింది. గొప్ప వెలుగుతో విస్ఫోటకశక్తితో ప్రకాశించుట ఆకాంతి కిరణాలు విస్తరించుట చూచింది. దాన్ని తేరి చూస్తుండగా మనుష్య కుమారుడు అతి పరిశుద్ధ స్థలములో ప్రవేశించుట, గొప్ప మహిమ మేఘంవలె ఆవరించుట చూచింది. ఎఱ్ఱటి చిక్కని ద్రవం ప్రవహించగా కెరూబులు సిరూపుల మధ్య యీ రక్తం ప్రోక్షించారు. ఆక్షణం భూకంపము జరిగినట్లు గొప్పశక్తి వెలువడింది. ఆనాలో వెయ్యిబల్బుల శక్తి ప్రవహించసాగింది. ఆమె ప్రతి నరంలో ఆశక్తి ప్రవహించింది. ఆక్షణంలో ఒక స్వరం విన్పించింది.

"నా తండ్రి నా రక్తాన్ని స్వీకరించాడు. అది పరిశుద్ధాత్మ శక్తితో మిళితమైనది. నా రక్తశక్తితో నా జీవాన్ని స్వీకరించు" అప్పటి నుండి ప్రభు సంస్కారాధన ఆచారంగా కాక అర్ధవంతంగా ఆనా ప్రతి అణువులో మిళితమై గొప్పశక్తి ప్రభావముగలదిగా గ్రహించి దాన్ని ప్రయోగించింది. ఆమె శరీరాత్మలు ఆ రక్త ప్రభావంతోనిండాయి. ఆ ప్రభావమే అద్భుతాలు సాధించు ధన్యత నిచ్చాయి. ఈ రక్త ప్రభావం ద్వారా సైతాను శక్తులు సమసిపోయే ప్రభావం నిస్తుందని ఆనా ఎందరో దయ్యాల పీడితులకు స్వస్థత ప్రార్ధనలద్వారా విడుదల కల్గించింది.

### ప్రభు రాత్రిభోజన ప్రభావము వలన కలుగు సత్ఫలితాలు :-

1 పరలోకాన్ని భూమిని బంధించే సంబంధం కల్గించేది ప్రభు రాత్రిభోజనమే. ఆ ద్వారము తెరియుట ద్వారా అసాధారణ అద్భుతాలు ఆరంబమవుతాయి. దీనిద్వారా క్రీస్తు స్వభావము మనలో ఉద్భవిస్తుంది. ఆమన జ్ఞాపకార్ధము స్వీకరించు రక్తము మనలో మానసిక వికాసమనే వెలుగు నింపుతుంది. ఈ శక్తిప్రభావము మృతులను సజీవులుగా లేపుతుంది. ఆయనలో ఏకస్తులమై దేవుని గూర్చి సమగ్రంగా తెలుసుకొనే ధన్యత నిస్తుంది. క్రీస్తు శక్తితో చేయగల పనులన్నీ ఆయనను నమ్మి వెంబడించే వారుకూడా చేయగలరు. మన ఆత్మీయనేత్రాలు తెరువుమని దేవుని ప్రార్ధించాలి. ఆయన మహిమా ప్రభావాల గ్రహించే వివేకం కావాలి. అది ప్రభు రాత్రిభోజన

ప్రభావము వల్ల కల్గుతుంది. దీని శక్తితో స్వస్థత లభిస్తుంది. అసాధరణ అద్భుతాలన్నీ సాధ్యముకాగలవు.

ఒకసారి ప్రార్ధనా గుంపులో ఒక వ్యక్తి మతిమరుపుతో బాధపడగా ప్రార్ధించారు. ఆయన మంచానికి పరిమిత మయ్యాడు. ప్రభు రాత్రిప్రభావము గూర్చిన సి.డి.ని ఆయన వినుట వల్ల మాత్రమే కాక ప్రభు రాత్రిభోజనం స్వీకరించగా ఆక్షణంలో పడకనుండి లేచి మెట్లుకూడా ఎక్కగల శక్తివంతుడయ్యాడు.

పరలోకం అడిగిన శక్తినందించే అనుగ్రహాన్నిస్తుంది గనుక ప్రభురాత్రిభోజన ప్రభావాన్ని గ్రహించాలన అనా చాలా ప్రయాసపడేది. అది మందుగా పనిచేస్తుంది. పాపరోగాలకిదేమందుగా ఒకసారి శరీరంపై పెరిగిన గడ్డ ప్రార్ధన ద్వారా అదృశ్యమయింది.

ఆనా ప్రభురాత్రిభోజనం ఆసక్తితో స్వీకరించి అద్భుతాలు స్వీకరించుట పరిపాటి. ఒకసారి ఆమె కుమార్తె 11 సంవత్సరాల వయస్సులో ఒక చిన్న కోనేరులో మునిగిపోయింద. ఆది రెస్టారెంటు సమీపంలోనె ఉండేది. ఆక్షణంలో ఊపిరి అందక మరణి చేరింది. వెంటనే ఆమెను నీటినుండి తీసి క్రీస్తు పునరుద్ధాన శక్తిని ఆశ్రయించింది. ఆక్షణము ప్రభుని శక్తి ఆవరించి ఆపాప మరణమునుండి జీవానికి చేరింది.

ఆమె దినదినము చేయు ప్రార్ధనలు శక్తిగలవు. “ప్రభూ నీకే సర్వదా మహిమ కల్గుగాక. నీ వందించు ప్రభు రాత్రిభోజనము ద్వారా ఆదివ్య శక్తి మా శరీరాలలో ప్రవేశించి ప్రతిరోగము సమసిపోవాలని కోరుకుంటున్నాము.

నీ జీవాన్ని శక్తిని మేము అందుకోవాలి. నీ ఆత్మతో మా ఆత్మ ఐక్యత చెందాలి. నీవు సిలువలో బలియైన త్యాగాన్నిబట్టి నీ శక్తిగల త్యాగఫలాన్ని బట్టి నీవు మమ్ములను ఎన్నుకొన్న స్థితిని బట్టి మా జీవితాలను ప్రభావితం చేయండి.నీ నిబంధన మాలో స్థిరపర్చండి. మెస్సియ్యా కుటుంబీకులుగా చేయండి. జగత్తు పునాదికి పూర్వమె మమ్ము ఎన్నుకున్నావు. నీశక్తి ప్రభావము మా చీకటిని ఛేదించి వెలుగుతో నింపుకొనే ధన్యత నీయండి. దుష్టశక్తులను దూరపర్చండి. పరలోకమునుండి నీ శక్తి మా శరీరం తాకుగాక! అట్టి ధన్యకరమైన దీవెన మాకివ్వగలరని యేసునామములో ప్రార్ధిస్తున్నాను. ఆమెన్.

- - -

# Dr. Paul Hegstrom

(1 కొరింథీ 13:11)

నేను పిల్లవాడనై యున్నప్పుడు పిల్లవానివలె మాట్లాడితిని. పిల్లవానివలె తలంచితిని. పిల్లవానివలె యోచించితిని.

పాల్ బాల్యం చాలా బాధాకరంగా గడిచింది. యితర వ్యక్తులు బాధపెట్టిన గతం ఆరాధించేది. అది బాధాకరమైన భావాలతో కలత కల్గించేది. త్రాగుడుకు బానిసగా మారాడు. ఆ అనుభవాలన్నీ దాటుకుంటూ చాలా చిన్న వయసులో 19వ యేట 16 యేళ్ళున్న అమ్మాయిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. ఆప్యాయంగా ప్రేమతో చూడాలని తలంచిననూ తన గత జీవితంలో విభిన్నభావాల ప్రభావంతో భార్యను మానసికంగా బాధించేవాడు. చాలా చిరాకుతో కోపంతో ప్రవర్తించేవాడు. అయిననూ చాలా పశ్చాత్తాపంతో భార్యను క్షమాపణ కోరేవాడు. ఒక్కొక్కసారి ప్రభువును ప్రార్ధించేవాడు. ఎందుకనగా పాల్ తండ్రి ఒక సంఘపాస్టరు గనుక ప్రార్ధించుటలో అలవాటుండేది. యితరులకు ప్రార్ధించే ఆయన తండ్రి ప్రార్ధనలన్నీ జవాబు పొందేవి. తన ప్రార్ధనలకు దేవుడు మౌనంగా ఉన్నాడని భావించేవాడు.

బాల్యంలో హెూమోసెక్స్ అనుభవాలు గూర్చి తల్లితో చెప్పినప్పుడు ఆమె చిన్నవాడివి, చెడు భావాల గూర్చి నీనోరు అపవిత్ర పర్చరాదని సబ్బుతో నోరు కడిగేది. పాల్ చాలా ఒంటరి భావాలతో బాధపడేవాడు. తల్లిదండ్రులను నమ్మడం కూడా కష్టంగా వుండేది. పాల్ తండ్రివద్ద చాలా మంచి వ్యక్తిగా ప్రవర్తిస్తూనే ఉండేవాడు. మోకుకరమైన జీవితము కొనసాగింది. యవ్వనంలో ప్రేమలో పడిన తర్వాత ఆలోచనలలో మార్పు కల్గునని ఆశించాడు. అతని భార్య జూడీ తెలివైనది, యోగ్యురాలు, అందమైనదైననూ అసభ్యంగా నూన్యతాభావాలు కల్గి అవమానకరంగా విమర్శించి బాధించేవాడు.

యిదే ఉద్రేకభావాలు కల్గిన రోజుల్లో యిద్దరి బిడ్డల తండ్రినయ్యాడు. కోపము, చిరాకు, నిరాదరణ ఫలితంగా ఆయన భార్య పాల్ నుండి విడాకులు తీసుకొన్నది.

పాల్ బలహీనతల ఫలితంగా తన భార్యా బిడ్డలు బాధకు గురయ్యారు. ఎంతో యోగ్యురాలైన భార్య సహనంతో పాల్‌ను క్షమించి సర్ధుకు పోవాలని ప్రయత్నించి అవమానాలు సహించిననూ కుదరలేదు.

కుటుంబ జీవితంలో పాల్ విఫలత చెందాడు. పాల్ ఉద్యోగవ్యవహారాలలో బాధ్యత లేనివాడిగా ఉండేవాడు. పాస్టరుగా జీవించడానికి యోగ్యత లేదు. ప్రతీసారి క్రొత్త ఉద్యోగాలు మార్చేవాడు. ఏ పరిస్థితిలో సంతోషం లేనివానిగా మిగిలాడు.

అవమానాలు ఎదురయ్యాయి. చాలాసార్లు భార్యను విపరీతంగా కొట్టినందున జైలుపాలయ్యాడు. మరణం ఎదుర్కొంటున్న పాల్ భార్య అభియోగార్థం 15-22 సంవత్సరాలు జైలు జీవితం జీవించవలసి వచ్చింది. పాల్ అనుభవాల్ని తన జీవిత చరిత్రలో వ్రాయగా సినిమా తీయగా "Un forgirable"
"క్షమించలేనిది" జాన్ రిట్టన్ (John Ritter) పాల్ పాత్రను నటించారు.

జైలు జీవిత వివరాలు:-

పాల్ అనే నేను జైలుకు వెళ్ళాలంటే చాలా భయపడేవాడిని. జైలుకు వెళ్ళేకన్నా ముందుగానే మరణిస్తే మేలని తలంచేవాడిని. చివరకు నన్నీ గతికి తెచ్చిన పరిస్థితులన్నీ కేవలము నాపాపాల ఫలితమని పూర్తిగా గ్రహించాను. నన్నునేను నిందించుకున్నాను. మా నాన్న పాస్టరు గనుక పాపక్షమాపణ శ్రేష్టమని బోధించిన బోధలు జ్ఞాపకం చేసుకొని దు:ఖంతో పశ్చాత్తాపంతో క్రీస్తును ప్రార్ధించుటకారంభించాను. నన్ను క్షమించి సహాయం చేయాలని కోరాను.

"ప్రభూ, నన్ను నీవు క్షమించి నాకు క్రొత్త జీవితాన్నిస్తే నా డబ్బు, నా జీవితం సమస్తాన్ని నీకే సమర్పిస్తానని తెల్పాను. ప్రభువు నా దీనప్రార్ధన నాలకించి నాకు జైలులో తగిన విడుదలనిచ్చి పునర్వాస కార్యక్రమాలలో నన్ను ప్రేవేశపెట్టారు. 20 వేల డాలర్లు ఖర్చుచేసి కౌన్సిలింగ్ ప్రోగ్రాములో ప్రవేశపెట్టారు. నాభావోద్రేకాలను క్రమపర్చే రీతిగా నాకు మందులిచ్చారు. ఎవరో నన్ను మార్చుటకాదు. నా సమస్యలకు నేనే కారణం గనుక నేనే మారాలని చాలాసార్లు నా పరిస్థితులకు యితరులే బాధ్యులని భావించేవాడిని . నీ గాయాలకు నీవు బాధ్యుడవు కాకపోయినా నీ ప్రవర్తనకు నీవే బాధ్యుడవని తప్పక గ్రహించాలని నీనే స్వీయానుభవంతో చెప్పగలను.

ఇక నేను నా బాధ్యతలను గ్రహించుటలో మార్పులేదని దృఢంగా నమ్మాను. ఇక దేవునితో యాకోబువలె పెనుగులాడి ప్రార్థించుట నేర్చుకున్నాను. పరిశుద్ధాత్మ నన్ను తాకింది. పరిశుద్ధాత్మ బోధ నేను అంగీకరించాను.

పాల్, నీవు ఒకరు చెప్పినప్పుడు వినేస్థితిలో లేవు. చాలా వ్యతిరేఖ భావాలతో నున్నావు. పరలోకపు తండ్రి నీకు ఒక ప్రణాళికనిస్తారు. నీవు నీ కుటుంబముతో కలిసిపోతావు. నీవు ప్రభుని సందేశాన్ని లోకానికి ప్రకటించగల నేర్పు పొందుతావు. నేను నా స్వచిత్తాన్ని దేవునికి సంపూర్ణంగా సమర్పించాను. నేనిక ఎలా జీవించాలో యేసేనాకు మార్గాన్ని చూపించారు. బైబీలు లేఖనాల్ని విపులంగా పరిశీలించి పఠించుట

కారంభిచాను. బైబీలు వాగ్దానాలన్నీ స్వతంత్రించుకున్నాను. నీటిద్వారా మానసిక శారీరక స్వస్థతలను పొందాను. క్రొత్త జీవితాన్ని ఆరంభించాను.

నేను నా భార్య కనీసం 7 సంవత్సరాలు విడాకుల ద్వారా దూరంగా జీవించాము. నా భార్యతో నాకు సత్సంబంధాలు పునరుద్ధీకరించుకున్నాను. ముందుగా స్నేహంతో ఆరంభించగా నా మార్పును నమ్మసాగింది. ఎంతో ఓర్పుతో కాలం గడిపాను. మా యిద్దరిలో క్రొత్తగా ప్రేమ జనించి ప్రేమికులమై తిరిగి వివాహం చేసుకున్నాము.

నేటికి 20 సంవత్సరాలుగా వివాహజీవితానిన కొనసాగిస్తున్నాము. ఎన్నటికి నా భార్యను బాధించలేను. క్రీస్తు నన్ను సంపూర్ణంగా మార్చారు. దేవుడు తన వాద్దానాన్ని నెరవేర్చుకున్నారు. నేను నా భార్యతో దేవుని సేవించుట కారంభించాము. మానసిక గాయాలు గలవారికి విడుదల, స్వస్థత, అంతర్యుద్ధాలు, విభేధాలు, కోపము, పగ, విడాకులు, వేషధారణగా జీవించడం, నిలకడలేని స్థితి, ఉద్యోగాలు మార్చుకొని అభద్రతా భావం వీటితో బాధలో నున్న వారందరికి ప్రార్థించి అద్భుత స్వస్థతలందిస్తున్నాము.

నేను కొందరి వ్యక్తులను కలిసికొన్నప్పుడు ఉన్న పాటున వారి పరిస్థితులలో ఏ మానసిక బాధలు వారిని కలతలకు గురి చేస్తున్నామో తెలిసుకొని ఆప్యాయతతో ఆదరించి దేవుని కృలను తెల్పి ప్రేమతో అవసరమగు సలహాలనిచ్చి పశ్చాత్తాపపడుటయు, క్షమించుటయూ, దురలవాట్లనుండి విముక్తి కావటం యివన్నీ ప్రార్ధన ద్వారా సమస్యలు సమసిపోవు ధన్యత నందిస్తున్నాము. సరియైన పద్ధతినుపయోగించుటలో పరిశుద్ధాత్మ నడిపింపు నందుకుంటున్నాము.

కోపము పగ క్షమ లేనిస్థితి వ్యక్తులను విపరీతంగా బాధకు గురిచేస్తుంది. మనుష్యులు నిజంగా ప్రేమించేవారు లేరు అనే భావంతో లోపల కోపం పెరిగి మంచి భార్యగా లేదా భర్తగా జీవించలేక, పిల్లలను సరియైన పద్ధతిలో పెంచలేక మన అవరాలు యితరులు పట్టించుకోరనే భావంతో నమ్మలేని వారిగా నలిగి పోయేవారు చాలామంది వుంటారు. వారిని చేరదీసి క్రీస్తు ప్రేమకు అర్హులుగా నడిపించు సేవ కొనసాగిస్తున్నాము.

బాల్యంలో తల్లిదండ్రుల నిరాదరణ, తోటివారితో గొడవల వల్ల మానసిక గాయాలు జీవితాంతం వెన్నంటి బాధిస్తూనే వుంటాయి, అభద్రతా భావం భయం కల్గిస్తుంది. దేవుని ప్రేమలో కొనసాగునపుడు జ్ఞాన వివేకాలు దేవుడందిస్తారు. దేవుని వాక్యం సూటిగా బోధిస్తుంది. దేవుని యందలి భయభక్తులు జ్ఞానమునకు మూలము.

మనము తెలిసుకున్న సత్యం మనలను మానసికంగా స్వతంత్రులను చేస్తుంది. వాక్యము స్వస్థతకు ఔషధంగా పనిచేస్తుంది. పాతబ్రతుకులను క్రొత్తగా తీర్చిదిద్దిగలదు. మానవునికి మెదడు దేవుడిచ్చిన బహుమతి గనుక సరియైన రీతిగా ఆలోచించి నిర్ణయాలు చేయగల సమర్ధత గలవారుకాగలరు. సైతానును ఎదిరించగలము.

(2 కొరింథి 10:3-5) "మన యుద్ధోపకరణములు శరీర సంబంధమైనవి కావుగాని దేవుని యెదుట దుర్గములను పడద్రోయ జాలినంత బలము కలవైయున్నవి. అంతే కాదు విశ్వాసులకు అతిశయమయింది. ఆనందించగల విలువైన వాక్యము ప్రకటనలో గలదు.

(ప్రకటన 12:11) "వారు గొర్రెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వారిని జయించి యున్నారు.

చివరిగా దేవునినుండి సంపూర్ణ స్వస్థత లభిస్తుందని పూర్తిగా నమ్మాలి. అవసరమైనప్పుడు మన ఆలోచన సరళిని మర్చుకోవాలి. మన నిర్ణయాలను తెలియపర్చాలి. ప్రతిక్షణం పరిశుద్ధాత్మ నడిపింపుపై ఆధారపడి జీవించాలి. అప్పుడే మన జీవితాలు విజయవంతం కాగలవు. మా గురించి వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోగలరు. www.life skill sintl. org

## దేవదూతల దర్శన భాగ్యం లభించింది

### Pastor Ron Phillips

(కీర్తన 91:11) "నీ మార్గములన్నిటిలో నిన్ను కాపాడుటకు ఆయన నిన్నుగూర్చి తన దూతలకు ఆజ్ఞాపించును."

దేవుడు తన దూతలను మానవుల సహాయార్ధము వుపయోగించుదురనే సత్యము అనేక సంఘటనలలో గమనించ వచ్చును. క్రొత్త నిబందనలో 175 సార్లు దూతలగూర్చి ప్రస్తావించబడింది. చాలామంది అసాధారణ దూతలను గూర్చి తగిన వివరాలు తెలియదు. క్రీస్తును నమ్మిన విశ్వాసులందరకు దూతలు తప్పక ముందుగానే సహాయపడతారని రాన్ ఫిలిప్పు అనే భక్తుడు తన సాక్ష్యములో వివరించాడు. దేవునిరాజ్య పరంగా స్వస్థతల పట్లగానీ భద్రత విషయంలో చాలా ప్రత్యేక పాత్రను పోషించగలరని అనుభవము ద్వారా వివరించాడు.

నేడు 3000 మంది సభ్యులు గల సంఘకాపరిగా టెన్నీసీ ప్రాంతంలో అమెరికాలో జయ జీవితాన్ని కొనసాగిస్తున్నారు. అసాధారణ అనుభవాల ద్వారా దేవుడు రాన్ జీవితంలో, దైవసేవలో గణనీయమైన మార్పు తెచ్చారు. ఆత్మీయంగా బైబీలు పఠించు విధానము అసాధారణ గుప్తభావాలు వెలికితీసి బోధించగల అవగాహన గల జ్ఞాన వివేకములు గలవారు ఈ సవాలుతో కూడిన నేటి సమాజంలో దేవుని ద్వారా అద్భుత అనుభవాలు పొందుటలో దూతల జతపనివారిగా సహకారం పొందునేర్పు ప్రతి విశ్వాసికి కావాలని తెల్పారు. దూతలు పనిలేని వారిగా ఖాళీగా ఉండకుండా మానవులు ఎప్పుడు పిలుస్తారా అని సహాయము చేయుటకు సిద్ధంగా వుంటారు అని గుర్తుంచాలి.

రాన్ గారికి ప్రప్రథమంగా దూతలతో దర్శనమయినది మొదలుకొని 30 సంవత్సరాలు దాటింది. అప్పటినుండి దూతల పరిచర్యల గూర్చి సాక్ష్యమిచ్చుటలో చాలా ఆసక్తి శ్రద్ధ తన సేవలో కనపర్చుచున్నారు. ఆయన తన సాక్ష్యాన్ని ఈ రీతిగా వివరించారు.

నా యవ్వన వయస్సు 29 సంవత్సరాలుండగా పాస్టరుగా నా పదవి ఆరంభించిన రోజుల్లో నా ప్రసంగాన్ని ఉత్తర అలబామా పర్వత ప్రాంతంలో నా ప్రసంగాన్ని అందించవలసి వచ్చింది. మంచు కురిసే ప్రాంతము జారే ప్రమాదముంటుందని నాభార్య వెళ్ళవద్దని హెచ్చరించింది. భార్య ద్వారా ప్రభువు చాలాసార్లు మాట్లాడి హెచ్చరించగలరనే విషయము నాకింకా అనుభవం కాలేదు. నేను వెళ్ళాను. ప్రసంగము సవ్యంగా కొనసాగింది. పని పూర్తిచేసుకొని తిరిగి ప్రయాణమయ్యాను. ఆక్షణంలో నా కారు జారుట కారంభమై $360^0$ దొర్లుటవల్ల కారు పూర్తిగా ఆగిపోయింది.

చివరిగా కారు ప్రమాదకరమైన అంచుచేరింది. సరిగ్గా క్రిందకి చూడగా చాలా భయంకరమైన దృశ్యం కన్పించింది. 800 లేదా 900ల లోతున లోయ సమీపంగా నిలిచాను. కదిలితే ప్రమాదముగా
ఉంది. ఇక ఆపత్కాలములో నమ్మదగిన సహాయకుడు ఆ ప్రభువేనని గ్రహించి ప్రభువా నాకు సహాయము చేయండి. నీ దూతలకాజ్ఞాపించి నాకు సహాయమందించుటకు త్వరపడిరండి అని ఎలుగెత్తి ప్రార్థించాను.

నా ఆత్మలో ఒక మెల్లని స్వరాన్ని వినసాగాను. నీకు సిద్ధపరచిన దేవదూత నీ ప్రక్కన కూర్చుని వుంది. నీ దూతకాజ్ఞాపించి, తగిన సహాయాన్ని అందుకో అని విన్పించింది. వెంటనే నేను సరేఅని, దేవదూత గారూ, మీరు క్రిందికి దిగినా కారు

క్రిందకు పడిపోకుండా కాపాడి నన్ను క్షేమంగా నా గమ్యాన్ని చేర్చగలరా? అని అడిగాను. నేను చాలా అసహాయ స్థితిలో ఖంగారుతో భయాందోళనతో నున్నాను. యీ రీతిగా దూతలను నమ్ముట ఆనీ మాట్లాడుట గానీ వేదాంత అనుభవంతో బాప్టిష్టు విశ్వాసంతో నాకులేదు.

(హెబ్రీ 1:14) "రక్షణయు స్వాస్థ్యము పొందబోవు వారికి పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా?"

యీ వాక్యము నన్ను ధైర్యపర్చింది. నా ఆచారాలను ఉల్లంఘించి దూతలను అసాధారణ అనుభవాలను నమ్ముచున్న చాదస్థంలో ఉందా అని ప్రశ్నించుకున్నాను. ఆ క్షణంలో నా ప్రక్కనుండి వింతైన కాంతితో నా కారులో నాకుడి ప్రక్కనుండి క్రిందికి కదులుట గమనించాను. నాకిక క్షేమము లభిస్తుందనే ఆశతో నాకారు అతి జాగ్రత్తగా కదిలిస్తూ సక్రమంగా రోడ్డుచేరాను. ఆ తర్వాత ఆ వెలుగు నాకుడిప్రక్క చేరినట్లు గ్రహించాను. నేను ప్రయాణించు సమయంలో ట్రాఫిక్ పోలీస్ భద్రత నందించు పనిలో నుండి ఆశ్చర్యంగా నన్ను చూస్తూ "అంత భయం కల్గించే ఎత్తునుండి ఎలా రోడ్డు చేరారు? అని అడుగగా దేవుడే తగిన సహాయము చేసారండి అని తెల్పాను. వెంటనే నా ప్రక్కనున్న వ్యక్తినుద్దేశించి, మిరంతా సుఖప్రయాణము చేయగలరని నమ్ముచున్నానన్నాడు. నేను నా నమ్మకము వ్యర్థమైనది కాదని నా ప్రక్కనున్న దూతను ఆ అనామకుడు కూడా చూచాడని తెలిసి నెమ్మది పొందాను.

దేవదూతలు మన అదృశ్య సహాయకులు. నిత్యత్వ పరిధినుండి భూలోకానికి చేరి భయపడే క్రీస్తు ప్రసంగీకుడనైన యవ్వనస్తుడను ఆదుకోవాలని ఆరంభించి ఆ తర్వాత 12 సంవత్సరాలుగా ఆత్మీయ వరాలనందించి తోడు నీడగా నన్ను వెన్నంటి ధైర్యపరచి నా సేవలో సహకరించారు. నిత్యత్వంలో నుండే దూతలు వాస్తంలో ఊహించని రీతిగా మనకు అందుబాటులో నుంటారు. వీరితోపాటు నల్లని సైతాను శక్తులు మనలను శోధించుటకు వెన్నంటి వుంటాయి. మనము సరియైన నిర్ణయాలు తీసుకొని క్రీస్తును ప్రేమిస్తు వుండాలని అంధకార శక్తులతో గల పోరాటంలో విజేతలుగా నిలవాలని కనిపెట్టుకొని వుండే దూతలను ఆహ్వానిస్తూ నమ్ముతూ విశ్వాస జీవితాన్ని కొనసాగించాలని తెల్పుట నమ్మాలి. చాలాసార్లు బైబీలులో వాక్యాన్ని నమ్మాలి.
(కీర్తన 23:10) "ఇదే త్రోవ మీరు నడవాలి అని చెప్పగా దావీదు కీర్తనలో కృపాక్షేమాలు నీ వెంటవస్తాయి. అవి జీవితమంతా నడిపిస్తాయి. మార్గాన్ని సిద్ధపర్చేది దూతలే భద్రత నిచ్చేది దేవదూతలేనని నమ్మాలి. దూతలు సర్వదా మనలను ఆవరించి

వుంటాయి. దేవుని రాజ్యానికి సహాయపడే వివిధ కార్యక్రమాలలో పనిచేస్తారు. జకర్యాకు మరియకు వారి బిడ్డల జన్మం గూర్చి తెలిపారు.

యేసు సమాది రాయి దొర్లించారు. పేతురుని జైలునుండి విడిపించింది దూతలే. అవసరానికి సహాయ పడ్డారు. పౌలునకు ఓడ ప్రయాణంలో ప్రత్యక్షమయ్యారు. ప్రకటన గ్రంథంలో ప్రాముఖ్యమైన పాత్ర వహించారు. ఎలియాకు క్రీస్తుకు బలహీనస్థితిలో బలపర్చారు. ఎలియాకు ఏకాంత అరణ్యవాసంలో భోజనం పెట్టారు. సైతాను శోధించిన తర్వాత క్రీస్తుకు ఉపచారం చేశారు.

నేటి సమాజంలో విశ్వాసవీరులు స్వస్థత ప్రార్ధనల ద్వారా భయంకరమైన కేన్సరు, చెవుడు, డయాబెటీస్, పక్షవాతం మొదలగు వ్యాధుల నివారణలో దూతల పరిచర్యను రాన్ స్పష్టంగా చూచారు.

మనకు అనారోగ్యం వాటిల్లి వ్యాధినిరోధక శక్తి తగ్గిన వేళలో దూతలు మనకు సహాయపడతారు. మనకు బలము అత్యవసరము. రాన్‌కు అవసరము కల్గినప్పుడు దూతలను అర్ధించుట కాక దేవుడు మీద్వారా చేయగల్గిన సహాయము చేసి యేసునామంలో స్వస్థత, బలము ప్రసాదించాలని అడగాలి.

వ్యక్తిగతంగా రాన్ జీవితంలో దేవదూతలు చాలాసార్లు బలపర్చేవారు. ఒకరాత్రంతా దూతతో మాట్లాడుట జరిగేది. అలసట లేక చాలా శక్తివంతంగా నిలిచేవాడు. దూతలు మెస్సియను ప్రేమిస్తారు. క్రీస్తు భూలోక జీవితంలో చాలా సహాయపడ్డారు. మనము క్రీస్తు అవయవాలై యున్నాము. ఆయన శిరస్సు గనుక ఆ దూతలు మనకు కూడా సహాయం చేస్తారు. దూతలు మనకు విశ్రాంతిని బలాన్ని అందిస్తాయి. మనము చేసే పనులు సమర్ధవంతంగా చేసే శక్తినిస్తారు. అలసటను పోగొట్టి సేదతీర్చగలరు. మానసిక ఆనందాన్ని కల్గించగలరు. రాన్ ఎల్లప్పుడూ ఆనందంగా వుంటూ ముఖంపై చిరునవ్వు చిందిస్తూ వుంటాడు.

(1 రాజులు 2:1-11) "ఎలియా దూతల సహాయంతో పరలోకానికి కొనిపోబడ్డాడు".

దూతల దర్శనము కల్గినప్పుడు మరణమునకు చేరువయ్యేవారు ఎంతో ఆనందంతో ప్రశాంతంగా నుండుట చాలా సందర్భాలలో సాక్ష్యాలున్నాయి.

రాన్ ఒక సందర్భంలో మెథడిస్టు పాస్టరుగారి మరణసమయంలో సమీపంగానుండే అనుభవాన్ని తెల్పారు. ఆ వృద్ధుడైన పాస్టరుగారు మరణ సమయంలో దూతలు వచ్చి ఆయనను పరలోకానికి తీసుకొని వెళ్తున్నారని తెల్పాడు. ఒక మూలగా దూతనిలిచి కనిపెట్టుట కూడా చూచానన్నాడు. రాన్ చూచినప్పుడు ఆ మూలలో

వెలుగు నిలిచి యున్నదన్నాడు. ఆ పాస్టరుగారు పరిచర్య చేస్తున్న నర్స్‌తో ఆయన దూతలు పరలోకానికి కొనుపోవుటకై వచ్చారని స్పష్టంగా తెల్పాడు. ఆయన ముఖం చాలా ప్రశాంతంగా, ఆనందంగా వుంది. ఎంతో నిబ్బరంగా నిరీక్షణతో ఆయన ఆత్మ పరం చేరింది.

విశ్వాసి ఎన్నడూ ఒంటరివాడు కాడు. దూతల సన్నిధి ఎన్నడూ వుంటుంది. మరణ సమయంలో తోడుగానుండి భపపడకుండా సంరక్షించి తోడుగా తీసుకొని ప్రభువు సన్నిధి చేర్చగలరు. చాలామంది నేటి తరంలో విశ్వాసుల సాక్ష్యంలో అదృశ్య వ్యక్తుల సహకారం లభించిందని సాక్షాలు వింటూనే వుంటాము.

గతంలో రాన్ కార్ ప్రమాదమునకు గురై పూర్తిగా విచ్ఛిన్నమగు సమయంలో వెచ్చని దుప్పటిలో నున్న ప్రశాంత అనుభవం కల్గి ఆ పగిలిపోయిన కారునుండి ఎంతో క్షేమంగా గాయపడకుండా బయటకు చేరిన అద్భుతము మరువలేనిది. (హెబ్రీ 1:14) "రక్షణకు వారసులైన వారికి దూతలెన్నడూ సహాయపడతారు".

పాలీ ఆమె భర్త చిన్న బాబుతో క్రొత్తగా వేరేప్రాంతం వెళ్ళవలసి హాటిస్‌బర్గ్‌లో యిల్లు ఖాళీచేసే సమయంలో సామాను సర్ధుటలో బిజీగానుండగా వారి కుమారుడు చిన్నవాడు యిల్లుబయటకు చేరి రోడ్డున పడ్డాడు. తల్లి గమనించుకోలేదు. అంతలో ఒకస్త్రీ బాబును ఎత్తుకొని తలుపు తట్టింది. రెండు యిండ్లు దాటి రోడ్డున కడ్డంగా తెలియక దాటేసిన చిన్నబాబు ప్రమాదంలో నున్నాడని రక్షించి తెచ్చానని తెల్పింది. కృతజ్ఞత తెల్పేసమయంలో చూస్తే ఆచిన్నబాబును రక్షించిన స్త్రీ కన్పించలేదు. అదృశ్య దూతల సహాయమని గ్రహించి దేవుని స్తుతించారు.

## దూతలెలా వుంటారు?

రెక్కలుండవచ్చు లేక పోవచ్చు, గాలి లేదా అగ్నిరూపంలో దర్శనమిస్తారు. పని జరిగించుట

కే రూపంలోనున్నా సహాయపడగలరు. వారిని చూడలేకపోయినా వారి సన్నిధి వారి పనులు గమనించవచ్చును. ఒకసారి రాన్ చర్చిలో నున్న జిన్నీ అనే స్త్రీ రోడ్డుపై కారును చేరేసమయంలో ఒక కుక్క భయంకరంగా అరుస్తూ కరవాలని పైకివచ్చినప్పుడు భయము విశ్వాసం ఒకచోటనుండ నేరవని గ్రహించినదై వెంటనే కీర్తనలు 91 ధ్యానించి దూతలు కావలియుండి రక్షించే దేవుని ధ్యానిస్తూ నేను భయపడను అని అనేసరికి అద్భుతంగా ఆ కుక్క తోక ముడుచుకొని వెనుదిరిగింది. దూత సంరక్షించింది. అని నమ్మింది.

(కీర్తనలు 91:11) "దేవా, నీ దూతలను పంపి నాకు తగిన సహాయమందించండి". అని మనమెన్నడైనా ప్రార్థించవచ్చు.

(కీర్తనలు 34:7) "ఆయన యందు భయభక్తులు గలవారి చుట్టూ దూత కావలి యుండి రక్షించుననే వాగ్దానాన్ని నమ్మాలి. దేవునితో అతిసన్నిహితంగా నడిచినపుడు భద్రత లభిస్తుంది. ఆయన రెక్కల క్రింద మనకు ఆశ్రయము లభిస్తుంది. యెహోవా నా రక్షణ శృంగము.

నా సంరక్షకుడు నా కాపరి అనే పదాలు అర్ధవంతము కాగలవు. ఆయన నీతి నా స్వస్థతకాధారము. నా ధ్వజము నానాయముడు. నా శాంతిదూత, నాతోడు అని స్తుతించి ఘనపర్చాలి. ఆత్మతో ప్రార్థించాలి.

(1 కొరింథీ 14:15) "ఆత్మతో ప్రార్ధన చేతును, మనస్సుతో ప్రార్ధన చేతుతు. ఆత్మతో పాడుదును, మనస్సుతో పాడుదును.

(ఎఫెస్సీ 5:19) "ఒకనికొకడు కీర్తనలతోను, సంగీతములతోను ఆత్మ సంబంధమైన పాటలతోను హెచ్చరించుచూ మీ హృదయములలో ప్రభువుని గూర్చి పాడుచు కీర్తించాలి.

ఒకసారి కొందరు యవ్వనస్తులు చర్చిలో పాటలుపాడే సమయంలో ఒకస్త్రీని వెనుకనుండి భుజము తట్టిన భావం కలుగగానే అత్యానందంతో ఉత్సాహ భరితురాలై గతంలో నవ్వని రీతిగా చక్కగా నవ్వుచూ పాటలు పాడుట మిగిలిన వారికి అమిత ప్రోత్సాహాన్ని కల్గించింది. అది ఆనందం అనే దూత ప్రభావమని రాన్ గ్రహించాడు.

ఒకసారి రాన్ పడకపై నుండగా అతని పేరు పదేపదే వినబడింది. సమూయేలు, బాల్యంలో దేవుని స్వరం విన్నప్పుడు ఏలీ సలహామేరకు పల్కిన మాటలను ఉచ్ఛరించాడు.

"ప్రభువా మాట్లాడు. నీదాసుడు ఆలకిస్తాడు" రహస్యముతో నుండిన దేవుని నూతన తైలాభిషేకముతో దేవుడు నూతన ఆత్మను శక్తిని అందించాడు. నూతనంగా దేవుని పట్ల ప్రేమ ఉద్భవించింది. విస్ఫోటకశక్తి ఆయనను తాకగా చేతులెత్తి స్తుతించుట కారంభించాడు.

ఆరోజునుండి రాన్ జీవితంలో గణనీయమైన మార్పు సంభవించింది. అతని భార్య పాలెట్టి గమనించిన దేమనగా అన్యభాషలతో మాట్లాడి స్తుతిస్తూ సాగిపోయాడు. ఆ అనుభవం తర్వాత అతని సేవలో సమర్థత పెంపొందింది. నూతన సద్ధతిలో సేవచేయుట కారంభించాడు. అద్భుతాలు గుర్తులు స్పష్టంగా కన్పించాయి.

అన్యభాషలలో ప్రార్ధించుటలో చాలా సహకారిగా నుండింది.
(అపొస్తులు 2:3) "గతంలో శిష్యులు మేడగదిలో యిదే అనుభవాన్ని పొందారు. పరిశుద్ధాత్మ అగ్నిలా వారిని తాకింది.
(అపొస్తులు 19:6) "పౌలు జీవితంలో ఆయన అభిషేకంతో చేయిని తాకి ప్రజలకు ప్రార్ధించగా అన్యభాషలతో మాట్లాడుట, ప్రవచించుట గమనించారు.
(1 కొరింధీ 14:5) "సంఘాభివృద్ధికై భాషలు అవసరమేనని పౌలు అన్నాడు.
(1 కొరింధీ 13:1) "మనుష్య భాషలతో మాట్లాడినా, దేవదూతల భాషలతో మాట్లాడిననూ ప్రేమలేని వాడనైతే మ్రోగెడు కంచును, గణగనలాడే తాళముగా నుంటానని పౌలుచెప్పాడు.

ఒకసారి రాన్ దర్శనంలో బంగారు వెంట్రుకలు గల తెల్లని ఆకృతితో ఎత్తైన దేవదూతను చూచాడు. ఆ రాత్రి సూటిగా ఆ దూత రాన్‌తో మాట్లాడింది.

అప్పటికే రాన్ వేదాంత విద్యలో ప్రావీణ్యత పొంది, బైబీలు స్కాలరుగా ఎన్నో పుస్తకాలు రచించి 20 సంవత్సరాలుగా సేవలో నుండిననూ ఎన్నో విమర్శలకు గురయ్యేవాడు. తన జ్ఞానంతో బోధించిన అనుభవము దాటి దూత అందించే ఉజ్జీవపూరిత సందేశాలు స్వీకరించాడు.

"రాన్, ఇకనీకు విమర్శల ద్వారా నీకు నోటిబాధ కలుగకుండా దేవుడే నిన్ను సంరక్షిస్తారు. కాలు యిరుకున పడకుండా రక్షించదలిచారు. భూతవైద్యులు, మాంత్రికులు, చేతబడి వంటి సైతాను శక్తులపై విజయాన్ని పొందగలవు. దేవుని సంపూర్ణ అనుగ్రహాన్ని పొందుకోగలవు" అని అభయవాక్కులు తెల్పారు. దూతలెన్నడూ మన పరిచారకులు కాగలరు.

1) విశ్వాసము ద్వారా దూతల పరిచర్య ఆధారపడి యుంటుంది. ఇశ్రాయేలీయులంతా ఐగుప్తు దాటుటకు దూతలు సహకరించారు. మనము మాట్లాడే మాట విధేయత వినయము నిండినదిగా వుండాలి. దూతలు మన మాటల్ని గమనిస్తారు.

సూటిగా దూతలతో మనము ప్రార్ధన ద్వారా సహాయాన్ని అర్ధించము గానీ మన ప్రార్ధనలను దేవునికి చేరవేయుట దూతల పరిచర్యయని నమ్మాలి.
(ప్రకటనలు 5,8, అధ్యాయాలలో దూతల ఉనికి తెలుపబడింది. చివరగా ప్రతి విశ్వాసి స్తుతి ఆరాధన ద్వారా దేవుని సమీపించాలి. దేవుని నుండి ముసుగును దూరం చేసుకోవాలి.

దూతలు సమూహంగా నుండి సమిష్టిగా పనిచేస్తారు. దేవుని బిడ్డలను దూషిస్తే

దూతలు దు:ఖపడి కలవర పడతారు. ప్రేమకు స్పందిస్తారు. యితరులకై దేవుని ప్రార్థించినపుడు సహాయపడతారు. యితరులకు సహాయపడునప్పుడు దూతలు సహకరిస్తారు. అవసరాల్లో యితరులను ఆదుకొను సమయంలో దూతలు పనులను బలపరుస్తారు.

"తక్షనం సహాయపడే దూతల సహకారానిన దేవుని ద్వారా పొంది అత్యధిక దీవెనలు పొందిన రాన్ జీవితం ఆదర్శంగా గ్రహించి క్రీస్తు సేవలో శక్తివంతుల మగుటకు ప్రయాసపడుట విశ్వాసి కర్తవ్యము. అట్టి అద్భుత దీవెన మీకు లభించుగాక. ఆమెన్.

– – –

# ప్రభువునకు స్తుతి కృతజ్ఞతలు



ప్రభుని దర్శనమును బట్టి కొనసాగించిన
పుస్తక పరిచర్యసేవలో మీ అందరి ఆదరాభిమానాలు,
ప్రోత్సాహము నన్ను ఆనందింపచేస్తున్నాయి.
మీకు నా నిండు కృతజ్ఞతలు దైవాశీస్సులు..
మీకు నిత్యము ఉండుగాక...
మా కుటుంబము కొరకు ప్రార్థించమనవి
సదా మీ సేవలో... గ్రేస్ విజయ



*In Loving Memory of*
**David Ravi Tsappidi**



## నా మాట

ప్రభువు అద్భుతనామంలో మీకు వందనాలు. భూదిగంత విశ్వాసుల సాక్షాల సుమమాలలో పుష్పాలన్నీ ముళ్ళ మధ్య గులాబీలుగా, బలు రక్కసి వృక్షపుగాయాలలో పుష్పించిన పుష్పాలుగా వెదజల్లే సుగంధ సౌరభాలు. వక్రజనాల మధ్యజ్యోతులు. వీరి సాక్షాలను భవాలు ముందుగా నా హృదయాన్ని తాకి కన్నీరు తెప్పించి విశ్వాసముతో క్రొత్త సోపానాల నధిరోహించే ధన్యతనిచ్చాయి. ఈ లోకంలో మీకు శ్రమ కల్గును. ధైర్యంగా ఉండండి అన్న క్రీస్తు సందేశాన్ని అక్షరాలా అమలు చేసిన విశ్వాస వీరులు, వీరవనితలు దారుణహింసలలో దేవుని దాసులుగా ఆగని జయములలో కదం త్రొక్కుతూ సాగిపోయే నవయుగ సైనికులు. మీరు వీరి సాక్షాలు చదివి క్రొత్త విశ్వాసంలో అడుగు పెడ్తారని నాదృఢ నమ్మిక. మనమంతా నిత్యత్వానికి పయనించే యాత్రికులమేకదా! ..

ప్రభువు ఆశీర్వాదాలు నిత్యము మనతో ఉండుగాక..

సదా మీ సేవలో

సోదరి గ్రేస్ విజయ టి. ఎస్